# మాధ్యమాలు-రచనా విధానం

## ఎం.ఏ. తెలుగు, రెండవ సంవత్సరం

## సెమిస్టర్-IV, పేపరు-V

### పాఠ్య రచయితలు


**ఆచార్య ఇరపని మాధవి**

ఎం.ఏ., ఎం.ఫిల్., పిహెచ్.డి.

తెలుగు & ప్రాచ్యభాషా విభాగం

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, నాగార్జున నగర్.

**డా॥ కచ్చుళ్ళ బలరాం**

ఎం.ఏ., పిహెచ్.డి.

అధ్యాపకులు

తెలుగు & ప్రాచ్యభాషా విభాగం,

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, నాగార్జున నగర్.

**డా॥ కొమ్ము లలితకుమారి**

ఎం.ఏ., పిహెచ్.డి.

అధ్యాపకులు

తెలుగు & ప్రాచ్యభాషా విభాగం,

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, నాగార్జున నగర్.

**డా॥ పిల్లి వాసు**

ఎం.ఏ., ఎం.ఫిల్., పిహెచ్.డి.

అధ్యాపకులు

తెలుగు & ప్రాచ్యభాషా విభాగం,

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, నాగార్జున నగర్.


### సంపాదకులు


**ఆచార్య ఇరపని మాధవి,**

ఎం.ఏ., ఎం.ఫిల్., పిహెచ్.డి.

తెలుగు & ప్రాచ్యభాషా విభాగం

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, నాగార్జున నగర్.


### డైరక్టర్


**డా॥ నాగరాజు బట్టు,**

**ఎం.హెచ్.ఆర్.ఎం., ఎం.బి.ఏ., ఎల్.ఎల్.ఎం., ఎం.ఏ. (సై.), ఎం.ఏ (సో.), ఎం.ఇడి., ఎం.ఫిల్., పిహెచ్.డి.**

## దూర విద్యా కేంద్రము

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, నాగార్జున నగర్-522 510.

ఫోన్ నెం.: 0863-2346208, 0863-2346222, 0863-2346259 (స్టడీ మెటీరియల్)

వెబ్‌సైట్: www.anucde.info ఇ-మెయిల్: anucdedirector@gmail.com

**ఎం.ఏ. తెలుగు : మాధ్యమాలు - రచనా విధానం**

First Edition: 2023

No. of Copies:

© Acharya Nagarjuna University

ISBN 978-93-87418-61-5

This book is exclusively prepared for the use of students of **M.A. (TELUGU)** Centre for Distance Education, Acharya Nagarjuna University and this book is mean for limited circulation only.

**Published by:**

**Dr. NAGARAJU BATTU**

Director

Centre for Distance Education

Acharya Nagarjuna University

**Printed at:**

## ముందుమాట

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం 1976లో స్థాపించినది మొదలు నేటి వరకు ప్రగతి పథంలో పయనిస్తూ వివిధ కోర్సులు, పరిశోధనలు అందిస్తూ 2016 నాటికి NAAC చే గ్రేడ్ 'A'ను సంపాదించుకొని దేశంలోనే ఒక ప్రముఖ విశ్వవిద్యాలయంగా గుర్తింపు సాధించుకొన్నదని తెలియజేయడానికి సంతోషిస్తున్నాను. ప్రస్తుతం గుంటూరు, ప్రకాశం జిల్లాలోని 447 అనుబంధ కళాశాలల విద్యార్థులకు డిప్లమో, డిగ్రీ, పీజి స్థాయి విద్యాబోధనను ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం అందిస్తోంది.

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ఉన్నత విద్యను అందరికీ అందించాలన్న లక్ష్యంతో 2003-04లో దూరవిద్యా కేంద్రాన్ని స్థాపించింది. పూర్తిస్థాయిలో కళాశాలకు వెళ్ళి విద్యనభ్యసించలేని వారికి, వ్యయభరితమైన ఫీజులు చెల్లించలేని వారికి, ఉన్నత విద్య చదవాలన్న కోరిక ఉన్న గృహిణులకు ఈ దూర విద్యాకేంద్రం ఎంతో ఉపయోగపడుతుంది. ఇప్పటికే డిగ్రీ స్థాయిలో బి.ఏ., బి.కాం., బి.ఎస్సి., పీజీ స్థాయిలో ఎం.ఏ., ఎం.కాం., ఎం.ఎస్సి., ఎం.సి.ఏ., ఎల్.ఎల్.ఎం., ఎం.బి.ఏ., కోర్సులను ప్రారంభించిన విశ్వవిద్యాలయం గత సంవత్సరం కొత్తగా జీవన నైపుణ్యాలు అనే సర్టిఫికేట్ కోర్సును కూడా ప్రారంభించింది.

ఈ దూర విద్యా విధానం ద్వారా విద్యనభ్యసించే విద్యార్థుల కొరకు రూపొందించే పాఠ్యాంశాలు సులభంగాను, సరళంగాను విద్యార్థి తనంతట తానుగా అర్థం చేసుకునేలా ఉండాలనే ఉద్దేశ్యంతో విశేష బోధనానుభవం కలిగి రచనా వ్యాసంగంలో అనుభవం గల అధ్యాపకులతో పాఠ్యాంశాలను వ్రాయించడం జరిగింది. వీరు ఎంతో నేర్పుతో, నైపుణ్యంతో నిర్ణీత సమయంలో పాఠ్యాంశాలను తయారుచేశారు. ఈ పాఠ్యాంశాలపై విద్యార్థినీ, విద్యార్థులు, ఉపాధ్యాయులు నిష్ణాతులైనవారు ఇచ్చే సలహాలు, సూచనలు, సహృదయంతో స్వీకరించబడతాయి. నిర్మాణాత్మకమైన సూచనలు గ్రహించి మున్ముందు మరింత నిర్దిష్టంగా అర్థమయ్యే రీతిలో ప్రచురణ చేయగలం. ఈ పాఠ్యాంశాల అవగాహన కోసం, అభివృద్ధి కోసం సంశయాల నివృత్తి కోసం వారాంతపు తరగతులు, కాంటాక్టు క్లాసులు ఏర్పాటు చేయడం జరిగింది.

దూరవిద్యా కేంద్రం ద్వారా విజ్ఞాన సముపార్జన చేస్తున్న విద్యార్థులు, ఉన్నత విద్యార్హతలు సంపాదించి జీవనయాత్ర సుగమం చేసుకోవడమే కాక చక్కటి ఉద్యోగావకాశాలు పొంది, ఉద్యోగాలలో ఉన్నత స్థాయికి చేరాలని, తద్వార దేశ పురోగతికి దోహదపడాలని కోరుకుంటున్నాను. రాబోయే సంవత్సరాలలో దూరవిద్యా కేంద్రం మరిన్ని కొత్త కోర్సులతో దిన దినాభివృద్ధి చెంది ప్రజలందరికీ అందుబాటులో ఉండాలని అకాంక్షిస్తున్నాను. ఈ ఆశయ సాధనకు సహకరిస్తున్న, సహకరించిన దూరవిద్యా కేంద్రం డైరెక్టర్లకు, సంపాదకులకు, రచయితలకు, అకడమిక్ కోఆర్డినేటర్లకు, అకడమిక్ కౌన్సిలర్లకు మరియు అధ్యాపకేతర సిబ్బందికి నా అభినందనలు.

**ప్రొఫెసర్. పి. రాజశేఖర్**

**ఉపకులపతి**

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం.**

# ఎం.ఏ. తెలుగు, రెండవ సంవత్సరం

## సెమిస్టర్-IV, పేపరు-V

## 405TL21- మాధ్యమాలు-రచనా విధానం

### సిలబస్

1) అనువాదం – అనువాద సమస్యలు – పరిష్కారాలు – అనువాద విధానాలు

2) తెలుగు పత్రిక – పత్రిక వికాసం – సరళత – సుప్రసిద్ధ తెలుగు పత్రికలు – సుజనరంజని, అముద్రిత చింతామణి, ఆంధ్ర భాషా సంజీవని, పురుషార్థ ప్రదాయిని, భారతి, సృజన, స్రవంతి, ఆంధ్ర ప్రాకాశిక, ఆంధ్ర పత్రిక, గోల్కొండ పత్రిక, ఆంధ్రభూమి, ఆంధ్రజ్యోతి,మీజాన్, వార్త, ఈనాడు, ప్రజాశక్తి, విశాలాంధ్ర, సాక్షి, విజేత. పత్రికలకు రాయడం – వార్త రాయడం – ఫీచర్ రాయడం – ఇంటర్వ్యూలు నిర్వహించడం, రాయడం – గ్రంథ సమీక్షలు – కాలమ్స్ రాయడం – సంపాదకీయ నిర్వచనం –రకాలు – రచన.

3) రిపోర్టింగ్ – రిపోర్టర్ అర్హతలు, లక్షణాలు, విధులు – సంపాదకుడు – అర్హతలు, లక్షణాలు, విధులు – ప్రముఖ తెలుగు పాత్రికేయులు – కందుకూరి వీరేశలింగం, కాశీనాధుని నాగేశ్వరరావు – ముట్నూరి కృష్ణారావు – సురవరం ప్రతాపరెడ్డి, నార్ల వెంకటేశ్వరరావు – విద్వాన్ విశ్వం – న్యాపతి సుబ్బారావు, ఖాసా సుబ్బారావు – ఎ.బి.కె. ప్రసాద్.

4) శ్రవణ మాధ్యమాలు – రేడియోకి రాయడం – ప్రవచన విభాగం –ఉపన్యాసం – పరిచయం – చర్చలు – గోష్ఠులు – సంభాషణలు – సృజనాత్మక రచనలు – కథ – కవిత – నాటిక – రూపకం – సంగీత రూపకం.

5) దృశ్య శ్రవణ మాధ్యమాలకి రాయడం – సృజనాత్మక రచనలు –నాటికలు – నాటకాలు – టెలిఫిల్మ్‌లు – సినిమా పాటలు, సన్నివేశాలతో కూర్చిన రచనలు – జనాకర్షక కార్యక్రమాలకు స్క్రిప్టు రాయడం – వార్తా రచన – వాణిజ్య ప్రకటనల రకాలు

**ఆధార గ్రంథాలు:**


1) తెలుగు జర్నలిజం – వి. లక్ష్మణారెడ్డి

2) తెలుగు జర్నలిజం చరిత్ర వ్యవస్థ – రాపోలు ఆనంద భాస్కర్

3) తెలుగు జర్నలిజం – దుర్గం రవీంద్ర

4) జర్నలిజం పరిచయం – బుదరాజు రాధాకృష్ణ

5) తెలుగులో సాహిత్య పత్రికలు – హెచ్.ఎస్. సౌభాగ్యమ్మ

6) మనం మన పాత్రికేయులు – హెచ్.ఎస్. సౌభాగ్యమ్మ

7) జర్నలిజం కోసం – గోవిందరాజుల చక్రధరరావు

8) సమాచారాలు చేరవేత – ఎస్.డి.డి. చంద్రశేఖర్

9) దిద్దుబాటు – డి.ఎస్. వరదాచారి

10) ప్రచార మాధ్యమాల కోసం రాయడం – డా॥ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం వారి ప్రచురణలు

11) వార్త రచన – సూత్రాలు – సూచనలు – కె.రామచంద్రమూర్తి

12) పత్రిక రచన పరిచయాంశాలు–ఆచార్య జి. యోహాన్ బాబు

# మాధ్యమాలు-రచనా విధానం

## విషయ సూచిక


| సంఖ్య | పాఠం | పుట |
|---|---|---|
| 1. | అనువాదం | 1.1-1.15 |
| 2. | అనువాదం | 2.1-2.7 |
| 3. | తెలుగు పత్రిక - వికాసం - సరళత | 3.1-3.16 |
| 4. | ప్రముఖ తెలుగు పత్రికలు - పరిచయం | 4.1-4.15 |
| 5. | పత్రికా రచన | 5.1-5.30 |
| 6. | రిపోర్టింగ్ మరియు రిపోర్టర్ అర్హతలు, లక్షణాలు | 6.1-6.12 |
| 7. | రిపోర్టర్ విధులు - బాధ్యతలు - రిపోర్టింగ్‌లో ప్రత్యేకతలు | 7.1-7.12 |
| 8. | సంపాదకుడు - ఉప సంపాదకుడు | 8.1-8.10 |
| 9. | ప్రముఖ తెలుగు పాత్రికేయులు | 9.1-9.25 |
| 10. | శ్రవణ మాధ్యమాలు-రేడియోకు రాయటం ప్రవచన విభాగం-రాసే విధానం | 10.1-10.13 |
| 11. | రేడియో - సృజనాత్మక రచనలు - రాసే విధానం | 11.1-11.7 |
| 12. | దృశ్య శ్రవణ మాధ్యమాలకు రాయడం | 12.1-12.12 |
| 13. | దృశ్య శ్రవణ మాధ్యమం (టి.వి.) - సృజనాత్మక రచనలు | 13.1-13.15 |
| 14. | టి.వి. - వార్తా రచన వాణిజ్య ప్రకటనలు | 14.1-14.12 |

## పాఠం - 1

# అనువాదం

**విషయ క్రమం:**

**1.1.** అనువాదం-నిర్వచనాలు

**1.2.** అనువాదం-లక్షణాలు

**1.3.** అనువాద పద్ధతులు

**1.4.** అనువాద సమస్యలు

**1.5.** రాదగిన ప్రశ్నలు

**1.6.** ఆధార గ్రంథాలు

### 1.0. లక్ష్యం:

అనువాదం - నిర్వచనాలు, లక్షణాలు, పద్ధతులు, సమస్యలు - తెలియజేయడం.

### 1.1. అనువాదం:

'అనువాదం' అనే పదానికి అర్థం తర్జుమా చేయటం, ఒక భాషలో రాసిన లేదా మాట్లాడే పదాలను మరొక భాషలోనికి మార్చే ప్రక్రియను అనువాదం అంటారు. ఇలా అనువాదంలో ఒక భాషలో రాసిన వచనమును మరొక భాషలో అసలు అర్థానికి దగ్గరగా మార్చి రాయడాన్ని అనువాదం అంటారు. అలాగే ఒక భాషలో మాట్లాడిన మాటలను వేరొక భాషలో అదే అర్థం వచ్చేటట్లు మార్చి మాట్లాడటాన్ని కూడ అనువాదం అంటారు.

అంతర్జాల (Internet) వాడుక అధికమైన తరువాత ఈ అనువాద ప్రక్రియ యొక్క వాడుక కూడ బాగా పెరిగిందని చెప్పవచ్చు, అనువాదం అనేది ఒక సంక్లిష్టమైన ప్రక్రియ, దీనికి మూల భాష మరియు లక్ష్య భాష రెండింటిపై లోతైన అవగాహన అవసరం. అలాగే సాంస్కృతిక మరియు సందర్భోచిత జ్ఞానం అవసరం. వివిధ భాషలు మాట్లాడే వ్యక్తుల మధ్య సన్నిహిత సంబంధాలు మరియు అవగాహన పెంచటానికి ఇది చాలా ఉపయోగపడుతుంది. మరియు దౌత్యం, అంతర్జాతీయ వ్యాపారం మరియు భాషాశాస్త్రం వంటి రంగాలలో కీలక పాత్ర వహిస్తుంది.

**తెలుగులో అనువాద సాహిత్యం:**

అనువాదం అంటే సంస్కృత భాషల పునః కథనం అని అర్థం. అంటే ఒకరు చెప్పిన దానిని మరొకరు చెప్పడం. ఆధునిక యుగంలో ఒక భాషలో చెప్పిన విషయాన్ని మరొక భాషలో చెప్పడం అనే ప్రక్రియకు 'అనువాదం' అనే పేరు స్థిరపడి పోయింది. భారతీయ భాషల నుండి, విదేశీ భాషల విశ్వ సాహిత్యం నుండి తెలుగులోనికి ఆదాన ప్రధానాలు జరిగాయి. అయితే తెలుగు భాషలోకి అనువాదం అయినట్లుగా తెలుగు నుండి ఇతర భాషలలోనికి అనువదింపబడిన రచనలు తక్కువే అని చెప్పాలి. అనువాదాలను మూల రచనను యథాతథంగా తెలుగులోనికి తర్జుమా చేయడం ఒక పద్ధతి కాగా ఆ మూల రచన సారం చెడకుండా స్వేచ్ఛాను సరణ చేయడం ఇంకొక పద్ధతి. తెలుగు అనువాద సాహిత్యాన్ని స్థూలంగా రెండు భాగాలుగా విభజించవచ్చు. భారతీయ సాహిత్యం నుండి తెలుగు భాషలోనికి అనువాదాలు ఒక భావం కాగా, విదేశీ భాషా సాహిత్యం

నుండి తెలుగులోనికి చేయబడిన అనువాదాలు మరొక భాగం. అనువాదాన్ని పలువురు పండితులు పలు రకాలుగా నిర్వచించారు. ఈ నిర్వచనాలు 1790 నుంచి లభ్యమవుతున్నాయి.

**అనువాద నిర్వచనాలు:**

"Translation, the out of rendering work of one language into another".

“ఒక భాషలోని విషయాన్ని మరో భాషలో చెప్పే కళ అనువాదం”.

"Translation is one language rendering what is expressed in one language or set of symbols into another language".

“ఒక భాషలోని విషయాన్ని లేదా సంకేత సమూహాన్ని మరో భాషలో చెప్పడమే అనువాదం”.

"Translation: a rendering from one language or representational system into another also: The product of such a rendering".

“భాషాంతరీకరణం లేదా ప్రతినిధిత్వ పద్ధతిని ఒక భాష నుంచి మరొక భాషకు చేసేటప్పుడు వచ్చే ఫలితమే అనువాదం”.

"Translation is a skill and an art as well as a science".

“అనువాదం నైపుణ్యం, కళ మాత్రమే కాదు: శాస్త్రం కూడాను”.

"Translation is an art. It is not a mere change of language, not it is merely an independent adoption based on the original Idea of theme" అని ప్రభాకర మాత్యు అనువాదాన్ని నిర్వచించారు.

“అనువాదమనేది కేవలం భాషను మార్చడమో లేక మూల అభిప్రాయాన్ని గాని, ఇతివృత్తాన్ని గాని స్వతంత్రించి అనుసంధానించడం కాదు. అది ఒక కళ”.

“ఒక భాషలోని ఆలోచనలను, భావాలను మరొక భాషలో ప్రకటించే పద్ధతినే తెలుగులో భాషాంతరీకరణమని, అనువాదమని, తర్జుమా అని అంటారు. ఈ విధంగా వెల్లడించేటప్పుడు వాగ్రూపమైన సంకేతాలు మారతాయి. వాగ్రూపమైన సంకేతలు ఒక భాషలో ఉన్నట్లు మరొక భాషలో ఉండవు. కాని ఆ సంకేతాల వెనుక ఆలోచనల్లో పోలికలు ఉంటాయి” అని డాక్టర్ కేతు విశ్వనాథ్ రెడ్డి అభిప్రాయం”.

బాబిలోనియా బహుభాషా భాషిత నగరంగా విలసిల్లినది. రాజాజ్ఞలను ప్రజలందరికీ తెలియజేయాలనే ఉద్దేశ్యంతో భిన్న భాషలకు సంబంధించిన తులనాత్మక నిఘంటువులను తయారు చేశారు.

క్రీ.పూ. 4-5 శతాబ్దాల మధ్య కాలంలో యూదులు సామూహికంగా ఒక చోట సమావేశమై ధర్మశాస్త్రాన్ని వినేవారు. హిబ్రూ భాష రానివారు కూడా ఆ సమూహంలో ఉండేవారు. వారి కోసం దుబాసీలు హీబ్రూ భాషనుంచి ఆర్మేక్ భాషలోకి అనువాదం చేసే వారికి చెప్పేవారు. బైబిల్ పాత నిబంధన క్రీ.పూ.130 లోనే వివిధ పండితులచే గ్రీకు భాషలలోనికి అనువదించబడింది. క్రీ.పూ. 3వ శతాబ్దిలో పశ్చిమ దేశస్థులైన రోమన్లు గ్రీకుల ఆధిపత్యం కింద ఉండడంతో వారి సంస్కృతిని, మతాన్ని సంప్రదాయాలను రోమన్లు అనుసరించారు. తద్వారా వారి భాషా పదజాలాన్ని కూడ గ్రహించారు. గ్రీకులు

రోమన్లకు అర్థమయ్యే విధంగా వారి భాషలోనూ ఆనాడు రాజ భాషైన గ్రీకు లోనూ శాసనాలు రాయించి ఉండొచ్చునని చరిత్రకారుల అభిమతం.

గ్రీకు దేశంలో తర్జుమాలు విరివిగా జరిగాయి. గ్రీకు భాషలోని హోమర్ రచించిన 'ఒడిస్సి' లాటిన్ భాషలోకి 'లివియన్ ఆండ్రోనికస్' చే క్రీ.పూ. 240 లో అనువాదం చేయబడింది. లాటిన్ భాషా పండితులైన కోటులస్, కెరో గ్రీకు భాషలో ఉన్న గ్రంథాలను తరచుగా లాటిన్ భాషలోకి తర్జుమా చేశారు. క్వింటిలియన్, సీజర్, హోరస్, కాటలస్ మొదలైన వారు ఆనాడే అనువాద సమస్యలను గూర్చి అధ్యయనం చేశారు. సీజర్, హోరస్‌లు అనువాదంపై వెల్లడించిన దృక్పథాలు తర్వాతి అనువాదకులపై ప్రభావాన్ని చూపాయి.

క్రీ.పూ. 1వ శతాబ్దంలో రోమనులు గ్రీకు సాహిత్యాన్ని తమ భాషలోకి అనువదించుకోవడం వలన వారు వారి స్వతంత్ర భావాలను కోల్పోయినట్లు అనిపిస్తుంది. కాని తమ భాషని, సాహిత్యాన్ని పరిపుష్టం చేయాలనేది రోమన్ల ప్రధానాశయం. ఆశయ సిద్ధి కోసం అనువాదాన్ని సాధనంగా ఉపయోగించుకున్నారు, తత్ఫలితంగా గ్రీకు భాషా పదజాలం రోమన్ భాషలోకి ప్రవేశించింది. అనువాదానికి ఒక నిర్దిష్టమైన పద్ధతులు, అధ్యయనం లేకపోయినప్పటికీ రోమనులు గ్రీకు మహా కావ్యాలను నేర్పుతో తమ భాషలోకి అనువదించుకున్నారు.

క్రీ.శ. 8-9 శతాబ్దాల్లో అరబ్బీ శాస్త్రవేత్తలు గ్రీకు విజ్ఞాన వేత్తలు రచించిన శాస్త్ర గ్రంథాలను చదివి అరబిక్ భాషలోకి అనువాదం చేసుకోవడానికి తీవ్రమైన కృషిచేశారు. ఆ కృషివల్ల చక్కని సాంప్రదాయాలను అనుసరించి అనువాద రంగంలో గణనీయమైన విజయాన్ని సాధించారు. సిరియన్ పండితులు బాగ్దాద్ నగరానికి వచ్చి గ్రీకు పండితుల్లో శ్రేష్ఠులైన అరిస్టాటిల్, ప్లేటో, గాలెన్ గ్రంథాలను అరబిక్ భాషలోకి అనువదించారు. అందువల్ల బాగ్దాద్ నగరం ఉన్నత అరబిక్‌ల అనువాద పాఠశాలకు కేంద్రం (Centre of a school of Translation) అయింది.

క్రీ.శ 8వ శతాబ్దంలో మూర్ దేశం స్పెయిన్ దేశంపై దండయాత్ర జరిపింది. తత్ఫలితంగా స్పెయిన్‌లో కూడా అనువాదాలు ప్రారంభమయ్యాయి. మారిష్‌లు గ్రీకు, స్పెయిన్ శాస్త్ర పరిణామాలను గ్రహించి వాటిపై ఇష్టంతో అధిక ప్రాధాన్యాన్నిచ్చి స్పెయిన్, గ్రీకు భాషల్లో వెలువడిన ప్రతి విషయాన్ని రోమన్ భాషలోకి అనువదించుకోవడం ప్రారంభించారు. ఆ శతాబ్దంలోనే మరో అనువాద పాఠశాల ఏర్పడి అరబిక్ గ్రంథాలు లాటిన్ భాషలోకి అనువాదం చేయడానికి ప్రయత్నాలు జరిగాయి. ఈ అనువాదాలు అనేక అనర్థాలకు దారితీశాయి. మొదట లాటిన్ భాషలో ఉన్న గ్రంథాలు గ్రీకులోనికి, గ్రీకు నుంచి అరబిక్ భాషలోకి మరల అరబిక్ నుంచి ఆధునిక లాటిన్ లోకి అనువదింపబడ్డాయి, (మూల లాటిన్ - గ్రీకు - అరబిక్ - ఆధునిక లాటిన్) ఒకే గ్రంథం రెండు మూడు భాషల్లోకి రెండు, మూడు సార్లు అనువదించడంతో అనువాదాలు మూల భాషలోని విషయాన్ని స్పష్టంగా సూటిగా వ్యక్తీకరించలేక పోయాయని తెలుస్తుంది.

క్రీ.శ. 10వ శతాబ్దం వరకు గ్రీకు భాష యూరప్ దేశమంతా విద్యాభాషగా ఉండేది. అందువలన యూరప్ దేశ ప్రజలందరు తమ మాతృ భాషలో కాక గ్రీకు భాషలోనే విద్యాభ్యాసం చేసేవారు. కాని 10వ శతాబ్దంనుంచి ఆయా దేశీయ భాషలు అభివృద్ధి చెందనారంభించాయి. ఈ అభివృద్ధి దశలో అనువాదాలు విశిష్టమైన పాత్రను వహించాయి. అంతవరకు ప్రాంతీయ భాషల్లో లిఖిత సాహిత్యం అతి స్వల్పంగా ఉన్నందువల్ల తమ స్వీయ భాషను అభివృద్ధి చేయాలనే దృక్పథంతో ఇతర భాషా సాహిత్యాలను తమ భాషలోకి అనువదించుకున్నారు.

12వ శతాబ్దంలో 'టోరిడో' అనే చోట 'జెరోట్ ఆఫ్ క్రోమ్నా' అనే వ్యక్తి అనువాద ప్రక్రియల్లో ఎక్కువ కృషి చేసి అనువాదాలకు మార్గదర్శకుడయ్యాడు. ఈయన అనేక శాస్త్ర గ్రంథాలను గ్రీకు, అరబ్బీ భాషల నుంచి లాటిన్ భాషలోకి అనువదించాడు.

ఒక శతాబ్దానికి పైగా పండితులకు 'టోరిడో' ముఖ్య నిలయమైంది. ఈ పండితుల్లో ముఖ్యులు ఆంగ్ల తత్వజ్ఞానియైన ఆడీల్లో. ఈయన్ స్పెయిన్, ఇటలీ, ఫ్రాన్స్, ఉత్తరాఫ్రికా మున్నగు దేశాల్లో విద్యాభ్యాసం చేశాడు. అతని అనువాదాల్లో 'యూక్లిట్స్' రాసిన 'ఇలియట్స్' ముఖ్యమైంది. దీనిని ఈయన అరబిక్ నుంచి లాటిన్ భాషకు అనువదించాడు. 1200 మూల గ్రీకు గ్రంథాలు టోరిడో పాఠశాల నుండి ఇతర భాషల్లోకి అనువదించాలని ప్రయత్నించారు. 12 వ శతాబ్దంలో అనువాదాల స్థాయి పెరిగి సాహిత్యంలో వాటికి గుర్తింపు లభించింది.

ఇంగ్లాండ్‌లో అనువాదం 9వ శతాబ్దిలో ప్రారంభమైనప్పటికి ఎలిజబెత్ కాలం లోనే అంటే క్రీ.శ. 15వ శతాబ్దంలోనే ఎక్కువ ప్రాచుర్యం పొందిందని చెప్పవచ్చు. ఎల్ఫ్రెడ్ రాజు (849 -901) పరాక్రమ శాలి. పండితుడే కాక మంచి అనువాదకుడు. ఇతను చాలా గ్రంథాలను అనువదించాడని ప్రతీతి. ఎలిజబెత్ కాలంలో అనేక అనువాద గ్రంథాలు వెలవడ్డాయి. 15వ శతాబ్దంలో అలెగ్జాండర్ పోప్, విలియం కూపర్ల అనువాదాలు ఎక్కువ ప్రచారాన్ని పొందాయి.

క్రీ.శ. 1522లో లూథర్ బైబిల్ అనువాదానికి పునాదులు వేశాడు. ఇతడు ఆధునిక జర్మన్ భాషలోకి బైబిల్ని అనువదించాడు. క్రీ.శ. 1611లో కింగ్ జేమ్స్ (Kings James) బైబిల్‌ని అనువదించాడు. వీరిద్దరి అనువాదాలు ఆంగ్ల భాషా సాహిత్యాలపైన కొంత ప్రభావాన్ని చూపాయి. ఆ తరువాత షేక్స్‌పియర్ కాలంలో సమకాలీన విజ్ఞాన వేత్తల ద్వారా అనువాదాలు మరింతగా ఆదరింపబడ్డాయి. ఫ్రెంచ్ ప్రాచీన సాహిత్యం, కాల్పనిక వాదాలు ఈ అనువాదాలకి దోహద కారణం అయ్యాయి.

క్రీ.శ .15వ శతాబ్దంలో ముద్రణా యంత్రాన్ని కనుగొనడం వల్ల అనువాదంలో అనేక మార్పులు సంభవించాయి. అంతవరకు అనువాదానికి లక్షణాలు కాని, నియమ నిబంధనలు కానీ ఏర్పడలేదు. ఏ విధంగా గ్రంధాన్ని అనువదించాలనే ప్రశ్న ఉదయించలేదు. కాని ఈ శతాబ్దంలో అనువాదానికి సిద్ధాంతాలను ఏర్పరచాలని ప్రయత్నించారు. ఎటైనీ డోలెట్ (Etinne Dolet) 1509-46 అనువాద సిద్ధాంతాలను ఏర్పరచిన మొదటి రచయిత. అనువాద నియమాలకు రూపురేఖలను కల్పించాడు. అందులో అనువాదకునికి ఉండాల్సిన లక్షణాలను పేర్కొన్నాడు ఈ లక్షణాలను సూసన్ బాక్‌నట్‌మెక్ గ్యూరి తన ట్రాన్స్‌లేషన్ స్టడీస్ అనే గ్రంథంలో పేర్కొన్నాడు.

## 1.2. లక్షణాలు:

1) అనువాదకుడు మూల రచయిత ఆలోచనలను, భావాలను క్షుణ్ణంగా తెలుసుకొని ఉండాలి.

2) మూల లక్ష్య భాషల్లో సమాన పాండిత్యాన్ని కలిగి ఉండాలి.

3) పదపదానువాదం చేయకూడదు.

4) సామాన్య వ్యవహారంలోని పదాలను గ్రహించాలి.

5) సమాన స్వరాలను అనువాదంలో తీసుకురావడానికి తగిన విధంగా పదజాలాన్ని ఎన్నుకోవాలి.

యూరప్‌లో ముద్రణా యంత్రాలను కనుగొని తద్వారా క్రైస్తవ మత ప్రచారానికి పూనుకోవడం ద్వారా అనువాదాలు ప్రచారంలోకి వచ్చాయి.

16వ శతాబ్దపు ప్రారంభకాలంలో బైబిల్ గ్రంథాన్ని హైజర్మన్‌లోకి మార్టిన్ లూథర్ (Martin Luther) అనువదించాడు. 1635వ సంవత్సరంలో అకాడమిక్ ఫ్రాంకేస్ (Academic Francaise) స్థాపించబడింది. ఇటువంటి సంస్థలు ఇటలీ, స్పెయిన్ భాషలకు కూడా స్థాపించడం జరిగింది. ఈ కాలంలో వెలువడ్డ అనువాద గ్రంథాలు విమర్శలకు గురయ్యాయి. అనువాదకుల్లో భాషా ప్రావీణ్యత లేకపోవడం, సరైన నిఘంటువులు అందుబాటులో లేకపోవడమే దీనికి కారణం.

క్రీ.శ. 16,17 శతాబ్దాల్లో ఒక భాష నుంచి మరో భాషలోకి ముఖ్య విషయాలను అనువదించబడడానికి కొద్దికాలం పట్టేది. ఫ్రెంచ్‌లోని మాటైగ్నస్ వ్యాసాలు (French Montaingi's) 1580వ సంవత్సరంలో వెలువడ్డాయి. వీటిని 1630వ సంవత్సరంలో జాన్ ఫ్లో ర్యో (John Florio) ఇంగ్లీష్‌లోకి అనువదించాడు. డాన్ క్విక్సో డో (Don Quixoto) స్పానిష్‌లో 1605వ సంవత్సరంలో రచించబడింది. ఇది 1612వ సంవత్సరంలో ఇంగ్లీషులోకి అనువదించడం జరిగింది. 17వ శతాబ్దంలో సంప్రదాయ గ్రీకు, లాటిన్ గ్రంథాలు ఇంగ్లాండ్‌లోని అనువాదకులను ఆకర్షించాయి. గ్రీకు, లాటిన్ భాషల్లో ఉన్న సంప్రదాయ సాహిత్యాన్ని 1693వ సంవత్సరంలో జాన్ డ్రైడన్ (John Drydon) 1697వ సంవత్సరంలో విర్‌జిల్ (Virgil) అనే అనువాదకులు ఇంగ్లీషులోనికి అనువదించారు, ఎరల్ ఆఫ్ రాస్కోమ్మాన్ గారి "An essay of Translated Verse" లో అనువాద మెలకువలు, పద్యానువాదంలో అనువాదకుడు, తీసుకోవలసిన జాగ్రత్తలు వివరించబడ్డాయి. అబ్రహామ్‌కాలే (1618-1667) సుప్రసిద్ధ ఆంగ్ల రచయిత. అతడు అనువాదంలో స్వేచ్ఛ ఉండాలని ప్రతిపాదించాడు .

18వ శతాబ్దంలో అలెగ్జాండర్ పోప్ (Alexandar Pope) విలియం కూపర్ల (William Cooper) అనువాదాలు ఎక్కువ ప్రాచుర్యాన్ని పొందాయి. షేక్స్‌పియర్ నాటకాలను ఆగష్ట్ వి హెల్మవోన్ ష్కెలెగల్ (August Whihelmvon Schelegal) జర్మన్ భాషలోకి అనువదించాడు. అలెగ్జాండర్ ఫ్రెషర్ టైట్లర్ (Alexander Fresher Titler) 'ఫిన్స్‌ఫుల్స్ ఆఫ్ ట్రాన్స్‌లేషన్' అనే గ్రంథాన్ని 1790వ సంవత్సరంలో రాశాడు. ఎలిజబెత్ కాలంలో వెలసిన నాటకాలను పరిశీలించి అనువాదాల్లో ఉండవలసిన స్వాభావికతను, సహజత్వాన్ని సాధించడానికి కొన్ని మెళకువలను సూచించాడు. అవి:

1. మూలగ్రంథ భావాన్ని పరిపూర్ణంగా అనువాదం ప్రతిఫలించాలి.
2. అనువాద గ్రంథశైలి, రచనా విధానం మూల గ్రంథంతో సమానంగా ఉండాలి.
3. మూల రచనా సౌలభ్యం అనువాద గ్రంథంలో వ్యక్తం కావాలి.

అనువాదకులు పురాతన తిఖిత పత్రాల నుంచి, శాసనాల నుంచి అనువాదానికి సంబంధించిన విషయాలను తెలుసుకోవడానికి ప్రయత్నించారు. రాత ప్రతుల ఆధారంగా జార్జ్ కామ్బెల్ (George Camblee) 1789వ సంవత్సరంలో అనువాద సిద్ధాంత చరితను ప్రచురించారు. ఇతర కింగ్ జేమ్స్ అనువాదించిన బైబిల్‌లోని కొంత భాగాన్ని పద్ధతి ప్రకారం పరిశీలించాడు. అతడు సూచించిన అనువాద నియమాలు

1. అనువాదం మూలగ్రంథానికి ప్రతినిధిగా ఉండాలి.
2. అనువాదం మూల రచయిత ఆత్మను, విధానాన్ని సాధ్యమైనంత వరకు వ్యక్తీకరించాలి.
3. అనువాదం సహజంగాను, సులభంగాను ఉండాలి.

## 1.3. భారతదేశంలో అనువాద భరితం పద్ధతులు:

భారతదేశంలో అనువాద ప్రక్రియ ఎంతో ప్రాచీనమైంది. ప్రాచీన కాలంలోనే వైయాకరణులు పేర్కొన్న వేదవాక్య విభజనలో అనువాద వాక్యాన్ని ఒక వాక్య భేదంగా గుర్తించడం జరిగింది.




మరల – అర్థానువాదం: 1. భూతర్థానువాదం
2. సుత్యర్థానువాదం
3. గుణానువాదం అనే భాగాలుగా విభజించబడింది.

విధివాక్యంలో చెప్పిన విషయాన్నే తిరిగి చెపితే అనువాద వాక్యం అవుతుంది అంటే తెలిసిన విషయాలనే తిరిగి అన్యపదాలతో తిరిగి చెప్పడం.

భారతదేశంలో అనువాదాలు సృజనాత్మక సాహిత్యంతో సమానమైన గౌరవాన్ని అందుకోలేకపోయాయి. భారతదేశ పండితులు అనువాదాలను ఆదరించక పోవడమే కాక వాటిని కావ్య దోషాలుగా పరిగణించారు. అలంకారికులు పునరుక్తాన్ని కావ్యాదోషాల్లో ఒకటిగా పరిగణించారు. ఈ కారణం చేతనే వైయాకరుణులు వేదాల్లో అనువాద వాక్యాలను పునరుక్త దోషాలుగా పరిగణించి వాటిని నిషేధించారు. ఈ కారణంగా అనువాదులుగా ఒకటి, రెండు శతాబ్దాల కాలంలో కేవలం పదాలను ఆధారంగా గ్రహించి తత్సమాలుగా, తద్భవాలుగా, అన్యదేశ పదాలుగా, వ్యవహారార్థం వాడుకునేవారు. గాథాసప్తశతి, పంచతంత్ర కథలు, హాలుని బృహత్కథలను పరిశీలిస్తే అందులో వ్యాపారార్థంగా వచ్చిన ఇతర దేశీయుల పదాలు ఎన్నో కన్పిస్తాయి. 3, 4 శతాబ్దాల కాలంలో అనువాదమంటే ఒక భాషనుంచి మరో భాషలోకి మార్చడం ఈ ప్రక్రియలో భాష మాత్రమే మార్చబడుతుంది. కాబట్టి దీన్ని భాషాంతరీకరణమని అన్నారు. 11వ శతాబ్దంలో తెలుగులో వెలసిన సాహిత్యం ద్వారా అనువాదం అంటే ఒక భాషలో చెప్పిన ఒక అంశాన్ని, ఒక భావాన్ని, ఒక అభిప్రాయాన్ని ఒక అనుభవాన్ని, ఒక ప్రకటనని ఇంకో భాషలో చెప్పడమేనని స్పష్టమవుతుంది.

### తెలుగు అనువాద చరిత:

తెలుగులో లిఖిత సాహిత్యం 11 వ శతాబ్దంలో ప్రారంభమైంది. మొదటి తెలుగు గ్రంథం ఆదికవి నన్నయ రాసిన మహాభారతం సంస్కృతంలో వేదవ్యాసునిచే రచింపబడిన మహాభారతానికిది అనువాదం. కాబట్టి తెలుగు సాహిత్యం అనువాద సాహిత్యంతోనే ప్రారంభమయిందని చెప్పవచ్చు. అయితే ఆయన మహాభారతాన్ని రాజరాజు నరేంద్రుని అభీష్టం మేరకు తెలుగులో రచిస్తున్నాడని పేర్కొన్నాడు. నన్నయది స్వతంత్రనువాదం లేదా అనుసృజన (Transcreation), నన్నయ ఇతివృత్తానికి ప్రాధాన్యమిచ్చాడు. కవిత్రయంలో నన్నయకు తర్వాత తిక్కన, ఎఱ్ఱనలు కూడా భారతాంధ్రీకరణలో స్వతంత్ర

రచనా రీతులను, స్వయం ప్రతిభలను చూపి ఆంధ్రులకు ఆదిగ్రంధమైన మహాభారతాన్ని ఒక స్వతంత్ర కావ్యంగా తీర్చిదిద్దారు. కవిత్రయ భారతంలో ప్రారంభమైన తెలుగు అనువాదం నేటివరకు కొనసాగుతూ రావడమే గాక అభివృద్ధి చెందిందని చెప్పాలి.

నన్నయ్య తర్వాత పేర్కొనదగిన అనువాదకుడు నన్నెచోడుడు ఇతని కుమార సంభవం అనువాద గ్రంథం. గోన బుద్ధారెడ్డి రంగనాథ రామాయణం వాల్మీకి రామాయణానికి అనువాదం.

తిక్కన యుగంలో తిక్కన నుంచి అతని సమకాలీనులైన కేతన, మారన, మంచన అందరూ అనువాదాలు చేశారు. సంస్కృతంలో దండి రచించిన దశకుమార చరిత్రను కేతన తెలుగులోకి అనువాదించాడు. మారన మార్కండేయ పురాణం, మంచన కేయూర బాహు చరిత్ర కూడా అనువాద గ్రంథాలే.

ఎఱ్ఱన యుగంలో కూడా అనువాద గ్రంథాలే ఎక్కువగా వెలువడ్డాయి. నాచన సోమన ఉత్తర హరి వంశం, ఎఱ్ఱన హరివంశం అనువాద గ్రంధాలు. వీటికి మూలం సంస్కృతమే.

శ్రీనాధుని కాలం వరకు ఆంధ్రభాషా సరస్వతిని అలంకరించినవి అనువాద గ్రంథాలే. నన్నయ నాటి నుంచి ఎఱ్ఱన వరకు వచ్చిన అనువాదాలన్నీ స్వేచ్ఛానువాద పద్ధతిలోనే నడిచాయి. కవిత్రయ యుగం నాటికి అనువాద నిర్వచనాలు గాని, సిద్ధాంతాలు గాని వెలువడలేదు. అందువల్లనే పూర్వకవుల అనువాదాల్లో స్వాతంత్ర్యం కన్పిస్తుంది. శ్రీనాధుడు సంస్కృతంలో శ్రీహర్షుని నైషధాన్ని శృంగార నైషధమనే పేర ఆంధ్రీకరించాడు. శ్రీనాధుడు నైషధాన్ని ఎలా అనువాదం చేశాడో తానే చెప్పుకున్నాడు.

“భట్ట హర్ష మహా కవీశ్వరుండు గవికులాదృష్టాద్వపారిధల డొనర్చిన నైషధ శృంగార కావ్యం బాంధ్రభాషా విశేషంబున నశేష మనీషి హృదయంగమంబుగా శబ్దంబనుసరించియు, నభిప్రాయంబు గుఱించియు, భావం బుపలక్షించియు, రసంబు పోషించియు, నలంకారంబు భూషించియు, ఔచిత్యం బాదరించియు, ననౌచిత్యంబు పరిహరించియు, మాతృకాను సారంబున చెప్పబడి విలసిల్లు “నని శ్రీనాధుని కంఠొక్తి. శబ్దం బనుసరించి, అభిప్రాయంబు గుఱించి, భావంబు ఉపలక్షించి, రసంబు షోషించి, అలంకారంబు భూషించి, ఔచిత్యం బాదరించి, అనౌచిత్యంబు పరిహరించి శ్రీనాథుడు నైషధకావ్యాన్ని తెలుగులోకి అనువదించాడు.

రాయల యుగంలో అనువాదాలు కంటే స్వతంత్ర రచనలే ఎక్కువగా వెలువడ్డాయని చెప్పవచ్చు. ఈ యుగంలో వెలువడిన అనువాదాలు పూర్వపు అనువాదాలు కంటే భిన్నంగా ఉన్నాయి. ప్రబంధ కవులు కేవలం కథను మాత్రం గ్రహించి సొంతంగా కావ్యాలు రాశారు.

దక్షిణాంధ్ర యుగంలోను, క్షీణ యుగంలోను స్వతంత్ర కావ్యాలు ఎక్కువగా వెలువడినా అనువాద గ్రంథాలు కూడ వెలువడక పోలేదు. 20వ శతాబ్దంలో ఆంగ్ల సాహిత్య ప్రభావం వలన అనేక అనువాద గ్రంథాలు వెలువడ్డాయి. నవల, కథానిక, స్వీయ చరిత్ర, విమర్శ మొదలైన సాహిత్య ప్రక్రియలు ఆంగ్ల భాషా ప్రభావం వలన తెలుగులో తమ సౌరభాలను వెదజల్లాయి.

కందుకూరి వీరేశలింగం పంతులు ‘రాజశేఖర చరిత ‘ ఆంగ్లంలో గోల్డ్‌స్మిత్ ‘వికార్ ఆఫ్ వేక్ ఫీల్డ్’ అనే నవలకు అనువాదం. క్రీ.శ. 1841వ సంవత్సరంలో పంతులు గారు శ్రీహర్షుని రత్నావళిని, షేక్స్‌పియర్ ‘కామెడి ఆఫ్ ఎఱ్ఱర్స్’ ను

అనువదించాడు. గురుజాడ శ్రీరామమూర్తి అరేబియన్ 'ది స్లీపర్ అవేకన్డ్' ని చిత్ర రత్నాకరమనే పేర అనువదించాడు. అంతేగాక 'మర్చంట్ ఆఫ్ వెనిస్' అనే షేక్స్పియర్ నాటకాన్ని కూడా అనువదించాడు. క్రీ.శ. 1874వ సంవత్సరంలో వావిలాల వాసుదేవశాస్త్రి 'జూలియస్ సీజర్' ను ఆంధ్రీకరించాడు. ఆదిభట్ల నారాయణదాసు 'బాటసారి', గోల్డ్ స్మిత్ 'ది ట్రావెలర్' కి అనువాదం. జాన్‌మిల్టన్ 'కోమస్' ని విశ్వనాథ శాస్త్రి గారు 'కామవిలాసం' పేరుతో అనువదించాడు,, డికెన్స్ 'ఎటేల్ ఆఫ్ టు సిటీస్ 'గుప్త జ్ఞాన'మని కనక సుందరం అనువదించారు. జొనాథన్ స్విఫ్ట్స్ 'గలివర్స్ ట్రావెల్స్' గాలివరు నౌకా చరిత్రలని కాళ్ళకూరి హనుమంతరావు అనువదించారు. షేక్స్పియర్ నాటకమైన 'కింగ్ లియర్ 'కి రెండు అనువాదాలు వెలువడ్డాయి. అవి ఒకటి చెన్నాప్రగడ భానుమూర్తి 'మంద పాల చరిత్ర' రెండవది పరమహంస విద్యానంద స్వామి 'ప్రళయంతక రాజు'.

ఆంగ్ల భాష నుంచి మాత్రమే కాకుండా వంగ, హిందీ, రష్యన్, తమిళ భాషల నుంచి కూడా రచనలు తెలుగులోకి అనువదించబడ్డాయి, వంగ భాష నుంచి శరత్ సాహిత్యాన్ని బొందలపాటి శివరామకృష్ణ అనువదించాడు. రవీంద్రుని రచనలు కూడా తెలుగులోకి అనువదింపబడ్డాయి. రవీంద్రుని గీతాంజలిని అనేకులు అనువదించారు. చలం, బొమ్మకంటి శ్రీనివాసాచార్యులు, జగ్గయ్య, టి అన సూయాదేవి, ఆచంట జానకీ రామ్ పేర్కొనదగిన వారు, రష్యా భాషలో 'మాక్సిమ్ గోర్కీ' 'రచనయైన మదర్‌ని 'అమ్మ' అని క్రొవ్విడి లింగరాజు అనువాదం చేశారు. సుప్రసిద్ధ హిందీ రచయితలైన ప్రేమ్ చంద్, యశ్‌పాల్, జయశంకర్ ప్రసాద్ మొదలైన వారి నవలలు తెలుగులోకి అనువాదాలుగా వచ్చాయి. ప్రేమ్‌చందీ 'గోదాన్' ని పిచ్చయ్య శాస్త్రి అనువదించాడు.

నన్నయ నుండి నేటివరకు తెలుగు సాహిత్యంలో వచ్చిన అనువాద పద్దతులను మూడు రకాలుగా పేర్కొనవచ్చు.

**1. కథానువాద పద్ధతి:**

మూలకథతో పాటు వివిధ పాత్రలను, వివిధ సన్నివేశాలను గ్రహించి రచయితలు తమకు నచ్చిన విధంగా అనువాద రచన చేయడాన్ని కథానువాద పద్ధతి లేక స్వతంత్రానువాద పద్ధతి అని చెప్పవచ్చు. కవిత్రయం వారి అనువాద పద్ధతి స్వతంత్రానువాద పద్ధతి.

**2. భావానువాద పద్ధతి:**

ఈ పద్దతిలో అనువాదకుడు మూలంలోని కథతో పాటు భావాలను అనుసరిస్తూ మూల భావాలను ఉచితమైన భాషలో, సుందరమైన శైలిలో కొన్ని సందర్భాల్లో స్వతంత్రించి, మరికొన్ని సందర్భాల్లో మూల విధేయుడై అనువదిస్తాడు. ఈ పద్దతిని స్వతంత్రా స్వతంత్రానువాద పద్ధతి లేక భావానువాద పద్దతి అని అంటారు. శ్రీనాధుని అనువాదాలు ఈ కోవకి చెందినవే.

**3. పదానువాద పద్ధతి:**

అనువాదకుడు మూలంలోని కథను, భావాన్ని గ్రహించి ప్రతి పదానికి సమానార్థకాన్ని చేకూర్చి అనువాదం చేయడమే పదపదానువాద పద్ధతవుతుంది.

**ఉదాహరణ:** పురాణేతి హాసాలను అనువదించడానికి స్వతంత్రానువాద పద్ధతిని, కావ్యాలను ఆంధ్రీకరించడానికి స్వతంత్రా స్వతంత్రానువాద పద్ధతిని, నాటకాలను అనువదించడానికి అస్వతంత్రానువాద పద్ధతిని ఆంధ్రానువాదకులు అవలంబించారు. నేడు అనువాదం సాహిత్య విషయానికే కాకుండా శాస్త్ర విషయాలకు కూడా వ్యాపించింది.

క్రీ.శ. 1953వ సంవత్సరంలో ఆంధ్ర రాష్ట్రం ఏర్పడింది. 1966వ సంవత్సరంలో ప్రాంతీయ భాషలను అధికార భాషలుగా నిర్ణయించడం జరిగింది . తత్ఫలితంగా ప్రాథమిక, ఉన్నత విద్యాబోధన ప్రాంతీయ భాషలోనే జరగాలని ప్రభుత్వం నిర్ణయించింది. తెలుగులో పాఠ్యగ్రంథాలను తయారుచేసే భాద్యత తెలుగు అకాడమీ స్వీకరించింది. ఒకటవ తరగతి నుంచి విశ్వవిద్యాలయ స్థాయి వరకు వివిధ అంశాలకు సంబంధించిన పాఠ్య గ్రంథాలను నిష్ణాతుల చేత తయారు చేయించింది. తెలుగును అధికార భాషగా చేయడం వలన పరిపాలనకు సంబంధించిన విషయాలను అనువదించాల్సిన అవసరం ఏర్పడింది. కాబట్టి 1980వ సంవత్సరంలో పరిపాలన న్యాయం పదకోశాలను తయారు చేసింది. శాస్త్ర రంగంలో కూడా అనువాదాలు చేయ సంకల్పించింది. శాస్త్రానువాదాల్లో కూడా ముందంజ వేయాలనే దృక్పథంలో విభిన్న శాస్త్ర పదకోశాలను తయారు చేశారు. అందులో భౌతిక, రసాయనిక, జీవ, గణిత, గణాంక, రాజనీతి శాస్త్రాలు పేర్కొనదగినవి, తెలుగు అకాడమీ కృషి ఫలితంగా నేడు ఎన్నో అనువాద గ్రంథాలు వెలువడ్డాయి.

అనేక భాషల నుంచి తెలుగులోకి సాహిత్య, సాహిత్యేతర గ్రంథాలు అనువదించబడ్డాయి. చతుర, విపుల, ఇతర పత్రికల్లో ప్రచురించబడే కథలు, కథానికలు, నవలలు వివిధ భాషల నుంచి తెలుగులోనికి అనువదించినవే. చందమామ ఒక భాషలోని కథలను వివిధ భాషల్లోకి అనువదించి ప్రచురిస్తోంది. ప్రభుత్వ సంస్థలైన అకాడమీలే కాక బుక్ ట్రస్టులు, విశ్వవిద్యాలయాలు కూడా తమవంతు కృషి చేస్తున్నాయి. తెలుగులో అనువాద సిద్ధాంతానికి, సమస్యలకు సంబంధించిన పుస్తకాలు కూడా ప్రచురింపబడుతున్నాయి. రాచమల్లు రామచంద్రా రెడ్డి "అనువాద సమస్యలు", డా॥ ఎస్. అక్కిరెడ్డి "అనువాద సిద్ధాంతాలు" పేర్కొనదగినవి.

## 1.4. అనువాద సమస్యలు:

అనువాదం రెండు భాషల మధ్య జరుగుతుంది. ఆ భాషలే మూల భాష, లక్ష్య భాషలు. మూల భాషకు సంబంధించిన విషయాన్ని లక్ష్య భాషలోకి అనువదించేటప్పుడు అనువాదకుడు భాషా స్వరూప స్వభావాలకు సంబంధించిన రెండు సమస్యలను ఎదుర్కొంటారు. అవి:

1. భాషా నిర్మాణం
2. సాంస్కృతిక స్వరూపం.

ఈ రెండు పరస్పరం ఒకదానినొకటి ప్రభావితం చేసుకుంటాయి.

మానవజాతి అంతా ఒకటే అయినా స్వభావరీత్యా ప్రతి మనిషి ఏ విధంగా భిన్నంగా ఉంటాడో అలాగే ప్రతిభాషా అటు భాషా నిర్మాణంలోనూ, ఇటు సంస్కృతిలోనూ ప్రత్యేకతలను కలిగి వుంటుంది. అందుకే ఒక భాషా విషయాన్ని మరొక భాషలోకి అనువదించేటప్పుడు, సమస్యలనేవి ఎదురవుతూ ఉంటాయి. వీటినే అనువాద సమస్యలు (Translation Problems) అని అంటారు. అసలు అనువాదం అనగానే మనకు స్ఫురించేది అందులో ఎదురయ్యే సమస్యలే. అనువాదం ఎంతో సమస్యాత్మకం అయినప్పటికీ ఆ కార్యాన్ని సమర్థవంతంగా నిర్వహించడానికి ఎందరో అనువాదకులు కృషిచేస్తున్నారు.

అనువాదం చేసేటప్పుడు ఏ మాటకా మాట అనువదించాలా? ఏ వాక్యానికా వాక్యం అనువదించాలా? అనే సంశయం సమస్య ఏర్పడడం సహజం. కాబట్టి బాగా ఆలోచించి ఏది రమణీయమైన పద్ధతో నిర్ణయించుకొని అనువాదకుడు ఒకే విధానాన్ని చివరి వరకు అనుసరించాలి. ఉదాహరణకు ఒక నవలను అనువాదం చేయాలనుకుంటే అనువాదకుడు

అందులోని కథను ఉన్నదున్నట్లుగా తెలుగులో రాయడం మాత్రమే కాదు ఆ నవలలోని శైలిని వాక్య సరళిని, ఆ భాషలోని నుడికారాన్ని తన భాషలోకి అందంగా తీసుకురావాలి. అంతేకాకుండా ఆ భాషా సంప్రదాయాలను కూడా తెలుసుకోగలగాలి. వీటన్నింటి పరిజ్ఞానం లేకుండా కేవలం భాషా పరిజ్ఞానాన్ని ఆధారంగా చేసుకొని అనువాదం చెయ్యాలని ప్రయత్నిస్తే ఆ రకమైన అనువాదాలు పాఠకులను ఆకట్టుకోకపోవచ్చు. అందుకే అనువాద మనేది అసిధారా వ్రతం లాంటిదని అంటారు. అనువాదకునికి వుండే స్వాతంత్ర్యం పరిమితమైంది. అనువాదంలో అనువాదకుని భావాలను, అభిప్రాయాలను పొరపాటుగానైనా చేరనీయకూడదు.

ఏ భాషకు సంబంధించిన అనువాదాలనైన సాహిత్యానువాదాలు, సాహిత్యేతరానువాదాలు అని రెండు విధాలుగా చెప్పవచ్చు. సాహిత్యం ఒక జాతి సంస్కృతిని, ఆచారాలను విశ్వాసాలను ప్రతిఫలింపజేస్తుంది. సాహిత్యాన్ని అనువదించేటప్పుడు, అనువాదకుడు అనేక సమస్యలను ఎదుర్కోవాల్సి వుంటుంది. ఒకే భాషా కుటుంబానికి చెందిన భాషల్లోని సాహిత్యాన్ని అనువదించడమనేది కొంతవరకు సులభం. కారణం అవి ఒకే సంస్కృతిని, నిర్మాణాలను కలిగి ఉండడమే. ఆ రకమైన సారుప్యం ఏమాత్రం లేని భాషల మధ్య అనువాదం జరిగేటప్పుడు సమస్యలు అధికంగా ఏర్పడతాయి. ఉదాహరణకు తెలుగు, ఆంగ్ల భాషలు వేర్వేరు సంస్కృతులను కలిగి వేర్వేరు భాషా కుటుంబాలకు సంబంధించినవై వేర్వేరు భాషా నిర్మాణాలను కలిగి వున్నందువల్ల వీని మధ్య జరిగే అనువాదాల్లో సమస్యలు ఏర్పడతాయి.

ప్రతి భాషకి కొన్ని ప్రత్యేకమైన సొబగులు, సుళువులూ ఉంటాయి. అలాగే ఏ భాషా లాలిత్యం, సౌలభ్యం ఆ భాషకు ఉంటాయి. వాటన్నింటిని పూర్తిగా అనువాదంలో తీసుకు రాగలగటం సమస్యలతో కూడినటువంటిది. అలాంటి సందర్భాల్లో మాటకు మాట అనువాదం (పద పదాను వాదం) చేస్తే వెగటుగా ఉంటుంది.

## అనువాదంలో ఎదురయ్యే సమస్యలు రెండు విధాలు:

1. భాషా సమస్యలు.
2. సాంస్కృతిక సమస్యలు.

## భాషా సమస్యలు:

మూల భాషా నిర్మాణానికి, వ్యాకరణాంశాలకు మధ్య ఉన్న భేదం వల్ల అనువాదకులకు అనువాదంలో ఎదురయ్యే సమస్యలే భాషా సమస్యలు. ఈ భాషా సమస్యలను ఆరు రకాలుగా విభజించుకోవచ్చునని పి. నిర్మల పేర్కొన్నారు.

1. ధ్వనుల భేదం వల్ల ఏర్పడే సమస్యలు.
2. పదాలు-నుడికారాలు వాటి అర్థ విశేషాల్లో ఏర్పడే సమస్యలు
3. పద నిర్మాణ క్రమం వల్ల ఏర్పడే సమస్యలు.
4. వాక్య భేదాలు వాని ప్రయోగాల వల్ల ఏర్పడే సమస్యలు
5. ఛందస్సు వల్ల ఏర్పడే సమస్యలు
6. అలంకారాలు, ప్రాసల వల్ల ఏర్పడే సమస్యలు.

**1. ధ్వనుల భేదం వల్ల ఏర్పడే సమస్యలు:**

మూల భాషా ధ్వనులను లక్ష్య భాషా ధ్వనులుగా మార్చి (లిప్యంతరీకరణంగా) రాసేటప్పుడు ధ్వని ఉచ్చారణాదుల్లో సమస్యలేర్పడుతాయి. మూలభాషా విషయాన్ని లక్ష్య భాషలోకి మార్చేటప్పుడు సరైన సమానార్థకాలు దొరకనప్పుడు వాటిని నిరను వాదాలుగా గ్రహించటం జరుగుతుంది.

ఉదా: పేర్లు (Proper Name) మొదలైనవి. వీటిని లిప్యంతరీకరణం గానో లేదా లేఖానువాదంగానో (Transliterational Transcription) అనువదించాల్సి వస్తుంది. మూల భాషలోని ధ్వనులు లక్ష్యభాషలో లేనందువల్ల మూల భాషా పదాలను అనువదించటం ఒక సమస్య అవుతుంది. ఉదా: Soyuz, Coffee వీటిని తెలుగులో సోయజ్, కాఫీ అని రాయడం జరుగుతుంది. ఇంగ్లీషు 'Z' తెలుగు 'జ్' ల ఉచ్ఛారణ ఇంగ్లీషు 'f' తెలుగు 'ఫ' ల ఉచ్చారణ నిజానికి ఒకటి కాదు. మూల భాషలోని ధ్వనులు లక్ష్య భాషలో లేనప్పుడు లక్ష్య భాషా ధ్వనులకు సమీపంగా ఉన్న ధ్వనులనే గ్రహించడం జరుగుతుంది.

**2. పదాలు నుడికారాలు వాటి అర్థ విశేషాల్లో ఏర్పడే భేదాలు:**

**(అ) పదాలు-వాటి అర్థ విశేషాలు:**

ఉదా: Temple

ఒక పదానికి ఒకటి కన్నా ఎక్కువ అర్థాలున్నప్పుడు ఏ సందర్భంలో ఏ అర్థాన్ని గ్రహించాలనేది అనువాదకుడికి సమస్యగా పరిణమిస్తుంది.




ఇలా ఒక పదానికి ఒకటి కంటే ఎక్కువ అర్థాలుండడంతో ఏ అర్థాన్ని గ్రహించాలన్నది అనువాదకుడికి సమస్యగా ఉంటుంది. అలాంటప్పుడు అనువాదకుడు సందర్భాన్ని బట్టి సహజ సంబంధం గల పదాల కలయికను బట్టి అనువాదార్థాన్ని గ్రహించాలి. ఈ రకమైన సమస్యలు జంతు శాస్త్ర దత్తాంశంలో చాలా కనిపిస్తున్నాయి.

పదాల కలయిక వల్ల పదబంధాలేర్పడతాయి. పద బంధం అనువాదంలో వాటి అర్థాలు, అర్థచ్ఛాయలు తెలియకపోతే సమస్యలెదురవుతాయి.

ఉదా: Old Church




పటంలోని అర్థాలన్నింటికి ముసలి, ప్రాచీన, పాత అనే అర్థాలు వస్తాయి. ఇంకా ఈ ఉదాహరణల్లో 'Old" అనే పదానికి వివిధార్థాలున్నాయి. మరి Old church అనే ప్రయోగాన్ని అనువదించాలంటే ఏ అర్థాన్ని తీసుకోవాలి అనేది సమస్య. అందుకే అనువాదకులకు మాటల కలయికలో సందర్భానుసారంగా వచ్చే అర్థాలు, అర్థచ్ఛాయలు తెలిసి ఉండాలి. లేకపోతే ఏ పదం ఏ పదబంధం ఏ అర్థంలో ఉపయోగించాలో తెలియక సమస్య ఏర్పడుతుంది.

**(అ) నుడికారాలు-వాటి అర్థ విశేషాలు:**

నుడికారమనేది ఒక భాషకు ప్రత్యేకమైన పదబంధం. దీన్నే 'జాతీయం' అని అంటారు. నుడికారాలు, పలుకుబళ్ళు,, విశిష్ట పద బంధాలనేవి జాతీయానికి పర్యాయపదాలు. ఆంగ్లంలో జాతీయాలను 'Idioms' అని అంటారు. ఇవి ఒక భాషలో ప్రత్యేకతని కలిగి వుంటాయి. కాబట్టి మరో భాషలోకి అనువదించేటప్పుడు సమస్య వస్తుంది. నుడికారాలు, జాతీయాలు మొదలైన వాటిలో ఒక జాతి సంస్కృతి, ఆచార వ్యవహారాలు, నమ్మకాలు ప్రతిఫలిస్తాయి. కాబట్టి వీటిని అనువదించడం కష్టం.
ఉదా: Dressed Chicken, red light area

మొదలైన ఇంగ్లీష్ నుడికారాలకు తెలుగులో సమానార్థకాలు లేవు. అలాంటప్పుడు అనువాదంలో సమస్య వస్తుంది.

**3. పద నిర్మాణ క్రమంలో ఎదురయ్యే సమస్యలు:**

ఒక్కొక భాష ఒక్కొక్క విధమైన నిర్మాణ క్రమాన్ని కలిగి వుంటుంది. మూల భాషా నిర్మాణ క్రమాన్ని లక్ష్యభాషలోనికి అనువదించాలంటే సమస్య ఎదురవుతుంది. ఆంగ్లంలో క్రియా విశేషణం క్రియకు తర్వాత వస్తే, తెలుగులో క్రియకు ముందు వస్తుంది. అలాగే విభక్తి ప్రత్యయం తెలుగులో నామవాచకానికి తర్వాత వస్తే ఆంగ్లంలో నామవాచకానికి ముందు వస్తుంది. ఇటువంటి భేదాలుండడం వల్లే పద నిర్మాణ సంబంధమైన సమస్యలు ఎదురవుతాయి.

ఉదా: Rama went to Madras

రాముడు. మద్రాసుకు వెళ్ళాడు.

**4. వాక్య భేదాలు-ప్రయోగాల సమస్యలు:**

మూల లక్ష్య భాషా వాక్యాల్లో వాక్య ప్రయోగాల్లో ఎదురయ్యే వైవిధ్యం. క్లిష్టత వల్ల ఆనువాదంలో ఎదురయ్యే సమస్య ఇది. ఉదాహరణకు ఆంగ్ల భాష నుంచి తెలుగులోకి అనువదించాలంటే ఎదురయ్యే సమస్యల నిక్కడ ఒక్కసారి ప్రస్తావించుకోవచ్చు. ఆంగ్ల భాష కర్త, క్రియ, కర్మ అనే నిర్మాణక్రమాన్ని కలిగి వుంటే తెలుగు కర్త, కర్మ, క్రియ అనే నిర్మాణ

క్రమాన్ని కలిగి వుంది. అటువంటప్పుడు, ఆంగ్ల భాషా వాక్య నిర్మాణ క్రమాన్ని తెలుగు భాషా వాక్య నిర్మాణక్రమానికి అనుగుణంగా మార్చి అనుసరించాలి.

ఉదాహరణ: I have read a good book (English)

నేను మంచి పుస్తకాన్ని చదివాను (తెలుగు)

పై ఉదాహరణలోని మూలభాషా వాక్య నిర్మాణం లక్ష్య భాషా వాక్య నిర్మాణానికి అనుగుణంగా మార్చబడింది. అలాకాక మూలభాషా వాక్య నిర్మాణంలోనే అనువదిస్తే హాస్యాస్పదంగా ఉంటుంది. అలాగే ఇంగ్లీషులో ఉపవాక్యాల సహాయంతో పెద్ద పెద్ద వాక్యాలేర్పడతాయి. కాని తెలుగులో పెద్ద వాక్యాలు అరుదు. భాషలో నిర్మాణ సంబంధంగా ఇలాంటి భేదం ఉన్నప్పుడు అనువాదంలో సమస్య వస్తుంది. ఇంగ్లీషు నుంచి తెలుగులోకి ఒక సంక్లిష్ట వాక్యాన్ని అనువదించాలంటే మూలభాషలో వలె ఒకే వాక్యంగా కాకుండా లక్ష్య భాషా నిర్మాణానికనుగుణంగా చిన్న చిన్న వాక్యాలుగా విడగొట్టుకొని అనువదించాల్సి వుంటుంది. ఇది కూడ అంత సులభమైన పనికాదు. ఎందుకంటే ఆ విధంగా విడగొట్టడం వల్ల మూలభాషా వాక్యార్థానికి ఏమైనా భంగం కలగకుండా చూసుకోవాల్సి ఉంటుంది.

కర్మణి ప్రయోగ వాక్యాలను అనువదించడంలో కూడా సమస్యలు ఎదురవుతాయి. కర్మణీ ప్రయోగాలు కొన్ని భాషలకు సహజం. కొన్నిటికి అసహజం. ఉదా: ఇంగ్లీషునుంచి కర్మ ప్రధాన వాక్యాలను తెలుగులోకి అనువదించాలంటే సమస్య ఎదురవుతుంది.

ఉదాహరణ: Avinash was hit by Sakti (English)

అవినాష్ శక్తి చేత కొట్టబడినాడు (తెలుగు).

'బడు' ప్రయోగం తెలుగు భాషకు అసహజం. శక్తి అవినాష్‌ని కొట్టాడు అనేది తెలుగు వాక్యానికి సహజమైన స్వభావ సిద్ధమైన ప్రయోగం.

**నానార్థాలు:**

ఒకే పదానికి ఒకటి కంటే ఎక్కువ అర్థాలుంటే వాటిని నానార్థాలంటారు. నానార్థ పదాలను అనువదించేటప్పుడు ఏ పదాన్ని ఎప్పుడు, ఏ అర్థంలో గ్రహించాలనేది అనువాదకునికి సమస్యలవుతుంది.

ఉదా: హరి

| | | |
|---|---|---|
| 1. విష్ణువు | 2. ఇంద్రుడు | 3. చంద్రుడు |
| 4. యముడు | 5. సింహం | 6. గుఱ్ఱం |
| 7. కోతి | 8. పాము | 9. గాలి |
| 10. కిరణం | 11. కప్ప | 12. చిలుక |
| 13. పచ్చనిది | 14. బంగారు వర్ణం | |

అని అనేకార్థాలున్నాయి. ఏ సందర్భంలో ఏ అర్థాన్ని గ్రహించాలన్నది అనువాదకునికి సమస్య.

**పర్యాయ పదాలు:**

ఒకే భావాన్ని వ్యక్తీకరించడానికి పెక్కు మాటలను వాడితే అవి పర్యాయ పదాలవుతాయి. ఆ పర్యాయ పదాల్లో కూడా ఏ పదాన్ని ఎప్పుడు వాడాలనేది సమస్య. వీటిని సందర్భానుసారంగా వాడాలి.

ఉదా: వీధి–దారి, మార్గం.

మూల వాక్యంలో ఒకే అర్థంలో మూడు రకాల పదాలను వెతుక్కోవడం అన్నది పర్యాయ పదాల వాడుక వల్ల అనువాదంలో ఎదురయ్యే సమస్యలు.

**5. ఛందస్సు, అలంకారాల్లో భేదం ఉండడం వల్ల ఏర్పడే సమస్యలు:**

ఛందస్సు పద్య లక్షణాన్ని నిర్ణయించే సూత్రం. అలంకారం పద్యానికి స్ఫూర్తిని, స్పష్టతని, సౌందర్యాన్ని చేకూరుస్తుంది. ఛందో అలంకారాలు ఒక్కొక్క భాషలో ప్రత్యేకతని కలిగి ఉంటాయి, వీటిని మూల భాష నుంచి లక్ష్య భాషలోకి అనువదించేటప్పుడు సమస్య ఏర్పడుతుంది. ఇంగ్లీషు నుంచి తెలుగులోకి పద్య కావ్యాలను అనువదించాలంటే అనువాదకుడు శైలికి సంబంధించిన సమస్యని ఎదుర్కోవాల్సి వస్తుంది.

తెలుగులో పద్యాలను వృత్తాలుగాను, జాతులుగాను విభజించడం జరిగింది. ఒక్కొక్క పద్యానికి ఒక్కొక్క లక్షణం వుంది. తెలుగులో అలంకారాలను శబ్దాలంకారాలు, అర్థాలంకారాలు అని విడగొట్టవచ్చు. ఇంగ్లీషు ఛందస్సుకి, అలంకారానికి, తెలుగు ఛందస్సుకి అలంకారానికి భేదాలున్నాయి. ఈ భేదాలే అనువాదాల్లో సమసమస్యలుగా పరిణమిస్తాయి.

ఉదా: తెలుగులో 'సుమతి శతకం' నీతి పద్యాల కావ్యం. దీన్ని ఆంగ్లంలోకి అనువదించినప్పుడు తెలుగులోని అర్థ స్ఫూర్తి, శృతిలయలు ఇంగ్లీషులో అంతగా స్పష్టం కాలేదు. అంతేకాకుండా తెలుగులోని సహజత్వం ఇంగ్లీషులో ప్రతిఫలించలేదు.

పైన పేర్కొన్న భాషా సమస్యలు సాధారణంగా అనువాదాల్లో కన్పించేవే.

**సాంస్కృతిక సమస్యలు:**

ఇంగ్లీషుని తెలుగులోకి మార్చే సందర్భాలలో కొన్ని సాంస్కృతికమైన ఇబ్బందులు కూడ ఎదురవుతాయి.

ఉదాహరణకి ఇంగ్లీషులో 'మై మదర్, యువర్ మదర్' బంధాలను తెలుగులోకి అనువదించేటప్పుడు యడాగమ సంధితో "నాయమ్మ, నీయమ్మ" అని అనువదిస్తే నీచ్చార్థం ధ్వనించే అవకాశం వుంది. మూలంలో బహువచనం లేకపోయినా తెలుగు నుడికారానికి తలఒగ్గి, వీటిని "మా అమ్మ, మీ అమ్మ" అని మార్చితే బాగుంటుంది.

అమెరికాలో బేస్‌బాల్ బహుళ జనాదరణ పొందిన ఆట. అమెరికా వారు మాట్లాడే భాషలో ఈ ఆటకి సంబంధించిన ఉపమానాలు, రూపకాలు అనేకం ఉంటాయి. వాటిని యథాతథంగా ఇంగ్లీషులోనే ఉంచినా, భావం తెలుగువారికి అర్థం కాదు. ఆటలో పరిచయం లేకపోవటం వలన, ఉదాహరణకి "హి హిట్ ఎ హోం రన్" (He hit a home run) అంటే "వాడి ప్రయత్నం బాగా ఫలించింది" అని అర్థం "ఎ బాల్ పార్క్ ఫిగర్" (A ball park figure) అంటే "అంచనా" లేదా సుమారుగా చెప్పడం. "గొటు బేట్ ఫర్ సంవన్" (Go to bat for some one) అంటే మరొకరి తరుపున వకాల్తా పుచ్చుకుని సమర్ధించటం అని కాని, మరొకరికి చేయూత ఇవ్వటం అని కాని అర్థం వస్తుంది. వీటిని సమానార్థకాలైన ఏ క్రికిట్ పరిభాషలోనో అనువదించాలి లేదా పైన ఉదహరించిన మాదిరి తెలుగు నుడికారంతో అనువదించాలి.

అదేవిధంగా తేదీ, నెలా రాసే పద్ధతి ప్రపంచంఅంతా ఒకే ఒరవడిలో లేదు, వీటిని మనకి అలవాటైన రీతిలో రాసుకోవాలి. మూలంలో వున్న కొలమానాలను మెట్రిక్ పద్ధతిలోకి మార్చి రాయాలి. మిలియన్లని, బిలియన్లని లక్షలు, కోట్లు అని మార్చటమే కాకుండా సున్నాలను గుంపులా విడగొట్టి, కామాలు పెట్టే తీరులో తేడాని గమనించాలి. (ఒక మిలియన్‌ని 1,000,000 అని రాస్తారు కాని పది లక్షలను 10,00,000 అని రాయాలి) డాలర్లని రూపాయలలోకి మార్చి చూపదలుచుకుంటే వాటి మారకపు విలువ కూడా ఇస్తే వ్యాసం కాలదోషానికి గురికాదు. ఈ విషయాలు ప్రధానాంశాలు కాకపోయినా ఇటువంటి జాగ్రత్తలు పాటిస్తే అనువాదం రాణిస్తుంది. రక్తికడుతుంది.

## 1.5. రాదగిన ప్రశ్నలు:

1) అనువాదం అంటే ఏమిటి? లక్షణాల గురించి వివరించండి?

2) అనువాద పద్ధతులను సోదాహరణంగా వివరించండి?

3) అనువాద సమస్యలను విపులీకరించండి?

## 1.6. ఆధార గ్రంథాలు:

1) రాచమల్ల రామచంద్రరెడ్డి - అనుకార సమస్యలు.

2) జీవశాస్త్ర పదానువాదం - టి. రాజేశ్వరి.

**డా॥ కె. లలితకుమారి**

## పాఠం - 2

# అనువాదం

**విషయ క్రమం:**

**2.0.** అనువాదం-చరిత్ర

**2.1.** అనువాదం-విధానాలు

**2.2.** అనువాద సూత్రాలు

**2.4.** అనువాదం-పరిష్కారాలు

**2.5.** రాదగిన ప్రశ్నలు

**2.6.** ఆధార గ్రంథాలు

### 2.1. అనువాదం-చరిత్ర:

ఒక భాషలోని భావాలను, ఆలోచనలను మరొక భాషలో వ్యక్తీకరించే పద్ధతిని అనువాదమని, భాషాంతరీకరణమని తర్జుమా అని అంటారు. ఏ భాష నుంచి భావాలను, ఆలోచనలను గ్రహిస్తామో దానిని మూలభాష (Source Language) లని, ఏ భాష అయితే ఆ విషయాలను గ్రహిస్తుందో దానిని లక్ష్య భాష (Target Language) అని అంటారు. అనువాదం ఏక కుటుంబానికి చెందిన భాషల మధ్యగాని, భిన్న కుటుంబాలకు చెందిన భాషల మధ్యగాని లేక మాండలికాల మధ్యగాని జరగవచ్చు.

మానవుడు తన మనస్సులోని అభిప్రాయాలను బహిర్గతం చేయాలని ప్రయత్నించినప్పుడు, అంతవరకు వ్యవహారంలో ఉన్న సంజ్ఞలు సరిపోకపోవటం వలన అంతకన్నా శక్తివంతమైన ఉపకరణల అవసరం ఏర్పడింది. అప్పుడు ప్రజల భాషావసరాన్ని గుర్తించారు. తత్ఫలితంగా, భాషలు ఏర్పడినవి. ఈ చరిత్ర ప్రతి భాషకు వర్తిస్తుంది. మానవ ప్రయత్నం వల్ల భాషాభివృద్ధి జరిగింది. మానవుల బుద్ధి వికాసాలకు, ఐక్యతకు సాధనలకు దోహదం చేసిన విశిష్టమైన ఉపకరణం భాష.

అమెజాన్ నదీ తీరంలోని ఒక వ్యక్తి కనేకలకు గోదావరి నదీ ఒడ్డున మరొక వ్యక్తి కనే కలకు సామ్యం ఉండదు. 'ఆలోచన' అనే పదాన్ని విస్తృతార్థంలో ఉపయోగిస్తే అది ప్రపంచాలోచనని సూచిస్తుంది.

ఒక దేశం తన ఆలోచనాభివృద్ధి వల్ల విజ్ఞాన విషయాల్లో అభివృద్ధి చెందినప్పుడు, మిగిలిన దేశాలకు కూడ ఆ ప్రయోజనాలను సంపూర్ణంగా తెలియజేయాలి. ఒక వ్యక్తి తాను మాత్రం విద్యాధికుడై ఉంటే చాలు అనే భావన ఉండకూడదు. అతను ఆర్జించిన విద్యను మరొకరికి సంపూర్ణంగా అందజేయాలి. ఇటువంటి ప్రయోజనాల కోసం అనువాద కళ ఆవిర్భవించింది. మొట్టమొదటి సారిగా ఈ కళ దుబాసీలతో ప్రారంభమైంది. పుట్టుకతో భాషకు లిపి లేనందు వల్ల పూర్వం అనువాదం వాగ్రూపంలో మాత్రమే ఉండేది. లిపి ఏర్పడిన తర్వాత లిఖిత రూపంలో కూడా అనువాదం చేయడం ప్రారంభించారు. ఉదాహరణకు అనేక సంవత్సరాలు చైనీయుల, జపనీయుల మధ్య భావ వినిమయం వాగ్రూపంలో మాత్రమే ఉండేది. జపనీయులకు ప్రత్యేకమైన లిపి ఏదీ లేదు. క్రీ.శ. 1వ శతాబ్దంలో వారు చైనా లిపిని ఉపయోగించి లిఖిత రూపంలో కూడ భావ వినిమయానికి ప్రయత్నించారు.

**పాశ్చాత్య దేశాల్లో అనువాద ఆవిర్భావ వికాసాలు:**

పాశ్యాత్య దేశాల్లో క్రీ.పూ. 3000 సంవత్సరాల నాటికే అనువాదం అన్న భావన ఉండేదని భావించవచ్చు. పాశ్చాత్య నాగరికతా చిహ్నంగా ప్రకాశించే గ్రీకు దేశం అనువాదానికి పుట్టినిల్లు.

క్రీ.పూ. 2100 సంవత్సరాలనాడు హమరాబి శాసనకాలంలో బాబిలోనియా బహుభాషా భాషిత నగరంగా విల్లసిల్లింది. రాజాజ్ఞలను ప్రజలందరికీ తెలియజేయాలనే ఉద్దేశ్యంలో భిన్న భాషలకు సంబంధించిన తులనాత్మక నిఘంటువులను తయారు చేశారు.

క్రీ.పూ. 4, 5 శతాబ్దాల మధ్య కాలంలో యూదులు సామూహికంగా ఒక చోట సమావేశమై ధర్మశాస్త్రాన్ని వినే వారు. హిబ్రూ భాష రానివారు కూడా ఆ సమూహంలో ఉండేవారు. వారి కోసం దుబాసీలు హిబ్రూ భాష నుంచి ఆర్మేక్ భాషలోకి అనువాదం చేసి వారికి చెప్పేవారు. బైబిలు పాత నిబంధన క్రీ.పూ.130లోనే వివిధ పండితులచే గ్రీకు భాషలోనికి అనువదించబడింది.

నైలునది ఒడ్డున ఏటవాలుగా ఉన్న ఒక రాతిపై క్రీ.పూ 300 సంవత్సరాల నాటి శిలాశాసనం ఒకటి కనిపిస్తుంది. "Rosotte Stone" అని పిలువబడే ఈ శాసనంలో ఒక సందేశం గ్రీకు, ఈజిప్టు భాషల్లో రాయబడి ఉందని హెచ్.లక్ష్మి పేర్కొన్నారు.

క్రీ.పూ. 3వ శతాబ్ధిలో పశ్చిమ దేశస్థులైన రోమన్లు గ్రీకుల ఆధిపత్యం కింద ఉండడంతో వారి సంస్కృతిని, మతాన్ని, సంప్రదాయాలను రోమన్లు అనుసరించారు. తర్వారా వారి భాషా పదజాలాన్ని కూడా గ్రహించారు. గ్రీకులు రోమన్లకు అర్థమయ్యే విధంగా వారి భాషలోనూ ఆనాడు, రాజ భాషైన గ్రీకులోను శాసనాలు రాయించి ఉండొచ్చునని చరిత్రకారుల అభిమతం.

గ్రీకు దేశంలో తర్జుమాలు విరివిగా జరిగాయి. గ్రీకు భాషలోని హోమర్ 'ఒడిస్సి' లాటిన్ భాషలోకి 'లివియన్ ఆంద్రొనికస్' చే క్రీ.పూ 240లో అనువాదం చేయబడింది. లాటిన్ భాషా పండితులైన కోటులస్, కెరో గ్రీకు భాషలో ఉన్న గ్రంథాలను తరచుగా లాటిన్ భాషలోకి తర్జుమా చేశారు. క్వింటిలియన్, సీజర్, హోరస్, కాటలస్ మొదలైన వారు ఆనాడే అనువాద సమస్యలను గూర్చి అధ్యయనం చేశారు. సీజరో, హోరస్‌లు అనువాదంపై వెల్లడించిన దృక్పధాలు తర్వాతి అనువాదాకులపై ప్రభావాన్ని చూపాయి.

క్రీ.పూ. 1వ శతాబ్దంలో రోమన్‌లు గ్రీకు సాహిత్యాన్ని తమ భాషలోకి అనువదించుకోవడం వల్ల వారు వారి స్వతంత్ర భావాలను కోల్పోయినట్లనిపిస్తుంది. కాని తమ భాషని, సాహిత్యాన్ని పరిపుష్టం చేయాలనేది రోమన్ల ప్రధానాశయం. ఆశయ సిద్ధి కోసం అనువాదాన్ని సాధనంగా ఉపయోగించుకున్నారు. తత్ఫలితంగా గ్రీకు భాషా పదజాలం రోమన్ భాషలోకి ప్రవేశించింది. అనువాదానికి ఒక నిర్ధిష్టమైన పద్ధతులు, అధ్యయనం లేక పోయినప్పటికి రోమనులు గ్రీకు మహాకావ్యాలను నేర్పుతో తమ భాషలోకి అనువదించుకున్నారు

క్రీ.శ.8-9 శతాబ్దాలలో, అరబ్బీ శాస్త్రవేత్తలు, గ్రీకు విజ్ఞాన వేత్తలు రచించిన శాస్త్ర గ్రంథాలను చదివి అరబిక్ భాషలోకి అనువాదం చేసుకోవడానికి తీవ్రమైన కృషి చేశారు. ఆ కృషి వల్ల చక్కని సాంప్రదాయాలను అనుసరించి అనువాద రంగంలో గణనీయమైన విజయాన్ని సాధించారు. సిరియన్ పండితులు బాగ్దాద్ నగరానికి వచ్చి గ్రీకు పండితుల్లో శ్రేష్ఠులైన

అరిస్టాటిల్, ప్లేటో, గాలెన్ గ్రంథాలను అరబిక్ భాషలోకి అనువదించారు. అందువల్ల బాగ్దాద్ నగరం ఉన్నత అరబిక్‌ల అనువాద పాఠశాలకు కేంద్రం (Centre of a School of Translation) అయింది.

క్రీ.శ. 8వ శతాబ్దంలో మూర్ దేశం 'స్పెయిన్ దేశంపై దండయాత్ర జరిపింది. తత్ఫలితంగా స్పెయిన్‌లో కూడ అనువాదాలు ప్రారంభమయ్యాయి. మూరిష్‌లు గ్రీకు, స్పెయిన్ శాస్త్ర పరిమాణాలను గ్రహించి, వాటిపై ఇష్టంతో అధిక ప్రాధాన్యాన్నిచ్చి స్పెయిన్, గ్రీకు భాషల్లో వెలువడిన ప్రతి విషయాన్ని రోమన్ భాషలోకి అనువదించుకోవడం ప్రారంభించారు. ఆ శతాబ్దంలోనే మరో అనువాద పాఠశాల ఏర్పడి అరబిక్ గ్రంథాలు లాటిన్ భాషలోకి అనువాదం చేయడానికి ప్రయత్నాలు జరిగాయి. ఈ అనువాదాలు అనేక అనర్ధాలకు దారితీశాయి. మొదట లాటిన్ భాషలో ఉన్న గ్రంథాలు గ్రీకులోనికి, గ్రీకు నుంచి అరబిక్ భాషలోకి మరల అరబిక్ నుంచి ఆధునిక లాటిన్‌లోకి అనువదించబడ్డాయి. (మూల లాటిన్-గ్రీకు-అరబిక్-ఆధునిక లాటిన్) ఒకే గ్రంథం రెండు మూడు భాషల్లోకి రెండు మూడు సార్లు అనువదించడంలో అనువాదాలు మూల భాషలోని విషయాన్ని స్పష్టంగా సూటిగా వ్యక్తీకరించలేక పోయాయని తెలుస్తుంది.

క్రీ.శ. 10వ శతాబ్దం వరకు గ్రీకు భాష యూరప్ దేశమంతా విద్యాభాషగా ఉండేది. అందువలన యూరప్ దేశ ప్రజలందరు తమ మాతృభాషలో కాక గ్రీకు భాషలోనే విద్యాభ్యాసం చేసేవారు. కాని 10వ శతాబ్దం నుంచి ఆయా దేశీయ భాషలు అభివృద్ధి చెందనారంభించాయి, ఈ అభివృద్ధి దశలో అనువాదాలు విశిష్టమైన పాత్రను వహించాయి, అంతవరకు ప్రాంతీయ భాషల్లో లిఖిత సాహిత్యం అతిస్వల్పంగా ఉన్నందువల్ల తమ స్వీయ భాషను అభివృద్ధి చేయాలనే దృక్పథంతో ఇతర భాషా సాహిత్యాలను తమ భాషలోకి అనువదించుకున్నారు.

12 వ శతబ్దంలో 'టోరిడో' అనే చోట 'జెరోట్ ఆఫ్ క్రొమ్నా' అనే వ్యక్తి అనువాద ప్రక్రియల్లో ఎక్కువ కృషి చేసి అనువాదకులకు మార్గదర్శకుడయ్యాడు. ఈయన అనేక శాస్త్ర గ్రంథాలను గ్రీకు, అరబ్బీ భాషల నుంచి లాటిన్ భాషలోకి అనువదించాడు.

ఒక శతాబ్దానికి పైగా పండితులకు 'టోరిడో' ముఖ్య నిలయమైంది. ఈ పండితుల్లో ముఖ్యులు ఆంగ్ల తత్వజ్ఞానియైన ఆడిల్లో. ఈయన స్పెయిన్, ఇటలీ, ఫ్రాన్స్, ఉత్తరాఫ్రికా మున్నగు దేశాల్లో విద్యాభ్యాసం చేశాడు, అతని అనువాదాల్లో 'యూక్లిట్ల్' రాసిన 'ఇలియట్స్' ముఖ్యమైంది. దీనిని ఈయన అరబిక్ నుంచి లాటిన్ భాషకు అనువదించాడు, 1200 మూల గ్రీకు గ్రంథాలు టోరిడో పాఠశాల నుండి ఇతర భాషల్లోకి అనువదించాలని ప్రయత్నించారు. 12వ శతాబ్దంలో అనువాదాల స్థాయి పెరిగి సాహిత్యంలో వాటికి గుర్తింపు లభించింది.

## 2.2. అనువాద వర్గీకరణ:

పరిశోధకులు వివిధ ప్రమాణాలను దృష్టిలో పెట్టుకొని అనువాదాలను వర్గీకరించేవారు.

Theodore Savory అనువాదాలను స్థూలంగా నాలుగు విభాగాలుగా విభజించారు.

### 1. నిర్దుష్ట అనువాదం (Perfect Translation):

ఈ విభాగానికి చెందిన అనువాదాలు కేవలం సమాచారాన్ని మాత్రం అందించగలిగినవి. అన్ని రకాలైన వార్తలు, సమాచారాలు, వాఙ్మలాలు, ప్రకటనలు ఈ విభాగానికి చెందుతాయి. ఒక ప్రకటన కర్త తాను ఉత్పత్తి, చేసిన ఒక నూతన వస్తువును ఏవిధంగా ఉపయోగించాలో వివిధ భాషల్లో తెలిపే ప్రకటనలు, ఇందుకు ఉదాహరణగా పేర్కొనవచ్చు, ఇక్కడ

ఉపయోగించిన భాష సరళంగానూ, సూటిగాను ఉంటుంది.

**2. సముచిత అనువాదం (Adequate Translation):**

సామాన్య పాఠకుడికి ఉపకరించే జనాదరణ అనువాదాలన్నీ ఈ కోవలోకి వస్తాయి. ఈ విభాగంలోని అనువాదాలు యధాతధంగాను, వాస్తవంగానూ ఉండకపోవచ్చు. ఎందుకంటే పాఠకుడు తాను చదువుతున్నది మూలమా? అనువాదమా అనే అంశాన్ని గూర్చి ఎక్కువగా ఆలోచించక పోవడం వల్ల ఈ లోపాన్ని గురించి అంతగా పట్టించుకోవాల్సిన అవసరం లేదు. టాల్‌స్టాయ్ రచన 'అన్నా కెరీనా' బొకేషియా రచన 'డెకమరాన్' మొదలైన వాటిని దీనికి ఉదాహరణలుగా ఫేవరీ పేర్కొన్నారు.

**3. మిశ్ర అనువాదం (Composite Translation):**

ఈ అనువాదం అత్యంత ముఖ్యమైంది. సాహిత్యానువాద రచనలన్నీ ఈ విభాగం క్రిందికే వస్తాయి, వీటితోపాటు వ్యాఖ్యానాలు, వేర్వేరు కాలాలకు చెందిన అనువాదాలు ఎంతవరకు సమగ్రమైనవిగా, శ్రేష్ఠమైనవిగా ఉన్నాయనే వాద వివాదాలు ఇందులో చేరతాయి. ఈ విభాగంలో పద్యం నుంచి పద్యానికి, పద్యం నుంచి వచనానికి, వచనం నుంచి వచనానికి అనువదించబడ్డ అన్ని రచనలూ చేరడం వల్ల దీనినొక సమాహారంగా భావించవచ్చు.

**4. శాస్త్ర సాంకేతికాను వాదాలు (Scientific & Technical Translation):**

వైజ్ఞానిక, సాంకేతికానువాదాలన్నీ ఈ కోవకు చెందుతాయి. ఈ విభాగానికి చెందిన అనువాదంలో విషయం (Matter) ప్రధానం కాని విధానం (Manner) ప్రధానం కాదు.

Dryden అనువాద కళను చర్చిస్తూ మూడు రకాల అనువాదాలను పేర్కొన్నాడు.

**1. పదాను వాదం (Metaphrase):**

ఒక రచయిత పదానికి పదం, వాక్యానికి వాక్యం, ఒక భాష నుంచి మరొక భాషలోనికి మార్చడం. దీనికి ఉదాహరణగా ఈయన 16వ శతాబ్దానికి (ఎలిజబెత్ యుగానికి) చెందిన కవి, నాటక కర్త అయిన బెన్ జాన్సన్ అనువదించిన హోరేసిన్ కవిత్వకళ అనే గ్రంథాను వాదాన్ని పేర్కొన్నారు

**2. స్వేచ్ఛాను వాదం (Para Phrase):**

ఒక రచయితను దృష్టిలో పెట్టుకొని అనువాదకుడు పదాలను కాక భావాలను మాత్రమే ఆనువదించడం. ఈ విభాగానికి చెందిన అనువాదకుడు, మూల గ్రంథంలోని భాషాశైలిని కాక ప్రధాన అంశంపై తన దృష్టిని కేంద్రీకరిస్తాడు. మూల గ్రంథాన్ని మార్చి రాయడం కన్నా విస్తృత పరిచి రాయడమే ఇతని ముఖ్యోద్దేశం. వెర్జిలిన్ రచన "ఈనియడ్" ని అనవదించిన రాలర్‌ని డ్రైడన్ దీనికి ఉదాహరణగా పేర్కొన్నాడు.

**3. అనుకరణ (Imitation):**

ఇక్కడ అనువాదకుడు పదాలలో, భావాలలో సందర్భానికి తగినట్లు రెండింటినీ పరిహరించే స్వాతంత్ర్యాన్ని కలిగి వుంటాడు. వాస్తవానికి అనుకరణ అనువాదం కాదు. ఎందుకంటే అనుకరణ అనేది మూలగ్రంథ ప్రధాన విషయంపై గాని, భాషాశైలిపై గాని శ్రద్ధ వహించక మూల గ్రంథం నుంచి తీసుకోబడిన కొన్ని సామాన్య విషయాలను గ్రహించి మూలగ్రంథాన్ని గుర్తుకు తెచ్చే విధంగా రచించిన ఒక క్రొత్త గ్రంథమవుతుంది.

Catford వైశాల్యం స్థాయి, శ్రేణి వీటిని దృష్టిలో పెట్టుకొని అనువాదాలను స్థూలంగా మూడు విధాలుగా విభజించాడు.

**1. వైశాల్యం (Extent):**

మూలగ్రంథ వైశాల్యాన్ని దృష్టిలో పెట్టుకొని అనువాద క్రమాన్ని రెండు విధాలుగా విభజించవచ్చు.

(అ) సంపూర్ణాను వాదం (Full Translation)

(ఆ) పాక్షికాను వాదం (Partial Translation)

**2. స్థాయి (Level):**

అనువాదంలో ప్రయోగింపబడిన భాషా స్థాయిలను ఆధారంగా చేసుకొని అనువాదాలను రెండు విధాలుగా విభజించవచ్చు.

అ) ఆపరిమితానువాదం (Total Translation)

(ఆ) పరిమితానువాదం (Restricted Translation)

**3. శ్రేణి (Rank):**

శ్రేణి ఆధారంగా అనువాదాలు రెండు విధాలు

అ) నిబద్ధ శ్రేణ్యనువాదం (Rank Bound Translation)

ఆ) అనిబద్ధ శ్రేణ్యనువాదం (Rank Unbound Translation)

Nida అనువాద గుణాన్ననుసరించి అనువాదాలను రెండు రకాలుగా వర్గీకరించాడు.

**1) రూపాత్మక అనువాదం (Formal Translation):**

మూలభాషలో ఉన్న గ్రంథ రూప లక్షణాలను లక్ష్య భాషలోనికి పునరుత్పాదన చేయడం.

**2) క్రియాశీలక సమానార్థకం (Dynamic Equivalent):**

మూల భాషా గ్రంథాన్ని చదివినప్పుడు పాఠకుల స్పందన ఎలా వుంటుందో లక్ష్య భాషా గ్రంథాన్ని చదివిన పాఠకుల స్పందన కూడా అలాగే వుండాలి.

ఈ విధంగా పండితులు అనువాదాలను వర్గీకరించారు.

## 2.3. అనువాద సూత్రాలు:

20వ శతాబ్దానికి చెందిన పలువురు పండితులు అనువాద విజ్ఞానంలో పరిశోధనలు జరిపి కొన్ని సిద్ధాంతాలను ప్రతిపాదించారు.

**థియోడర్ సేవరి:**

The arts of Translation అనే గ్రంథములో అనువాద సూత్రాలను పరస్పర విరుద్ధమైన జంట వాక్యాలచే క్రింది విధంగా వివరించాడు. అనువాదాన్ని సేవరి ఈ విధంగా వర్గీకరించాడు.

1. A Translation must give the words of the original.
   అనువాదం ములంలోని పదాలను ఇవ్వగలగాలి.
2. A Translation must give the ideas of the original.
   అనువాదం మూలంలోని భావాలను ఇవ్వగలగాలి.
3. A Translation should read like an original work.
   అనువాదం చదివితే మూలాన్ని చదివినట్లుగానే వుండాలి.
4. A Translation should read live a Translation.
   అనువాదం చదివితే అనువాదాన్ని చదివినట్లుగానే వుండాలి.
5. A Translation should reflect the style of the original.
   మూలంలోని శైలిని అనువాదం ప్రతిబింబించాలి.
6. A Translation should refelect the style of Translation.
   అనువాదం అనువాదశైలిని ప్రతిబింబించాలి.
7. A Translation should read as a contemporary of the original.
   అనువాదం మూలానికి సమకాలీనమై ఉండాలి.
8. A Translation should read as a contemporary of the Translation.
   అనువాదం అనువాదకాలానికి సమకాలీనమై ఉండాలి.
9. A Translation may add to or omit from the original.
   అనువాదం మూలానికి కొంత కలవవచ్చు లేదా మూలం నుండి కొంత వదిలివేయవచ్చు.
10. A Translation may never add to or omit from the original.
    అనువాదం మూలానికి ఏమీ కలపకపోవచ్చు లేదా మూలం నుండి ఏదీ వదలక పోవచ్చు.
11. A Translation of verse should be in prose.
    పద్యాన్ని అనువాదం చేసినా అది గద్యంలానే ఉండాలి.
12. A Translation of verse should in verse.
    పద్యాన్ని అనువాదం చేస్తే అది పద్యం లాగే ఉండాలి.

అనువాద నిర్వచనాలను పరిశీలించినట్లైతే సేవరి పరస్పర విరుద్ధమైన రెండు భిన్నాభిప్రాయాలను వ్యక్తీకరించారని తెలుస్తుంది. అనువాద పద్ధతులను సూత్రీకరించడం చాలా కష్టము. అయినప్పటికీ సూత్రీకరించిన పండితుల్లో ఏకాభిప్రాయం లేదు.

## 2.4. అనువాద పరిష్కారాలు:

- అనువాదకుడు, అనువాదం చేసేటప్పుడు తనకు బాగా తెలిసిన కొన్ని భాషల్లో మాత్రమే అనువాదం చేయడానికి నిర్ణయించుకోవాలి.

- అనువాదకుడు తాను ఏదైతే అనువదించాలనుకుంటున్నాడో ఆ మూల గ్రంథం యొక్క అర్థం లేదా భావాన్ని మార్చకుండా లక్ష్య భాషలోకి అనువదించేటప్పుడు, ఆ అనువాదం లక్ష్యభాషలోనే ఉందని నిర్ధారించుకోవడానికి వ్యాకరణ సంబంధమైన విషయాలు, ఇతర అనువాదాలు మరియు సాంకేతిక పరమైన విషయాలను అధ్యయనం చేయాలి.
- ఒక భాషలో ఉపయోగించిన అత్యంత ప్రజాదరణ పొందిన విషయాలను తెలుసుకోవడానికి అంతర్జాలం సహాయాన్ని తీసుకోవాలి. మరియు ఆయా భాషల్లో సాధారణంగా ఉపయోగించే మాండలికాల మీద అవగాహన ఉండటం వలన అనువాదం సులభతరం అవుతుంది. ఇతర భాషలలోని సినిమాలు, టీవీ కార్యక్రమాలు, మ్యాగజైన్‌లు మరియు పుస్తకాల ద్వారా వీలైనంత వరకు ఆ భాషలలోని సంస్కృతిని తెలుసుకోవడానికి వీలవుతుంది.
- స్థానిక సంస్కృతి మరియు మాండలికాలను గుర్తించడంలో చలనచిత్రాలు మరియు టీవీ కార్యక్రమాలు సహాయపడతాయి. ఏ అనువాదకుడైనా ఒక సముచితమైన స్థానాన్ని ఎంచుకోవాలి అంటే అనువాదానికి ఒకటి లేదా రెండు సబ్జెక్టులను (ఉదా: నవల, నాటకం) ఎంచుకొని వాటిలో నైపుణ్యం సంపాదించాలి. ఆ సబ్జెక్టులో సాధారణంగా ఉపయోగించే సమ్మేళన పదాల మీద అవగాహన కలిగి వుండాలి.
- అక్షరార్థం అనువాదం కంటే పదబంధం లేదా క్రియ కోసం లక్ష్య భాషలో తగిన పదాలను ఉపయోగించగలగాలి.
- అనువాదకుడు చాలా అప్రమత్తంగా ఉండాలి మరియు పూర్తి అర్థం కోసం మూల వచనాన్ని జాగ్రత్తగా చదవాలి. ఆ తరువాత మాత్రమే అనువాదాన్ని ప్రారంభించాలి. లేకపోతే ఆ అనువాదం ఇబ్బందికరంగా మారుతుంది.
- అనువాదంలో విషయం చాలా సాంకేతికంగా ఉంటే అనువాదం పూర్తి చేయడానికి ఎక్కువ సమయం పట్టవచ్చు. అటువంటి సమయంలో సహాయంకోసం అనువాదంలో నిపుణులైన వారిని సంప్రదించాలి.

## 2.5. రాదగిన ప్రశ్నలు:

1) అనువాద చరిత్రను గురించి వివరించండి?

2) అనువాదాలను వర్గీకరించి, అనువాద సూత్రాలను వివరించండి?

3) అనువాదం అంటే ఏమిటి? అనువాద సమస్యలకు పరిష్కారాలు తెలపండి?

## 2.6. ఆధార గ్రంథాలు:

1) రాచమల్లు రామచంద్రారెడ్డి - అనువాద సమస్యలు.

2) జీవశాస్త్ర పదానువాదం - టి. రాజేశ్వరి.

**- డా॥ కె. లలితకుమారి**

పాఠం - 3

# తెలుగు పత్రిక - వికాసం - సరళత

**3.0. లక్ష్యం:**

ప్రపంచంలో పత్రిక ఆవిర్భావం గురించి తెలుసుకొని, తెలుగులో పత్రిక ఆవిర్భావ వికాసం, భాషా సరళతల గురించి తెలుసుకుంటారు.

**విషయ క్రమం:**


**3.1.** ఉపోద్ఘాతం

**3.2.** తెలుగులో పత్రికల ఆవిర్భావం

**3.3.** తెలుగు పత్రికా వికాసం

**3.4.** తెలుగు పత్రికలు - భాషా సరళత

**3.5.** నమూనా ప్రశ్నలు

**3.6.** ఆధార గ్రంథాలు


**3.1. ఉపోద్ఘాతం:**

సుమారు ఇరవై అయిదు వేల సంవత్సరాల నుంచి మానవులు మాట్లాడుతున్నారని పరిశోధకుల ఊహ. ఆరువేల సంవత్సరాలనుంచి మాత్రమే భాషకు లిఖిత ఆధారాలు లభించాయి. ఇన్నివేల సంవత్సరాల నుంచి మాట, రాత తెలిసిన మనుషులు పత్రికలను మాత్రం నాలుగు వందల సంవత్సరాలనుంచి మాత్రమే నడుపుతున్నారు.

క్రీ.శ. 16వ శతాబ్దంలో తొలిసారిగా వార్తా పత్రిక యూరప్‌లో రూపుదిద్దుకొంది. రాజకీయ, ఆర్థిక సంబంధమైన వార్తలతో న్యూస్బుక్స్ గాను, తర్వాత న్యూస్ లెటర్‌గాను ఇవి వెలువడ్డాయి. 1560వ సంవత్సరం ప్రాంతాల్లో జర్మనీ, స్విస్ దేశాల్లో వరుస నంబర్లతో కూడిన న్యూస్ లెటర్లు వెలువడడం ప్రారంభమైంది. 1618వ సంవత్సరం నాటికి ఆమ్స్టర్ డ్యామ్ నుంచి ఇంగ్లీషు, ఫ్రెంచ్, డచ్, జర్మన్ భాషల్లో వార్తాపత్రికలు వారం వారం వెలువడేవి. 1621వ సంవత్సరంలో ఇంగ్లీషు వాళ్ళు మొదటిసారిగా 'కొరంట్' అనే న్యూస్ షీట్‌ను ఇంగ్లాండ్‌లో అచ్చువేశారు. 1655లో ఇంగ్లండు నుంచి ఆక్స్ఫర్డ్ గెజిట్ వెలువడింది. 1702వ సంవత్సరంలో ఇంగ్లండులోనే తొలిదినపత్రిక 'ది డెయిరీ కొరాంటో' వెలువడింది. అమెరికాలో వెలువడిన తొలి దినపత్రిక "పెన్సిల్వేనియా" 1783వ సంవత్సరంలో వెలువడింది. భారతదేశంలో తొలిపత్రిక 1780వ సంవత్సరంలో కలకత్తాలో ప్రారంభమైంది. జె.ఎ.హికి ప్రారంభించిన ఈ పత్రిక పేరు "బెంగాల్ గజెట్". దీన్నే "హిక్కీస్ గెజెట్" అంటారు. మనదేశంలో తొలిపత్రికను ప్రారంభించిన హిక్కీతో పాటు తర్వాత మరికొన్ని పత్రికలు ప్రారంభించి భారతదేశంలో జర్నలిజం అభివృద్ధికి ఆద్యులైన ఇతరులు కూడా ఇంగ్లీషువారే.

భారతీయ భాషల్లో వెలువడిన తొలిపత్రిక వంగదేశం నుంచే ప్రారంభమైంది. క్రీ.శ.1816వ సంవత్సరంలో గంగాధర భట్టాచార్య 'బెంగాల్ గజెట్' అనే వంగభాషా పత్రికను స్థాపించారు. ఇదే భారతీయుడు స్థాపించిన తొలిపత్రిక. ఇదే మొదటి దేశభాషా పత్రిక. 1818వ సంవత్సరంలో సిరాంపూర్ మిషనరీలు 'దిగ్దర్శన్' అనే బెంగాలీ మాసపత్రిక ప్రారంభించారు. తెలుగు పత్రికలకు సుమారు 165 సంవత్సరాల చరిత్ర ఉంది.

## 3.2. తెలుగు పత్రికల ఆవిర్భావం:

### 3.2.0. నేపథ్యం:

కంపెనీ పాలనా కాలంలోనే మద్రాసు ప్రెసిడెన్సీలో భాగమైన ఆంధ్ర ప్రాంతంలో రైలుమార్గాలు, తంతి తపాలా సౌకర్యాలు, రహదారులు ఏర్పడ్డాయి. న్యాయస్థానాల ద్వారా విచారణ మొదలైంది. భారతదేశంలో సమైక్యత ఏర్పడింది. కాలువల నిర్మాణంతో నదీజలాలు సాగుకు వినియోగింపబడ్డాయి. పెద్ద పెద్ద నదుల మీద అనకట్టల నిర్మాణం నాగరికతలో ఒక మైలురాయి అయింది. మద్రాసు కలకత్తా లాంటి పెద్దపెద్ద నగరాల్లో ముద్రణ కళ అభివృద్ధి చెందింది. ఇవన్నీ భారతీయ జర్నలిజంలో కొత్త శకానికి నాంది పలికాయి. మరొక వైపు క్రైస్తవ మిషనరీల ప్రచారాన్ని తిప్పికొట్టాల్సిన అవసరం ఏర్పడింది. అందుకోసం మత సంస్కరణలు అవసరమయ్యాయి. ఆర్యసమాజం, బ్రహ్మసమాజం, దివ్యజ్ఞాన సమమాజాలు అవతరించి మత, సంఘ సంస్కరణలకు పూనుకొన్నాయి. ఉద్యమించాయి. ఉద్యమ ప్రచారానికి కూడా పత్రికలు అవసరమయ్యాయి. అప్పటికే బెంగాల్లో ఈ పని ప్రారంభమై ఉంది. దాన్ని తెలుగు వాళ్ళు అంది పుచ్చుకొన్నారు. సమాజంలో సతీసహగమనం, బాల్య వివాహాలు, కన్యాశుల్కం, బాల వితంతువులు, కరుడుగట్టిన వర్ణవ్యవస్థ వంటి అవిద్య, సముద్రయానాల నిషేధం, పరదా, స్త్రీలను న్యూనపరచటం, అస్పృశ్యత లాంటి అనేక దురాచారాలు మూఢనమ్మకాలు, సమస్యలతో అతలాకులతమవుతూ ఉన్న సమయం అది. వీటినుంచి హిందూ సమాజాన్ని విముక్తం చేయాలంటే హిందూమతాన్ని సంస్కరించవలసిన అవసరం ఏర్పడింది. రాజారామ్ మోహన్ రాయ్ వంటి అభ్యుదయ వాదులు బ్రహ్మసమాజాన్ని స్థాపిస్తే, సనాతన హిందూ మతవాదులు 'దర్మసభ' లాంటి వాటిని స్థాపించి బ్రహ్మసమాజాన్ని ఎదుర్కొవటానికి ప్రయత్నించారు. ఈ మత సంస్కరణల వివాదాల వల్ల భారతీయ భాషా పత్రికలు అభివృద్ధి చెందాయి.

### 3.2.1. తెలుగులో తొలి పత్రిక ఏది?:

తెలుగులో తొలి పత్రిక ఏది? ఎప్పుడు ప్రారంభమయింది? అన్న విషయంలో కొన్ని వివాదాలు ఏర్పడ్డాయి. కారణం 19వ శతాబ్దం మూడో దశకంలోని ఘటనలు, పరిణామాల్ని మన పూర్వీకులు ఖచ్చితంగా నమోదు చేయలేకపోవడం వల్లేనని అర్థమవుతుంది. ఆ వాదాలు ఇలా ఉన్నాయి.

#### 3.2.1.0. తెలుగు జర్నల్:

1831వ సంవత్సరం జూన్‌లో 'తమిళ మ్యాగత్రన' అనే తమిళ భాషా త్రైమాసిక పత్రికను మద్రాసులోని లండన్ మిషన్ సొసైటీ వారు ప్రారంభించారు. ఇదే సమయంలో లండన్ మిషన్ సొసైటీ వారే "తెలుగు జర్నల్" అనే తెలుగు పత్రికను ప్రారంభించి ఉంటారని ప్రముఖ విమర్శకులు ఆరుద్ర గారు భావించారు. ఇది కేవలం ఊహగానే మిగిలింది తప్ప దీనికి ఎటువంటి ఆధారాలు లభించలేదు.

#### 3.2.1.1. మద్రాస్ క్రానికల్:

1832వ సంవత్సరంలో మద్రాసు నుంచి 'మద్రాసు క్రానికల్' అనే ద్వైవార పత్రిక ప్రతి బుధవారం తెలుగులోనూ, ప్రతి శనివారం తమిళం లోనూ ప్రచురించబడిందనీ అదే తొలి తెలుగు పత్రికని కొందరి వాదన. ఈ వాదనకు మూలం 1832వ సంవత్సరంలో క్రైస్తవ మిషనరీ అయిన కాన్ స్టాంటైన్ శాంపి విశాఖ పెరుమాళ అయ్యర్, శరవణ పెరుమాళ్ అయ్యర్, ఎ. శైవ అనే ముగ్గురు దేశీయులతో కలసి, నాటి మద్రాస్ గవర్నర్‌కు ఒక అర్జీ పెట్టుకున్నారు. మద్రాస్ క్రానికల్ పత్రికను

వారానికి రెండుసార్లు ప్రకటించదలిచారు. బుధవారంనాడు తెలుగులోనూ, శనివారంనాడు తమిళంలోనూ వెలువడుతుందని మహాజరులో తెలియజేశారు. ఇంగ్లీషు డెమ్మీ సైజులో పేజికి మూడు కాలమ్‌ల చొప్పున వర్తక వ్యాపారాలకూ, రాజకీయాలకు, సాహిత్యానికి సంబంధించిన విషయాలను ప్రచురించదలచారు. సివిలు, మిలటరీ ఉద్యోగుల నియామకాలకు సంబంధించిన వివరాలూ, విఫణి వీధుల పరిస్థితులూ అందులో తెలియ జేయదలచారు. ఇంగ్లీషు పత్రికలు ఏ ఉదార ఆశయాలతో కొనసాగుతున్నాయో అదే సూత్రాలపై తమ పత్రికలను నడపదలచారు. ఇక్కడ పై నలుగురూ పెట్టుకొన్న 'అర్జీ' పత్రం ప్రభుత్వ రికార్డులలో ఉంది. అయితే మద్రాసు క్రానికల్కు అనుమతి లభించిందా? కొంతకాలమైనా ఆ పత్రిక ప్రచురణలో ఉందా? అన్న విషయాలకు తగిన ఆధారాలు లేవు. రెవరెండ్ జె. లాంగ్ ప్రభుత్వానికి 1853వ సంవత్సరంలో సమర్పించిన నివేదికలో 'మొట్టమొదటి తమిళ, తెలుగు పత్రిక' వెలువడిందని పేర్కొన్నారు. అలాగే 'మద్రాస్ క్రానికల్' తమిళ, తెలుగు పత్రికలు 1835వ సంవత్సరంలో వెలువడ్డా తరువాత మద్రాసు యూనివర్శిటీ ప్రచురించిన 'ఏ సర్వే ఆఫ్ తమిళ ప్రెస్ పేర్కొనబడింది. ఇవి తమిళనాడు 'ఆర్కివ్స్'లో లభ్యమయిన అంశాలు మాత్రమే అంతకంటే ఆధారాలు లభించలేదు.

### 3.2.1.2. ఏషియా జర్నల్:

దీనికే 'కర్నాటిక్ క్రానికల్' అనే మరో పేరున్నట్లు తెలుస్తుంది. ఏషియాటిక్ జర్నల్‌లో 175, 176 పుటలలో ఇంగ్లీషు, తమిళ, తెలుగు భాషలలో వార్తలు ప్రచురించబడ్డాయనీ, ఆ భాగాన్ని 'కర్నాటిక్ క్రానికల్ గా వ్యవహరించినట్లు తెలుస్తుంది. ఇందులో ఇంగ్లీషు భాషలోనున్న వార్తలు పై మూడు భాషలలోకి అనువదింపబడ్డట్టే పై మూడు భాషలలోని వార్తలు కూడా ఇంగ్లీషులోకి అనువదించబడే పద్ధతి ఉంది. అయితే ఇది పూర్తి తెలుగు పత్రికకాదన్నది అర్థమవుతుంది.

### 3.2.1.3. ఫోర్టు సెయింట్ జార్జి గెజిట్:

ఈ గెజిట్ మొదటిసారిగా 1832 జనవరి 4న ప్రచురించబడింది. ప్రారంభమయింది మొదలు రెండేళ్ల వరకు (1834) ఇందులో ఇంగ్లీషులోనే వార్తలు ప్రచురించేవారు. ఈ పత్రికకు క్రమేణ తెలుగు పాఠకులు పెరగడంతో 1834 నుండి దీనిలో తెలుగులో కూడా ప్రకటనలు ప్రచురించడం మొదలయింది. అయితే తెలుగులో ప్రకటనలు రెగ్యులర్‌గా ప్రచురించేవారు కాదు. ఇందులో ప్రచురించబడ్డ తెలుగు ప్రకటనలకు సంబంధించిన భాష వ్యవహారిక భాష అని తెలుస్తుంది. దీనిని బట్టి ఇందులో ఇంగ్లీషు ప్రకటనలకు ప్రభుత్వ కార్యక్రమాలకు సంబంధించిన తెలుగు అనువాదం కనిపిస్తుందే తప్ప తెలుగు సంస్కృతి, సంప్రదాయాలకు సంబంధించిన అంశాలు ప్రచురించబడలేదన్నది అర్థమవుతుంది.

### 3.2.1.4. సత్యదూత:

1835వ సంవత్సరంలో బళ్ళారి క్రైస్తవ మిషనరీలు మద్రాసు నుండి 'సత్యదూత' అనే మత పత్రికను ప్రారంభించారనీ, అదే తొలి తెలుగు పత్రికవుతుందనీ విష్ణుభట్ల సూర్యనారాయణ, నిడదవోలు వెంకట్రావు, నార్ల వెంకటేశ్వరరావు లాంటి ప్రముఖులు అభిప్రాయపడ్డారు. దీనికి కారణం మిషనరీ రికార్డులలో "ట్రూత్ఫుల్ మెసెంజర్ (Truthful Messanger)" అనే పత్రిక తమిళ ప్రతిని గురించిన ప్రస్తావన ఉంది. ఆ శీర్షికని తెలుగులోకి అనువదిస్తే సత్యదూత అవుతుంది. దీన్నిబట్టి తెలుగులో కూడా అలాంటి పత్రిక వెలువడి ఉండవచ్చని పైన పేర్కొన్న పండితులు అభిప్రాయపడ్డారు. అయితే నేటికీ దీనికి సంబంధించిన ప్రతులు లభ్యంకాలేదు. సరికదా ఈ పేరుని పోలిన పత్రిక 1880ల తరువాత కనిపించినట్లు కొంతమంది పండితులు తెలియజేస్తున్నారు.

### 3.2.1.5. వృత్తాంతి:

పత్రిక ప్రతి లభించకపోయినా లభించిన ఆధారాల్ని బట్టి 'వృత్తాంతి పత్రిక' తొలి తెలుగు పత్రికని అర్థమవుతుంది. పత్రిక ప్రతులు లభించకపోవడం వల్ల ఇది ఏ సంవత్సరం ప్రారంభమయిందీ? దీని సంపాదకుడు ఎవరు? అనేది కూడా ఖచ్చితంగా తెలియడంలేదు. గిడుగు రామమూర్తి గారు 'గద్య చింతామణి'లో వృత్తాంతి పత్రికలో అచ్చయిన ఒక జాబు (లెటర్) ను ఉదహరించడాన్ని బట్టి, రాజమహేంద్రవరం కాపురస్తుడు బొమ్మరాజు నాగేశ్వరరావు అనే పాఠకుడు వృత్తాంతి పత్రికను చదివి అందులో పేర్కొబడ్డ సి.పి. బ్రౌన్ దగ్గరున్న గ్రంథాల గురించి చదివి బ్రౌన్ గారికే రాసిన లేఖని బట్టే వృత్తాంతి పత్రిక ఉనికి స్పష్టంగా తెలుస్తుంది. ఈ పత్రిక 1833వ సంవత్సరంలో ప్రారంభమయి 1838వ సంవత్సరం వరకు నడిచిందని కొందరూ, 1838వ సంవత్సరంలో ప్రారంభమయిందని కొందరూ చెబుతున్నారు. అలాగే దీని సంపాదకుడు కడపకు చెందిన "మండిగల వెంకట్రాయ శర్మ" అని కొందరు, కేవలం అతడు పాఠకుడని మరికొందరు పేర్కొనడం కూడా కనిపిస్తుంది. ఇది గ్రాంథిక భాషలో వెలువడినప్పటికీ నాటి సంఘ సంస్కరణ పట్ల, సాంఘిక దురాచారాలపట్ల ధ్వజమెత్తిన పత్రికని అర్థమవుతుంది.

## 3.3. తెలుగు పత్రికా వికాసం:

తెలుగు పత్రికా పరిణామ వికాసాన్ని ఆరు దశలుగా విభజించవచ్చు. డాక్టర్ లక్ష్మణరెడ్డి తన సిద్ధాంత గ్రంథంలో తెలుగు పత్రికా పరిణామ వికాసాన్ని నాలుగు దశలుగా (అవతరణ దశ 1830-1857, పరిణామ దశ 1858- 1874, వికాస దశ 1875-1900, విస్తరణ దశ 1901-1947) పేర్కొన్నారు.

ప్రస్తుతం పత్రికా రంగంలోని అభివృద్ధినీ, పరిణామాల్నిబట్టి ఆ నాలుగు దశలకు మరో రెండు దశలు చేర్చవచ్చు. అవి స్వాతంత్ర్యానంతర దశ 1948 -1972, పోటీల యుగం 1973-నుంచి నేటివరకు (2023). వివరాల్లోకి వెళ్తే ఆరు దశలు ఇలా వున్నాయి.

### 3.3.0. అవతరణ దశ (1830-1857) (కుంఫిణీయుగం):

దీనిని ప్రారంభ దశని కూడా అనవచ్చు. ఈ దశలో పత్రికలకు ఎక్కువశాతం ఇంగ్లీషు వాళ్ళు సంపాదకత్వం వహించడం కనిపిస్తుంది. ఇంచుమించు పత్రికలన్ని ప్రభుత్వానికి అనుకూలంగా ఉండడం వల్లనేమో ఈ యుగాన్ని కొంతమంది పెద్దలు 'కుంఫిణీ' యుగమని ప్రస్తావించారు. ఈ దశలోని పత్రికలు వార్తలకి ప్రాధాన్యమిస్తూనే మత ప్రచారం కోసం కూడా మంచి కృషి చేశాయి. ఈ కాలంలో నడిచిన ప్రధాన పత్రికలు వృత్తాంతి, హితవాది, సంవాద కౌముది మొదలైనవి.

### 3.3.1. పరిణామ దశ (1858 - 1873):

1858-1873 సంవత్సరాల మధ్యకాలాన్ని పత్రికా పరిశోధకులు పరిణామదశగా గుర్తించారు. 1857వ సంవత్సరం భారత దేశ చరిత్రలో ఒక మైలురాయి. రాజకీయంగా సాంస్కృతికంగా ప్రాముఖ్యమున్న సంవత్సరం 1857. అదే సంవత్సరంలోనే మద్రాసు, బొంబాయి, కలకత్తా విశ్వవిద్యాలయాలు ప్రారంభమయ్యాయి. వీటిద్వారానే పాశ్చాత్య సంస్కృతి మనకందింది. తెలుగులో నవ్యాంధ్ర పత్రికా రచనకు బీజాలు వేసిన కందుకూరి కృషిలో భాగంగా 1874వ సంవత్సరంలో వివేక వర్ధని పత్రిక ప్రారంభమైంది. 1874వ సంవత్సరంలోనే కందుకూరి రచనలు ముద్రణకు నోచుకొన్నాయి. వివేక వర్ధని స్థాపన తెలుగు పత్రికల చరిత్ర అనే ఘంటా పథంలో ఒక మైలురాయి. దీన్నొక ప్రధాన ఘట్టంగా గ్రహించి దానికంటే ముందు (1857 తర్వాత) వెలువడిన పత్రికలను అధ్యయనం చేయడం అంటే తెలుగు పత్రికల పరిణామదశను అధ్యయనం చేయడమే.

వివేకవర్ధనితో నవ్యాంధ్ర పత్రికా రచన ప్రారంభమన దానికి కొంచెంముందుగా వెలువడ్డ పత్రికల్లో కొన్ని ప్రత్యేకతలు, ఒరవడులు లేకపోలేదనే విషయం ఈ సందర్భంలో గుర్తుంచుకోవాలి. ఈ దశలో వెలువడిన ప్రముఖ పత్రికలు: శ్రీయక్షిణి, సుజనరంజని, తత్త్వబోధిని, ఆంధ్రభాషా సంజీవని. పురుషార్థ ప్రదాయిని, శ్రీయక్షిణి ప్రతులు లభించలేదు. మూడేళ్ళు నడిచి ఆగిపోయిన సుజనరంజని వెలుగులో తొలి సాహిత్య పత్రికగా విద్యావిషయకమైన అంశాలను ప్రచురించి విద్యార్థులకు ఉపయోగపడేదని ప్రసిద్ధి పొందింది. మద్రాసు నుంచి వేద సమాజంవారి తరపున ప్రారంభమైన తత్త్వబోధిని 1864-1870 మధ్య నడిచింది. ఈ పత్రిక ప్రధానంగా బ్రహ్మ సమాజ సూత్రాలను సంఘసంస్కార విషయాలను ప్రచురించేది. స్త్రీ విద్య, వితంతు పునర్వివాహం మొదలైన సమస్యల మీద మొట్టమొదటగా స్పందించి వ్యాసాలను ప్రచురించింది ప్రబోధిని. వీరేశలింగం పంతులుగారికి సంస్కరణాభిలాష కలిగించింది తత్త్వబోధిని పత్రికలోని వ్యాసాలే. ఋగ్వేదం తెలుగు లిపిలో తెలుగులో వివరణతో ఈ పత్రికలోనే ప్రచురింపబడింది. పత్రిక భాష గ్రాంధికం అయినా శైలి రుచిరంగా ఉండేదని వీరేశలింగంగారు అభిప్రాయ పడ్డారు.

'ఆంధ్రభాషా సంజీవని' స్థాపకులు సుప్రసిద్ధ గ్రాంధిక భాషాభిమాని కొక్కొండ వేంకటరత్నం పంతులుగారు. 1871 నవంబరులో ప్రారంభమై 1983వ సంవత్సరంలో ఆగి, మరలా 1992-1899 వరకు నడచిన ఈ పత్రిక పూర్వ ఔన్నత్య పునరుద్ధరణ వాదులకు, సనాతనులకు ప్రాధాన్యం వహించింది. సాంఘిక సాంస్కృతిక భాషా పునరుజ్జీవనోద్యమాలను ప్రతిఘటించడానికి ప్రయత్నించింది. ఈ పత్రిక సమకాలిక పత్రికలైన పురుషార్థప్రదాయిని, వివేకవర్ధని, అముద్రిత గ్రంథ చింతామణిలాంటి అనేక పత్రికలతో వాద వివాదాలు చర్చలు జరిపేది. ఈ పత్రికలో సారస్వత విషయాలు, సాంఘిక రాజకీయ విషయాలు, గ్రంథసమీక్షలు, కవితలు ప్రచురింపబడేవి.

పురుషార్థ ప్రదాయిని 1872వ సంవత్సరంలో మచిలీపట్నం నుంచి ప్రారంభమైంది. స్థాపకులు, సంపాదకులు ఉమారంగనాయకులు. దైవసమాజం తరపున ప్రారంభింపబడిన ఈ మాస పత్రిక గొప్ప ఆశయాలు కలిగిన పత్రిక. తెలుగులో అన్ని శాఖల్లో సాహిత్యం వృద్ధి చెందాలనీ, విజ్ఞాన శాస్త్ర విషయాలు తెలుగు వచనంలో రాయలనీ పత్రిక అభిప్రాయపడింది. అనేక విషయాల్లో పత్రిక అభ్యుదయ దృక్పథాన్ని కనబరిచింది. విగ్రహారాధన, కులతత్త్వం, స్త్రీవిద్య, వితంతు వివాహం మొదలైన విషయాల మీద ఈ పత్రిక చర్చలు నిర్వహించింది. ఏ సాంఘిక దురాచారాన్ని విమర్శించకుండా ఈ పత్రిక విడిచి పెట్టలేదు. తెలుగు దేశంలో రూపొందిన పునరుజ్జీవనోద్యమానికి నాంది పురుషార్థప్రదాయినితోనే జరిగిందని చెప్పటం అతిశయోక్తి కాదు. పత్రిక సంస్కరణ వాదులకు కేంద్రంగా గుర్తించ బడింది. వీరేశలింగంగారు ఈ పత్రికలోనే తమ రచనలను చాలా ప్రచురించారు. వివేక వర్ధిని పత్రిక స్థాపనలో పురుషార్థ ప్రదాయినిని ఆదర్శంగా గ్రహించారు.

ఈ తెలుగు పత్రికల పరిణామ దశలోని దేశకాల పరిస్థితుల ప్రభావం అప్పటి పత్రికల మీద ఉంది. ఇంగ్లీషు చదువుల వల్ల భారతీయులలో భావ విప్లవం ప్రారంభమైంది. 1857వ సంవత్సరంలో మనదేశంలో విశ్వవిద్యాలయాలు ఏర్పడి ఇంగ్లీషు విద్యావిధానం సుస్థిరమైంది. మేధావులు దృక్పథం మారిపోయింది. సాంఘిక రంగంలో సంస్కరణాభిలాష, సాహిత్య రంగంలో నవ్యసృష్టి, భావనా రంగంలో విశృంఖల విహారం, జాతీయ భావనలు, సంప్రదాయ రంగంలో వ్యవస్థిత వస్తుధిక్కారం అనే లక్షణాలు సమాజంలో సంప్రదాయ రంగంలో వ్యవస్థిత వస్తుధిక్కారం అనే లక్షణాలు సమాజంలో ఏర్పడ్డాయి. విద్యావంతుల మానసిక జీవితంలో వచ్చిన భావ విప్లవం ఫలితంగానే భారతదేశంలో సాంస్కృతిక పునరుజ్జీవనం

ప్రారంభమైంది. రాజారామ మోహన్‌రాయ్ ప్రభావంతో ఆంధ్రదేశంలో కూడా వేదసమాజం, బ్రహ్మసమాజం దైవసమాజం లాంటివి వెలశాయి. ఈ సమాజాలన్నీ పత్రికలు స్థాపించి నవ్యభావ ప్రచారం చేశాయి.

ఒకవైపు కొందరు సంఘ సంస్కర్తలు హైందవ సమాజాన్ని పాశ్చాత్య పద్ధతులతో సంస్కరించి నవసమాజ సృష్టికి ప్రయత్నిస్తే మరికొందరు ప్రాచ్య పాశ్చాత్య సంస్కృతుల్లోని మంచిని ఆకలించుకొని మంచిప్రవర్తనతో ఇతరులకు మార్గదర్శకులయ్యారు. ఇంకొక వైపు సంప్రదాయవాదులు హిందూ సమాజాన్ని పాశ్చాత్య పద్ధతుల ప్రభావం నుంచి తప్పించి పూర్వౌన్నత్యాన్ని పునరుద్ధరించడానికి ఉద్యుక్తులయ్యారు. వీరు కూడా సమాజాలు స్థాపించి, సభలు ఏర్పాటు చేశారు. ఈ రెండు దృక్పథాలు తెలుగు పత్రికల్లో ప్రతిఫలించాయి. సంప్రదాయవాదులు ప్రాచీన భావాలను గ్రాంథిక భాషను అంటిపెట్టుకోవడానికి ఇష్టపడితే సంస్కరణ వాదులు సులభశైలిని, ప్రజలకు తేలికగా అర్థమయ్యే భాషను ప్రవేశపెట్టారు. ఈ కాలంలో వెలసిన రెండు ప్రముఖ తెలుగు పత్రికలు ఆంధ్రభాషా సంజీవని, పురుషార్థ ప్రదాయిని. ఈ రెండు ప్రధాన వర్గాలకు ప్రాతినిధ్యం వహించాయి.

### 3.3.2. తెలుగు పత్రికల వికాసదశ (1874 – 1900):

"తెలుగు జర్నలిజం అవతరణ వికాసం" అన్న అంశం గురించి పరిశోదించిన వి.లక్ష్మణరెడ్డి పందొమ్మిదో శతాబ్దం చివరి పాతిక సంవత్సరాలను తెలుగు పత్రికల వికాస దశగా పేర్కొన్నారు. 'ఆధునిక జర్నలిజం' గ్రంథకర్తలు సి.హెచ్. దయాకర్, మనోహర్‌లు 'తెలుగు జర్నలిజం–వికాసం' అన్న శీర్షికలో తెలుగు పత్రిక పుట్టుక నుంచి సాతంత్ర్య సముపార్జన జరిగే వరకున్న మొత్తం కాలాన్ని తీసుకొని తెలుగు పత్రికల వికాసాన్ని వివరించారు. పై రెండు అభిప్రాయాల్ని క్రోడీకరించుకొంటే మనకు తెలుగు పత్రికల వికాసం గురించిన అవగాహన కలుగుతుంది.

1875–1900 సంవత్సరాల మధ్యకాలాన్ని తెలుగు పత్రికల చరిత్రలో వీరేశలింగం యుగం అనడం సబబుగా ఉంటుంది. పందొమ్మిదో శతాబ్దిలో వెలువడిన ప్రముకమైన పత్రికలు ఈ చివరి పాతికేళ్లలోనే వెలువడ్డాయి. ఈ పత్రికలన్నిటి లోనూ వీరేశలింగం గారికి ప్రత్యక్షంగానో పరోక్షంగానో సంబంధాలున్నాయి. 1870వ సంవత్సరంలో ప్రారంభమైన 'గోదావరీ విద్యా ప్రబోధిని'లో పంతులుగారు "తెలుగు విభాగం" నిర్వహించారు. 1874వ సంవత్సరంలో 'వివేకవర్ధని' పత్రికను, 1876వ సంవత్సరంలో 'హాస్యసంజీవని' పత్రికను, 1883వ సంవత్సరంలో 'సతీహిత బోధిని' స్త్రీల పత్రికను, 1891వ సంవత్సరంలో 'సత్యసంవర్ధని' పత్రికను, అదే సంవత్సరంలో న్యాపతి సుబ్బారావుతో కలిసి 'చింతామణి' పత్రికను నిర్వహించారు. 1894వ సంవత్సరంలో రాయసం వెంకట శివుడు స్థాపించి నిర్వహించిన 'జనానా' స్త్రీల పత్రిక సంపాదకత్వ బాధ్యతను వెంకటశివుడుతో కలసి పంచుకొన్నారు. తర్వాత 'సత్యవాది' పత్రిక నడిపారు. ఈ శతాబ్ది చరమపాదంలో వీరేశలింగంగారు ఎన్నో పత్రికలు స్థాపించి పత్రికా నిర్వహణలో అనేకులకు మార్గదర్శకులయ్యారు. 'వివేక వర్ధని'కి పూర్వం తెలుగులో ఆధునిక పద్ధతిలో పత్రికా రచన ప్రారంభం కాలేదు. ఏ కొద్దిమంది పండితులకో పరిమితమైన తెలుగు పత్రికలను జన సామాన్యానికి పనికి వచ్చే విధంగా తీర్చిదిద్దినవారు వీరేశలింగం పంతులుగారు. ఈ కాలంలో సాహిత్యంలో నూతన ప్రక్రియలు వాటికి తగిన భాష పత్రికల ద్వారా రూపుదిద్దుకొన్నాయి. అనాటి పత్రికలు నాటి తెలుగు వచనకు ప్రతిబింబాలుగా భాసించాయి. సరళగ్రాంధీక భాషకు రూపుదిద్దిన పంతులుగారు 'వివేకవర్ధని'లో అదే భాషలో రచనలు చేశారు.

### 3.3.3. విస్తరణ దశ (1901–1947):

పత్రికా వికాసంలో ఇరయ్యో శతాబ్దం ప్రారంభంలో నాలుగోదయిన విస్తరణ దశ ప్రారంభమవుతుంది. ఈ దశలో, పత్రికా రంగంలో చెప్పుకోదగ్గ పరిణామాలే చోటు చేసుకున్నాయి. పత్రికల సంఖ్య బాగా విస్తరించింది. వాటి మధ్య పోటీ కూడా పెరిగింది. గ్రాంథికభాష స్థానంలో క్రమంగా వ్యావహారిక భాష చోటు చేసుకొంది. పత్రికలలో పేజీల సంఖ్య పెరగడం, సమాచార సమర్పణలో 'ఎఫెక్టివెనెస్' కోసం అవసరమయిన ఫోటోల్ని ముద్రించడం ఈ యుగంలో చెప్పుకోదగ్గ పరిణామం.

తెలుగు పత్రికారంగంలో ఒక విశిష్టస్థానం సంపాదించుకొన్న 'కృష్ణా పత్రిక' 1902 ఫిబ్రవరి 1న మచిలీపట్నంలో ప్రారంభమయింది. దీని ముద్రణ మాత్రం మద్రాసులో జరిగేది. "కృష్ణాజిల్లా అసోసియేషన్" నేతృత్వంలో కొండా వెంకటప్పయ్య, దాసు నారాయణరావుల సంయుక్త సంపాదకత్వంలో ఇది ప్రారంభమయింది. తక్కువ కాలంలోనే తెలుగు పాఠకలోకాన్ని బాగా ఆకట్టుకొంది. 1907వ సంవత్సరంలో ఈ పత్రిక సంపాదక బాధ్యతలు "ముట్నూరి కృష్ణారావు" చేపట్టారు. దాంతో పత్రిక ఇంకా అభివృద్ధి చెందింది. ముఖ్యంగా ముట్నూరి కృష్ణారావు సంపాదకీయాలు పత్రికకు బాగా పేరు తెచ్చాయి. ఆచంట వెంకట సాంఖ్యాయనశర్మ సంపాదకత్వంలో విశాఖపట్నం నుండి 'కల్పలత' అన్న మాస పత్రిక వెలువడి, మూడేళ్లపాటు నడిచింది. తొలి తెలుగు కథ అని కొంతమందిచే చెప్పబడ్డ 'లలిత కథ' 1903వ సంవత్సరంలో ఈ పత్రికలోనే ప్రచురించబడింది. దాని కర్త కూడా సంఖ్యాయనశర్మ గారే.

చిలకమర్తి లక్ష్మీ నరసింహం రాజమండ్రి నుండి 'మనోరమ' పత్రికను 1906వ సంవత్సరంలో ప్రారంభించి 10వరకు నడిపారు. తరువాత ఆయనే 1910వ సంవత్సరంలో 'దేశమాత' అనే వారపత్రికను మూడేళ్లపాటు నడిపారు. 1907వ సంవత్సరంలో సుప్రసిద్ధ కవి, పండితుడు శ్రీపాద కృష్ణమూర్తి సంపాదకత్వంలో 'వందేమాతరం' వారపత్రిక ప్రారంభమయి, ఒక సంవత్సరం మాత్రమే వెలువడింది. ఇది రాజకీయ పత్రిక అనవచ్చు. సుప్రసిద్ధ జాతీయవాది, జర్నలిస్టు గాడిచర్ల హరిసర్వోత్తమరావు విజయవాడ నుండి 1908వ సంవత్సరంలో 'స్వరాజ్య' వారపత్రిక ప్రారంభించారు. ఆనాటి బ్రిటిషు ప్రభుత్వ చర్యల్ని తీవ్రంగా విమర్శించిందీ పత్రిక. అందువల్ల హరి సర్వోత్తమరావు మూడేండ్లు జైలు శిక్షననుభవించారు కూడా. ఇదే సంవత్సరం జ్ఞానపాటి రామశాస్త్రి సంపాదకత్వంలో 'అభినవ సరస్వతి' అనే సాహిత్య పత్రిక ప్రారంభమయింది.

1908 ఆగస్టు 8న దేశోద్ధారక కాశీనాథుని నాగేశ్వరరావుగారు బొంబాయి నుండి 'ఆంధ్రపత్రిక' అనే వారపత్రిక ప్రారంభించారు. తరువాత ఇదే 1914వ సంవత్సరంలో మద్రాసు నుండి దినపత్రికగా ప్రారంభమయింది. వార పత్రిక కాశీనాథుని సంపాదకత్వంలో వెలువడితే, దినపత్రిక గాడిచర్ల వారి సంపాదకత్వంలో వెలువడింది. ఇది గాడిచర్ల సంపాదకత్వంలో పూర్తి స్థాయి దినపత్రికగా రూపుదిద్దుకోవడమే కాకుండా తెలుగు జర్నలిజంలో ఒక మైలురాయిగా ముద్రవేసుకొంది. నాటి జాతీయోద్యమానికి వెన్నుదన్నుగా కూడా నిలబడింది. 1908వ సంవత్సరంలో 'శ్రీపాద కృష్ణమూర్తి' శాస్త్రి సంపాదకత్వంలో 'గౌతమి' దినపత్రిక ప్రారంభమయింది. ఇది ఎక్కువ రోజులు విలువబడలేదు. గత శతాబ్దిలో ప్రారంభమయిన శశిరేఖ ఈ సమయంలోనే దినపత్రికగా మారింది. దీనికి సంబంధించిన ఖచ్చితమయిన సమాచారం లభించలేదు.

1912వ సంవత్సరంలో మద్రాసు నుండి 'ఆంధ్ర సాహిత్య పరిషత్ పత్రిక' త్రైమాస పత్రికగా ప్రారంభమయింది. దీని సంపాదకులెవరో తెలియదు కాని నిర్వాహకులు (పోషకులు) మాత్రం పిఠాపురం రాజా 'కొత్తపల్లి సూర్యారావు బహద్దూర్'. ఇందులో ప్రామాణిక మయిన పరిశోధనా వ్యాసాలు. చారిత్రక వ్యాసాలు, భాషాపరమయిన వ్యాసాలు ప్రచురించబడేవి. ఈ పత్రిక గ్రాంథిక భాషను బాగా వెనకేసుకొచ్చింది. త్రైమాసిక పత్రికగా ప్రారంభమయిన ఈ పత్రిక కొన్నాళ్ళకు ద్వైమాస

పత్రికగా మారింది. తిరిగి రెండేళ్ల తరువాత మాసపత్రికగా మారింది. ముద్రణ కూడా మద్రాసు నుండి కాకినాడకు చేరింది. గ్రంథాలయ సంఘం వారు 1915వ సంవత్సరంలో 'గ్రంథాలయ సర్వస్వము' అనే త్రైమాసిక పత్రిక ప్రారంభించారు. ఇది గ్రంథాలయ నిర్వహణకు సంబంధించిన విషయాలతో బాటు సాహిత్యాంశాల్ని కూడా ప్రచురించింది.

1918వ సంవత్సరంలో 'వావిళ్ళ వెంకటేశ్వరశాస్త్రి' మద్రాసు నుండి 'వివిజ్ఞ' సాహిత్య మాసపత్రిక ప్రారంభించారు. ఇది కొన్నాళ్ళ తరువాత పక్షపత్రికగా మారి రాజకీయాంశాల ప్రచురణకు ప్రాధాన్యమిచ్చింది. మరి కొన్నాళ్ళ తరువాత వారపత్రిక యింది. 1917వ సంవత్సరంలో కాకినాడ నుండి 'భారత సారస్వత సంఘం' ఆధ్వర్యంలో 'ఆంధ్రబజారు' పత్రిక వెలువడింది. వ్యవసాయం, వాణిజ్యం మొదలయిన విషయాల్నిది ప్రచురించింది. గాడిచర్ల హరి సర్వోత్తమ రావు సతీమణి 'రమాబాయి' స్త్రీల సమస్యలకు, సంఘ సంస్కరణకు స్త్రీ విద్యకు సంబంధించిన విషయాలు ప్రచురణ గురించి 1919వ సంవత్సరంలో మద్రాసు నుండి 'సౌందర్యవల్లి' మాసపత్రిక ప్రారంభించారు. ఇదే సంవత్సరం సెప్టెంబర్ (1919వ సంవత్సరం) లో వ్యావహారిక భాషోద్యమకర్త 'గిడుగు రామ్మూర్తి' పంతులు సంపాదకత్వంలో 'తెలుగు' మాసపత్రిక ప్రారంభమయింది.

1919వ సంవత్సరంలోనే తెనాలిలో సాహిత్యవేత్తలు కొంతమంది 'సాహితి' ద్వైమాస పత్రిక ప్రారంభించారు. పత్రిక ద్వారా వ్యవహారిక భాషను సమర్థించారు. 1921 మే నెలలో 'ఆంధ్ర యువజన స్వరాజ్య సభ' వారు రాజమండ్రి నుండి 'కాంగ్రెస్' అనే రాజకీయ వారపత్రిక ప్రారంభించారు. ఈ పత్రిక నడచినంత కాలం దీని సంపాదకులలో ఎవరో ఒకరు జైలుశిక్షననుభవిస్తూ వచ్చారు. 1922 ఆగస్టులో రాజమండ్రి నుండి 'కళాభివర్ధినీ పరిషత్తు' వారు శ్రీపాద సుబ్రహ్మణ్య శాస్త్రి సంపాదకత్వంలో 'ప్రబుద్ధాంధ్ర' సాహిత్య మాసపత్రిక ప్రారంభించారు. ఇది ఎందువల్లనో 25లో ఆగిపోయి తిరిగి 1934వ సంవత్సరంలో మొదలయింది. ఈ పత్రిక ద్వారా శ్రీపాదవారు ప్రజలలో ఆంధ్రాభిమానాన్ని ప్రోది చేశారు. 1922వ సంవత్సరంలోనే గాడిచర్ల హరిసర్వోత్తమరావు తాడిపత్రి నుండి 'మాతృసేవ' వారపత్రిక ప్రారంభించారు. ఇందులో రాయలసీమకు సంబంధించిన సమస్యల్ని ప్రచురించేవారు. ఇదే సంవత్సరం కోసూరు గురునాధమూర్తి సంపాదకత్వంలో మచిలీపట్నం నుండి 'నవ్వుల తోట' అనే హాస్య మాసపత్రిక ప్రారంభమయింది. దీనిని తెలుగులో వచ్చిన తొలి హాస్య పత్రికగా పెద్దలు పేర్కొన్నారు. ప్రసిద్ధ న్యాయవాది పాకల వెంకట రాజమన్నార్ నాటికలు కూడా రాశారు. పి.వి. రాజామన్నార్ తన సంపాదకత్వంలో మద్రాసు నుండి 1922వ సంవత్సరంలో 'కళా' మాసపత్రిక ప్రారంభించారు. ఇది 1927వ సంవత్సరం వరకు నడిచింది. 1923 మార్చిలో ముక్త్యాల జమిందారు 'రాజా వాసిరెడ్డి సదాశివేశ్వర ప్రసాద్ బహద్దూర్' సంపాదకత్వంలో 'సరస్వతి' సాహిత్య మాసపత్రిక ప్రారం భమయింది. వేటూరి ప్రభాకరశాస్త్రి సంస్కరించిన ప్రాచీనకావ్యాల్ని ఈ పత్రిక ప్రచురించేది. 1923 సెప్టెంబర్‌లో కౌతారామ శాస్త్రి బందరు నుండి 'శారద' సాహిత్య మాసపత్రిక ప్రారంభించారు. ఇది రెండున్నర సంవత్సరాలే నడిచింది. సాహిత్యాంశాలతో బాటు వర్ణచిత్రాల్ని ప్రచురించేది. మొదటగా వర్ణచిత్రాల్ని ముద్రించిన ఘనత ఈ పత్రిక సంపాదించుకొంది. 1923వ సంవత్సరంలోనే స్వాతంత్ర్య సమరయోధుడు పప్పూరి రామాచార్యులు అనంతపురం జిల్లా నుండి 'శ్రీసాధన' వారపత్రిక ప్రారంభించారు. ఇది చాలా కాలం నడిచింది. ఏలూరుపాటి రామభద్ర దయనులు సంపాదకత్వంలో 1923లోనే తణుకునుండి "సారస్వత సర్వస్వము" సాహిత్య మాసపత్రిక ప్రారంభమయింది. 1924 జనవరిలో ఏడిద వెంకటరావు సంపాదకత్వంలో రాజమండ్రి నుండి 'ఆంధ్ర సర్వస్వము' సాహిత్య మాస పత్రిక ప్రారంభమయింది. ఈ పత్రిక ముఖపత్ర మ్మీద "An Mustrated Monthly Telugu Maguzine Published to dipict Andhra Genius" అని రాయబడి ఉండేది. రచయితలకు పారితోషికాలు ఇస్తామని బహిరంగ ప్రకటన చేసిన తొలి పత్రిక

కూడా ఇదేనని కొంతమంది పెద్దల అభిప్రాయం.

తెలుగు సాహిత్యానికి సంబంధించి పరిశోధనా రంగాన్ని సుసంపన్నం చేసిన మంచి సాహిత్య మాసపత్రిక 'భారతి' మద్రాసు నుండి 1924వ సంవత్సరంలో ప్రారంభమయింది. ఆంధ్రపత్రిక వ్యవస్థాపక సంపాదకుడు 'కాశీనాధుని నాగేశ్వరరావు' పంతులు ఆధ్వర్యంలో గన్నవరపు సుబ్బరామయ్య సంపాదకుడుగా ప్రారంభమయింది. ముఖ్యంగా తెలుగు కథకు, పరిశోధనకు, కవితకు ఈ పత్రిక చేసిన సేవలు చిరస్మరణీయాలు పత్రిక ప్రారంభించింది మొదలు 1989, 90ల వరకు పాఠకుల్ని, పరిశోధకుల్ని ఎంత గానో అలరించింది. ఈ పత్రికలో కవులు, రచయితలు, తమ రచన గానీ, వ్యాసం గానీ ప్రచురిం చబడడం ఎంతో ఔన్నత్యంగా భావించుకొనేవారు. 1925 జనవరిలో రాజమండ్రి నుండి శ్రీపాద కృష్ణమూర్తి 'వజ్రాయుధం' సాహిత్య మాసపత్రిక ప్రారంభించారు. ఈ పత్రిక ద్వారా ఆయన గిడుగు రామ్మూర్తి వ్యావహారిక భాషోద్యమాన్ని వ్యతిరేకించారు. 1925వ సంవత్సరంలో తల్లావఝుల శివశంకరశాస్త్రి గుంటూరు నుండి 'సఖి' మాస పత్రిక ప్రారంభించారు. 1926లో అక్కిరాజు ఉమాకాంత విద్యాశేఖరులు మద్రాసు నుండి తెలుగు వాఙ్మయ పత్రిక' ను ప్రారంభించారు. 1925 మే 10న సురవరం ప్రతాపరెడ్డి హైదరాబాదు నుండి 'గోల్కొండ' పత్రిక ప్రారంభించారు. ఇది మొదట్లో ప్రతి సోమ, బుధవారాలలో అర్ధమాసపత్రికగా వెలువడింది. తరువాత 1947వ సంవత్సరంలో దినపత్రికగా ఎదిగింది. తెలంగాణా ప్రాంత తెలుగు ప్రజల్లో చైతన్యం తేవడంతోపాటు ఆంధ్రోద్యమానికి బాసటగా నిలబడడం ఈ పత్రిక చేసిన ఘనకార్యాలు.

టంగుటూరి ప్రకాశం పంతులు, మంచుకొండ సత్యన్నారాయణల ఆధ్వర్యంలో 1926వ సంవత్సరంలో 'స్వరాజ్య' ద్వైవార పత్రిక ప్రారంభమయింది. విశ్వనాథ సత్యన్నారాయణ సంపాదకత్వంలో మద్రాసు నుండి 1927వ సంవత్సరంలో 'జయంతి' ద్వై మాసపత్రిక ప్రారంభమయింది. విశ్వనాథ వారి 'కిన్నెరసాని'కి ఈ పత్రికే తొలివేదిక. ఇదే సంవత్సరం రాజమండ్రి నుండి పందిరి మల్లిఖార్జునరావు సంపాదకత్వంలో 'సుభాషి' మాసపత్రిక ప్రారంభమయింది. 1927వ సంవత్సరంలోనే రాజమండ్రి నుండే 'అభ్యుదయ' పత్రిక ప్రారంభమయింది. ఇంకా ఆనంద భారతి (1929 మద్రాసు నుండి ఎస్.జి. ఆచార్య), దేశబంధు (1929), మొదలయిన నలభై ఐదు సాహిత్య పత్రికలు ఈ దశకంలో (1920-30) ప్రారంభమయ్యాయి. శ్రీపాదవారు 1922వ సంవత్సరంలో ప్రారంభించిన ప్రబుద్ధాంధ్ర పత్రిక ఆగిపోయింది. తిరిగి 1934 జనవరిలో ప్రారంభమయింది. సాహిత్య సేవకుడు ముద్దుకృష్ణ బెజవాడ నుండి 1932వ సంవత్సరంలో "జ్వాల" సాహిత్య మాసపత్రిక ప్రారంభించాడు. ఆ రోజుల్లో గొప్ప సంచలనమే సృష్టించిందీ పత్రిక. శ్రీశ్రీ రాసిన శ్రీమహాప్రస్థాన గేయం మొదటిసారిగా ప్రచురించింది ఈ పత్రికే. 1933వ సంవత్సరంలో మద్రాసు నుండి "ఆంధ్రభూమి" సాహిత్యమాసపత్రిక ఆంధ్ర శేషగిరిరావు ఆధ్వర్యంలో వెలువడి, 1940వ సంవత్సరం వరకు కొనసాగింది. 1935 డిశంబరులో కొంపెల్లి జనార్ధనరావు "ఉదయిని" అనే సాహిత్య పత్రిక ప్రారంభించారు. ఇది కొన్నాళ్ళు ద్వైమాసపత్రికగా అటు తరువాత మాసపత్రికగా మారింది. సుప్రసిద్ధ సాహిత్య పత్రిక 'భారతి' అడుగు జాడల్లో నడిచి మంచి సాహిత్య పత్రికగా పేరు తెచ్చుకొంది. సంపాదకుడు కొంపెల్ల అయిదారు సంవత్సరాలు భారతి పత్రికలో పనిచెయ్యడం వల్ల 'ఉదయిని' ఆ తరహాలో వెలువడింది. కొంపెల్ల జనార్దనరావు వ్యవహార భాషను ప్రోత్సహించారు. తాను పద్యాల కవి అయినా గేయకృతులకు స్వాగతం పలికి ఉత్తమశ్రేణి రచయితలకు తన పత్రికను మంచి వేదికగా తయారు చేశారు.

1934వ సంవత్సరంలో 'మాధురి' పేరుతో ఒక మహోపూర ప్రధాన పత్రిక వెలువడింది. సుప్రసిద్ధ చలన చిత్ర దర్శకుడు గూండవల్లి రామబ్రహ్మం 'ప్రజా మిత్ర' అనే రాజకీయ పత్రిక నడిపారు. నవ్య సాహిత్య పరిషత్ 1933వ సంవత్సరంలో

రాయప్రోలు వారి అధ్యక్షతన ఏర్పడిన అభినవాంధ్ర పండిత సభ, ఆంధ్ర సాహిత్య పరిషత్‌లో సాహిత్య సేవ చేయడం కోసం 1936వ సంవత్సరం గుంటూరు కేంద్రంగా 'ప్రతిభ' మాస పత్రిక ప్రారంభించింది. దీని సంపాదకుడు తెలికచర్ల వెంకటరత్నం. ఇది సాహిత్యానికి, సంస్కృతి కాంశాలకు మంచి ప్రాధాన్యాన్నిచ్చింది. ఇదే సంవత్సరం కృష్ణాజిల్లా తేలప్రోలు నుండి బండ్ల మాధవశర్మ సంపాదకత్వంలో 'వీణ' పత్రిక వెలువడింది. ఇది వ్యవహార భాషోద్యమానికి మంచి సేవ చేసింది.

1936వ సంవత్సరంలో పిఠాపురం రాజావారు 'తాపి ధర్మారావు' సంపాదకత్వంలో 'జనవాణి' అనేదినపత్రికను ప్రారంభించారు. ఇది కూడా వ్యవహార భాషను బాగా ప్రోత్సహించింది. 1938వ సంవత్సరంలో మద్రాసు వ్యాపారస్తులు రమనాథ్ గోయంకా 'ఆంధ్రప్రభ దినపత్రిక ప్రారంభించారు. 1939వ సంవత్సరంలో మధునాపంతుల సత్యనారాయణ పంతులు ఆధ్వర్యంలో 'ఆంధ్ర' సాహిత్యపత్రిక ప్రారంభమయింది. స్వాతంత్ర్యోద్యమాన్ని ప్రోత్సహిస్తున్న పత్రికల్ని నిరోధించడం కోసం బ్రిటీషు ప్రభుత్వం 1799వ సంవత్సరంలో రూపొందిన భారతీయ పత్రికల అత్యవసర చట్టాల్ని తిరిగి 1931వ సంవత్సరంలో విధించారు. దానికి తగ్గట్టు రెండో ప్రపంచయుద్ధ కాలంలో చాలాదేశాలలో యుద్ధానికి అవసరమయిన వస్తువుల వుత్పత్తికి ప్రాధాన్యం ఇవ్వడం వల్ల కాగితం పరిశ్రమ కుంటుపడింది. ఫలితంగా కొన్ని పత్రికలు ఆగిపోయాయి. యుద్ధానంతరం "తెలుగు స్వతంత్రం" లాంటి కొన్ని పత్రికలు తిరిగి ప్రారంభమయ్యాయి.

1940వ సంవత్సరంలో మేడిచర్ల ఆంజనేయ మూర్తి సంపాదకత్వంలో విజయవాడ నుండి 'బాలకేసరి', 1945వ సంవత్సరంలో రేడియో అన్నయ్య, రేడియో అక్కయ్యలుగా ప్రసిద్ధిచెందిన న్యాయపతి రాఘవరావు, కామేశ్వరమ్మల సంపాదకత్వంలో 'బాల' పిల్లల పత్రికలు ప్రారంభమయ్యాయి. 1946వ సంవత్సరంలో మద్రాసునుండి నీలం రాజ్యలక్ష్మి శేషయ్య 'నవోదయ' మాసపత్రికను, వి.వి.ఆర్. చిత్ర, పిలకా గణపతిశాస్త్రి, సంపాదకత్వంలో 'ఆంధ్రశిల్పి' పత్రికలు ప్రారంభమయ్యాయి. ఇదే సంవత్సరం మద్రాసు నుండే సినీ నిర్మాతలు నాగిరెడ్డి, చక్రపాణిలు బాలల కోసం "చందమామ" మాసపత్రిక ప్రారంభించారు. ఇది భారతదేశంలోని ప్రముఖ భాషలతోపాటు ఇంగ్లీషు మొదలయిన విదేశీ భాషలలో కూడా ప్రచురించబడుతూ మంచి ఆదరణ సంపాదించుకుంది. 1947వ సంవత్సరంలో విజయవాడనుండి కమ్యూనిష్టు పార్టీని తూర్పారబడుతూ 'మాతృభూమి' వారపత్రిక ప్రారంభమయింది. ఈ దశలోనే 1909 శెట్టిబలిజ, 1911 ఆర్యవైశ్య, 1921 క్షత్రియ కృత్తిక, 1923 అగ్నికుల ప్రకాశిక లాంటి కుల పత్రికలు సత్యదూత క్రైస్తవ సంఘాభివర్ధిని (1921), పరోపకారిణి (1927), తత్త్వబోధిని (1864), బ్రహ్మధర్మ ప్రణాళిక (1919), ఆర్యపత్రిక (1927) మొదలయిన మాస పత్రికలు కూడా అనేకం వెలువడ్డాయి.

### 3.3.4. స్వాతంత్ర్యానంతర దశ (1947-1973) :

కందుకూరి, ముట్నూరి, కాశీనాధుని మొదలయిన మహనీయుల ఆధ్వర్యంలో అభివృద్ధి సంతరించుకొన్న పత్రికా రంగం ఈ దశలో బాగా పరిపుష్టమయింది. ఈ తరహా పద్ధతి స్వాతంత్ర్యాంతరం ఇరవై ఐదేళ్లవరకు కొనసాగింది. స్వాతంత్ర్యానికి ముందు తిరుగులేని త్యాగాలతో అత్యున్నత ప్రమాణాలతో నడిచిన పత్రికా రంగం అరవయిల తరువాత వ్యాపార, వాణిజ్య ధోరణులకులోనయింది. కొన్ని పత్రికలయితే తమ ఎజెండాల్ని పక్కనబెట్టి ప్రత్యక్షంగా కానీ, పరోక్షంగా కానీ రాజకీయ పార్టీల జెండాల్ని మొయ్యడం మొదలుబెట్టాయి.

1947వ సంవత్సరంలో భారతదేశం స్వాతంత్ర్యం పొందడం 1953వ సంవత్సరంలో ఆంధ్ర రాష్ట్ర అవతరణల అనంతరం తెలుగులో దిన, వార, మాసపత్రికలు బాగానే వెలువడ్డాయి. 1948-50 మధ్యలో ఆంధ్ర కమ్యూనిస్ట్ పార్టీ తీవ్ర

నిర్బంధాలకు గురయింది. 'ప్రజాశక్తి' ఆగిపోయింది. తిరిగి 1968వ సంవత్సరంలో వారపత్రికగా ప్రారంభమయి 1981వ సంవత్సరంలో దినపత్రికగా అభివృద్ధి చెందింది. కమ్యూనిస్టు పార్టీకి సంబంధించినవే 'జనత', 'విశాలాంధ్ర' (1952), 'కొత్త బాట' మొదలయిన పత్రికలు ఈ దశలోనే ప్రారంభ మయ్యాయి. 1953వ సంవత్సరంలో పోట్లూరి బాలసరస్వతమ్మ, సుబ్బరామయ్య సంపాదకత్వంలో 'శశి' పత్రిక, అక్కిపల్లి నాగేశ్వరరావు సంపాదకత్వంలో 'సంస్కృతి' పత్రికలు ప్రారంభమయ్యాయి. ఇదే సంవత్సరం మచిలీపట్నం నుండి చలం, అమరేందర్, కొత్త సత్యన్నారాయణ చౌదరీల ఆధ్వర్యంలో 'తెలుగు విద్యార్థి' మాస పత్రిక ఆరంభమయి నేటికీ కొనసాగుతుంది. సినిమా రంగానికి సంబంధించి 1953వ సంవత్సరంలోనే బి.ఎన్.కే. ప్రెస్ వారి ఆధ్వర్యంలో 'సినిమా' పత్రిక ప్రారంభమయింది. కొన్నాళ్ల పాటు నడిచి ఆగిపోయింది. 1954వ సంవత్సరంలో టి.వి. రామనాథ్, జె. విజయ్ (సినీ నటుడు) సంపాదకత్వంలో 'సినిమా రంగం' పత్రిక ప్రారంభించారు. 1954వ సంవత్సరంలో తిరుమల రామచంద్ర, తిమ్మావఝ్ఝల వారి సంపాదకత్వంలో 'పరిశోధన', దక్షిణ భారత హిందీ ప్రచారసభ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో 'స్రవంతి' సాహిత్య పత్రికలు ప్రారంభమయ్యాయి. 1959వ సంవత్సరంలో కడపనుండి సవ్యసాచి, విజయవాడ నుండి 'సంవేదిన' అనే వామపక్ష పత్రికలు ప్రారంభమయ్యాయి.

1960వ సంవత్సరంలో నార్ల వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో విజయవాడ నుండి 'ఆంధ్రజ్యోతి' దినపత్రిక ప్రారంభమయింది. ఇది మధ్యలో కొన్నాళ్ళు (డిసెంబర్ 31-2000 నుండి అక్టోబర్ 14 - 2002) ఆగింది. అక్టోబర్ 15-2002న కొత్త యాజమాన్యం ఆధ్వర్యంలో కె.శ్రీరామచంద్రమూర్తి సంపాదకత్వంలో తిరిగి ప్రారంభమంది. 1967వ సంవత్సరంలో ఈపత్రిక వారు వారపత్రికని కూడా ప్రారంభించారు. ఇదే సంవత్సరం (1960వ సంవత్సరంలో) దక్కన్ క్రానికల్ గ్రూపువారు 'గో.రా. శాస్త్రి' సంపాదకత్వంలో 'ఆంధ్రభూమి' దినపత్రిక ప్రారంభించారు. ఈ రెండు నేటికీ ప్రచురణలో ఉన్నాయి. 'ఆంధ్రభూమి' యాజమాన్యం వారే 1977వ సంవత్సరంలో ఆంధ్రభూమి వారపత్రిక ప్రారంభించారు. 1961వ సంవత్సరంలో సామవేదం జానకీ శర్మ ఆధ్వర్యంలో 'సాహితి', 63లో 'నవత' పత్రికలు ప్రారంభమయ్యాయి. 1965 జనవరిలో కోటేశ్వరరావు ఆధ్వర్యంలో 'సినీజ్యోతి' సినీపత్రిక వెలువడింది. 66లోనే వరవరరావు సంపాదకత్వంలో జడ్చర్ల నుండి 'స్వేచ్ఛ' అనే విప్లవ త్రైమాసపత్రిక ప్రారంభమయింది. 1968వ సంవత్సరంలో రాచమల్లు రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో 'సంవేదన', సోమసుందరం ఆధ్వర్యంలో 'కళాకేళి' పత్రికలు ప్రారంభమయ్యాయి. 1969వ సంవత్సరంలో బి.ఏ.వి. శాండిల్య ఆధ్వర్యంలో 'వెండితెర' సినిమా పత్రిక ప్రారంభమయింది.

1970వ సంవత్సరంలో వి.ర.సం. వారు 'అరుణతార' అనే (త్రైమాస పత్రిక), 'ప్రజాసాహితి' (మాస పత్రిక)లు ప్రారంభించారు. అవి నేటికీ ప్రచురణలో వున్నాయి. 1971వ సంవత్సరంలో నక్సల్బరీ ఉద్యమానికి సంబంధించి 'పిలుపు' ప్రారంభ నయింది. ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్ట్ సమితి ఆధ్వర్యంలో 'కమ్యూనిజం' అనే సిద్ధాంత మాసపత్రిక ప్రారంభమయి నేటికీ నడుస్తుంది.

సంపాదకత్వంలో విద్యా వైజ్ఞానిక మాసపత్రిక 'హెల్త్ ఎడ్యుకేషన్' ప్రారంభమయింది. రెండువేల సంవత్సరంలోనే 'విజేత' దినపత్రిక హైదరాబాద్, విజయవాడలో ప్రారంభమయింది. 2003వ సంవత్సరంలో చింతా ప్రభాకరరావు సంపాదకత్వంలో విశాఖపట్నం నుండి 'విధివిలాసం' సాంస్కృతిక, సామాజిక మాసపత్రిక ప్రారంభమయింది. ఇదే సంవత్సరం రాజకీయార్థిక సామాజిక మాసపత్రిక 'వీక్షణం' హైదరాబాద్ నుండి ప్రారంభమయింది. దీని సంపాదకులు వి. హనుమంతరావు, గ్రామీణులను మేల్కొలిపి, గ్రామసౌభాగ్య సాధనే ధ్యేయంగా 2003 నవంబరులో గ్రామ స్వరాజ్యం మాస పత్రిక ప్రారంభమయింది.

దీని సంపాదకుడు భైరవనేని సూర్యానారాయణ, కొల్లా కృష్ణారావు సంపాదకత్వంలో గుంటూరు నుండి సాహిత్య మాసపత్రిక 'భావవీణ' (2004) ప్రారంభమయింది. 2006లో ఒంగోలు నుండి 'బహుజన కెరటాలు' మాసపత్రిక ప్రారంభమయింది. ప్రముఖ సినీ నిర్మాత శ్రీ నూకారపు సూర్యప్రకాశరావు తన దృష్టిని పత్రికా రంగం మీదకు కూడా మళ్ళించారు. 2007 అక్టోబర్ 21న తన సంపాదకత్వంలోనే హైదరాబాద్ నుండి సూర్య దినపత్రిక ప్రారంభించారు. ఇది హైదరాబాద్‌లో పాటు విజయవాడ, విశాఖపట్నం, రాజమండ్రి, గుంటూరు మొ॥ ఆంధ్ర ప్రాంతాలతో పాటు చెన్నై, బెంగుళూరు, ముంబై, న్యూఢిల్లీ మొదలగు వాటితో కలిపి 16 ముద్రణా కేంద్రాలు ప్రారంభించారు.

ఆంధ్రప్రదేశ్ దివంగత ముఖ్యమంత్రి డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి ఆధ్వర్యంలో అతని కుమారుడు జగన్మోహన్‌రెడ్డి జగతి పబ్లికేషన్స్ పేరుతో 2008 మార్చి 23న హైదరాబాదులో 'సాక్షి' పేరుతో ఓ దినపత్రిక ప్రారంభించారు. హైదరాబాద్ నగరంతోపాటు 25 కేంద్రాలలో ఈ పత్రిక ప్రచురించబడుతోంది. దీని సంపాదకుడు శ్రీ కె.ఎన్.వై. పతంజలి. ఈ పత్రికలోని అన్ని పేజీలు రంగులతో ముద్రించబడటం విశేషం. ఇదే సంవత్సరం హైదరాబాద్ నుండి ప్రముఖ న్యాయవాది బొజ్జ తారకం నీలిజెండా అనే పక్ష పత్రిక ప్రారంభించారు. ఈ పత్రిక ఎక్కువగా దళితుల సమస్యలను ప్రస్తావిస్తుంది.

జూన్ 2011న తెలంగాణా పబ్లికేషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ వారు నమస్తే తెలంగాణ దినపత్రిక ప్రారంభించారు. ఈ పత్రిక సంపాదకుడు అల్లం నారాయణ. తెలంగాణాకి సంబంధించి 10 జిల్లాల్లో 10 ఎడిషన్‌లతో ఈ పత్రిక ప్రారంభమయ్యింది. పైన పేర్కొన్నవే కాకుండా కొండవీటి సత్యవతి సంపాదకత్వంలో 'భూమిక' జువ్వాడ రామారావు సంపాకత్వంలో 'జయంతి' తెలుగు అకాడమీ, అధ్యక్షుడి సంపాకత్వంలో వైజ్ఞానిక పత్రిక 'తెలుగు' పత్రికలు త్రైమాసికలుగా హైదరాబాద్ నుండి ప్రచురించబడుతున్నాయి. పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం వారు 'వాఙ్మయి', 'తెలుగు వాణి' అన్న సాహిత్య త్రైమాసిక పత్రికల్ని ప్రారంభించారు. కడపనుండి శశిశ్రీ సంపాదకత్వంలో 'బసవకృప', తలశీల వెంకట్రామయ్య సంపాదకత్వంలో 'చేతన' డా॥ సి.హెచ్. మురళీమనోహర్ సంపాదకత్వంలో 'అందరికీ ఆయుర్వేదం', 'ఇనగంటి విఠల్ సంపాదత్వంలో మోనికా పబ్లికేషన్ వారి 'పత్రిక' పాణి కమలాకర్ శర్మ సంపాదకత్వంలో సాహితీ, సాంస్కృతిక పత్రిక 'మూసీ' మొదలయినవి హైదరాబాద్ నుండి మాసపత్రికలుగా వెలువడుతున్నాయి.

డైరెక్టర్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ పబ్లిక్ రిలేషన్స్ వారు హైదరాబాద్ నుండి 'ఆంధ్రప్రదేశ్ మాస పత్రిక ప్రారంభించారు. డా॥ కోటేశ్వరమ్మ సంపాదకత్వంలో మహిళాభ్యుదయ మాసపత్రిక 'ఇల్లు ఇల్లాలు' నండూరి రాజగోపాల్ సంపాదకత్వంలో 'చినుకు' మాసపత్రికలు విజయవాడ నుండి వెలువడుతున్నాయి. కొత్త స్వర్ణలత సంపాదకత్వంలో కర్నూలు నుండి 'చరిత్ర-సంస్కృతి' మాసపత్రిక, నల్లా ధర్మారావు సంపాదకత్వంలో శ్రీకాకుళం నుండి 'కళింగసీమ' మాన పత్రికలు వెలువడుతున్నాయి. న్యూఢిల్లీ నుండి తెలుగులో జి.కె. పాయ్ సంపాదకుడిగా 'సైనిక సమాచార్' వెలువడుతుంది.

పైన పేర్కొన్నవే కాకుండా కుల మత పత్రికలు, ఇతరత్రా సంస్థలకు చెందిన పత్రికలు కూడా కొన్ని ప్రచురించబడుతున్నాయి. తెలుగు పత్రికా రచన ప్రారంభమయింది మొదలు మెల్లమెల్లగా అభివృద్ధి చెందింది.

**3.3.6. పోటీయుగం-(1974 నుండి):**

ఈ దశలో ప్రధానంగా దిన, వార పత్రికలలో పోటీతత్వాలు కనిపిస్తున్నాయి. ఫలితంగా పత్రికల రూపం, వస్తువు మొదలయిన అంశాల పరంగా చెపకోదగ్గ మార్పులు కనిపించాయి. ముఖ్యంగా దినపత్రికారంగంలో విప్లవాత్మక మార్పులు

చోటు చేసుకోవడంతో దినపత్రికా రంగం నేడు ఒక పరిశ్రమగా పరిణమించింది. ఈ రకమైన పోటీలకు అన్ని విధాల కారణం "ఈనాడు దినపత్రిక ప్రారంభం". 1974 ఆగస్టు 10న విశాఖలో పారిశ్రామికవేత్త రామోజీరావు ఆధ్వర్యంలో చిరుజల్లులా ఇది ప్రారంభమయింది. తరువాత కనీవినీ ఎరుగని కొత్త పంథాలో పయనించి విప్లవాత్మక రీతిలో అభివృద్ధి చెందింది. చాలా విషయాల్లో ఇతర దినపత్రికలకు మార్గదర్శి అయింది. 1975వ సంవత్సరంలో ఠాకూర్ వి.హరిప్రసాద్ నేతృత్వంలో 'సినీ వరల్డ్' 'సితార' సినీ పత్రికలు ప్రారంభ మయ్యాయి. 1997వ సంవత్సరంలో నక్సల్బరీ ఉద్యమానికి సంబంధించి 'మార్చ్' పత్రిక ప్రారంభమయింది. వీళ్ళదే 1984లో 'ప్రజాపంథా' పత్రిక ప్రారంభమయింది. 1984 డిసెంబర్ 29న సుప్రసిద్ధ చలన చిత్ర దర్శకుడు, రాజకీయ వేత్త, దాసరి నారాయణరావు ఆధ్వర్యంలో 'ఉదయం' దినపత్రిక ప్రారంభ మయింది. దీని సంపాదకుడు ప్రసిద్ధ పాత్రికేయుడు ఎ.బి.కె. ప్రసాద్. కొన్ని కారణాల వల్ల 1989వ సంవత్సరంలో ఈ పత్రిక యాజమాన్యం మారింది. దురదృష్టవశాత్తు 1995వ సంవత్సరంలో ఈ పత్రిక ఆగిపోయింది. పోటీ పరీక్షలకు వెళ్ళే అభ్యర్థుల కోసం 1989వ సంవత్సరంలో విజయవాడ నుండి 'ఉద్యోగ విజయాలు' అనే మాస పత్రిక ఆలూరి సురేష్ బాబు సంపాదకత్వంలో ప్రారంభమయింది. అటు తరువాత ఇదే తరహాలో 1990లో ఎన్. నాగేశ్వరరావు సంపాకత్వంలో 'ఉద్యోగ కిరణాలు' మాసపత్రిక ప్రారంభమయింది. 1990వ సంవత్సరంలోనే విజయవాడ నుండి కంప్యూటర్ విజ్ఞానంకు సంబంధించిన కంప్యూటర్ విజ్ఞానం మాస పత్రిక ప్రారంభమయింది. దీని సంపాదకుడు జె.రామారావు. సుప్రసిద్ధ విద్యావేత్త, విజ్ఞాన సంస్థల అధినేత డాక్టర్ ఎల్. రత్తయ్య నిర్వహణలో, ఎ.బి.కె.ప్రసాద్ సంపాకత్వంలో 1991వ సంవత్సరంలో 'సుప్రభాతం' సామాజిక రాజకీయ పత్రిక ప్రారంభమయింది. డా॥ కేతు విశ్వనాథరెడ్డి సంపాదకత్వంలో హైదరాబాద్ నుండి రాజకీయ సామాజిక మాసపత్రిక 'మనభూమి' (1993), సామల రమేష్ బాబు సంపాదకత్వంలో విజయవాడ నుండి సామాజిక రాజకీయం పత్రిక 'నడుస్తున్న చరిత్ర' ప్రారంభమయ్యాయి. ఇదే సంవత్సరం విశాఖపట్నం నుండి 'ప్రసన్న భారతి' అనే సాహిత్య సాంస్కృతిక మాసపత్రిక ప్రారంభమయింది. దీని సంపాదకుడు శ్రీ కొండేపూడి సుబ్బారావు, 1993వ సంవత్సరంలోనే విజయవాడ నుండి బి.కృష్ణ సంపాదకత్వంలో యువతరం కోసం ప్రత్యేకంగా 'నేటి ప్రపంచం' ప్రారంభ మయింది. సయ్యద్ మస్తాన్ సంపాదకత్వంలో 1994వ సంవత్సరంలో విశాఖనుండి 'మిల్లర్' అనే తెలుగు ఉర్దూ మాస పత్రిక ప్రారంభమయింది. ఇదే సంవత్సరం హైదరాబాద్ నుండి ప్రగతిశీల మహిళల కరదీపిక 'మహిళామార్గం' మాసపత్రిక ప్రారంభమయింది. దీనికి సంపాదకురాలు కె.రమ, 1996వ సంవత్సరంలో మార్వాడీ సోదరులు సంఘీ బ్రదర్స్ 'వార్త' దినపత్రిక ప్రారంభించారు. దీనికి కూడా ప్రారంభ సంపాదకులు ఎ.బి.కె. ప్రసాద్ గారే. ఈ పత్రిక మొదటిసారిగా 4 ఎడిషన్స్ ప్రారంభమయింది. 1997వ సంవత్సరంలో యర్రమిల్లి రామారావు సంపాదకత్వంలో హైదరాబాద్ నుండి సామాజిక రాజకీయ పత్రిక 'ఆంధ్ర' మాసపత్రిక ప్రారంభమయింది. మరో రాజకీయ సామాజిక మాసపత్రిక 'రిపోర్టర్' 1998 హైదరాబాద్ నుండి ప్రారంభమయింది. దీనికి సంపాదకులు కె.సాయికుమార్‌రెడ్డి. 1999వ సంవత్సరంలో ప్రకాశం జిల్లా ఒంగోలు నుండి శ్రీరామ కవచం సాగర్ ఆధ్వర్యంలో 'ప్రకృతి సాహితి' సంపూర్ణ సాహిత్య మాసపత్రిక ప్రారంభమయింది. ప్రజలే ప్రభువులు అనే నినాదంతో లోక్‌సత్తా సంస్థ తరఫున 1999వ సంవత్సరంలో డా॥ జయప్రకాష్ నారాయణ్ సంపాదకత్వంలో 'జనబలం' మాసపత్రిక ప్రారంభమయింది. 2000వ సంవత్సరంలో హైదరాబాద్ నుండి 'టార్గెట్' మాసపత్రిక ప్రారంభమయింది. 2002 అక్టోబర్‌లో హైదరాబాద్ నుండి సాహిత్య ప్రస్థానం అనే సాహిత్య త్రైమాసిక పత్రిక ప్రారంభమైంది. దీని సంపాదకుడు తెలకలపల్లి రవి. ఇదే సంవత్సరం తెలంగాణా ప్రజల ప్రయోజనాల పరిరక్షణ నిమిత్తం కాచరాజు మధుసూదనరావు సంపాదకత్వంలో నా తెలంగాణ పత్రిక

ప్రారంభమయింది. 2002వ సంవత్సరంలో విశాఖపట్నం నుండి ఇ. వెంకటరావు నాటికి ఎన్నో పత్రికలు ప్రచురణలో ఉన్నాయి. అయితే స్వాతంత్ర్యానంతరం ఆ పరిస్థితి కొంతకాలం కొనసాగింది. అరవ ఓయిల తరువాత ఈ రంగంలో వ్యాపార ధోరణులు ప్రారంభమయ్యాయి. ఇది వార, మాస పత్రికలతో బాటు దినపత్రికలకు కూడా పాకింది. 'పత్రికలెప్పుడూ ప్రభుత్వాలకు పక్కలో బల్లెంలా వుండాలనే వృత్తి ధర్మాలు' పోయాయి. ప్రభుత్వాలతోను పెట్టుబడి వర్గాలతోనూ భుజం భుజం కలపడం ప్రారంభించాయి. దాంతో పత్రికా రంగం సామాన్యుడు కూడా విమర్శించే స్థాయికి పడిపోయింది. గతంతో పోలిస్తే ఇటీవల కాలంలో పత్రికల సంఖ్య తక్కువేనని చెప్పవచ్చు. సాహిత్య పత్రికలు మరీ తక్కువగా వస్తున్నాయి. కారణం పాఠకాదరణ కూడా తగ్గడం కొంత, వ్యాపార ధోరణికి తట్టుకోలేక కొంత అని చెప్పవచ్చు. నేటి కాలంలో ఇక దినపత్రికా రంగం ఏకంగా పరిశ్రమే అయింది.. దానివల్ల దినపత్రికారంగంలో పోటీయుగం నడుస్తుంది. పోటీని తట్టుకొన్న పత్రికలు నిలస్తున్నాయి. తట్టుకోలేనివి సర్క్యులేషన్ పెంచుకోలేక చతికిలపడుతున్నాయి.

## 3.4. తెలుగు పత్రికలు - భాషలో సరళత:

వార్తా కథనంలో భాష నరళంగా ఉండాలి. వర్ణక్రమ దోషాలూ, వాక్య దోషాలూ ఉండకూడదు. వాక్యాలు చాలా చిన్నవిగా ఉండాలి. సంక్లిష్ట, సంయుక్త వాక్యాలు పాఠకులకు వినుగు కల్పిస్తాయి. తెలుగులో కర్మ ప్రధాన వాక్యాలను వీలైనంతవరకు పరిహరించాలి. విషయబోధకు ఇవి అనవసరం. వార్తా కథనంలో భాష లోపరహితంగా ఉండటం చాలా అవసరం. ప్రామాణిక భాషను రూపొందించే శిల్పులు పాత్రికేయులే. ప్రతి పదాన్ని అర్థం తెలిసి పాత్రికేయుడు ప్రయోగించాలి. రూఢిని గుర్తించి పదాలను వాడాలి. ఉదాహరణకు శ్రీశ్రీ మరణించినప్పుడు కొన్ని తెలుగు పత్రికలు "మహాభినిష్క్రమణం" అన్న శీర్షికను పెట్టాయి. సిద్ధార్థుడు సత్యాన్వేషణ కోసం అంతఃపురం వదలి వెళ్లిపోవటాన్ని బౌద్ధులు మహాభినిష్క్రమణం అంటారు. అంతేకాని ఆ పదానికి మరణించటం అని అర్థంకాదు. బరువైన వదాలు వాడితే వచ్చే చిక్కులు ఇలా ఉంటాయి. హడావుడిగా జరిగే పని కాబట్టి వార్తా కథనంలో భాషాపరమైన దోషాలు వచ్చే అవకాశం ఉంది. 'పాఠకుడికి భావం ఏమిటో బోధపడేలా రాయటమే పత్రికా రచన లక్ష్యం.

ఈ మధ్య తెలుగు పత్రికల్లో విచిత్రమైన పదబంధాలు కన్పిస్తున్నాయి. ఉదాహరణకు ప్రతిపక్ష పార్టీలు లోక్దళ్పార్టీ, అకాలీదళ్ పార్టీ అని రాస్తున్నారు. ప్రతిపక్షాలూ, లోక్దళ్, అకాలీదళ్ అని రాస్తే సరిపోతుంది. "పేర్లను రాయటంలో కూడా ఒక్కొక్క తెలుగు పత్రిక ఒక్కొక్క విధంగా రాస్తోంది.

**"రీగన్ - రేగన్**

**గార్బచేవ్ - గోర్బచేవ్**

**అర్స్ - ఉర్స్**

**వాజ్పాయి-వాజ్పేయి**

**సేథ్ - సేఠ్**

**జక్కర్ - ఝూకర్.**

పత్రికా రచనకు సంబంధించిన కొన్ని నియమాలను శైలీ పత్రం అంటారు. భాషాదోషాలనూ ఏకరూపతా రహిత్యాన్నీ

నివారించాలంటే తెలుగు పత్రికలు 'శైలీ పత్రాలు' రూపొందించుకోవలసిన అవసరం ఉంది. భావన్ని వినియోగించటంలో ఒకపత్రిక అనుసరించే పద్ధతిని కూడా శైలీపత్రం నిర్దేశిస్తుంది. ఈ శైలీపత్రం. పత్రికారచన తొందరగానూ, సరళంగానూ కొనసాగించటానికి తోడ్పడుతుంది. ఇది రచనను, విషయాన్ని పూర్వ పరవైరుధ్యం లేకుండా చేస్తుంది. భాషా సంబంధమైన ఏకరూపత సాధిస్తుంది. అమెరికాలో అసోసియేటెడ్ ప్రెస్ వారు తయారుచేసిన శైలిపత్రం చాలా ప్రాముఖ్యం పొందింది.

తెలుగులో "ఈనాడు", "ఉదయం" పత్రికలు శైలి పత్రాలు తయారు చేశాయి. డా॥ బూదరాజు రాధాకృష్ణ "ఈనాడు భాషాస్వరూపం" అనే శైలీపత్రాన్ని రూపొందించారు. ఈ క్రింద ఇచ్చినది ఉదయం సంపాదకవర్గం రూపొందించిన 'ఉదయంశైలి' లోని మొదటి నాలుగు పుటలు.

పత్రికలో పద ప్రయోగం నిర్దిష్టం (యాక్ట్స్)గాను, నిర్దుష్టం (కరెక్ట్) గాను వుండాలి. సాధ్యమైనంత వరకు సామాన్యులకు సైతం అర్థమయ్యే తేలిక పదాలను, సాధు పదాలను వాడాలి. వాక్య నిర్మాణం పొందికగా వుండాలి. వాక్యం, వోయిగా అర్థం కావాలి.

తెలుగు భాషలో "యొక్క" అనే వదం వాడవలసిన అవసరం లేదు. "దానియొక్క అవసరం" అనకూడదు. "దాని అవసరం" అనాలి. "యొక్క" అనే దం వాడకం వల్ల తెలుగుదనం దెబ్బతింటుంది. అలాగే "మరియు" అను పదాన్ని కూడా పూర్తిగా నివారించాలి.

అలాగే 'బడు' ధాతువు వాడరాదు. "చెప్పబడెను" "చేయబడెను" "చంపబడెను" అని కాకుండా "చెప్పారు" "చేశారు 'చంపారు' అనాలి.

"వారు జీతాన్ని తీసుకున్నారు' అనే వనిలేదు. "వారు జీతం తీసుకున్నారు' అంటే చాలు. "వారు అనంతపురంకు వెళ్ళారు" అనకూడదు. "వారు అనంతపురం వెళ్ళారు" అనాలి. "రం" తో అంతమయ్యే వదానికి 'కు' చేర్చితే "రంకు" ధ్వనిస్తుంది.

సామాన్య ప్రజలు వాడుతూవున్న 'రైలు", "రోడ్డు", "రాకెట్", "జీరో అవర్" వంటి ఇంగ్లీషు వదాలు యదాతథంగా వాడాలే తప్ప, వాటిని పొడిగించే ప్రయత్నం చేయకూడదు. ప్రమాదకరమైన పదాలు "పూనుకొనుట", "బట్టలు", "గుద్దలు", "క్షామం" వంటి వదాలు ప్రమాదకరమైనవి. ఇలాంటి పదాలు ప్రచురణలో చిన్న అచ్చుతప్పు దొర్లినా, బూతులుగా మారిపోతాయనే విషయం గమనించాలి. పత్రిక ప్రతిష్ట బాగా దెబ్బతింటుంది. కనుక అలాంటి వదాలను నివారించాలి.

పర్యాయపదాలలో తేలికైన వాటిని, తక్కువ అక్షరాలుగల వాటినే ఎంచుకొనటం మంచిది. ఉదావారణకు, "అంతరిక్షం" రోదసిలలో "రోదసీని" వరించటం వాంఛనీయం. తక్కువ అక్షరాలుగల పదాలు వార్తా శీర్షికలకు అనువుగా వుండడం మాత్రమే కాక, వాటిని వాడడం వల్ల జాగాను ఆదాచేయవచ్చు.

వాక్య నిర్మాణంలో అన్వయ క్లిష్టత లేకుండా జాగ్రత్త పడాలి. ఉదాహరణకు "ఫలానా మంత్రి ఫలానా ప్రముఖుని ఇంట విందారగించిన పిమ్మట, సరాసరి ఆసుపత్రిని సందర్శించారు". ఇటువంటి వాక్య నిర్మాణంవల్ల అపార్థం ధ్వనించే ప్రమాదం వుంటుంది కనుక అపార్థాలకు, అన్వయ క్లిష్టతకు ఆస్కారం లేని విధంగా వాక్యనిర్మాణం వుండాలి.

రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల వారికి అర్థమయ్యే మాండలిక పదాలను మాత్రమే వాడాలి. ఉదావారణకు "రైస్పాంటేసన్" అన్న పదానికి వివిధ ప్రాంతాలలో వివిధ మాండలికాలు వాడుకలో వున్నాయి. ఉత్తరాంధ్రలో 'ఉదుపులు' అనీ, ఇంకొన్ని

ప్రాంతాలలో "ఊడ్పులు" అనీ అంటారు. కాని "వరినాట్లు' అనే పదం అన్ని ప్రాంతాలవారికి అర్థమవుతుంది. కనుక అన్ని 'ప్రాంతాలవారికి అర్థమయ్యే ఆ పదాన్నే వాడాలి.

వ్యక్తుల పేరులకు ముందు, చివర "శ్రీ", "శ్రీమతి", "గారు" వంటి గౌరవ వాచకాలను పూర్తిగా నివారించాలి. కాకపోతే వ్యక్తులకు గౌరవ వాచకంగా వాక్యాంతంలో "చెప్పారు", "అన్నారు", "వెళ్ళారు" అంటే చాలు.

మిలియన్, బిలియన్ వంటి సంఖ్యలను లక్షలు, కోట్లలోకి మార్పు చేసి, ప్రకటించడం మంచిది. సంఖ్యలను సాధ్యమైనంతవరకు "అంకెల రూపంలో గాక, అక్షర రూపంలో ఉదాహరించడం క్షేమకరం. ఎందుకంటే, అచ్చు తప్పులకు అంకెలు అనువైనవిగా ఉంటాయి. ఆ ప్రమాదాన్ని నివారించటానికి ఈ పద్ధతి అవసరమవుతుంది.

## 3.5. నమూనా ప్రశ్నలు:

1) తెలుగు పత్రికల ఆవిర్భావాన్ని విశ్లేషించండి?

2) తెలుగు పత్రికల వికాస దశ విశేషాలను వివరించండి?

3) తెలుగులో తొలి పత్రిక ఏదో చర్చించి, తెలుగు పత్రికల్లో భాషా సరళతను విశ్లేషించండి?

## 3.6. ఆధార గ్రంథాలు:

1) ఆధునిక జర్నలిజం - సిహెచ్. దయాకర్, సిహెచ్. మనోహర్

2) తెలుగు జర్నలిజం - వి. లక్ష్మణ రెడ్డి అవతరణ వికాసం

3) తెలుగు పత్రికా రంగం - పరకాల పట్టాభి రామారావు

4) పత్రికా రచన పరిచయాంశాలు - డా|| జి .యోహాన్ బాబు

**- డా|| బలరాం కచ్చుళ్ళ**

## పాఠం - 4

# ప్రముఖ తెలుగు పత్రికలు-పరిచయం

### 4.0. లక్ష్యం:

తెలుగులో పత్రికా వ్యవస్థ ఆరంభం నుండి ఎన్నో పత్రికలు తెలుగువారి సాంఘిక, రాజకీయ, మత, సాంస్కృతిక జీవితాలతో పెనవేసుకొని నడిచాయి. వాటిలో ప్రముఖ తెలుగు దిన పత్రికలను పరిచయం చేయడం జరుగుతుంది.

**విషయ క్రమం:**

**4.1. ఉపోద్ఘాతం**

**4.2. ప్రముఖ తెలుగు పత్రికలు – పరిచయం**

**4.3. నమూనా ప్రశ్నలు**

**4.4. ఆధార గ్రంథాలు**

### 4.1. ఉపోద్ఘాతం:

ప్రవేశిక తెలుగులో దినపత్రికలు చాలా ఆలస్యంగా ప్రారంభం అయ్యాయి. తెలుగులో మొదటి దినపత్రికలుగా మనం చెప్పుకొంటున్నవేవీ దినపత్రికగా ప్రారంభంకాలేదు. వారపత్రికలుగా ప్రారంభమై దినపత్రికలుగా మారాయి. ఆంధ్ర ప్రకాశిక, దేశాభిమాని, శశిరేఖ, గౌతమి మొదట వార పత్రికలు తర్వాతనే దినపత్రికలు.

తొలి తెలుగు దినపత్రిక దేశాభిమాని: ఇప్పటి వరకు లభించిన ఆధారాలను బట్టి 'దేశాభిమాని తొలి తెలుగు దినపత్రిక. 'ఇండియన్ జర్నలిజమ్' గ్రంథకర్త నాడిగ కృష్ణమూర్తి ఈ పత్రిక స్థాపకుడైన దేవగుప్తం శేషాచలం గారిని 'పయనీర్ ఇన్ స్టార్టింగ్ ఎడెయిలీ న్యూస్ పేపర్ ఇన్ తెలుగు' అని ప్రశంసించారు.

ఈ పత్రిక విజయవాడ నుంచి వెలువడేది. స్థాపకులు సంపాదకులు దేవగుప్తం శేషాచలపతి. 1886వ సంవత్సరంలో ప్రారంభమైన ఈ పత్రికకు 'కృష్ణ వృత్తాంతిని', కృష్ణాన్యూస్' అని రెండు పేర్లుండేవి. తర్వాత దేశాభిమానిగా పేరు మార్చుకొన్నది. ఈ పత్రిక పక్ష పత్రికగా ప్రారంభమై వార, ద్వి వార, త్రైవార పత్రికగా నడిచి దినపత్రికగా మారింది. ఈ పత్రిక 1906వ సంవత్సరంకు పూర్వమే దినపత్రికగా మారిందని ఇదే తొలితెలుగు దినపత్రిక అని డా॥ వి. లక్ష్మణ రెడ్డిగారు తన సిద్ధాంత వ్యాసంలో తెలిపారు. ముప్పై సంవత్సరాలు నడిచిన ఈ పత్రిక దశాబ్దం పాటు దినపత్రికగా నడిచింది. ఇది రాజకీయ విషయాలకే ప్రాముఖ్యమిచ్చింది. ఆంధ్రోద్యమానికి బాసటగా నిలిచింది. ఆంధ్రోద్యమ ఘట్టాలన్నింటిని సమీక్షించేది, వ్యాఖ్యానించేది. ఉద్యమ సాహిత్యాన్ని ప్రచారంచేసేది. ఈ పత్రిక గుంటూరులో ప్రారంభమై దినపత్రికలకు కాగాదిగా ఉన్న విజయవాడకు మారింది. ప్రధానంగా ఇది రాజకీయ పత్రికే అయినా సాహిత్య విషయాలకు కూడా ప్రాముఖ్యమిచ్చింది. ఆంధ్రోద్యమాన్ని బలపరుస్తూ వ్యాసాలను ప్రచురించేరు. నిర్మాణాత్మక సూచనలనూ ఉద్యమకారులకు అందించింది. ఆంధ్రులకు ప్రత్యేక రాష్ట్రం కావాలని ప్రపథమంగా విజ్ఞప్తి చేసిన పత్రిక దేశాభిమాని.

### 4.2. ప్రముఖ తెలుగు పత్రికలు – పరిచయం:

సాహిత్యానికి తప్ప ఇతర ఏ విషయాలకు కనీస ప్రాధాన్యం కూడా ఇవ్వని పత్రికల్ని కేవల సాహిత్య పత్రికలుగా నిర్ధారించవచ్చు. సాహిత్య స్థాపించడంలో పండితులలో విభిన్న ఆశయాలున్నాయి. తాళపత్రాల్లో శిథిలమైపోయే దశలో

ఉన్నగ్రంథాలకు శాశ్వతత్వాన్ని కలిగించే ఉద్దేశంతో తెలుగు పండితులు పత్రికల్ని స్థాపించారు. తెలుగు సాహిత్యంలో ఉండే వివిధ ప్రక్రియల్ని పాఠకులకు పరిచయం చేసే ఉద్దేశంతో కొందరు పత్రికల్ని ప్రారంభించారు. తెలుగు సాహిత్య ప్రపంచంలో తలెత్తిన వివిధ ఉద్యమాలను ప్రతిబింబించే రచనలకోసం కొన్ని పత్రికలు పుట్టాయి. రాష్ట్రంలోనూ దేశంలోనూ భిన్న కాలాలలో పుట్టిన ఆంధ్రోద్యమం, జాతీయోద్యమం లాంటి రాజకీయోద్యమాలను ఇతర ప్రజాంద్యమాలను బలపరచే రచనలను ప్రచురించడం కోసం కొన్ని పత్రికలు వెలిశాయి. భారతీయ భాషల నుంచే గాక ప్రపంచ భాషల నుంచి ఆణిముత్యాల్లాంటి రచనలను తెలుగు ప్రజలకందించడం కోసం కొన్ని పత్రికలను కొందరు పెట్టారు. ఇలా ఎన్నో సాహిత్య అవసరాల కోసం తెలుగులో అనేక సాహిత్య పత్రికలు పుట్టాయి.

**4.2.0. సుజనరంజని: (తొలిసాహిత్య పత్రిక – 1864–67):**

తెలుగు పత్రికారంగ చరిత్ర గురించి సాధికారకమైన అవగాహన కలిగిన ప్రముఖులు తిరుమల రామచంద్ర డా॥ లక్ష్మణరెడ్డి, అక్కిరాజు రమాపతి రావు గార్లు సారస్వత విషయాలతో ప్రాముఖ్యమిచ్చి మొట్టమొదటి పత్రిక సుజనరంజని అని అభిప్రాయపడ్డారు. ఇది తొలి తెలుగు సాహిత్య పత్రిక అనే విషయంలో పరిశోధకుల్లో భేదాభిప్రాయం లేదు.

మాసపత్రికగా ప్రారంభమై ద్వైమాసపత్రికగా మారింది. సంపాదకులు ముగ్గురు వింజమూర్తి, కృష్ణమాచార్యులు, బహుజనపల్లి సీతారామాచార్యులు, కారుమంచి సుబ్బరాయలు నాయుడుగారు, పండిత ప్రకాండులు పత్రికా సంపాదకులు కావడం వల్ల పత్రికా భాష గ్రాంధికంలో ఉండేది. దీని ముఖపత్రం మీద యూనివర్శిటీ విద్యార్థులకుపకారము అని తెలుగులోనూ A friend to the University Students అవి ఇంగీతను లోను ముద్రింపబడి ఉండేది. ఈ పత్రికలో ఆంగ్ల పారిభాషిక పదాలకు తెలుగులో సమానార్థకాలు రూపకల్పన చేయబడి ప్రచురింపబడేవి. సమకాలిక పత్రిక తత్వబోధిని ఇది ఇంగ్లీషు నందు జర్నల్ ఆఫ్ ఎడ్యుకేషన్ వంటి దైనను భాషా పరిజ్ఞానమునభివృద్ధిని బొందించుట యందు పెక్కుమడుంగులు మేలుగా నాంధ్రమందు ఈసుజనరంజని యొప్పుచుండెను అని ప్రశంసించింది.

ఈ పత్రిక మూడేళ్ళు మాత్రమే నడిచింది. అయినా బహుళ ప్రచారాన్ని, సమాకాలిక పత్రికల ప్రశంసలను పొందింది తరువాత వచ్చిన ఎన్నో సాహిత్య పత్రికలపైన సుజనరంజని ప్రభావం ఉంది.

**4.2.1. అముద్రిత గ్రంథ చింతామణి (1885–1904):**

పాదకులూ స్థాపకులూ పూండ్ల రామకృష్ణయ్య నెల్లూరు నుంచి వెలువడే ఈ పత్రిక ప్రతి ఆంగ్లమాసారంభంలో వచ్చేది. దీనికి ముందు వెలువడిన సాహిత్య పత్రికలలో కొన్నైనా సాహిత్యేతర విషయాలుండేవి. కానీ ఈ పత్రికలో మచ్చుకు కూడా ఇతర విషయాలుండేవి కావు. మీద ఈ పత్రిక ప్రధానంగా ప్రాచీన గ్రంధాల ప్రచురణ, వాటిదేశకాల నిర్ణయాల ప్రచురించేది. అలాగే భాషాసాహిత్యాలకు, సమకాలీన రచనలకు, ఛందస్సు, వ్యాకరణం వంటి శాస్త్రాలకు పదచర్చలు, విమర్శలు, చాటుపద్యాలు, సమస్యాపూరణలు, కఠిన పద్యాలకు అర్థనిరూపణలు వంటివి ఈ పత్రికలో ఉండేవి.

ఆంధ్ర అభిజ్ఞాన శాకుంతల విమర్శనం, భోగినీ దండకం, వైజయంతీ విలాసం, ధర్మహరి నీతిశతకము, మనుచరిత్ర పంచమాశ్వాసము, తిక్కన సోమయాజిగారి వంశవృక్షం, ద్విదేపదర్శనం వంటి అముద్రిత రచనలెన్నో ఈ పత్రికలో ముద్రితయయ్యాయి. ఈ పత్రిక లక్ష్యాలలో గ్రాంధికభాషా సంరక్షణ, ఒకటి ప్రాచీనాంధ్ర కవుల చరిత్రలను ప్రచురించడం కూడా పత్రిక ముఖ్యోద్దేశం.

ఈ పత్రికలో వావిలాల వాసుదేవ శాస్త్రులు, కొండముది నరసింహం, కొక్కొండ వెంకటరత్నం, వడ్డాది సుబ్బరాయుడు మండపాక పార్వతీశ్వర శాస్త్రీ, ఓగిరాల జగన్నాధకవి, వింజమూరు రాఘవాచార్యులు, వేదం వెంకట రాయశాస్త్రి, కందుకూరి వీరేశలింగం లాంటి ఉద్దండ పండితులు రచనలు ప్రచురింపబడేవి.

ప్రాచ్య పాశ్చాత్య విమర్య పద్ధతుల సమన్వయం కూడా ఈపత్రికలోని వ్యాసాలలో కనిపించేది. ఈ ప్రసిద్ధి సాహిత్య పత్రిక ఆర్థిక ఇబ్బందువల్ల పత్రికాధిపతి అనారోగ్య కారణాల వల్ల అప్పుడప్పుడూ నిలిచిపోతూ, పత్రిక ప్రాశస్త్యం వల్ల మళ్ళీ కొనసాగించబడేది.

**4.2.2. ఆంధ్రభాషా సంజీవని:**

ఈ పత్రిక 1871వ సంవత్సరంలో ప్రారంభమై 1883వ సంవత్సరం వరకు నడచి నిల్చిపోయింది. 1892వ సంవత్సరంలో పునః ప్రారంభమై 1899వ సంవత్సరం వరకు నడిచింది. పత్రిక స్థాపకులు సుప్రసిద్ధ గ్రాంధిక భాషాభిమాని. మహామహోపాధ్యాయులు కొక్కొండ వెంకటరత్నం పంతులు గారు. ఆయనకు పత్రికలో పనిచేసిన మాసపత్రిక పూర్వ ఔన్నత్య పునరుద్ధరణ వాదులకు సనాతనలకు ప్రాతినిధ్యం వహించింది. పృధక సాంస్కృతిక వాపా పునరుజ్జీవనోద్యమాలకును ప్రతిఘటించేది. వితంతు వివాహాలు, స్త్రీవిద్య ఒదలైన సాంఘిక సంస్కరణలను వ్యతిరేకిస్తూ వ్యాసాలు ప్రచురించేది. గొగ్గొండవారు వీర గ్రాంథిక ఉపాదమాని కావడంవల్ల వేదం వెంకటరాయ శాస్త్రిగారు ప్రవేశపెట్టిన పాత్రోచిత భాషను, విరేశలింగంగార సరళ గ్రాంధికవాదాన్ని ఖండించే వ్యాసాలు ఈ పత్రికలో ప్రచురింపబడేవి. సమకానిక పత్రికలైన, పురుషార్ధ ప్రదాయిని వివేక వర్ధని అముద్రిత గ్రంధనంతామణి, హిందూజన ఒక్కరిణి, రాజయోగి మొదలైన పత్రికలతో ఆరోగ్యకరమైన వాదవివాదాలు చర్చలు సాగించేది ఈ ఇరక, ఈ పత్రికలో సారస్వత విషయచర్చలు, సాంఘిక రాజకీయ విషయాలు, గ్రంథసమీక్షలు, కవితలు మొదలైనవి ప్రచురింప బడేవి. వీరేశలింగంగారి శుద్ధాంధ్ర మహాభారతంలోని కొంత భాగం ఈ పత్రికలోనే ప్రచురించబడింది. తెలుగులో మొదటి ఎలిజీ (శోకగీతం) ఈ పత్రికలో ప్రచురింపబడింది. పోతం. దానకమ్మ తన భర్తతో కలిసి చేసిన ఇంగ్లండు యాత్రా విశేషాలతో రాసిన వ్యాసం ఈ పత్రికలోనే ప్రచురించబడింది. ఈమె తొలి తెలుగు పత్రికా వ్యాసరచయిత్రి. ఆంధ్రశబ్దంతో పత్రిక పేరును పెట్టడం ఈయనే మొదలుపెట్టాడు. సమకాలిక పత్రికల ప్రశంసలను పొందింది. పరస్పర విరుద్ధాశయలతో నడిచే పత్రికలు పరస్పరం ప్రశంసించుకోవడమనే ఆరోగ్యకర లక్షణం ఆ రోజుల్లో పత్రికా రంగంలో కనిపిస్తుంది. "వార్తా పత్రికా లక్షణ ప్రశంస' 'పేరుతో పంతులుగారు రాసిన పద్యాలు పాత్రికేయులకు ఈనాటికి శిరోధార్యంగా ఉన్నాయి. ఈ పద్యాలు వార్తాపత్రికల ఆశయాలు, ప్రయోజనాలూ, పత్రిక నిర్వహణ విషయాలు, సంపాదకుడు, విలేఖకుడు, పాఠకుడు మొదలైన వారి యోగ్యతలనూ వివరిస్తాయి.

ఈ పత్రిక భాషా గ్రాధికల శైలిమధురమైనది అని పురుషార్ధ ప్రదాయిని ప్రశంసించింది. వాల్తేరదన కావ్యాభాషా శైలిలో ఉంటుంది. ఉదాహరణకు వాటాజా వంతెన నుండి వచ్చెయప్ప మొదలారిగారి ప్రధానపాఠశాల వంకు చద్యకరుగడల కాడికంబముల బాదుకొలుప బడెను తోకనంబులు బట్టి కట్టబడెను. ఆదియుండ ఆ పాఠశాలా సాధమున కెదుర పూల పందిరి యొకటి పొందుపరుపబడెను. వివిధ వాబుద్యులు మ్రోయుచుండెను. మత్తాబులు చిచ్చుబుర్లు మొదలగుననియు పెచ్చుగా చిచ్చరించు చుండెను. ఆంధ్రవిశ్వవిద్యాలయ గ్రంథాలయంలో 1897-99 సంవత్సరాలు ఆంధ్రభాషా సంజీవని సంచికలు కొన్ని ఉన్నాయి. ఆంధ్ర భాషా సంజీవనికి కందుకూరి వారి వివేకవర్ధనికి ఆశయాల్లో లక్ష్యాలలో బద్ధవైరం ఉండేది. వివేకవర్ధనిని ఆక్షేపిస్తూ కొక్కొండవాదు హాస్యవర్ధని అనే పత్రిక కూడా ఆంధ్రభాషా సంజీవనికి అనుబందంగా నడిపారు.

**4.2.3. పురుషార్థ ప్రదాయిని:**

'దైవసమాజం' తరపున 1872వ సంవత్సరం జనవరిలో ఉమారంగనాయకులు సంపాదకత్వంలో మనజీవకణాల నుంచి పురుషార్థ ప్రదాయిని పత్రిక ప్రారంభమైంది. ఈ పత్రిక కేదైననమాజని "తత్త్వవకాశనికి అని నామాంతరాలు. ముఖపత్రం మీద The purushartha prathaini or Nature and Man ప్రచురించేవారు. ఆ రోజుల్లో రెవెన్యూ, జ్యుడిషియల్ అధికారులంతా యూరోపియన్ల వాళ్ళకు స్థానిక ప్రజల కష్టనిష్టురాలూ, సమాచారం తెలపడానికి ఇంగ్లీషులో కూడా జౌన్న ముఖ్యమైన సంగతులను ప్రచురించేవారు

ఈ పత్రిక గొప్ప ఆశయాలతో ప్రారంభమైనది. ఇది సాంఘిక పత్రిక అయినా తెలుగు సాహిత్యానికి చాలా సేవ చేసింది. తెలుగులో అన్ని శాఖల్లో కూడా విరివిగా సాహిత్యం వృద్ధి చెందాలని ప్రతిల ఆశయం. తెలుగు పారిభాషిక పద సృష్టిచేసి శాస్త్రవిషయాలను పత్రికల్లో ప్రచురించేవారు. విజ్ఞాన శాస్త్రం విషయాలను తెలుగు వచనంలో ప్రచురించాలని ఈ పత్రికరాసింది. పత్రికా సంపాదకులు ఉమారంగనాయకుల శరీచి శాస్త్రాన్ని వ్యాసరూపంగా పత్రికలో ప్రచురించారు. ఆంగ్లగ్రంథాలను క్షుణ్ణంగా చదివి సంగ్రహరూపంలో శరీర శాస్త్రానికి సంబంధించిన అంశాలను సీరియల్ వ్యాసాలను ప్రచురించారు. ప్రజలలో రాజకీయ సాంఘిక చైతన్యం కలిగించడానికి ఈ పత్రికబాగా తోడ్పడింది. మహాకావ్యాలకు టిపుణులు ప్రచురించింది. పత్రిక ఆశయాలను ప్రథమసంచికలో ప్రకటించారు. "ఈ పత్రికలో శాస్త్రము, భాష, మతం, వైద్యం, ఔషధాలు, నీతి, వ్యవసాయం, వర్తకం, కళలు, చేతిపనులు, విద్యా విషయాలు, దేహారోగ్యవిషయాలు, గృహవిద్యలు, దేశకాల జీవచరిత్రలు, పురాతన పరిస్థితులు, మొదలలైన సమస్త విషయాల గురించి సంగ్రహంగా తెలుగులో వ్రాయబడును. కనుక తెనుగు భాషను కొంచెము చదివిగాని, వినిగాని, గ్రహించగల ప్రతివార్డును ఈ పత్రికను పుచ్చుకొని శ్రద్ధగా చదువ వలయునని కోరెదము" అని ఇరవై సంవత్సరాలపాటు నడిచిన ఈ పత్రిక తన ఆశయసిద్ధికోసమే ప్రయత్నించింది. పత్రికది అభ్యుదయదృక్పథం, విగ్రహారాధన, కులతత్త్వం, స్త్రీవిద్య, స్త్రీపునర్వివాహం లాంటి ఎన్నో సమస్యల మీద చర్చలు నిర్వహించింది. మత, సాంఘిక విషయాల్లో అభ్యుదయ దృక్పధాన్ని ప్రదర్శించిన పురుషార్థ ప్రదాయిని విమర్శించకుండా వదిలిపెట్టిన సాంఘిక దురాచారం లేదు. బాల్యవివాహాల నుంచి అధికారులు లంచగొండితనం అధికార దుర్వినియోగం వరకు ఉన్న సమస్త దురాచారాలను ఖండించింది. విమర్శించింది. సంస్కరణవాదులకు కేంద్రంగా గుర్తించబడిన ఈ పత్రికలోనే తెలుగు దేశంలో రూపొందిన పునరుజ్జీవనోద్యమానికి నాంది జరిగిందని చెప్పవచ్చు. తమ రచనలను పురుషార్థ ప్రదాయిని ద్వారా ప్రచారం చేసుకొన్న వీరేశలింగం పంతులుగారికి 'వివేకవర్ధని' పత్రిక పెట్టడానికి ప్రేరణ ఈ పత్రికి. ఆదర్శం కూడా ఈ పత్రికే ఆయనలో సంఘ సంస్కరణాభిలాషను కలిగించిన అంశాలలో ఈ పత్రిక ఈ పత్రికలో వార్తారనన ఎలాఉందో చూడడానికి మచ్చుకు ఒక విషయం గడచిన వైశాఖమాసమునకు సరియైన మే నెల 2 తారీఖున చెన్నపట్టణంలో గొప్ప గాలివానవల్ల జనులకు చాలా ఉపద్రవము గలిగి ఓడలు కొన్ని నశించి వర్తకాలు మొదలగు వారికి సుమారు రెండు కోట్ల రూపాయల మట్టుకొను ధననష్టము కలిగినది.

పాఠకులు మారు పేర్లతో పత్రికకు ఉత్తరాలు రాసేవారు. అందులో తమ సలహాలు, విమర్శలు ఉండేవి ఇరవై ఏళ్ళపాటు నడిచిన పురుషార్థ ప్రదాయిని మాసపత్రిక కనుక పత్రికలో వార్తలకన్నా వ్యాసాలే ఎక్కువగా ఉండేవి. వాటికి సాహిత్య స్థాయి ఉండేది. పత్రికలో వచ్చిన వ్యాసాలద్వారానే వచన రచన రూపుదిద్దుకొన్నది.

**4..2.4. భారతి (1924-1990):**

వజ్రోత్సవం జరుపుకొన్న ఏకైక తెలుగు సాహిత్య పత్రిక భారతి. ఇంత సుదీర్ఘకాలం అవిచ్ఛిన్నంగా నడిచిన తెలుగు సాహిత్య పత్రిక సధూతో నభవిష్యతి అని చెప్పవచ్చు. ఎన్నో విషయాల్లో ఈ పత్రిక అపూర్వమైనది, అద్వితీయమైనది. తెలుగు సాహిత్య పత్రికల్లో భారతిస్థానం నాటికీ నేటికీ అగ్రస్థానమే. ఇన్ని ప్రత్యేకతలున్న ఈ పత్రిక స్థాపకులు విశ్వదాత, దేశోద్ధారక కాశీనాధుని నాగేశ్వరరావు పంతులుగారు, బసవరాజు వెంకట అప్పారావు నుంచి పిలకా గణపతి శాస్త్రివరకు ఉన్న ప్రముఖ సాహిత్య వేత్తల్లో కొందరు భారతికి సహాయ సంపాదకులుగా పనిచేశారు. సాహిత్యం పట్ల ఆసక్తి అభిరుచి, సేవాభిలాష కార్యదీక్ష కల్గిన వంతులుగారు ప్రారంభించిన భారతి ఆశయాలు కొన్ని వారి మాటల్లోనే ఆంధ్ర హృదయము నందు స్వకీయమైన స్వరూప స్వభావములను నిర్ణయించి స్వధర్మము నారాధింప వలయునను సంకల్పము కలిగినది. చరిత్రకారులు, పండితులు పరిశోధకులు, కళాప్రవీణులు, ప్రచారకులు చేయుచున్న పరిశ్రమ దేశవ్యాప్తమై ప్రజాపోషణమును బడయుచున్న ఆంధ్రవ్యక్తి పరిణామమును నిరూపించుట కపారమైన విషయావగాహనమును జేయుట కాంధ్రలోకము పూనుకొనవలసి యున్నది. రసవంతమైన వాఙ్మయము ప్రకాశమును, పరిశీలనమును గోరుచున్నది. దేశమునందు మూలమూలను దాగియున్న శాసనములు, గ్రంధములు, కళలు వెలుతురును గోరుచున్నవి. ఆశయాలకు అనుగుణంగానే ప్రాచీన సాహిత్య సంప్రదాయాలను, పాశ్చాత్య విద్యవల్ల కలిగిన సంస్కారాన్ని సమన్వయం చేసేందుకు భారతి కృషిచేసింది. సాహిత్య సంబంధమైన సర్వ విషయాలు, ప్రకములు, సర్వతద శయమాలు సర్వచర్చలూ, ప్రాచీన ఆధునిక భేదం లేకుండా భారతిలో చోటు ఆరోజుల్లో భాషా సంబంధంగా తలెత్తిన వివాదాలన్నీ భారతి పత్రిక ద్వారానే కొనసాగేవి. వ్యవహారిక భాషలో వెలువడే రచనలన్నిటికీ భారతిలో స్థానం ఉండేది. ఆధునిక భాషాశాస్త్ర సిద్ధాంతాలను పండితులకు చేసింది. భారతి పత్రిక ఆచార్య కోరాడ మహదేవశాస్త్రి పి.ఎస్. సుబ్రహ్మణ్యం, చేకూరి అదరావు, భద్రిరాజు కృష్ణమూర్తి లాంటి భాషాశాస్త్ర వేత్తల వ్యాసాలెన్నిటినో పాఠకలోకానికి అందించిన భారతిదే సాహిత్య చరిత్ర సంస్కృతి పరస్పరం సంబంధమున్న విషయాలుగా గుర్తించి చరిత్రకు ప్రధాన ఆధారాలైన శాసనాలను విపుల వ్యాఖ్యానంతో ప్రచురించిన మొదటి పత్రిక భారతే రచయితలకు పారితోషికాలివ్వడం అనే సంప్రదాయాన్ని ఏర్పరిచి ఎందరో రచయితల్ని ఆంధ్రపాఠక దానికి అందించిన ప్రత్యేకత భారతి పత్రిక స్థాపకులు వంతులు గారిదే. రజతోత్సవ, స్వర్ణోత్సవ, వజ్రోత్సవాలను నిరాటంకంగా, ఘనంగా జరుపుకొని, ప్రత్యేక సంచికల్ని కలిగిన భారతి పత్రిక తెలుగు సాహిత్య పత్రికా రంగానికే తలమానికం వంటిది.

**4.2.5.సృజన (1966):**

ఇది త్రైమాసిక పత్రిక సాహితీ మిత్రుల నిర్వహణలో నడిచే ఈ పత్రిక 1966వ సంవత్సరంలో ప్రారంభమైంది. వరంగల్ జిల్లా జడ్చర్ల నుంచి వరవరరావు సంపాదకత్వంలో ప్రారంభమైంది. వరవరరావు జైలు కెళ్ళిన సందర్భాలలో కొంతకాలం మూతబడేది. తిరిగి ప్రారంభమయ్యేది ఇప్పటికీ వస్తూ ఉంది. వరంగల్లు కేంద్రంగా నడిచినప్పటి నుంచి మాస పత్రికగా మారింది.

ఈ పత్రిక ఆధునిక సాహిత్యానికి వేదికగా పనిచేసింది. వామపక్ష సిద్ధాంతాలకు అనుగుణంగా రచనలు ఉంటాయి. కథలు, కవితలు, సాహిత్యవ్యాసాలు, భాషాసాహిత్య చర్చలూ, గ్రంధసమీక్షలు, సాహిత్య లేఖలు, విమర్శలు వంటి ఆధునిక సాహిత్యాంశాలను ప్రచురించింది. పత్రిక ఉద్దేశం సంపాదకుల మాటల్లో ఇది ఒక సాహసప్రయోగం, ఇది ప్రతికా? కాదు మారుతున్న కాలాన్నీ, విస్తృతమవుతున్న జాగృతినీ ప్రతిబింబించే, అనువదించే ఒక ఫోరం. దీనికి సంపాదకుడు లేదు.

సాధకులే తప్ప, ప్రయోగశీలత్వం, సృజనాత్మక శక్తి, ఆధునిక దృక్పథం ఈ ఫోరం పునాదులు. స్రవంతి చాలాసార్లు ప్రభుత్వ నిషేదానికి గురైంది. ప్రచురణ కర్తలు, సంపాదకులు చాలా సార్లు జైలు కెళ్ళారు. స్వతంత్ర భారతదేశంలో ప్రభుత్వ నిషేధానికి గురైన అతి తక్కువ పత్రికల్లో ఇదొకటి స్రవంతిలో నగ్నముని నిఖిలేశ్వర్, మహాస్వప్న, భైరవయ్య త్రిపురనేని వెంకటేశ్వరావు, ఎన్. గోపి వంటి వారి రచనలు ప్రచురితమయ్యాయి. ఈ పత్రిక తిలక్, బుచ్చిబాబు, చలం, శ్రీశ్రీలపై ప్రత్యేక సంచికలు వెలువరించింది.

**4.2.6. స్రవంతి (1954):**

దక్షిణ భారతహిందీ ప్రచార సంఘం తరపున 1954వ సంవత్సరం ఏప్రిల్ నుంచి ప్రారంభమై హైదరాబాద్ నుండి వెలువడిన స్రవంతి సాహిత్య మాస పత్రికకు సంపాదకులు ఆంజనేయ శర్మదాశరధి హిందీ భాషనుంచి ఇతర భారతీయ భాషల నుంచి మంచి రచనలను సేకరించి తెలుగులోకి అనువదించి ప్రచురించేది. సురవరం ప్రతాపరెడ్డి, బూర్గుల రామకృష్ణారావు, కాటుల వెంకటేశ్వరరావు లాంటి ప్రముఖం స్మారక సంచికలను, రజతోత్సవ సంచికను కూడా ప్రచురించింది.

ఉత్తమ సంస్కారాలు కలిగిన సాహితీ వేత్తల అమూల్యరచనలే జీవనంగా బహుజనానికి విజ్ఞానాన్ని ప్రసాదించి, భారతీయ సంస్కృతికి ప్రతిబింబ ప్రాయలై, వెలుగొందే రీతిని సక్రాంతిని రూపొందించడం. అతీతంగా ఉండి స్రవంతిని నడపగోరడం కూడా సంపాదకుల ఆశయం సమాకాలిక పత్రికల ప్రశంసలను పత్రిక ఆశయం. రాజకీయంగా చిన్నాభిన్నమై ప్రాంతీయ తత్వాలతో విడిపోయిన వాతావరణానికి పొందిన స్రవంతి సాహిత్య రంగంలో ఉన్న అన్ని శైలులకూ, తీరులకు, ప్రక్రియలకు ప్రాముఖ్యమిచ్చేది.

**4.2.7.ఆంధ్రప్రకాశిక :**

జాతీయ కాంగ్రెస్‌తో పాటు 1885వ సంవత్సరంలో ఈ పత్రిక ఆవిర్భవించింది. ఆంధ్ర శబ్దంతో ఆరంభమైన రెండో పత్రిక ఇది. ఎ.సి. పార్ధసారధి నాయుడుగారు స్థాపించిన ఈ పత్రిక మద్రాసు నుంచి వెలువడేది. బ్రాహ్మణేతరు అగ్రవర్ణాల వారు సంపాదకత్వం వహించిన తొలిపత్రిక ఆంధ్రప్రకాశిక వలన పాలకుల విద్యావిధానం ద్వారా తయారైన మధ్యతరగతి మేధావి వర్గం నుంచి వచ్చిన వ్యక్తి దేని ఆరంభానికి కారకులు ఇది తొలి తెలుగు రాజకీయ పత్రిక కూడా. నాయుడుగారు. ఈ పత్రికను నలభై రెండు సంవత్సరాలపాటు నడిపారు. పందొమ్మిదో శతాబ్దంలో ప్రారంభమైన పత్రికల్లో ఇంతకాలం నడిచిన పత్రిక ఇదొక్కటే. జాతీయ కాంగ్రెస్ ఉద్దేశాలను బలవరిచే సంపాదకీయ వ్యాసాలు ఇందులో ఉండేవి. ప్రభుత్వ విధానాలను ఈ పత్రిక విమర్శించేది. పరిపాలనలోని లోపాలను ఎత్తిచూపేది. ప్రభుత్వ శాఖలైన పోలీసు, రెవెన్యూ మిలిటరీ తదితర శాఖలలోని అవినీతిని తూర్పారబట్టేది. సైనికుల దౌర్జన్యాలను విమ్మరించేది. హిందూ పత్రిక సైజులో వెలువడేది. ఆంధ్రదేశంలో పత్రికా పఠనాసక్తిని రాజకీయ జ్ఞానాన్ని చైతన్యాన్ని కలిగించిన పత్రిక ఆంధ్రప్రకాశిక అప్పటికి దినపత్రికలు ప్రారంభం కాలేదు కాబట్టి పత్రికలో వార్తా రచనా శిల్పం నాణ్యతను సంతరించుకోలేదు.

జాతీయ కాంగ్రెస్ ఆవిర్భావంతోపాటు ప్రారంభమైన ఆంధ్ర ప్రకాశిక కాంగ్రెస్ వాణిగా పనిచేసింది. పత్రికలో రాజకీయాలపై సంపాదకీయాలు ఉండేవి. ఈ పత్రికలో వార్తలకే ప్రాధాన్యం ఎక్కువ. ఎ.సి. పార్ధసారధి నాయుడుగారు వార్తా పత్రికా రచనకు భీష్ములుగా ప్రసిద్ధి చెందారు. తెలుగు ప్రజలలో రాజకీయ జ్ఞాన బీజాలను చల్లిన కీర్తినాయుడు గారికి దక్కుతుంది. ఈ పత్రిక వార పత్రికగా ప్రారంభమైంది. తర్వాత వారానికి రెండుసార్లు వచ్చేది. 1916వ సంవత్సరంలో జస్టిస్

పార్టీ ప్రారంభమైనపుడు ఆ పార్టీ పత్రికగా మారడంతో పాటు దినపత్రికగా కూడా మారింది. నిల్చిపోయే నాటికి దినపత్రిక అయింది.

**4.2.8. ఆంధ్రపత్రిక:**

ఆంధ్రాభ్యుదయమే ప్రధాన ధ్యేయంగా 1908వ సంవత్సరంలో బొంబాయి నుంచి ప్రారంభమైన ఆంధ్రపత్రిక స్థాపకులు దేశోద్ధారక కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు ఇది వారపత్రిక వీరికి కందుకూరి వీరేశలింగం పంతులుగారే స్పూర్తి, సాంఘిక అభ్యున్నతి దృష్టితోనే పత్రికను స్థాపించారు. 1914వ సంవత్సరం ఏప్రియల్ ఒకటినుంచి దినపత్రికగా మారిన ఆంధ్రపత్రిక తన స్థావరాన్ని బొంబాయి నుంచి మద్రాసుకు మార్చుకున్నది.

బెంగాల్ విభజనతో పెల్లుబికిన చైతన్యం ఆంధ్రదేశాన్ని కూడా తాకింది. అదేకాలంలో బిపిన్ చంద్రపాల్ సురేంద్రనాథ బెనార్జ్ ఆంధ్రదేశంలో గొప్ప స్పూర్తిని కలిగించారు. ఒక వైపు జాతీయోద్యమం, మరోక వైపు స్వాతంత్రోద్యమం, ఆంధ్ర రాష్ట్రోధేయం, గ్రంథాలయోద్యమం, ఆంధ్ర దేశాన్ని చుట్టుకున్నాయి. ఈ ఉద్యమాల కన్నిటికీ వేదికగా నిలిచి ప్రజానీకాన్ని మేలుకొల్పిన పత్రిక ఆంధ్రపత్రిక అదేసమయంలో ప్రథమ ప్రపంచ సంగ్రామం జరిగింది. ఉద్యమం యుద్ధాల సంచలనం ఆంధ్ర పత్రికలో ప్రతిభింభించింది. దాదాపు ఏడు దశాబ్దాలకు పైగా తెలుగువారి సమగ్రమూర్తిని ఆంధ్రపత్రిక లో దర్శించవచ్చు. పత్రిక ఆశయాలను తొలిసంచిక సంపాదకీయంలో విచారణీయంబులైన విషయంబులనేకములు గలవు. జనాభి ప్రాయముల కనుకూలముగ విషయ విమర్శనము చేయుచునను దినమును నాంధ్ర దేశ వృత్తాంతాదులను ప్రచురించుటకు దినపత్రికను ప్రచురించుట కేర్పాటులు చేయబడినవి. కానీయని పార్యంబులైన యాటంకములు వలన విలంబన మేర్పడి నందులకు చింతించుచున్నాము. దేశీయ మహాసభాదర్శములును, రాష్ట్రీ యసభాదర్శములును నాంధ్ర పత్రికాదర్శములు హైందవ జాతీయాభ్యుదయములకు నాంధ్ర జాతీయాభ్యుదయము సహకారిగాని ప్రతిక్కలముగాదని పత్రికా నిర్వాహుల మతము" అని తెలుపుతూ తమపత్రిక ఆంధ్రాభ్యుదయమునకు కృషి చేస్తూనే జాతీయాభ్యుదయమునకు తోడ్పడుతుందని చేయబడింది.

పుష్టం స్వాతంత్ర్యానంతరం ఆంధ్రపత్రిక హైదరాబాదు, విజయవాడ కేంద్రాల నుంచి వెలువడేది. ఈ పత్రికకు అవటపల్లి, నారాయణరావు, ఎస్. రాధాకృష్ణ శివలెంక శంభుప్రసాద్, సంపాదకులుగా పనిచేశారు. చాలా కాలం సాయంకాలం ఎడిషన్ కూడా వెలువడింది. ఆంధ్రపత్రిక దినపత్రిక ప్రతి సంచికలోనూ ఆంధ్ర మహాభారతంలోని

**"ఒరులేయవి యొనరించిన**
**నరవర యప్రియము తనమనంబునకగాదా**
**నొరులకు నవి సేయకునికి**
**పరాయణము పరమధర్మ పథములు కెల్లన్"**

అనే గొప్ప పద్యాన్ని సంపాదకులు ప్రచురించేవారు. ప్రతిరోజు ఈ పద్యం చదవడం వల్ల మనుషుల్లో మానవత్వం పెరగడానికి అవకాశం ఉంది.

ఆంధ్రపత్రిక దినపత్రిక రాజకీయ పత్రిక అయినా తెలుగు భాషకు సాహిత్యానికి ఎనలేని సేవచేసింది. సాహితి శీర్షికన ప్రతి సోమవారం కథలు, వ్యాసాలు, సమీక్షలు వంటి సాహిత్యాంశాలను ప్రచురించేది. ప్రతి ఆదివారం వచ్చే సారస్వతాను బంధంలో సాహితీ సౌరభం శీర్షికన సాహిత్య సంబంధమైన రచనలు. ప్రచురింపబడేవి. ఈ అనుబంధంలో

పద్యాలు, కథలు, వ్యాసాలు, లాంటి అన్ని సాహిత్యాంశాలకు ప్రాధాన్యం ఉండేది. ఈ సారస్వతానుబంధంలోనే పానుగంటివారి సాక్షివ్యాసాలు (1921వ సంవత్సరంలో) ప్రచురింపబడ్డాయి. బుచ్చిబాబు, దివాకర్ల వెంకటావధాని, రాయప్రోలు సుబ్బారావు, పురాణం, పురిపండా పిలకా గణపతిశాస్త్రి, తెన్నేటిసూరి లాంటి ప్రముఖ కవులు, పండితులు, రచయితల రచనలు ఆంధ్ర పత్రికలో యుద్ధసమయంలో వార్తలను ఎప్పటికప్పుడు యధాతథంగా అందించిన పత్రిక ఆంధ్రపత్రిక అందువల్ల పత్రికకు ప్రచారం బాగా జరిగింది. తెలుగుజాతిని ప్రకాశవంతం చేసి ఐక్యజాతిగా వర్ధిల్లేటట్లు చేసింది.

ఆంధ్ర ప్రజల్లో పత్రికా పఠనాభిలాషను పెంచడంలో ఆంధ్ర పత్రిక చేసిన కృషి ఎనలేనిది. ఇరవై సంవత్సరాలపాటు ఆంధ్ర దేశంలోని అన్ని గ్రంథాలయాలకు ఆంధ్రపత్రిక ప్రతులను ఉచితంగా పంపిణీ చేసిన వదాన్యుడు కాశీనాధుని నాగేశ్వర రావు పంతులు ఆయన ఆంధ్రపత్రిక ద్వారా ఎంతో మందిని రచయితలుగా తీర్చిదిద్దారు. బ్రిటిష్ సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటంలో విశాల జాతీయ భావాలకు, దేశభక్తి ఉద్యమాలకు ఆంధ్రపత్రికలను అంకితం చేసిన కాశీనాధుని నాగేశ్వర రావు 1930వ దశకంలో కమ్యూనిస్టు మ్యానిఫెస్టో వగైరా కమ్యూనిస్టు పార్టీ ప్రచురణలను ఉచితంగా నెలలతరబడి ఆంధ్రపత్రికలో ప్రకటించడం పంతులుగారి సౌహార్ధతకు నిదర్శనం.

ఆంధ్రపత్రిక తెలుగు ప్రజలలో దేశభక్తిని, జాతీయాభిమానాన్ని కలిగించడంలో తెలుగుభాషను తీర్చిదిద్ది, తెలుగు ప్రజల భావసక్యతకు, ఆంధ్రోద్యమానికి చేయూత నివ్వడంలో చారిత్రాత్మక పాత్రను నిర్వహించింది. జాతీయోద్యమ సందేశాన్ని గ్రామగ్రామానికి తాసుకుపోయి దేశ శ్రేయస్సు ప్రజల శ్రేయస్సు తప్ప ఇతర సంకుచిత స్వార్థ ప్రయోజనాలు, లాభాపేక్షలు పత్రికల లక్ష్యం కాదని, కాకూడదని ఆంధ్రపత్రిక ద్వారా వంతులుగారు నిరూపించారు. తెలుగు దిన పత్రికల్లో 77 సంవత్సరాల సుదీర్ఘకాలం నడిచిన పత్రిక 'నభవిష్యతి' అని చెప్పలేం కానీ 'నభూతో' అని మాత్రం చెప్పగలం.

**4.2.9. గోలకొండ పత్రిక:**

ది. 10.5.1926న ప్రారంభమైన గోలకొండ పత్రిక స్థాపకులు సంపాదకులు సురవరం ప్రతాపరెడ్డి హైదరాబాదు నుంచి వెలువడేది. ద్వి వార పత్రికగా ప్రారంభమైన ఈ పత్రిక 1947వ సంవత్సరంలో దినపత్రికగా మారింది. అప్పటివరకు సురవరం ప్రతాపరెడ్డి దీని సంపాదకులు. తర్వాత నూగల సరోత్తమ రెడ్డి సంపాదకత్వంలోకి మారింది. గోలకొండ పత్రిక 41 సంవత్సరాల పాటు నడిచి 1966వ సంవత్సరంలో ఆగిపోయింది.

తెలంగాణాలో ఆంధ్రులకు సాంఘిక చరిత్రను ప్రసాదించిన సురవరం ప్రతాపరెడ్డిగారు గోలకొండ పత్రిక ద్వారా రాజకీయ, సామాజిక, సాహిత్య చైతన్యాన్ని కలిగించారు. ఈ పత్రిక మొదటి నుంచి విశాలాంధ్ర దృక్పధాన్ని ప్రదర్శించింది. నిజాం నిరంకుశ పాలనను వ్యతిరేకించిన ఘనత గోలకొండ పత్రిక ద్వారా సురవరం వారిచే హైదరాబాదు సంస్థానంలోని ప్రజల కష్ట నివారణకు నిజాం ఆంధ్రుల వికాసానికి గోలకొండ పత్రిక కృషి చేసింది. ఈ పత్రిక ఆదర్శాలలో ఒకటి ఆంధ్రుల సాంఘికాభివృద్ధి, మరొకటి తెలుగుభాషా సేవ.

ఈ పత్రికలో సురవరం, బూర్గుల, మాడపాటి ఖండవల్లి లాంటి ప్రముఖ జాతీయ నాయకుల, రచయితల రచనలతో పాటు తెలంగాణా ప్రాంతంలోని వర్ధమాన రచయితలు కవుల రచనలను ప్రచురించి వారిని ప్రోత్సహించింది. గోలకొండ పత్రికలో సాహిత్య వ్యాసాలు, సాహిత్య విమర్శ వ్యాసాలు, కథలూ కవితలు ప్రచురింపబడేవి. వాడే వారి జాయతే తత్త్వబోధః' అనేది పత్రిక అభిమతం. కనుకనే వివాదాస్పదమైన సమస్యలను లేవనెత్తి వాటిమీద చర్చల నాహ్వానించే వారు పత్రికా సంపాదకులైన సురవరం వారు. తద్వారా దిగ్గంతులైన రచయితలతోపాటు సామాన్య రచయితలు కూడా వాదోపవాదాలు,

ఖండనమండనలు, తర్జనభర్జనలు పత్రికలో సాగించేవారు. అప్పట్లో ఇదొక వినూత్నమైన పద్ధతి.

**4.2.10. ఆంధ్రభూమి:**

డ్కర్ గ్రాగల్ ఆంగ్లదినపత్రిక గ్రూపుకు చెందిన ఆంధ్రభూమి 1960వ సంవత్సరంలో ప్రారంభమైంది. సంపాదకులు ఎం.ఆర్ శాస్త్రి. ఈ పత్రిక కోస్తా ఆంధ్రప్రాంతంలో ఎక్కువ ఆదరణ పొందింది. గజ్జెల మల్లారెడ్డి సంపాదకత్వంలో వెలువడుతున్నప్పుడు పాఠకాదరణ విశేషంగా ఉండేది కేవలం రాజకీయ రంగానికి అన్ని రంగాలకు ప్రాధాన్యమిస్తూ నడుస్తున్న పత్రిక ఆంధ్రభూమి, హైదరాబాదు. విజయవాడ, విశాఖపట్నం, రాజమండ్రి, అనంతపురం కేంద్రాలనుంచి వెలువడుతుంది. నడువని పెంచుకోవడానికి ఈ మధ్యకాలంలో ఆంధ్ర భూమిని కేవలం ఒక్క రూపాయికి అమ్మారు. వినగలో రాజకీయ వార్తలతో పాటు 'ప్రియదర్శిని' పేరుతో మహిళనుబంధం కూడ ఉంటుంది.

గురువారం 'సాహితి' శీర్షిక కేటాయించిన పేజీ సాహిత్య సంబంధ విషయాలను ప్రచురిస్తూ ఈ శీర్షికలో మహిళానుబంధంలో స్త్రీలకు సంబంధించిన ఒక కథను ప్రతి శనివారం ప్రచురిస్తారు. ధారావాహిక నవలలు కూడా ఆంధ్రభుమిలో ప్రచురింపబడుతాయి జాతీయ పర్వదినాలు, సంప్రాదాయ పర్వదినాలను (ఉగాది, దీపావళి, సంక్రాంతి) పురస్కరించుకొన్ని ప్రత్యేక అనుబంధాన్ని ప్రచురిస్తుంది. ఈ అనుబంధాల్లో కూడా సాహిత్య విషయాలుంటాయి.

ఆదివారం అనుబంధంలో కూడా సాహిత్య సంబంధి వ్యాసాలు, కథలు, కవితలు, పుస్తక సమీక్షలు ఉంటాయి. కవుల, రచయితల జయంతి, వర్ధంతులను పురస్కరించుకొని ప్రత్యేక వ్యాసాలను ప్రచురిస్తుంది.

**4.2.11. ఆంధ్రజ్యోతి:**

ఆంధ్రజ్యోతి ఆవిర్భవించిన కాలంలో పత్రికా ప్రపంచంలో పూర్వపు విలువలు పూర్తిగా తుడిచి పెట్టుకొని పోలేదు. ప్రస్తుతమున్న వ్యాపార దోరణులు చాలా వరకు తగ్గాయి. 'జనవాణి' పత్రికా సంపాదకులు తాపీ ధర్మారావు శిష్యరికంలో పత్రికల భాష కొక స్థిరత్వాన్ని కల్పించిన నార్ల వేంకటేశ్వరరావు ఆంధ్రప్రభలో గడించిన అనుభవం నేపథ్యంగా ఆంధ్రజ్యోతిని ప్రారంభించారు. పత్రికారంగం లో అదొక శుభఘడియ 02-7-1960న పత్రిక ప్రారంభమైంది.

స్వాతంతానంతరం పత్రికల లక్ష్యాలలో మార్పుండాలనేది వార్ల అభిమతం. స్వతంత్ర దేశాలలో ప్రజలుగానీ, పత్రికలుగానీ ప్రత్యేక సందర్భాలలో తప్ప రాజకీయాల గురించి చర్చించుకోదు. రాజకీయాలను సాంఘిక జీవితంలో ఒక భాగంగా పత్రికలు గుర్తిస్తాయనీ, వ్యవసాయానికి, విజ్ఞాన శాస్త్ర విషయాలకు, కళలకు, విద్యా, వైద్య క్రీడా, వినోద రంగాలకు ప్రాముఖ్యం ఉండాలని జీవితరంగ విస్తృతిని వైవిధ్యాన్ని వీలైనంత ఎక్కువగా ప్రతిబింబించాలని నార్ల అభిప్రాయం పత్రికలు రాజకీయేతర విషయాలకు ప్రాధాన్యం తగ్గించడానికి ప్రయత్నించిన నార్ల విమర్శలకు గురయ్యారు. ఆయన ఉద్దేశంలో పత్రికలు రాజకీయేతర విషయాలకు ప్రాధాన్యమిచ్చి బహణఖంగా సంఘసేవ చేయడమే వాటి ధర్మంగా భావించిన నార్ల ఆంధ్రజ్యోతి ఆరంభ సంచికలో పత్రిక ఆశయాలను ఇలా తెల్పారు. ఎక్కడున్నా, ఏ రూపంలో ఉన్నా పౌర తంత్ర్యాన్ని ప్రతిఘటించడం, సర్వత్రా సర్వవిధాలా స్వాతంత్ర్యానికి ప్రోది చేయడం ప్రధానాశయం, స్వాతంత్ర్యానికి రాజకీయ స్వాతంత్రంగా పరిమితార్థాన్ని చెప్పుకొనక, ఆర్థిక సాంఘికాది సమస జీవిత రంగాలకు పరిపూర్ణంగా దాన్ని విస్తరింపజేయడానికి కృషి చేయడం రెండో ఆశయం వ్యక్తికి, సమిష్టి విధిగా స్పర్ధలుండనక్కరలేదనీ నవ సమాజ నిర్మాణం. కోసం జరిగే ప్రతి సత్ప్రయత్నాన్ని సమర్థించడం, మూడో ఆశయం, లక్ష్యాల సాధన కోసం మిత్రుల, హితైసుల తోడ్పాటుతో ఆంధ్రజ్యోతి

ప్రారంభమైంది. నార్ల మిత్రులు కొందరు 'ఆంధ్ర ప్రింటర్స్'గా ఏర్పడి నార్లను సంపాదకులుగా నియమించారు. ఈ పత్రిక వ్యవస్థాపకులు గాొట్రగడ్డ లక్ష్మీ నారాయణ ప్రసాద్ ప్రముఖ సంపాదకులు జగదీష్ ప్రసాద్ ఐ వెంకట్రావు, ఆంధ్రజ్యోతికి సంపాదకులుగా పనిచేశారు. విజయవాడ కేంద్రంగా ప్రారంభమైన ఈ పత్రిక ఆగిపోయే నాటికి (31.12.2000) రెండు లక్షల సర్క్యులేషన్‌లతో నాలుగు ఎడిషన్‌లతో ఉండింది.

ప్రారంభంలో రాజకీయేతర విషయాలకు ప్రాధాన్యమిస్తూ ఒక్కొక్క రోజు ఒకో విషయానికి ప్రాముఖ్యమిస్తూ ఒక పుటను కేటాయించేవారు. పత్రికల్లో రైతులకు విజ్ఞానదాయకమైన 'కృషి' శీర్షికను ప్రవేశపెట్టిన ఘనత ఆంధ్రజ్యోతిదే రోజు మూడు సంపాదకీయాలు రాసే పద్ధతిని కూడా ఈ పత్రికలో నార్ల ప్రవేశపెట్టారు. దిన పత్రికలలో రంగుల ముద్రణను ప్రవేశ పెట్టినది ఆంధ్రజ్యోతే.

సాహిత్య వేదిక ప్రతి సోమవారం రెండో పేజీలో చోటు చేసుకొంటుంది. ఆదివారం అనుబంధంలో సాహిత్యం పలు ఎక్కువ. ఈ పత్రికలు ప్రచురింపబడిన కథలు ప్రముఖ తెలుగు కథా సంపుటాలకు ఎన్నికైనాయి. ఆంధ్రజ్యోతికి అనుబంధ పత్రికలు ఎక్కువ. ఒక సచిత్రవారపత్రిక, ఒక సినిమా పత్రిక, ఒక పిల్లల పత్రిక, ఒక స్త్రీల పత్రిక అనుబంధ పత్రికలుగా ఉన్నాయి.

మానవ స్వభావం 'మొనాటనీ' ని సహించదనే వి. యం తెలుసు కొన్న ఆంధ్రజ్యోతి సంపాదకులు పత్రికను నిత్య నూతనంగా ఉండటానికి ఎంతో కృషి చేస్తూ ఉన్నారు. నాలుగు పేజీలతో ప్రారంభమైన పత్రిక రాజకీయాలు, సాహిత్యం, వాణిజ్యం, క్రీడలు, విద్య, వ్యవసాయం లాంటి పలురంగాల పాఠకుల అవసరాలను తీర్చే నిమిత్తం మార్పులు చేర్పులూ చేసుకొంటూ నిత్యనూతనంగా ఉంది.

సాహిత్య వేదికలోనూ, ఆదివారం అనుబంధంలోనూ స్త్రీవాద దళితవాద, ఉద్యమాలకు విశేష ప్రాధాన్యం ఉండేది. ఈ రెండూ ఉద్యమాలకు సంబంధించిన వాదోపవాదాలకూ చర్చలు ఆంధ్రజ్యోతి వేదికగా పనిచేసింది. సాహిత్యాభిమానులకు బాధ కలిగించిన ఆంధ్రజ్యోతి పత్రిక మూసివేత పత్రిక పునః ప్రారంభంతో బాధను తీర్చింది. 15.9.2002న పునః ప్రారంభమైంది. ఇప్పుడు 'వినోదం' దిక్సూచి, లైవ్ స్టయిల్ లాంటి అనుబంధాలలో, ఆదివారం మ్యాగజైన్‌లో సరికొత్తగా నడుస్తూ ఉంది. ప్రస్తుతం ఆంధ్రజ్యోతికి తొమ్మిది ఎడివస్తున్నాయి. సంపాదకులు కె. రామచంద్రమూర్తి.

**4.2.12. మీజాన్:**

1944వ సంవత్సరంలో మాజాను పత్రికల గ్రూపు ప్రారంభమైంది గులాం మహమ్మద్ కలకత్తా వారి 'మీజాన్' అనే అరబ్బీ పేరుతో ఇంగ్లీషు, తెలుగు, ఉర్దూ భాషలలో దినపత్రికలను వెలువరించారు. ఉర్దూలో వచ్చే మాకాస్ పత్రికలో ఇస్లాం మత ప్రచారాన్ని సాగించి, నిజాం ప్రభువులు అనుకూల వైఖరికి చూసిన కలకత్తావాలా తెలుగులో వచ్చే 'మీజాన్' ఆనాటి ఆంధ్రోద్యమానికి సానుభూతి చూపేది. ఇంగ్లీషులో వచ్చే మీజాన్ అటూ ఇటుగా ఉండేది. తెలుగు మాజాను కవి కళాకారుడు అడవి బాపిరాజు సంపాదకులు, మీజాన్ పత్రికల గ్రూపులో రాంభట్ల కృష్ణమూర్తి, జి. కృష్ణ, తిరుమల రామచంద్ర లాంటి ప్రత్యేక పాత్రికేయులు పనిచేశారు.

పరోక్షంగాను ప్రత్యక్షంగాను నిజాం ప్రభుత్వాన్ని సమర్ధించే మీజాన్‌లో చేరి వారికి వ్యతిరేకంగా రచనలు కార్టూన్ కవితలు ప్రచురించిన సాపాని రాంభట్ల, 'మీజాన్' పత్రికను నిజాం పాలకులు ముఖ్యంగా రదాగా అనుకూల పత్రికగా

మార్చేందుకు కలకత్తా చాలా యత్నించడంలో అడవి బాపిరాజు ఆ పత్రిక నుంచి తప్పుకొన్నారు. 1948 సెప్టెంబర్‌లో పోలీసు చర్య సందర్భంగా మీజాన్ పత్రికల.

**4.2.13. వార్త :**

'తొలి తెలుగు జాతీయ దినపత్రిక' అని ముద్రించుకొని ప్రారంభమైన పత్రిక 'వార్త' 1996వ సంవత్సరం ఫిబ్రవరి ఒకటో తేదీన ఇది పలు కేంద్రాలలో ప్రారంభమైంది. ప్రముఖ పారిశ్రామిక సంస్థ 'సంఘు ' తరపున పత్రిక వెలువడుతుంది. పత్రికా శీర్షికలోనే గాదు, ప్రతి శీర్షికలోనూ ప్రత్యేకతను కనబరచింది రెండక్షరాల శీర్షికలతోనే పత్రిక ఉంది కృతి (సాహిత్య సంబంధి) సృష్టి (సృజనాత్మక రచనలు) తెర (సినిమా శీర్షిక) చెరి (చెలి) మొగ్గ (పిల్లల శీర్షిక) నిఘా (అవినీతి నిరోధక సంబంధి) కళ (కళల శీర్షిక) వృత్తి (ఉద్యోగాల ప్రకటనలు) వాడి (వైద్య సంబంధి) అని శీర్షికలుంచడంలో సృజనాత్మకతను ప్రకటించింది.

మారుమూల గ్రామాలలో జరిగిన సంఘటనలను కూడా వార్తలుగా మలచడం మొదలుకొని, అంతర్జాతీయ విషయాలను ప్రచురించడం వరకు ప్రత్యేకతను కనబరుస్తుంది రాజకీయ, ఆర్థిక, సాహిత్య, సినిమా విద్య, వైద్య, వ్యవసాయ, వాణిజ్య, వైజ్ఞానిక క్రీడా రంగాలకు సంబంధించిన సమస్త విషయాలనూ ప్రచురిస్తూ దినపత్రికను విజ్ఞాన సర్వస్వంగా ప్రచురిస్తున్న ప్రతిక వార్త సాహిత్య విషయాలకు కూడా ఎక్కు ప్రాధాన్యమిస్తూ ఆంధ్రజ్యోతి లోటును పూడ్చిన పత్రిక వార్త వారంలో నాలుగైదు రోజులు కృతి, సృష్టి 10 శైలి శీర్షికలలో సాహిత్య విషయాలు ప్రచురింపబడేవి. ప్రస్తుతం ఈ శీర్షికలన్నీ ఆదివారం అనుబంధ పత్రికలో భాగమయ్యాయి. 'కృతి'లో గ్రంథ సమీక్షలు, 1602వ సంవత్సరంలో వివిధ కళలకు సంబంధించిన వ్యాసాలు, నృటి శీర్షికలో సాహిత్య వ్యాసాలు, కవితలు, ఇంటర్వ్యూలు ప్రచురింపబడుతున్నాయి.

'చెలి' మహిళానుబంధంలో వివిధ రంగాలలో ప్రముఖులైన స్త్రీల జీవితాల పరిచయాలు ఇంటర్వ్యూ రూపంలో ప్రచురింపబడుతాయి. సౌందర్య పోషణకు చిట్కాలు ఆరోగ్య సంరక్షణకు సలహాలు, వంటలు, గుట్లు మొదలైన విషయాలు ఉంటాయి. పిల్లలు శీర్షిక మొగ్గ వారికి సంబంధించిన అంశాలతో వార్త పత్రిక ప్రారంభం నాటికి దినపత్రిక స్వరూపం దాదాపుగా కరారు అయి ఉంది. అదే పద్ధతిలో వార్త నడుస్తూ ఉంది. ప్రతి గురువారం 'శారీర్ గైడెన్స్' శీర్షికతో అనుబందం వస్తుంది.

విద్యార్థులకు విరుద్యోగులకు అవసరమైన వ్యాసాలు, పాదాలు, సలహాలు ఈ అనుబంధంలో ఉంటాయి. బాత సంవీత శాస్త్ర బోధకులు రామయ్య పాఠాలను కూడా వార్త ప్రచురిస్తుంది. ఎమ్సెట్ విద్యార్థులకు ఇప్పటి వరకు తెలుగులో ప్రముక దినపత్రికలను పరిచయం చేయడం జరిగింది. వీటిలో తొలి తెలుగు దినపత్రిక నుండి ప్రస్తుతం నడుస్తున్న ప్రముఖ దినపత్రికలన్నిటినీ సంక్షిప్తంగా పరిచయం చేయడం జరిగింది.

ఒకప్పుడు ఒకటి కేంద్రాలకే పరిమితమైన దినపత్రికల ప్రచురణలో ప్రస్తుతం పది పన్నెండు కేంద్రాల వరకు విస్తరించింది. ఇది ఆరోగ్యకరమైన పరిణామం. వేగంగా వార్తలను సేకరించి సకాలంలో పాఠకునికి పత్రికను అందించాలన్నది దినపత్రికల ప్రచురణ వివిధ కేంద్రాలకు వ్యాపిచడానికి మూలకారణం. దినపత్రికలన్నీ జిల్లా ఎడిషన్లు ప్రారంభించడం కూడా ఒక శుభ పరిణామం. వందలకొద్ది గ్రామీణ విలేకర్లు, తయారయ్యారు. తమ గురించి, తమ ప్రాంత విషయాల గురించి పత్రికలలో చదువుకోడానికి అవకాశం ఏర్పడడంతో పత్రికల సర్క్యులేషన్ కూడా పెరిగింది.

**4.2.14. ఈనాడు:**

పత్రికారంగంలో ఆదర్శాలు, విలువలు పూర్తిగా తెరమరుగై పెట్టుబడిదారుల చేతుల్లోకి పత్రికలు వెళ్తున్న తరుణంలో ఆవిర్భవించిన ఈనాడు ఏ ఉద్యమాన్నైనా తనకు అనుకూలంగా మలచుకొని తన పవర్ను సర్క్యులేషన్, వ్యాపారాన్ని పెంచుకోగలిగిన మెరుగైన స్థితిలో ఉన్న పత్రిక సంచలనాలకు నిలయం. కొత్త పోకడలకు నెలవు.

1994వ సంవత్సరంలో విశాఖ పట్టణం కేంద్రంగా ప్రారంభమైన ఈనాడు అనతి కాలంలోనే తన ఎడిషన్‌లను పెంచుకొని దినపత్రికలలో మొదటి స్థానాన్ని ఆక్రమించింది పత్రిక స్థాపకులు ప్రముఖ వ్యాపారవేత్త చెరుకూరి రామోజీరావు పత్రికల ద్వారా స్వంత వ్యాపార ప్రకటనలను చేసుకొని వ్యాపారాన్ని కూడా మూడు పూలు ఆరు కాయలు చేసుకోగలిగిన తెలివైన వ్యాపారి పత్రిక సర్క్యులేషన్ పెంచుకోవడానికి కావలసిన మెళకువలు తెలిసిన వ్యక్తి అందువల్లనే ఈనాడు అప్రతిపాతంగా నడుస్తూ ఉంది.

ఈనాడు సంస్థనుంచి ఒక దినపత్రిక, ఒక సినిమా పత్రిక (సితార) ఒక రైతు పత్రిక (అన్నదాత) రెండు సాహిత్య పత్రికలు (విపుల, చతుర) ఒక ఇంగ్లీషు దినపత్రిక (న్యూస్ టైమ్) వెలువడుతున్నాయి. 'ఈనాడు' పత్రిక 'న్యూస్‌టుడే' అనే స్వంత వార్తా సంస్థను నెలకొల్పుకొన్నది. తెలుగు పత్రికల చరిత్రలో ఈనాడుకు ప్రత్యేకత ఉంది తెలుగు దిన పత్రికల స్వరూపాన్ని ఈనాడు మార్చివేసింది. ఈనాడు వచ్చిన తర్వాత తెలుగు దినపత్రికలు మునుపటిలాగా ఉండడానికి వీలులేని స్థితి ఏర్పడింది. అది ఒక ప్రభంజనంలాగా పాతని కొట్టివేసి కొత్తపాదు కొలిపింది. ఈనాడులో సాహిత్య సంబంధ అంశాలకి, వారఫలాలకు చోటులేదు. దినపత్రికకు అనుబంధాలను ప్రారంభించి ఇతర దినపత్రికలకు మార్గదర్శి అయింది. 'వసుంధర' స్త్రీల అనుబంధం, ఆదివారం మ్యాగజైన్‌లో మాత్రం ఒక కథ, పజిల్ లాంటి సాహిత్యాంశాలు గ్రంథ సమీక్షలు ఉంటాయి. కొత్త పుస్తకాల వివరాలు కూడ బుక్ పెల్స్ శీర్షికలో ఉంటాయి. జిల్లా అనుబంధం ప్రచురణ వల్ల గ్రామీణ విలేకరులు తయారయ్యారు. గ్రామీణ వార్తలుండటంతో పాఠకులు ఎక్కువయ్యారు. సర్క్యులేషన్ పెరిగింది.

నెల్లూరు జిల్లాలో గ్రామాణ మహిళలు ఆరంభించిన సారా ఉద్యమాన్ని ప్రచారం చేసిన ఘనత ఈనాడుది. ప్రభుత్వాలు మారడానికి ఈ ఉద్యమం కారణమైంది. ఒక ప్రాంతీయ పర్టీకి ఎన్నికల అజెండాలో మొదటి స్థానాన్ని ఆక్రమించిన మద్యపాన నిషేధం ఈనాడు పత్రిక వల్లనే ప్రచారం అయింది.

ఈనాడు ఆవిర్భవించక ముందు ఆంధ్ర అనే పదంలోని దినపత్రిక లేదు. దానికి భిన్నంగా ప్రయోగాత్మకం వెలువడిన పత్రిక ఈనాడు కార్టూన్ల ప్రాముఖ్యాన్ని పెంచిన రెండో పత్రిక ఈనాడు. మొదటిరి విశాలాంధ్ర సినిమా అడ్వర్‌టైజ్‌మెంట్ల విషయంలో అప్పటివరకూ ఉన్న పద్ధతి అంగీకరించకుండా రాజీలేని పోరాటం చేసి పైకం చెల్లిస్తేనే ప్రకటన స్వీకరించడం జరుగుతుందని గట్టిగా నిలిచిన పత్రిక ఈనాడు.

తెలుగు పత్రిల్లో 'ఫాక్సిమిలి' సౌలభ్యాన్ని కలిగి ఉన్న పత్రిక ఈనాడు. ఖర్చుకు వెనకాడని యాజమాన్యం ఆధునిక పరిజ్ఞానం ద్వారా పాఠకులకు సత్వరం తాజా వార్తలు అందించాలనే తపన ఫలితమే ఫాక్సిమిలి సౌకర్యం, యాజమాన్యం. యిష్టాయిష్టాలతో నిమిత్తం లేకుండా తమకు వ్యతిరేకమైన వార్తలు కూడా ఈనాడులో ప్రచురించేవారు.

ఒక సుప్రసిద్ధ సినిమా నటుడికి తన పత్రిక ద్వారా విశేష ప్రచారాన్నిచ్చి రాష్ట్ర రాజకీయాలను మలుపుతిప్పిన పత్రిక ఈనాడు. ఆధునిక తెలుగు జర్నలిజాన్ని కొత్తమలుపు తిప్పిన సాహసి రామోజీరావు. ఆయన చేతిలో పత్రిక కూడా

ట్రెండ్‌సెట్టరే అయింది. 1975వ సంవత్సరం నుంచి కె.ఎన్.వై పతంజలి ఈనాడులో సంపాదకులుగా చేరారు. విశాఖ, విజయవాడ, తిరుపతి ఎడిషన్లకు ఎడిటర్ గా పనిచేశారు. 1983వ సంవత్సరం డిసెంబరు వరకు ఈయనే ఎడిటర్. ఎ.బి.కె. ప్రసాద్, టి.వి. కృష్ణ, వి. హనుమంతరావు, రాంభట్ల కృష్ణమూర్తి, పొత్తూరి వెంకటేశ్వరరావు, గజ్జల మల్లారెడ్డి, జి.ఎస్. వరదాచారి లాంటి ప్రసిద్ధ పాత్రికేయులు ఈనాడులో సంపాదకులుగా, సహ సంపాదకులుగా 'ఈనాడు' సంస్థ కొత్తగా పత్రికలో పనిచేయడానికి చేరిన వారికి శిక్షణ ఏర్పాటు చేసింది. క్రమశిక్షణాయుతమైన శిక్షణా కేంద్రాలుగా ఈనాడు, న్యూస్ టైమ్ పత్రికలున్నాయి.

**4.2.15. ప్రజాశక్తి:**

బ్రిటిష్ ప్రభుత్వం కమ్యూనిస్టు పార్టీ మీద నిషేధం తొలగించడంతో రహస్య జీవితం గడుపుతున్న సంపాదకులు బైటకొచ్చారు. 19-06-1942న ప్రజాశక్తి పేరుతో ఒక వారపత్రికను విజయవాడనుంచి విడుదల చేశారు. రెండున్నర సంవత్సరాల పాటు కార్మిక, కర్షక, విద్యార్థి యువజన, మహిళా సంఘాల ఏర్పాటు ద్వారా మార్క్సిస్టు భావాలను తెలుగు ప్రజల్లో వ్యాపింపజేసిన వామపక్ష పత్రిక 'ప్రజాశక్తి' ప్రజల అభీష్టం మేరకు 1945వ సంవత్సరం డిసెంబరు మూడో తేదీన దినపత్రికగా మారింది. 1948వ సంవత్సరంలో కమ్యూనిస్టు పార్టీమీద మళ్ళీ ప్రభుత్వం నిషేధం విధించడంతో పత్రిక ఆగిపోయింది. 1951వ సంవత్సరంలో పార్టీమీద నిషేధం పాక్షికంగా సడలింది. ఫలితంగా 1951వ సంవత్సరం నవంబర్ 21న ప్రజాశక్తి తిరిగి వార పత్రికగా ప్రారంభమైంది.

1952వ సంవత్సరంలో నిషేధం తొలిగిపోయింది. 1964వ సంవత్సరంలో తీవ్ర విభేదాలతో పార్టీ నిట్టనిలువుగా రెండుగా చీలిపోయిన తర్వాత 1952వ సంవత్సరంలో ప్రారంభమైన విశాలాంధ్ర దినపత్రిక భారత కమ్యూనిస్టు పార్టీ అధికార పత్రిక జయింది. 1951వ సంవత్సరంలో పునః ప్రారంభమైన ప్రజాశక్తి వార ద్వైవార పత్రికగా నడిచి కొంతకాలానికి ఆగిపోయింది. 1968వ సంవత్సరంలో వారపత్రికగా పునః ప్రారంభమైంది. భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్) అధికార ప్రతికగా వెలువడేది. 1981వ సంవత్సరం ఆగస్టు ఒకటి నుంచి దినపత్రికగా మారి నేటికి వెలువడుతూనే ఉంది. 1994వ సంవత్సరం నవంబరు నుంచి హైదరాబాదు ఎడిషను, 1997వ సంవత్సరం నవంబరు నుంచి విశాఖపట్నం. ఎడిషన్‌లు వస్తున్నాయి. 1996వ సంవత్సరంలో పదిహేనో వార్షికోత్సవం జరుపుకొని ప్రత్యేక సంచికను విడుదల చేసింది.

కాట్రగడ్డ రాజగోపాల రావు, చలసాని వాసుదేవ రావు, తుమ్మల వెంకట్రామయ్య, కొండేపూడి లక్ష్మీనారాయణ, మద్దుకూరి చంద్రశేఖరరావులాంటి మహామహులు ప్రజాశక్తి సంపాదకులుగా పనిచేశారు. ప్రస్తుతం మోటూరు హనమంతరావు సంపాదకత్వంలో నడుస్తూ ఉంది. కందుకూరి, గురజాడ, గిడుగు లాంటి అభ్యుదయ భావాలు గల రచయితల రచనలను కూడా ప్రజాశక్తి ప్రచురించింది. విలమర్తి, మాడపాటి, సురవరం, ఖండవల్లి, కొమర్రాజు లాంటి వారి బహుముఖ సంస్కరణోద్యమాలను, అమూల్య భావాలను ప్రజలలో ప్రబోధం చేసిన పత్రికలలో ప్రజాశక్తి ఒకటి అభ్యుదయోద్యమ సాహిత్యాన్ని ప్రచారం చేసిన పత్రికల్లో ప్రజాశక్తి ముందుదేది తెలుగుదేశంలోని మాండలిక పదాలనుపయోగించి, యావదాంధ్రదేశానికి సంబంధించిన ఒక చక్కని వ్యవహారిక భాషాశైలిని రూపొందించడంలో ప్రజాశక్తి కృషి మరువలేనిది.

**4.2.16. విశాలాంధ్ర:**

1952వ సంవత్సరం ఎన్నికల తర్వాత కమ్యూనిస్టు నాయకులంతా బహిరంగంగా రావడంతో ఒక దిన పత్రికను

ప్రారంభించాలని పార్టీ నిర్ణయించింది. ఆంధ్రరాష్ట్ర సాధన, విశాలాంధ్ర సాధన లక్ష్యంతో 1952 జూన్ 22న ప్రారంభమైన దినపత్రికకు 'విశాలాంధ్ర' అని పేరు పెట్టారు. తెలుగుభూమి నడిగడ్డ విజయవాడ నుండి ప్రారంభింప బడిన తొలి తెలుగు సమగ్ర దినపత్రిక విశాలాంధ్ర అని ఆ పత్రిక 40వ వార్షికోత్సవ ప్రత్యేక సంచిక (1992వ సంవత్సరం జూన్) లో సంపాదకులు తెలిపారు. ఈ పత్రిక 1964వ సంవత్సరంలో సి.పి.ఐ. అధికార పత్రిక అయింది. తొలి సంపాదకులు మోటూరి హనుమంతరావు మద్దుకూరి చంద్రశేఖర రావు చాలాకాలం సంపాదకులుగా పనిచేశారు. ప్రస్తుత సంపాదకులు ప్రస్తుత సంపాదకులు సి. రాఘవాచారి. ప్రజల అభిమానధనంతో నడిచే ఈ పత్రికకు బారీ పెట్టుబడులు లేవు. కోట్లకొద్ది మూలధనమూ లేదు. అదే విశాలాంధ్ర బలం గత యాభై సంవత్సరాలుగా అనేక ఆర్థిక ఇబ్బందులతో లోటు సకెట్టులతో అవాంతరాలను ఎదుర్కొంటూ కూడా నిర్విఘ్నంగా నడుస్తున్న కమ్యూనిస్టు పత్రిక బహుగా విశాలాంధ్ర దినపత్రిక రాజకీయ విషయాలు వార్తలతో పాటు ప్రతి గురువారం 'గురువారం 'ప్రత్యేకం' శీర్షికతోనూ, ఆదివారం అనుబంధంలోనూ సాహిత్యాంశాలను ప్రచురిస్తుంది. ఈ అనుబంధాని తెలుగు పత్రికా రంగంలో ఒక ప్రత్యేక స్థానముంది అభ్యుదయ సాహిత్యం, కథ గురించి ఎందరో ప్రముఖుల రచనలు ఇందులో ప్రచురింపబడ్డాయి. కొరవటి గంటి జె.వి. రమణారెడ్డి గార్లు చిత్రజగత్తు అక్రవతూ బీరం శీర్షికలను సంవత్సరాల పాటు నిర్వహించారు. ఆదివారం అనుంధాన్ని అభ్యుదయ రచయిత ఉద్యమ నిర్మాతలు, రచయితలు, అయిన తుమ్మల అవసరాల నిడమర్తి రాజేశ్వరరావు గారు రామ్మోహన్ మొదలైన వారు నిర్వహించేవారు. ఈ అనుబందంలో ఎన్నో ప్రసిద్ధ తెలుగు నవలలు అనువాద నవలలు ధారావాహికలుగా ప్రచురింపబడి తర్వాత పుస్తక రూపాన్ని ధరించాలు వీటిలో మహీదర గా 'రథచక్రాలు' ద్వారా తోరణం, ఉప్పల లక్ష్మణరావు గారి అతడు ఆమెలో కొన్ని శ్రీశ్రీశ్రీ కరుణ కుందుర్తి సినారె, కాళోజీ, దాశరథి, సోమసుందర్ లాంటి ఎందరో అభ్యుదయ కవులు రాసిన సుప్రసిద్ధ కవితలు విశాలాంధ్ర పుటలలో నిక్షిప్తమై ఉన్నాయి. పత్రికారంగ: పరమ్ ప్రయోజనం సామాజిక శ్రేయస్సే తప్ప లాభార్జన కాదన్న మహోన్నతాదర్యాన్ని వాటి. తెలుగు పత్రికా రంగానికి ధృవతారపై వెలిగి వైతాలికులై మానవాళిని మేల్కొలిపిన కందుకూరి, కాశీనాధుని ముట్నూరి, గాడిచెర్ల, సురవరం వంటి మహనీయుల పత్రికా రచనా సంప్రదాయాలనే పాటిస్తూ వచ్చి వ్యాపార ధోరణిలో నడుస్తున్న నేటి పత్రికల మధ్య మనగలుగుతున్న విశాలాంధ్ర సాహిత్యానికి గణనీయమైన సేవ చేసింది, చేస్తూ ఉంది.

**4.2.17. సాక్షి:**

మార్చి 24, 2008న 23 ఎడిషన్‌లతో ప్రారంభించబడింది. అమెరికాకు చెందిన మారియో గార్సియా ఈ పత్రిక రూపకల్పన చేసాడు. జగతి పబ్లికేషన్స్‌లో భాగంగా ఈ పత్రిక పనిచేస్తుంది. తెలుగు దినపత్రికా రంగంలో మొదటిసారిగా అన్ని పేజీలూ రంగులలో ముద్రణ చేయబడుతోంది. తొలిగా ఇతర దినపత్రికల ప్రాంతీయ ఎడిషన్‌లు చిన్న సైజులో వస్తుంటే, దీనిలో పెద్ద సైజులో వెలువడింది. ఆదివారం అనుబంధం ఫన్‌డే పేరుతో విడుదల అవుతుంది. దీనిలో కథలు, సీరియళ్లు, హాస్య శీర్షికలు ఉంటాయి.

తొలిదశలో ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వై.యస్. రాజశేఖర్ రెడ్డి కుమారుడు వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి ప్రధాన సంపాదకుడు. సజ్జల రామకృష్ణారెడ్డి సంపాదకీయ సంచాలకునిగా, కె.ఎన్.వై. పతంజలి వ్యవస్థాపక సంపాదకునిగా మొదలైంది. పతంజలి అకాల మరణంతో వర్ధిల్లి మురళి సంపాదకునిగా బాధ్యతలు చేపట్టాడు. ప్రస్తుతం (2019) సంపాదకీయ సంచాలకుడుగా కె. రామచంద్రమూర్తి బాధ్యతలు నిర్వర్తిస్తున్నాడు.

## 4.3. నమూనా ప్రశ్నలు:

1) ఏవైనా మూడు తెలుగు దినపత్రికల ఆవిర్భావ వికాసాలను విపులంగా రాయండి?

2) ఈనాడు, విశాలాంధ్ర పత్రికల మధ్య తారతమ్యతను పరిశీలించండి?

3) తెలుగు సాహిత్య వికాసానికి కృషి చేసిన పత్రికలు గురించి వివరించండి?

## 4.4. ఆధార గ్రంథాలు:

1) జర్నలిజం చరిత్ర వ్యవస్థ - రాపోలు ఆనంద భాస్కర్

2) తెలుగు జర్నలిజం అవతరణ - వి. లక్ష్మణరెడ్డి

3) తెలుగు దినపత్రికల సాహిత్యసేవ - ఎన్. శంకర్ (అముద్రిత సిద్ధాంత వ్యాసం)

4) మీరు జర్నలిస్ట్ కావచ్చు - గోవిందరాజు చక్రధర్

- డా॥ బలరాం కచ్చళ్ళ

## పాఠం - 5

# పత్రికా రచన

### 5.0 లక్ష్యం:

పత్రికలకు వార్త, ఫీచర్, గ్రంథ సమీక్ష, కాలమ్స్, సంపాదకీయాలు వంటివి రాయడం, ఇంటర్వ్యూలు నిర్వహించడం, రాయడం వంటి అంశాలు గురించి తెలుసుకుంటారు.

**విషయ క్రమం:**


**5.1.** **ఉపోద్ఘాతం**

**5.2.** **వార్త రాయడం**

**5.3.** **ఫీచర్**

**5.4.** **ఇంటర్వ్యూలు**

**5.5.** **గ్రంథ సమీక్షలు**

**5.6.** **కాలమ్స్**

**5.7.** **సంపాదకీయం**

**5.8.** **నమూనా ప్రశ్నలు**

**5.9.** **ఆధార గ్రంథాలు**


### 5.1. ఉపోద్ఘాతం:

మనం ప్రతినిత్యము చదివే, వినే, చూసే, సమాచారాల చేరవేత సాధనాల్లో ఎక్కువగా వార్తలు, ఫీచర్లు, కాలమ్స్, వ్యాసాలు, ఎడిటోరియల్స్, కార్టూన్లు, గ్రాఫ్‌లు, పట్టికలు, లేఖలు, సమీక్షలు ఉంటాయి. వీటిల్లో ఎక్కువ భాగాన్ని ఆక్రమించేవిగా, ఎక్కువ ప్రాధాన్యాన్ని కోరుకొనేవిగా వార్తలు ఉంటాయి. వార్త పట్ల మానిషి ఆసక్తి కలిగి ఉండడం మూలంగానే ఇవి ఎక్కువ ప్రాధాన్యాన్ని సంతరించుకొన్నాయి. వార్తా పత్రికల్లో ఎక్కువ శాతం స్థలాన్ని వార్తలే ఆక్రమించుకొని ఉంటాయి. ఈ అంశం వార్తలకు పత్రికలు ఎంత ప్రాధాన్యాన్నిస్తున్నాయో అనే విషయాన్ని స్పష్టం చేస్తూ ఉంది. మాధ్యమాలకు పనిచేయాలనుకునే వారు వార్త రాయడం, ఫీచర్ రాయడం ఇంటర్వ్యూలు నిర్వహించడం రాయడం, గ్రంథ సమీక్షలు, కాలమ్స్ రాయడం, సంపాదకీయాలు వంటవి రాయడంలోను, నిర్వహిచాడంలోను కొన్ని మేలుకువులను తెలుసుకోవాల్సిన అవసరం ఉంది .

### 5.2. వార్త రాయడం:

వార్తలు పాఠకులకు లేదా శ్రోతలకు, ప్రేక్షకులకు ఆసక్తి దాయకమైన, అధునాతనమైన అంశాలకు సంబంధించి ఎన్నో విషయాల్ని తాజాగా అందిస్తూ ఉంటాయి. అందువలం పత్రికల్లోనూ, రేడియోలోనూ, టెలివిజన్‌లోనూ విశేషంగా వార్తలు ప్రచురింపబడుతూ, ప్రసారం చేయబడుతూ ఉంటాయి. ఎంతో శ్రద్ధాసక్తులతో పాఠకుల వార్తల్ని చదువుతూ ఉంటారు. శ్రోతలు, ప్రేక్షకులు వార్తల్ని వింటూ, చూస్తూ ఉంటారు. వార్త అనే పదానికి సమానార్థకమైన పదంగా ఆంగ్లంలో News అనే పదం వ్యవహారంలో ఉంది.

News అనే పదం North, East, West, South అనే పదాలకు ప్రాధాన్యాన్నిచ్చేదిగా ఉండడం మూలంగా, అంటే ప్రపంచంలోని నలుమూలలా సంభవించిన వివిధ విషయాలను మన ముందుంచేదిగా ఉండటం మూలంగా వీటి ప్రారంభ అక్షరాల కూర్పుతో News అనేది ఆవిర్భవించిందని కొంతమంది చమత్కారంగా News అనే పదానికి వ్యుత్పత్తిని చెబుతారు. ఏది ఏమైనప్పటికీ ప్రపంచం నలుమూలల్లో సంభవించే వివిధ విషయాలను ఎప్పటికప్పుడు మనకు చేరవేసేదిగా వార్త ఉంటుంది. వార్తను గూర్చి చెబుతూ కుక్క మనిషిని కరిస్తే అది వార్త కాదు. మనిషి కుక్కను కరిస్తేనే అది వార్త అవుతుంది అని ఒక చమత్కారపూరితమైన వాస్తవం ఒకటి మన మధ్య ప్రచారంలో ఉంది.

**5.2.0. వార్త - నిర్వచనాలు:**

వార్త అంటే ఏమిటి? అది ఏయే అంశాల్ని ప్రధానంగా కలిగి ఉంటుంది అనే విషయాలను ఇక్కడ మనం ఇంకొంచెం వివరంగా తెలుసుకోవాల్సిన అవసరం ఉంది. అందుకని ఇక్కడ మనం వార్తకు సంబంధించిన కొన్ని నిర్వచనాల్ని, లక్షణాల్ని పరిశీలించాల్సిన అవసరం మనకుంది. వార్తను గూర్చి కొంతమంది ప్రముఖులు చెప్పిన కొన్ని నిర్వచనాలు ఇవి:

1. "News may be defined as any accurate fact or idea that will interest a large number of readers".
   (ఏదైనా ఒక ఖచ్చితమైన వాస్తవం లేదా భావం ఎక్కువ మంది పాఠకులకు ఆసక్తిదాయకమైంది ఉంటే అది వార్తగా నిర్వచించబడుతుంది.)
2. "News is the first report of significant events which have interest for the public".
   (ప్రజలకు ఆసక్తిదాయకమైన ప్రాముఖ్యత ఉన్న సంఘటనలకు సంబంధించిన మొట్టమొదటి నివేదనమే వార్త.)
3. "News is an account of current Idea, event or problem that interest people".
   (ప్రజలకు ఆసక్తికరమైన, అధునాతనమైన భావానికి, సంఘటనకి, సమస్యకి సంబంధించిన అంశమేనా.)
4. "News is the record of the most interesting important and accurate information obtainable about the things man thinks and says, sees, describes plans and does".
   (మనిషి ఆలోచించే, చెప్పే, చూసే, వర్ణించే, ప్రణాళీకీకరించే, చేసేటటువంటి వాటి నుంచి లభించే అత్యంత ఆసక్తిదాయకమైన, ప్రాముఖ్యమైన, ఖచ్చితమైన సమాచారమే వార్త.)
5. "News is anything timely that is interesting and significant to readers in respect of their personal affairs or their relation to society, and the best news is that which possesses the greatest degree of this interest and significance for the greatest number".
   (పాఠకుల వ్యక్తిగత అంశాలకు కానీ లేదా సంఘంలో తోటి వాళ్ళ సంబంధానికి కాని చెందిన ఆసక్తిదాయకమైన, ప్రత్యేకమైన సకాలిక మైన ఏ అంశమైనా సరే అది వార్త అవుతుంది. ఎక్కువ ఆసక్తిదాయకమైనా, ఎక్కువ ప్రత్యేకమైన అంశం ఎక్కువ మందికి వర్తించేదిగా ఉంటే ఆ వార్త మంచి వార్త అవుతుంది.)

ఈ నిర్వచనాలన్నిటినీ మనం పరిశీలించి చూసినట్లైతే వార్త అనేది చాలా అధునాతనమైన, ఆసక్తిదాయకమైన, ఖచ్చితమైన, సకాలికమైన, ఎక్కువ మందికి వర్తించేదిగా ఉన్న ముఖ్యమైన, ఏదైనా ఒక సంఘటన తాలూకు ఏదైనా సమాచారం వార్త అవుతుంది అనే విషయం మనకు స్పష్టం అవుతూ ఉంది. ఆ సమాచారం ఒక వస్తువుకు, వ్యక్తికి లేదా సమాజానికి

సంబంధించినా ఉంటుంది. లేదా ఈ ప్రపంచంలో ఉండే ఏదో ఒక విషయానికి సంబంధించిందిగా ఉంటుంది. అది ఎక్కువ మానవాసక్తతను కలిగిందిగా ఉంటుంది. అది వ్యక్తిగతంగా కానీ, సమాజగతంగా కానీ పాఠకులకు, శ్రోతకులకు, ప్రేక్షకులకు సంబంధించిందిగా ఉంటుంది. మంచి వార్త మానవాసక్తతను అధికంగా కలిగి ఉండి అనేక మందికి వర్తించేదిగా ఉంటూ సకాలంలో అందజేయబడేదిగా ఉంటుంది.

### 5.2.1. ప్రముఖమైన వార్త మూలకాలు (Important elements of News):

మానవ సమాజంలో జరిగేవన్నీ వార్తలు కావు. ఏదైనా ఒక సంఘటన, సన్నివేశం వార్త కావాలంటే దానితో ప్రాముఖ్యమైన అంశాలుండాలి. ఆ అంశాల్నే వార్త మూలకాలు లేదా వార్త అంగాలు లేదా వార్తాంశాలు అని వ్యవహరిస్తారు. వీటిని బట్టి ఏదైనా ఒక సంఘటన వార్త అవుతుంది. వార్తకు సంబంధించిన ప్రధానమైన లేదా ప్రాముఖ్యమైన మూలకాలు రెండు రకాలైనవిగా ఉంటాయి. అవి:

1. ప్రాథమిక మూలకాలు (Basic Elements)
2. అదనపు మూలకాలు (Additional elements).

వీటిని గురించి ఇక్కడ మనం కొంత వివరంగా తెలుసుకొందాం.

### 1. ప్రాథమిక మూలకాలు (Basic Elements) :

వార్తకు సంబంధించిన, అత్యంత ప్రముఖమైన మూలకాలుగా లేదా లక్షణాలుగా ఈ ప్రాథమిక అంశాలుంటాయి. వార్తకు సంబంధించిన ప్రాథమిక మూలకాలుగా సకాలం (Timliness), ప్రాముఖ్యం (Prominance), పర్యవసానం (consequence), సామీప్యం (proximity), మార్పు (Change), కార్యాచరణం (action), నిదర్శనత్వం (concreatness), వ్యక్తిత్వం (personality), అపూర్వత్వం (rarity), వైరుధ్యం (conflict) అనే పది ముఖ్యమైన మూలకాలు ఉంటాయి. వీటిని గురించి మనం కొంత వివరంగా తెలుసుకొందాం.

#### అ) సకాలం (Timliness):

ఈ రోజు జరిగిన విషయం రెండు మూడు రోజులు క్రితం జరిగిన విషయం కంటే ఎక్కువ వార్తా విలువను కలిగి ఉంటుంది. రెండు మూడు రోజు క్రితం జరిగిన విషయం వారం పది రోజుల ముందు జరిగిన విషయం కంటే ఎక్కువ వార్తా విలువను కలిగి ఉంటుంది. కాబట్టి వార్త అనేది అధునాతంగా సంభవించిన విషయంగా ఉంటుంది. అందువల్ల వార్త అనేది తాజాగా, కొత్తగా జరిగిన సంఘటన అయి ఉంటుంది. వార్తని మనం చదివేటప్పుడు వినేటప్పుడు, చూసేటప్పుడు దాన్ని మనం మొట్టమొదటి సారిగా చదువుతున్నది. వింటున్నది, చూస్తున్నదిగా ఉండాలి.

ఈ అధునాతనంగా సంభవించింది వెనువెంటనే చేరవేయబడేదిగా ఉండాలి. అప్పుడే అది ఎక్కువ వార్త విలువల్ని కలిగి ఉంటుంది. ఆలస్యంగా చేరవేయబడినప్పుడు అది వార్త విలువల్ని కోల్పోతుంది. సర్వసాధారణంగా రేడియో, టెలివిజన్ లాంటి ప్రసార సాధనాల్లో ఏ రోజు జరిగిన విషయాలు ఆ రోజే ప్రసారం చేయబడుతూ ఉంటాయి. పత్రికల్లో ఏరోజు జరిగిన సంఘటనలు ఆరోజు కాకుండా మరుసటి రోజు తెలియజేయబడేవిగా ఉంటాయి. కొన్ని సందర్భాల్లో గతంలో జరిగిన పాత అంశాల్ని కొత్తగా చెప్పడం కూడా వార్త అవుతుంది.

ఉదాహరణకు రెండు వందల సంవత్సరాలకు పూర్వం మునిగిపోయిన ఓడను గూర్చిన సమాచారాన్ని ఆలస్యంగా

తెలుసుకోవడానికి సంబంధించిన సమాచారాన్ని నివేదించడం కూడా వార్త అవుతుంది. ఇక్కడ వార్త గూర్చి తెలుసుకోవడమే ఆలస్యంగా నైనా) వార్త అవుతుంది. కానీ రెండు వందల సంవత్సరాల క్రితం అది మునిగిపోవడం కాదు. కాబట్టి వార్త అనేది కొత్తగా సంభవించింద్రై ఉండాలి. దాన్ని గూర్చి వీలున్నంత తొందరగా నివేదించగలిగిందిగా ఉండాలి. అంటే సకాలికమైంది వార్త అవుతుంది. అందువల్ల సకాలం అనేది వార్త మూలకాల్లో లేదా లక్షణాల్లో ప్రధానమైన మొట్టమొదటగా పరిగణించాల్సిన మూలకం అవుతూ ఉంది.

**ఆ) ప్రాముఖ్యం (Prominance):**

ఏదైనా ప్రాముఖ్యం ఉన్న విషయమే వార్త అవుతుంది. ప్రాముఖ్యం లేని అంశాలు వార్తలు కావు. ప్రాముఖ్యం ఉన్న వ్యక్తులు వాళ్ళు నిర్వహిస్తూ ఉన్న కార్యక్రమాలు వార్తలు అవుతూ ఉంటాయి. ప్రజలు రాజులపైన, మంత్రులపైన, సినిమా స్టార్లపైన, క్రికెట్ లాంటి ఆటగాళ్ళపైన ఎక్కువ ఆసక్తిని కనబరుస్తూ ఉంటారు. సాధారణమైన సగటు పౌరులపై ప్రజలు ఎక్కువ ఆసక్తిని కనబరచరు. సర్వసాధారణంగా గొప్ప వ్యక్తల విషయాలపైన్నే ప్రజలు ఎక్కువ ఆసక్తతను కనబరుస్తూ ఉంటారు. అందువల్ల ప్రాముఖ్యం ఉన్న వ్యక్తులు లేదా విషయాలు వార్తలవుతూ ఉంటాయి. కొన్ని సందర్భాల్లో ప్రాముఖ్యం లేని వ్యక్తులు, విషయాలు కూడా వార్తలవుతూ ఉంటాయి. ఒక బిచ్చగాడు లాటరీ టికెట్లు కొని కోటీశ్వరుడవ్వడం, లక్షాధికారి అవ్వడం లాంటి సందర్భాల్లో సామాన్యమైన వ్యక్తులు కూడా వార్తల్లోకి ఎక్కుతూ ఉంటారు. అందువల్ల మూలకాల్లో ప్రాముఖ్యం కూడా ఒక ముఖ్యమైన మూలకంగా ఉంటుంది.

**ఇ) సామీప్యం (proximity):**

ఏదైనా ఒక సంఘటన మనకు సమీపంలో సంభవించింద్రైతే వార్త విలువను ఎక్కువగా కలిగి ఉంటుంది. ఏదైనా ఒక సంఘటన మనకు దూరంగా సంభవించిందైతే అది వార్త విలువను తక్కువగా కలిగిందిగా ఉంటుంది. మన వాళ్ళకు సంబంధించిన సంఘటన ఎక్కువ ప్రాంతాల్లో వెలువడే వార్త విలువను కలిగి ఉంటుంది. ఎవరికో సంబంధించిన సంఘటన తక్కువ వార్త విలువను కలిగి ఉంటుంది. కాబట్టి సామీప్యం అనేది వార్త మూలకాల్లో ఒక మూలకం అవుతుంది. అందువల్ల ఆయా వార్తా పత్రికలు ఆయా ప్రాంతాలకు సంబంధించిన వార్తలకు వాటి సామీప్యాన్ని కూడా. బట్టి ఎక్కువ ప్రాధాన్యాన్ని ఇస్తూ ఉంటాయి.

**ఈ) మార్పు (Change):**

మార్పును తీసుకు రాగలిగిన ఏ సమాచారమైనా సరే అది వార్త అవుతుంది. మార్పును తీసుకువచ్చే అంశాల్లో ఎక్కువ వార్త విలువ ఉంటుంది. మార్పు పట్ల ప్రజలకు ఎప్పుడూ ఆసక్తి ఉంటుంది. మార్పు గూర్చి ప్రజలు ఆనందపడోచ్చు, భయపడోచ్చు. ఉదాహరణకి ప్రభుత్వాలు పార్టీకి చెందిన ప్రభుత్వం పరిపాలనలో లేకుండా పోతుంది. మరో పార్టీ పరిపాలనలోకి 5 వస్తున్నప్పుడు పాత ప్రభుత్వం పోతున్నందుకు ఆనందంగానే ఉంటుంది. కానీ కొత్త ప్రభుత్వం ఎలా ఉంటుందో ఏంచేస్తుందో అనే భయం ప్రజలకుంటుంది. కాబట్టి మార్పు మంచిని చెడుని ప్రసాదించేదిగా ఉంటుంది. అయినప్పటికీ ప్రతి అంశంలోనూ ప్రజలు మార్పునే కోరుకొంటున్నారు. అందువల్ల మార్పుల్ని తీసుకవచ్చే సంఘటనలు, సన్నివేశాలు, ఉద్యమాలు లాంటి అంశాలకు సంబంధించిన అంశాలు వార్తావిలువల్ని కలిగినవిగా ఉంటాయి. కాబట్టి మార్పు కూడా వార్యత మూలకాల్లో ఒకటౌతుంది.

**ఉ) కార్యాచరణం (action):**

ప్రణయం కావొచ్చు, బంధుత్వం కావొచ్చు. ఇలాంటి ఏవైనా కావొచ్చు. కొన్ని సందర్భాల్లో శత్రుత్వం కూడా కావొచ్చు. మనుషులకు సంబంధించిన తెలివితేటలు, అభిప్రాయాలు గెలుపొందడాలు, కల్పిత విషయాలు, రహస్య, విషయాలు కోర్కెలు – ఇలాంటివన్నీ పాఠకుల్ని బాగా ఆకర్షించే అంశాలుగా ఉంటాయి. ఇవన్నీ ఆయా మనుషుల వ్యక్తిత్వాలకు సంబంధించిన అంశాలు. చాలా సందర్భాల్లో వ్యక్తిగత ప్రగతి, అభివృద్ధి లాంటి అంశాలు కూడా వార్తలవుతూ వార్తా విలువల్ని కలిగిన అంశాలుగానే ఉంటాయి. కాబట్టి వ్యక్తిత్వం అనేది కూడా వార్త మూలకాల్లో ఒక ప్రధానమైన విస్మరించరాని మూలకంగా ఉంటుంది.

**ఊ) నిదర్శనత్వం (concreatness):**

వార్తా విలువల దృష్టిలో అస్పష్టమైన విషయం కంటే విస్సందేహాన్ని కలిగిన స్పష్టమైన విషయం అత్యధిక వార్తా విలువను కలిగి ఉంటుంది. అందువల్ల వార్తలు నిస్సందేహత్వానికి స్పష్టతకు కొన్ని ఋజువుల్ని లేదా ఆనవాళ్ళని కోరుకొనేవిగా ఉంటాయి. వార్తలు ఎంత అధికమైన నిదర్శనత్వాన్ని లేదా ఋజుత్వాన్ని కలిగి ఉంటాయో అంత అధికమైన వార్త విలువను అవి కలిగి ఉంటాయి. వార్తల్లోని ఫోటోలు, ఇన్సెట్ లాంటి అంశాలు. టి.వి. ఛానెళ్లలోని మనకు ఋజుత్వాన్ని కలిగించేవిగా ఉంటాయి. అప్పుడే మనం వాటిని ఆమోదయోగ్యమైనవిగా భావిస్తాం. లేకుంటే అనుమానిస్తాం-నమ్మం కూడా. వివిధ రకాలైన వార్తల్లోని ప్రత్యక్ష సాక్షి కథనం మేరకు, ఎస్.ఐ. చెప్పిన కథనం ప్రకారం అని వార్త సంభవించిన స్థలంలో ప్రత్యక్షంగా చూసిన వ్యక్తుల మాటల్ని లేదా నేర పరిశీలన చేస్తూ ఉన్న ఒక పోలీసు అధికారి మాటల్ని ఉటంకిస్తూ వార్తల్ని మనకు అందిస్తూ ఉంటారు. ఇదంతా నిదర్శనం కోసం లేదా ఋజుత్వం కోసం సమాచారాల చేరవేత సాధనాలు చేస్తున్న పనులే. కాబట్టి నిదర్శనత్వం అనేది కూడా వార్త మూలకాల్లో ఒక మూలకంగా ఉంటూ ఉంది.

**ఋ) అపూర్వత్వం (rarity):**

అసాధారణమైన అపూర్వమైన కనీవినీ ఎరుగని సంఘటనలు వార్త విలువల్ని ఎక్కువగా కలిగి ఉండి మనుష్యుల్ని ఎక్కువగా ఆకర్షిస్తాయి. సంఘటనలు ఎంత అరుదుగా జరుగుతాయో అంత వార్తా విలువల్ని జనాకర్షణల్ని కలిగి ఉంటాయి. అరుదైన అంశాలు అరుదుగానే సంభవిస్తూ అందర్నీ ఆకర్షించేవిగా ఉంటాయి. వేప చెట్టుకు బంక కారడం సాధారణమైన విషయమే. కానీ వేప చెట్టుకు పాలు కారితే ఆ చెట్టు మీద దేవతో దేవుడో వెలిశాడని పూజా ద్రవ్యాలతో అశేషమైన జనవాహిని తరలివస్తుంది. ఆ విషయాన్ని అన్ని సమాచారాల చేరవేత సాధనాలు ప్రచురిస్తాయి. ప్రసారం చేస్తాయి. ఇలాగే ఎత్తైన తీగమీద గారడీ చేస్తూ నడుస్తూ ఉన్న వ్యక్తి వేల మంది జనుల్ని ఆకర్షించే వ్యక్తి వార్త విలువల దృష్టిలో తక్కువ ఆకర్షణని కలిగిన వ్యక్తిగా ఉంటాడు. అతడు ఆ తీగ మీద నుంచి కిందపడి కాళ్ళనో, చేతులో విరగ్గొట్టుకొంటే అతడు అధికమైన వార్త విలువల్ని సంతరించుకొంటాడు. ఎందుకంటే ఇలాంటి ప్రమాదాలు జరగడం అరుదుగా సంభవించే అంశం కాబట్టి. ఇలాగే ఆకాశంలో కనిపించే తోకచుక్కలు, ఉల్కలు అరుదుగా సంభవించే అనేది కూడా వార్త మూలకాల్లో ఒకటై ఉంటూ ఉంది. సంఘటనలుగా ఉంటాయి. వాటికి కూడా వార్తా విలువలు అధికంగానే ఉంటాయి కాబట్టి అపూర్వత్వం.

**ఋ) వైరుధ్యం (conflict):**

వైరుధ్యం కూడా వార్తా విలువల దృష్ట్యా ప్రాముఖ్యమైందే. కొన్ని సందర్భాల్లో వైరుధ్యం స్వాభావికమైన సంఘటనల్లో

కూడా ఉంటుంది. ఒక సంఘటనకు సంబంధించి రెండు వైపులు ఉంటాయి. ఒకటి వాస్తవం-మరొకటి అవాస్తవం. వాస్తవమైన విషయాలను మాత్రమే ఆ రెండు వైపులు ఒక దానితో మరొకటి భేదించేదిగా వైరుధ్యాన్ని కలిగిందిగా ఉంటుంది. ఈ రెండూ విలేఖరి చూస్తూ ఉంటాడు. కానీ కొన్ని సందర్భాల్లో రెండు వైపులున్న విషయాలు కూడా ఉంటాయి. ప్రాధాన్యమైన అంశాలుగానే ఉంటాయి. సంఘటనల్లో ఉండే ఈ పైరుధ్యం ఆసక్తిదాయకమైందిగానూ గుర్తింపు కలిగింది గానూ ఉంటుంది. అందువల్ల వైమధ్యం వార్తా విలువల్ని పెంచేదిగా ఉంటుంది. ఉదాహరణకు పోలీసులు విద్యార్థులు ఒకరి సమక్షంలోకి మరొకరు రావడం ఎంతో వైరుధ్యాన్ని కలిగి ఉంటుంది.

**ఎ) అదనపు మూలకాలు (Additional elements):**

వార్తకు సంబంధించిన మూలకాల్లో ప్రాథమిక మూలకాలంత ప్రాధాన్యాన్ని కాకపోయినా కొంచెం తక్కువ ప్రాధాన్యాన్ని కలిగిన అంశాలకు అదనపు మూలకాలు ఉంటాయి. ఈ అంశాలు ప్రాథమిక మూలకాల్లో భాగాలుగా ఉండవు. ఇది ప్రత్యేకమైనవిగానే ఉంటాయి. ఇలాంటి అదనపు మూలకాలుగా వేడుకలు జరుపుకోవడం (Celebrations), సాహసాలు చేయడం (Adventures), సందేహం, నిగూఢత (Mystery, Suspense) నాటకీయ (Drama), నీతి నియమాలు (Ethics), స్వయం అభివృద్ధి (Self Improvement) అనేవి ఉంటున్నాయి. వీటిని గురించి కూడా కొంత వివరంగా మనం తెలుసుకోవాల్సిన అవసరం ఉంది.

**ఏ) వేడుకలు జరుపుకోవడం (Celebrations):**

ఉత్సవాలు, వేడుకలు, తిరునాళ్ళు, జాతర్లు, జన్మదిన వేడుకలు, జయంతులు, వర్ధంతులు జరుపుకోవడాలు లాంటివి కొన్ని సందర్భాల్లో వార్తా విలువల్ని కలిగినవిగా ఉంటాయి. వీటితో పాటే పెరేడ్లు జరపడాలు, రిబ్బన్లు కత్తిరించడాలు, జరుపుకోవడం, ఉద్యోగ విరమణ కార్యక్రమాల్ని జరుపుకోవడం, పెళ్ళిళ్ళు జరుపుకోవడం, సన్మాన, సత్కార కార్యక్రమాలు జరుపుకోవడం లాంటివి కూడా ఈ కోవకు చెందినవిగానే ఉంటాయి.

కొన్ని సందర్భాల్లో ఇలాంటి అంశాలు కూడా ఎక్కువ ప్రాముఖ్యాన్ని కలిగింటాయి. రాజకీయ నాయకుల జన్మదినాలు జరుపుకోవడం, సినిమాలు నూరు రోజుల నియజోత్సవాల్ని జరుపుకోవడం, బ్రిటిష్ యువరాజు వివాహం జరుపుకోవడం లాంటివి అత్యంత ప్రాధాన్యాన్ని వహించేవిగా ఉంటాయి.

**ఐ) సాహసాలు చేయడం (Adventures):**

ప్రజలు దైర్య సాహసాల్ని ప్రదర్శించే స్త్రీ పురుషులు శారీరక, మానసిక కార్యకలాపాలను గూర్చి తెలుసుకోవడానికి ఎంతో ఉత్సాహాన్ని చూపుతూ ఉంటారు. ఎంతో సంతోషాన్ని, ఆనందాన్ని పొందుతూ ఉంటారు. అందువల్ల కష్టతరమైన కొండల్ని ఎక్కడం, ఎత్తైన మిద్దెలనుంచి దూకడం, పసిఫిక్ మహాసముద్రంపైన విమానంలో ఒంటరిగా 40 గంటలు ఎగరడం, కత్తుల్ని మింగడం, పాముల్ని మింగడం లాంటి ధైర్యసాహసాల్ని ప్రదర్శించే అంశాలు కూడా బాగా వార్తా విలువల్ని కలిగి ఉంటాయి. గిన్నీస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డుల్లోకి ఎక్కాలని ప్రతి ఒక్కరు ఏదో ఒక సాహసాన్నో, అద్భుతాన్నో సాధించాలని ఉంటారు. గిన్నీస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డుల్లోనే అంశాల్ని అత్యంత ఆసక్తితో తెలుసుకొంటూ చూస్తూ ఉంటారు. కొన్ని సందర్భాల్లో తేలికైన సూక్ష్మమైన సాహసాలు కూడా వార్తావిలువల్ని కలిగినవిగా ఉంటాయి. ఉదాహరణకు తప్పిపోయిన పిల్లవాణ్ణి వెతికి పట్టుకోవడం, నీళ్ళల్లో మునిగిన పిల్ల వాళ్ళను రక్షించడం లాంటివి. ఇలాగే మరికొన్ని సందర్భాల్లో సాహసం

అనేది తెలివితేటలకు సంబంధించిందిగా కూడా ఉండొచ్చు. ఉదాహరణకు శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానానికి సంబంధించిన అంశాలు రాజకీయ చర్యలకు సంబంధించిన అంశాలు లాంటివి. సందేహం, నిగూఢత (Mystery, Suspense) సందేహాలు కానీ, రహస్యాలు కానీ ప్రజల్ని బాగా ఆకట్టుకొనేవిగా ఉంటాయి. నిగూఢమైన ప్రశ్నలు సందేహాలు పాఠకుల్ని ఎక్కువగా ఆకర్షించి ఉత్తేజాన్ని, ఉల్లాసాన్ని కలిగించేవిగా ఉంటాయి. రెండు నెలల క్రితం తప్పిపోయిన అమ్మాయి ఏమైంది? ఎలా తప్పిపోయింది? అనే ప్రశ్నలు ప్రజల మనస్సుల్లో రేకెత్తితే వాటికి సమాధానాల్ని పొందం దాకా నిద్రపోరు. అందువల్ల వాళ్ళు ఆ విషయంపై ఆసక్తతను కనబరుస్తూ ఉంటారు. ఇలాంటి అంశాలే కాకుండా ఇతర గ్రహాల్లో జీవరాసులున్నాయా? నీళ్ళున్నాయా? అసలు గ్రహాలెన్ని? ఇప్పుడు మనకు తెలిసినవేనా? ఇంకేమైనా మనకు తెలియకుండా ఉన్నాయా? అనే ప్రశ్నలు ఆసక్తిని రేకెత్తించేవిగా అంటాయి.

ఇలాగే కొన్ని నీగూఢమైన అంశాలు కూడా. నక్సలైట్లు కిడ్నాప్ చేసి తీసుకువెళ్ళిన విదేశీ యాత్రికులు ఎక్కడ తీసుకెళ్ళారు? ఎవరు కిడ్నాప్ చేశారు? వాళ్ళను గడవు తీరిపోతే చంపుతారా? అనే నిగూఢమైన అంశాల పట్ల కూడా ప్రజలు ఆసక్తిని కలిగి ఉంటారు. ఇలాంటివి కూడా వార్తా విలువల్ని కలినవిగానే ఉంటాయి.

**ఒ) నాటకీయం (Drama) :**

మనముందు జరిగే సంఘటనలు స్వాభావికంగా నాటకీయతను కలిగినవిగా ఉంటాయి. ఎందుకంటే అవి మూడు ప్రాథమికమైన నాటకీయ వైరుధ్య రూపాల్లో ఏదో ఒక దాన్నైనా సరే కలిగినవిగా ఉంటాయి. కాబట్టి ఆ నాటకీయ వైరుధ్య రూపాలుగా మనిషి మనిషి, మనిషి-ప్రకృతి, మనిషి అతని అతమ్మ అనేవి ఉంటాయి. నా ఒక వ్యక్తి ఏదైనా వైరుధ్యాన్ని చవిచూడ్డంతో ప్రారంభమవుతుంది. అతడు తనకెదురైన సమస్యలతో అనేకమైన సంఘటనల ద్వారా పోరాడుతాడు. చివరికి చరమ అంకానికి చేరుకొంటాడు. చివరికి అది అతణ్ణి కానీ అతడు దాన్ని కానీ వశపరచుకొంటుంది లేదా వశం చేసుకొంటాడు. మొదటిది దుఃఖాంతంగానో చివరిది సుఖాంతంగానే ముగిసేదిగా ఉంటాయి. వార్త విలువల దృష్ట్యా ఎం.ఎల్.ఏ. లను దాచి ఉండడం, కుంభకోణాల్లో చిక్కుకొన్న వ్యక్తులు కోర్టుల్లో లొంగిపోవడం నాటకీయత ఉన్న సంఘటనలు, సన్నివేశాలు, సందర్భాలు ప్రాముఖ్యాన్ని కలిగి ఉంటాయి. ఉదాహరణకు లాంటి అంశాలు కొన్ని సందర్భాల్లో నాటకీయతను కలిగి ఉండి ప్రజాకర్షణకు లోనవుతూ ఉంటాయి.

**ఓ) నీతి నియమాలు (Ethics):**

మానవ సమాజంలో నీతి నియమాలు పాటించడంలో ఎక్కువ ఉదాహరణకు ఒక శ్రద్ధ కోరుకోబడేదిగా ఉంటుంది. మనుషులందరూ నీతి నియమాలతోనే సత్ప్రవర్తనలతోనే బ్రతకాలని అభిలషిస్తూ ఉంటారు. కానీ చాలా సందర్భాల్లో మనుషుల్లో మనుషులు నీతి నియమాలతో బ్రతకడంలో విఫలులవుతూ ఉంటారు. ఇలాంటి సందర్భాలు కూడా వార్తా విలువల్ని సంతరించుకొనేవిగా ఉంటాయి. టాక్సీ డ్రైవర్ ప్రయాణికుడు మరచిపోయిన లక్షల రూపాయల్ని కలిగి ఉన్న బ్యాగ్‌ను పోలీసులకు అప్పచెప్పడం లాంటి నీతికి సంబంధించిన నిజాయితీకి సంబంధించిన అంశాలు వార్తలవుతూ ఉంటాయి.

ఇలాగే అవినీతికి సంబంధించిన కుంభకోణాలు, స్కామ్‌లు, దొంగతనాలు, దోపిడీలు, మోసాలు లాంటి అంశాలు, ప్రభుత్వ అధికారుల అవినీతి అంశాలు, గుళ్ళో దొంగతనాల లాంటివి వార్త విలువల్ని కలిగి తరచూ వార్తలవుతూ ఉంటాయి. కాబట్టి నీతి నియమాలతో ప్రవర్తించడాలు, నీతి నియమాల్ని తప్పడాలు రెండూ వార్త విలువల్ని కలిగి వార్తలవుతూ ఉంటాయి.

ఇలాంటి అంశాలపై ప్రజలకు ఎక్కువ ఆసక్తత ఉంటుంది.

**ఔ) స్వయం అభివృద్ధి (Self Improvement):**

ఒక వ్యక్తి ఇంటిని పోషించడం, మంచి పాఠశాలను, కాలేజీని నడిపించడం, దేశాభివృద్ధి కార్యక్రమాల్లో ముందుండడం కూడా కొన్ని సందర్భాల్లో మానవాసక్తతను కలిగి ఉంటాయి. ఇలా ఒక వ్యక్తి కాకుండా ఒక ఊరు, ఒక మండలం, ఒక జిల్లా, ఒక రాష్ట్రం, ఒక దేశం స్వయంగా అభివృద్ధి చెందడం కూడా ఎక్కువ మానవాసక్తతను కలిగి ఉండి ప్రజల్ని ఆకర్షించేవిగా ఆశ్చర్యచకితుల్ని చేసేవిగా ఉంటాయి. వీడా ఆ పని సాధించింది? ఆ ఊరా నెంబర్ వన్ అయ్యింది అని ప్రజల్ని ముక్కున వేలేసుకొనేలా చేస్తాయి. కాబట్టి స్వయం అభివృద్ధి అనేది కూడా కొంత ప్రాధాన్యాన్ని సంతరించుకొని వార్తా విలువల్ని కలిగి ఉంటుంది. మనం ఇంతవరకు చర్చించిన వార్త మూలకాల్లో ప్రాథమిక మూలకాలు, అనుబంధ లేక అదనపు మూలకాలన్నీ ఒక్కే సారి కలిగి కానీ, కలుగకుండా కానీ వార్తలు ఒప్పారేవిగా ఉంటాయి. వార్త కొంత కొత్తదనాన్ని కలిగి ఉంటుంది. లేదా నవ్యత్వంతో ముడిపడి ఉంటుంది. సంచనల శీలత్వాన్ని కలిగి ఉంటుంది. ప్రముఖమైన విషయంతో కానీ, వ్యక్తిత్వంతో కానీ సంబంధాన్ని కలిగి ఉంటుంది, లేదా అనేక మందికి సంబంధించిందిగా ఉంటుంది. వైరుధ్యంతో కూడుకొన్నదిగా ఉంటుంది, నేరంతో సంబంధాన్ని కలిగి ఉంటుంది. రహస్యాల్ని గూర్చి తెలిపేది, భవిష్యత్తుని గూర్చి వ్యాఖ్యానం చేసేదిగా ఉంటుంది. తమాషా అయిన విషయాల్ని గూర్చి చెప్పేదిగా ఉంటుంది. ప్రేమ, సెక్స్, ప్రణయం, హత్య, ఆత్మహత్య వంటి విషయాల్ని గూర్చి తెలిపేదిగా ఉంటుంది. సాంఘిక, ఆర్థిక, రాజకీయ, రాజకీయ, నైతిక విషయాల్ని గూర్చి తెలియజేసేదిగా ఉంటుంది. అభివృద్ధుల్ని గూర్చి, అభివృద్ధి కార్యక్రమాల్ని గూర్చి తెలిపేదినా ఉంటుంది. ఇంతెందుకు వార్త సమస్త విషయాల్ని గూర్చి తెలిపేదిగా ఉంటుంది.

**5.2.2. వార్తలోని రకాలు:**

ఏదైనా అధునాతనంగా సంభవించిన సమాచారాన్ని అది ఎక్కువ మందికి అందించేదిగా ఉంటే అది వెనువెంటనే నిషేదించబడినదిగా, అరుదైందిగా ఉంటే దాన్ని వార్త అని మనం వ్యవహరిస్తూ ఉన్నాం. ఈ వార్తలు మన మధ్య విస్తృతమైన ప్రచారంలో ఉన్నాయి. వార్తా పత్రికలు, రేడియో, టెలివిజన్లు లాంటి సమాచారాల చేరవేత సాధనాలు ప్రతినిత్యము ఎన్నో వార్తల్ని ఎన్నో రకాల వార్తల్ని మన మధ్యకు తీసుకువస్తున్నాయి. వివిధ ఆకరాలనుంచి వార్తలు ఉత్పన్నం అవుతూ ఉంటాయి. ఈ Sources ఆకరాలు జన సమర్ధమైన బస్‌స్టాండ్లు, రైల్వేస్టేషన్లు, హాస్పిటళ్ళు, కాలేజీలు, స్కూళ్ళు, కోర్టులు, పోలీసు స్టేషన్లు, రోడ్లు, తోటలు, విహారక్షేత్రాలు, సినిమా థియేటర్లు, సభలు, సమావేశాలు, అసెంబ్లీలు, పార్లమెంటులు, రాజ్ భవన్‌లు, మంత్రి మండలి సమావేశాలు, దేశ సరిహద్దు, ఆకాశం, భూమి, విశ్వం ఇంకా ఇంకా ఇలాంటివి ఎన్నో వార్తల్ని పుట్టించేవిగా ఉంటాయి. వీటన్నింటినీ వార్తా ఆకరాలు (Sources of News) అని వ్యవహరిస్తూ ఉంటారు.

కొన్ని సందర్భాల్లో చెత్తకుండీలు, పూలకుండీలు కూడా వార్తలవుతూ మనల్ని ఆశ్చర్యంలోనూ విస్మయంలోనూ ముంచెత్తేవిగా ఉంటాయి. ఒక ప్రసూతి ఆసుపత్రి దగ్గర చెత్తకుండీలో ఒక పసిబిడ్డ శవం కనిపిస్తే అది సంచలనాత్మకమైన వార్త అవుతుంది. అంతకు ముందు అది ఒక చెత్త కుండీ మాత్రమే. ఇలాగే ఒక కళాశాల ఆవరణలో ఉన్న క్లాస్ రూంలోని డస్ట్ బిన్ లో బాంబు పేలితే అది కూడా సంచలనాత్మకమైన వార్త అవుతుంది. అంతకు ముందు అది ఒక చెత్త కాగితాల బుట్ట మాత్రమే. మన చుట్టూ ప్రతి నిత్యము ఎన్నో రకాలైన వార్తలు సంభవిస్తూనే ఉంటాయి. వాటిని విలేఖరులు ఎప్పటికప్పుడు గుర్తించి మన ముందుకు తీసుకువస్తూనే ఉంటారు. మన చుట్టూ జరిగే అన్ని విషయాలు వార్తలు కావు. కొన్ని ప్రత్యేకతల్ని

కలిగినవి మాత్రమే వార్తలవుతూ ఉంటాయి. అలాంటి వార్తలు వార్త విలువల్ని కలిగినవిగా ఉండి మన ముందుకు తీసుకు రాబడుతూ ఉంటాయి. ఇలా ప్రతిరోజు మన చుట్టూ సంభవించే సంఘటనలకు, సన్నివేశాలకు, సభలు, సమావేశాలకు సంబంధించిన వార్తల్ని మనం మూడు రకాలుగా వర్గీకరించుకోవచ్చు. ఆ వర్గీకరించుకోవడం వార్తలు దొరికే లేదా సంభవించే ప్రాంతాల్ని బట్టి ఒక వర్గీకరణను, వార్తల స్వరూప స్వభావాల్ని బట్టి ఒక వర్గీకరణను, వార్తల్లోని వివిధ విషయాల్ని బట్టి ఒక వర్గీకరణను, వార్తల్లోని వివిధ విషయాల్ని బట్టి ఒక వర్గీకరణను మనం చేసుకోవచ్చు. వీటిని

1) ప్రాంతానుగుణ వర్గీకరణ

2) స్వరూప స్వభావానుగుణ వర్గీకరణ

3) విషయానుగుణ వర్గీకరణ అని మనం వ్యవహరించవచ్చు.

వీటిని గురించి ఇక్కడ మనం కొంత వివరంగా తెలుసుకొందాం.

**1) ప్రాంతానుగుణ వర్గీకరణ:**

వార్తలుగా అవి సంభవించే ప్రాంతాలనుబట్టి చేసే వర్గీకరణను ఈ వర్గీకరణలో ప్రాంతీయ వార్తలు, రాష్ట్రీయ వార్తలు, జాతీయ వార్తలు, అంతర్జాతీయ వార్తలు అని నాలుగు రకాలుగా మనం వార్తల్ని వర్గీకరించుకోవచ్చు. మనకు సమీపంగా మనం ఉంటున్నటువంటి ప్రాంతాల్లో సంభవించే సంఘటనలకు సంబంధించిన వార్తల్ని మనం ప్రాంతీయ వార్తలు అని పేర్కోవచ్చు. దినపత్రికల్లో జిల్లా స్పెషల్స్‌లోను, రేడియోల్లో, టెలివిజన్లలోను ప్రాంతీయ వార్తలు మనకు తరుచూ కనిపిస్తూ ఉంటాయి. వీటిని స్థానిక వార్తలు అని కూడా మనం వ్యవహరిస్తూ ఉన్నాం. దీనికి భిన్నంగా మన రాష్ట్రంలో జరిగే వార్తల్ని రాష్ట్రీయ వార్తలు అని పేర్కొనవచ్చు. హిందూ లాంటి దినపత్రికల్లో రాష్ట్రానికి సంబంధించిన వార్తల్ని ప్రత్యేకంగా ఒక పేజీలో ప్రచురించడం చేస్తూ ఉంటారు. ఈ వార్తలు ప్రాంతీయ లేదా స్థానిక వార్తకంటే, జిల్లా వార్తల కంటే ప్రధానమైన వార్తలుగా ఉంటాయి. ఒక రాష్ట్రంలో ప్రముఖంగా జరిగిన సంఘటనలను గూర్చిన వార్తలుగా ఇవి ఉంటాయి. వీటి కంటే భిన్నంగా జాతీయ వార్తలు ఒక దేశానికి సంబంధించి ప్రముఖమైన వార్తలు కూడా వార్తా పత్రికల్లోను, రేడియోల్లోనూ, టెలివిజన్‌లోనూ మనకు వస్తుంటాయి. ఇవి పత్రికల్లో అయితే మొదటి పేజీల్లో స్థానాన్ని సంపాదించునేవిగా ఉంటాయి. కేంద్ర ప్రభుత్వాల, రాష్ట్ర ప్రభుత్వాలకు సంబంధించిన ప్రముఖమైన వార్తలు జాతీయ వార్తలుగా ఉంటాయి. రాష్ట్రపతి భవన్, ఎలక్షన్ కమీషన్, పార్లమెంట్కు సంభంధించిన వార్తలు జాతీయ వార్తలుగా ఉంటాయి. వీటికంటే భిన్నమైనవిగా అంతర్జాతీయ వార్తలుంటాయి. ప్రపంచం మొత్తం మీద ప్రధానమైన వార్తలుగా ఇవి ఉంటాయి. వీటిల్లో కొన్నింటికి పత్రికల్లో మొదటి పేజీల్లోనూ, రేడియో, టెలివిజన్లలో హెడ్లైన్స్ రూపంలోనూ ఈ వార్తలు చదువబడి ఆ తరువాత వివరాల్ని చెప్పేవిగా ఈ వార్తలుంటాయి. దినపత్రికల్లో భూ ప్రగణం, విశ్వవార్త లాంటి శీర్షికల్లో ఈ కోవకు చెందిన వార్తలు మనకు దర్శనమిస్తూ ఉంటాయి. వివిధ దేశాల్లో సంభవించే ప్రముఖమైన అంశాల్ని ప్రపంచ బ్యాంకు, యు.ఎస్.ఓ. లాంటి అంశాలకు సంబంధించిన విషయాల్ని తెలియజేసేవిగా ఇవి ఉంటున్నాయి.

**2) స్వరూప స్వభావానుగుణ వర్గీకరణ:**

వార్తలు, అవి ఒప్పారే తీరుని బట్టి లేదా వాటి స్వరూప స్వభావాల్ని బట్టి వార్తల్ని మనం కఠిన వార్తలు (Hard News), మృదు వార్తలు (Soft news) స్పాట్ వార్తలు (Spot News), వార్తా ఇష్యూలు (News issues), వార్తా సంఘటనలు

గా వర్గీకరించుకోవచ్చు. వీటిని గురించి ఇక్కడ మనం కొంత వివరంగా తెలుసుకోవాల్సిన (Events) అని అవసరం ఉంది.

**అ) కఠిన వార్తలు (Hard News):**

ఇవి ఎక్కువ ప్రాముఖ్యాన్ని కలిగిన వివిధ విషయాలకు సంబంధించినవిగా ఉంటాయి. ఇవి అంత సులభంగా అర్థం అయ్యే వార్తలుగా ఉండవు. ఇవి ప్రజాసంబంధమైన సంఘటనలకు సంబంధించినవిగా ఉంటాయి. ఇవి ముఖ్యంగా ప్రభుత్వ కార్యకలాపాలకు, సాంఘిక అంశాలకు, ఆర్థిక, రాజకీయ, విద్య, వైజ్ఞానిక, శాస్త్ర, సాంకేతిక, పరిసరాల అంతర్జాతీయ రంగాలకు చెందిన ప్రముఖమైన వార్తలుగా ఉంటాయి. ఇలాంటి వార్తలు పాఠకులకు తెలియని విషయాల్ని, అర్థం కాని విషయాల్ని తీసుకువచ్చేవిగా లేదా కలిగినవిగా ఉంటాయి. వీటిని అర్థం చేసుకోవడానికి అవి కొంత కాఠిన్యాన్ని కలిగి ఉంటాయి. కాబట్టి వీటి కఠినవార్తలు అని మనం వ్యవహరిస్తూ ఉన్నాం.

**ఆ) మృదు వార్తలు (Soft news):**

సర్వసాధారణంగా ఈ కోవకు చెందిన వార్తలు చాలా ఆసక్తిదాయకమైన వార్తలుగా ఉంటాయి. ఎందుకంటే ఇవి ప్రజలకు బాగా తెలిసిన విషయాలకు సంబంధించినవిగా ఉంటాయి. అయితే ఇవి తక్కువ ప్రాముఖ్యాన్ని కలిగిన వార్తలుగా ఉంటాయి. ఇవి ఎక్కువగా వ్యక్తిగత విషయాలకు హాస్యాస్పద విషయాలకు సంబంధించినవిగా ఉంటాయి. అంతేకాకుండా దొంగతనాలు, దోపిడీలు వంటి నేరాలకు సంబంధించిన వార్తలుగా కూడా ఉంటాయి. ఇటువంటి వార్తలు ప్రజలకు బాగా అర్థమయ్యేవిగా ఉండటం మూలంగాను, కాఠిన్యం లేకపోవడం మూలంగాను ఈ వార్తల్ని మృదువార్తలు అని వ్యవహరిస్తూ ఉన్నారు. ఈ కోవకు చెందిన వార్తలన్నీ ప్రజలకు బాగా తెలిసిన విషయాలకు సంబంధించినవిగా ఉంటూ ప్రజలకు ఎక్కువ ఆసక్తిని కలిగించేవిగా ఉంటాయే కానీ, మంచి గుర్తింపును కలిగిన వార్తలుగా ఇవి ఉండవు.

**ఇ) నేరు వార్తలు (Straight News):**

ఇవి మన చుట్టూ జరిగే సంఘటనల్ని గూర్చిన సమాచారాలను నేరుగా అందించేవిగా ఉంటాయి. ఇందులో ఎలాంటి ఇతర విషయాల జోక్యం ఉండదు. ఇందులో వర్ణనాత్మకతకు కానీ, విశ్లేషణాత్మకతకు కాని, వ్యాఖ్యానాత్మకతకు కానీ, వివరణాత్మకతకు కానీ ఎలాంటి తావు ఉండదు. అంతే కాదు మానవాసక్తతను రేకెత్తించే విషయాలకు గానీ, ఫీచర్‌కు సంబంధించిన విషయాలకు గానీ అవకాశం ఉండదు. పచ్చి నిజాలు లేదా వాస్తవాలు వాస్తవాలుగానే నేరుగా అందజేయబడేవిగా ఉంటాయి. కల్పనలకు తావుండదు. ఇలాంటి వార్తలు సహజమైన ధోరణిలో స్పష్టంగా చెప్పబడేవిగా ఉంటాయి.

**ఈ) ఫీచర్ వార్తలు (Feature News):**

ఇవి నేరు వార్తల కంటే భిన్నమైనవిగా ఉంటాయి. ఇందులో వర్ణనాత్మకతకు తావుంటుంది. విశ్లేషణాత్మకతకు, వ్యాఖ్యానాత్మకతకు, వివరణాత్మకతకు తావుంటుంది. వార్తకు సంబంధించిన పూర్వా పర విషయాల్ని పొందు పరుస్తూ విశ్లేషణాత్మకమైన వార్తలుగా ఇవి ఉంటాయి. ఇవి కొంత కల్పనలకు తావిచ్చేవిగా ఉంటా వాస్తవాలను తెలియజేసేవిగా ఉంటాయి. కొంత మానవాసక్తత, మరికొంత ఫీచర్ లక్షణాలను కలిగి ఇవి కాలక్షేపాన్ని కలిగించేవిగా ఉంటాయి. ఇటువంటి వార్తలు సర్వసాధారణంగా కథా రూపంలో ఉంటాయి.

**ఉ) స్పాట్ వార్తలు (Spot News) :**

ఇలాంటి వార్తలు సర్వసాధారణంగా ఉన్నట్లుండి జరిగిన సంఘటనలను గూర్చి ప్రధానంగా తెలిపేవిగా ఉంటాయి.

అంటే ఆక్సిడెంట్లను, ఎన్నికలను ప్రభుత్వాల పతనాలను, కోర్టు నిర్ణయాలను, ఒక కౌన్సిల్ కార్యక్రమాలను గూర్చిన సమాచారాలను తెలిపేవిగా ఉంటాయి. ఇవి కొన్ని సందర్భాల్లో ఊహించని విషయాలను, మనకు తెలియని విషయాలను గురించి తెలిపినిగా కూడా ఉంటాయి.

**ఊ) వార్తా ఇష్యూలు (News issues):**

ఇవి ఒక కాలంలో ఉత్పన్నం అయ్యే సంఘటనలను గూర్చి కానీ, సమస్యలను గూర్చి కానీ తెలిపిగా ఉంటాయి. ఒక సంఘటన దీర్ఘకాలం కొనసాగుతూ ఉంటే అది తరుచూ రెండు మూడు వారాలు కానీ, రెండు మూడు నెలలు కానీ, రెండు మూడు సంవత్సరాలు కానీ వార్తలు సంఘటనకు సంబంధించిన వార్తలు తరచూ వెలువడేవిగా ఉంటాయి. రాజకీయ సమస్యలను, సాంఘిక సమస్యలను, వాటి తాత్విక చర్చలను గూర్చి చేసేవిగా ఉంటాయి. తీవ్రవాదుల సమస్యలు, కాశ్మీర్ సమస్య లాంటివి ఈ కోవకు చెందిన వార్తలుగా ఉంటాయి.

**ఋ) వార్తా సంఘటనలు (News Events):**

ఇవి ఒక సమస్య లేదా ఒక సంఘటన, లేదా సన్నివేశం ఫలితంగా ఉత్పన్నం అయ్యే ప్రత్యేకమైన అంశాలకు సంబంధించినవిగా ఉంటాయి. ఇవి కూడా కొన్ని సందర్భాల్లో ప్రముఖమైన వార్తలుగానే ఉంటాయి. మరికొన్ని సందర్భాల్లో సామాన్యమైన వార్తలుగానే ఉంటాయి.

**ఋ) విషయానుగుణ వర్గీకరణ:**

వార్తల్ని అవి కలిగి ఉన్న విషయాల్ని బట్టి వివిధ రకాలైన వార్తలుగా మనం వర్గీకరించుకోవచ్చు. ఈ మానవ ప్రపంచంలో, ఈ విశ్వంలో ఎన్ని వైవిధ్యం ఉన్న అంశాలున్నాయో అన్ని రకాల వార్తలు మనకు విషయాన్ని బట్టి లేదా విషయానుగుణంగా వర్గీకరించేటప్పుడు మనకు కనిపిస్తాయి. వీటిల్లో సాంఘిక, సాంస్కృతిక, రాజకీయ, ఆర్థిక, విద్య, వైజ్ఞానిక, నేర చట్ట, శాస్త్ర, సాంకేతిక, వ్యవసాయ, పారిశ్రామిక, వాణిజ్య, ఆటలపోటీల రంగాలకు సంబంధించిన, అందులో మళ్ళీ వివిధ విభాగాలకు సంబంధించిన వార్తలు తరచూ వెలువడుతూనే ఉంటాయి. ఈ అన్ని రంగాలకు చెందిన వార్తల్ని విషయానుగుణ వర్గీకరణ క్రిందకు చేర్చవచ్చు.

ఇలా వార్తల్లో ప్రాంతీయానుగుణంగా, స్వరూప స్వభావాల అనుగుణంగా, విషయానుగుణంగా వివిధ రకాలైన వార్తలు ఎన్నో వస్తున్నప్పటికీ వీటిల్లో ప్రముఖమైన వార్తలుగా నేరు వార్తలు, ఫీచర్ వార్తలు ముఖ్యమైనవిగా ఉంటూ ఎక్కువ ప్రజాదరణకు నోచుకొనేవిగా ఉంటున్నాయి. వీటి తరువాత వివరణాత్మక, వ్యాఖ్యానాత్మక వార్తలు కూడా కొంత ఆసక్తిని కలిగించేవిగా ఉంటున్నాయి. వీటి తరువాత వివరణాత్మక, వ్యాఖ్యానాత్మక వార్తలు కూడా కొంత ఆసక్తిని కలిగించేవిగా ఉంటాయి. ఇలాగే సాంఘిక, ఆర్థిక, రాజకీయ, సాంస్కృతిక, ఆటపోటీలకు సంబంధించిన వార్తలు కూడా ఎక్కువగా వెలువడుతూ ఉంటాయి. ప్రజాసక్తతను కలిగి ఉన్నవిగా ఉంటాయి.

## 5.3. ఫీచర్:

పత్రికల్లో మనం వివిధ రకాలైన అంశాలను చూస్తూ ఉంటాం. దిన పత్రికల్లో వార్తలు, మీడిల్స్, వ్యాసాలు, వ్యాఖ్యలు, కార్టూలన్లు, పట్టికలు, గ్రాపులు, ఫీచర్లు, ఫోటోలు, వ్యాపార ప్రకటనలు లాంటి అంశాలుంటాయి. వార, మాస పత్రికల్లో కథలు, నవలలు, సీరియల్స్, ఫీచర్లు ఉంటాయి. వీటితో పాటు పాఠకుల అభిప్రాయాలు, ఉత్తరాలు, గ్రంథ సమీక్షలు లాంటివి

కూడా వివిధ పత్రికల్లో ఉంటాయి. పత్రికల్లో ఫోటోలు కూడా ఉంటాయి. వీటన్నింటిలో వార్తల తరువాత వార్తలంత ప్రాముఖ్యాన్ని కలిగినవిగా ఫీచర్లు లేదు. అయినప్పటికీ ఈ కోవకు చెందిన రచనలు తెలుగు పత్రికల్లో పరివిగానే వస్తూ ఉంటాయి.

**5.3.0. ఫీచర్ – వివిధ రకాలైన అంశాలు:**

ప్రభుత్వాల శాఖల, పబ్లిక్, ప్రైవేటు రంగాల, ఇతర సంస్థల, వ్యక్తుల కార్యకలాపాలు ప్రజలకు నిరంతరం ఏదో ఒక మాధ్యమం ద్వారా ఏదో ఒక రూపంలో అందజేయబడుతూనే ఉంటాయి. అందులో వార్తల రూపంలో, ఫీచర్ల రూపంలో అందజేయబడటం సర్వసాధారణంగా జరుగుతూ ఉన్న అంశమే. వార్తలు సర్వసాధారణంగా సీరియస్నెస్సి కలిగినవిగా ఉంటాయి. వీటికంటే కొంతభిన్నంగా ఫీచర్లు కొంత సీరియస్‌నెస్‌ను మరికొంత కాలక్షేపధోరణిని, హాస్యాన్ని, వ్యంగ్యాన్ని కలిగినవిగా ఉంటాయి. ఏదైనా ఒక సమాచారాన్ని వార్త రూపంలో తెలియజేయడం కొంత సులువైన పనే. ఫీచర్లు ఎక్కువ కాలాన్ని, స్థలాన్ని కోరుకొనేవిగా ఉంటాయి. ఎందుకంటే అవి చాలా పెద్దవిగా ఉంటాయి. వార్తల్లాగా సంక్షిప్తతను కాకుండా దీర్ఘతను కోరుకొనేవిగా ఉంటాయి. ఫీచర్లు వార్తా పత్రికలను గుండెకాయల్లాంటివి. ఫీచర్లు కూడా వార్తల్లాగే ఉన్నా, వాటికంటే భిన్నమైనవిగా అవి ఉంటాయి. ఫీచర్లు వార్తా పత్రికల్లో ఎక్కువగా కనిపించే పెద్ద పెద్ద ఖండికలుగా ఉంటాయి. అవి వాస్తవమైన వార్తల్ని సంగ్రహంగా, ఆకర్షణీయంగా చదువదగిన శైలితో అందజేసివిగా ఉంటాయి. ఇవి వార్తల్లోని విషయాలను లేదా సాధారణమైన విషయాలను ఎక్కువగా వివరించేవిగా, విడమర్చి చెప్పేవిగా, విస్తృత పరిచి చెప్పేవిగా, వ్యాఖ్యానించేవిగా, వర్ణించేవిగా ఉంటాయి. ఆ ఉండడం ఉబుసుకోకతనంతో కాదు. మంచి అధ్యయనాత్మకతతో, పరిశోధనాత్మకతతో, ఇంటర్వ్యూ నిర్వహణా సామర్థ్యంతో అవి నిర్వహించబడినవిగా ఉంటాయి. ఫీచర్లలో ఎక్కువగా కల్పనలకు అవకాశం కల్పింపబడి ఉంటుంది. అప్పుడు ఫీచర్లు చాలా ఆసక్తిదాయకమైనవిగా ఉంటాయి. వీటిలో మంచి పదజాలం, మంచి భావుకత వాడబడి ఉంటాయి. మంచి ఆకర్షణీయంగా అవి ఒప్పారుతూ ఉంటాయి. ఫీచర్లకు ఫోటోగ్రఫీ బాగా ఉపకరించేదిగా ఉంటుంది. ఫీచర్లు సర్వసాధారణంగా సంఘటనల్లోని విషయాలను అందించడంతోటే తన పనిని సరిపెట్టుకోవు. అవి సంఘటనల్లోని పూర్వాపరాలను అంటే వాటి గత చరిత్రల్ని అందజేసేవిగా ఉంటాయి. సంఘటనలకు సంబంధించిన నేపథ్య అంశాల్ని కూడా అందజేసేవిగా ఉంటాయి. సంఘటనలకు సంబంధించిన నేపథ్య అంశాల్ని కూడా అందజేసేవిగా ఉంటాయి. ఫీచర్లు అందించే అంశాలు లేదా విషయాలు లేదా సంగతులు మనల్ని నడిపించేవిగా గైడ్ చేసేవిగా, మనకు వివిధ విషయాల్ని బోధించేవిగా, కొంత కాలక్షేపాన్ని అందించేవిగా ఉంటాయి. అవి ఆతృతను, దయాదాక్షిణ్యాలను, సందేహాలను, హాస్యాన్ని, ఆశ్చర్యాన్ని కలిగించేవిగా ఉంటాయి. ఫీచర్లు సర్వసాధారణంగా రెండు పనుల్ని నిర్వర్తించేవిగా ఉంటాయి. ఆ రెండు పనులు 1) సమాచారాలను అందించడం 2) కాలక్షేపాన్ని కలిగించడంగా ఉంటాయి.

**5.3.1. ఫీచర్ లక్షణాలు:**

ఫీచర్లు వార్తల్లాగే ఒప్పారేవిగా ఉంటున్నా చాలా విషయాల్లో అవి వార్తల కంటే భిన్నమైనవిగా ఉంటాయి. అవి వార్త లాగే సమాచారాల్ని అందించేవిగా ఉంటిన్నప్పటికీ అవి వార్తల కంటే భిన్నమైనవిగా ఉంటాయి. ఫీచర్లు ప్రధానంగా కొన్ని ప్రత్యేక లక్షణాల్ని కలిగి ఉంటాయి. ఆ లక్షణాలుగా–

1. ఫీచర్లు సమాచారాలను అందజేసేవిగా ఉంటున్నప్పటికీ వాటి ప్రాథమిక ప్రయోజనం కాలక్షేపాన్ని కలిగించడం మాత్రంగానే ఉంటుంది.

2. ఫీచర్లు సూచనలను, సలహాలను అందించేవిగా ఉంటాయి.
3. ఫీచర్లు చాలా పొడవైనవిగా ఉంటాయి.
4. ఫీచర్లు వాస్తవాలను నివేదించేవిగా ఉంటాయి.
5, ఫీచర్లు సకాలికమైనవిగానే ఉంటాయి. అని కొన్ని ప్రత్యేక సందర్భాల్లో మాత్రం సకాలికమైనవిగా ఉండవు.
6. ఫీచర్లు సకాలికమైనవిగా ఉంటే అవి ఎక్కువ పాఠక అపీళ్ళను కోరుకొనేవిగా ఉంటాయి.
7. ఫీచర్లు ఏ రూపంలోనైనా, ఏ రీతిలోనైనా వ్రాయబడినవిగా ఉంటాయి. అయితే ఆ రూపం, ఆ రీతి సరైన విషయానికి, సరైన ప్రయోజనాలకు తగినవిగా ఉంటాయి.
8. ఫీచర్లు బాగా పొందుపరచబడినవిగా ఉంటాయి.
9. ఫీచర్లు కొత్త కొత్త లీడ్లను కలిగినవిగా ఉంటాయి. సర్వసాధారణంగా అవి కథల లీడ్లను, నవలా లీడ్లను కలిగి ఉంటాయి.
10. ఫీచర్లు లీడ్లలో లేదా ప్రారంభ వాక్యాల్లో లేదా మకుట వాక్యాల్లో కీ నోట్‌ను కలిగి ఉండేవిగా ఉంటాయి.
11. ఫీచర్లు సర్వసాధారణంగా పేజ్‌మేకప్ ఖండింపబడవు. ఒకే పేజీలో లేదా రెండు మూడు పేజీలకు అవి విస్తరించబడినవిగా ఉంటాయి.
12. ఫీచర్లు వాస్తవాలను, కల్పనలను జోడించడంలో రచయిత భావుకతపై ఆధారపడేవిగా ఉంటాయి. అయితే అవి కేవలం కల్పితాలుగానే ఉండవు.
13. ఫీచర్లు సాధారణంగా స్నేహపూర్వకమైనవిగా వ్రాయబడి ఉంటాయి.
14. ఫీచర్లు మంచి శైలిని కలిగి ఉంటాయి. ఇవి పటిష్టమైన శైలిలోని కలయిక, పొందిన, ఒత్తిడి వంటి అన్ని సూత్రాలను కలిగి ఉంటాయి.
15. ఫీచర్లలో ప్రత్యేకమైన నామవాచకాలు, విశేషణాలు, క్రియలు, పాఠకుడిలో చురుకైన భావాలను, అనుభూతులను, రేకెత్తించే విధంగా వాడబడి ఉంటాయి.
16. ఫీచర్లు ఒక భావంతో, ట్రీట్‌మెంట్‌లు సమర్థవంతంగా వ్రాయబడినవిగా ఉంటాయి.

**5.3.2. ఫీచర్లు – రకాలు:**

పీచర్లలో వాటి స్వరూప స్వభావాల్ని బట్టి వివిధ రకాలైన పీచర్లు ఉన్నాయి. 1) ఫీచర్లు 2) సమాచారాలను తెలిపే ఫీచర్లు 3) వ్యక్తిత్వం స్కెచ్‌లు 4) సీజనల్ ఫీచర్లు 5) ప్రిసీడ్లు అనేవి. వీటిని గురించి ఇక్కడ మనం కొంత వివరంగా తెలుసుకొందాం.

**అ) వార్తా ఫీచర్లు (News features):**

ఈ కోవకు చెందిన ఫీచర్లు వార్తల్లాగే అలవారేవిగా ఉంటాయి. వార్తలకు ముఖ్యమైన లక్షణమైన సకాలకత్వాన్ని (Timeliness) ఇవి కలిగి ఉండి అధునాతనంగా జరిగిన విషయాలను సకాలంలో అందజేసేవిగా ఉంటాయి. ఇలాంటి ఫీచర్లు అందరికీ తెలిసిన, వ్యాపించిన వార్తల్ని చెప్పడానికి అనువైనవిగా ఉంటాయి. ఇలాంటి పీచర్లు వాటికి ఆధారంగా సకాలికమైన

సంఘటనలను, వాటి సంభవాలను లేదా జరుగుబాట్లను కలిగి ఉంటాయి. ఇవి చాలా ఆసక్తిదాయకమైన లేదా వార్త విలువల్ని కలిగిన రీతిలో వ్రాయబడి ఉంటాయి. మంచి రచనా రీతిలో అవి వ్రాయబడి ఉంటాయి. ఇవి మిగిలిన ఫీచర్లకంటే చాలా సకాలికమైనవిగా ఉంటాయి. ఈ కోవకు చెందిన ఫీచర్లు మిగిలిన ఫీచర్ల కంటే కొంత ఎక్కువ సీరియస్‌నెస్‌ను కలిగినవిగా ఉంటాయి.

**ఆ) సమాచారాలను తెలిపే ఫీచర్లు (Informative features):**

ఇలాంటి ఫీచర్లు ఎక్కువగా కల్పనాపరమైన తాశాలకు ప్రాధాన్యాన్నిచ్చేవిగా ఉండవు. ఎందుకంటే వీటి ధ్యేయం విషయాలను తెలియజేయడమే. కాబట్టి ఇటువంటి వాటిలోని వాస్తవాలు ఇంటర్వ్యూల ద్వారా, వ్యక్తిగత పరిశీలన ద్వారా, పరిశోధనల ద్వారా సేకరించబడినవిగా ఉంటాయి. ఇవి కూడా వార్తల్లాగే కొంత సీరియస్నెస్ను కలిగి ఉంటాయి. ఎందుకంటే ఇవి సమాచారాలను మాత్రమే నివేదించేవిగా ఉంటాయి కానీ కాలక్షేపాన్ని కలిగించేవిగా ఉండవు. అందువల్ల ఇలాంటి ఫీచర్లు కూడా వార్తల్లాగే ఒప్పారేవిగా ఉంటూ వాటి రచనా రీతుల్లో ఫీచర్ లక్షణాలను కలిగినవిగా ఉంటాయి.

**ఇ) వ్యక్తిత్వం స్కెచ్‌లు (Personality Sketches):**

ఇలాంటి ఫీచర్లు పాఠకుల్ని బాగా ఆకర్షించేవిగా ఉంటాయి. పాఠకులకు ఎక్కువ ఆసక్తతను కలిగించేవిగా ఉంటాయి. ఎందుకంటే ప్రతి మనిషి ఇతర మనుషులను గూర్చి తెలుసుకోవాలనుకొంటూ ఉండదు. కాబట్టి వివిధ వ్యక్తులకు సంబంధించిన వివిధ వ్యక్తిగత విషయాలను కలిగినవిగా ఇలాంటి ఫీచర్లు ఉంటాయి. ఇలాంటి పీచర్లను వ్రాయడం కొంత కష్టమే. ఎందుకంటే వ్యక్తుల వ్యక్తిత్వాలను గూర్చి వ్రాయడం మనమనుకొన్నంత తేలికైన పనేమి కాకపోవడమే. వ్యక్తుల సొంత విషయాలు, ఇతర సామాజికాంశాలు వ్యక్తుల వ్యక్తిత్వంపై ప్రభావాన్ని చూపేవిగా ఉంటాయి. ఈ మానవ సమాజం ఎంత సంక్లిష్టమైందో మనిషి కూడా అంతక్లిష్టమైన వాడు. కాబట్టి మనుషుల వ్యక్తిత్వాల గూర్చి వ్రాయడం కొంత కష్టంతో కూడుకొన్న విషయంగానే ఉంటుంది. వ్యక్తిత్వం స్కెచలకు సంబంధించిన వాస్తవాలను నేరుగా ఆయా వ్యక్తుల నుంచి, కుటుంబ సభ్యుల నుంచి, స్నేహితుల నుంచి, బంధువుల నుంచి, ఉపాధ్యాయుల నుంచీ, సహ ఉద్యోగుల నుంచీ, ఇతర వ్యక్తులు పొందవచ్చు. వ్యక్తిత్వం స్కెచ్‌లకు కావలసిన విషయాలను సేకరించుకోవడంలో సర్వసాధారణంగా అందరూ అనుసరించే పద్ధతుల్లో కాకుండా వాటికి భిన్నమైన పద్ధతుల్లో సేకరించుకోవాలి. ఎందుకంటే వ్యక్తిత్వం స్కెచ్‌లు అందించే సమాచారం ఒక వ్యక్తిని ప్రత్యేకించి తెలిపేదిగా ఉంటుంది.

**ఈ) సీజనల్ ఫీచర్లు (Seasonal features):**

ఇలాంటి ఫీచర్లు సర్వసాధారణంగా క్యాలెండర్ సంఘటనలుగా ఉంటాయి. ఉదాహరణకు జాతీయ దినాలు, పండుగలు, కాలాలు వేసవి కాలం, చలికాలం, వంటి వాటికి సంబంధించినవిగా ఉంటాయి. ఇలాంటి క్యాలెండర్ సంఘటనలు ఫీచర్లను కల్పించడానికి ఇతివృత్తాలను కలిగినవిగా ఉంటాయి. క్రిస్మస్ కథలు, ఉగాది కథలు, సంక్రాంతి కథలు, స్కూల్ అడ్మిషన్ల కథలు, ప్రకృతి వైపరిత్యాలు లాంటివి సీజనల్ ఫీచర్లు అవుతాయి.

**ఉ) ప్రిసీడ్లు (Precedes):**

ఇలాంటి ఫీచర్లు సర్వసాధారణంగా ముఖ్యమైన వ్యక్తుల, రాజకీయ నాయకుల, సినిమా యాక్టర్ల, ఆటగాళ్ళ లాంటి వ్యక్తులకు సంబంధించిన విదేశీ పర్యటనలు లాంటి అంశాలకు సంబంధించిన ముందుగా తెలుపబడేవిగా ఉంటాయి.

ఒకదేశం నుంచి మరో దేశానికి ఆయా దేశాల రాష్ట్రాల అధ్యక్షులు, ప్రధాన మంత్రులు, ముఖ్యమంత్రులు ఇతర మంత్రులు పర్యటించడానికి లేదా సందర్శించడానికి సంబంధించిన అంశాలకు వాళ్ళ పర్యటనల రోజుల కంటే ముందుగానే తెలియ జేసేవిగా ఉంటాయి. వాళ్ళు అక్కడ ఎవరెవర్ని కలుసుకొంటారు ఏయే అంశాల్ని ప్రధానంగా చర్చిస్తారు. ఏయే ప్రదేశాల్ని సందర్శిస్తారు లాంటి వివరాలను ఇవి తెలిపేవిగా ఉంటాయి.

### 5.3.3. మంచి ఫీచర్ రచయిత లక్షణాలు (Qualities of a good feature writer):

మంచి రచయిత నుంచి, మంచి రిపోర్టర్ నుంచి మంచి రచన వచ్చినట్లుగానే, మంచి రిపోర్ట్ వచ్చినట్లుగానే, మంచి ఫీచర్ రచయిత నుంచి మంచి ఫీచర్ వస్తుంది. మంచి రచయితకు, మంచి రిపోర్టర్ కు ఉండాల్సిన మంచి లక్షణాల్లాగే మంచి ఫీచర్ రచయితకు కూడా కొన్ని మంచి లక్షణాలు ఉండాలి. మంచి ఫీచర్ రచయితకు ఉండాల్సిన ప్రత్యేకమైన లక్షణాలుగా –

1. మంచి భాషా పరిజ్ఞానాన్ని, బాగా వ్రాసే అలవాట్లను కలిగి ఉండడం.
2. వివిధ విషయాల పరిజ్ఞానాన్ని, వివిధ విషయాల లోతుల్లోకి వెళ్ళి పరిశీలించగలిగే సామర్థ్యాన్ని ఓరను నేర్పును కలిగి ఉండడం.
3. సేకరించిన వివిధ విషయాలను పొందికతో పాఠకాల ఆసక్తిని దృష్టిలో ఉంచుకొని మంచి ఫీచర్లు రచించగలిగే పాటవాన్ని కలిగి ఉండడం.
4. నీతి నిజాయితీలను కలిగి ఉండడం.
5. పరిశ్రమించే గుణాల్ని కలిగి ఉండడం.
6. భావుకతని, కల్పనా సామర్థ్యాన్ని విశేషంగా కలిగి ఉండడం. ఇలాంటివే ఇంకా ఎన్నో గుణగణాల్ని ప్రతిభా పాటవాల్ని మంచి ఫీచర్ రచయిత కలిగి ఉండాలి.

### 5.3.4. ఫీచర్లను ప్రణాళికీకరించడం (Planning of features):

ఫీచర్లను ప్రణాళికీకరించడానికి ఈ క్రింది అంశాలు ప్రధానమైనవిగా ఉంటాయి. ఫీచర్లు వార్తల్లాగే వివిధ విషయాలను తెలిపేవిగా ఉంటున్నప్పటికీ ఇవి వార్తలకంటే భిన్నమైనవిగా ఉండటం మూలంగా ఇవి ప్రత్యేకమైన ట్రీట్మెంట్‌ను కోరుకొనేవిగా ఉంటాయి. ఫీచర్ రచయిత నుంచి మంచి శ్రద్ధాసక్తుల్ని, రచనా పాటవాన్ని ఇవి కోరుకొనేవిగా ఉంటాయి. మంచి ఫీచర్ల రూపకల్పనకు మంచి ఆకరాలు, మంచి భావుకత, మంచి శైలి అత్యంత ప్రాధాన్యం వహించేవిగా ఉంటాయి. వీటిని గురించి ఇక్కడ మనం కొంత వివరంగా తెలుసుకొందాం.

#### అ) ఆకరాలు (Sources):

వార్తలకు ఆకరాలైనవన్నీ ఫీచర్లకు కూడా ఆకరాలు అవుతూ ఉంటాయి. వార్తా విషయాలు మానవుల చుట్టూ ఆయా పరిసరాల్లో, ఆయా ప్రదేశాల్లో ఉంటాయి. కాబట్టి ఇవన్నీ ఫీచర్లకు ఆకరాలు అవుతూ ఉంటాయి. కొన్ని సందర్భాల్లో వ్యక్తుల, ప్రదేశాలు, పరిసరాలు కంటే పుస్తకాలు, గ్రంథాలయాలు, జీవిత చరిత్రలు, యాత్రా చరిత్రలు లాంటివి ఫీచర్లకు ఆకరాలవుతూ ఉంటాయి. శాస్త్ర, సాంకేతిక, సాహిత్య, సాంఘిక, ఆర్థిక, రాజకీయ విషయాలతో పాటు భూగోళం, ఖగోళం లాంటి వాటికి సంబంధించిన అనేక విషయాలు ఫీచర్లకు ఆకరాలవుతూ ఉంటాయి. కొన్ని సందర్భాల్లో కాలాలకు సంబంధించిన వివిధ అంశాలు ఉదాహరణకు వేసవికాలం, చెప్పులు, గొడుగు చలికాలం ఉన్ని దుస్తులు, గొడుగు, శరీర సౌందర్యం, బట్టతల,

బట్టతల మీద వెంట్రుకలు మొలిపించుకోవడం స్త్రీ అలంకరణలు వివిధ రకాలైన పండ్ల జ్యూస్‌లు, ఐస్‌క్రీమ్‌లు, సలాడ్లు లాంటి వివిధ మానవ జీవిత సంబంధమైన విషయాలు ఫీచర్లకు ఆకరాలవుతూ ఉంటాయి. అందువల్ల వివిధ విషయాలపై ఫీచర్లను వ్రాయడానికి అవకాశం ఉంటుంది. మానవ సంబంధమైన ఏ విషయమైనా సరే ఫీచర్లకు ఇతివృత్తం అవుతుంది. అందువల్ల ఈవిశ్వంలో ఉండే సమస్త విషయాలు ఫీచర్లకు ఆకరాలవుతూ ఉంటాయి.

**ఆ) భావాలు (Ideas):**

ఏ రచనకైనా మంచి భావుకత అవసరం. ఫీచర్ల విషయంలో మరీ ప్రత్యేకమైన భావుకత, కల్పనా శక్తి చాలా అవసరమైనవిగా ఉంటాయి. మంచి భావుకత, కల్పనా శక్తి ఉన్న రచయిత మంచి మంచి భావాల్ని, మంచి మంచి కల్పనల్ని చేయగలుగుతాడు. ఫీచర్ రచనకు ఒక విషయానికి సంబంధించి అనేక భావాలుండాల్సిన అవసరమెంతైనా ఉంది. ఈ భావాల్ని ఆధారం చేసుకొనే మంచి ఫీచర్ వ్రాయబడింది. కొన్ని ప్రత్యేక సందర్భాలలో విషయాని కంటే విషయాని కంటే విషయానికి సంబంధించిన భావజాలానికే పీచర్లలో ఎక్కువ ప్రాముఖ్యం ఉంటుంది. మంచి కల్పనా పరమైన భావుకత లేదా భావజాలం మంచి ఫీచర్ని వ్రాయడానికి బాగా ఉపకరిస్తుంది. కాబట్టి ఫీచర్ రచనకు దార్శనిక దృక్పథం, భావజాలం చాలా అవసరమైనవిగా ఉంటాయి.

**ఇ) శైలి (Ideas):**

కవిత్వంలోనూ, కథల్లో, నవలల్లోనూ వాటి సఫలీకృతం కోసం మంచి శైలి అవసరమైనట్లే ఫీచర్లను వ్రాయడానికి కూడా మంచి శైలి అవసరమైందిగా ఉంటుంది. అందమైన ఆకర్షణీయమైన పదజాలం, స్పష్టత, సరళత, మంచి పలుకుబళ్ళు, మంచి జాతీయాలు, మంచి నానుళ్ళు, మంచి సామెతలు, మంచి పొడుపు కథలు లాంటివి ఫీచర్లకు శోభనిచ్చేవిగా ఉంటాయి. వీటితో పాటు వివరణ, విశ్లేషణ, వ్యాఖ్యానం, ఆఖ్యానం, వర్ణన లాంటి వివిధ వచన రచనా శైలులు ఫీచర్లకు చాలా అవసరమైనవిగా ఉంటాయి. సరళత, స్పష్టత, వివరణ, వర్ణనాత్మకత అనేవి మంచి పీచర్లను వ్రాయడానికి ఎక్కువగా ఉపయోగపడేవిగా ఉంటాయి.

పై మూడు అంశాలను దృష్టిలో ఉంచుకొని మంచి ఫీచర్ రచయిత మంచి ఫీచర్ వ్రాయడానికి ప్రణాళికను సిద్ధం చేసుకోవచ్చు. వీటికి తోడు ఫీచర్ను ఆకర్షణీయంగా ఉండేవి ఛాయా చిత్రాలు (ఫోటోలు) ఫీచర్‌కు సంబంధించిన మంచి ఛాయచిత్రాలుంటే మంచి ఫీచర్ని కల్పన చెయ్యడానికి అవకాశం ఎక్కువగా ఉంటుంది.

వీటికి తోడుగా కార్టూన్లు, గ్రాపులు, చార్టులు, పట్టికలు లాంటివి ఫీచర్లను పాఠకులు అవగాహన చేసుకొనే శక్తిని బాగా అధికం చేసేవిగా ఉంటాయి. ఫీచర్లకు మంచి శీర్షికల్ని అందంగా ఆకర్షణీయంగా ఉంచడం కూడా చాలా అవసరమైన అంశాలుగా ఉంటాయి. మంచి శీర్షికలు ఉంచబడిన పాఠకులను బాగా ఆకట్టుకోగలుగుతాయి. కాబట్టి మంచి ఫీచర్ రచయిత మనం ఇదివరకే పేర్కొన్న వివిధ విషయాలను కలిగి ఉండి వాటికి సంబంధించిన మంచి ప్రణాళికల్ని సిద్ధం చేసుకొని సందర్భానుసారంగా, ఆయా సమయానుకూలంగా అవసరమైన మంచి ఫీచర్లను రూపొందించి పాఠకులకు అందించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

**5.3.5. చిన్న పిల్లలకు, స్త్రీలకు ప్రత్యేకమైన ఫీచర్లు (Special features for children and women):**

చిన్న పిల్లలు, స్త్రీల వంటి ప్రత్యేకమైన వారికోసం ఫీచర్లు వ్రాయడం అనేది కొంచెం కష్టమైన పనే. కానీ కొన్ని

అంశాలను దృష్టిలో ఉంచుకొని వీళ్ళ కోసం ఫీచర్లు వ్రాయడం అనేది కొంచెం కష్టమైన పనే. కానీ కొన్ని అంశాలను దృష్టిలో ఉంచుకొని వీళ్ళ కోసం ప్రత్యేకమైన ఫీచర్లను వ్రాయడం కొంత సుళువైన విషయంగా కొంత సుఖతరమైన విషయంగా కనిపిస్తుంది. చిన్న పిల్లల కోసం వ్రాయడం అనేది సుళువైన పనేం కాదు. అందునా ఫీచర్లను వ్రాయడం. ఎందుకంటే చిన్న పిల్లల స్థాయికి వెళ్ళి వాళ్ళ పదజాలంతో వాళ్ళకు నచ్చే విషయాలపైన, సరళమైన, స్పష్టమైన భాషలో ఏ రచయిత అయినా సరే రచన చెయ్యాల్సిన అవసరం ఉంటుంది. చిన్న పిల్లల మనస్తత్వాన్ని వాళ్ల అభిరుచుల్ని, అభీష్టాన్ని దృష్టిలో ఉంచుకొని చిన్న పిల్లల ఫీచర్లను వ్రాయాల్సిన అవసరమూ ఉంటుంది. అందువల్ల చిన్న పిల్లలకు ఫీచర్లను వ్రాసే రచయితలు చాలా అరుదుగా ఉంటారు. వీటికి ఒక ప్రత్యేకమైన ఆలోచనా విధానం, ప్రత్యేకమైన క్రమశిక్షణ చాలా అవసరమైనవిగా ఉంటాయి.

చిన్న పిల్లలకు ప్రత్యేక ఫీచర్లకు వ్రాసే రచయితలు చాలా జాగ్రత్తగా ఎలాంటి అనుమానాల్ని రేకెత్తించని విధంగా ఫీచర్లను వ్రాయాలి. అవి వాళ్ళతో ప్రశ్నల్ని రేకెత్తించకుండా ఉండేవిగా ఉండాలి. ఒకవేళ అవి అనుమానాల్ని, ప్రశ్నల్ని రేకెత్తించినా వాటికి సమాధానాలు చెప్పేవిగా చిన్న పిల్లల ఫీచర్లు ఉండాలి. ఎందుకంటే చిన్న పిల్లల మనసులు సుకుమారమైనవిగా తేటతెల్లమైనవిగా ఉంటాయి, వాళ్ళ ఆలోచనల్లో ఎన్నో ప్రశ్నలుంటాయి. ఏ అభిప్రాయమైన సరే, వాళ్ల మనసుల్లో పడిందంటే అది ఒక పట్టాన చెరిగి పోదు. అందుకని చిన్న పిల్లలకు ఫీచర్లను వ్రాసే విషయంలో రచయితలు ఎంతో జాగ్రత్త పడుతూ ఉండాలి. చిన్న పిల్లలకు వ్రాయబడే ఫీచర్లలో కథనాత్మకత లేదా స్టోరీ అప్పీలు ఎక్కువగా ఉండడం మంచిది. ఎందుకంటే ఏ విషయాలనైనా సరే చిన్న పిల్లలకు కథా రూపంలో చెబితే చాలా ఆసక్తితో తీసుకొంటారు. లేదా గ్రహిస్తారు. అద్భుతాలు, సాహసాలు, నీతినిజాయితీలు, ధర్మాలు, సాంప్రదాయాలు లాంటి విషయాలను చిన్న పిల్లలకు కథనాత్మక రీతిలో మంచి కథల రూపంలో ఉండే పీచర్ల ద్వారా మనం అందించవచ్చు. జంతువులకు, బొమ్మలకు కార్టూన్లకు సంబంధించిన కథా రూపంలో కూడా చిన్న పిల్లల ఫీచర్లను అందించవచ్చు.

స్త్రీల కోసం ఫీచర్లను వ్రాయడం కూడా కొంత ప్రత్యేక శ్రద్ధాసక్తుల్ని కోరుకొనేదిగా ఉంటుంది. స్త్రీల మనస్తత్వాలు, స్త్రీల అలవాట్లు, స్త్రీల అభిరుచులు, స్త్రీల ప్రాముఖ్యాలు, స్త్రీల బరువు బాధ్యతలు లాంటి అంశాలు ప్రత్యేకమైన అంశాలుగా ఉంటాయి, స్త్రీల అంశాల్ని ఎక్కువ కలిగి ఉంటే స్త్రీల కోసం ప్రత్యేక శీర్షికలు, ప్రత్యేక పత్రికలు ప్రత్యేక పాఠకత్వాన్ని కలిగి ఉంటాయి. వీళ్ళకు అలంకరణలు, అందం, ఆకర్షణ, గృహాలంకరణ, వంటవార్పు మాటామంతి, ఆరోగ్య సమస్యలు, బరువు పెరగడాలు తగ్గడాలు లాంటి అంశాలు ముఖ్యమైనవిగా ఉంటాయి అందువల్ల స్త్రీల కోసం ప్రత్యేకంగా వ్రాయబడే ఫీచర్లు ఎక్కువగా ఇలాంటి అంశాలకు ఎక్కువ ప్రాధాన్యాన్నిచ్చేవిగా ఉంటాయి. స్త్రీలు సాధించి వ్యక్తిగత అంశాలు కూడా వీటితో పాటే ప్రాధాన్యాన్ని సంతరించుకొన్నవిగా ఉంటాయి. స్త్రీల కోసం వ్రాస్ ఫీచర్లలో సుఖంగా సాగిపోయే రచనా రీతి చాలా అవసరమైనందిగా ఉంటుంది. దానికి తోడు కొంత ముచ్చట్లు (గాసిప్స్) ఎప్పుడు కోరబడేవిగా ఉంటాయి. ఇవి ఉటుసు -పోకతనాన్ని, కాలక్షేపాన్ని కలిగించేవిగా ఉంటాయి. స్త్రీలు ఎక్కువగా ఇలాంటి అంశాలపైన్నే ఎక్కువ మక్కువని చూపే వాళ్ళుగా ఉంటారు. చాలా జాగ్రత్తతో కూడిన రచనా శైలి ఫీచర్లలో ఉంటే స్త్రీలు ఎక్కువ ఇష్టపడే వాళ్ళుగా, ఆకర్షింపబడే వాళ్ళుగా ఉంటారు. అందువల్ల స్త్రీల కోసం వ్రాయబడే ప్రత్యేక ఫీచర్లు రచనా రీతి విషయంలో లేదా శైలి విషయంలో కొంత ప్రాధాన్యతను ఇచ్చేవిగా ఉంటాయి.

## 5.4. ఇంటర్వ్యూలు:

వార్తల్ని, ఫీచర్లని పత్రికల కోసం సేకరించడానికి వివిధ రకాలైన పద్ధతులున్నాయి. ఆయా సన్నివేశాలు, సంఘటనలు

జరిగిన ప్రాంతాలకు విలేఖరి నేరుగా వెళ్ళి ప్రత్యేకంగా అక్కడ ఉన్న వ్యక్తులు నుంచి, అధికారుల నుంచి సమాచారాల్ని సేకరించుకోవడం ఒక పద్ధతి లేదా ప్రెస్ కాన్ఫరెన్సులను నిర్వహించడం ద్వారా కూడా విలేఖరులు తమ తమ పత్రికలను, వార్తా సంస్థలకు కావాల్సిన సమాచారాలను సేకరించుకోవచ్చు. టెలిఫోన్ ద్వారా కూడా వార్తల్ని, ఫీచర్లని వాటికి సంబంధించిన వివిధ విషయాల్ని సేకరించుకోవచ్చు. అంతేకాదు ఇంటర్వ్యూలను నిర్వహించుకోవడం ద్వారా కూడా విలేఖరులు పత్రికలను, రేడియోలకి, టెలివిజన్లకి, వార్తాసంస్థలకి, కావాల్సిన సమాచారాలను సేకరించుకోవచ్చు. ఇంతే కాదు. సెమినార్‌లను, కాన్ఫరెన్‌లను, సింపోజియమ్‌ను నిర్వహించడం ద్వారా కూడా విషయాల్ని విలేఖరులు సేకరించుకోవచ్చు. విలేఖరి ఆయా సన్నివేశ, సంఘటనా స్థలాలను దర్శించి ప్రత్యక్షంగా స్వయంగా సమాచారాలను సేకరించుకొనే పద్ధతే ఎక్కువగా ఉపయోగంలో ఉంది. దీని తరువాత సమాచారాల సేకరణలో విరివిగా వ్యాప్తిలో ఉన్న అంశమే ఇంటర్వ్యూలను నిర్వహించడం.

ప్రెస్ కాన్ఫరెన్సులను, ఇంటర్వ్యూలను నిర్వహించడం సెమినార్‌లను, కాన్ఫరెన్సులను, సింపోజియమ్స్‌ని నిర్వహించడం కంటే సులువైన పని. తక్కువ ఖర్చుతో కూడుకున్న పని. అందువల్ల విలేఖరులు ఎక్కువగా ప్రెస్ కాన్ఫరెన్సుల్ని నిర్వహించడం ద్వారా కానీ ఇంటర్వ్యూలను నిర్వహించడం ద్వారా కానీ సమాచారాల్ని సేకరిస్తూ ఉంటారు. ఇంటర్వ్యూలను ఎక్కువగా నిర్వహిస్తూ సమాచారాలను సేకరిస్తూ ఉంటారు.

ప్రెస్ కాన్ఫరెన్సుల్ని విలేఖరులు అరుదుగా నిర్వహిస్తూ ఉంటారు. ఎందుకంటే వీటిని ఎక్కువగా సమాచారాల్ని, పత్రికలకు, ఇతర ఎలక్ట్రానిక్ మీడియా అందించాలనుకొన్న మంత్రులు, ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలు, ఇతర వ్యక్తులు నిర్వహిస్తూ ఉంటారు. వార్తల కోసం ఫీచర్లకోసం విలేఖరులు ఎక్కువగా నిర్వహించేవి ఇంటర్వ్యూలే. ఇంటర్వ్యూలను (Interviews) తెలుగులో భేటీలని అంటారు. ఇంటర్వ్యూలలో ఇంటర్వ్యూ చేసే వ్యక్తి ఇంటర్వ్యూ చేయబడే వ్యక్తి లేదా వ్యక్తులు ప్రధానమైన వాళ్ళుగా ఉంటారు. ఇంటర్వ్యూ చేసే వ్యక్తి సర్వసాధారణంగా విలేకరే అయి ఉంటాడు. ఇంటర్వ్యూ చేయబడే వ్యక్తి ప్రముఖమైన వ్యక్తిగా లేదా వ్యక్తులుగా ఉంటారు. వార్తల కోసం, ఫీచర్ల కోసం వివిధ రకాలైన వ్యక్తుల్ని ఇంటర్వ్యూ చేయడం అనేది ఒక మంచి కళగా అభివృద్ధి చెందింది. అందువల్ల ఇంటర్వ్యూలను నిర్వహించే విలేకరులు ఇంటర్వ్యూలను గూర్చి బాగా తెలుసుకొని ఉండాలి. అలాంటప్పుడే విలేఖరులు వార్తలకు ఫీచర్లకు అవసరమైన విషయాలు నుంచి ప్రభుత్వ, ప్రైవేటు సంస్థల నుంచి సేకరించుకోగలుగుతారు. వివిధ వ్యక్తుల నుంచి వివిధ విషయాలను రాబట్టేందుకు ఉపయోగించే కాపీ ప్రక్రియలలో ఇంటర్వ్యూ ఒకటి, Interview అంటే Oxford Dictionary లో Oal Examination of an applicant అనీ, Conversation with a reporter, for a broadcast or publication అనీ పేర్కొనబడింది. అంటే ఒక అభ్యర్థిని నోటి ప్రశ్నల ద్వారా పరీక్షించడం ఇంటర్వ్యూ అనీ, ఒక ప్రసారం కోసం ప్రచురణ కోసం విలేకరి తోటి సంభాషణ జరపడం ఇంటర్వ్యూ అని పేర్కొనబడింది. ఇందులో మొదటిది ఉద్యోగాల కోసం వెళ్ళే వాళ్ళను ఆయా అధికారులు నోటి ప్రశ్నల ద్వారా పరీక్షించడం మనం సర్వసాధారణంగా చూస్తూ ఉన్న విషయం. దీని కంటే భిన్నంగా వార్తల కోసం, ఫీచర్లకోసం వివిధ రకాలైన వ్యక్తుల్ని నేరుగా కలిసి వివిధ రకాలైన ప్రశ్నల ద్వారా సమాచారాలను సేకరించే పద్ధతిని మనం అరుదుగా చూస్తూ ఉంటాం. ఎందుకంటే ఈ కోవకు చెందిన ఇంటర్వ్యూలు ఏకాంతంలో నిర్వహించబడేవిగా ఉంటాయి.

**5.4.0. ఇంటర్వ్యూలు-రకాలు:**

సాధారణంగా నిర్వహించే ఇంటర్వ్యూలు వివిధ రకాలైనవిగా ఉంటాయి. విలేకరి ఇంటర్వ్యూలను నిర్వహించేందుకు వివిధ రకాలైన ఇంటర్వ్యూలను బాగా తెలిసినవాడుగా ఉండాలి. మనకు అందుబాటులో ఉన్న వివిధ రకాలైన ఇంటర్వ్యూల్లో

నిర్మాణాత్మకమైన ఇంటర్వ్యూ, నిర్మాణాత్మకం కానీ ఇంటర్వ్యూ, వైయక్తిక ఇంటర్వ్యూ, సామూహిక ఇంటర్వ్యూ, కేంద్రీకృత ఇంటర్వ్యూ, కేంద్రీకృతం కానీ ఇంటర్వ్యూ, స్పాట్ ఇంటర్వ్యూ, పునరావృత ఇంటర్వ్యూ, వాస్తవాలు లేదా వార్త ఇంటర్వ్యూ, అభిప్రాయాలు ఇంటర్వ్యూ, చర్చా ఇంటర్వ్యూ లాంటి ఇంటర్వ్యూలు పేర్కొనదగినవిగా ఉంటున్నాయి. వీటిని గురించి కొంత వివరంగా ఇక్కడ మనం తెలుసుకొందాం.

**అ) నిర్మాణాత్మకమైన ఇంటర్వ్యూ:**

ఇది ఇంటర్వ్యూ నిర్వహణకు ముందే ప్రణాళికా బద్ధమైన ఇంటర్వ్యూగా ఉంటుంది. వివిధ రకాలైన విషయాల కోసం వివిధ రకాలైన వ్యక్తుల్ని విలేకరులు ఇంటర్వ్యూలు నిర్వహించి సమాచారాలను సేకరించుకొంటూ ఉంటారు. దీని కోసం ఎవరినీ ఇంటర్వ్యూ చేయాలి. ఎప్పుడు ఇంటర్వ్యూ చేయాలి, ఎక్కడ ఇంటర్వ్యూ చేయాలి, ఎలా ఇంటర్వ్యూ చేయాలనే అంశాలను బాగా ఆలోచించి నిర్ణయం చేసుకొని ఆ ప్రకారం ఇంటర్వ్యూ చేయడానికి అవసరమైన సాధన సంపత్తిని సిద్ధం చేసుకొని ఇంటర్వ్యూ నిర్వహించే పద్ధతినే నిర్మాణాత్మకమైన ఇంటర్వ్యూ అని వ్యవహరించబడుతూ వుంది. ఇందులో ఇంటర్వ్యూ చేయాల్సిన వ్యక్తి లేదా వ్యక్తుల నుంచి ఎలాంటి సమాచారాలను రాబట్టాలో ముందే ఊహించుకొని దానికి తగిన ప్రశ్నలను కూడా విలేకరులు పొందించుకోవాలి. ఆ తరువాత ఆ ప్రశ్నల్ని తను ఇంటర్వ్యూ చేయబోయే సమాచారాన్ని ఇంటర్వ్యూ చేయాలను కొన్న వ్యక్తి లేదా వ్యక్తులకి ముందుగానే ఆ విషయాన్ని తెలియజేయాలి.

ముందు ఒక పద్ధతి ప్రకారం రూపొందించుకున్న ప్రశ్నలకే ఇంటర్వ్యూలో ఇంటర్వ్యూ చేసి వ్యక్తిని అడగాలి. అతడు ఆ ప్రశ్నలకు సమాధానం చెప్పే సందర్భంలో ఏవైనా ఇబ్బందుల్ని ఎదుర్కొంటే వాటిని పరిష్కరించాలి. ఇలా ముందుగానే ఒక ప్రణాళికను వేసుకొని దాని ప్రకారమే ఇంటర్వ్యూని నిర్వహించే పద్ధతినే నిర్మాణాత్మకమైన ఇంటర్వ్యూ లేదా ప్రణాళికా బద్ధమైన ఇంటర్వ్యూ అని వ్యవహరింపబడుతూ ఉంది.

**ఆ) నిర్మాణాత్మకం కాని ఇంటర్వ్యూ:**

ఇది మనం పైన చర్చించిన ఇంటర్వ్యూ కంటే భిన్నమైన ఇంటర్వ్యూ ఈ కోవకు చెందిన ఇంటర్వ్యూలో ఇంటర్వ్యూ చేయబడుతున్న వ్యక్తి నుంచి విలేకరులకు కావాల్సిన సమాచారాలను అప్పటికప్పుడు వివిధ ప్రశ్నల్ని వేయడం ద్వారా సమాచారాలను సేకరించే పద్ధతి ఉంటుంది. ఇంటర్వ్యూ నిర్వహణలో విలేకరులకు ఈ విధానంలో కొంత స్వేచ్ఛ వుంటుంది. ఆయా సందర్భాలను, సమయాలను బట్టి ఇంటర్వ్యూ చేయబడుతున్న వ్యక్తి చెబుతున్న జవాబుల్ని బట్టి వివిధ ప్రశ్నల్ని అప్పటికప్పుడే వేసే వీలు ఈ రకమైన ఇంటర్వ్యూలో వుంటుంది. ఇంటర్వ్యూ చేయబడుతున్న వ్యక్తి అంతరంగిక విషయాలను కూడా సేకరించుకోవడానికి ఇందులో వీలుంది. ఎందుకంటే ఇది ఆత్మీయమైన ఇంటర్వ్యూగా ఉంటుంది. యాంత్రికమైన ఇంటర్వ్యూగా ఇంది ఉండదు. ఈ కోవకు చెందిన ఇంటర్వ్యూలో ఈ ఎలాంటి నిబంధనలు, కమిట్మెంట్లు, కట్టుబాట్లు ఉండవు. ఇది సంభాషణాత్మకంగా జరిగే ఇంటర్వ్యూగా ఉంటుంది.

**ఇ) వైయక్తిక ఇంటర్వ్యూ:**

ఒక వ్యక్తితో మాత్రమే జరిగే ఇంటర్వ్యూగా ఈ కోవకు చెందిన ఇంటర్వ్యూ ఉంటుంది. ఈ పద్ధతిలో తాను సేకరించుకోవాల్సిన విషయాలను సంబంధించి ఒక్కో వ్యక్తినే ప్రత్యేకంగా కలుసుకొంటూ తనకు కావాల్సిన విషయాలకు సంబంధించి ఒక్కో వ్యక్తిన ప్రత్యేకంగా కలుసుకొంటూ తనకు కావాల్సిన సమాచారాలను విలేకరులు సేకరించేవాళ్ళుగా

ఉంటారు. సాహిత్య, వైజ్ఞానిక, రాజకీయ లాంటి అంశాల సేకరణలో ఇలాంటి ఇంటర్వ్యూ బాగా ఉపకరించేదిగా ఉంటుంది. ఇంతే కాకుండా స్వయం అభివృద్ధిని సాధించిన వ్యక్తుల నుంచి సమాచారాలను రాబట్టేందుకు ఈ కోవకు చెందిన ఇంటర్వ్యూ బాగా ఉపకరించేదిగా ఉంటుంది. సినిమా స్టార్స్‌ను, ఆటగాళ్ళని, లాటరీ టిక్కెట్లలో ఎక్కువ డబ్బు సంపాదించిన వాళ్ళని, ఏదో ఒక విషయంలో ఘనవిజయం సాధించిన వ్యక్తుల్ని, రాజకీయ ప్రముఖుల్ని ఇంటర్వ్యూలు చేసి సమాచారాల్ని సేకరించడం సర్వసాధారణంగా విలేకరులు ఎక్కువగా నిర్వహించే ఇంటర్వ్యూగా ఇది వుంటుంది. ఈ ఇంటర్వ్యూలో భౌతికమైన క్రియాశీలకమైన ప్రవర్తనలు ప్రాముఖ్యాన్ని కలిగివుంటాయి. ఒక వ్యక్తి వ్యక్తిత్వాన్ని తెలుసుకొని చెప్పే ఇంటర్వ్యూలు ఇవి ఉండడం మూలంగా వీటిని వ్యక్తిత్వం ఇంటర్వ్యూలుగా కూడా (Personality Interviews) వీటిని పేర్కొంటారు.

**ఈ) సామూహిక ఇంటర్వ్యూలు:**

ఏవైనా సమాచారాలను ఒక వ్యక్తి నుంచి కాకుండా కొంత మంది వ్యక్తుల నుంచి ఇంటర్వ్యూ ద్వారా సేకరించడాన్ని సామూహిక ఇంటర్వ్యూలు అని వ్యవహరిస్తారు. ఇలాంటి ఇంటర్వ్యూల్లో సమాచారాన్ని సంఘటనతో నేరుగా సంబంధం ఉన్న వ్యక్తుల నుంచి, సంఘటనతో నేరుగా సంబంధం లేని వ్యక్తుల నుంచి కూడా సేకరించడం జరుగుతూ ఉంటుంది. ఇలాంటి ఇంటర్వ్యూలు సర్వసాధారణంగా సామాజిక సమస్యల్ని విడివిడిగా కాకుండా వాళ్ళను సామూహికంగానే కలుసుకొని వివిధ రకాలైన ప్రశ్నల ద్వారా సమాచారాన్ని సేకరించడం ఈ కోవకు చెందిన ఇంటర్వ్యూగా ఉంటుంది. ఇంటర్వ్యూ చేయబడుతున్న వ్యక్తుల సమాధానాల్లో తమకు అవసరమైన విషయాలను మాత్రమే విలేకరులు స్వీకరించి వాటిని ఆధారం చేసుకొని ఇంటర్వ్యూలను రూపొందించడం ఇందులో ఉంటుంది..

**ఉ) కేంద్రీకృత ఇంటర్వ్యూ:**

ఈ కోవకు చెందిన ఇంటర్వ్యూ ఒక ప్రత్యేకమైన అంశాన్ని గురించి కేంద్రీకరించబడిందిగా లేదా ఫోకస్ చేయబడిందిగా ఉంటుంది. సర్వసాధారణంగా ఇది ఒక అంశానికి సంబంధించి వ్యక్తుల అనుభవాలను, అభిప్రాయాలను సేకరించి ప్రచురించేదిగా ఉంటుంది. ఉదాహరణకు కొత్తగా రిలీజ్ అయిన ఒక సినిమాపై ప్రేక్షకుల అభిప్రాయాలను సేకరించడం లేదా ఒక ప్రత్యేక రేడియో లేదా టెలివిజన్ కార్యక్రమాలపై శ్రోతల ప్రేక్షకుల అభిప్రాయాలను సేకరించడం కోసం ఇలాంటి ఇంటర్వ్యూలు నిర్వహించబడేవిగా ఉంటాయి. ఈ కోవకు చెందిన ఇంటర్వ్యూలో ప్రత్యేకించి ఒక అంశానికి సంబంధించిన ప్రశ్నలు ఆ అంశాన్ని గూర్చిన సమాచారాలను రాబట్టిందుకు మాత్రమే ఉద్దేశితమైనవిగా ఉంటాయి. ఇతర విషయాలను కేంద్రీకరించేవిగా ఇవి ఉండవు.

**ఊ) కేంద్రీకృతం కాని ఇంటర్వ్యూ:**

ఇది కేంద్రీకృత ఇంటర్వ్యూ కంటే భిన్నమైంది. ఇది ఒక సంఘటనకు లేదా సన్నివేశానికి సంబంధించి అన్ని కోణాలను సృష్టించేదిగా వుంటుంది. ఇది ముఖ్యంగా ఏక్సిడెంట్లకు, ప్రకృతి వైపరీత్యాలకు, నేరఘట్టాలకు, కుంభకోణాలు వంటి వాటికి బాగా ఉపకరించేదిగా ఉంటుంది. ఇందులో ఒక ప్రత్యేక విషయంపైన కాకుండా ఆ విషయానికి సంబంధించిన అన్ని "అంశాలపైన దృష్టి సారించబడేదిగా ఉంటుంది. ఒక ప్రమాదానికి లేదా తుఫాను సంభవించినపుడు దాని పర్యవసాలు వివిధ విషయాల్ని స్పృశించేవిగా ఉంటాయి. కాబట్టి ఈ కోవకు చెందిన కోణాలను బట్టి ఇంటర్వ్యూలోని ప్రశ్నలు ప్రమాదానికి లేదా తుఫాను తాకి సంబంధించిన అన్ని రూపొందించి అడగబడేవిగా ఉంటాయి.

**ఋ) స్పాట్ ఇంటర్వ్యూ:**

కొన్ని ఇంటర్వ్యూలు ముందుగా నిర్ణయించుకొన్న సమయం, స్థలం వంటి విషయాల్లో మినహా యింపుల్ని కోరుకొన్నవిగా ఉంటాయి. ఇలాంటివి హఠాత్సంఘటనలకు సంబంధించినవిగా ఉంటాయి. ఒక ప్రమాదం సంభవించినపుడు అక్కడికి వెళ్ళి అనుకోకుండా అక్కడి వ్యక్తులతో ఇంటర్వ్యూ నిర్వహించాల్సిన అవసరం అప్పుడప్పుడూ విలేకరులకు వస్తూ వుంటుంది. ఇలా అనుకోకుండా జరిగిన సంఘటనల తాలూకు విషయాల్ని సేకరించడానికి స్పాట్ ఇంటర్వ్యూలను నిర్వహిస్తూ ఉంటారు. సంఘటన జరిగిన స్థలంలోని ప్రత్యక్ష సాక్ష్యాల్ని, పరోక్ష సాకుల్ని ఇంటర్వ్యూ చేసి ఆ సంఘటనకు సంబంధించిన వివిధ విషయాల్ని సేకరించి ఇంటర్వ్యూలను వ్రాయడంగా ఈ కోవకు చెందిన ఇంటర్వ్యూ వుంటుంది. విలేకరులకు, వ్యవహార్తలకు ఇలాంటి సహాయం ముందుగా తెలియజేయబడిందిగా కానీ, చెప్పబడింది. కానీ, ఈ ఇంటర్వ్యూ ఉండదు. ఆయా సమయం సందర్భాలను బట్టి ఉన్నట్లుండి నిర్వహించబడేవిగా ఇవి ఉంటాయి.

**ౠ) పునరావృత్త ఇంటర్వ్యూ:**

ఒక వ్యక్తి లేదా కొంత మంది వ్యక్తుల మనోభావాలను, అభిప్రాయాల్ని, కార్యాచరణల్ని గూర్చి పాఠకులకు తెలియజేయడానికి ఈ కోవకు చెందిన ఇంటర్వ్యూలు పలుసార్లు నిర్వహించబడేవిగా ఉంటాయి. ఒక వ్యక్తి లేదా కొంతమంది వ్యక్తుల అభిప్రాయాల స్థల, కాలాన్ని బట్టి మారుతూ ఉంటాయి. కొన్ని సందర్భాల్లో ఒత్తిళ్ళను (Pressures) బట్టి కూడా మారుతూ ఉంటాయి. ఇలాంటి విషయాలను బహిర్గతం చేయడానికి ఒక వ్యక్తిని లేదా కొంతమంది వ్యక్తుల్ని ఒకటి రెండు పర్యాయాలకంటే ఎక్కువసార్లు ఇంటర్వ్యూ చేయాల్సి వుంటుంది. ఉదాహరణకు నక్సలైట్లను వాళ్ళ అభిప్రాయాలను, సిద్ధాంతాలను కార్యాచరణల్ని కూర్చిన ఇంటర్వ్యూలు చాలాసార్లు చేయబడినవిగా ఉంటాయి. ఎందుకంటే ప్రభుత్వాల్ని బట్టి, కాలాన్ని బట్టి, ఒత్తిళ్ళను బట్టి అవి మారేవిగా ఉంటాయి.

**ఎ) వాస్తవాలు లేదా వార్తల ఇంటర్వ్యూ:**

వార్తలు వాస్తవాలను వెల్లడిచేసేవిగా ఉంటాయి. కాబట్టి తాజా వార్తలకోసం నిర్వహించే ఇంటర్వ్యూలు వాస్తవాల సేకరణ కోసం నిర్వహించే ఇంటర్వ్యూలుగానే ఉంటాయి. కొత్తగా చేపట్టబోయే పనుల్ని గూర్చి లేదా పథకాల్ని గూర్చి వాస్తవాలను రాబట్టేందుకు ఈ కోవకు చెందిన ఇంటర్వ్యూలు బాగా ఉపకరించేవిగా ఉంటాయి. కొత్త ప్రాజెక్టుల్ని లేదా పాత ప్రాజెక్టుల్ని వాటి స్థితిగతుల్ని గురించిన వివరాలను తెలుసుకోవడానికి వాటిని ప్రజల ముందుంచడానికి మంత్రి మండళ్ళనో, ఒక మంత్రినో లేదా ఒక సంస్థనో వాస్తవాల కోసం ఇంటర్వ్యూలు చేయడం ఈ కోవకు చెందిన ఇంటర్వ్యూగా ఉంటుంది. ఇలాంటి ఇంటర్వ్యూలు వార్తావిషయంలో నేరుగా సంబంధం వున్న మేటి వ్యక్తుల, నిపుణుల అభిప్రాయాలను పాఠకులకు అందజేయడం కోసం నిర్వహించబడేవిగా ఉంటాయి. ఇలా సేకరించబడే సమాచారం వాస్తవాలను మాత్రమే కలిగిందిగా ఉంటుంది.

**ఏ) అభిప్రాయాలు ఇంటర్వ్యూ:**

ఒక సంఘటనకు లేదా ఒక ఇష్యూకు సంబంధించిన అభిప్రాయాలను, స్పందనలను తెలియజేయడానికి ఉపకరించే ఇంటర్వ్యూగా ఇది ఉంటుంది. బడ్జెట్లను గూర్చి, పన్ను పెంపకాలను గురించి, కొత్త పథకాలను ప్రవేశి పెట్టడాన్ని గురించి

పాత పథకాలను రద్దు చేయడాన్ని గురించి ప్రజల అభిప్రాయాలను పాఠకులకు తెలియజేయడానికి ఈ కోవకు చెందిన ఇంటర్వ్యూలు నిర్వహించబడుతూ ఉంటాయి. మానవ సమాజంలోని వివిధ వర్గాల వాళ్ళనుంచి సమాచారం సేకరించబడి పాఠకులకు అందించే ఇంటర్వ్యూలుగా ఇవి ఉంటాయి. ఇటు ప్రభుత్వాధికారుల, అటు ప్రజల అభిప్రాయాలను నివేదించేవిగా ఈ కోవకు చెందిన ఇంటర్వ్యూలు ఉంటాయి. ఇవి ఒక ప్రాంతానికి పరిమితమైనవిగా చాలా సందర్భాల్లో ఉంటాయి. ఎందుకంటే ఒక అంశానికి సంబంధించిన అన్ని ప్రాంతాల వారిని ఇంటర్వ్యూ చెయ్యడం కష్టం కాబట్టి.

**ఐ) చర్చా ఇంటర్వ్యూ:**

చర్చా ఇంటర్వ్యూలు కూడా అభిప్రాయాలు ఇంటర్వ్యూలో లాగే అభిప్రాయాల కోసం ఉద్దేశితమైనవిగా ఉంటాయి. ఇవి ఒక ప్రదేశంలో వివిధ వ్యక్తులతో నిర్వహించబడే సామూహిక ఇంటర్వ్యూలుగా ఉంటాయి. ఇందులో రిపోర్టర్ ఒక విషయంతో నేరుగా సంబంధం ఉన్న కొంతమంది వ్యక్తుల నుంచే కాకుండా, సంబంధం లేని వ్యక్తుల నుంచి కూడా అభిప్రాయాలను ఇంటర్వ్యూ ద్వారా సేకరించే విధానంగా ఇది ఉంటుంది. ఇవి సర్వసాధారణంగా చర్చల రూపంలో కొనసాగి సేకరించబడే ఇంటర్వ్యూలుగా ఉంటాయి. కొన్ని అభిప్రాయ భేదాలకు అవకాశం ఉన్న విషయాలు ఈ రకమైన ఇంటర్వ్యూలు నిర్వహించడం ద్వారా వివిధ విషయాల్ని ఇవి తెలియపరిచేవిగా ఉంటాయి. ఇలాంటి ఇంటర్వ్యూలు సభ్యుల నిపుణత్వాన్ని బట్టి కాకుండా పౌరసత్వాన్ని లేదా భాగస్వామ్యాన్ని బట్టి ప్రధానంగా నిర్వహించబడేవిగా ఉంటాయి.

ఇంటర్వ్యూల ద్వారా వివిధ సమాచారాలను సేకరించి పాఠకులకు, శ్రోతలకు ప్రేక్షకులకు అందజేసే విలేకరులు ఈ అన్ని రకాల ఇంటర్వ్యూలకు సంబంధించిన పరిజ్ఞానాన్ని బాగా కలిగి ఉండి ఏయే సందర్భంలో ఎలాంటి ఇంటర్వ్యూలను నిర్వహించాలో కూడా తెలుసుకొని ఉండి. ఇంటర్వ్యూలను నిర్వహించే శక్తి సామర్థ్యాలను కలిగి ఉండాలి. అంతేకాకుండా ఇంటర్వ్యూలను నిర్వహించడంలో జాగ్రత్తగా ప్రవర్తిస్తూ ఉండి కొన్ని మెళకువల్ని కూడా కలిగి ఉండాలి.

**5.4.1. ఇంటర్వ్యూలను నిర్వహించడంలోని మెళకువలు:**

వార్తల కోసం కానీ వార్తా ఫీచర్ల కోసం కానీ ఇంటర్వ్యూలను కొన్ని సందర్భాల్లో నిర్వహించడం అవసరమై ఉంటుంది. ఈ ఇంటర్వ్యూలను నిర్వహించడానికి విలేకరులు కొన్ని మెళకువల్ని పాటించాల్సిన అవసరం ముందుగానే సంసిద్ధం కావాల్సిన అవసరం వుంటుంది. ఇంటర్వ్యూ నిర్వహించాల్సిన విలేకరి ముందుగానే తాను ఎవరిని ఇంటర్వ్యూ చేయాలో ఏ విషయం కోసం ఇంటర్వ్యూ చేయాలో అనే విషయాన్ని నిర్ణయించుకొని ఉండాలి. ఒక అంశానికి చెందిన భిన్న వ్యక్తులు లేదా నిపుణులు ఉంటారు. వాళ్ళల్లో ఎవరిని ఇంటర్వ్యూ చేయాలో కూడా ఎంపిక చేసుకోవాలి. ఆ తరువాత తాను ఇంటర్వ్యూ చేయబోతున్న వ్యక్తిని గురించి తాను ఇంటర్వ్యూ చేయబోతున్న అంశాన్ని గురించి క్షుణ్ణంగా తెలుసుకోవాలి.

ఇంటర్వ్యూ అనేది ముఖాముఖిగా జరిగే పదునైన వ్యక్తిగత విషయం, సన్నివేశం అవడం వల్ల విలేకరులకు తాము ఇంటర్వ్యూ చేయబోయే వ్యక్తులను గురించిన మంచి అవగాహన అవసరమైందిగా ఉంటుంది. అందువల్ల విలేకరి తాను ఇంటర్వ్యూ చేయాల్సిన వ్యక్తి వయస్సు, అభిరుచులు, అలవాట్లు, ప్రవర్తనలు లాంటి విషయాలను ముందుగానే కొంతైనా తెలుసుకొని ఉండడం అవసరం. అతడికి సంబంధించిన సమాచారాలను అతని కుటుంబసభ్యులు, బంధువుల, స్నేహితుల, అతడిని గూర్చి బాగా తెలిసిన వ్యక్తుల ద్వారా తెలుసుకోవాలి.

ఇంటర్వ్యూ నిర్వహించే వ్యక్తి తాను ఏ అంశంపైన ఇంటర్వ్యూ నిర్వహించాలో అనే విషయాన్ని కూడా ముందుగానే

ఎంపిక చేసుకోవాలి. అంశం, ఇంటర్వ్యూ చేయాల్సిన వ్యక్తి నిర్ణయించబడ్డాక ఇంటర్వ్యూను ఎప్పుడు ఎక్కడ చేయాలనే విషయాన్ని కూడా ముందుగానే నిర్ణయించుకోవాలి. ఇంటర్వ్యూని వీలున్నంతవరకు చక్కని, ప్రశాంతమైన ప్రాంతంలో ఎలాంటి ధ్వని కాలుష్యాలు లేని ప్రాంతంలో నిర్వహించుకోవడం మంచిది. ఆ ప్రాంతం ఇద్దరికీ ఇంటర్వ్యూ నిర్వహించే వ్యక్తికి, ఇంటర్వ్యూ చేయబడుతున్న వ్యక్తికి అందుబాటులో ఉండేదిగా, అనుకూలంగా ఉండేదిగా ఉండాలి.

తాను ఇంటర్వ్యూ చేస్తున్న వ్యక్తికి ముందుగానే విలేకరి అంశాన్ని గురించి, స్థలాన్ని గురించి, సమయాన్ని గురించి ముందుగానే తెలియజేయాలి. ఎందుకంటే ఇంటర్వ్యూ కోసం అతడు కూడా సిద్ధపడాలి. ఇంటర్వ్యూను నిర్వహించే వ్యక్తి తాను ఇంటర్వ్యూ చేయాల్సి విషయాన్ని గూర్చి ముందుగానే మంచి అవగాహన కలిగి ఉండాలి. లేకుంటే మంచి అవగాహనను పెంపొందించడం కోసం ఆ అంశానికి సంబంధించిన వివిధ గ్రంథాలను పత్రికా కార్యాలయం నుంచి గాని, గ్రంథాలయం నుంచి గాని పొంది, వాటిని బాగా చదివి, మంచి అవగాహనను పెంపొందించుకోవాలి. ఇంటర్వ్యూలో ఆ విషయానికి సంబంధించిన ప్రశ్నలను తాను అడగాల్సినవి కూడా సంసిద్ధం చేసుకోవాలి. ఈ ప్రశ్నలను గురించి కూడా తాను ఇంటర్వ్యూ చేయబోతున్న వ్యక్తికి విలేకరి ముందుగానే తెలపడం మంచిది. ఎందుకంటే ఇంటర్వ్యూ చేయబడుతున్న వ్యక్తి వాటిని గురించి కూడా ఆలోచించి వాటికి చెప్పాల్సిన సమాధానాల విషయంలో సంసిద్ధుడై ఉంటాడు.

ఇంటర్వ్యూ చేసే వ్యక్తి ముందుగానే అర్థవంతమైన, తెలివైన ప్రశ్నల్ని ముందుగానే తయారు చేసుకోవడం వల్ల సమయం ఏ మాత్రం వృథాకాదు. ఈ ప్రశ్నలు వార్తకు సంబంధించిన అంశంతో ప్రత్యక్ష సంబంధాన్ని కలిగినవిగానే ఉండాలి. ఇంటర్వ్యూ చేసే వ్యక్తి ఇంటర్వ్యూలో తనకు తన అభిప్రాయాలకు ఎక్కువగా అవకాశం కల్పించకూడదు. ఎందుకంటే తాను చేస్తున్న ఇంటర్వ్యూ ఇంటర్వ్యూ చేయబడుతున్న వ్యక్తి కోసం మాత్రమే ఉద్దేశితమైంది. కాబట్టి తన వ్యక్తిత్వాన్ని ఇంటర్వ్యూ చేయబడుతున్న వ్యక్తిపై ఏమాత్రం పడకుండా జాగ్రత్తపడాలి.

ఇంటర్వ్యూ సమయంలో ఇంటర్వ్యూ చేయబడుతున్న వ్యక్తి ఏవైనా పొరబాట్లను చేస్తున్నపుడు మాత్రం కొంత చొరవ తీసుకొని సునాయాసంగా వాటిని సవరించడానికి మాత్రం విధిగా ప్రయత్నం చేసి సవరించాలి. అంతేకాదు ఏవైనా విషయాలను జ్ఞప్తికి తెచ్చుకోవడంలోనూ, సరైన జ్ఞాపకం లేక తప్పు జ్ఞాపకాలను కలిగి వున్నప్పుడు విషయాన్ని స్పష్టంగా చెప్పడంలో ఇబ్బందుల్ని పడుతున్నప్పుడు కూడా ఇంటర్వ్యూ చేయబడుతున్న వ్యక్తిని వాటి నుంచి బయటపడేలా చేయాలి.

ఇంటర్వ్యూ ముఖ్య ఉద్దేశ్యం ఇంటర్వ్యూ చేయబడుతున్న వ్యక్తి సాధించిన వ్యక్తిగతమైన విజయాల్ని, అందుకు అతడు చేసిన కృషిని, వ్యక్తిగత విషయాల్ని గూర్చి తెలుసుకొని పాఠకులకు, శ్రోతలకు, ప్రేక్షకులకు తెలియజేయడం. అందువల్ల అతని వ్యక్తిత్వాన్ని దెబ్బతీయడం కాని, గాయపరచడం కానీ చెయ్యకూడదు. అలా చేస్తే అతడు తన వ్యక్తిగత విషయాలను ఏమాత్రం బయటపెట్టడు, అతడు చెప్పిన వ్యక్తిగతమైన విషయాలను కొన్నింటిని రహస్యంగా ఉంచుతామనే హామీని కూడా విలేకరులు ఇవ్వాలి. అతడికి విలేకరుల పట్ల విశ్వాసాన్ని కూడా కలిగించాలి. అతడు చెప్పిన అన్ని విషయాలను కాకుండా వాటిల్లో అవసరమైన మంచి విషయాలను మాత్రమే వార్త ఇంటర్వ్యూలో వాడుకొంటామని, మిగిలిన వాటిని భద్రంగా, రహస్యంగా ఉంచుతామనే హామీని కూడా అతడికి ఇవ్వాలి.

కొన్ని సందర్భాల్లో ఇంటర్వ్యూ నిర్వహించడం ద్వారా ప్రచురణ కోసం సిద్ధం చేసిన ఇంటర్వ్యూను ఇంటర్వ్యూ చేయబడిన వ్యక్తికి చూపించాల్సిన అవసరం ఉంటుంది. దీనివల్ల అందులో ఏమైనా తప్పులున్నట్లయితే ఆ వ్యక్తి వాటిని

సవరించడానికి అవకాశం ఉంటుంది. ఇలాంటి అవసరం సాంకేతిక, లీగల్ లాంటి అంశాలను గూర్చి నిర్వహించిన ఇంటర్వ్యూలకు ఎక్కువగా ఉంటుంది.

రోజువారీ (Daily) ఇంటర్వ్యూల్లో ఇంటర్వ్యూ చేయబడిన వ్యక్తికి చూపించాలంటే వీలుపడదు. ఎందుకంటే వీలుంటుంది. ఇంటర్వ్యూ చేయడానికి ముందుగా ఎక్కువ అలా చూపించడం వల్ల కొంత ఆలస సమయం అపాయింట్మెంట్ తేదికి ఉన్నట్లయితే ఒక నెల లేదా రెండు మూడు నెలలు విలేకరి ఇంటర్వ్యూ చేయబడుతున్న వ్యక్తి తన ఇంటర్వ్యూను గూర్చి మరిచిపోయే ప్రమాదం వుంది. అందువల్ల ఇంటర్వ్యూ చేస్తున్న వ్యక్తికి, ఇంటర్వ్యూ చేయబడుతున్న వ్యక్తికి అప్పుడప్పుడు ఇంటర్వ్యూని గురించి, ఇంటర్వ్యూ తేదీ, సమయం, స్థలాన్ని గురించి తెలియజేస్తూ ఉండాలి. అప్పుడప్పుడూ ఫోన్ ద్వారా అతణ్ణి పలకరిస్తూ ఉండాలి.

ఇంటర్వ్యూ కొనసాగుతున్న సమయంలో ఇంటర్వ్యూ చేస్తున్న వ్యక్తి ఇంటర్వ్యూ చేయబడుతున్న వ్యక్తి చెబుతున్న సమాచారాలను షార్టుహాండ్లో కానీ లేదా వ్యక్తిగతమైన గుర్తుల్లో, చిహ్నాల్లో లేదా భాషలో నోట్సు తీసుకోవాలి. అనుభవం వున్న వ్యక్తులకు ఇది అవసరం వుండదు. వాళ్ళు జ్ఞాపకశక్తితో, అనుభవంతో ఇంటర్వ్యూ అయిన తర్వాత ఇంటర్వ్యూలోని విషయాలను నిదానంగా నోట్ చేసుకోగలుగుతారు.

ఇంటర్వ్యూలో నోట్స్ తీసుకోకుండా ఉండడానికి, టిప్ రికార్డర్ను ఉపయోగించవచ్చు. టేప్ రికార్డరును ఇంటర్వ్యూలో వాడదలచినప్పుడు విలేకరి ఆ విషయాన్ని ఇంటర్వ్యూ చేయబడుతున్న వ్యక్తికి ముందుగానే తెలియజేయాలి. ఇంటర్వ్యూల్లో నోట్సు తీసుకోవడం వల్ల కొంత సమయం వృధా అవుతుంది. ఈ సమయాన్ని రికార్డరును వాడడం వల్ల కొన్ని ఇబ్బందులు కూడా లేకపోలేదు. ఎందుకంటే తాను మాట్లాడిన మాటల్ని ఆదా చేసుకోవడం కోసమే టేప్ రికార్డర్ను వాడాల్సి వుంటుంది. టేప్ ఇంటర్వ్యూ చేయబడుతున్న వ్యక్తి పూర్తిగా వినాలనుకొంటాడు. అప్పుడు అతని కోసం టిప్ నంతా పూర్తిగా అతడికి వినిపించాలి. టిప్లోని విషయాలను నోట్ చేసుకోవాలి. ప్రతిసారి టేప్ ప్లే చేస్తూ ఉండాలి. దీని వల్ల సమయం కొంత వృధా అయ్యే ప్రమాదం వుంది.

ఇంటర్వ్యూ చేసిన తరువాత ఇంటర్వ్యూలోని వివిధ అంశాల నుంచి మంచి అంశాలను మేలైన అంశాలను ఇంటర్వ్యూ కోసం విలేకరి ఎంపిక చేసి, ఇంటర్వ్యూను సిద్ధం చేసి ప్రచురణకో, ప్రసారానికో అందించాలి. అప్పుడా ఇంటర్వ్యూ ప్రచురింపబడి లేదా ప్రసారమై మన ముందుకు వస్తుంది. అందులోని విషయాలను మనం తెలుసుకోగలుగుతాం.

ఇలా ఇంటర్వ్యూను నిర్వహించే వ్యక్తి ఇంటర్వ్యూలను గురించి అందులో ఉన్న వివిధ రకాలైన ఇంటర్వ్యూలను గురించి ఇంటర్వ్యూ చేయడంలో పాటించాల్సిన మెళకువల్ని గురించి బాగా తెలుసుకొని ఏ అంశం కోసం ఎలాంటి ఇంటర్వ్యూలను నిర్వహిస్తే ఆ ఇంటర్వ్యూలు మంచి ఇంటర్వ్యూలుగా, ఆ ఇంటర్వ్యూలను నిర్వహించే విలేకరి మంచి ఇంటర్వ్యూలను నిర్వహించగలిగిన సామర్థ్యాన్ని కలిగిన విలేకరిగా రాణించడానికి ఎక్కువ వీలుంటుంది.

## 5.5. గ్రంథ సమీక్షలు (Book Reviews):

పత్రికలు, రేడియోలు నిర్వహించే కార్యక్రమాల్లో గ్రంథ సమీక్షల కార్యక్రమం కూడా ఒక ప్రధానమైన కార్యక్రమమే. దీన్నే గ్రంధవ లోకనం, గ్రంథ స్వీకారం, బుకెల్స్, లాంటి వివిధ పేర్లతో ఆయా పత్రికలు నిర్వహిస్తూ ఉంటాయి. ఈ కార్యక్రమాని క్రింద మార్కెట్లోని కొత్తగా వచ్చిన పుస్తకాలను ఆయా అంశాలను సంబంధించిన నిపుణులచేత సంగ్రహంగా

పరిచయం చేయించే కార్యక్రమం కొనసాగుతుంది. గ్రంధసమిక్షకులు ఆయాగ్రంధాలను గూర్చిన మంచి చెడ్డల్ని పరామర్శచేస్తూ ఇది అందరూ చదవదగిన గ్రంథం, ఇది యువకులు చదవ దగిన గ్రంథం, ఇది విద్యార్థులు చదవదగిన గ్రంథం అని వివిధరకాలైన పాఠకులకు సిఫార్సులు చేస్తూ ఉంటారు.

గ్రంథ సమీక్షలు సర్వసాధరణంగా గ్రంథంలోని వివిధ విషయాలును సమీక్షిస్తూ ఆపుస్తకం వివరాలు, ఎన్ని పేజీలున్నాయి, వెల ఎంత, ఆ పుస్తకం నుంచి చెడ్డల్ని ఒకటి రెండు పేజీల్లో రచయిత పేరు, సంపాదణుల పేరు, ప్రచారణకర్తల పేరు తెలియజేసేవిగా ఉంటాయి. గ్రంథాన్ని గూర్చిన పరామర్శ ఏమాత్రం లేగురుగా గ్రంథం వివరాల్ని మాత్రమే తెలిపే గ్రంథ సమీక్షల్లాంటివి కొన్ని పత్రికల్లో ఉంటాయి. వాటిని గ్రంథ స్వీకరాలు లేదా మా పత్రికా కార్యాలయానికి చేరిన గ్రంథాలు అని ఇవి సర్వసాధారణంగా ప్రచురింపబడుతూ ఉంటాయి. ఇందులో పుస్తకం పేరు, రచయిత పేరు, వెల, పుస్తకం ఒక చోటు, ప్రచురణ కర్తల వివరాలు మాత్రమే ఇవ్వబడి ఉంటాయి.

## 5.6. కాలమ్స్:

జర్నలిజంలో "కాలమ్" అనేది ఒక నిర్ధిష్ట రచయిత వ్రాసిన పునరావృత అభిప్రాయం లేదా వ్యాఖ్యాన భాగాన్ని సూచిస్తుంది. ఇవి రాసి వారిని కాలమిస్ట్ అని పిలుస్తారు. కాలమ్స్ తరచుగా నిర్ధిష్ట విషయం పై రాయడం జరుగుతుంది. రచయిత యొక్క ప్రత్యేక దృక్పథం మరియు శైలిలు కాలమ్స్‌లో ప్రతి బింబిస్తాయి. నేటి వార్తాపత్రికలు, మ్యాగజైన్‌లు మరియు ఆన్లైన్ ప్రచురణలలో కాలమ్స్ ప్రచురణ ఒక సాధారణ లక్షణం.

### 5.6.1. కాలమ్స్-రకాలు:

జర్నలిజంలో వివిధ రకాల కాలమ్‌లు ఉన్నాయి. వాటిలో కొన్నింటి గురించి ఇక్కడ తెలుసుకుందాం.

**అ) అభిప్రాయ కాలమ్:**

ఈ రకమైన కాలమ్ కాలమిస్ట్ విస్తృత శ్రేణి అంశాలపై వారి వ్యక్తిగత అభిప్రాయాలను మరియు దృక్కోణాలను వ్యక్తీకరించడానికి సరైనవి. అభిప్రాయ కాలములు తరచుగా ఆత్మాశ్రయమైనవిగా ఉండి, పాఠకుల్లో ఆలోచనలను మరియు చర్చను రేకెత్తిస్తాయి.

**ఆ) ఎడిటోరియల్ కాలమ్:**

ఎడిటోరియల్ కాలము సాధారణంగా ప్రచురణ యొక్క సంపాదకీయ బోర్డుచే వ్రాయబడతాయి. ముఖ్యమైన సమస్యలపై ప్రచురణ యొక్క అధికారిక వైఖరి లేదా అభిప్రాయాన్ని సూచిస్తాయి. అవి అభిప్రాయ కాలమ్‌ల కంటే ఎక్కువ లక్ష్యాన్ని కలిగి ఉంటాయి.

**ఇ) హాస్యం కాలమ్:**

ఈ కాలము వివిధ విషయాలను పరిష్కరించడానికి హాస్యం మరియు వ్యంగ్యాన్ని ఉపయోగిస్తాయి. పాఠకులకు ప్రస్తుత సంఘటనలు లేదా రోజువారీ జీవితంలో తేలికపాటి దృక్పథాన్ని కలిగించడానికి ఇవి ఉపయోగపడతాయి.

**ఈ) సలహా కాలమ్:**

పాఠకులు అడిగే సమస్యలు, సందేహాలు గురించిన ప్రశ్నలకు సలహాలు మరియు మార్గదర్శకాలను అందించడానికి

ఒక నిర్దిష్ట రంగంలో (ఉదా, సంబంధాలు, ఆర్థిక, ఆరోగ్యం) పరిజ్ఞానం ఉన్న నిపుణులు లేదా వ్యక్తులచే సలహా కాలము వ్రాయబడతాయి.

**ఉ) రాజకీయ కాలమ్:**

రాజకీయ కాలమిస్టులు రాజకీయ సంఘటనలు, విధానాలు మరియు విశ్లేషణలపై దృష్టిపెడతారు. రాజకీయ దృశ్యం మరియు ప్రభుత్వ చర్యలపై అంతర్దృష్టులను అందిస్తారు.

**ఊ) వ్యాపార కాలమ్:**

వ్యాపార కాలమ్ ఆర్థిక పోకడలు, వ్యవస్థాపకత మరియు కార్పొరేట్ వ్యూహాలతో సహా వ్యాపార ప్రపంచానికి సంబంధించిన అంశాలను పరిశీలిస్తాయి.

**ఋ) సాంస్కృతిక కాలమ్:**

సాంస్కృతిక కాలమ్లు కళ, సంగీతం, సాహిత్యం మరియు వినోదంతో సహా సంస్కృతి యొక్క అంశాలను అన్వేషిస్తాయి. తరచుగా సాంస్కృతిక రచనలను సమీక్షించడం లేదా విమర్శించడం ఈ కాలమ్స్ లో కనిపిస్తుంది.

**ౠ) స్పోర్ట్స్ కాలమ్:**

స్పోర్ట్స్ కాలమిస్టు అథ్లెటిక్ ఈవెంట్లు, అథ్లెట్లు మరియు క్రీడలకు సంబంధించిన సమస్యలను కవర్ చేస్తారు. క్రీడా ప్రపంచంపై వ్యాఖ్యానం మరియు విశ్లేషణలను అందిస్తారు.

**ఎ) ప్రయాణ కాలమ్:**

ఈ కాలమ్స్ కొత్త గమ్యస్థానాలను అన్వేషించడానికి ఆసక్తి ఉన్న పాఠకుల కోసం ప్రయాణ కథనాలు, చిట్కాలు మరియు సిఫార్సులను కలిగి ఉంటాయి.

**ఏ) స్థానిక కాలమ్:**

స్థానిక కాలమిస్టులు నిర్దిష్ట భౌగోళిక ప్రాంతం లేదా సంఘానికి సంబంధించిన సంఘటనలు మరియు సమస్యలపై దృష్టి సారిస్తారు. స్థానిక పాఠకులకు సంబంధించిన అంతర్దృష్టులు మరియు వ్యాఖ్యానాలను అందిస్తారు.

ప్రతి రకమైన కాలమ్ జర్నలిజంలో ఒక ప్రత్యేక ప్రయోజనాన్ని అందిస్తుంది. పాఠకులకు విభిన్న దృక్కోణాలు, సమాచారం మరియు వినోదాన్ని అందిస్తుంది.

## 5.7. సంపాదకీయాలు:

సంపాదకీయం అనేది సమయానుకూలంగా, ముఖ్యమైన అంశం గురించి క్లుప్తంగా చెప్పే వ్యాసం. సమర్థవంతమైన సంపాదకీయం ఒక కొత్త కార్యాచరణకు లేదా ఒక సమస్యకు సంభావ్య పరిష్కారానికి దారితీసే సమాచారంతో కూడిన వాదనను అందిస్తుంది. సంపాదకీయాలు దాదాపు అన్ని వార్తాపత్రికలు, మ్యాగజైన్లలో కనిపిస్తాయి. ఈ తరం పాఠకులు వార్తలే కాకుండా పత్రికల అభిప్రాయాలు కూడా తెలుసుకోవాలని అభిలషిస్తున్నారు. ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకునే పత్రికలు సంపాదకీయాలూ, ప్రత్యేక వ్యాసాలూ ప్రచురిస్తున్నాయి. ప్రతి పత్రికకూ ఒక విధానం ఉంటుంది. పత్రికా యాజమాన్య

వైఖరిని బట్టి ఒక పత్రిక విధానం ఆ పత్రిక సంపాదకీయాల్లో ప్రతిబింబిస్తూ ఉంటుంది. ఏ అంశం పైన అయినా సంపాదకీయం రాయవచ్చు. పరిధి విశాలమైంది అతిముఖ్యమైన విషయాలపై రాసిన సంపాదకీయాలను మొదటి పుటలో ప్రచురిస్తారు.

**5.7.0. సంపాదకీయం – రకాలు:**

వార్తాపత్రిక సంపాదకీయాలు ప్రచురణ లక్ష్యాలు మరియు విషయం యొక్క స్వభావాన్ని బట్టి వివిధ రూపాలను కలిగి ఉంటాయి. అలాగే విభిన్న ప్రయోజనాలను అందిస్తాయి. పత్రికల్లో సాధారణంగా ప్రచురితమౌతున్న కొన్ని రకాల వార్తాపత్రికల సంపాదకీయాలు గురించి తెలుసుకుందాం.

**అ) అభిప్రాయ సంపాదకీయాలు:**

ఇవి సాధారణంగా నిపుణులు, అతిథి రచయితలు లేదా ప్రముఖ వ్యక్తులు వంటి బాహ్య సహకారులచే వ్రాయబడతాయి మరియు వివిధ అంశాలపై వారి వ్యక్తిగత అభిప్రాయాలను వ్యక్తపరుస్తాయి. Op-eds విభిన్న దృక్కోణాలను అందిస్తాయి మరియు విస్తృత శ్రేణి విషయాలను కవర్ చేయగలవు.

**ఆ) సంపాదకీయ వ్యాఖ్య:**

ఇది సాంప్రదాయక వార్తాపత్రిక సంపాదకీయం, ఇక్కడ ప్రచురణ యొక్క సంపాదకీయ మండలి లేదా ఎడిటర్–ఇన్–చీఫ్ ఒక నిర్దిష్ట సమస్యపై దాని అధికారిక వైఖరి లేదా అభిప్రాయాన్ని వ్యక్తపరుస్తుంది. ఇది వార్తాపత్రిక యొక్క సామూహిక దృక్పథాన్ని ప్రతిబింబిస్తుంది.

**ఇ) ఆమోదాలు:**

ఎన్నికలు లేదా ముఖ్యమైన సంఘటనల సమయంలో, వార్తాపత్రికలు రాజకీయ అభ్యర్థుల ఆమోదాలు, చొరవలు లేదా కారణాలను ప్రచురించవచ్చు. ఈ ఆమోదాలు పాఠకుల నిర్ణయాలను ప్రభావితం చేయడానికి ఉద్దేశించబడ్డాయి.

**ఈ) వివరణకర్త సంపాదకీయాలు:**

ఈ సంపాదకీయాలు పాఠకులకు క్లిష్టమైన సమస్యలు లేదా విధానాల గురించి లోతైన విశ్లేషణ మరియు వివరణలను అందించడం లక్ష్యంగా పెట్టుకున్నాయి. వారు అంశాన్ని విచ్ఛిన్నం చేస్తారు, సందర్భాన్ని అందిస్తారు మరియు పాఠకులకు విషయాన్ని బాగా అర్థం చేసుకోవడంలో సహాయపడతారు.

**ఉ) క్రిటికల్ ఎడిటోరియల్స్:**

ప్రభుత్వ విధానాలు, కార్పొరేట్ చర్యలు లేదా సామాజిక సమస్యలను విమర్శించడానికి విమర్శనాత్మక సంపాదకీయాలు తరచుగా ఉపయోగించబడతాయి. వారు లోపాలు, లోపాలు లేదా ఆందోళనలను హైలైట్ చేస్తారు మరియు మార్పు లేదా మెరుగుదల కోసం వాదిస్తారు.

**ఊ) ప్రశంసల సంపాదకీయాలు:**

దీనికి విరుద్ధంగా, ఈ సంపాదకీయాలు వ్యక్తులు, సంస్థలు లేదా ప్రభుత్వ కార్యక్రమాల ద్వారా సాధించిన విజయాలు, సానుకూల పరిణామాలు లేదా గుర్తించదగిన సహకారాలను జరుపుకుంటాయి.

**ఋ) కాల్ టు యాక్షన్:**

ఈ సంపాదకీయాలు నిర్దిష్ట సమస్యపై చర్య తీసుకోవాలని పాఠకులను కోరుతున్నాయి. వారు పౌర భాగస్వామ్యాన్ని, స్వచ్ఛంద సేవను లేదా ఒక నిర్దిష్ట కారణం కోసం మద్దతుని ప్రోత్సహించవచ్చు.

**ౠ) మెమోరియమ్:**

ఒక ముఖ్యమైన వ్యక్తి మరణించిన తర్వాత ప్రచురించబడిన సంపాదకీయాలు తరచుగా వారి జీవితం, విజయాలు మరియు సమాజంపై ప్రభావానికి నివాళులర్పిస్తాయి.

**ఎ) స్థానిక సమస్యలు:**

అనేక వార్తాపత్రికలు తమ పాఠకులను ప్రభావితం చేసే కమ్యూనిటీ ఆందోళనలు, నగర విధానాలు లేదా ప్రాంతీయ సంఘటనలు వంటి స్థానిక విషయాలపై దృష్టి సారించే సంపాదకీయాలను ప్రచురిస్తాయి.

**ఏ) అంతర్జాతీయ వ్యవహారాలు:**

వార్తాపత్రికలు ప్రపంచ సమస్యలు, అంతర్జాతీయ సంబంధాలు లేదా భౌగోళిక రాజకీయ సంఘటనల గురించి చర్చిస్తూ సంపాదకీయాలను కూడా ప్రచురించవచ్చు. ఈ విషయాలపై వారి దృక్పథాన్ని అందిస్తాయి.

ఇవి వార్తాపత్రికల సంపాదకీయాల రకాలకు కొన్ని ఉదాహరణలు మాత్రమే. సంపాదకీయాల యొక్క నిర్దిష్ట రకాలు మరియు ఫ్రీక్వెన్సీ వారి సంపాదకీయ విధానాలు మరియు ప్రేక్షకుల ఆసక్తుల ఆధారంగా ఒక ప్రచురణ నుండి మరొక ప్రచురణకు మారవచ్చు.

**5.7.1. సంపాదకీయం-రచన:**

సంపాదకీయంలో సంపాదకుడు ఒక విషయానికి సంబంధించిన పూర్వాపరాలను ప్రస్తావించి, ఆ సమస్యనో, సంఘటననో, వార్తనో విశ్లేషిస్తాడు. వ్యాఖ్యానిస్తాడు. ఆ విధంగా ప్రజల భావాలను మార్చగల శక్తి సంపాదకీయాలకు ఉంది. ప్రభుత్వ విధానాలపై పత్రిక తన అభిప్రాయాన్ని సంపాదకీయం ద్వారా వ్యక్తం చేస్తుంది. పత్రిక తన అభిప్రాయాన్ని నిర్మొగమాటంగా చెప్పటానికి సంపాదకీయం చక్కని సాధనం. అంతమాత్రం చేత సంపాదకీయాలన్ని నిష్పాక్షికంగా తాటస్థ్య వైఖరిని అనుసరించే వెలువడుతున్నాయని చెప్పలేము. యాజమాన్యం, రాజకీయ శక్తులూ వాటి వత్తిళ్లను దృష్టిలో ఉంచుకునే సంపాదకీయాలు సాధారణంగా వెలువడుతున్నాయి. వార్తలు పరాశ్రయంగా ఉంటాయి. అభిప్రాయ వ్యక్తీకరణకు గానీ, వ్యాఖ్యానాలకు గానీ వార్తలలో అవకాశం ఉండదు. సంపాదకీయాల్లో అభిప్రాయ వ్యక్తీకరణకు అవకాశం ఉంది. పాఠకులు వార్తలు మాత్రమే కాక వార్తల వెనుకనున్న వార్తలు తెలుసుకోవాలని అభిలషిస్తారు. ఈ విషయంలో సంపాదకీయాలు కొంతవరకు ఉపకరిస్తాయి.

పత్రికలు సమాజపరంగా నిర్వహించవలసిన బాధ్యతలు చాలా ఉన్నాయి. పత్రికలు సంపాదకీయాల శీర్షికా రచనా, ద్వారా ప్రజలను చైతన్యవంతులను చేస్తాయి. సంపాదకీయం ఒక్కొక్కప్పుడు ప్రజలను తీవ్రంగా ప్రత్యేక శీర్షికా రచనా విమర్శిస్తుంది. సరైన మార్గంలో నడిపిస్తుంది. ప్రత్యేక తెలంగాణా (1969), ప్రత్యేక ఆంధ్ర (1972) ఉద్యమాల సమయంలో సమైఖ్యాంధ్ర కోసం తెలుగు పత్రికలు సంపాదకీయాల ద్వారా ప్రజాభిప్రాయాన్ని మలిచాయి.

సంపాదకీయ లేఖలు లాంటివి ప్రజాభిప్రాయానికి అద్దంపడతాయి. సంపాదకీయ రచయితలు వాటిద్వారా ప్రజానాడిని గుర్తిస్తారు. సంపాదకీయాల ద్వారా ప్రజాభిప్రాయాన్ని పాలకుల దృష్టికి తెచ్చి, వాళ్లు భవిష్యత్ కార్యక్రమాన్ని నిర్వహించేట్లు చేస్తారు. ఆ విధంగా పత్రిక ప్రజలకు నాయకత్వం, వహిస్తుంది. ప్రజలకు పాలకులకు మధ్య వారధిగా పనిచేస్తుంది.

సంపాదకీయ రచయిత మొదట ఏ విషయయంపైన రాయాలో నిర్ణయించుకుంటాడు. ఆ విషయానికి సంబంధించిన పూర్తి వివరాలు సేకరిస్తాడు. సాధారణంగా ప్రచురితమైన వార్త ఆధారంగా సంపాదకీయం రాస్తారు. సంపాదకీయ లేఖలు, ఇతరులతో సంభాషణ సంపాదకీయ కావలసిన రచనకు సామగ్రిని సమకూరుస్తాయి. ప్రచురితమైన ప్రతివార్తా సంపాదకీయ రచనకు అర్హత కలిగి ఉండదు. పాఠకుల దృష్టిని ఆకట్టుకునే సామాజిక స్వభావం కలిసిన వార్తా విషయంపై సంపాదకీయం రాస్తారు. న్యాయధర్మాలు మరుగున పడిపోతుంటే సంపాదకీయాలు నోరు విప్పవలసిన అవసరం ఎంతైనా ఉంది.

సంపాదకీయ రచయితలు పుకార్లను నమ్మరు. మత సంబంధమైన విషయాలపై సంపాదకీయాలు రాసేటప్పుడు చాలా జాగ్రత్త వహిస్తారు. సంపాదకీయం ఇలా ఉండాలనే స్వరూప నిర్ణయం ఏమీ లేదు. అయినా సంప్రదాయబద్ధమైన సంపాదకీయంలో నాలుగు భాగాలుంటాయి. అవి:

అ) **శీర్షిక:** ఇందులో సంపాదకీయ సారాంశం ఉంటుంది. శీర్షిక చాలా చిన్నదిగా ఉంటుంది. సుదీర్ఘమైన శీర్షిక పాఠకులకు విసుగు కల్గిస్తుంది. అయితే శీర్షిక ఆకర్షణీయంగా ఉంటుంది.

ఆ) **పరిచయం:** ఇందులో సంపాదకీయ విషయాన్ని అంటే వార్తను పరిచయం చేస్తారు. పాఠకుడికి ముందుగా విషయ పరిచయం అవసరం.

ఇ) **విషయ వివరణ:** ఇందు (బాడీ) లో ఆ విషయానికి సంబంధించిన విశ్లేషణ ఉంటుంది. సంపాదకీయ రచయిత తన అభిప్రాయాలనూ, ఆలోచనలనూ ఇక్కడే వ్యక్తపరుస్తాడు. మంచీ చెడ్డల చర్చ ఇక్కడే జరుగుతుంది. ఆ విమర్శ పాఠకుడిపై ముద్రవేస్తుంది.

ఈ) **ముగింపు:** ఇందులో సమస్యకు సంబంధించిన పరిష్కార మార్గాలు సంపాదకుడు సూచిస్తాడు.

ఇందులో ఏ అంశం అయినా లేకపోవచ్చు. ప్రతి సంపాదకీయ రచయిత ఈ పద్ధతులు అనుసరించాలనే నియమం లేదు.

సంపాదకీయాలన్నీ తీవ్ర సమస్యలకూ వాటి పరిష్కార మార్గాలకూ సంబంధించి మాత్రమే ఉండనక్కర్లేదు. హాస్యభరితులైన చిన్నచిన్న విషయాలపై కూడా అప్పుడప్పుడూ సంపాదకీయాలు వెలువడుతుంటాయి. అలాంటి సంపాదకీయాలు పాఠకులకు వినోదాన్ని కల్గిస్తాయి. అలాంటి సంపాదకీయాల్లో కూడా పరోక్షంగా ఏదో సందేశం ఉంటుంది.

## 5.8. నమూనా ప్రశ్నలు:

1) వార్త అంటే ఏమిటో తెలిపి, వార్తలోని మూలకాలను గూర్చి తెలుపండి?

2) వార్తను నిర్వచించి, వార్తకు ఉండాల్సిన లక్షణాలను గూర్చి వ్రాయండి?

3) పీచర్ అంటే ఏంటో తెలిపి వాటి లక్షణాలను వివరించండి?

4) ఫీచర్ అంటే ఏంటో తెలిపి వివిధ రకాలైన ఫీచర్లను గూర్చి తెలియజేయండి?

5) ఇంటర్వ్యూ అంటే ఏంటో తెలిపి వివిధ రకాలైన ఇంటర్వ్యూలను గురించి వ్రాయండి?

6) ఇంటర్వ్యూ అంటే ఏమిటో తెలిపి ఇంటర్వ్యూలను నిర్వహించడంలో పాటించాల్సిన మెళకువల్ని తెలియజేయండి?

7) కాలమ్స్ అంటే ఏంటో తెలిపి వివిధ రకాలైన కాలమ్స్‌లను గూర్చి వ్రాయండి?

8) సంపాదకత్వం అంటే ఏంటో తెలిపి వివిధ రకాలైన సంపాదకత్వాలను గూర్చి వివరించండి?

## 5.9. ఆధార గ్రంథాలు:

1) వార్తా రచన, సూత్రాలు సూచనలు-కె. రామచంద్రమూర్తి, ప్రజాశక్తి బుక్‌హౌస్, విజయవాడ, 1996.

2) రిపోర్టర్ల కోసం-రచన జర్నలిజం కళాశాల, హైదరాబాదు, 1999.

3) జర్నలిజం పరిచయం-డా॥ బూదరాజు రాధాకృష్ణ,, విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్, హైదరాబాదు, 1997,

4) సమాచారాల చేరవేత పాత్రికేయత్వం - డా॥ ఎస్. జి.డి. చంద్రశేఖర్, ఎస్.జి.డి. పబ్లికేషన్స్, తిరుపతి, 1987.

5) జర్నలిస్టుల కోసం - గోవింజరాజ చక్రధర్, వీడియో హౌస్ పబ్లికేషన్స్, హైదరాబాదు, 1998.

**డా॥ బలరాం కచ్చుళ్ళ**

పాఠం - 6

# రిపోర్టింగ్ మరియు రిపోర్టర్ అర్హతలు, లక్షణాలు

విషయ క్రమం:


6.0. ఉపోద్ఘాతము

6.1. రిపోర్టింగ్ వివరణ

6.2. విలేకరి లేదా రిపోర్టర్ అర్హతలు

6.3. రిపోర్టర్ - లక్షణాలు

6.3.1. ప్రాపంచిక పరిజ్ఞానాన్ని కలిగి వుండటం

6.3.2. ధైర్య సాహసాల్ని కలిగి వుండటం

6.3.3. 24 గంటలు పని చేసే సామర్థ్యాన్ని కలిగి వుండటం

6.3.4. నిష్పాక్షిక దృష్టిని కలిగి వుండటం

6.3.5. నీతి నిజాయితీలను కలిగి వుండటం

6.3.6. ఓర్పు-నేర్పు కలిగి వుండటం

6.3.7. సమాచారాన్ని విషయాన్ని (కంటెంట్) ఎంపిక చేసే సామర్థ్యం వుండటం

6.3.8. చొరవని కలిగి వుండటం

6.3.9. వివిధ రకాలైన వ్యక్తులతో పరిచయాన్ని కలిగి వుండటం

6.3.10. ఏమి చెయ్యచ్చో, లేదో తెలుసుకొని వుండటం

6.3.11. భాషా పాటవాన్ని వివిధ భాషలతో పరిచయాన్ని కలిగి వుండటం

6.3.12. అనువాదం చేసే సామర్థ్యం కలిగి వుండటం

6.4. అడగదగిన ప్రశ్నలు

6.5. ఆధార గ్రంథాలు


**6.0. ఉపోద్ఘాతం:**

మానవుడు సంఘజీవి అంటే సంఘంలో ఉంటూ, తనలాంటి ఇతరులతో కలసిమెలసి జీవించేవాడు. అని అర్థం. అంతేకాక మానవుడు తన కష్టసుఖాల్ని ఇతరులతో కలసి పంచుకోవటం, అలాగే ఇతరుల యొక్క కష్టసుఖాల్ని తాను తెలుసుకుంటూ, వాటిని పంచుకుంటూ జీవించేవాడు. ప్రతి మానవునికి సమాజం గురించి, అలాగే తనుచుట్టూ వున్న ప్రపంచం గురించి తెలుసుకోవాలన్న ఆరాటం సహజంగానే వుంటుంది. ఈ విధమైన అభిప్రాయ భావాలోచనలతో కూడిన సర్వవిషయక సమాచారం చేరవేతలో భాష ప్రముఖ పాత్రవహిస్తుంది. ఎదుటి వారితో సంభాషించేందుకు పనికి వచ్చే భాష కాలక్రమ పరిణామంలో లిపి రూపాన్ని సంతరించుకోవడం, తద్వారా అది తర్వాతి తరం వారికి మరియు దూర ప్రాంతాల వారికి తమ భావాలను అందించడానికి ఉపయోగపడింది.

తొలి దశలో లిపి అనేది కేవలం రాసి చూపడానికే ఉపయోగపడేది. కాలక్రమాన తాటాకులు, భూర్జపత్రాలు, కాగితాలు వంటి పదార్థాల మీద రకరకాల సాధనాలను వాడి, లిపికి కూడా శాశ్వతత్వం సంపాదించే ప్రయత్నాలు మొదలైనాయి. చాలాకాలం అక్షరాలు చెరిగిపోకుండా ఉండాలన్నప్పుడు బండరాళ్ళ మీద, రాగిరేకుల మీద, చర్మాల మీద అక్షరాలను చెక్కించే పద్ధతులు వచ్చాయి. ఇటువంటి పనులకు వ్యయ ప్రయాసలు పడక తప్పలేదు. అందువల్ల ఎంతో ముఖ్యమనుకుంటే తప్ప గ్రంథస్థం చేసేవాళ్ళు కాదు.

ఆ తదనంతర కాలంలో యూరప్‌లో వచ్చిన పారిశ్రామిక విప్లవం ఫలితంగా ముద్రణ పద్ధతి వచ్చింది. కాగితం తయారీ అంతకముంటే నేర్చుకున్నారు. ఆ దశలో విదేశీ యాత్రలు చేసిన సాహసికులు, సముద్రయానం చేసిన సాహసవంతులు, తమ తమ భావాలను, అనుభవాలను దినచర్యగా రాయటం మొదలుపెట్టారు. పగలు తాము చేసిన పనులను, ఎదుర్కొన్న సమస్యలను, పోగు చేసిన సమాచారాన్ని, ఆలోచనలను దినచర్యగా గ్రంథ రూపంలో పెట్టేవాళ్ళు. వాటిని పత్రాల మీద రాసిపెట్టేవారు. ఆ విధానమే కాలాంతరంలో పత్రికా రచనకు దారితీసింది. తమ తమ అవసరాలను, అభిరుచులను పురస్కరించుకుని రకరకాల పత్రికలు వెలువరించటం మొదలుయింది. అదే చివరికొక శాస్త్రం అయ్యింది. దాన్నే మనం జర్నలిజం అంటున్నాం. పాత్రికేయ విద్య అంటున్నాం. మరికొందరైతే పత్రికా విద్య అంటున్నారు. ఆ విద్యలో కృషి చేసిన వారిని పాత్రికేయులు (రిపోర్టర్స్) అంటున్నారు. వారే జర్నలిస్టులు, వీరినే ఆంగ్లంలో న్యూస్ రిపోర్టర్స్ (పాత్రికేయులు) అంటున్నారు.

రిపోర్టర్ (Reporter) అనే ఆంగ్లపదానికి నైఘంటికార్థంలో సమాచారం చెప్పు వ్యక్తి, సమాచారం చేరవేయువారు అని Information, Report, News అని వివరణ. (తెలుగు అకాడమీ హైదరాబాద్, తెలుగు-ఇంగ్లీషు నిఘంటువు పుట, 756). ఇలా ఒక వ్యక్తి తన చుట్టూ వున్న సమాజాల్లో జరుగుతున్న విషయ సంబంధిత సమాచారాన్ని చేరవేయటంతో కూడిన పనిని రిపోర్టింగ్ అనుకుంటే ఆ రిపోర్టింగ్ నేటి సమాజంలో ఎంతో ప్రాధాన్యతను సంతరించుకుంది.

**"వార్త యందు జగము వర్ధిల్లుచున్నది**
**యదియు లేనినాడు యఖిల జనులు**
**అంధకార మగ్నులగుదురు గావున**
**వార్త నిర్వహింప వలయు బతికి"**

అని నన్నయ తన భారత సభాపర్వంలో వార్త ప్రాముఖ్యతను వివరించినట్లుగా, నేటి ఆధునిక సమాజంలో పాత్రికేయ రంగంలోని రిపోర్టర్ యొక్క ప్రాధాన్యత గమనించవచ్చు.

## 6.1. రిపోర్టింగ్-వివరణ:

సమాజంలోని వ్యక్తుల అభిరుచులు ఏ ఇద్దరివీ ఒకేవిధంగా ఉండవు. మనస్తత్వాలు కూడా భిన్నంగా వుంటాయి. కాబట్టి మన మనస్తత్వానికి అభిరుచికి తగినట్లుగా, వారికి నచ్చిన అంశాలు ఎన్నుకుంటారు. కొందరు సాహితీప్రియులు కావచ్చు, పాఠకులు కావచ్చు, వారిలో విభిన్న రుచులుగల వ్యక్తులు ఉంటారు. కాబట్టి దీనిని దృష్టిలో వుంచుకుని వార్తాపత్రికను నడపవలసి వుంటుంది. కాబట్టి రిపోర్టర్స్ సాధారణంగా రకరకాల సమాచారాల్ని కవర్ చేస్తూవుండాల్సి వుంటుంది, అలా సమాచారాన్ని సేకరించటంలో వక్రత లేని ఉక్తి వార్త అని అలంకారికుడైన భామహుడు వివరించినట్లు, నిష్పాక్షిక దృష్టితో, విషయ పరిశీలనతో వార్తను రిపోర్టర్ అందించగలిగి వుండాలి.

ఈ రోజుల్లో అన్నిరంగాల్లోను త్వరితగతిని అభివృద్ధి చెందుతున్న శాస్త్రం ఇది. పత్రికారంగం తన పరిధిని విశాలంగా పెంచుకుంటూ, లోతులకు వెళుతుంది. అలాంటప్పుడు, ఒక సాధారణ విలేకరి (రిపోర్టర్) అన్ని విషయాలను రిపోర్ట్ చేయటానికి ఏమాత్రం వీలుపడదు. అలాగే సాధారణ దినపత్రికల్లో అన్ని రంగాలకు చెందిన వార్తలను ప్రచురించడానికి వీలుపడదు. అందుకే ఈ ఆధునిక కాలంలో ఒక్కో రంగానికి చెందిన వార్తలను అందించడానికి ఒక్కో ప్రత్యేక పత్రిక వెలువడుతుంది. అలాగే ఒక్కో ప్రత్యేక రంగానికి సంబంధించిన వార్తలను సేకరించడానికి ప్రత్యేక విలేఖరులు కావాలి. దీన్ని "స్పెషలైజ్డ్ రిపోర్టింగ్" అంటారు ఆయారంగాలకు సంబంధించిన సమాచారాన్ని సేకరించడానికి ప్రత్యేక పద్ధతులున్నాయి అంతేగాకుండా రేడియోను, టి.వి. కు ప్రత్యేకంగా వార్తలు సేకరించడానికి కొన్ని పద్ధతులున్నాయి. ఇప్పుడు ఈ స్పెషలైజ్డ్ రిపోర్టింగ్ పరిశీలిద్దాం.

సమాచారాలు చేరవేత రంగంలో సమాచారాల చేరవేతకు ఎంత ప్రాధాన్యం ఉందో పాత్రికేయత్వానికి (Journalism) కూడా అంతే ప్రాధాన్యం ఉంది. ఆంగ్లంలో జర్మనిజం అనే పదం జర్నల్ (Journal) అనే పదం నుంచి వ్యాప్తిలోకి వచ్చింది. ఈ జర్నల్ అనే ఆంగ్ల పదం లాటిన్ భాషలోని (Diurnal) లేదా (Diurnalism) అనే పదాల నుంచి ఆవిర్భవించింది. లాటిన్ భాషలో (Diurnal) అనే పదానికి (Diary) అనీ, (Dialy Record of Events) అనే అర్థాలు చెప్పబడ్డాయి. జర్నల్ అనే దాన్ని పత్రిక అని మనం తెలుగులో వ్యవహరిస్తూ ఉన్నాం.

ప్రాచీన కాలంలో ఓడ ప్రయాణం లాంటి సందర్భాల్లో రోజువారీ పద్దుల్ని లేదా లెక్కల్ని వ్రాసే అలవాటుండేది. క్రమక్రమంగా వాటిని ప్రచురించే పనిని ప్రారంభించారు. ఓడ ప్రయాణంలోని పద్దుల్ని సేకరించి ప్రచురించడంతో పాటు ఓడ ప్రయాణ ప్రాంతంలో జరిగే వివిధ విషయాల్ని కూడా సేకరించి ప్రచురించడాన్ని కూడా వాళ్ళు చేసే వాళ్ళు ఇలా రోజువారీ పద్దుల్నే కాకుండా ఇతర విషయాల్ని కూడా సేకరించి ప్రచురించడంతో (Journal) అంటే పత్రిక ప్రారంభమైంది. Dialy లు వెలువడ్డాయి. డెయిలీలనే తెలుగులో దిన పత్రికలు అని మనం వ్యవహరిస్తూ ఉన్నాం.

Journal అనే పదానికి Oxford Dictionary ఇలా అర్థాల్ని చెప్పింది. 1) News Paper (or) Periodicals \, 2) Daily Record or Events, Dairy, 3) Book in which transactions and accounts are entered.పత్రికలు వ్రాసే కార్యకలాపాలే రిపోర్టింగ్, ఎడిటింగ్ లనే జర్నలిజం అని మనం వ్యవహరిస్తూ ఉన్నాం. Journalism అనే పదానికి ఆక్సఫర్డ్ నిఘంటువులో Profession of writing for or editing news papers etc. అని అర్థం చెప్పబడింది. అంటే వార్తా పత్రికలకు వ్రాసే లేదా వార్తా పత్రికలను ఎడిట్ చేసే వృత్తే జర్నలిజం అని చెప్పబడింది.

పత్రికలను వ్రాసే వ్యక్తినే జర్నలిస్ట్ (Journalist) అని వ్యవహరించడం జరుగుతూవుంది. Journalist అనే పదానికి Person writing for or edition news papers అని అర్థం చెప్పబడింది. వార్త పత్రికలకు వ్రాసే లేదా వార్తా పత్రికల్ని ఎడిట్ చేసే వ్యక్తి జర్నలిస్ట్ అని అర్థం చెప్పబడింది. కాబట్టి Journal అంటే పత్రిక అని, Journalism అంటే పాత్రికేయత్వం అని, అంటే పాత్రికేయుడు అంటే Journalist అని స్థూలంగా మనం అర్థాన్ని చెప్పుకోవచ్చు. పాత్రికేయత్వం అనే ప్రయోగం తప్పుతో కూడుకొన్న ప్రయోగం అనే దీన్ని పాత్రికేయత్వం అని వ్యవహరించాలని కొంతమంది భాషా శాస్త్రవేత్తలు అభిప్రాయపడ్డారు. దీన్నే పత్రికా రచన అని కూడా కొంతమంది పెద్దలు వ్యవహరిస్తూ ఉంటారు. పత్రికా రచన చేసే వాడే పాత్రికేయుడు. ఆయన్ను కూడా పాత్రికేయుడని వ్యవహరించడమే సబబని కొంతమంది పండితుల అభిప్రాయం వీళ్ళనే పత్రికా రచయితలను పత్రికల వాళ్ళని వ్యవహరించడం కూడా కొంత ప్రచారంలో ఉంది. వీరినే ఆంగ్లంలో రిపోర్టర్ అని సంబోధిస్తారు.

పత్రిక అని అంటే ఏదైనా ఒక కాలపరిమితితో దిన, వార, పక్ష మాసం లాంటి లేదా అలాంటి కాల పరిమితితో సంబంధం లేకుండా వెలువడే వివిధ రకాలైన సమాచారాల్ని చేరవేసే ఒక ముద్రణా సాధనం. ఈ కోవలో దిన, వార, పక్ష, మాస త్రై మాస, అర్ధ సంవత్సర, సాంవత్సరిక, ప్రత్యేక పత్రికలు, మ్యాగజైన్లు చేరతాయి. వీటన్నిటికీ కావాల్సిన వివిధ విషయాలను సేకరించి అవసరమైన మార్పుల్ని చేర్పుల్ని వాటిక చేసేకొని ముద్రణారసుంలో వెలుగులోకి తెచ్చే పనుల్నే జర్నలిజం" అని మనం వ్యవహరిస్తూ ఉన్నాం. జర్నలిజంలో ప్రధానంగా రిపోర్టింగ్ (Reporting), ఎడిటింగ్ (Edition) అనే అంశాలు ప్రాధాన్యాన్ని కలిగి ఉంటాయి. రిపోర్టింగ్ అనే దాన్ని తెలుగులో నివేదనం అనీ, ఎడిటింగ్ అనే దాన్ని సంపాదకీయం అని వ్యవహరిస్తూ ఉన్నాం. రిపోర్టింగ్, ఎడిటింగ్ అనే కార్యకలాపాలు పత్రికల్లోనే కాకుండా రేడియోలోను, టెలివిజన్‌లోను, సినిమాల్లోను జరుగుతూ ఉంటాయి. కాబట్టి కేవలం పత్రికలకు వ్రాయడమే కాకుండా రేడియోకి, టెలివిజన్‌కి, సినిమాలకి వ్రాయడాన్ని లేదా ఎడిట్ చేయడాన్ని కూడా జర్నలిజం అని మన వ్యావహరిస్తూ ఉంటాం.

పత్రికలకు, రేడియోకి, టి.వి. లకి, సినిమాలకు అవసరమైన సమాచారాలను స్వీకరించి ఆయా కార్యాలయాలకు చేరవేసే కార్యక్రమాన్ని రిపోర్టింగ్ అనీ, సమాచారాలను చేరవేసే వ్యక్తిని రిపోర్టర్ అని వ్యవహరించడం పరిపాటైంది. ఈ రిపోర్టర్‌నే విలేఖరి అని వ్యవహరించడం కూడా ఉంది. విలేఖరి అని అంటే బాగా వ్రాసే వాడని అర్ధం. వివిధ విషయాలకు సంబంధించిన సమాచారాలను సేకరించి వాటికి సంబంధించిన నివేదికల్ని బాగా వ్రాసి పంపేవాడే విలేఖరి. విలేఖర్లు లేదా రిపోర్టర్స్‌లో వివిధ రకాలైన రిపోర్టర్లు ఉంటారు. వీళ్ళలో పల్లెల్లో లేదా గ్రామీణ ప్రాంతాల్లో ఉంది. పని చేసే రిపోర్టర్స్‌ని స్టింగర్స్ (Stringers) కు అని వ్యవహరిస్తారు. వీళ్ళు సామాన్యంగా ఎస్.ఎస్.సి. పాస్ లేదా ఫెయిల్ అయిన వాళ్ళుగా ఉంటూ పల్లెల్లో జరిగే సమాచారాలను రిపోర్ట్ చేసేవాళ్ళుగా ఉంటారు. వీళ్ళకు జీతాలేవి ఉండవు. వాళ్ళు వ్రాసి పంపే సమాచారాలు పత్రికల్లో ప్రచురితమైన వాటి పొడవు, వెడల్పుల్ని బట్టి కొంత మూల్యాన్ని డబ్బును వాళ్ళకు చెల్లించడం జరుగుతూ ఉంటుంది. వీళ్ళ తరువాత చిన్న చిన్న పట్టణాల్లోను, జిల్లా ముఖ్య కేంద్రాల్లోనూ, నగరాల్లోను ఉంటూ పనిచేసే రిపోర్టర్స్‌ని రిపోర్టర్లు అని పిలుస్తారు. వీళ్ళ తరువాత ప్రత్యేక రిపోర్టర్లు (Special Reporters), ప్రధాన రిపోర్టర్లు (Chief Reporters), విదేశీ రిపోర్టర్లు (Foreign Reporters) ఉంటారు. కొన్ని పత్రికలలో ఈ రిపోర్టర్స్‌నే కరస్పాడెంట్‌లు (Correspondents) అని వ్యవహరించేవాళ్ళు రిపోర్టర్లు అంతా పత్రికా కార్యాలయానికి వార్తల్ని సేకరించి పంపే వాళ్ళుగా ఉంటూ ప్రధాన రిపోర్టర్ (Chief Reporters) పర్యవేక్షణలో పనిచేసే వాళ్ళుగా ఉంటారు.

పత్రికా, ప్రచార సాధనాలకు మాత్రమే కాకుండా కొన్ని వార్తా సంస్థలకు ఉదాహరణకు: P.T.I.U.N.I. లాంటి వార్తా సంస్థలకు కేవలం వార్తల్ని, ఫీచర్లని, ఫోటోలను సేకరించి వాటి అవసరం ఉన్న వాళ్ళకు, పత్రికలకు రేడియోలకు, టి.వి.లకు అనుకొనే వార్తా సంస్థలకు కూడా కొంత మంది విలేఖరులుంటారు. వీళ్ళు కూడా ఆయా వార్తా సంస్థలకు వార్తల్ని, వివిధ విషయాల్ని సేకరించి పంపుతూఉంటారు. వీళ్ళు కూడా విలేఖరులే లేదా రిపోర్టర్స్, విలేఖరులు బాధ్యతాయుతమైన వృత్తిని నిర్వహిస్తూ ఉన్న వాళ్ళుగా ఉంటారు. ప్రజలకు, ప్రభుత్వాలకు, పత్రికాధిపతులకు, పత్రికా కార్యాలయ సిబ్బందికి, అందరికి జవాబు చెప్పవలసిన వాడుగా ఉంటాడు. అందువల్ల విలేఖర్లు లేదా రిపోర్టర్లకి ఉండాల్సిన అర్హతల్ని గూర్చి, లక్షణాలను గూర్చి వాళ్ళు నిర్వహించాల్సిన పనుల్ని గూర్చి, బాధ్యతల్ని గూర్చి ఇప్పుడు ఇక్కడ మనం కొంత వివరంగా తెలుసుకొందాం.

## 6.2. విలేఖరి లేదా రిపోర్టర్ అర్హతలు:

ఒకప్పుడు ఎస్.ఎస్.ఎల్.సి. పాసైన, ఫెయిలైన అభ్యర్థుల్ని విలేఖరులుగా తీసుకొంటూ ఉండే వాళ్ళు. ఇప్పుడు ఎస్.ఎస్.సి. లేదా ఇంటర్మీడియట్ లేదా గ్రాడ్యుయేషన్ లేదా పోస్ట్ గ్రాడ్యుయేషన్‌ని విలేఖరులకు అర్హతలుగా పత్రికల వాళ్ళు కోరుకొంటున్నారు. ఇలాగే ఇతర ప్రసార సాధనాల వాళ్ళు కూడా. వీటితో పాటు బి.సి.జె. (B.C.J. - బ్యాచులర్స్ కోర్స్ ఇన్ కమ్యూనిషన్స్ అండ్ జర్నలిజం), ఎం.సి.జె. (M.C.J. - మాస్టర్స్ కోర్స్ ఇన్ కమ్యూనికేషన్స్ అండ్ జర్నలిజం) లేదా ఎం.ఏ. కమ్యూనికేషన్స్ అండ్ జర్నలిజంలను అదనపు అర్హతలుగా కోరుకొంటున్నారు. ఇవి ఒక విలేఖరికి ఉండాల్సిన కనీస అర్హతలుగా ఉంటున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్నవాళ్ళకు ప్రాథమిక విద్యా, పట్టణ, నగర ప్రాంతాల్లో పనిచేసే విలేఖరులకు ఉన్నత విద్య దానితో పాటు కమ్యూనికేషన్ జర్నలిజంలో ఏదైనా డిప్లొమా లేదా డిగ్రీ లేదా పోస్టు గ్రాడ్యుయేషన్ డిగ్రీని అదనపు అర్హతలుగా పత్రికల్లోను, ఇతర ప్రచార సాధనల్లోను కోరుకొంటున్నారు. వీటితో పాటు విభిన్న భారతీయ భాషలతో మంచి పరిచయాన్ని ఇంగ్లీషు భాషలో మంచి సామర్థ్యాన్ని, అనువాదం చేయడంలో నిష్ణాతునాత్వాన్ని లేదా నైపుణ్యాన్ని అదసపు అంశాలుగా కోరుకొంటున్నారు. మంచి భాషా పాటవం, బాగా రాసే అలవాట్లు ఉన్న వాళ్ళకి ప్రత్యేక కేటాయింపును ఇస్తున్నారు. కాబట్టి విలేఖరికి సాధారణమైన విద్యతో పాటు కమ్యునికేషన్ అండ్ జర్నలిజంలో పరిచయం, బాగా వ్రాయగలిగిన నేర్పు అత్యంత అవసరమైన అర్హతలుగా ఉంటున్నాయి.

## 6.3. రిపోర్టర్ లక్షణాలు:

రిపోర్టర్‌లకి మనం ఇది వరకే గమనించిన విద్యార్హతలతో పాటు వివిధ రకాలైన లక్షణాలు కూడా కొన్ని ఉంటాయి. రిపోర్టర్ ఒక బాధ్యతాయుతమైన వ్యక్తిగా ఉంటూ వివిధ రకాలైన బరువు బాధ్యతల్ని నిర్వహించే వాడుగా వివిధ రకాలైన సమాచారాల్ని సేకరించి ప్రసార ముద్రణా సాధనాలకు, కార్యాలయాలకు చేరవేస్తూ ప్రజల్ని విద్యావంతుల్ని చేయడమే కాకుండా మార్పుని, అభివృద్ధిని సమాజంలో తీసుకువచ్చేవాడుగా ఉంటాడు. సమాజంలో జరుగుతూ ఉన్న వివిధ సన్నివేశాల్ని సంఘటల్ని మనకు చేరవేస్తూ ప్రజల్ని విద్యావంతుల్ని చేయడమే కాకుండా మార్పుని అభివృద్ధిని సమాజంలో తీసుకువచ్చేవాడుగా ఉంటాడు. సమాజంలో జరుగుతూ ఉన్న వివిధ సన్నివేశాల్ని సంఘటల్ని మనకు చేరవేస్తూ వాటిల్లోని మంచి చెడ్డల్ని మనకు విశ్లేషించి చూపెడుతూ మంచిని, నీతిని, నిజాయితీని ప్రోత్సహించేవాడుగా ఉంటాడు. దేశ సమైక్యతని, సమగ్రతని ప్రోత్సహిస్తూ దేశాభ్యుదయానికి పాటు పడేవాడుగా ఉంటాడు. అవినీతిని ఎండ గట్టేవాడుగా ఉంటాడు. అందువల్ల విలేఖరి బాధ్యతాయుతమైన వాడుగా ఉంటూ కొన్ని ప్రత్యేక లక్షణాలను కలిగిన వాడుగా ఉండాల్సిన అవసరం ఉంది.

రిపోర్టర్‌కి ఉండాల్సిన ప్రధానమైన లక్షణాల్లో ప్రాపంచిక పరిజ్ఞానాన్ని కలిగి ఉండడం, చురుగ్గా వేగవంతంగా పనిచేసే సామార్థ్యాన్ని కలిగి ఉండడం. నిష్పాక్షిక దృష్టిని కలిగి ఉండడం, నీతి నిజాయితీని కలిగి ఉండడం, ఓర్పు నేర్పుని కలిగి ఉండడం, ఎంపిక చేసే సామర్థ్యాన్ని కలిగి ఉండడం. చొరవని కలిగి ఉండడం వివిధ రకాలైన వ్యక్తులతో పరిచయాన్ని కలిగి ఉండడం. ఏమి చెయ్యచ్చో, ఏమి చెయ్యకూడదో తెలుసుకొని ఉండడం భాషా పాటవాన్ని వివిధ రకాలైన భాషలతో పరిచయాన్ని కలిగిఉండడం, బాగా రాసే అలవాట్లని కలిగి ఉండడం, అనువాదం చేసే సామార్థ్యాన్ని కలిగి ఉండడం లాంటి లక్షణాలు ప్రధానమై లక్షణాలుగా ఉంటున్నాయి. ఈ లక్షణాలన్నీ విలేఖరిలో ఉంటే అతడు మంచి విలేఖరిగా రాణించే అవకాశం ఎక్కువగా ఉంటుంది.

### 6.3.1. ప్రాపంచిక పరిజ్ఞానాన్ని కలిగి ఉండడం:

విలేఖరి ప్రపంచం నలుమూలలా అన్ని రంగాల్లోను జరిగిన జరుగుతూఉన్నా, జరగబోయే అన్ని విషయాలను తెలిసికొని ఉండాలి. అంటే ప్రపంచంలో అన్ని విషయాలకు సంబంధించిన పరిజ్ఞానాన్ని కలిగి ఉండాలి. ఎందుకంటే వివిధ ప్రాపంచిక విషయాలను గురించి తెలుసుకొని ఉండడం వల్ల వివిధ విషయాలకి సంబంధించిన వివరాల్ని ప్రతిరోజు అతడు రిపోర్ట్ చేయాల్సిన అవసరం అతనికి ఉంటుంది. వాటికి సంబంధించిన వివరాల్ని చక్కగా నివేదించడానికి వీలుంటుంది. అందువల్ల ప్రపంచంలో నలుమూలల్లో జరిగిన, జరుగుతూ ఉన్న జరగబోయే వివిధ విషయాలకు సంబంధించి, కనీస పరిజ్ఞానం లేదా ప్రాథమిక పరిజ్ఞానాన్ని అయినా సరే విలేఖరి కలిగి ఉండాల్సిన అవసరం ఉంది. విలేఖరి తన చుట్టూ ఉన్న ప్రపంచంలోని సాంఘిక, ఆర్థిక, రాజకీయ, సాంస్కృతిక, వైజ్ఞానిక, విద్య, వైద్య, వ్యావసాయిక, సాంకేతిక నీతి నియమాలు, ఆటపోటీల, నేర, చట్ట, ప్రకృతి పరమైన, వింతలు, విడ్డూరాలకు సంబంధించిన వివిధ విషయాల్ని గూర్చిన వివరాల్ని ఆయా సంఘటనల్ని సన్నివేశాల్ని గూర్చిన వివరాల్ని సేకరించి సమాచారాల చేరవేత కేంద్రాలకు తన నివేదికల్ని పంపుతూ ఉండాలి. కాబట్టి వీటన్నిటిని గూర్చిన పరిచయాన్ని విధిగా కలిగి ఉండాలి. వివిధ చారిత్రక సంఘటనల్ని వివిధ చారిత్రక వ్యక్తుల్ని వివిధ సంఘటనలను జరిగిన తారీఖుల్ని ఖచ్చితంగా తెలిసిన వారుగా కూడా విలేఖరి ఉండాలి. కాబట్టి విలేఖరి వివిధ విషయాలకి సంబంధించిన సామాన్యమైన పరిజ్ఞానాన్ని G.K. ని (General Knowledge) విధిగా కలిగి ఉండాలి.

విలేఖరికి కొన్ని సందర్భాల్లో కొన్ని ప్రత్యేకమైన రంగాలను (Specific Fields) సంబంధించిని విలేఖరిగా మాత్రమే పనిచేయాల్సిన అవసరం ఉంటుంది. కాబట్టి ఆయా రంగాలకు సంబంధించిన ప్రత్యేక పరిజ్ఞానాన్ని అర్హతల్ని కలిగిన వాడుగా కూడా విలేఖరి ఉండాలి. పాత్రికేయత్వంలో కొన్ని ప్రత్యేక ప్రాధాన్యాన్ని సంతరించుకొన్న రంగాలు లేదా అంశాలుంటాయి. ఉదాహరణకు విద్య, వైద్య సాంస్కృతిక, న్యాయ, చట్ట, వ్యాపార, ఆటల పోటీలు, పిల్లలు, స్త్రీలు, యువకులు, వృద్ధుల లాంటి రంగాలు, ఇలాంటి అంశాలకు సంబంధించి వివిధ సమాచారాల చేరవేత సాధనాల్లో వివిధ రూపాల్లో సమాచారాల చేరవేత కొనసాగుతూ ఉంటుంది. ఈ రంగాలకు సంబంధించి వివిధ సమాచారాల చేరవేత సాధనాల్లో వివిధ రూపాల్లో సమాచారాల చేరవేత కొనసాగుతూ ఉంటుంది.

ఈ రంగాలకు సంబంధించి ప్రత్యేక పత్రికలు కూడా కొన్ని వెలువడి ఉంటాయి. కొన్ని ప్రత్యేక కార్యక్రమాలు, ప్రసార సాధనాల్లో ప్రసారమవుతూ ఉంటాయి. కాబట్టి ఇలాంటి విషయాల్లో ఒకటి, రెండు అంశాలకు సంబంధించి ప్రత్యేక పరిజ్ఞానాన్ని కలిగినవాడుగా కూడా విలేఖరి ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉంది. విదేశీ రిపోర్టర్స్‌గా కూడా కొన్ని సందర్భాల్లో విలేఖరులు పని చేయాల్సిన అవసరం ఉంటుంది. కాబట్టి ఆయా దేశాలకు సంబంధించిన చారిత్రక, సాంఘిక, సాంస్కృతిక, ఆర్థిక రంగాలకు సంబంధించిన ప్రత్యేక పరిజ్ఞానాన్ని కూడా విలేఖరి కొన్ని సందర్భాల్లో కలిగి ఉండాలి. వివిధ రంగాలకు సంబంధించిన విద్యార్హతల్ని ఇతర అర్హతలతో పోటీ కలిగి ఉంటే అతడు మంచి ప్రత్యేకమైన రిపోర్టర్‌గా, విదేశీ విలేఖరిగా (Foregin Reporters) రాణించే అవకాశం ఉంటుంది.

చురుగ్గా వేగవంతంగా పనిచేసే సామర్థ్యాన్ని కలిగి ఉండడం రిపోర్టర్ తెలివి కలిగినవాడుగా చురుగ్గా వేగవంతంగా పనిచేసే సామర్థ్యాన్ని కలిగి ఉండాలి. కరుకుదనం, చురుకుదనం లేకపోతే విలేఖరి రాణించలేడు. పత్రికలు ప్రధానంగా రోజువారీ వెలువడే దినపత్రికలు ఏరోజు సమాచారాన్ని ఆరోజే నివేదించాలని కోరుకొనేవిగా ఉంటాయి. కాబట్టి ఎప్పుడు జరిగిన సంఘటనల్ని అప్పుడే వీలున్నంత తొందరగా రిపోర్టర్ నివేదించాల్సిన అవసరం ఉంటుంది. అందువల్ల విలేఖరి చురుకైనవాడుగా ఉంటూ చాలా వేగవంతంగా పని చేసేవాడుగా ఉండాలి. సోమరిపోతుతనం, బద్ధకవిత్వం విలేఖరికి అసలు

పనికి రావు. వివిధ ప్రాంతాల నుంచి వివిధ కాలాల్లో వివిధ విషయాల్ని సేకరించి నివేదించేవాడుగా విలేఖరి ఉంటాడు. కాబటి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అనేలాకాకుండా వేగంగా పనిచేసేవాడుగా, వివిధ సమయాల్లో వివిధ ప్రాంతాల్లో తిరగ్గలిగి సమాచారాలను చేరవేసే వాడుగా ఉండాలి. వివిధ సమాచారాల చేరవేత సాధనాల మధ్య గట్టి పోటీ కూడా ఉంటుంది. కాబట్టి అందరి కంటే ముందు సమాచారాల్ని సేకరించి పంపాల్సిన అవసరం ఉంటుంది. కాబట్టి విలేఖరికి వేగం అవసరం రిపోర్టర్ సమాచారాల్ని ఎప్పుడుపడితే అప్పుడు ఎక్కడ పడితే అక్కడ క్రిక్కిరిసిన జనాల మధ్య విమానాల్లో తెల్లవారు జామునో ఏ మూడు గంటలకో ఏ విమానాశ్రయాల్లో రాత్రి పదకొండు గంటలకో రెండు మూడు నిమిషాల్లో సేకరించాల్సిన అవసరం ఉంటుంది. కాబట్టి విలేఖరికి వేగం చురుకుదనం అవసరమే.

రిపోర్టర్ సమాచారాల్ని నోట్స్ రూపంలో కానీ, టేపుల రూపంలో కానీ, ఇంటర్వ్యూల రూపంలో కానీ సేకరిస్తూ ఉంటాడు. ఆ సేకరించిన దాన్ని తిరిగి వ్రాసుకోవాలి. ఆ సమాచారాన్ని ఆయా పత్రికల డెడ్‌లైన్‌లోపు అంటే పత్రికా కార్యాలయంలో పత్రిక ముద్రణకు ఒకటి లేదా రెండు గంటల ముందుగానే పత్రికా కార్యాలయానికి, రేడియో, టి.వి.లకు చేరవేయాల్సిన అవసరం విలేఖరికి ఉంటుంది. కాబట్టి విలేఖరికి చురుకుదనం వేగం అవసరం.

### 6.3.2. ధైర్యసాహసాల్ని కలిగి ఉండడం:

విలేఖరి లేదా రిపోర్టర్ కొన్ని సందర్భాల్లో ధైర్యసాహసాల్ని ప్రదర్శించాల్సినవాడుగా కూడా ఉండాలి. కొన్ని ప్రత్యేకమైన జర్నలిజం (Investigative Journalism) ధైర్యసాహసాల్ని కోరుకొనేవిగా ఉంటాయి. ఏదైనా నేరాలకి సంబంధించిన అవినీతికి సంబంధించిన అంశాల్ని వెలికితీసి ప్రజల ముందుకు వాటిని తీసుకువచ్చి అలాంటి అవకతవకలకు పాల్పడుతున్న వాళ్ళను పోలీసులకు, ప్రభుత్వానికి అప్పచెప్పాల్సిన అవసరం కూడా రిపోర్టర్‌లకి ఉంటుంది. ఇలాంటి విషయాల్ని శోధించి, అన్వేషించి వెలికితీసి బహిరంగపరిచే జర్నలిజాన్ని అన్వేషణార్థకమైన పాత్రికేయత్వం (Investigative Journalism) అని వ్యవహరిస్తారు. ఇలాంటి సమాచారాన్ని సేకరించి నివేదించడానికి విలేఖరికి కొంత గుండె ధైర్యం మరికొంత సాహసాలు చేసే సామర్థ్యం, నేర్పు బాగా అవసరమైనవిగా ఉంటాయి.

విలేఖరులు కొన్ని సందర్భాల్లో ఏక్సిడెంట్లని, హత్యల్ని, ఆత్మహత్యల్ని గూర్చి నివేదించాల్సిన అవసరం ఉంటుంది. గృహదహనాల్లో కాలిపోయిన శవాన్ని, భూకంపాల్లో చనిపోయిన దుర్వాసన వస్తున్న శవాల్ని ఫోటోలు తీసి వాటి వివరాల్ని కూడా సేకరించి నివేదించాల్సిన అవసరం ఉంటుంది. మార్చురీల్లో శవాల్ని, పూడ్చిపెట్టి వెలికితీసిన శవాల్ని కూడా కొన్ని సందర్భాల్లో విలేఖరి ఫోటలు తీసి పంపించాల్సిన అవసరం ఉంటుంది. ఇంతేకాకుండా చాలా పెద్ద మనుషులుగా చలామణి అవుతూ ముఖ్యమయిన వ్యక్తులుగా ఉంటూ అవినీతి కార్యకలాపాలను కొనసాగిస్తున్నప్పుడు చాలా ప్రముఖమైన వ్యక్తుల రహస్య ప్రేమ వ్యవహారాలు, శృంగార కార్యకలాపాలు వంటి అంశాల్ని కూడా విలేఖరి సేకరించి పంపాల్సి వచ్చినప్పుడు ధైర్యసాహసాల్ని ప్రదర్శించాల్సిన అవసరం ఉంటుంది. ఇంతేకాకుండా రాజకీయ నాయకుల, మంత్రుల అవినీతి కార్యకలాపాల్ని కూడా నిషేదించాల్సి వస్తుంది. రౌడీషీటర్లు, టెర్రరిస్టులు, మాఫియా గ్యాంగులకు సంబంధించిన అంశాల సేకరణ నివేదనల్లో ఆయా వ్యక్తులు విలేఖరి ధైర్యసాహసాల్ని కలిగిన వ్యక్తిగా ఉండి చాటుమాటుగా, రహస్యంగా జరుగుతూ ఉన్న అనేక అసాంఘిక అంశాల్ని, కుంభకోణాల్ని, స్కాముల్ని ధైర్యసాహసాలతో ప్రజల ముందుకు తీసుకువచ్చి వాటిని ఎండ గట్టేవాడుగా ఉండాలి.

**6.3.3. ఇరవై నాలుగు గంటలు పని చేసే సామర్థ్యాన్ని కలిగి ఉండడం:**

విలేఖరులకి పని చేసే గంటలు ఇతర ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగస్థులకు ఉన్నట్లుగా ఐదు గంటలు లేదా ఎనిమిది గంటలుగా ఉండవు. పత్రిక విలేఖరులకు ఎనిమిది గంటలు పనిచేసే సమయంగా నిర్ణయించినప్పటికీ ఇరవై నాలుగు గంటలూ పని చేయాల్సిన అవసరం ఉంటుంది. పొద్దు పొడిచింది మొదలుకొని పొద్దుకూకేదాకా పల్లెల్లోనూ, పట్టణాల్లోనూ, ప్రకృతిలోనూ, అంతరిక్షంలోనూ ఏదో ఒక కార్యమో, సంఘటనో జరుగుతూనే ఉంటుంది. పగటిపూట కాకుండా రాత్రిపూట కూడా ఎన్నో అవాంఛనీయ కార్యకలాపాలు అసాంఘిక కార్యకలాపాలు జరుగుతూ ఉంటాయి, వీటినన్నింటిని విలేఖరి సేకరించి నివేదిస్తూ ఉండాలి. రాత్రిపూటల్లో పది, పదకొండు, పన్నెండు గంటల దాకా లేదా తెల్లవారేదాకా ఎన్నో సభలు, సమావేశాయి, చర్చలు, గోష్ఠి కార్యక్రమాలు, వేడుకలు, ఉత్సవాలు నిర్వహించబడుతూ ఉంటాయి. వీటన్నింటికీ సంబంధించిన సమాచారాన్ని వాళ్ళ ఆహ్వానాల మేరకు లేదా అవసరం మేరకు సేకరించి నివేదించాల్సిన అవసరం రిపోర్టర్‌కి ఉంటుంది.

ఇలాంటి సందర్భాల్లో నా పని గంటలు ఎనిమిదే అని విలేఖరి భీష్మించుకొని కూర్చోడానికి విలేఖరికి అవకాశం తక్కువ. ఇలా విలేఖరి తన పని గంటల విషయంలో పట్టుబట్టి కూర్చోవడం వల్ల చాలా విషయాల్ని సేకరించి నివేదించడానికి అతనికి అవకాశం తక్కువగా ఉంటుంది. వివిధ విషయాలు కవర్ (Cover) కావు. పత్రికా కార్యాలయాల్లోనూ, రేడియో, టెలివిజన్ లాంటి ప్రసార సాధనాల కార్యాలయాల్లోను వివిధ విషయాల్ని లేదా వార్తల్ని చేరే వేయడానికి ఆఖరి సమయం (డెడ్‌లైన్) ఒకటుంటుంది. అది ఎనిమిది గంటల నుంచి రెండు గంటల దాకా ఉన్న సమయంలో ఏదేమైనా కావొచ్చు అలోగా జరిగిన వివిధ విషయాల్ని విధిగా విలేఖరి నివేదించాల్సిన అవసరం ఉంటుంది. కాబట్టి విలేఖరులు ఇరవై నాలుగు గంటల్లో (Round the clock) విసుగూ, విరామం లేకుండా పని చేయాల్సిన వాళ్ళుగా ఉంటారు.

**6.3.4. నిష్పాక్షిక దృష్టిని కలిగి ఉండడం:**

విలేఖరికి పక్షపాత దృష్టి ఉండకూడదు. విలేఖరి తన రాగద్వేషాలకతీతంగా, తన ఇష్టాయిష్టాలకు అతీతంగా పని చేయాల్సిన వ్యక్తిగా ఉంటాడు. రిపోర్టర్‌లకి వివిధ సాంఘిక, ఆర్థిక, రాజకీయ, సాంస్కృతిక విషయాల్లో తమవంటూ కొన్ని అభిమానాలు, ద్వేషాలు ఉంటాయి. అయినప్పటికీ అలాంటి విషయాల్లో తన అభిమానాలు, అయిష్టాల్ని బట్టి కాకుండా ఇతరుల అభిప్రాయాల్ని బట్టి ఆయా విషయాల్ని ఉన్నది ఉన్నట్లుగా నివేదించాల్సిన అవసరం విలేఖరులకు ఉంటుంది. విలేఖరుకి ఏవిషయాన్ని తన వ్యక్తిగత అభిప్రాయంతో కానీ, అభిమానంతో కానీ, దురభిమానంతో కానీ నివేదించకూడదు విలేఖరి తామరాకుపైన నీటిబొట్టుగా ఉండాలి.

కొన్ని సమాచారాల చేరవేత సాధనాలు ఏవో ఒక రాజకీయ పక్షాన్ని సపోర్టు చేసేవిగా ఉంటాయి. అలాంటి సందర్భాల్లో కూడా రిపోర్టర్లు తమ నివేదికల్ని నిష్పాక్షిక దృక్పథంతో అంటే ఏ పక్షపాత వైఖరి అవలంభించకుండా పంపే వాళ్ళుగా ఉండాలి అప్పుడే అతనికి విలేఖరిగా మంచి పేరు ప్రతిష్టలు వచ్చి రాణించగలుగుతాడు. విలేఖరులు కొన్ని సందర్భాల్లో కొన్ని విషయాల్ని దాచిపెట్టడం లేదా తొక్కిపెట్టడం అణచివేయడం, కొన్ని విషయాల్ని మాత్రమే బహిరంగ పరచడం, కొన్ని విషయాల్ని వక్రీకరించి రాయడం లాంటి పనుల్ని చేయకూడదు. వాస్తవమైన బహిర్గతం చేయాల్సిన అవసరం ఉన్న అన్ని విషయాలను ఉన్నవి ఉన్నట్లుగా నివేదించేవాడుగా విలేఖరి ఉండాలి. నందిని పంది చేసి, మసిపూసి మారేడు గాయ చేసి, తిమ్మిని బొమ్మి చేసి నివేదనల్ని రూపొందించి పంపేవాడుగా విలేఖరి ఉండకూడదు విలేఖరి ఎలాంటి ప్రలోభాలకి లోను కాకుండా, అమ్ముడు కాకుండా ఉండాల్సినవాడుగా కూడా ఉండాలి. అప్పుడే అతడు మంచి విలేఖరిగా రాణించగలుగుతాడు.

**6.3.5. నీతి నిజాయితీలను కలిగి ఉండడం:**

విలేఖరుల మనలాగే ఈ సమాజంలో ఉంటున్న వాళ్ళే వాళ్ళు ఎక్కడి మన కంటే భిన్నంగా వచ్చిన వాళ్ళు కాదు కాబట్టి వాళ్ళలో కూడా మనలాగే స్వార్థం, ఆశ, పదవీ వ్యామోహం లాంటి మానవ సహజమైన అంశాలుంటాయి. కానీ అలాంటి వాటి విషయాలలో తగిన జాగ్రత పడాల్సిన బాధ్యతాయుతమైన వాళ్ళుగా విలేఖరులు ఉండాలి రిపోర్టర్ల చుట్టూ రకరకాల మనుషులుంటారు. వాళ్ళలో సన్నిహితంగా మెలిగి తన పనిని తను నిర్వర్తించేవాడుగా విలేఖరి ఉంటాడు. ఎన్నో ప్రలోభాల్ని వాళ్ళు ఎరగా చూపించి తమ పని తాము కొనసాగించేవాళ్ళుగా ప్రజలుంటారు. పలానా విషయాన్ని అణచి పెట్టమని, పలానా విషయాన్ని బాగా ఫోకస్ చేసి వ్రాయమని వివిధ రకాలైన వత్తిళ్ళను తీసుకవస్తూ ఉంటారు, లంచం, మంచం, కంచం మందులాంటి అంశాల్ని ఎరగా చూపి విలేఖరులను ప్రలోభపెడుతూ ఉంటారు.

వీటి జోలికి పోకుండా విలేఖరులు నీతి నిజాయితీ కలిగిన వ్యక్తులుగా ఉండాలి. ఎందుకంటే సమాచారాల చేరవేత సాధనాలు మంచిని ఆశిస్తూ మంచికి, అభివృద్ధికి ప్రాధాన్యాన్నిచ్చేవిగా ఉంటాయి. అలాంటి వాటిల్లో పని చేసే విలేఖరులు కూడా అలాగే మసలు కోవాలి. అంతేకాకుండా ప్రజలు కూడా నీతిగా నిజాయితీగా ప్రవర్తిస్తూ ఉంటారు. వాస్తవాల్ని కోరుకొంటూ ఉంటారు. కాబట్టి విలేఖరి నీతి నిజాయితీతో ప్రవర్తించేవాడుగా ఉండాలి. అప్పుడే తనకు తాను పనిచేసే సమాచారాల చేరవేత సాధనాలకి మంచి పేరు ప్రతిష్టలు ఈ సమాజంలో ఏర్పడుతాయి.

**6.3.6. ఓర్పునేర్పుని కలిగి ఉండడం:**

విలేఖరి సహనశీలిగా ఉండాలి. విలేఖరికి ఓర్పు ఓపిక ఎంతో అవసరం. నేర్పు కూడా ఇంతే అవసరం కొన్ని సందర్భాల్లో మంత్రుల రాకకోసం లేదా ప్రముఖుల రాక కోసం సభలు, సమావేశాల కోసం, విలేఖరి గంటల తరబడి వేచి ఉండాల్సిన అవసరం ఉంటుంది అన్నీ అనుకొన్న ప్రకారం సరైన సమయానికి జరగవు ఎన్నో అవాంతరాలు అడ్డంకులు ఎదురౌతూ ఉంటాయి. కాబట్టి విలేఖరి ఓపిక కలిగిన వ్యక్తిగా ఉండాలి. విసుగు కలిగిన వాడుగా ఉండకూడదు. పంక్చువాలిటీ పాటించడంలో మన వాళ్ళ స్వభావాల్ని గమనించి ఓపికతో మసలుకొనేవాడుగా విశేఖరులుండాలి అట్ల సరైన సమయానికి తాను వెళ్ళకుండా మనవాళ్ళు సంగతి తెలుసు కదా పంక్చువాలిటీ విషయంలో పట్టింపులు లేనివాళ్ళు కదా అని ఆలస్యంగా వెళ్ళకూడదు. ఎందుకంటే చాలా సందర్భాల్లో అనుకొన్నవి అనుకొన్నట్లుగానే జరుగుతూ ఉంటాయి.

విలేఖరికి ఓర్పుతో పాటు నేర్పు లేదా ప్రావీణ్యం కూడా ఉండాలి. పాండిత ప్రకర్షలు ఉంటేనే చాలవు. దానికా పాటు మంచి నేర్పు ఉండాలి. ఎవరితో ఎలా మసలుకోవాలి? ఏయే విషయాల్ని ఎలా రాబట్టుకోవాలి. ఎవర్ని కలవాలి. ఎవర్ని కలవకూడదు అనే విషయాల్ని బాగా తెలిసి మెళకువ కలిగిన వ్యక్తిగా రిపోర్టర్ ఉండాలి, అప్పుడే అతడు మంచి రిపోర్టర్‌గా రాణించగలుగుతాడు. విసుక్కొనే వాడుగా, ఓపిక లేని వ్యక్తిగా విలేఖరి ఉంటే తనకు కావాల్సిన సమాచారాల్ని అతడు పొందలేడు. అందరూ అతన్ని విసుక్కొంటారు, చివాట్లు తప్పవు.

**6.3.7. ఎంపిక చేసే సామర్థ్యాన్ని కలిగి ఉండటం:**

విలేఖరి వివిధ విషయాల్ని, వాటి ప్రాముఖ్యాన్ని బట్టి సేకరించి నివేదిస్తూ ఉంటాడు. కాబట్టి అలాంటి వాటిని గుర్తించి ఎంపిక చేసుకొని వాటిని నిందించేవాడుగా విలేఖరి ఉండాలి. ఈ సమాజంలో ఎన్నో విషయాలు సంఘటనలు, సన్నివేశాలు, సభలు, సమావేశాలు జరుగుతూ ఉంటాయి. వాటిల్లో ఏవి ప్రధానమైనవి, ఏవి అప్రధానమైనవి అనే అంశాల్ని

గురించి అందులో ఎక్కువ వార్తా విలువల్ని కలిగిన వాటిని ఎక్కువగా పాఠకులు, శ్రోతలు లేదా ప్రేక్షకులు కోరుకొనే వాటిని గుర్తించి అవసరమైన వాటిని ఎంపిక చేసుకొని వాటిని సమగ్రంగా నివేదిస్తూ ఉండాలి. అవసరమైన చిన్న చిన్న విషయాల్ని వదిలి వేస్తూ ఉండాలి. అప్పుడే అతడు మంచి విలేఖరిగా రాణిస్తాడు. తాను విభేదించాల్సిన అంశాలు ఐదు 'W' లో 'H' కు సమాధానం ఉంటేనే చెప్పేవిగా ఉన్నాయా లేదా అనే విషయాన్ని కూడా విలేఖరి గమనించాలి. వార్తా విలువల్లో $5W^5$, H, కు సమాధానం ఉంటేనే అది సంపూర్ణమైన నివేదన అవుతుంది. లేకపోతే అది పాక్షికమైన నివేదన అవుతుంది. కాబట్టి విలేఖరి వార్తా విలువల్ని ప్రాముఖ్యాన్ని, ప్రాధాన్యాన్ని బట్టి వివిధ విషయాలను ఎంపిక చేసుకుని నివేదించగలిగినవాడుగా ఉండాలి. అప్పుడే అతడు మంచి రిపోర్టర్‌గా రాణిస్తాడు.

**6.3.8. చొరవని కలిగి ఉండడం:**

విలేఖరి మంచి చొరవను కలిగినవాడుగా ఉండాలి. తాను విషయాల కోసం కలవాల్సిన వ్యక్తులతో చొరవగా వెళ్ళి మాట్లాడగలిగేవాడుగా ఉండాలి. సంశయాన్ని డోలాయమానాన్నీ కలిగుండకూడదు అటో ఇటో తేల్చుకొనేవాడుగా ఉండాలి. కలుద్దామా వద్దా అనే సంశయంతో విలేఖరి ఉన్నట్లైతే తాను కలవాల్సిన వ్యక్తి వెళ్ళిపోవచ్చు. ఆ పుణ్యకాలం కాస్తా అయిపోతుంది. ఇప్పుడు కాదులే ఇంకొకసారి కలవొచ్చు అనే తాత్సారం చేసే వాడుగా విలేఖరి ఉండకూడదు. ఇలాగే సభలు, సమావేశాలకు హాజరవ్వాల్సిన విషయంలో కుండా ఊగిసలాట పనికిరాదు. సభలు, సమావేశాలు జరుగుతూ ఉన్న ప్రదేశాలకు ఏలాగో ఓలాగ వెళ్ళి ముందు వరుసలో కూర్చుని తనకు కావాల్సిన సమాచారాన్ని సేకరించుకోవాలి. మంత్రుల్ని, ముఖ్యమంత్రుల్ని అవసరమైనమేర ముందుగానే ఆపాయింట్‌మెంట్ తీసుకొని మరీ కలుస్తూ ఉండాలి. ఇలాగే పెద్ద పెద్ద వాళ్ళైన సినిమా స్టార్స్‌ను, క్రికెట్ ప్లేయర్స్ లాంటి వాళ్ళను కూడా, వాళ్ళంతా చాలా పెద్ద పెద్ద వాళ్ళని తాను చిన్న పాత్రికేయుడని సందేహించకుండా అలాంటి వాళ్ళను కూడా కలసి సమాచారాలను రాబట్టుకొనే చొరవ విలేఖరికి అత్యంత అవశ్యకమైందిగా ఉంటుంది.

**6.3.9. వివిధ రకాలైన వ్యక్తులతో పరిచయాన్ని కలిగి ఉండడం:**

విలేఖరి తనకు అప్పగించబడిన ప్రాంతంలో తనకు అప్పగించబడిన రంగంలో ఉన్న వివిధ వ్యక్తులతో పరిచయాన్ని కలిగి ఉండాలి. ఎందుకంటే వాళ్ళతో ఎప్పుడైనా తనకు అవసరం రావొచ్చు. అప్పుడు కొత్తగా వెళ్ళి వాళ్ళతో పరిచయం చేసుకోవడం కంటే ముందుగానే అలాంటి వాళ్ళతో పరిచయాన్ని కలిగి ఉండడం మంచిది ఉన్నట్లుండి విషయాల కోసం కొత్తవారిని కలిసినపుడు వాళ్ళు మనకు సరైన సమాచారాన్ని ఇవ్వరు. మన మీద నమ్మకం ఉండదు. అందువల్ల విలేఖరులు తాను పనిచేస్తున్న ప్రాంతంలో లేదా తనకు అప్పచెప్పబడిన న్యూస్ బీట్స్‌లో ఉన్న వ్యక్తుల్ని గురించి బాగా తెలిసి ఉండడం. వాళ్ళతో మంచి పరిచయాన్ని కలిగి ఉండడం. వాళ్ళ ఫోన్ నెంబర్లని, ఇంటి అడ్రసుల్ని చేస్తున్న ఉద్యోగంలాంటి వివరాల్ని కలిగి ఉండడం ఎంతైనా అవసరం. అప్పుడే ఎలాంటి ఇబ్బందులు లేకుండా వాళ్ళ దగ్గర నుంచి విలేఖరి పొందగలుగుతాడు అన్ని విషయాల్ని సమగ్రంగా నివేదించగలుగుతాడు.

**6.3.10. ఏమి చెయ్యొచ్చో, ఏమి చెయ్యకూడదో తెలిసికొని ఉండడం:**

విలేఖరి తనను గూర్చి తన విధుల్ని గూర్చి తన పరిధి పరిమితుల్ని గూర్చి కూడా బాగా తెలుసుకొన్నవాడై ఉండాలి. తాను విలేఖరి కదా అని ఎక్కడికైనా వెళ్ళోచ్చు, ఏమైనా చెయ్యొచ్చు అనే అహంభావం విలేఖరికి ఉండకూడదు. కొన్ని ప్రాంతాలు, కొన్ని అంశాలు అందరికీ అనుమంతించబడినవిగా ఉంటాయి. మరికొన్ని ప్రాంతాలు అంశాలు విలేఖరులకి

మాత్రమే అనుమతించబడినవిగా ఉంటాయి. కొన్ని ప్రాంతాలు, కొన్ని విషయాలు విలేఖరులకు కూడా అనుమతించబడి ఉండవు. కాబట్టి వాటి విషయాల్లో తగిన జాగ్రత్తలు పడేవాడుగా విలేఖరి ఉండాలి.

కొన్ని సమాచారాలు తెరవబడినవిగా (Open records or documents) ఉంటాయి. కొన్ని సమాచారాలు మూయబడినవిగా ఉంటాయి. వీటిని గురించి సరైన పరిజ్ఞానం విలేఖరికి అవసరం. కొన్ని ప్రాంతాలు భద్రత దృష్ట్యా విలేఖరులకు సైతం నిషేధిత ప్రాంతాలుగా ఉంటాయి. కొన్ని Meetings కూడా ఇలాగే విలేఖరుల్ని అనుమతించవు. కొన్ని విషయాలు విలేఖరులకి బహిర్గతం చేయబడిన వాటిపైన కూడా నిషేధం ఉంటుంది. కొన్ని పత్రికల వాళ్ళ కోసం కాదు అని చెప్పబడుతూ ఉంటాయి. కాబట్టి ఇలాంటి వాటిని విలేఖరి సందర్శించకూడదు, నివేదించకూడదు. బడ్జెట్లో ఏమైనా వస్తువుల ధరలు తగ్గిస్తున్నట్లు పెంచుతున్నట్లు విలేఖరికి సమాచారం ముందుగానే లీక్ అయి ఉంటుంది. అలాంటి విషయాల్ని ఆయా బడ్జెట్లు ప్రవేశ పెట్టేలోపు విలేఖరికి బహిర్గతం చెయ్యకూడదు, గోప్యంగానే ఉంచాలి. లేకుంటే ఇబ్బందుల్ని, శిక్షల్ని ఎదుర్కొనాల్సి వస్తుంది. కాబట్టి విలేఖరి తాను ఏమి చెయ్యచ్చో ఏమి చెయ్యకూడదో అనే విషయాన్ని బాగా తెలుసుకొన్నవాడుగా ఉండాలి. అప్పుడే అతడు మంచి విలేఖరిగా రాణిస్తాడు.

### 6.3.11. భాషా పాటవాన్ని వివిధ భాషలలో పరిచయాన్ని కలిగి ఉండడం:

బాగా వ్రాసేవాడే విలేఖరి. కాబట్టి తాను పనిచేస్తున్న పత్రికకు, ప్రసార సాధనాలకి సంబంధించిన భాషను బాగా తెలుసుకొన్నవాడుగా ఉండాలి. భాషలోని మెళకువల్ని జాతీయాలను సామెతలను, సూక్తుల్ని బాగా తెలిసినవాడైతే, మంచి చదివించగలిగే భాషను ఉపయోగించి పాఠకుల్ని శ్రోతల్ని ప్రేక్షకుల్ని ఆకట్టుకొనేలా తన రిపోర్టుల్ని రూపొందించగలిగిన వాడుగా విలేఖరి ఉంటాడు. భాషకు సంబంధించిన అక్షర పరిజ్ఞానాన్ని, వ్యాకరణ మర్యాదల్ని, పదాల స్పెల్లింగుల్ని బాగా తెలిసినవాడుగా విలేఖరి ఉండాలి. అంతేకాదు వాక్య నిర్మాణం రీతుల్ని కూడా తెలిసినవాడుగా విలేఖరి ఉండాలి. చిన్న చిన్న వాక్యాలతో బాగా అర్థమయ్యే రీతిలో స్పష్టంగా, సరళంగా తన నివేదికల్ని వ్రాసేవాడుగా విలేఖరి ఉన్నప్పుడే అతడు మంచి విలేఖరిగా రాణించే అవకాశం ఉంటుంది.

దీంతోపాటు విలేఖరికి తన మాతృభాష కంటే భిన్నమైన ఆంగ్లం, హిందీ, ఉర్దూ, ఇతర ప్రాంతీయ భాషలతో మాట్లాడటం, రాయడం, చదవడం వంటి ప్రాథమిక అంశాలైనా తెలిసినవాడుగా ఉండాలి. ఎందుకంటే విలేఖరికి అప్పచెప్పిన ప్రాంతంలో వివిధ మాతృభాషలకు చెందిన ప్రజలుంటారు. వాళ్ళతో తన భాషలోనే మాట్లాడటం కంటే వాళ్ళ భాషల్లో మాట్లాడితే వాళ్ళ ప్రతిస్పందనలు బాగుంటాయి. తాను చెప్తుతున్న అంశాల్ని విలేఖరి బాగా అర్థం చేసుకోగలుగుతారు. అందువల్ల విలేఖరికి ఒక భాషతోనే కాకుండా భిన్న భాషలతో పరిచయాన్ని కలిగి ఉండడం అవసరమైన అంశంగా ఉంటుంది.

### 6.3.12. అనువాదం చేసే సామర్థ్యాన్ని కలిగి ఉండడం:

అనువాదం ఒక కళ కాబట్టి అనువాదం చేయడం అంటే ఏంటి అనువాదాలు ఎలా చెయ్యాలి అనే విషయాలను బాగా తెలిసిన కళాకారుడుగా విలేఖరి ఉండాలి. సేకరించాల్సిన సమాచారాలు ఒకే భాష మాట్లాడే వ్యక్తుల దగ్గర నుంచి భిన్న భాషలు మాట్లాడే ప్రాంతాల నుంచి, వివిధ విషయాలు లేదా సమాచారాలు లభిస్తూ ఉంటాయి. విషయ ప్రాధాన్యాన్ని బట్టి విలేఖరి వేరే భాషల్లో దొరికే సమాచారాలు లభిస్తూ ఉంటాయి. విషయం ప్రాధాన్యాన్ని బట్టి విలేఖరి వేరే భాషల్లో దొరికే సమాచారాన్ని అప్పటికప్పుడు అనువాదం చేసి తన నివేదికల్ని పంపుతూ ఉండాలి. కాబట్టి విలేఖరికి ఒక భాషలో దొరికిన

సమాచారాన్ని ఇంకొక భాషలోకి అనువదించాల్సిన అవసరం వస్తుంది. అనువాదానికి సంబంధించిన అనువాదంలో ఎదురయ్యే వివిధ సమస్యల్ని వాటి పరిష్కార మార్గాల్ని కూడా విలేఖరి బాగా తెలిసిన వాడుగా ఉంటే మంచి అనువాదాల్ని ప్రజలకు అందించగలిగిన వాడవుతాడు. మంచి మంచి విషయాల్ని విడిచిపెట్టకుండా అనువాదం చేసి ప్రజల ముందుంచగలిగిన వాడవుతాదు.

కాబట్టి విలేఖరి మంచి అనువాద సామర్థ్యాన్ని కలిగి ఉండి, మంచి అనువాదాల్ని మనకు అందించగలిగిన వాడుగా ఉండాల్సిన అవసరం ఉంది. అప్పుడే అతడు మంచి విలేఖరిగా రాణించగలుగుతాడు.

## 6.4. రాదగిన ప్రశ్నలు:

1) రిపోర్టర్‌కు ఉండాల్సిన అర్హతల్ని లక్షణాల్ని తెలుపండి?

2) రిపోర్టింగ్ అంటే ఏంటో తెలిపి రిపోర్టర్ అర్హతల్ని, లక్షణాల్ని వివరించండి?

3) మంచి రిపోర్టర్‌కి ఉండాల్సిన అర్హతల్ని లక్షణాల్ని తెలుపండి?

## 6.5. ఆధార గ్రంథాలు:

1) ఆధునిక జర్నలిజం - సి. హెచ్. దయానంద్, సి. హెచ్. మనోహర్ స్ఫూర్తి ఆర్ట్ థియేటర్ ప్రచురణ-హైదరాబాద్ - 1996.

2) వార్త రచన సూత్రాలు, సూచనలు - కె. రామచంద్రమూర్తి, ప్రజాశక్తి బుక్‌హౌస్, విజయవాడ - 1996.

3) జర్నలిజం పరిచయం - డా॥ బూదరాజు రాధాకృష్ణ, విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్ హైదరాబాద్ - 1996.

4) సమాచారాల చేరవేత - పాత్రికేయత్వం - డా॥ ఎస్.జి.డి. చంద్రశేఖర్, ఎస్.జి.డి. పబ్లికేషన్స్ తిరుపతి - 1987.

**- డా॥ పిల్లి వాసు**

పాఠం - 7

# రిపోర్టర్ విధులు-బాధ్యతలు-రిపోర్టింగ్‌లో ప్రత్యేకతలు

విషయ క్రమం:


7.0. ఉపోద్ఘాతం

7.1. రిపోర్టర్ – విధులు

7.1.1. న్యూస్ బిట్లను కవర్ చేస్తూ ఉండటం

7.1.2. తాను రిపోర్ట్ చేసిన అంశాల్ని వివిధ పత్రికల్లోని అంశాలను గమనిస్తూ ఉండటం

7.1.3. రిపోర్టింగ్‌కు అవసరమైన సాధన సామాగ్రిని కలిగివుండటం

7.2. రిపోర్టర్ బాధ్యతలు

7.3. రిపోర్టింగ్‌లోని రకాలు

7.3.1. సర్వసాధారణమైన రిపోర్టింగ్

7.3.2. వ్యాఖ్యానాత్మకమైన రిపోర్టింగ్

7.3.3. ప్రత్యేక రిపోర్టింగ్

7.3.4. పల్లెలు రూరల్ రిపోర్టింగ్

7.3.5. వ్యవసాయ రిపోర్టింగ్

7.3.6. వాణిజ్య రిపోర్టింగ్

7.3.7. ఆటల పోటీల రిపోర్టింగ్

7.3.8. సాంస్కృతిక అంశాల రిపోర్టింగ్

7.3.9. కోర్టులు – చట్టాల రిపోర్టింగ్

7.3.10. లేజిస్లేచర్ రిపోర్టింగ్ (చట్టసభల రిపోర్టింగ్)

7.3.11. పార్లమెంట్ రిపోర్టింగ్

7.3.12. పరిశ్రమలు రిపోర్టింగ్

7.3.13. శాస్త్ర విషయాల రిపోర్టింగ్

7.3.14. సాంకేతిక విషయాల రిపోర్టింగ్

7.4. రాదగిన ప్రశ్నలు

7.5. ఆధార గ్రంథాలు


## 7.0. ఉపోద్ఘాతం:

సాధారణమైన పరిభాషలో రిపోర్టింగ్ అంటే ఒక సంఘటనను గురించి లేదా చెప్పబడిన లేదా మాట్లడబడిన ఒక విషయాన్ని రికార్డు చేయడం. దాని అవసరం ఉన్న వాళ్ళకు అందజేయడమే కానీ పాత్రికేయత్వం (Journalism) పరిభాషలో

రిపోర్టింగ్ అంటే ఇంతకంటే కొంత ఎక్కువే ఒక సంఘటనను లేదా మాట్లాడబడిన ఒక విషయాన్ని కేవలం ఒక భాషలోనే ప్రాథమిక అవగాహన ఉన్న పాఠకుడు శ్రోత లేదా ప్రేక్షకుడు అర్థం చేసుకొనేలా రికార్డు చేసి పంపడమే కాదు. దానికంటే రిపోర్టింగ్ అనేది భిన్నమైన కళ. ఈ కళ పాఠకుడికి, శ్రోతకు, ప్రేక్షకుడికి ఏదో ఒక విషయాన్ని సమగ్రంగా అర్థం చేసుకొనే తీరులో ప్రతిస్పందించే ధోరణిలో రికార్డు చేసి చేరవేసేందుకు ఉపకరించేదిగా ఉంటుంది. ఆ చేరవేయడం మంచి భాషతో మంచి రూపంలో, మంచి శైలితో చేరవేయడంగా ఉంటుంది. ఇందులో ఎన్నో మెళకువలు, సాంకేతిక అంశాలు నిండి ఉంటాయి. కాబట్టి రిపోర్టింగ్ అంటే ఆషామాషీ విషయం కాదు. అది అసంఖ్యాకమైన ప్రజలకు సంబంధించిన అనేక మంది ప్రజలతో కూడుకొన్న అంశం.

## 7.1. రిపోర్టర్ విధులు:

పత్రికా రంగంలో లేదా ఇతర ప్రసార సాధనాల రంగంలో సంపాదకుడి తర్వాత (Editor) లేదా ప్రధాన సంపాదకుడి తర్వాత (Chief Editor) అత్యంత ప్రాధాన్యం ఉన్న వ్యక్తి ప్రధాన రిపోర్టర్ (Chief Reporter) ఇతని ఆదిపత్యంలో చాలా మంది రిపోర్టర్లు పనిచేస్తూ ఉంటారు. వీళ్ళంతా వార్తల్ని సేకరించి నివేదించడం కోసం ఉద్దేశింపబడిన వాళ్ళుగా ఉంటారు. సర్వసాధారణంగా రిపోర్టర్ లేదా విలేఖరి వార్తల్ని సేకరించడంలో వేగాన్ని స్పష్టతను ఖచ్చితత్వాన్ని కలిగి ఉంటాడు, ఉండాలి కూడా. ఈ మూడు అంశాలపైన రిపోర్టర్ విధులు, బరువు బాధ్యతలు ఆధారపడి ఉంటాయి. రిపోర్టర్ విధులు బాధ్యతల్లో ప్రధానంగా వార్తా బీట్లను (New Beats) కవర్ చేస్తూ ఉండడం, ప్రముఖ వ్యక్తుల్ని తరచూ కలుస్తూ ఉండడం, తాను రిపోర్ట్ చేసిన అంశాన్ని పత్రికల్లో చూస్తూ ఉండడం రిపోర్టింగ్‌కు అవసరమైన సాధన సామగ్రిని ఎప్పుడూ తన దగ్గర ఉంచుకొని ఉండడం, ఫోటోగ్రఫీకి సంబంధించిన పరిజ్ఞానాన్ని కలిగి ఉండడం, కెమెరాని కలిగి ఉండడం, ఒక డైరీని కలిగి ఉండడం, డైరీని వ్రాసే అలవాటుని కలిగి ఉండడం లాంటి విధుల్ని నిర్వర్తించేవాడుగా ఉంటాడు. వీటితో పాటు కొన్ని బాధ్యతల్ని కూడా అతడు నిర్వహించేవాడుగా ఉంటాడు. అలాంటి వాటిల్లో ప్రజల అవసరాల్ని, సమస్యల్ని గుర్తించి వాటిని బహిరంగపరచడం, ప్రభుత్వ పథకాల్ని గూర్చి ప్రజలకు తెలియజేయడం, ప్రజలకి, ప్రభుత్వానికి, పత్రికల వాళ్ళకి జవాబు-దారీతనాన్ని కలిగి ఉండడం లాంటి అంశాలు పేర్కొనదగినవిగా ఉంటాయి. వీటిని గురించి ఇక్కడ మనంకొంత వివరంగా తెలుసుకొందాం.

### 7.1.1. న్యూస్ బీట్లను కవర్ చేస్తూ ఉండడం:

విలేఖరి ఎప్పుడూ ఆకాశంలోని సూర్యచంద్రుల్లాగా తిరుగుతూ ఉండాలి. అందుకే అతడు ఇరవై నాలుగు గంటలూ పనిచేసేవాడుగా ఉండాలని మనం ఇదివరకే గమనించాం. విలేఖరికి పోలీస్ శాఖల్లో బీట్ కానిస్టేబుళ్ళలాగా కొన్ని న్యూస్ బీట్స్ అప్పజెప్పబడి ఉంటాయి. ఉదాహరణకు బస్‌స్టాండ్లు, రైల్వేస్టేషన్లు లాంటి జన సమ్మర్ధమైన ప్రాంతాలు ఒక న్యూస్ బీట్ క్రిందకు వస్తాయి. ఇలాగ హాస్పిటళ్ళు ఒక న్యూస్ బీట్ క్రిందకు రావొచ్చు, హైస్కూళ్ళు, కాలేజీలు, విశ్వవిద్యాలయాలు లాంటివి ఒక న్యూస్ బీట్ క్రిందకు వస్తాయి. కాబట్టి ఇలాంటి వాటిని కవర్ చేయడానికి కొంతమంది రిపోర్టర్లు నియమింపబడి ఉంటారు. వీళ్ళు తమకు అప్పచెప్పబడిన ప్రాంతం లేదా రంగంలో జరిగే వివిధ విషయాల్ని కవర్ చేస్తూ ఇతర పత్రికల విలేఖరుల కంటే ముందుగా వార్తల్ని సేకరించి పంపేవాడుగా ఉండాలి. తన న్యూస్ బీట్లని పరిరక్షించుకోనేవాడుగా ఉండాలి. వార్త ఆకారాల్ని కూడా పరిరక్షించుకొనే వాడుగా విలేఖరి ఉండాలి.

ఒక్కో న్యూస్ బీట్‌కు ఒక్క రిపోర్టర్‌ని కానీ, కొంతమంది రిపోర్టర్లని కానీ పత్రికలు, ఇతర ప్రసార సాధనాల నియమిస్తూ ఉంటాయి. సర్వసాధారణంగా ఒక న్యూస్ బీట్‌కు ఒక రిపోర్టర్‌నే నియమిస్తూ ఉండడం జరుగుతూ ఉంటుంది. ఎందుకంటే ఒకే వ్యక్తిని ఒక బీటుకు నియమించి అతణ్ణి అక్కడకు పలుసార్లు పంపడం వల్ల అతడు అక్కడి ప్రజల్ని గురించి అక్కడి పరిసరాల్ని గురించి, అక్కడి విషయాల్ని గురించి బాగా అవగాహన ఏర్పరచుకోడానికి అవకాశం ఉంటుంది. ఆ రిపోర్టర్ తన బీట్‌లోని అంశాలు విషయంలో ఒక నిపుణంగా రూపొంది వాటిని తన సర్వసామర్థ్యాన్ని మెళకువల్ని ఉపయోగించి బాగా రిపోర్ట్ చేసేవాడుగా ఉంటాడు, ఉండాలి కూడా.

విలేఖరి అవసరాన్ని బట్టి తనకు అప్పజెప్పబడిన ప్రాంతాన్ని లేదా రంగాన్ని ప్రతిరోజు కానీ రెండురోజులకొకసారి కానీ, వారానికొకసారి కానీ లేదా నిర్ణీతమైన కాలంలో కానీ సందర్శించేవాడుగా ఉండాలి. ఆ ప్రాంతంలో లేదా ఆ రంగంలో ఉత్పన్నమయ్యే వార్తలకు ఆ ప్రాంతం రిపోర్టరే బాధ్యత వహించేవాడుగా ఉంటాడు.

ప్రముఖ వ్యక్తులకు సంబంధించిన సమాచారాలను కలిగి ఉండడం – రిపోర్టర్ తన పరిధిలోని ప్రముఖ వ్యక్తుల్ని గురించిన వివిధ విషయాల్ని తెలుసుకొని ఉండాలి. అంతేకాదు తాను తెలుసుకొన్న, తెలుసుకోవాల్సిన వివిధ వ్యక్తులను గురించి, సంస్థల్ని గురించే వాళ్ళ టెలిఫోన్ నంబర్లను గురించి ఖచ్చితంగా తెలుసుకొని ఉండాలి. వాళ్ళ అడ్రసుల్ని కూడా రిపోర్టర్ కలిగి ఉండాలి. వాళ్ళను అతడు తరచూ కలుస్తూ ఉండాలి. ఎందుకంటే ముఖ పరిచయాన్ని కలిగి ఉండడం మంచిది ఎప్పుడైనా ఏదైనా సమాచారం కావల్సి వచ్చినప్పుడు వాళ్ళ నుంచి సమాచారాన్ని సేకరించడం చాలా సులభమవుతుంది. వాళ్ళతో కొత్తగా పరిచయాల్ని చేసుకోవాల్సిన అవసరం ఉంటుంది. అంతేకాదు వాళ్ళు చేస్తున్న, చేయబోతున్న కార్యకలాపాల్ని గురించి సభలు, సమావేశాల్ని గురించి కూడా తనకు కావాల్సిన వివరాలను వాళ్ళ దగ్గర నుంచే పొందగలడు.

### 7.1.2. తాను రిపోర్ట్ చేసిన అంశాన్ని వివిధ పత్రికల్లోని అంశాలను గమనిస్తూ ఉండడం:

విలేఖరి అనేవాడు వివిధ విషయాల్ని సేకరించి పత్రికా కార్యాలయాలకి, ఇతర ప్రసార సాధనాల కార్యాలయాలకి చేరవేస్తేనే సరిపోదు తాను రిపోర్ట్ చేసిన విషయాలు వార్తలు ప్రచురింపుడుతున్నాయా లేదా ప్రసారం చేయబడుతున్నాయా లేదా అనే విషయాల్ని గురించి కూడా అతడు ప్రతిరోజు తెలుసుకొంటూ ఉండాలి. అలా ప్రచురితమై అంశాలన్నీ సరిగ్గా ఉన్నాయా లేదా? ఏమైనా తప్పులు దొర్లాయా? అనే విషయాలను కూడా గమనిస్తూ ఉండాలి. ఎందుకంటే పత్రికల్లో వచ్చిన తప్పులకు తాను బాధ్యత వహించాల్సి ఉంటుంది. కాబట్టి తాను సమాచారం సేకరించిన వ్యక్తులకు కూడా తానే బాధ్యత వహించాల్సి ఉంటుంది. వాళ్ళు చెప్పిన విషయాలు సక్రమంగానే పత్రికల్లో వచ్చాయా లేదా అనే కుతుహలం వాళ్ళకు కూడా ఉంటుంది. కాబట్టి సమాచారం ఇచ్చిన వాళ్ళు మేం ఇచ్చిన సమాచారం ప్రచురింపబడిందా లేదా అని కూడా వాళ్ళు ప్రశ్నిస్తారు. కాబట్టి వీటన్నింటి జవాబుదారీ విలేఖరే కాబట్టి అతడు పత్రికల్లో ప్రచురితమైన అన్ని విషయాలను జాగరూకతతో గమనిస్తూ ఉండాలి. ఇలా పత్రికల్లో ప్రచురితం అయిన విషయాల్ని గురించి కూడా అతడు తెలుసుకొంటూ ఉండాలి. తాను కవర్ చేయని వార్తలేమైనా వాటిల్లో వచ్చాయో లేవో తెలుసుకొంటూ ఉండాలి.

### 7.1.3. రిపోర్టింగ్‌కు అవసరమైన సాధన సామగ్రిని కలిగి ఉండడం:

రిపోర్టర్ ఒక్క పెన్, చిన్న నోట్ పుస్తకాన్ని ఎప్పుడు తన దగ్గర ఉంచుకోవాలి. అంతేకాదు ఒక కెమెరాని కూడా తాను కలిగి ఉండాలి. వీటితో పాటు ఒక చిన్న టేప్‌రికార్డరును కూడా విలేఖరి కలిగి ఉండాలి. వీటితో పాటు ఒక డైరీని కుడా

విలేఖరి కలిగి ఉండాలి. వార్తలు లేదా విషయాలు ఎప్పుడు ఎక్కడ దొరుకుతాయో చెప్పలేం అందుకని ఎక్కడ, ఎప్పుడు ఏ సమాచారం లభించినా వ్రాసుకోవడానికి, టేప్ చేసుకోడానికి ఫోటోలు తీయడానికి విలేఖరి సిద్ధంగా ఉండాలి. ఏమండి కొంచెం పెన్ను ఉంటే ఇస్తారా? కాగితం ఉంటే ఇస్తారా అని విషయాల్ని వివరాల్ని చెప్పే ప్రజల్ని అడగడం ఏమి బాగుండదు. విలేఖరి కొన్ని సందర్భాల్లో ఎక్కడపడితే అక్కడ వార్తల్ని సేకరించేవాడుగా ఉంటాడు. కొంతమంది ప్రముఖులు రాజకీయ నాయకులు, మంత్రులు నడుస్తూ ఉన్నప్పుడు, పరిగెడుతూ ఉన్నప్పుడు వార్తల్ని సేకరిస్తూ ఉన్న విలేఖరుల్ని మనం టి.వి.ల్లో చూస్తూ ఉంటాయి.

ఫోటోగ్రఫీకి సంబంధించిన పరిజ్ఞానాన్ని కూడా విలేఖరి తెలిసికొని ఉండాలి. కెమెరాని ఆపరేట్ చేయగలిగిన వాడుగా అవసరమైతే ఫిల్మ్‌ను డెవలప్ చేసి ప్రింట్లను వేసేవాడుగా కూడా విలేఖరి ఉండాలి. కనీసం ఫోటోలు తీయడమైనా విలేఖరికి తెలిసి ఉండాలి. కొన్ని పత్రికా కార్యాలయాలు వాళ్ళు వార్తలకు సంబంధించిన ఫోటోల కోసం ఫోటోగ్రాఫర్లని నియమించుకొని ఉంటారు. మరి కొంతమంది నియమించుకొని ఉండరు లేదా ఫోటోగ్రాఫర్ సెలవుపై వెళ్ళి ఉండవచ్చు. ఇలాంటి సమయాల్లో విలేఖరికి ఫోటోలు తీయాల్సిన అవసరం వస్తుంది. అందువల్ల ఫోటోగ్రఫీకి సంబంధించిన సాధారణమైన పరిజ్ఞానాన్నైనా విలేఖరి కలిగి ఉండాలి.

ఒక డైరీని కూడా విలేఖరి విధిగా కలిగి ఉండాలి. ప్రతిరోజు తాను రిపోర్ట్ అంశాలు వాటి వివరాలు ఎవరెవరిని ప్రతిరోజు కలిశాడో, ఎవరి దగ్గర ఏ సమాచారాన్ని సేకరించాడో, ఏ సమయంలో సేకరించాడో నోట్ చేసుకొంటూ ఉండాలి. అవి ఎప్పటికైనా అతనికి అవసరం రావొచ్చు ఏదైనా ఒక వార్తలో అభ్యంతరకరమైన అంశాలున్నప్పుడు వాళ్ళు కోర్టుకు వెళ్ళచ్చు అలాంటి సందర్భాల్లో విలేఖరికి తాను వ్రాసుకొన్న డైరీ, అందులో నోట్ చేసుకొన్న అంశాలే సాక్ష్యాధారాలవుతాయి. తాను చిక్కుల్లో నుంచి బయట పడడానికి వీలుంటుంది.

## 7.2. రిపోర్టర్ బాధ్యతలు:

రిపోర్టర్ కొన్ని విధుల్ని నిర్వర్తించడమేకాకుండా కొన్ని బాధ్యతల్ని నిర్వర్తించేవాడుగా కూడా ఉంటాడు. విలేఖరి పత్రికలకు ఇతర ప్రసార సాధనాలు కేవలం వార్తల్ని ఇతర సమాచారాన్ని నివేదించేవాడు మాత్రమే కాదు. అతడు బాధ్యత కలిగిన వ్యక్తి కూడా విలేఖరి ప్రధాన బాధ్యత వార్తని సేకరించి నివేదించడమే అయినప్పటికీ దానికి అవసరమైన లీడ్‌ను ఒక శీర్షికను పెట్టి పంపడం కూడా విలేఖరి బాధ్యతగా ఉంటుంది. అంతేకాదు వార్తల కోసం ఇంటర్వ్యూలను నిర్వహించడం, ఆ ఇంటర్వ్యూలను పత్రికా కార్యాలయాలకి, ఇతర ప్రసార సాధనాల కార్యాలయాలకి పంపడం కూడా విలేఖరి బాధ్యతే. సమాచారాలను అందిస్తూ ఉన్న వ్యక్తుల పేర్లను వాళ్ళ కోరిక మేరకు రహస్యంగా ఉంచాలనే సూచనను మాత్రం ఎడిటింగ్ డస్క్‌కు పంపాలి. తాను సేకరించిన ఫోటల వెనుక ఆ ఫోటోల వివరాలను విధిగా వ్రాయడం విలేఖరి బాధ్యత. ఎందుకంటే అతడు పంపించే సమాచారాల్లో ఏ అంశానికి సంబంధించిందో అందులో ఉన్న వ్యక్తులెవరో లాంటి వివరాలు ఎడిటింగ్ డస్క్‌లో ఉండేవాళ్ళకు తెలీదు కాబట్టి. సమాజంలో ఉండే అవినీతిని ఎండగట్టడం, నీతిని, న్యాయాన్ని, ధర్మాన్ని ప్రోత్సహించడం కూడా విలేఖరి బాధ్యతగానే ఉంటుంది సమాజంలో ఉండే వివిధ సమస్యల్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చి వాటిని పరిష్కరించడానికి ఒక సంఘసంస్కర్తలా ప్రవరించాల్సిన బాధ్యత విలేఖరిపై ఉంటుంది. ఇలాగే ప్రభుత్వాలు చేస్తున్న పనుల్ని గురించి ప్రచారం చేసి వాటిని సరైనా పంథాలో ప్రజలు అర్థం చేసుకొని ప్రతిస్పందింపజేసే బాధ్యత కూడా విలేఖరిపై

ఉంటుంది. కుటుంబ నియంత్రణ పొదుపు పథకాలు, జాతీయ సమైక్యత లాంటి మంచి అంశాల్ని గూర్చి మంచి మంచి వార్తల్ని, వ్యాసాల్ని వ్రాసి ప్రజల్ని ఆయా సమస్యల పట్ల చైతన్యవంతుల్ని చేయాల్సిన బాధ్యత విలేఖరిపై ఉంటుంది.

ఇటీవలి కాలంలో పత్రికలు ఇలాంటి సమస్యల్ని బాగా పట్టించుకొంటూ ప్రభుత్వాల దృష్టికి తెస్తున్నాయి. వాటికి ప్రతిస్పందించి చర్యలు తీసుకొంటున్న ప్రభుత్వాన్ని ప్రభుత్వాధికారుల్ని గూర్చి కూడా వార్తల్ని ప్రతిస్పందనల క్రింద ప్రచురిస్తూ ఉన్నాయి. ఇలా విలేఖరి ప్రత్యేకమై శ్రద్ధ తీసుకొని సాంఘిక రుగ్మతలపైన, సాంఘిక సమస్యలపైనా తన దృష్టిని కేంద్రీకరించి సమాజాన్ని అభ్యుదయం వైపు పురోభివృద్ధి వైపు నడిపించే బాధ్యతను నిర్వర్తించేవాడుగా కూడా ఉండాలి.

## 7.3. రిపోర్టింగ్ లోని రకాలు:

పాత్రికేయత్వంలోని రిపోర్టింగ్స్‌లో అవి చేయబడే తీరును బట్టి, వాటి స్వరూప స్వభావాన్ని బట్టి వివిధ రకాలైన రిపోర్టింగ్స్ ఉంటాయి. అటువంటి వాటిలో సర్వసాధారణమైన రిపోర్టింగ్ (General Reporting), వాఖ్యానాత్మకమైన రిపోర్టింగ్ (Interpretative Rerporting) ప్రత్యేకమైన రిపోర్టింగ్ (Special Reporting) అనేవి ప్రధానమైనవిగా ఉంటాయి. రిపోర్టింగ్స్ ఎన్నో రకాలైన అంశాలు మనకు కనిపిస్తూ ఉంటాయి. మానవ సంబంధమైన విషయాలున్నీ ప్రజా కార్యక్రమాలకు సంబంధించినవిగా ఉంటాయి. వీటన్నింటినీ విలేఖరులు లేదా రిపోర్టర్లు వివిధ సమాచారం చేరవేత కార్యాయాలకి, పత్రికా కార్యాలయాలకి, రేడియో, టెలివిజన్ లాంటి ప్రసార సాధనాల కార్యాలయాలకి లేదా వివిధ వార్తా సంస్థల కార్యాలయాలకి చేరవేస్తూ ఉంటారు. వీటిల్లో కొన్ని సమాచారాలు సాధారణమైన సమాచారాలుగా ఉంటాయి. మరికొన్ని సమాచారాలు క్లిష్టమైనవిగా ఉంటాయి. కాబట్టి విలేఖరులు ఆయా విషయాలను ఎలా రిపోర్ట్ చేయాలో తెలుసుకొని తన ప్రత్యేకతల్ని ప్రదర్శిస్తూ కొన్ని సందర్భాల్లో రిపోర్టింగ్స్ చేసేవాడుగా ఉంటాడు. విలేఖర్లు నిర్వహించే వివిధ రకాలైన రిపోర్టింగ్స్ గూర్చి ఇక్కడ మనం కొంత వివరంగా తెలుసుకొందాం.

### 7.3.1. సర్వసాధారణమైన రిపోర్టింగ్ (General Reporting):

సర్వసాధారణమైన రిపోర్టింగ్ ప్రజా సంబంధమైన విషయాలే ఎక్కువగా ఉంటాయి. ప్రజలు, పరిసరాలు, ప్రజలు -ప్రజా సౌకర్యాలు, ప్రజలు-ప్రభుత్వం, ప్రజలు - వివిధ ప్రభుత్వ పథకాలు వంటి విషయాలను గూర్చి నివేదించడం సర్వసాధారణమైన రిపోర్టింగ్ ఉంటుంది. ఇటువంటి వాటిని గురించి రిపోర్ట్ చేయడం కోసం రిపోర్టర్ అవి తరచూ సంభవించే ప్రాంతాల్ని సందర్శించి, సమాచారాలను సేకరించి రిపోర్ట్ చేస్తూ ఉంటే సరిపోతుంది. అంటే రిపోర్టర్ జన సమ్మర్ధమైన సాధారణమైన ప్రాంతాన్ని సందర్శిస్తూ ఉండి అక్కడ జరిగే వివిధ విషయాల్ని రిపోర్ట్ చేస్తూ ఉంటే చాలు. ఇలాంటి అంశాలను సుప్రసిద్ధమైన, సాధారణమైన, సులభమైన బీట్ల ద్వారా అందజేస్తే సరిపోతుంది. ఇలాంటి అంశాలు పాఠకుల చేత, శ్రోతల చేత, ప్రేక్షకుల చేత సులభంగా అర్థం చేసుకోబడేవిగా ఉంటాయి. చిన్న చిన్న అంశాలుగా ఉంటాయి. కాబట్టి వివరణల్ని లేదా వ్యాఖ్యల్ని ఇవి కోరుకొనేవిగా ఉండవు. సర్వసాధారణమైన రిపోర్టింగ్స్‌ను ఇవి కోరుకునేవిగా ఉంటాయి.

మానవ సమాజంలోని వ్యక్తులు, వ్యక్తిత్వాలు, సభలు, సమావేశాలు, ఉపన్యాసాలు, కార్యక్రమాలు, ఆరోగ్యం, అనారోగ్యం, మరణాలు, పోలీసులు, రాజకీయాలు, ఎన్నికలు, ప్రజలు - ప్రభుత్వం లాంటి అంశాలు సర్వసాధారణమైన రిపోర్టింగ్స్‌ను కోరుకొనేవిగా ఉంటాయి. వీటితో పాటు పౌరులకు సంబంధించిన వివిధ విషయాలు పౌరహక్కులు, బాధ్యతలు, స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు వంటి విషయాలు పౌరులకు సంబంధించిన అంశంగా ఉంటాయి. వీటితో పాటు వివిధ సాంస్కృతిక

అంశాలు, జన్మదిన వేడుకలు, పెళ్ళిళ్ళు, షష్టిపూర్తి ఉత్సవాలు, పండుగలు వేడుకలు లాంటి అంశాలు కూడా సాధారణమైన రిపోర్టింగ్స్‌నే కోరుకునేవిగా ఉంటాయి.

### 7.3.2. వ్యాఖ్యానాత్మకమైన రిపోర్టింగ్ (Interpretative Rerporting):

వివిధ రకాలైన విషయాల్లో కొన్ని క్లిష్టమైన అంశాలుంటాయి. ఇలాంటి వాటిని రిపోర్ట్ చేయడంలో కొంత ప్రత్యేకతల్ని కోరుకోనేవిగా ఈ అంశాలుంటాయి. విలేఖరి వార్తల్ని లేదా విషయాల్ని నేరుగా రిపోర్ట్ చేస్తూ అక్కడక్కడ పూర్వాపరాల్ని వివరించడం లేదా వ్యాఖ్యానాలు చేసి చెప్పడం విశ్లేషించి చూపడం లాంటివి చేస్తూ ఉంటాడు. కొన్ని సందర్భాల్లో వర్ణనాత్మకతని కూడా జోడించి నివేదించేవాడుగా ఉంటాడు. ఇలాంటి వివరణాత్మక లేదా వ్యాఖ్యానాత్మక, వర్ణనాత్మక, రిపోర్టింగ్ వ్యాఖ్యానాత్మక రిపోర్టింగ్ అని అంటారు. ఇలాంటి రిపోర్టింగ్స్‌లో విషయాల్ని లేదా వార్తల్ని ప్రచురించేశైలే భిన్నమైందిగా ఉంటుంది. ఇలాంటి రిపోర్టింగ్స్‌లో మొట్టమొదటి వాక్యమే నేరుగా పాఠకునికి విషయాన్ని సంగ్రహంగా తెలియక చేసేదిగా ఉంటుంది. ఇతర వాక్యాలు ఆ విషయాన్ని వివరించేవిగా లేదా వ్యాఖ్యానించేవిగా ఉంటాయి. వ్యాఖ్యానాత్మక రిపోర్టింగ్ వార్తల రిపోర్టింగ్‌కు సవాలైందిగా తగ్గిందిగా ఉంటుంది.

### 7.3.3. ప్రత్యేక రిపోర్టింగ్ (Specialised Reporting):

సాధారణమైన రిపోర్టింగ్ కంటే భిన్నమైన రిపోర్టింగ్‌గా ప్రత్యేక రిపోర్టింగ్ ఉంటుంది. ఈ కోవకు రిపోర్టింగ్‌లు కొన్ని ప్రత్యేకతల్ని అదనపు అర్హతల్ని కోరుకొనేవిగా ఉంటాయి. ఇలాంటి రిపోర్టింగ్స్ కొంచెం కష్టంతో కూడుకొన్నవిగా, క్లిష్టమైనవిగానూ ఉంటూ విలేఖరుల నైపుణ్యాన్ని శ్రద్ధాసక్తుల్ని కోరుకొనేవిగా ఉంటాయి. ఈ కోవకు చెందిన రిపోర్టింగ్స్‌లో ఈ శీర్షిక సూచిస్తూ ఇట్లే ఏదో ఒక ప్రత్యేకతను కోరుకొనేవిగా ఈ రిపోర్టింగ్స్ ఉంటాయి. ఇలాంటి రిపోర్టింగ్స్‌కు రిపోర్టర్ ప్రత్యేకమైన శిక్షణ పొందినవాడుగా ఉంటాడు. పల్లెలు, వ్యవసాయం, వాణిజ్యం, ఆటపోటీలు, సాంస్కృతిక అంశాలు, కోర్టులు, చట్టాలు, లెజిస్లేచర్, పార్లమెంటు పరిశ్రమలు, శాస్త్ర సాంకేతిక లాంటి విషయాలు ప్రత్యేకమైన రిపోర్టింగ్స్‌ను కోరుకొనే అంశాలుగా ఉంటాయి. వీటికి సంబంధించిన సరైన లోతైన రిపోర్టింగ్స్‌ను చేయాల్సిన విలేఖరి అంశాలకు సంబంధించిన లోటుపాటుల్ని తెలిసిన వాడుగా ఉంటాడు. కాబట్టి ఆయా రంగాలకు సంబంధించి నివేదికల్ని పంపే విలేఖరి ఆయా విషయాలకు సంబంధించిన ప్రత్యేకతల్ని లేదా ప్రత్యేక శిక్షణను పొందిన వాడుగా ఉండాలి. వీటిని గురించి కొంత వివరంగా తెలుసుకొందాం.

### 7.3.4. పల్లెలు-రూరల్ రిపోర్టింగ్ (Rural Reporting):

పల్లె జీవితం ఎంతో వైవిధ్యంతో కూడుకొని ఉంటుంది. పల్లెయుల విషయాల్ని నగరాల్లో ఉండే పత్రికలు అశ్రద్ధ చేస్తూ వొదిలివేస్తూ ఉంటాయి. పల్లె వార్తల్లోనూ, విషయల్లోనూ చాలా శక్తివంతమై, విలువైన అంశాలెన్నో ఉంటాయి. ఇలాంటి వార్తల విషయాల కోసం నగరాల్లో ఉండే పత్రికలు వార్తా సంస్థల పైన, ప్రెస్ అసోషియేషన్ల పైనా ఆధారపడాల్సి ఉంటుంది. అందువల్ల పల్లెల్లో లేదా గ్రామాల్లో వార్తల్ని సేకరించడానికి, వివిధ విషయాల్ని సేకరించడానికి పల్లెల్లో పనిచేసే నైపుణ్యం ఉన్న విలేఖరులు అవసరమైన వాళ్ళుగా ఉంటారు. పల్లీయులతో బాగా కలిసి మెలిసి తిరిగే వ్యక్తులు వాళ్ళను విద్యావంతుల్ని చేసి వాళ్ళలోని అపోహల్ని, భ్రమల్ని తొలగించి తనకు కావాల్సిన సమాచారాలను సేకరించుకొనే సామర్థ్యం ఉన్న వ్యక్తులు గ్రామీణ విలేఖరులుగా రాణించే అవకాశం ఉంటుంది.

గ్రామీణ జీవిత విధానాలు ఎంత వైవిధ్యంతో కూడుకొన్నవిగా ఉంటాయి. భిన్న జాతుల, మతాల, కులాల, వ్యక్తుల పరస్పర సహకారంతో సంఘీభావంతో సహజీవనం కొనసాగిస్తూ ఉంటారు. ఒకరిపై మరొకరు ఆధారపడి జీవిస్తూ ఉంటారు. ఎన్నోరకాల సంస్కృతి, సంప్రదాయాల్ని ఆచరిస్తూ ఉంటారు. వివిధ ఆటల పోటీలను, వేడుకల్ని, ఉత్సవాల్ని, తిరునాళ్ళల్ని, జాతరల్ని, పండుగల్ని జరుపుకొంటూ ఉంటారు. అందువల్ల గ్రామీణ అంశాన్ని నివేదించడం కూడా కొంత కష్టంతో కూడుకొన్న సంక్లిష్టతల్ని కలిగిన విషయంగానే ఉంటుంది. ప్రత్యేక రిపోర్టింగ్‌ని కోరుకొనేవిగా పల్లెలు ఉంటాయి.

### 7.3.5. వ్యవసాయం రిపోర్టింగ్ (Agricultural Reporting):

భారతదేశం వ్యవసాయిక దేశం. ఎక్కువ మంది జనాభా వ్యవసాయంపైన ఆధారపడి జీవిస్తూ ఉన్నారు. వ్యవసాయ రంగంలో ప్రాచీన పద్దతులు, ఆధునిక పద్ధతులు పాటిస్తూ వ్యవసాయం చేస్తూ ఉన్నారు. నేటి రైతాంగం ఎన్నో సమస్యలతో సతమతమవుతూ విధిలేని పరిస్థితుల్లో తమ వ్యవసాయాన్ని నష్టాలతో నడుపుతూ ఉన్నారు. విత్తనాల కల్తీ, ఎరువులు కల్తీ, చీడపీడల బాధలు, అతివృష్టి, అనావృష్టి లాంటి అనేక సమస్యలతో రైతులు కొట్టుమిట్టాడుతూ ఉన్నారు. కాబట్టి ఇలాంటి వాళ్ళకు సరియైన, అవసరమైన సూచనల్ని, సలహాల్ని ఇచ్చి వీళ్ళ జీవితాలను బాగుపరచాల్సిన అవసరం ఇటు ప్రభుత్వానికి అటు సమాచారాల చేరవేత సాధనాలకు ఉంది. ఈ విషయాలను దృష్టిలో ఉంచుకొనే వివిధ రకాలైన మీడియాలు, వివిధ రకాలైన వ్యవసాయ కార్యక్రమాల్ని కొనసాగిస్తూ ఉన్నాయి. వ్యవసాయ రంగం కూడా నేడు బాగా అభివృద్ధి చెందింది. పాశ్చాత్య వ్యవసాయ విధానాల్ని సాంకేతిక పరిజ్ఞానాన్ని, యంత్రసామగ్రిని, క్రిమి సంహారక మందుల్ని ఎరువుల్ని అధిక దిగుబడినిచ్చే వివిధ రకాలైన హైబ్రిడ్ రకానికి చెందిన పంటల్ని నేడు రైతులు పండిస్తున్నారు. మైక్రోబయాలజీ, బయోటెక్నాలజీ లాంటి శాస్త్ర రంగాలు వ్యవసాయాల్లో విప్లవాత్మకమైన మార్పుల్ని తీసుకువచ్చాయి.

వ్యవసాయ రంగంలోని వివిధ అంశాలు ఎంతో వైవిధ్యాన్ని కలిగినవిగా నేడు ఉన్నాయి. ఇలాంటి విభిన్నాంశాల్ని రిపోర్టు చెయ్యడానికి సాధారణమైన విలేఖరి సరిపోడు. విలేఖరి ఉండాల్సిన అర్హతలతో పాటు వ్యవసాయ రంగానికి సంబంధించిన ఏదైనా ప్రత్యేకమైన డిప్లొమా లేదా డిగ్రీ కలిగి వ్యవసాయ రంగం లోతుపాతుల్ని బాగా తెలిసిన వ్యక్తి అయితే వ్యవసాయానికి సంబంధించిన అంశాల్ని బాగా నివేదించగలరు. కాబట్టి వ్యవసాయ రంగం కూడా ప్రత్యేకమైన రిపోర్టింగ్ కోరుకొనేదిగా ఉంది.

### 7.3.6. వాణిజ్యం రిపోర్టింగ్ (Business Reporting):

వస్తు ఉత్పత్తి వినిమయ కార్యకలాపాలతో కొనసాగే వ్యాపారం లేదా వాణిజ్యం ఆధునిక కాలంలో చాలా ప్రాముఖ్యాన్ని పొందింది. అనేక చిన్న చిన్న వ్యాపారాల దగ్గర నుంచి పెద్ద పెద్ద వ్యాపారాలు దాకా ఎన్నో వ్యాపారాలు సునాయాసంగా జరిగిపోతున్న ప్లాట్స్ వ్యాపారాలు షేర్ల వ్యాపారాలు జాతీయంగానూ, అంతర్జాతీయంగాను ఇటీవలి కాలంలో బాగా వ్యాప్తిలోకి వచ్చాయి. వీటితో పాటే లెక్కలేనన్ని వ్యాపారాలు నేడు రంగంలో ఉన్నాయి. వ్యాపారాలకి సంబంధించిన ప్రైవేటు ప్రభుత్వ రంగ సంస్థలెన్నో నెలకొల్పబడ్డాయి. అమ్మకం పన్ను శాఖ, ఆదాయం పన్ను శాఖ లాంటి శాఖలు ఈ కోవకు సంబంధించి నెలకొల్పబడినవే. చిన్న చిన్న వ్యాపారాల్ని చిన్న చిన్న వ్యక్తులు నిర్వహిస్తూ ఉండగా పెద్ద పెద్ద వ్యాపారాల్ని భారీ సంస్థలు నిర్వహిస్తూ ఉన్నాయి.

వివిధ రకాలైన సమాచారాల చేరవేత సాధనాలు ఆధునిక ప్రపంచంలో వ్యాపారాలకున్న ప్రాధాన్యాన్ని గుర్తించితి

నేడు ప్రత్యేక కాలమ్స్‌ని, ప్రత్యేక పేజీలను, ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహిస్తూ ఉన్నారు. వ్యాపార ప్రకటనల జోను మునుపెన్నడు లేనివిధంగా కొనసాగుతూ ఉంది. వివిధ సమాచారాల చేరవేత సాధానాలు వ్యాపార ప్రకటనలతోనే నడుస్తూన్నాయంటే అతిశయోక్తి కాదు. వ్యాపార ప్రకటనా సంస్థలు కూడా కోకొల్లలుగా వెలసి తమ కార్యక్రమాల్ని నిరాటంకంగా కొనసాగిస్తూ ఉన్నాయి. పత్రికలు ఎక్కువ స్థలాన్ని ఇతర ప్రసార సాధనాలు ఎక్కువ సమయాన్ని వ్యాపార ప్రకటనలకే కేటాయిస్తున్నారు. కాబట్టి వ్యాపార రంగం లేదా వాణిజ్య రంగం ఒకనాటి కంటే ఇప్పుడు బాగా అభివృద్ధి చెందింది. పోటీ కూడా బాగా పెరిగిపోయింది.

వ్యాపార వేత్తలు, వ్యాపార సంస్థల లాభనష్టాల్ని దివాలా తీయటాలు, అక్రమ సరుకుల నిల్వలు అక్రమ సరుకుల రవాణా, ఆదాయపు పన్ను ఎగవేతలు, వాణిజ్య పన్నుల నిబంధనల ఉల్లంఘనలు లాంటి ఎన్నో విషయాలు వ్యాపార రంగానికి సంబంధించిన వార్తలు వెలువడుతున్నాయి. కల్తీకి సంబంధించిన ఎన్నో కుంభకోణాలు వెలుగుచూస్తూ ఉన్నాయి. ఇలాంటి వాటిని ప్రత్యేకమైన శ్రద్ధాసక్తులతో విలేఖరి రిపోర్ట్ చేస్తూ ఉండాలి. వ్యాపార లేదా వాణిజ్య విషయాలను బాగా రిపోర్ట్ చెయ్యాలంటే విలేఖరికి బి.కాం. లేదా బి.సి.ఎ. లాంటి డిగ్రీలతో పాటు ఈ రంగానికి సంబంధించిన ప్రావీణ్యం అవసరమైందిగా ఉంటుంది. కాబట్టి వ్యాపార లేదా వాణిజ్య రంగం కూడా ప్రత్యేకతను కోరుకొనే రిపోర్టింగ్ ఉంటుంది.

### 7.3.7. ఆట, పోటీల రిపోర్టింగ్:

ప్రతి ప్రచురణ ప్రచార సాధనాల్లోనూ ఆట పోటీలకు సంబంధించిన ప్రత్యేక కాలమ్స్ కార్యక్రమాలు విధిగా ఉంటాయి. కొన్ని ప్రత్యేకమైన పత్రికలు, ఛానెళ్ళు ఆటపోటీలకు సంబంధించి వివిధ సమాచారాలు చేరవేత సాధనాలు నడుపుతూ ఉండడం నేడు ఆటపోటీలకున్న ప్రాముఖ్యాన్ని తెలుపుతూ ఉన్నాయి. ఆటపోటీలు గ్రామీణ స్థాయి నుంచి మొదలుకొని మండలం, జిల్లా, రాష్ట్రం, జాతీయ, అంతర్జాతీయ స్థాయి వరకు జరుగుతూ అందులో అనేక మంచి ఆటగాళ్ళ పోటీదారులు పాల్గొంటూ ఉంటారు.

ఇటీవలి కాలలో క్రికెట్. ఫుట్‌బాల్, టెన్నిస్ లాంటి ఆటలు ప్రపంచ దేశాల్ని ఉర్రూతలూగిస్తూ ఉన్నాయి. వీటిని చూసి ఆనందించే ప్రేక్షకులు అసంఖ్యాకంగా ఉన్నారు. ఈ అంశాలు నేటి సమాజంలో ఆటపోటీలపై ఉన్న మానవాసక్తతను (Human Interest) వ్యక్తం చేస్తూ ఉన్నాయి. ఎన్నో రకాలైన ఆట పోటీలు ఎన్నో రకాలైన ఆధునికమైన పరికరాలతో నిర్వహించబడుతూ ఉన్నాయి. ఆటపోటీల్లో డ్రగ్స్ వాడకం, ఆటగాళ్ళ పోటీదారుల అస్వస్థత, నియమ నిబంధనలు, ఉల్లంఘనలు లాంటి పలు అంశాలు పత్రికల్లోనూ, రేడియో, టెలివిజన్ లాంటి ప్రసార సాధనాల్లోనూ ప్రవాహం రూపంలో మన ముందు ప్రతిక్షణం సాక్షాత్కరిస్తూ ఉన్నాయి. కాబట్టి ఇలాంటి పలు అంశాలను నివేదించడంలో విలేఖరి ప్రత్యేకమైన శ్రద్ధాసక్తుల్ని ప్రదర్శించాల్సిన వాడుగా ఉంటున్నాడు.

ఆట పోటీలకు సంబంధించిన నియమావళి, ఆటగాళ్ళ పోటిదార్ల ప్రవర్తన, నియమ నిబంధనలు ఆటల్ని ఆడే విధానం, పోటీల్లో పాల్గొనే విధానం అందులో గెలుపు ఓటములు లాంటి చాలా విషయాలకు సంబంధించిన అవగాహన విలేఖరికి లేకపోతే ఆటపోటీలకై మంచి రిపోర్టర్స్‌ని వ్రాయడానికి విలేఖరికి వీలుండదు. అందువల్ల విలేఖరి ఆటపోటీలకు సంబంధించిన వివిధ విషయాలతో పాటు వాటి వెనుకటి చరిత్ర, రికార్డులు వంటి అనేక విషయాలలో మంచి పరిచయాన్ని కలిగి ఉండాలి. అందువల్ల ఆటపోటీలు కూడా ప్రత్యేకమైన రిపోర్టింగ్స్ కోరుకొనేవిగా ఉంటాయి. రిటైర్ట్ ఆటగాళ్ళు, కోచ్‌లు,

బి.పి.ఇడి., ఎం.పి.ఇ.డి. చేసిన వాళ్ళు ఆటపోటీలకు సంబంధించిన ప్రత్యేకార్హతల్ని గలిగిన విలేఖరులుగా ఉంటే మంచిది.

**7.3.8. సాంస్కృతిక అంశాలు రిపోర్టింగ్:**

చిత్రలేఖనం, విగ్రహ శిల్పం, నాట్యం, సంగీతం, కవిత్వం, నాటకం లాంటి అనేక సాంస్కృతిక అంశాలు, పూజలు, పునస్కారాలు, నోములు, వ్రతాలు, యజ్ఞ యాగాలు, పండుగలు, పెళ్ళిళ్ళు లాంటి అనేక సంప్రదాయబద్ధమైన విషయాలు అనాదిగా మానవ సమాజంలో ప్రాచుర్యాన్ని పొందుతూ వస్తున్నాయి. వీటిని గురించి కూడా మన పత్రికలు, రేడియో, టి.వి.లు ఎంతో సమాచారాన్ని మన ముందుకు వస్తున్నాయి. వీటిలో ఎంత మాత్రమూ పరిచయం లేని విలేఖరి వీటిని నివేదించినప్పుడు ఆ నివేదికలు అసంతృప్తి నిచ్చేవిగా ఉంటాయి. తప్పుల తడకలుగా ఉంటాయి. సాంస్కృతిక అంశాలకు సంబంధించి పత్రికలో ప్రత్యేక కాలమ్స్‌ని నిర్వహిస్తూ ఉండగా రేడియో టి.వి.లు ప్రత్యేక కార్యక్రమాల్ని రూపొందించి మన ముందుకు తీసుకువస్తూ ఉన్నాయి. మన టి.వి. ఛానెళ్ళలోని డాన్స్ బేబీ డాన్స్‌లు, విఛానెల్ యమ్ ఛానల్స్ ప్రోగామ్స్ అన్నీ ఈ కోవకు చెందినవే ప్యాషన్ టి.వి. కూడా ఇలాంటిదే. ఇలాంటి పలు అంశాల్ని నివేదించడానికి సాధారణమైన విలేఖరి సరిపోదు. వీటితో బాగా పరిచయం ఉన్న విలేఖరి సర్వమైన వాడుగా ఉంటాడు.

కాబట్టి ఆయా సాంస్కృతిక అంశాలు. ఆయ ప్రత్యేకతలు కలిగిన రిపోర్టర్స్‌ను కోరుకొనేవిగా ఉంటాయి. కల్చరల్ రిపోర్టర్స్ లేదా కల్చరల్ కాంట్రిబ్యూటర్స్ మన ప్రచురణ ప్రసార సాధనాల్లో ఎక్కువగానే ఉంటున్నారు. కాబట్టి సాంస్కృతిక రంగం కూడా నేడు ప్రత్యేకమైన రిపోర్టింగ్‌నే కోరుకొనేదిగా ఉంది.

**7.3.9. కోర్టులు-చట్టాలు రిపోర్టింగ్:**

ఈ సమాజంలో వివిధ రకాలైన సంఘటలను జరుగుతూ ఉంటాయి. భూ తగాదాలు, ఆస్తి తగాదాలు, హత్యలు, ఆత్మహత్యలు, మానభంగాలు, కొట్లాటలు, దౌర్జన్యాలు, కిడ్నాప్ లాంటి అసాంఘిక అంశాలు మోసాలు, దగాలు లాంటి అవినీతి కార్యకలాపాలు ఎక్కడో ఏదో ఒక సమయంలో జరుగుతూనే ఉంటూ, ఏదో ఒక నేరం పోలీసులు చేతుల్లోకి వెళుతూ ఉంటుంది. దానిలో చిక్కుకొన్న వ్యక్తులు పోటీసులు చుట్టూ, పోలీసు స్టేషన్ల చుట్టూ తిరుగుతూ ఉంటారు. కొన్ని నేరాలు కోర్టులకు కూడా వెళుతుంటాయి. వివిధ రకాలైన నేరాలకు సంబంధించిన కేసులు – సివిల్ కేసులు, క్రిమినల్ కేసులు న్యాయస్థానాల్లో విచారణకు వస్తూ ఉంటాయి. కాబట్టి విలేఖరి వివిధ రకాలైన సిబ్బందికి సంబంధించిన అవగాహన ఉండటం ఎంతైనా అవసరం. ఏ నేరానికి ఏ శిక్ష విధిస్తారో ఏయే చట్టాలు ఏ ఏ అంశాలను తమ పరిధిలోనికి తీసుకొంటాయి అనే విషయాల్ని గురించి కూడా విలేఖరి తెలుసుకొన్నవాడుగా ఉండాలి. పబ్లిక్, ప్రైవేట్, సివిల్, క్రిమినల్ చట్టాలకు సంబంధించిన సమగ్రమైన అవగాహన కూడా రిపోర్టు ఉండాలి. మునిసిప్ కోర్టు దగ్గర నుంచి సుప్రీం కోర్టు దాకా ఉన్న వివిధ కోర్టులు వాటి పనితీరు వాటి పరిధి పరిమితులు లాంటి అంశాల్ని గూర్చి కూడా విలేఖరి తెలుసుకొని ఉండాలి. అంతేకాదు కోర్టు ధిక్కారం, దానికి శిక్ష లాంటి అంశాల్ని గూర్చి కూడా విలేఖరి తెలుసుకొని ఉండాలి.

భారతదేశంలో వివిధ రకాలైన కోర్టులు, వివిధ రకాలైన కేసులకి సంబంధించి ఉన్నాయి. మునిసిఫ్ కోర్టులు మేజిస్ట్రేట్ కోర్టులు, సబ్ కోర్టులు, జిల్లా కోర్టులు, హైకోర్టులు, లేబర్ కోర్టులు, రైల్వే కోర్టులు ఇలా చాలా రకాలు కోర్టులు మనకున్నాయి. వీటితో పాటు ఎన్నో చట్టాలు అమలులో ఉన్నాయి. కొన్ని సమయాల్లో ఈ చట్టాలు మార్పులకు, చేర్పులకు లోనవుతూ ఉంటాయి. వీటన్నింటిని గురించిన కనీస ప్రాధమిక పరిజ్ఞానం కలిగిన వాడుగా విలేఖరి ఉండాలి లేదా చదివిన

వ్యక్తి విలేఖరిగా ఉంటే వీటికి సంబంధించిన వివిధ విషయాలు బాగా నివేదింపబడేవిగా ఉంటాయి. కాబట్టి నేరాలు, కోర్టులు, చట్టాలు వంటి అంశాలు కూడా ప్రత్యేకమైన రిపోర్టింగ్‌లను కోరుకొనేవిగా ఉంటున్నాయి.

**7.3.10. లెజిస్లేచర్ రిపోర్టింగ్:**

లెజిస్లేచర్‌కి సంబంధించిన విషయాలను రిపోర్ట్ చేసే విలేఖరులు ప్రత్యేకమైన శ్రద్ధను జాగ్రత్తల్ని మెళకువల్ని కలిగి ఉండాలి. వివిధ రకాలైన అంశాలు లెజిస్లేచర్‌లో ఎలా నిర్వర్తించబడుతూ ఉంటాయి. రాష్ట్రంలో ఎన్ని అసెంబ్లీ నియోజక వర్గాలున్నాయి. ఎన్ని మంత్రిత్వశాఖలున్నాయి. ఏయే నియోజక వర్గాల్లో ఎవరెవరున్నారు, వ్యక్తులు ఏయే శాఖల్ని నిర్వహిస్తున్నారు. అసెంబ్లీ సెషన్స్ ఎలా ఎప్పుడు జరుగుతాయి. వాటి నిర్వహణల్లోని వివిధ విషయాలెలా ఉంటాయి అనే విషయాల్ని కూలంకషంగా తెలిసినవాడుగా విలేఖరి ఉండాలి.

లెజిస్లేచర్‌కు సంబంధించిన వివిధ విషయాల్లో పొరబాట్లు లేదా తప్పిదాలు క్షమించరానివిగా, శిక్షార్హమైనవిగా ఉంటాయి. వాటికి సంబంధించిన పొరపాట్లు రిపోర్టర్లకు, పత్రికలకు, ప్రసార సాధనాలకు కూడా ముప్పు తెచ్చేవిగా ఉంటాయి. అందువల్ల రిపోర్టర్ తన రిపోర్టింగ్స్‌లో లెజిస్లేచర్‌కి సంబంధించిన వ్యవహారాల్లో తగిన జాగ్రత్తల్ని వహించాల్సి ఉంటుంది. ఈ అంశాలకు సంబంధించిన విలేఖరికి ప్రత్యేకమైన శిక్షణ లేదా అర్హతలు అవసరమైనవిగా ఉంటాయి. ఇలాంటి అంశాల్ని నివేదించడానికి వివిధ సమాచారాల చేరవేత సాధనాలు ప్రత్యేక రిపోర్టర్‌లని, కరస్పాండెంట్లని నియమించి ఉంటారు. కాబట్టి లెజిస్లేచర్ కూడా ప్రత్యేకమైన రిపోర్టింగ్‌ను కోరుకొనేదిగా ఉంటుంది.

**7.3.11. పార్లమెంట్ రిపోర్టింగ్:**

లెజిస్లేచర్‌కు సంబంధించి తీసుకోవాల్సిన జాగ్రత్తల్ని, మెళకువల్ని పార్లమెంటుకు సంబంధించిన విషయాల నివేదనల్లోనూ తీసుకోవాల్సిన అవసరం ఉంటుంది. పార్లమెంటు సమావేశాలు ఎప్పుడు జరుగుతాయి అనే విషయాలతోపాటు కొన్ని ప్రత్యేకమైన అంశాల్ని క్వొచ్చన్ అవర్, జీరో అవర్, కాలింగ్, అవిశ్వాస తీర్మానం లాంటి అంశాల్ని అతి జాగ్రత్తగా నివేదించాలి. ఎందుకంటే పార్లమెంటు వ్యవహారాల్లో ఈ అంశాలే ముఖ్యమైనవిగా ఉంటాయి.

వీటితో పాటు రాజ్యసభ, లోకసభలు వాటి సమావేశాలు రాష్ట్రపతి, ప్రధానమంత్రి, ఇతర శాఖలు మంత్రులు వాళ్ళ హోదాలు, పరిధి పరిమితులు, బడ్జెట్ సమావేశాలు లాంటి అంశాలను గూర్చి కూడా విలేఖరి క్షుణ్ణంగా తెలిసినవాడుగా ఉండాలి. ఈ సభల్లో వ్యక్తం చేయబడే అభిప్రాయాలు, తీర్మానాలు జరిపే చర్చలు ఇలాంటి విషయాలను ఖచ్చితత్వంలో నివేదించాల్సిన అవసరం విలేఖరికి ఉంటుంది. వీటిని రిపోర్ట్ చేయడంలో కూడా ప్రత్యేకమైన శిక్షణ పొందిన విశేఖరులు ఉండడం మంచిది. కాబట్టి పార్లమెంట్ కూడా ప్రత్యేకమైన రిపోర్టింగ్‌ను కోరుకొనేదిగా ఉంటుంది.

**7.3.12. పరిశ్రమ రిపోర్టింగ్:**

కుటీర పరిశ్రమల దగ్గర నుంచి భారీ పరిశ్రమల దాకా అనేక రకాలైన పరిశ్రమలు, వివిధ రకాలైన వస్తు సామాగ్రిని ఉత్పత్తి చేసి మానవ అవసరాలను తీరుస్తూ ఉన్నాయి. అందువల్ల వాటి ఉత్పత్తుల వివరాలు, వాటి నాణ్యత, వాటి ధరలు మార్కెట్‌లో వాటి కన్న పోటీ, వాటి లాభాలు నష్టాలు వాటిల్లో పనిచేసే కార్మికులు. వాటి యాజమాన్యం వీళ్ళ సంబంధాలు లాంటి ఎన్నో అంశాలు నేడు పత్రికల్లో ఇతర ప్రసార సాధనాలు మనకు దర్శనమిస్తూ ఉంటాయి. వీటితో పాటు భారీ పరిశ్రమల పెట్టుబడులు, భాగస్వామ్యాలు, సబ్సిడీలు, పర్మిట్లు లైసెన్సులు, లాభనష్టాలు, లాకౌట్లు లాంటి ఎన్నో వ్యవహారాలు

వివిధ ప్రచరణ ప్రసార సాధనాల్లో అనునిత్యం మనకు కనిపిస్తూ ఉంటాయి. ఈ అంశాలకు సంబంధించి ఆయా పరిశ్రమలు ప్రత్యేక బులెటన్‌లను కూడా ప్రచురిస్తూ ఉంటాయి.

వివిధ రకాల పరిశ్రమలు ఉత్పత్తి చేస్తూ ఉన్న ఆహార పానియాలు, అలంకరణ సామాగ్రి దుస్తులు, గృహోపకరణ సామాగ్రి, ఎరువులు, మందులు లాంటి విషయాలను వాటి నాణ్యతలకు సంబంధించి కూడా విలేఖరి తరచూ నివేదిస్తూ ఉండాలి. కాబట్టి పరిశ్రమల రంగం కూడా శిక్షణను కలిగి ఉన్న ప్రత్యేక రిపోర్టర్‌ను ప్రత్యేకమైన రిపోర్టింగ్‌ను కోరుకొనేదిగా ఉంటుంది.

### 7.3.13. శాస్త్ర విషయాలు రిపోర్టింగ్:

ఇటీవలి కాలంలో మానవ విజ్ఞానం గణనీయంగా పెంపొందడంతో, కాలంతో పాటు పోటీపడి అనేక రకాలైన శాస్త్రాలు అభివృద్ధి చెందుతూ ఉన్నాయి. అందువల్ల ఆయా శాస్త్రాలకు సంబంధించిన విషయాలను వాటి ఎదుగదలను ఆయా శాస్త్రాల్లో జరిగే పరిశోధనలను వాటి ఫలితాలను ఎప్పటికప్పుడు విలేఖరి పత్రికలకు, ఇతర ప్రసార సాధనాలకు నివేదిస్తూ ఉండాలి. అందువల్ల విలేఖరి వీటికి సంబంధించిన పరిజ్ఞానం విలేఖరులకు ఉండాలి. అందువల్ల విలేఖరి శాస్త్ర విషయాలకు సంబంధించిన వివిధ విషయాలను వాటి లోతుపాతుల్ని అధ్యయనం చేసిన వ్యక్తులు ఈ కోవకు చెందిన రిపోర్టింగ్‌లో రాణించగలుగుతారు. కాబట్టి శాస్త్ర సంబంధమైన విషయాలు కూడా ప్రత్యేకమైన రిపోర్టింగ్‌ను కోరుకొనేవిగా ఉంటాయి.

### 7.3.14. సాంకేతిక విషయాలు రిపోర్టింగ్:

శాస్త్ర విషయాల్లోగాని, సాంకేతిక విషయాలు కూడా ప్రత్యేక ప్రాధాన్యాన్ని కోరుకొనేవిగా పత్రికల్లోనూ, ఇతర ప్రసార సాధనాల్లోనూ ఉంటున్నాయి. ప్రతి నిత్యం ఏదో ఒక సాంకేతిక అభివృద్ధి లేదా సాంకేతిక విప్లవం మనల్ని ఆశ్చర్యచకితుల్ని చేస్తూనే ఉంటుంది. నేడు కంప్యూటర్లు, రోబోట్‌లు, శాటిలైట్లు రాజ్యాలను ఏలుతూ ఉన్నాయి. మనల్ని శాసిస్తూ ఉన్నాయి. భూగోళానికి సంబంధించిన ఖగోళానికి సంబంధించిన ఎంతో విలువైన సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి చెందింది, చెందుతూనే ఉంది. వీటికి సంబంధించిన సమాచారాన్ని గురించి కూడా విలేఖరి రిపోర్ట్ రాయాల్సిన అవసరం ఉంటుంది.

వివిధ కంపెనీలకు చెందిన వాళ్ళు సాధించిన సాధిస్తూ ఉన్న సాధించబోతూ ఉన్న సాంకేతిక పరిజ్ఞానాన్ని అందులోని అద్భుతాల్ని తద్వారా ఉత్పత్తి అయిన పరికరాలను ప్రదర్శనల్లో ఉంచి మన ముందుకు తెస్తూ ఉంటారు. వీటికి సంబంధించిన సమాచారాలను కూడా విలేఖరి చేరవేసేవాడుగా ఉంటాడు. అందువల్ల సాంకేతిక విషయాల పరిజ్ఞానంలో కూడుకొన్న విలేఖరి ఈ రంగానికి సంబంధించిన రిపోర్టింగ్‌లో బాగా రాణించే అవకాశం ఉంది. కాబట్టి సాంకేతిక విషయాలు కూడా చాలా సందర్భాల్లో ప్రత్యేకమైన రిపోర్టింగ్‌ను కోరుకొనేవిగా ఉంటున్నాయి.

## 7.4. రాదగిన ప్రశ్నలు:

1) రిపోర్టింగ్ అంటే ఏంటో తెలిపి రిపోర్టర్ విధుల్ని బాధ్యతల్ని వివరించండి?

2) రిపోర్టర్ నిర్వహించాల్సిన విధుల్ని బాధ్యతల్ని తెలపండి?

3) రిపోర్టింగ్ అంటే ఏమిటో తెలిపి రిపోర్టింగ్‌లోని రకాల్ని గూర్చి తెలపండి?

4) రిపోర్టింగ్ అంటే ఏంటో తెలిపి వివిధ రకాలైన రిపోర్టింగ్స్‌ని గూర్చి పరామర్శించండి?

5) రిపోర్టింగ్‌లో ప్రత్యేకమైన రిపోర్టింగ్ ప్రాధాన్యాన్ని వివరించండి?

## 7.5. ఆధార గ్రంథాలు:


1) మీరు జర్నలిస్టులు కావొచ్చు – జి. చక్రధర్, హైదరాబాదు. 1998

2) తెలుగు జర్మలిజం – దుర్గం రవీంద్ర, సుమన పబ్లికేషన్స్, హైదరాబాదు, 1997.

3) జర్నలిస్టుల కోసం – గోవిందరాజు చక్రధర్, మీడియా పబ్లికేషన్స్, హైదరాబాదు, 1997.

4) సమాచారాల చేరవేత, పాత్రికేయత్వం – డా॥ ఎస్.జి.డి. చంద్రశేఖర్, ఎస్.జి.డి. పబ్లికేషన్స్ తిరుపతి, 1987.

5) సమాచారాలు చేరవేత, పాత్రికేయత్వం – డా॥ ఎస్.జి.డి. చంద్రశేఖర్, ఎస్.జి.డి. పబ్లికేషన్స్ తిరుపతి, 1987.

6) వార్తారచన సూత్రాలు సూచనలు – కె.రామచంద్రమూర్తి, ప్రజాశక్తి బుక్ హౌస్, విజయవాడ, 1996.

7) ఆధునిక జర్నలిజం – సి.హెచ్. దయానంద్, సి.హెచ్. మనోహర్, స్ఫూర్తి ఆర్ట్ థియేటర్ ప్రచురణ, హైదరాబాదు. 1996.

8) రిపోర్టర్ల కోసం రచన జర్నలిజం కళాశాల, హైదరాబాదు 1999.


**– డా. పిల్లి వాసు**

## పాఠం - 8

# సంపాదకుడు - ఉప సంపాదకుడు

విషయ క్రమం:


8.0. ఉపోద్ఘాతం

8.1. పత్రికల నిర్వహణలో సంపాదకుని లక్షణాలు

8.2. సంపాదకుడు - ఉప సంపాదకుల విధులు, బాధ్యతలు

8.3. సంపాదకుని - ఉప సంపాదకునికి అర్హతలు

8.4. సంపాదకునికి - ఉప సంపాదకునికి ఉండవలసిన లక్షణాలు

8.4.1. వార్తల్ని ఎంపిక చేసుకోవటం

8.4.2. వార్తల్ని బాగా పరిశీలించటం

8.4.3. వార్తల్ని పెంచి వ్రాసే లక్షణం

8.4.4. వార్తల్ని సంక్షిప్తం చేసి రాసే లక్షణం

8.4.5. వార్తల్లోని తప్పుల్ని గుర్తించి వాటిని సవరించే లక్షణం

8.4.6. మంచి భాషతో, మంచి అభివ్యక్తీకరణతో వార్తల్ని తిరిగి రాసే లక్షణం

8.4.7. వార్తలకి లీడ్స్‌ను, శీర్షికల్ని, ఉపశీర్షికల్ని వ్రాసే లక్షణాన్ని కలిగి ఉండటం

8.4.8. ముద్రాపకులకి మంచి ప్రతిని అందించే గుణం

8.4.9. అక్షరాల్ని, వాటి సైజుల్ని సూచించే గుణం

8.4.10. గ్రాఫిక్స్‌కు (డిజైన్స్‌కి) రంగుల్ని సూచించే గుణం

8.4.11. మంచి ప్రూఫ్ రీడింగ్ సామర్థ్యాన్ని కలిగి ఉండడం

8.4.12. మందితో కలిసి పనిచేసే గుణం కలిగి ఉండాలి

8.4.13. పత్రికల్ని బాగా చదివే గుణం ఉండాలి

8.4.14. తాను చేసిన తప్పుల్ని ఒప్పుకునే గుణం ఉండాలి

8.4.15. మంచి జనరల్ నాలెడ్జ్ కలిగి వుండాలి

8.5. ముగింపు

8.6. రాదగిన ప్రశ్నలు

8.7. ఆధార గ్రంథాలు


### 8.0. ఉపోద్ఘాతం:

పత్రికలలో అతి ముఖ్యమైన రచన సంపాదకీయమేనని కొందరు పేర్కొంటారు. అత్యధికులు ఒక పత్రికను గమనించి -నప్పుడు, సంపాదకుడే ఆ పత్రికకు సంబంధించిన సమస్త ప్రచురణకు లేదా ప్రచురణకి సంబంధించిన సమస్త బాధ్యుడు

సంపాదకుడు మాత్రమే. అందుకే ఒక పత్రికకు సంపాదకీయమే హృదయం అని కొందరు అభివర్ణిస్తారు. ప్రజల అభిప్రాయాలను వారికే వ్యాఖ్యానించి చూపేలా, మార్గనిర్దేశం చేసేలా, సమస్యలపై, తాజా వార్తలపై, సంఘటనలపై చేసే పరిశోధన, అధ్యయనం, ఆలోచనా వ్యాఖ్యానమే సంపాదకీయం అవుతుంది. అందుకే అప్పుడే వండి వార్చిన, వడ్డించిన అన్నం వంటిది దినపత్రికల 'సంపాదకీయం' అని నార్ల వెంకటేశ్వర రావు అంటారు.

సంపాదకీయం రచన సరళంగా, సూటిగా, నిష్కర్షగా, సాధికారంగా, సులభగ్రాహ్యంగా ఉండాలి. సంక్లిష్టమైన అంశాలను జనభవితవ్యాన్ని, వర్తమానాన్ని ప్రభావితం చేసే అంశాలను విశ్లేషించి పాఠకుడికి అందివ్వటం సంపాదకుడి బాధ్యత.

సంపాదకీయాలను సందేశాత్మక సంపాదకీయాలు, మానవీయ సంపాదకీయాలు, వివరణాత్మక సంపాదకీయాలు, వార్తాధార సంపాదకీయాలు, పరిష్కారాత్మక సంపాదకీయాలు అని, ఇలా కొన్ని రకాలుగా విభజించి పేర్కొంటారు. వార్తా వ్యాసానికి ఉన్నట్లే సంపాదకీయంలోనూ ఆసక్తిని కలిగించే ఎత్తుగడ, వివరణ ముగింపు అవసరం.

## 8.1. పత్రికల నిర్వహణలో సంపాదకుని లక్షణాలు:

పత్రికలలోని వార్తలను ముద్రణ నిర్వహణలో ప్రధాన బాధ్యత వహించే రీతిని సంపాదకుడు అంటారు. అతడు తన పత్రికలో పనిచేసే వారి అందరిపై అజమాయిషీ చేస్తు వుండటం పెద్ద పెద్ద పత్రికలలో అయితే సంపాదకునిగా వందలకొలది పనిచేసే వారుంటారు అటువంటి సందర్భంలో అన్ని కార్యక్రమాలలోను ఒక్కడే పర్యవేక్షించలేడు. వివిధ శాఖలుగా విభజించి ప్రతి ఒక శాఖకు ఒక సహాయ సంపాదకుడిని నియమించి వారి పర్యవేక్షణలో పని నడుపుతాడు.

వైద్యుడు పొరపాటు చేస్తే దాన్ని దాచి పెట్టవచ్చు మోటారు కారు రిపేరు చేసేవాడు పొరపాటు చేస్తే యజమాని ఖర్చు ఎక్కువ అవుతుంది. న్యాయవాది పొరపాటు చేస్తే అది చట్టం అయి కూర్చుంటుంది. పేదాలు తప్పు చదివితే అంతగా ఎవ్వరూ పట్టించుకోరు. కాని సంపాదకుడు పొరపాటు చేస్తే వెంటనే గందరగోళం చేలరేగుతుంది.

పత్రికలు ప్రచురింపబడే ప్రతి అక్షరానికి భాద్యులు సంపాదకుడే ప్రచురణ విషయంలో ఎద్దైనా సందేహం వస్తే అతన్ని సంప్రదించవలసిందే అందుకనే గొప్ప సంపాదకులు అంతా సంపాదకుడు చివరి అప్పీలు కోర్టు అంటారు. పత్రికలో ఏది ముద్రించవలెనో ఏది ముద్రించకూడదో సంపాదకుడిని ఇష్టాయిష్టాలపై ఆధారపడి వుంటుంది. పత్రికలో పని చేసే వ్యక్తులు నియామలంతా ఇతని ద్వారానే జరుగుతుంది. పత్రికా సంపాదకుడు ప్రజల మనిషి, ఒక ఉద్యమంలో మంచికి ప్రతినిధి, ఒక ఆశయసిద్ధికి వైతాళికుడు, సమాజంలో మంచికి ప్రతినిధి వాక్స్వాతంత్ర్యానికి మారుపేరు ప్రజాభిప్రాయానికి ప్రతిబింబం అయితే దీనిని సంపాదకులు అంతా ప్రజాభిప్రాయానికి ప్రతిబింబాల అని సందేహం రావచ్చు. చిత్తశుద్ధితో పనిచేసే ప్రతి సంపాదకుడు ప్రజాభిప్రాయంనికి ప్రతిబింబమే.

నిర్మలమైన మనస్సు అందరి భావాలు అర్థం చేసుకోగల మేధాశక్తి సక్రమమైన తీర్పు ఇవ్వగల నైపుణ్యం అందరికి అవసరం. ఒక పత్రికకు మంచి సంపాదకుడుగా పేరుగణించాలి. అంటే అతడు అన్ని రంగాలలోను అనుభవం కలిగి వుండాలి. ఒక్కొక్క అప్పుడు తను నమ్మిన సిద్ధాంతం కోసం జీవితాన్ని అర్పించవలసి వస్తుంది. స్వార్థపరులు తమ స్వప్రయోజనాల కోసం సంపాదకులను అనేకమైన ఇబ్బందులను గురి చేస్తూ వుంటారు.

వ్యక్తి క్షేమం కోసం సమాజాన్ని తాకట్టుపెట్టే సంపాదకులను పదవుల కోరకు ఆత్మను వంచించుకునే సంపాదకులు

కూడా కనిపిస్తూంటారు. ప్రజాభిప్రాయాన్ని. ప్రభుత్వ అధినేతల వరకు రవాణా చేసే వాహనం లాంటి వారు ఈ సంపాదకుడు ప్రజస్వామ్య పరిపాలనగల దేశాలలో పత్రికా సంపాదకుని యొక్క విశిష్టతను కొలవడానికి కొలబద్దలు లేవు. అవినీతి పరులకు, స్వార్థపరులకు అభివృద్ధి నిరోధకులకు అతడు ఒక భూతము రాజకీయ వేత్తలకు మిత్రుడు, శత్రువు కూడా కాలానికి కళ్ళెం వేయటం సాధ్యం కాదు కాబట్టి సంపాదకుడు త్వరత్వరగా నిర్ణయాలు తీసుకోవలసి వుంటుంది. పత్రికా కార్యాలయానికి చేరగానే ఆరోజు చేరిన వార్తలన్ని ఒక్కోసారి చూడటం అతని విధి అవసరమైతే ఉపసంపాదకులలో సమావేశమై చర్చలు జరపాలి కాని కొన్ని పత్రికలలో ఈ సంప్రదాయాన్ని పాటించవలసి ఉంటుంది.

తాజ వార్తలు ప్రచురణలో సంపాదకుడు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి. సంపాదకుని ముఖ్యమైన పని పత్రికకు సంపాదకీయం వ్రాయడం మంచి పత్రిక పేరు ప్రతిష్టలు దాని సంపాదకీయంపైన ఆధారపడి వుంటుంది. మంచి వార్తా సంపాదకుడు గొప్ప వార్తా పత్రికను రూపొందించగలడు. అందువలన వార్తా పత్రికకు మంచి సంపాదకుడు ఎంతైనా అవసరం.

వార్తా పత్రికలో అత్యంత ఉపయోగకరమైన వ్యక్తి ఎవరైతే సంపాదకీయం నిర్వహించగలరో అతడే వ్యాపార ప్రకటలను, రేడియో, టెలివిజన్, మ్యాగజైన్, వాణిజ్య పత్రికలు, ప్రజా సంబంధాలు, పుస్తకాలు, సినిమాలు వంటి పత్రికలు సంపాదకీయాలలో ప్రాథమికమైన మెళుకువులు కలిగి వుంటాడు. ఒక మంచి వార్తా పత్రిక సంపాదకుడు అతని మేకప్ పనితనంలో ఇటువంటి ఏ రంగంలోనైనా మెళుకువులను తీసుకురాగలడు.

పత్రికలకు సంబంధించిన ముఖ్యమైన కార్యకలాపాలు అన్ని సంపాదకునిపై ఆధారపడి ఉండేవి. మరి చిన్న పత్రిక అయితే వార్తలను సేకరించటం దగ్గర నుండి ఎడిట్ చేయడం, ముద్రించడం, పత్రికా వ్యాపారులను చూడటం, అవసరమైతే వార్తా రచనలను కూడా చేయవలసి వుంటుంది. కనుకనే సంపాదకత్వం పత్రిక అంటే పూల పాన్పుకాదు. పత్రిక పెద్దదైన కొద్ది సంపాదకుడు బాధ్యత పెరుగుతుంది. అతడు ఎప్పుడు ప్రజల నాడిని చూసి పత్రికను నడపాలి అన్నింటికంటే ముఖ్యమైనది. తన తెలివి తేటలపై అతని విశ్వాసం కలిగి ఉండటం అప్పుడు ప్రజలు ఆ సంపాదకుని ప్రతిభపై పూర్తిగా విశ్వసిస్తారు.

నేడు వార్తా పత్రికల్లో కొన్ని ఎక్కువ సర్క్యులేషన్ కల్గివుండటానికి కారణం సంపాదకీయాలే సంపాదకుడు సర్వశక్తులు ధారపోయనిదే పత్రికా సర్క్యులేషన్ పెరగదు. కొంతమంది సంపాదకీయాలు వ్రాస్తే అవి పాఠకులతో మాట్లడుచున్నట్లుగా వుండి వారిని బాగా ఆకర్షిస్తాయి. దానివలన పత్రికల సర్క్యులేషన్ పెరిగి సంపాదకుడు సంపాదకీయం ద్వారా స్వీయ అభిప్రాయాలను నిష్కర్షగా చెప్పవచ్చును. మంచి చెడులను చర్చలకు సంపాదకీయం ఒక వేదిక.

సాధారణంగా పత్రిక తుదిగడువు (డెడ్‌లైన్) ఒకటి రెండు గంటలు ఉండగా సంపాదకీయాలు వ్రాయడం ప్రారంభిస్తారు. తాజా వార్తలకు, తాజా సంపాదకీయాలు వుండాలనే ఉద్దేశ్యంతో ఇలా చేస్తూ ఉంటారు. సంపాదకీయాలన్నీ ఒక్క సంపాదకుడే వ్రాస్తాడా? అనే సందేహము కలుగుతుంది. అప్పుడప్పుడు సహాయ సంపాదకులు కూడా సంపాదకీయాలు వాయించి ప్రచురిస్తారు. ప్రధాన సంపాదకుడు పత్రిక ముద్రించి చేతికి వచ్చేవరకు కార్యాలయంలోనే ఉండటం మంచిది అందరికన్నా ఎక్కువ శ్రమ పడాలి. పత్రికకు ఏదైనా మంచి పేరు వస్తే అది అతని కృషి వలనే వస్తుంది. ఒక్క మాటలో చెప్పాలంటే 'నావకు సరంగు' ఎలాంటి వాడో పత్రికకు సంపాదకుడు అలాంటివాడు.

పత్రికల్లో రిపోర్టింగ్ తరువాత కొనసాగే పనే సంపాదకీయం (Editorial) ఈ సంపాదకీయాన్ని పంపాదకుడు (Editor) అతని పరివారం లేదా అతని సిబ్బంది చేస్తూ ఉంటారు. పత్రికా కార్యాలయంలో ఉంటూ పత్రిక మొత్తానికి బాధ్యత వహిస్తూ ఇటు పత్రికా సిబ్బందికి, పాఠకులకు మధ్య నిలిచి మధ్యవర్తిత్వం నెరపే వ్యక్తిగా సంపాదకుడు ఉంటాడు. ఈ

సంపాదకుడినే కొన్ని పత్రికల్లో ఎడిటర్ ఇన్ చీఫ్ అనీ, చీఫ్ ఎడిటర్ అనే వ్యవహరిస్తూ ఉంటారు. ఈయన్నే తెలుగులో ప్రధాన సంపాదకుడు అని వ్యవహరిస్తారు, వీళ్ళకింద పని చేసే సంపాదకీయ సిబ్బంది వివిధ రకాలైన వాళ్ళుంటారు. వీళ్ళు ఆయా పత్రికా కార్యాలయాల పరిధి, పరిమితుల్ని బట్టి వివిధ రకాలైన పేర్లతో వ్యవహరింపబడుతూ ఉండి వివిధ రకాలైన సంపాదకీయ బరువు బాధ్యతల్ని మోస్తూ ఉంటారు.

## 8.2. సంపాదకుడు-ఉప సంపాదకుల విధులు-బాధ్యతలు:

సంపాందకీయ బృందంలో ఎడిటర్ తరువాత పేర్కొనదగినవాళ్ళు సహా సంపాదకులు (Associate Editors), సహాయ సంపాదకులు (Assistant Editors), వీళ్ళ హోదాలోనే పత్రికా కార్యాలయంలో వార్తా సంపాదకుడు (News Editor) ఉంటారు. సహ సంపాదకులు, సహాయ సంపాదకులు – వీళ్ళు సాధారణంగా లీడ్‌రైటర్స్ ని లేదా లీడర్స్‌ని వ్రాస్తూ ఉంటారు. కొన్ని సందర్భాల్లో వీళ్ళు ఎడిటర్ పక్షాన సంపాదకీయాల్ని లేదా సంపాదకీయాల వ్యాఖ్యాల్ని (Editorials) రాస్తూ ఉంటారు. న్యూస్ ఎడిటర్ పత్రికా కార్యాలయంలోని ఎడిటోరియల్ క్రింది సిబ్బందిని పర్యవేక్షిస్తూ ఉంటారు. న్యూస్ ఎడిటర్ కింద డస్క్ ఇన్‌చార్జ్, డస్క్ ఇన్‌చార్జి క్రింద నలుగురైదుగురు ఉపసంపాదకులు (Sub Editors) ఉంటారు. ఒక్కో ప్రధాన ప్రాంతానికి ఒక్కో ప్రధానమైన విషయానికి ఒక్కో ఎడిటోరియల్ డస్క్ ఉంటుంది. ఒక్క ప్రధాన ప్రాంతానికి, ఒక్క ప్రధానమైన విషయానికి ఒక ఎడిటోరియల్ డస్క్ ఉంటుంది. ఒక జిల్లాకు ఒక డస్క్ ఉంటుంది. సిటీకి సంబంధించి సిటీడెస్క్ స్పోర్ట్స్‌కు సంబంధించి స్పోర్ట్స్ డెస్క్ ఇలా వివిధ రకాలైన ఎడిటోరియల్ డెస్కులు ఉంటాయి. అయిన వ్యక్తి సీనియర్ ఉపసంపాదకుడు (Senior Sub Editor) గా ఉంటూ డెస్క్ ఇన్‌చార్జి లేనప్పుడు అతని బరువు బాధ్యతల్ని చూసుకొంటూ ఉంటాడు.

సంపాదకుడి లక్షణాలే ఉప సంపాదకుడికీ ఉంటాయి. కానీ ప్రధాన బాధ్యతల్ని సంపాదకుడే నిర్వర్తిస్తూ ఉంటాడు. ఆ పత్రికకు సంబంధించిన అన్ని బాధ్యతలను తానై నిర్వర్తించే వాడే సంపాదకుడు. వారి లక్షణాలను నివేదిస్తూ వార్తల్లో ఉన్న సమాచారాల్ని పరిశీలించి, ఎంపిక చేసి, మార్పులు చేర్పులు చేసి, లీడ్స్‌ని వ్రాసి టైటిల్స్‌ని – బైలైన్స్‌ని – శీర్షికల్ని ఉప శీర్షికల్ని ఉంచి, పేజీలో వార్తల స్థానాన్ని, వార్తల్లోని విషయాల ప్రాధాన్యాన్ని, ప్రాముఖ్యాన్ని అమరికని పొందుపరచడాన్ని సూచించి, మంచి మంచి వార్తలతో అందమైన ఆకర్షణీయమైన మంచి డిస్‌ప్లేతో, రంగులతో, బొమ్మలతో, కార్టూన్లతో, ఫోటోలతో, గ్రాఫిక్స్‌లో పత్రిక వెలువడ్డానికి దోహదం చేసే వ్యక్తులే ఉప సంపాదకులు (Sub Editors). వీళ్ళు పత్రికా కార్యాలయంలో పత్రికా వెలువడ్డానికి చీమల్లా శ్రమించే శ్రమజీవులు.

ఉప సంపాదకులుగా – పత్రికా కార్యాలయాల్లో కానీ, రేడియో, టెలివిజన్ కార్యాలయాల్లో కానీ లేదా వార్తా సంస్థల్లో కానీ ఎంపిక కావాలంటే కొన్ని అర్హతలు ఉండాలి. కొన్ని లక్షణాలుండాలి. కొన్ని బరువు బాధ్యతల్ని నిర్వహించగలిగి ఉండాలి. వీటిని గురించి ఇక్కడ మనం కొంత వివరంగా తెలుసుకుందాం.

## 8.3. సంపాదకుని – ఉపసంపాదకుని అర్హతలు:

సర్వసాధారణంగా ఉపసంపాదకుడికి, రిపోర్టర్‌కి ఉండాల్సిన అర్హతలు సమానమైనవిగానే వుంటాయి. ఒక్కోసారి ఉపసంపాదకులు (Sub Editors), విలేకరులు (Reporters) గాను, విలేకరులు, ఉపసంపాదకులుగానూ బదిలీ చేయబడుతూ ఉంటారు. కాబట్టి ఉపసంపాదకులు కాదగిన వాళ్ళకుండవలసిన విద్యార్హతలుగా ఎస్.ఎస్.ఎల్.సి. నుంచి సాధారణమైన గ్రాడ్యుయేషన్ (Graduation) కానీ, పోస్ట్ గ్రాడ్యుయేషన్ (Post Graduation) కానీ విద్యార్హతలుగా ఉంటాయి. ఇప్పుడైతే

కమ్యూనికేషన్స్. జర్నలిజంలో గ్రాడ్యుయేషన్ కానీ, పోస్ట్ గ్రాడ్యుయేషన్ కానీ విద్యార్హతలుగా ఉంటాయి. కొన్ని సందర్భాల్లో కమ్యూనికేషన్స్, జర్నలిజంలో డిప్లొమా కానీ పోస్ట్ గ్రాడ్యుయేట్ డిప్లొమో కానీ సాధారణ గ్రాడ్యుయేషన్, పోస్ట్ గ్రాడ్యుయేషన్స్ అదనపు అర్హతలుగా కోరే విధానం కూడా ఉంది. వీటితో పాటు సబ్‌ఎడిటర్స్‌గా పనిచేయడానికి కొన్ని ప్రత్యేకమైన లక్షణాలు ఉండాల్సిన అవసరం ఉంది.

## 8.4. సంపాదకునికి – ఉపసంపాదకునికి ఉండవలసిన లక్షణాలు:

ఉపసంపాదకుడికి ఉండవలసిన ముఖ్య లక్షణాల్లో వార్తల్ని ఎంపిక చేసుకొనే లక్షణం, వార్తల్ని బాగా పరిశీలించే గుణం, వార్తల్ని పెంచి రాసే లక్షణం, వార్తల్ని సంక్షిప్తం చేసి వ్రాసే లక్షణం, వార్తల్లోని తప్పుల్ని గుర్తించి వాటిని సవరించే లక్షణం మంచి భాషలో, అభివ్యక్తీకరణతో వార్తల్ని తిరిగి వ్రాసే లక్షణం, వార్తలకి లీడ్స్‌ను, శీర్షికల్ని, ఉపశీర్షికల్ని రాసే నేర్పుని కలిగి ఉండడం, ముద్రాపకులకి మంచి ప్రతిని (Copy) అందించే గుణం, అక్షరాల్ని వాటి సైజుల్ని సూచించే గుణం గ్రాఫిక్స్‌ను (డిజైన్స్‌ని) రంగుల్ని సూచించే గుణం, మంచి ప్రూఫ్ రీడింగ్ సామర్థ్యాన్ని కలిగి ఉండడం, మందితో కలిసి పనిచేసే లక్షణం, పత్రికల్ని బాగా చదివే గుణం, తాను చేసిన తప్పుల్ని ఒప్పుకొనే గుణం, మంచి జనరల్ నాలెడ్జ్‌ని కలిగి వుండడం లాంటి లక్షణాలు ముఖ్యమైన లక్షణాలుగా గుణాలుగా ఉంటున్నాయి. వీటిని గురించి కొంత విపులంగా తెలుసుకుందాం.

### 8.4.1. వార్తల్ని ఎంపిక చేసుకోవడం:

వివిధ రకాలైన విలేకరులు వివిధ రకాలైన వార్తల్ని సేకరించి వివిధ రకాలైన రంగాల్లో వార్తల్ని ఆయా కార్యాలయానికి నివేదిస్తూ ఉంటారు. ఆ వార్తల్లో ఏయే వార్తలు ప్రధానమైనవో, ఏ యే వార్తలు అప్రధానమైనవో ఉపసంపాదకుడు పరిశీలించి మంచి వార్తల్ని, వార్తా విలువల్ని బట్టి ఎంపిక చేసుకొనే లక్షణాన్ని, సామర్థ్యాన్ని కలిగి ఉండాలి, ఏవి మంచి వార్తలు, ఏవి మంచి వార్తలు కావు అనే విషయాన్ని పసిగట్టే లక్షణం ఉపసంపాదకుడికి (Sub Editors) ఉంటే పత్రికలో మంచి పత్రికలు వెలువడే అవకాశం ఉంది.

వార్తల ఎంపికతో పాటు వార్తల (Placement) గుర్చి కూ సబ్ ఎడిటర్ బాగా తెలిసినవాడుగా ఉండాలి. వార్తల ప్రాధాన్యాన్ని, ప్రాముఖ్యాన్ని బట్టి ఏయే వార్తలు ఏయే పేజిల్లో ఎక్కడెక్కడ ఉంచాలో అనే విషయాల్ని కూడా ఉపసంపాదకుడు బాగా తెలిసినవాడుగా ఉండి పేజ్ మేకప్ ఆర్టిస్టులకు ఆ మేరకు సూచనలిచ్చి వాటిని అందంగా ఆకర్షణీయంగా సరైన స్థలంలో ముద్రించబడేటట్లు చూసుకొనే నైపుణ్యాన్ని కూడా కలిగి ఉండాలి. వార్తాపత్రికల్లో చాలా ముఖ్యమైన వార్తలు మొదటి పేజిలోనూ రాష్ట్రీయ వార్తలు, ప్రాంతీయ వార్తలు కొన్ని పేజిల్లోనూ, బిజినెస్ వార్తలు కొన్ని పేజిల్లోను, సినిమా వార్తలు కొన్ని పేజిల్లోను నిర్దేశితమై ఉంటాయి. కొన్ని లేబుల్డ్ హెడ్‌లైన్స్ కలిగిన అంశాలు ఫీచర్స్ కాలమ్, మిడిల్స్ ఒక్కో పేజిలో ఒక్కో స్థలంలో నిర్దేశితమైనవిగా ఉంటాయి. వీటన్నింటిని గూర్చి బాగా తెలిసినవాడు కూడా ఉప సంపాదకుడుగా ఉండాలి.

### 8.4.2. వార్తల్ని బాగా పరిశీలించడం:

వార్తల్ని అందులోని విషయాల్ని వాటికి సంబంధించిన అంకెల్ని, ఫోటోలని, గ్రాఫ్స్‌ని, బొమ్మల్ని, కార్టూన్స్‌ని బాగా పరిశీలించే లక్షణం ఉప సంపాదకుడికి ఉండాలి. ఈ పరిశీలన వల్ల అన్నీ సవ్యంగా బాగా జరిగే వీలుంది. లేకుంటే అపసవ్యంగా జరిగే, పొరబాట్లు జరిగే ప్రమాదం వుంది. వార్తల ఎంపికకు బాగా ఉపకరించే సాధనం వార్తల్ని లేదా ఫీచర్లని మిడిల్స్ కాలమ్స్‌ని బాగా పరిశీలించడం అందులోని విషయాల్ని బాగా అర్థం చేసుకోవడం వార్తల విషయంలో, వార్తల ఎంపిక

విషయంలో ఏవైనా అనుమానాలు, ఇబ్బందులు ఎదురైతే ఇతరుల్ని అడిగి వాటిని నివారించుకోవాలి.

బాగా పరిశీలించడం, ఇంకా బాగా పరిశీలించడం లేదా పునః పరిశీలించడం వల్ల ఎంపిక కావాల్సిన ప్రముఖమైన వార్తలు తప్పిపోవడానికి ఎంపికైన అనవసర వార్తలు తీసివేయడానికి అవకాశం కలుగుతుంది. దీనివల్ల పత్రికలో మంచి వార్తలు బాగా సజావుగా చోటుచేసుకోవడానికి అవకాశం కలుగుతుంది.

**8.4.3. వార్తల్ని పెంచి వ్రాసే లక్షణం:**

వార్తల్ని లేదా వార్తాకథల్ని అవసరమైతే పెంచి వ్రాసే లక్షణాన్ని మంచి ఉపసంపాదకుడు కలిగి ఉండాలి. దీనికి సృజనా సామర్థ్యం కొంత దోహదం చేస్తుంది. వార్తల్ని అవసరమైతే వివరణాత్మకంగా, విశ్లేషణాత్మకంగా వ్రాస్తే అవి పెరగడానికి అవకాశం కలుగుతుంది. వార్తల్ని పూర్వ విషయాలతో జోడించి వ్రాస్తే కూడా వార్తా రచన కొంత పెరగడానికి వీలవుతుంది. కాబట్టి వార్తల్ని అవసరం మేరకు పెంచి వ్రాసే లక్షణాన్ని ఉప సంపాదకుడు కలిగి ఉండాలి. అట్లని వార్తల్ని పేజీలకు పేజీలు పెంచి వ్రాయకూడదు. వార్తల్నే కాకుండా ఫీచర్లని, కాలమ్స్‌ని, మిడిల్స్ లాంటి వాటిని కూడా ఆయా రచయితల అంగీకారంతో పెంచి వ్రాయవచ్చు.

**8.4.4. వార్తల్ని సంక్షిప్తం చేసి వ్రాసే లక్షణం:**

ఉపసంపాదకులకి అవసరమైతే వార్తల్ని పెంచి వ్రాసే లక్షణంతో పాటు వార్తల్ని సంక్షిప్తం చేసి లేదా సంగ్రహం చేసి వ్రాసే లక్షణాన్ని కూడా కలిగి వుండాలి. గ్రామీణ విలేకరులు (Mofussil Reporters or Sstringers) వార్తల్ని పేజీలు పేజీలు వ్రాసి పంపిస్తూ ఉంటారు. అలాంటి సందర్భాల్లో అనవసరమైన విషయాల్ని తొలగిస్తూ వార్తల్లోని ప్రధానమైన విషయాలను పొందుపరుస్తూ వార్తని సంక్షిప్తం చేసి వ్రాయాల్సిన అవసరం ఉంటుంది. దీనివల్ల ఎక్కువ వార్తల్ని మనం పత్రికల్లో పొందుపరచడానికి అవకాశం ఉంటుంది. పత్రికల్లో పీజీల్లోని స్థలం అనవసర విషయాలకి వృధాకాకుండా ఆదా అవుతుంది. మంచి మంచి వార్తలతో, ఎక్కువ వార్తలతో, అనవసరమైన విషయాలు తొలగింపుతో సంక్షిప్తతతో వార్తా పత్రిక వెలువడుతుంది. అప్పుడే మంచి పటిష్టతలో వార్తా పత్రిక వెలువడానికి కూడా అవకాశం ఏర్పడుతుంది.

**8.4.5. వార్తల్లోని తప్పుల్ని గుర్తించి వాటిని సవరించే లక్షణం:**

వార్తా పత్రిక కోసం వార్తా పత్రిక కార్యాలయం లోపల పనిచేసే ఉప సంపాదకుడికి వార్తల్లోని లేదా ఫీచర్లలోని, లేదా ఇతరమైన రచనల్లోని తప్పుల్ని, లోపాల్ని గుర్తించి వాటిని సవరించే లక్షణం తప్పకుండా ఉండాలి. లేకపోతే తప్పులు దొర్లి వాటివల్ల పెద్ద పెద్ద ప్రమాదాలు సంభవించే అవకాశం ఉంది. అందువల్ల ఉపసంపాదకుడు వార్తల్ని గద్దకంటితో పరిశీలించి అంకెల విషయంలోనూ, సమాచారం విషయంలోనూ, ఫోటోల వాటకేషన్స్, గ్రాఫ్స్, మ్యాప్స్, కార్టూన్స్ వంటి వాటి విషయాల్లో ఎలాంటి తప్పులు దోషాలు ఉండకుండా చేసుకోవాలి. అందుకోసం అవసరమైన నిఘంటువుల్ని, వ్యాకరణ గ్రంథాల్ని, విజ్ఞాన సర్వస్వాల్ని Who is who లాంటి ఆధార గ్రంథాల్ని (Reference Books) సంప్రదించాలి లేదా వార్తలోని విషయాల గూర్చిన సమాచారాన్ని బాగా తెలిసిన వాళ్ళను సంప్రదించి తప్పుల్ని సవరించి వార్తలు మేలైనవిగా దోషరహితాలైనవిగా ఉండేట్లు చూసుకోవాలి.

**8.4.6. మంచి భాషతో మంచి అభివ్యక్తీకరణతో వార్తల్ని తిరిగి వ్రాసే లక్షణం:**

వార్తా పత్రికల్లో పనిచేసే లేదా రేడియో, టెలివిజన్, వార్తా సంస్థల్లాంటి వాటిల్లో పనిచేసే ఉప సంపాదకుడు

ముఖ్యంగా ఉండాల్సిన లక్షణం మంచి భాషతో వార్తల్ని తిరిగి వ్రాసే లక్షణం, మంచి అభివ్యక్తీకరణాన్ని, వార్తాల్ని తిరిగి రాసే లక్షణంగా ఉండాలి. వీటికి మంచి భాషా సౌష్టవాన్ని మంచి రచయిత్రై, మంచి వార్తా రచయితై ఉండాలి. విలేకరులు వ్రాసిన పంపించిన వార్తల్లోని విషయాన్ని దృష్టిలో వుంచుకొని అవసరమైతే వార్తల్ని తిరిగి రాసే లక్షణం ఉప సంపాదకునికి అవసరమై ఉంటుంది. మంచి విలేకరులు మంచి వార్తల్నే వ్రాసి పంపుతూ ఉంటారు. కానీ కొన్ని సమయాల్లో వీలుపడక, సమయం లేక అస్తవ్యస్తంగా వార్తల్ని వ్రాసి పంపుతూ ఉంటారు. స్ట్రింగర్లు లేదా గ్రామీణ విలేకరులు వ్రాసి పంపించే వార్తలు, వార్త ప్రచురణ స్థాయికి తగినవిగా ఉండవు. ఇలాంటి సందర్భాల్లో ఉప సంపాదకులు మంచి, భాష, సరళమైన, స్పష్టమైన రీతిలో మంచి అభివ్యక్తితో వార్తల్ని తిరిగి బాగా అర్థవంతంగా ఆకర్షణీయంగా చిన్న చిన్న వాక్యాల్లో వ్రాయాలి. అప్పుడే వార్తలు మంచి వార్తలుగా రూపొందుతాయి.

**8.4.7. వార్తలకి లీడ్సును, శీర్షికల్ని ఉపశీర్షికల్ని వ్రాసే లక్షణాన్ని కలిగి ఉండడం:**

ఉప సంపాదకుడు చేయాల్సిన పనుల్లో వార్తల్ని తిరిగి వ్రాయడం పెంచి వ్రాయడం తగ్గించి వ్రాయడం కాదు. వార్తలకి మంచి లీడ్సను, మంచి శీర్షికల్ని, మంచి ఉపశీర్షికల్ని వ్రాసే లక్షణాన్ని కూడా కలిగి ఉండాలి. దీనికి కొంత సృజనాత్మకత మరికొంత కవితాత్మకత బాగా సహాయకారిగా ఉంటాయి. విలేకరులు పంపించే వార్తలు వివిధ రకాలైనవి ఉంటాయి. ఆయా వివిధ రకాలైన వార్తలు వివిధ రకాలైన కథనాలను వివిధ రకాలైన వార్తా కథనాల్ని గురించి బాగా తెలిసిన వాడుగా ఉండి పోయే వార్తలకు ఏయే అవసరమో బాగా గుర్తించి పెట్టేవాడుగా ఉండాలి.

ఇలాగే శీర్షికలు, ఉపశీర్షికల విషయంలో కూడా వార్తల్ని బట్టి అందులోని సమాచారాన్ని బట్టి సృజనాత్మకత, కవితాత్మక దృష్టితో వార్తలకి శీర్షికల్ని రూపొందించాలి. ఆ శీర్షికలు అర్థవంతాలుగా ఉండి వార్తలోని ముఖ్య విషయాన్ని తెలియజేసేవిగా ఉంటూ వార్తా పత్రికలో అవి ఆకర్షణీయంగా ఉంటూ పాఠకుల్ని వార్తల్లోకి బాగా ఆకర్షించి, వార్తల్ని ఎంపిక చేసుకుని వాటిని చదువుకోడానికి అందరిని ఆకర్షించేవిగా ఉండాలి. వార్త ముఖ్య లేదా ప్రధాన శీర్షికలోని కొన్ని పదాల పదబంధాల లేదా వార్తల్లో ముఖ్యమైన విషయాలకు సంబంధించిన కాకుండా ఇతర విషయాల వివరణకు సంబంధించిన సంగ్రహ సూచకాలుగా ఉపశీర్షికలు ఉండాలి. వార్తలు ఒక పేజీ నుంచి ఇంకొక పేజీలోకి జంప్ అయ్యే సందర్భంలో కూడా ఆ జంప్ అయిన వార్తా భాగాలకి కూడా శీర్షికల్ని రూపొందించే లక్షణాన్ని కూడా ఉపసంపాదకుడు కలిగి ఉండాలి.

**8.4.8. ముద్రుపకులకి మంచి ప్రతిని అందించే గుణం:**

ఉప సంపాదకుడు ముద్రాపకులకి మంచి ప్రతిని అందిచే గుణాన్ని కలిగి ఉండాలి. ఈ మంచి ప్రతి దోషరహితమైంది గాను, స్పష్టమైందిగానూ ఉండాలి. దీనికోసం ఉప సంపాదకుడు తనకున్న బుద్ధి బలాన్ని శక్తి సామర్థ్యాన్ని వినియోగించి మంచి కాపీలు కాని వాటిని తిరిగి వ్రాసి మంచి కాపీలను రూపొందించేవాడుగా వాటిని ముద్రాపకులకి అందించేవాడుగా ఉండాలి. మంచి కాపీ కంపోజ్ చేయబడి ముద్రితమై పాఠకులకు చేరవేయబడుతుంది. కాబట్టి మంచి వార్తా కాపీని పాఠకులకు అందజేసేటప్పుడు ఏమైనా అడ్డంకులున్నాయా? అనే విషయాన్ని ఉపసంపాదకుడు జాగ్రత్తగా చూసుకొని ముద్రాపకుల చేతికి మంచి ప్రతుల్ని అందజేస్తూ ఉండాలి. ప్రస్తుతం ఈ పనులు పత్రికల్లో కనుమరుగవుతూ ఉన్నాయి. జిల్లా వార్తా కార్యాలయాల్లోనే వార్తలు ఎడిట్ చేయబడి కంపోజ్ చేయబడి నేరుగా పత్రికా కార్యాలయాలకి వార్తల రూపంలోనే చేరవేయబడుతూ ఉన్నాయి.

**8.4.9. అక్షరాల్ని వాటి సైజుల్ని సూచించే గుణం:**

ముద్రాపకుల పత్రికలో వార్తాల్ని కంపోజ్ చేసుకోవడానికి కంప్యూటర్ పైన ఏయే టైపు అక్షరాల్ని ఏయే సైజు అక్షరాల్ని కూర్చుకోవాలో లేదా కంపోజ్ చేసుకోవాలో చూపించే బాధ్యత ఉపసంపాదకుడిదే. కాబట్టి ఉపసంపాదకుడు అక్షరాలకు సంబంధించిన ఫాంట్స్‌ని వాటి రకాల్ని సైజుల్ని గూర్చి తెలియజేయాల్సిన అవసరం ఉంటుంది. కాబట్టి వీటికి సంబంధించిన పరిజ్ఞానాన్ని ఉపసంపాదకుడు తెలుసుకొని ఉండి కంపోజర్స్‌కి తెలియచేసే లక్షణాన్ని కలిగి ఉండాలి.

**8.4.10. గ్రాఫిక్స్‌కి (డిజైన్స్) కి రంగుల్ని సూచించే గుణం:**

ఉపసంపాదకుడు ముద్రాపకులకి లేదా కంపోజర్స్‌కి అక్షరాలతో పాటు గ్రాఫిక్స్‌ని, రంగుల్ని సూచించే గుణాన్ని కలిగి ఉండాలి. వివిధ రకాలైన లైన్లు, వాటి వినియోగం, వివిధ రకాలైన బొమ్మలు, గళ్ళు గీయడం, వివిధ రకాలైన రంగుల్ని ఇటు అక్షరాలకి, అటు బొమ్మలకి, ఫోటోలకి, కార్టూన్లకి సంబంధించి వాడడం లాంటి విషయాల్ని బాగా తెలుసుకొని ఉండి ఆర్ట్ డిజైనర్స్‌కి, ముద్రాపరులకి సూచించే లక్షణాలు కలిగి ఉండాలి.

**8.4.11. మంచి ప్రూఫ్ రీడింగ్ సామర్ధ్యాన్ని కలిగి ఉండడం:**

ముద్రాపకుల చేత కంపోజ్ బ్రోమైడ్ తయారైన తరువాత లేదా చివరి కూర్పు జరిగిపోయిన తరువాత ఏమైనా తప్పులు దొర్లాయి అనే విషయాన్ని చూసే సామర్థ్యం, తప్పులు దొర్లిన అక్షరాల్ని గుర్తించే నైపుణ్యం, ఉప సంపాదకునికి ఉండాలి. అక్షరాల దోషాలు (Spelling mistakes), వార్తల మేకప్‌లోనూ, వార్తల జంప్స్‌లోనూ ఏమైనా పొరపాట్లు జరిగాయా లేదా అనే విషయాలను ఉపసంపాదకుడు చూసి అవసరమైతే చివరి సవరణం చేసుకోవాలి. ముద్రాపకులు కొన్ని సందర్భాలలో ఏదైనా తప్పులు చేస్తే వాటిని ఉప సంపాదకుడు గుర్తించి సరిదిద్దే లక్షణాన్ని కలిగి ఉండాలి.

**8.4.12. మందితో కలిసి పనిచేసే గుణం కలిగి ఉండాలి:**

ఉప సంపాదకుడు అటు విలేకరులతోను ఇటు సంపాదక వర్గంతోనూ కంపోజర్స్‌తోనూ, ఆర్టిస్టులతోనూ చివరకు ముద్రాపకులతోనూ కలిసి పని చేయాల్సి వుంటుంది. తనకంటే హోదాలో చిన్నవాళ్ళతోనూ, పెద్దవాళ్ళతోనూ కలిసి పనిచేయాల్సి వుంటుంది. అందువల్ల పదిమందితో కలిసి పని చేసే గుణాన్ని ఉప సంపాదకుడు కలిగి ఉండాలి. ఏదైనా చిన్నచిన్న మనస్పర్ధలు వస్తే సర్దుకుపోయి టీమ్ స్పిరిట్‌తో పనిచేసే లక్షణాన్ని కలిగి వుండి తాను పనిచేస్తూ ఇతరులతో కూడా పనిచేయించే సామర్ధ్యాన్ని కలిగి వుండాలి.

**8.4.13. పత్రికల్ని బాగా చదివే గుణం ఉండాలి:**

ఉపసంపాదకుడికి మంచి ఫాలోఆన్ ఉండాలి. రెండు మూడు రోజులుగా కానీ, వారం పదిరోజులుగా కానీ ఎడతెరిపి లేకుండా వస్తూ ఉన్న వార్తల్ని గూర్చి బాగా తెలుసుకొంటూ ఉండాలి. అంతా కాదు ఏయే వార్తలు ఏయే పేజీల్లో ఎప్పుడెప్పుడు వచ్చాయో అనే విషయన్ని గూర్చి ఉప సంపాదకుడు తెలుసుకుంటూ ఉండాలి. దీనికి పత్రికల్ని బాగా చదివే గుణం అవసరం. తాను పనిచేస్తున్న పత్రికా కార్యాలయంలోని అన్ని పత్రికల్ని చదవడంతో పాటు ఇతర పత్రికల్ని కూడా చదువుతూ ఉండి పత్రిక బాగా రావడానికి వార్తలు రిపీట్ కాకుండా చూసుకోవాల్సిన బాధ్యత ఉపసంపాదకుడిపైనే ఉంటుంది.

**8.4.14. తాను చేసిన తప్పుల్ని ఒప్పుకునే గుణం ఉండాలి:**

ఉప సంపాదకుడు చాలామందితో కలిసి పనిచేస్తూ ఉంటాడు. రిపోర్టర్లు, ముద్రాపకుల లాంటి వాళ్ళతో బాగా దగ్గరగా ఉంటూ కలిసి పనిచేస్తూ ఉంటాడు. అలాంటి సందర్భాల్లో తాను చేసిన తప్పుల్ని ఇతరులపై వేసేవాడుగా కాకుండా

తాను చేసిన తప్పుల్ని ఒప్పుకునే గుణాన్ని కలిగి ఉండాలి. అలాంటప్పుడే ఉపసంపాదకుడిపైన ఇతరులకి మంచి నమ్మకం ఉంటుంది. మంచి సహాయ సహకారాల్ని వాళ్ళు అందిస్తారు.

### 8.4.15. మంచి జనరల్ నాలెడ్జ్‌ని కలిగి ఉండడం:

ఉప సంపాదకుడికి మంచి జనరల్ నాలెడ్జ్ ఉండడం చాలా అవసరం. ఇలాగే బాగా అనువాదం చేసే లక్షణం కూడా ఉపసంపాదకుడికి ఉండాలి. మంచి అనువాదం చేసే ఉపసంపాదకుడు ఎప్పుడూ మంచి సంపాదకీయాన్ని చేయగలుగుతూ ఉంటాడు. ఇలాగే ఉపసంపాదకుడు వివిధ రకాలైన కాపీల్ని మొఫిషిల్ కాపీల్ని, న్యూ ఏజెన్సీ కాపీల్ని, ప్రెస్ రిలీజ్‌లను కేబుల్స్‌ను వంటి వాటికి సంబంధించిన వివిధ రకాలైన కాపీల్ని హేండిల్ చేసి సామర్థ్యాన్ని కూడా కలిగి ఉండాలి. అప్పుడే మంచి పత్రిక అతడి ఉపసంపాదకీయం నుంచి వెలువడుతుంది.

ఉపసంపాదకుడు వార్తాపత్రికల్ని ఎడిట్ చేయడమే కాకుండా మ్యేగజైన్స్‌ని ఎడిట్ చేయడం కూడా బాగా తెలుసుకొన్నవాడుగా ఉండాలి. వార్తా పత్రిక ఎడిటింగ్ కంటే భిన్నమైన ఎడిటింగ్స్‌ని మాగజైన్‌లు కోరుకొనేవిగా ఉంటాయి. కాబట్టి ఉపసంపాదకుడు వార్తాపత్రికనే కాకుండా మాగజైన్‌ని, అందులోని విషయాల్ని ఎడిట్ చేసే సామార్థ్యాన్ని కూడా కలిగి ఉండాలి.

ఇలా పత్రిక కోసం పత్రికా కార్యాలయంలో ఉంటూ విలేకరులతోనూ, పత్రికాధిపతులతోనూ ముద్రాపకులతోనూ, డిజైనర్స్‌తోనూ (ఆర్టిస్టులతోను) కలిసి మెలిసి పనిచేస్తూ ఉండి ప్రతిరోజూ వెలువడే పత్రికలోని వివిధ విషయాలను వాటి స్థాయిల్ని పత్రిక ఆకర్షణను గూర్చి ఆలోచిస్తూ ఉంది. తదనుగుణంగా ప్రవర్తిస్తూ మంచి పత్రిక వెలువడడానికి అహర్నిశలు కృషి చేసే వ్యక్తిగా చురుకైనవాడుగా ఎప్పుడు ఉప సంపాదకుడు ఉండి పత్రిక బరువు బాధ్యతల్ని మోయడంలో సంపాదకుడికి తోడ్పడేవాడుగా ఉపసంపాదకుడు ఉండి పత్రిక కార్యాలయంలో పనిచేస్తూ ఉంటాడు. పత్రికా కార్యాలయంలో పత్రిక వెలువడడానికి సంబంధించిన అన్ని రకాలైన పనుల్ని బరువు బాధ్యతల్ని మోసేవాడుగా చేసుకొనేవాడుగా ఉపసంపాదకుడు ఉంటున్నప్పటికీ లీగల్‌కు సంబంధించిన విషయాలకు మాత్రం ఇతడు బాధ్యత వహించే వాడుగా ఉండడు అలాంటి బరువు బాధ్యతల్ని వహించే వ్యక్తి సంపాదకుడే.

## 8.5. ముగింపు:

దిన, వార, పక్ష, మాస, త్రైమాసిక పత్రికల్లో సంపాదకీయాలు చోటు చేసుకున్నాయి. తెలుగులో ఈనాడు, ఉదయం, వార్త, ఆంధ్రజ్యోతి, ఆంధ్రప్రభ, సాక్షి, విశాలాంధ్ర, ప్రజాశక్తి, ఆంధ్రభూమి, విపుల, చతుర, తెలుగు, వాఙ్మయి, మొదలైన అనేకానేక పత్రికలో మనకు సంపాదకీయ వ్యాసాలు కనిపిస్తాయి.

ఆలోచనాత్మకమైన, సందేశాత్మకమైన, వివరణాత్మకమైన, మానవీయకోణంలో అత్యద్భుతమైన సంపాదకీయాలు రాసిన వారిలో పువ్వాడ వేంకట రావు, కందుకూరి వీరేశలింగం, ముట్నూరి కృష్ణారావు, గాడిచర్ల హరిసర్వోత్తమ రావు, తాపీ ధర్మారావు, గిడుగు రామమూర్తి, కోలవెన్ను రామకోటేశ్వరరావు, సురవరం ప్రతాపరెడ్డి, నార్ల వెంకటేశ్వరావు, ఎ.బి.కె. ప్రసాద్, నండూరి రామమోహన రావు, రాఘవాచారి రాంభట్ల కృష్ణమూర్తి, గోరాశాస్త్రి, గజ్జల మల్లారెడ్డి, వైఎస్, పతంజలి, పొత్తూరి వెంకటేశ్వరరావు, హనుమంతరావు, పరచూరి కోటేశ్వరరావు, మొదలైన ప్రముఖులు, సంపాదకునికి ఉండాల్సిన అర్హతల్ని, లక్షణాల్ని విధుల్ని, బాధ్యతల్ని ఏవైతే పై వ్యాసంలో చర్చించామో ఆయా లక్షణాలన్నిటిని సమగ్రంగా కలిగివుండి,

ప్రజోపయోగకరమైన సంపాదకీయాల్ని వెలువరించారనే చెప్పవచ్చు. పత్రికా విలువలకు పట్టంకట్టి, ప్రజాసంక్షేమాన్ని, అభివృద్ధిని, ఆలోచనా సరళిని పెంచే సమర్థనీయ సంపాదకీయ వ్యాసాలను రాయటం ద్వారా ఈ సమాజాన్ని ఉన్నచోటు నుండి ఉన్నతమైన చోటుకు కొనసాగింపజేయటంలో వీరి సంపాదకీయాల పాత్ర బలీయంగా వుందనవచ్చు. వీరు తెలుగు పత్రికారంగంలో సరికొత్త నూతన పంథాలో అనేకానేక సంపాదకీయ వ్యాసాలు వ్రాసి విలువలకు పట్టంకట్టిన ప్రముఖులు.

## 8.6. అడగదగిన ప్రశ్నలు:

1) సంపాదకుడికి - ఉపసంపాదకుడికి ఉండవలసిన అర్హతలను లక్షణాలను వివరిస్తూ, అతడు పత్రిక నిర్వహణలో వహించేబరువు బాధ్యతలను గురించి వ్రాయండి?

2) సంపాదకుడి ప్రాముఖ్యతను, పత్రికా నిర్వహణలో అతని సమయస్ఫూర్తిని, సునిశితత్వాన్ని గురించి చర్చించండి?

3) పత్రికా ప్రచురణలో సంపాదకీయాలు, కీలక భూమికను నిర్వహిస్తాయి? సమర్థించండి?

4) సంపాదకుడు - ఉపసంపాదకులు లక్షణాలను, విధులను వివరించండి?

## 8.7. ఆధార గ్రంథాలు:

1) సమాచారాల చేరవేత - పాత్రికేయత్వం - డా॥ ఎస్.జి.డి. చంద్రశేఖర్, ఎస్.జి.డి. ప్రచురణలు, తిరుపతి, 1987.

2) వార్తా రచన సూత్రాలు - సూచనలు - డా॥ కె. రామచంద్రమూర్తి, ప్రజాశక్తి బుక్‌హౌస్, విజయవాడ, 1996.

3) జర్నలిజం పరిచయం-డా॥ బూదరాజు రాధాకృష్ణ,, విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్, హైదరాబాదు, 1997,

(4) ఆధునిక జర్నలిజం - సి.హెచ్. దయానంద్, సి.హెచ్. మనోహర్, స్ఫూర్తి ఆర్ట్ దియేటర్స్, హైదరాబాద్, 1996.

- డా॥ పిల్లి. వాసు

పాఠం - 9

# ప్రముఖ తెలుగు పాత్రికేయులు

విషయ క్రమం:


9.0. ఉపోద్ఘాతం

9.1. తెలుగు నేలలో పత్రికల ఆవిర్భావ వికాసాలు

9.2. వివిధ పత్రికల పేర్లు - వ్యవస్థాపకులు

9.3. ప్రముఖ పాత్రికేయులు

9.3.1. నార్ల వెంకటేశ్వరావు

9.3.2. బాల్యం

9.3.3. పాత్రికేల జీవితం

9.3.4. నార్ల ఆంధ్రప్రభలో చేసిన కొన్ని ప్రయోగాలు

9.3.5. ఆంధ్రజ్యోతిలో నార్ల

9.3.6. నార్ల-సంపాదకీయాలు

9.3.7. సంఘ సేవకుడిగా నార్ల

9.3.8. సాహిత్యవేత్తగా నార్ల

9.3.9. వివిధ రంగాల్లో నార్ల కృషి

9.4. ఖాసా సుబ్బారావు

9.5. విద్వాన్ విశ్వం

9.6. ముట్నూరి కృష్ణారావు

9.6.1. బాల్యం - విద్యాభ్యాసం

9.6.2. పాత్రికేయుడిగా కృష్ణారావు

9.6.3. మౌన ముద్రాలంకారుడు

9.6.4. దర్బారు

9.6.5. రాజకీయ జీవితం

9.7. కాశీనాథుని నాగేశ్వరావు పంతులు

9.7.1. బాల్యం - విద్యాభ్యాసం

9.7.2. బొంబాయి వ్యాపారం

9.7.3. పాత్రికేయులుగా పంతులుగారు

**9.7.4.** పత్రిక ఆశయాలు – పంతులు గారి మాటల్లో

**9.7.5.** ఉగాది సంచికలు

**9.7.6.** దిన పత్రిక

**9.7.7.** భారతి

**9.7.8.** పంతులు గారి సాహిత్య సేవ

**9.7.9.** పంతులు గారి రచనలు

**9.7.10.** రాజకీయ జీవితం

**9.7.11.** ఇతర విశేషాలు

**9.8.** కందుకూరి వీరేశలింగం పంతులు – ఉద్దేశం

**9.8.1.** బాల్యం – విద్యాభ్యాసం

**9.8.2.** పాత్రికేయ జీవితం

**9.8.3.** వివేక వర్ధిని

**9.8.4.** హాస్య సంజీవని

**9.8.5.** సతీహిత బోధిని

**9.8.6.** సత్య సంవర్ధిని

**9.8.7.** చింతామణి

**9.8.8.** జనానా పత్రిక

**9.8.9.** సాహితీ వేత్తగా పంతులుగారు

**9.9.** న్యాపతి సుబ్బారావు

**9.10.** ఏ.బి.కె. ప్రసాద్

**9.11.** ముగింపు

**9.12.** రాదగిన ప్రశ్నలు

**9.13.** ఆధార గ్రంథాలు

## 9.0. ఉపోద్ఘాతం:

"పత్రికొక్కటున్న పదివేల సైన్యము
పత్రికొక్కటున్న మిత్రకోటి
ప్రజకు రక్షలేదు పత్రిక లేనిచో"

"పత్రికే నియంత పక్కలో బల్లెము

పత్రికే ప్రజౌళి పట్టుగొమ్మ

ప్రభుత్వ వస్త్రమౌను పత్రిక లేనిచో"

అని నార్ల వారు పేర్కొన్నారు. ఇటువంటి శక్తి గలిగిన పత్రికలు భారతదేశంలో అందునా తెలుగు నేలలో నేడు కుప్పలు తెప్పలుగా వున్నాయి. ఈ పత్రికల చరిత్ర ఇప్పుడు పరిశీలిద్దాం.

## 9.1. తెలుగునేలలో పత్రికల ఆవిర్భావ వికాసాలు:

ఆంగ్ల సాహిత్య ప్రభావం వల్ల భారతదేశంలో అనేక నూతన సాహితీ ప్రక్రియలు వెలువడ్డాయి. అలాగే తెలుగు రాష్ట్రాలలో కూడా, పాశ్యాత్య సాహిత్య ప్రభావంతో అనేక నూతన సాహితీ ప్రక్రియలు వెలుగు చూశాయి. ఈ ప్రక్రియల్లో ముఖ్యమైనవి నవల, కథానిక, నాటిక, కవిత, విమర్శ, వ్యాసం, సమీక్ష, పీఠికలు, స్వీయచరిత్ర, జీవితచరిత్ర, అనువాద సాహిత్యం, పత్రికా రచన మొదలైనవి.

పత్రిక అనే పేరు మొదట వ్యవహారంలో ఉండేది. వ్యక్తుల మధ్య క్రయ, విక్రయాల ఒప్పందం మొదలైనవి వ్రాత పూర్వకంగా భద్రపరుచుకోవడానికి ఉపయోగించే దానిని పత్రిక అనేవారు. ఆ తర్వాత వ్రాత పూర్వకంగా పరస్పరం తెలుసుకునే వర్తమానానికి కూడా పత్రిక అనేపదం ఉపయోగంలోని వచ్చింది.

1885వ సంవత్సరంలో బహుజన పల్లి సీతారామాచార్యులు గారు 'శబ్ద రత్నాకరం' నిఘంటువులో పత్రిక అంటే వ్యవహారం యొక్క చెల్లుబడికై ఒకరొకరు వ్రాసుకునే 'పత్రం' అని అర్థం ఇచ్చారు. వార్తా పత్రిక అనే అర్థం ఈ నిఘంటువులో లేదు. 50 సంవత్సరాల తర్వాత అంటే 1936వ సంవత్సరంలో వెలువడ్డ సూర్య రాయాంధ్ర నిఘంటువులో 'పత్రిక' అంటే "వ్రాతకాధారమగు" తాటియాకు కాగితం వ్యవహారంలో పరస్పరం వ్రాసికొనిడి పత్రం అనే అర్థాలున్నాయి.

తెలుగు సాహిత్యంలో 'లేఖ' అనే అర్థంలో 'పత్రిక' అనే పదం మొట్టమొదటి సారిగా ప్రభావతీ ప్రద్యుమ్నంలో కనబడుతుంది. ప్రభావతి పంపిన పత్రిక తీసుకుని శచిముఖ ప్రద్యుమ్నుడికి తెచ్చే సందర్భంలో అది ప్రణయ సందేశ పత్రిక.

అసలు తెలుగులో వెలువడ్డ తొలి పత్రికేది? దాని పేరేమిటి? ఏ సంవత్సరంలో వెలువడింది? ఎక్కడ నుండి ప్రచురించబడింది? ఎవరు ప్రచురించారు.? ఈ విషయంలో భిన్నాభిప్రాయాలున్నాయి.

1831వ సంవత్సరంలో తెలుగు జర్నల్ అనే తెలుగు పత్రిక మద్రాస్‌లోని లండన్ మిషన్ సొసైటీ వారు మొట్టమొదట ప్రారంభించి ఉండవచ్చని ప్రముఖ విమర్శకులు ఆరుద్ర గారు అభిప్రాయపడ్డారు. 1831వ సంవత్సరం జూన్‌లో 'తమిళ మ్యాగజైన్" తమిళ భాషా త్రైమాసిక పత్రిక మద్రాస్‌లోని లండన్ మిషన్ సొసైటీ వారు ఆరంభించారు. అదే సమయంలో తెలుగు భాషలో కూడా ఒక పత్రిక ప్రచురించి ఉండవచ్చని ఆరుద్ర గారు భావించారు. ఇది కేవలం ఊహ మాత్రమే.

1832వ సంవత్సరం అక్టోబర్‌లో విశాఖ పెరుమాళ్ అయ్యర్, శరవణ-పెరుమాళ్ అయ్యర్, ఎ.వాది శైవ అనే ముగ్గురు భారతీయులు కలిసి తెలుగు తమిళ భాషల్లో తామొక పత్రిక పెట్టబోతున్నామని, అందుకు తమరు దయతో అనుమతి ఇవ్వవలసిందిగా, అప్పటి మద్రాసు గవర్నర్‌కు ఒక అర్జీని అందజేసినట్లుగా తెలుస్తుంది. మద్రాస్ క్రానికల్‌ను ప్రతీ బుధవారం తెలుగులోనూ, ప్రతి శనివారం తమిళంలోనూ, ఇంగ్లీష్ డెమ్మిసైజు కాగితంపై ప్రతీ పేజీలో మూడు కాలాలు ఉండే విధంగా ప్రచురించాలని నిర్ధేశించారు. ఇంకా అందులోని అంశాల స్వరూప స్వభావాలను, ఇంకా వారు ముద్రించే విషయాలను గూర్చి

ప్రణాళికలు, తెలియజేశారు. అయితే ఈ పత్రికను నడుపుటకు అనుమతి లభించాదా! పోనీ, కొంతకాలమైనా నడిచిందా? అన్న ప్రశ్నలకు సమాధానాలు ఇంతవరకు దొరకలేదు.

1832 జనవరి 8వ తేదీన పోర్ట్‌సెంట్ జార్జి గెజిట్ మొదటి సంచిక వెలువడింది. మొదట్లో ఇది ఇంగ్లీషు భాషలో ఉండేది. 1834వ సంవత్సరం నుండి కొన్ని ప్రకటనలు ప్రాంతీయ భాషల్లో కూడా అచ్చువేయడం ప్రారంభించారు. 1835వ సంవత్సరం నుండి తమిళ భాషలో గెజిట్‌లో నియంతగా చోటుచేసుకున్నాయి. ఆనాటి గెజిట్‌లో వ్యవహారికాంధ్ర భాషలోనే ప్రకటనలు అవీ ఉండేవి. ఆనాటి తెలుగులో ఇంగ్లీష్ హిందూస్థానీ మొదలైన భాషలు శబ్ధాలు విరివిగా కన్పిస్తాయి.

1835వ సంవత్సరంలో బళ్ళారి క్రైస్తవ మత ప్రచారకులు ప్రారంభించిన 'సత్యదూత' మొట్టమొదటి తెలుగు పత్రికని విష్ణుభొట్ల సూర్యనారాయణరావు గారు, నిడదవోలు వెంకటరావు గారు, నార్ల వెంకటేశ్వరరావు గారు. మున్నగు పండిత పరిశోధకులు అభిప్రాయపడ్డారు. చరిత్ర పరిశోధకులు ఆధారంగా తెలుగులో వెలువడ్డ తొలి పత్రిక 'వృత్తాంతి' ఇది కడప జిల్లాకు చెందిన యండిగల వెంకట్రావు గారి సంపాదకత్వంలో మద్రాసు నుండి వారపత్రికగా 1838వ సంవత్సరంలో వెలువడింది. సంఘ సంస్కరణల పట్ల సాంఘిక దురాచారాల పట్ల ధ్వజమెత్తిన తొలి పత్రికిది.

1842 జూన్ 8వ తేదీన "వర్తమాన తరంగిణి" 'అనే వార పత్రిక పువ్వాడ వెంకట్రావు సంపాదకత్వంలో మద్రాసు నుండి ప్రారంభమైంది. 'హితవాది" అనే మాస పత్రికను జె. ఎడ్మండ్ పార్క్ 1848వ సంవత్సరంలో ఆరంభించారు. ఈ పత్రికను మద్రాసులో అమెరికన్ మిషన్ ప్రెస్‌లో ముద్రించి మచిలీపట్నం నుండి వెలువరించేవారు. 1852వ సంవత్సరంలో 'సంవాద కౌముది' వెలువడింది. రెవరెండ్ పీటర్ పెర్శివల్ సంపాదకంలో 1856వ సంవత్సరం జూలై 'దిన వర్తమాని' అనే వార పత్రిక అవతరించింది.

1963వ సంవత్సరంలో 'శ్రేయక్షిణి' అనే పక్ష పత్రిక వెలువడింది. సుజనరంజని 1864వ సంవత్సరంలో మద్రాసు నుండి మాస పత్రికగా ప్రారంభమైనది. ఇది కొంతకాలం తర్వాత ద్వైమాస పత్రికగా మారింది. సాహిత్య విషయాలకు ప్రాధాన్యమిచ్చిన 'తొలి పత్రికిది'. ఈ సంవత్సరంలోనే మద్రాస్ నుంచి 'తత్వబోధిని' అనే మాసపత్రిక ప్రచురించారు.

1870 తర్వాత తెలుగు పత్రికా రంగం నూతన దృక్పధంతో ముందుకు సాగింది. 1871 నవంబర్ 28వ తేదీన కొక్కొండ వెంకట రత్నంగారి సంపాదకత్వంలో మద్రాసులో "ఆంధ్ర భాషా సంజీవని" అనే మాసపత్రిక ప్రారంభమైంది. ఆంధ్ర అనే పదంతో ప్రారంభమైన పేరు పత్రికలకు పెట్టటం ఈ పత్రికతోనే ప్రారంభమైంది. దైవ సమాజం వారు 'పురుషార్ధ ప్రదాయిని' అనే మాసపత్రికను 1872 జనవరిలో ప్రారంభించారు.

కందుకూరి వీరేశలింగం ప్రవేశంతో పత్రికా రంగంలో జర్నలిజం కొత్త పుంతలు తొక్కింది. 'వివేక వర్ధిని', హాస్య సంజీవని, సతీహితబోధిని, సత్యసంవర్ధిని, జనానా పత్రిక, సత్యవాది, మున్నగు పత్రికలు వీరిసంపాదకత్వంలో నడిచాయి. తెలుగు పత్రికారచనలో నూతన ప్రయోగాలు చేసి మెప్పుపొందిన పత్రిక 'జన వినోదిని'. ఇది 1975వ సంవత్సరంలో కృష్ణమాచార్యులు, సంపాదకత్వంలో మద్రాసు నుండి కొక్కొండ వెంకటరత్నం గారి సంపాదకత్వంలో 1875వ సంవత్సరంలో వెలువడింది.

## 9.2. వివిధ పత్రికల పేర్లు – వ్యవస్థాపకులు:

| సంవత్సరం | సంపాదకుని పేరు | స్థలం | పత్రిక పేరు |
|---|---|---|---|
| 1881 | వావిలాల వాసుదేవ శాస్త్రి | రాజమండ్రి | చింతామణి |
| 1885 | పూండ్లా రామకృష్ణయ్య | నెల్లూరు | అముద్రిత గ్రంథ చింతామణి |
| 1885 | ఏ.పి. పార్థసారధి నాయుడు | మద్రాసు | ఆంధ్ర ప్రవేశిక (తొలి రాజకీయ పత్రిక) |
| 1891 | గురజాడ శ్రీరామమూర్తి | కాకినాడ | రాజయోగి |
| 1903 | – | – | కృష్ణా పత్రిక |
| 1906 | – | – | దేశాభిమాని (తొలి తెలుగు పత్రిక) |
| 1908 ఆగష్టు 9 | కాశీనాథుని నాగేశ్వరరావు | బొంబాయి | ఆంధ్ర పత్రిక (వార పత్రిక) |
| 1914 ఏప్రిల్ 1 | కాశీనాథుని స్థాపకుడు (గాడిచర్ల హరిసర్వోత్తమరావు దీనికి సంపాదకుడు) | బొంబాయి | ఆంధ్ర దినపత్రికగా మారింది |
| 1923 | కాశీనాథుని నాగేశ్వరరావు | బొంబాయి | భారతి |
| 1910 | – | – | శశిరేఖ |
| 1912 | – | – | ఆంధ్ర సాహిత పరిషత్ పత్రిక |
| 1919 సెప్టెంబర్ | గిడుగు రామ్మూర్తి | పర్లాకిమిడి | తెలుగు నవ్వ దీపిక |
| 1921 | – | – | నవ్య దీపిక |
| 1922 | – | – | ప్రబుద్ధాంధ్ర |
| 1922 | మద్దూరి అన్నపూర్ణయ్య | – | కాంగ్రెస్ వార పత్రిక |
| 1923 | కౌతా శ్రీరామశాస్త్రి (పింగళి, నాగేంద్రరావు సహాయ సంపాదకులు) | మచిలీపట్నం | శారద (కళా సాహితి పత్రిక) |
| 1925 | సురవరం ప్రతాపరెడ్డి | – | గోలుకొండ (తొలి తెలంగాణ పత్రిక) |
| 1927 | వసూమామూలశర్మ | – | సుజాతి |
| 1927 | విశ్వనాథ సత్యనారాయణ | మద్రాసు | జయంతి |
| 1927 | సింహాద్రి గోవిందాచార్య | – | ప్రజాబంధు |
| 1927 | సింహాద్రి గోవిందాచార్య | – | జన్మభూమి |

| | | | |
|---|---|---|---|
| 1927 | సింహాద్రి గోవిందాచార్య | – | చిత్రగుప్త (అతివాధ భావాల పత్రిక) |
| 1927 | సింహాద్రి గోవిందాచార్య | – | హిందూ సుందరి (స్త్రీల పత్రిక) |
| 1927 | సింహాద్రి గోవిందాచార్య | – | బాలమిత్ర (పిల్లల పత్రిక) |
| 1927 | సింహాద్రి గోవిందాచార్య | – | కోణంగి (వ్యంగ్య పత్రిక) |
| 1927 | సింహాద్రి గోవిందాచార్య | – | చిత్రాంగి |
| 1934 | ఆంధ్ర శేషగిరిరావు | మద్రాసు | ఆంధ్రభూమి (మాస పత్రిక) |
| 1936 | తాపీ ధర్మారావు | – | జనవాణి, కాగడా |
| 1938 | రామనాథ గోయంకా (స్థాపకుడు) | – | ఆంధ్రప్రభ |
| | సంపాదకులు: | | |
| | 1) భాసా సుబ్బారావు | | |
| | 2) న్యాపతి నారాయణ మూర్తి | | |
| | 3) నార్ల వెంకటేశ్వరరావు | | |
| 1941 | యమ్.యన్. మూర్తి | నెల్లూరు | ఆంధ్రపభ వార పత్రిక |
| 1941 | ముద్దా విశ్వనాథం | మద్రాసు | వాణి పక్ష పత్రిక |
| 1942 | బిల్లా సుబ్బారావు | సికిందరాబాద్ | తరణి మాసపత్రిక |
| 1942 | – | బెజవాడ | ప్రజాశక్తి |
| | (1945లో డిశెంబర్‌లో సి.పి.ఐ.యమ్. అధికార పత్రికగా మారింది) | | |
| 1944 | అడవి బాపిరాజు | హైదరాబాద్ | మిజాన్ |
| 1945 | బి. రామానుజాచార్యులు | హైదరాబాద్ | బాల బాలల పత్రిక |
| 1946 | – | – | చందమామ (బాలల పత్రిక) |
| 1946 | బోడపాటి శివరామ కవి | రాజమండ్రి | ప్రజాపత్రిక |
| 1946 | అభ్యుదయ రచయితల సంఘం | బెజవాడ | అభ్యుదయ మాస పత్రిక |
| 1947 | అంజయ్య | బెజవాడ | మాతృభూమి (వార పత్రిక) |
| 1947 | నారపరెడ్డి రామిరెడ్డి | నెల్లూరు | అరుణరేఖ (మాస పత్రిక) |
| 1947 | దేవులపల్లి రామానుజరావు | వరంగల్ | శోభ సాహిత్య మాస పత్రిక |
| 1974 | రామోజీరావు | విశాఖపట్నం | ఈనాడు |
| 1984 | దాసరి నారాయణరావు | – | ఉదయం |

ఈవిధంగా తెలుగు నేలలో వివిధ పత్రికలు ఆవిర్భవించి సామాజిక చైతన్యంలో ఈ పత్రికలు తమదైన పాత్రను నిష్కర్షగా పోషించాయి. ఆనాటి ప్రతీ పత్రికకు ఒక నైతిక విధానం అనేది ఒక ప్రాథమిక లక్షణంగా ఉంటే కానీ ఆవిధంగా ప్రజాస్వామ్య విలువల్ని దెబ్బతీసే విధంగా ఉండకూడదు.

**9.3.1. నార్ల వేంకటేశ్వరావు:**

నవమేధావిగా కీర్తింపబడ్డ నార్లది చాలామంది పాత్రికేయులుగా స్వేచ్ఛా ప్రవృత్తి, పత్రికా రచయితగా స్థిరపడాలనే ఆలోచన విద్యార్థి దశలోనే కలిగింది. లక్ష్యానికి అనుగుణంగానే పాత్రికేయులయ్యారు. మరెందరికో మార్గదర్శకులయ్యారు. పత్రికల ద్వారా ప్రజలలో రాజకీయ, సాంఘిక ఆర్థిక, వైజ్ఞానిక చైతన్యాన్ని కలిగించారు. పత్రికా నిర్వహణలో రచనలో ఎన్నో కొత్త పద్ధతులను, మార్గాలను ప్రవేశపెట్టారు. తర్వాతి తరానికేకాదు. ఇప్పటికీ స్మరణీయులైన పాత్రికేయులు నార్ల వేంకటేశ్వరరావు ఎంత గొప్ప నాయకులైన ప్రజాభీష్టానికి వ్యతిరేకంగా నడుచుకొంటే ఖండించగల గుండె ధైర్యం ఉన్న పాత్రికేయుడు నార్ల ఒక్కడే.

**9.3.2. బాల్యం విద్యాభ్యాసం:**

నార్ల పూర్వికులు మధ్యప్రదేశ్‌కు కృష్ణాజిల్లా నుంచి వలస వెళ్ళాడు. అక్కడ మిలటరీ కాంట్రాక్టర్లుగా బాగా ధనం గడించారు. నార్లకు పది సంవత్సరాల వయస్సు వచ్చే వరకు తెలుగు చదవలేదు. మాట్లాడింది తక్కువ 01-12-1908 నార్ల గారు జబల్‌పూర్‌లో జన్మించారు. నార్ల తాతలు సంపాదించిన సంపదలను నార్ల తండ్రి కరిగించేశారు. నార్ల తల్లి తన తెలివితేటలతో మిగిల్చిన కొద్దిపాటి బంగారు, వెండి, రొక్కంతో కృష్ణాజిల్లా కౌతవరానికి తిరిగి వచ్చారు. నార్ల తల్లి పట్టుదలతో పెదనాన్నగారి చలువతో నార్లతోపాటు తోబుట్టువులందరూ చదువుకొన్నారు. పాఠ్యేతర పుస్తకాల పట్ల నార్లకు ఆసక్తి ఎక్కువ. ఆ ఆసక్తేతరగతుల్లో తప్పేటట్లు చేసింది. కౌతవరం, గుంటూరు, కాకినాడ, బందరులలో నార్ల విద్యార్థి జీవితం గడిచింది. బి.ఎ. వరకు మాత్రమే చదివారు.

విద్యార్థి దశనుంచే చురుకైనవాడు, అనేక కార్యకలాపాల్లో ఇంటర్‌లోనే పన్నెండు మంది సభ్యులతో సోదర సమితి అనే సంస్థను ప్రారంభించాడు. ఈ సమితి తరపున తుఫాను బాధితులకు సహాయ కార్యక్రమాలు, భోగం మేళాలకు వ్యతిరేకంగా వాల్ పోస్టర్లు తయారుచేసి అంటించడం అంటరానితనానికి వ్యతిరేకంగా ప్రచారం చేస్తూ వారి చేతి తిండీ, నీళ్ళు తీసుకోవడం లాంటి ప్రజాహిత కార్యక్రమాలను జరిపించేవారు

**9.3.3. పాత్రికేయ జీవితం:**

విద్యార్థి దశనుంచీ పత్రికలకు రాసే అలవాటు నార్లకు ఉంది పాత్రికేయ జీవితానికి బీజాలు అప్పుడే పడ్డాయి. యువజన పత్రిక (రాత పత్రిక) కు రాసిన నేనే కెమార్ పాషానైతే అనేది నార్లగారి తొలి పత్రికా వ్యాసం 1928 జాతీయ కాంగ్రెస్‌లో తీసుకొన్న సంపూర్ణ స్వాతంత్ర్య తీర్మానానికి 1929 కలకత్తా సమావేశంలో నీళ్ళొదిలేశారు. ఆవేశపరుడైన నార్ల ఆగ్రహంతో కాంగ్రెస్ పత్రికకు యువ మిత్రుడు అనే కలం పేరుతో లేఖ రాశారు. పత్రికలో రవీంద్ర, ఉపేంద్ర పేర్లతో వ్యాసాలు రాసేవారు.

భారత పత్రికకు వ్యాసాలు రాసి రూ.25/- సంపాదించారు. మరాఠా, జన్మభూమి పత్రికలకు ఇంగ్లీషులో వ్యాసాలు రాసేవారు. బందర్‌లో ఉన్నప్పుడు పచారీ కొట్లలో పాత ఇంగ్లీషు పేపర్లు కొని వాటిలోని ముట్నూరి కృష్ణారావుగారి అభిమానం

సంపాదించడమే కాకుండా కృష్ణా పత్రికలో ఒక శీర్షిక (వింతలు-విశేషాలు) నిర్వహించే అవకాశాన్ని పొందారు. డబ్బుకూడా సంపాదించేశారు. బందరు నుంచే వెలువడే జ్యోతి, ప్రభ అనే రెండు పత్రికల్లో పనిచేశారు.

ఆర్థిక బాధల వల్ల పై చదువులు చదవలేక ఇంటరుతో చదువు మానేసిన నార్ల ఉద్యోగం వేటలో పచ్చారు. టీచరు ట్రైనింగ్ చేయలేదని ఉద్యోగం ఇవ్వలేదు. అదే తనకు మేలుచేసిందని అందువల్లనే తను తర్వాత బి.ఏ. చేయడం పత్రికల్లో పని చేయడం జరిగాయని నార్ల అభిప్రాయం.

ఇతర ఉద్యోగాలు చేయడం ఇష్టం లేని నార్ల స్వేచ్ఛగా పత్రికారచయితగా మారాలని 1935వ సంవత్సరంలో మాద్రాసు చేరారు. ఇంగ్లీషు పత్రికలో పని చేయాలని నార్ల కోరిక. కానీ తీరలేదు. మద్రాసులో ఆర్థిక ఇబ్బందులు పడుతున్న దశలో ప్రజాబంధు పత్రికా సంపాదకుడు ఆచార్య ఎన్.జి. రంగా ఆదుకొన్నారు. ఇదేకాలంలో సమదర్శిని, భారతి, ప్రజామిత్ర పత్రికలకు వ్యాసాలు రాసి స్వతంత్ర పత్రికా రచయితగా నిరూపించుకొన్నారు. స్వరాజ్య పత్రికలో నామమాత్రపు వ్యాసాలు రాసి స్వతంత్ర పత్రికా రచయితగా నిరూపించుకొన్నారు. స్వరాజ్య పత్రికలో నామమాత్రపు జీతంతో తొమ్మిది నెలలు పనిచేశారు. రిపోర్టరు నుంచి ఎడిటర్ వరకూ అన్ని పనులూ చేసి అనుభవం సంపాదించుకొన్నారు. కానీ కడుపు నింపుకోలేకపోయారు. తాపీ ధర్మారావుగారి సంపాదకత్వంలో వెలువడుతున్న జనవాణి పత్రికలో ఒక సంవత్సరం పాటు న్యూస్ ఎడిటర్‌గా చేశారు. యాజమాన్యంతో పేచీ వచ్చి ఉద్యోగం మానేశారు. తర్వాత ప్రజా, మిత్ర వార్త పత్రికకు సహసంపాదకులుగా ఒక సంవత్సరం పాటు పనిచేసి దాన్ని అభివృద్ధి చేశారు.

### 9.4.4. నార్ల ఆంధ్రప్రభలో చేసిన కొన్ని ప్రయోగాలు:

మొదటి పేజీలో వ్యాపార ప్రకటనలు నిలిపేసి వార్తలను ప్రచురించడం ఈ విధంగా చేసిన మొదటి పత్రిక ఆంధ్రప్రభ పతాక శీర్షికలు పెట్టడం, కార్టూన్ల ప్రచురించడంలో ఆంధ్రప్రభ ఇతర ప్రచురించడంలో ఆంధ్రప్రభ ఇతర పత్రికలకు ఒరవడి నిచ్చేటట్లు నార్ల ప్రయోగం చేశారు. మాటామంతీలాంటి ప్రత్యేక శీర్షికలు ప్రచురించి పాఠకుల్ని ఆకర్షించేవారు.

యుద్ద వార్తలందించడంలో నార్ల ప్రత్యేక నైపుణ్యాన్ని ప్రదర్శించేవారు. యుద్ధ ప్రాంతాల చిత్రాలు యుద్ధవ్యూహాల గురించి వ్యాసాలు ప్రచారించేవారు. యుద్ధవార్తల అనువాదంలో ఎంతో శ్రద్ధ చూపేవారు. తిరోగమనం, దిగ్బంధం, కాందిశీకుడు, శిఖరాగ్రం, అలీనవిధానం ఐక్యరాజ్యసమితి లాంటి జాతీయ ముద్రగల మాటల్ని సృష్టించి, వాడుకలోకి తెచ్చారు.

ప్రాచ్య పాశ్చాత్య విజ్ఞానాన్ని జీర్ణించుకొన్న నార్లది అంతర్జాతీయ విషయాలను అర్థం చేసుకోవడంలో పాఠకులను అందించడంలో అందెవేసిన చెయ్యి దినపత్రిక ద్వారా అంతర్జాతీయ పరిజ్ఞానాన్ని కలిగించిన ఘనత ఆంధ్రప్రభద్వారా నార్లకే దక్కుతుంది.

### 9.4.5. ఆంధ్రజ్యోతిలో నార్ల:

ఆంధ్రప్రభలో పనిచేసే రోజుల్లో సిబ్బంది హక్కుల కోసం యాజమాన్యానికి వ్యతిరేకులై 1958వ సంవత్సరంలో తన ఉద్యోగానికి రాజీనామా చేసి పత్రిక నుంచి బైటకొచ్చిన నార్ల 1960వ సంవత్సరంలో ఆంధ్రజ్యోతి పత్రికను మిత్రులతో కలిసి స్థాపించారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత పత్రికలు రాజకీయ విషయాలకు ప్రాముఖ్యం తగ్గించి ప్రజల సమగ్రాభివృద్ధికి కావలసిన అంశాలకు ప్రాధాన్యం ఇవ్వాలని నార్లగారి అభిప్రాయం తన అభిమానికి తగినట్లుగానే ఆంధ్రజ్యోతిని తీర్చిదిద్దారు. ఆంధ్రజ్యోతి ఆవిర్భవించేనాటికి పూర్వపు సమస్యలు చాలా వరకు తగ్గుముఖం పట్టాయి. అందువల్ల ఆంధ్రజ్యోతి లక్ష్యాలు

అంతకు ముందటి పత్రికల లక్ష్యాల కన్నా భిన్నంగా ఉన్నాయి. ఆంధ్రజ్యోతిని ఒక ఆదర్శవంతమైన పత్రికగా తీర్చిదిద్దడంలో నార్ల కృషి అంతా ఇంతాకాదు.

పట్టణాల గురించి ప్రత్యేక సమాచారం సేకరించి సప్లిమెంటరీలు వేసే వారు. వ్యవసాయదారులుకు స్త్రీలకు ప్రత్యేక శీర్షికలు నిర్వహించేవారు. గ్రామీణ వార్తలకు ప్రాధాన్యమిచ్చేవారు కళలు, సాహిత్యానికి సంబంధించి కళాకారులు పండితులు. పరిశోధకుల చేత వ్యాసాలు రాయించి ప్రచురించేవారు సాహిత్యానుబంధాలు ప్రచురింపజేసేవారు.

### 9.4.6. నార్ల సంపాదకీయాలు:

పత్రికకు ప్రాణం సంపాదకీయం. సంపాదకీయాలను బట్టి పత్రిక స్థాయిని అంచనా వేయవచ్చు సంపాదకీయాలు రాయడంలో నార్ల సిద్ధహస్తుడు. తన అభిప్రాయాలను సూటిగా స్పష్టంగా సంపాదకీయాల్లో వ్యక్తం చేసేవాడు చారిత్రక సంఘటనలు రాజకీయ సంఘటనలు జరిగినప్పుడు నార్ల రాసిన సంపాదకీయాలు ఎంతో ఉత్తేజకరంగా భావస్ఫోరకంగా ఉండేవి. అవి తెలుగు వారికి చైతన్యాన్ని వైజ్ఞానిక దృక్పధాన్ని కల్గించే విధంగా ఉండేది. నార్ల సంపాదకీయాలు అధిక భాగం దైనందిన సంఘటనల మీద, తాత్కాలిక సన్నివేశాల మీద, తక్షణ సమస్యల మీద, రాసినదే వాటిలో విషయ పరిజ్ఞానమే గాక సాహితీ మర్యాదలు కూడా ఉండేవి. అందువల్ల నార్ల సంపాదకీయాలు శాశ్వత విలువను సంపాదించుకొన్నాయి.

గాంధీజీ సత్యాగ్రహం సందర్భంగా నార్ల రాసిన సంపాదకీయానికి స్పందించి తిరుపతి నుంచి ఒక పాఠకుడు రాసిన ఉత్తరం ఇందుకు నిదర్శనంగా నిలుస్తుంది. ఈనాడు మీరు ఆంధ్రప్రభలో రాసిన ఎడిటోరియల్ చూసి బావురుమని ఏడ్చితిని తత్త్వపరిజ్ఞానమునకు జోహార్లు ఆవ్రాత వ్రాసిన వారికి సాష్టాంగా దండప్రణామములు మహాత్ముని ఉపవాసం వల్ల మానవత అంతాక్షోభిల్లుచున్నది

తీవ్ర సమస్యలు తలెత్తినప్పుడు నార్లవారు సీరియల్‌వైపు సంపాదకీయాలు రాసేవారు నార్ల రాసిన సీరియల్ టైపు సంపాదకీయాల్లో సంస్కృతి మీద రాసినవి చాలా విలువైనవి. ఏదైనా అందోళన జరిగినప్పుడు ప్రవాహంలో పడి కొట్టుకొని పోకుండా విశ్లేషించి విడమరచి చూసేవారు.

### 9.4.7. సంఘసేవకుడుగా నార్ల:

చిన్నతనం నుంచే సోదర సమితి పేర ప్రజాహిత కార్యక్రమాలు చేపట్టిన నార్ల ఆంధ్ర ప్రభలో పనిచేసినప్పుడు తుఫాను, వరద, కరువు లాంటి ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు నిధులు సేకరించేవారు సినీనటుల చేత ప్రదర్శనలు ఇప్పించి డబ్బు సేకరించేవారు. సేకరించిన ధనం అన్యాక్రాంతం కాకుండా ట్రస్టులకు అందజేసేవారు.

### 9.4.8. సాహిత్యవేత్తగా నార్ల:

పత్రికల్లో ఆంగ్ల పదాలకు సరైన తెలుగు పదాలను వాడి రూఢిలోకి తేవడం వల్ల నార్లవారి భాషా విషయిక కృషి తెలుస్తుంది. కవిగా, వ్యాసకర్తగా, సంకలన కర్తగా, నాటకకర్తగా కూడా నార్ల కృషి అభినందనీయమైనది. స్వదేశీ సంస్థానాలు, నేటి రష్యా గురజాడ (ఇంగ్లీషు) ప్రాచీన భారతీయ సంస్కృతి (ఇం), పాశ్చాత్యుల దృష్టిలో వేమన (ఇం) వీరేశలింగం (ఇం) పంచరాత్రులు (ఇం) గీత, మొదలైన పరిశోధక వ్యాసాలను రాశారు. జాబాలి, నరకంలో హరిశ్చంద్ర, కన్యాశుల్కం మలికూర్పు, సీతజ్యోసం నాటికలు, వీటిలో రెండు కేంద్ర సాహిత్య అకాడమీ బహుమతులు పొందాయి.

### 9.4.9. వివిధ రంగాల్లో నార్ల కృషి:

1958 నుంచి 1970 వరకు రెండు పర్యాయాలు రాజ్యసభ సభ్యులుగా పనిచేశారు. తనకు నచ్చిన అంశాల మీద చర్చలో పాల్గొని తన అభిప్రాయాలను నిర్మోహమాటంగా వ్యక్తం చేసే వారు పత్రికలను జాతీయం చేయడం అనే అంశం మీద తన వ్యతిరేకతను ధైర్యంగా చాటాడు. పత్రికా రంగంలో బలపడుతున్న గుత్తాధిపత్యాన్ని ఖండించారు. జర్నలిస్టుల సంఘం అధ్యక్షులు, ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యుడు సిలబస్ కమిటీ సభ్యులు శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం తెలుగు శాఖ బి.ఓ.యస్. సభ్యులు, కేంద్ర సాహిత్య అకాడమీ తెలుగు విభాగం సలహాదారు, రాష్ట్ర సంగీత నాటక అకడమీ సభ్యులు మ్యూజియం సలహా సంఘ సభ్యులు.

అధికార అనధికార హోదాలో ఆరుసార్లు విదేశీ పర్యటనలు చేశారు. మ్యూజియంలు, లైబ్రరీలు, పార్కులు పత్రికా సంస్థలను దర్శించి తన ప్రత్యేకతను చాటుకొన్నారు.

### 9.4. ఖాసా సుబ్బారావు:

ది. 22-01-1896న ఖాసా సుబ్బారావు గారు నెల్లూరులో పుటి పెరిగాడు. అటు తరువాత మద్రాసు ప్రెసిడెన్సి కళాశాల పట్టభద్రలు తత్వ శాస్త్రంలో డిగ్రీ సంపాదించాడు. 1918వ సంవత్సరంలో ఉపాధ్యాయులుగా పనిచేశారు. ఖాసా సుబ్బారావు గారు సుప్రసిద్ధ పాత్రికేయులు. స్వాతంత్ర్య సమరయోధుడు అవినీతికి వ్యతిరేకంగా పోరాడిన ధైర్యశాలి సాహసి.

ఉపాధ్యాయులుగా ఉన్న ఖాసా సుబ్బారావుగారికి "బతక లేక బడి పంతులు" అనే ధోరణిలో అప్పట్లో సుబ్బారావుగారికి బడి పంతులు ఉద్యోగం అంతగా నచ్చలేదు. అందువల్ల ఆ ఉద్యోగానికి స్వస్తి పలికి 1946వ సంవత్సరంలో స్వతంత్ర అనే పేరుతో ఒక స్వతంత్ర పత్రికను స్థాపించి నడిపాడు. ఆ తర్వాత 1956వ సంవత్సరంలో స్వరాజ్య అనే ఒక ఆంగ్ల పత్రికను మద్రాసు నుంచి ప్రారంభించి వార పత్రికగా స్థాపించారు. స్వరాజ్య ఆంగ్లవార పత్రిక స్వతంత్ర పార్టీ వాణిగా పని చేసింది. ఈ పత్రిక టంగుటూరి ప్రకాశంచే స్థాపించిన స్వరాజ్య దినపత్రిక చరిత్రలో తాత్కాలికంగా ముడిపడి వుండేది. చాలా కాలం ఈ పత్రిక గాంధీ మహాత్ముడు నడిపిన సహాయ నిరాకరణోద్యమానికి వాహికగా పనిచేసింది.

కొద్దికాలం తర్వాత స్వరాజ్య వార పత్రిక నిలిచిపోయింది. ఆపైన ఖాసా సుబ్బారావు "ఇండియన్ ఎక్‌ప్రెస్" అనే ఇంగ్లీషు దిన పత్రికలో చేరి సంపాదకుడిగా పనిచేశారు. అంతేకాకుండా సుబ్బారావుగారు కలకత్తాలోని "ఇండియన్ ఫైనాన్స్" అనే పత్రికలోనూ, బొంబాయి లోని "ఫ్రీ ప్రెస్ జర్నల్" లోనూ పనిచేసి తన పాత్రికేయ పరిజ్ఞానాన్ని ఆయా పత్రికలకు పంచిపెట్టి వాటి అభ్యుదయానికి తన శాయశక్తులు కృషిచేశారు.

స్వరాజ్య పత్రికలోని "సైడ్ లైట్స్" కాలం 'ఖాసా' పేరుతో ప్రచురించబడి చాలు ప్రసిద్ధి పొందింది. సుబ్బారావు స్వరాజ్య పత్రిక కార్యకలాపాలతో పాటు అప్పటి ప్రముఖుల్ని గురించి తన స్మృతుల్ని రచనల రూపంలో ప్రచురించే వారు "స్వరాజ్య పత్రిక' ఇలాంటి ఉత్తేజకరమైన వ్యాసాలు వల్ల ఒక ప్రత్యేకతను సంతరించుకొంది.

ఇక తెలుగులో 1938వ సంవత్సరంలో వెలువడిన ఆంధ్రప్రభ దినపత్రికకు మొట్టమొదటి సంపాదకుడిగా కూడా సుబ్బారావు పనిచేసారు. ప్రఖ్యాతి చెందిన ఖాసా సుబ్బారావు కాలము ఆంధ్ర పాఠకులను చాలా ఆశక్తిదాయకంగా ఉండేది.

ఖాసా సుబ్బారావు కేవలం పాత్రికేయుడిగానే కాకుండా స్వాతంత్ర్య సమరంలో పాల్గొని స్వాతంత్ర సమరయోధుడుగా కూడా గుర్తింపు పొందారు. 1942వ సంవత్సరంలో ఈయన 'క్విట్ ఇండియా' ఉద్యమంలో పాల్గొని ఆ కారణంగా అరెస్టు

అయ్యారు. మొదట ఈయన గొప్ప కాంగ్రెస్‌వాది ఆ తర్వాత స్వతంత్ర పార్టీలో చేరారు. అవినీతికి వ్యతిరేకంగా ఈయన పోరాడారు. సుబ్బారావు తాను ప్రారంభించిన స్వరాజ్య పత్రికకు సంపాదకుడుగా పనిచేస్తూనే 1961వ సంవత్సరంలో జూన్ 16వ తేదిన ఖాసా సుబ్బారావుగారు మరణించారు.

**9.5. విద్వాన్ విశ్వం:**

విద్వాన్ విశ్వం అనంతపురం జిల్లా తరిమెల గ్రామములో ది. 21-10-1915 న జన్మించారు. విశ్వం మద్రాసు విశ్వవిద్యాలయంలో సంస్కృతం మరియు తెలుగు భాషలోను పట్టాను పొందారు. "కాశీ" విశ్వవిద్యాలయంలో సంస్కృత ఖండ కావ్యాల మీద పరిశోధన చేశారు. ఆ రోజుల్లోనే పత్రికా వ్యాసంగానికి కవితా రచనకు శ్రీకారం చుట్టారు.

పత్రికా రంగంలోకి అడుగుపెట్టిన తరువాత అసలు విశ్వరూపశాస్త్రిగా ఉన్న పేరును విద్వాన్ విశ్వంగా మారిపోయారు. "తరిమెల నాగిరెడ్డి, నీలం రాజశేఖరరెడ్డి వంటి వామపక్ష రాజకీయవాదుల సహచర్యంతో కమ్యూనిష్టుగా తన రాజకీయ జీవితం ఆరంభించిన స్వాతంత్ర్య సమరయోధుడు విశ్వం ఉన్నత విద్యాభ్యాసం కోసం బెనారస్ వెళ్ళిన విశ్వానికి మదన మోహన మాలవ్యా ప్రశంసలూ, అతివాద రాజకీయాలే దక్కాయి. కానీ చదువుపైకెక్కలేదు. బళ్ళారిలో 'ఆకాశవాణి' అన్న రహస్య పత్రికను నడిపినందుకు జైలు శిక్షను అనుభవించారు. ఉద్యమం, ఉపన్యాసం మాత్రమే కాకుండా మరింత లోతుగా రాజకీయాలు శాస్త్ర పద్ధతిలో వివరించడానికి పత్రికారంగం వైపు దృష్టి సారించాడు.

"నవశక్తి" అనే పత్రిక విశ్వం రచనలను ప్రచురించిందీ, గ్రంథాలను సమీక్షించింది, ఆయన్ను ప్రోత్సాహించిందే విశ్వం నడిపిన తొలి పత్రిక "ఆకాశ వాణి" 1938వ సంవత్సరంలో మిత్రుల ప్రోద్భలంతో 'నవ్య సాహిత్యమాల' స్థాపించి, సంపాదకత్వం చేశారు. 1945 సంవత్సరంలో మీజాన్ పత్రికకు సహాయ సంపాదకుడుగా పనిచేశారు. 1946-49 సంవత్సరాల మధ్య ప్రజాశక్తి దినపత్రికలో సహాయ సంపాదకులుగా పనిచేశారు. 1949వ సంవత్సరంలో 'నవ్యసాహితీ పత్రికా నిర్వహణను కొనసాగించారు. 1950-52 మధ్య కాలంలో 'బాల భరత్' శిశు మనస్తత్వ పరిశోధన ఇంటింటి విజ్ఞానము ప్రధాన సంపాదకత్వం నిర్వహించారు.

ఆంధ్రప్రభ, ఆంధ్రజ్యోతి, ఆంధ్ర పత్రికల్లో పని చేశారు. ఆంధ్ర ప్రభ సచిత్ర వారపత్రిక తొలి సంపాదకులు విద్వాన్ విశ్వంగారే. ఆంధ్రప్రభలో 'మాణిక్యవీణ' శీర్షికను చనిపోయే వరకు నిర్వహించారు. ఇది బహుళ ప్రజాదరణ పొందిన శీర్షిక 'అభ్యుదయ-సాహిత్య మాసపత్రికను తన రచనల ద్వారా పుష్టిని చేకూర్చారు. అభ్యదయ రచయితల సంఘంతో పత్రికతోనూ విశ్వంగారికి ప్రగాఢమైన స్నేహబంధం ఉంది.

విద్వాన్ విశ్వం స్వాతంత్ర్య సమరయోధుడుగా పాత్రికేయుడుగా, రచయితగా కీర్తి పొందారు. అనంతపురం జిల్లా కాంగ్రెస్, జిల్లా యువజన సంఘం తదితర సంస్థల ప్రధాన కార్యదర్శిగా సేవచేశారు. నవ్యసాహిత్య పరిషత్తు కార్యవర్గ సభ్యుడుగా అభ్యుదయ రచయిత సంఘ కార్యవర్గ సభ్యుడుగా పనిచేశారు.

విద్వాన్ విశ్వం విరికన్నె, పాపం, నా హృదయం అనే ఖండ కావ్యాలు, అనువాదాలు, భారతీయ కవిత కల్పకం, అత్యాచారం, అబద్దాలు, మహాశిల్పి, దురాక్రమణ, మానవుడు, ప్రథమ ప్రేమ వంటి నవలలు రాతలు-గీతలూ, ప్రొద్దు తిరిగింది వంటి కథలు, వ్యాసాలు, గ్రంథ సమీక్షలు, సాహిత్య మీ మాంస మొదలైన రచనలు చేశారు. ఆంధ్రప్రభలో ఆయన మ్రోగించిన 'మాణిక్య వీణ' మధుర స్వరంగా మారింది.

సాహిత్య అకాడమి అవార్డు ముట్నూరు కృష్ణమూర్తి స్మారక అవార్డు విద్యాన్ విశ్వం గారిని అలంకరించాయి. ప్రసిద్ధ విశ్వవిద్యాలయాలు కళాప్రపూర్ణ, డి.లిట్ వంటి బిరుదుల్ని విశ్వం గారు అందుకున్నారు. సంస్కృతాంగ్ల భాషలనుంచి ఎన్నో గ్రంథాలు అనువదించారు. విద్వాన్ విశ్వం సహజసిద్ధంగా హృదయాలకు హత్తుకొనే విధంగా కవిత్వాన్ని సృష్టించటంలో సిద్ధహస్తులు. జగమెరిగిన విశిష్ట పాత్రికేయులు, చివరిరోజుల్లో తిరుమల తిరుపతి దేవస్థానం వారి ప్రచురణ శాఖలో పనిచేస్తూ వేదాలను ఆంధ్రీకరించారు. ఆంధ్ర భాషా సంఘం సభ్యుడుగా ఆంధ్రదేశానికి విశిష్ట సేవలు అందించిన విద్వాన్ విశ్వం 1987 అక్టోబర్ 19వ తేదీన మరణించారు. అయినా విశిష్ట రచనల ద్వారా మంచి పత్రికా రచనల పాత్రికేయులుగా అమరులయ్యారు.

## 9.6. ముట్నూరి కృష్ణారావు:

కృష్ణారావే కృష్ణాపత్రిక, కృష్ణా పత్రికే కృష్ణారావు అన్నంత అవినాభావ సంబంధం ఆయనకు పత్రికలో ఉంది. కృష్ణాపత్రిక ద్వారా తెలుగు నేల నాలుగు చెరుగులా స్వాతంత్ర్య శంఖారావం మ్రోగించిన వారు కృష్ణారావు.

### 9.6.1. బాల్యం విద్యాభ్యాసం:

ముట్నూరి కృష్ణారావు గారు 1879లో బందరులో పుట్టారు. తండ్రి నాగభూషణం గారు తల్లి ప్రసవానంతరం మరణించారు. ఆరో ఏట తండ్రి కూడా మరణించారు. చిన్నాన్న సంరక్షణలో పెరిగారు. బందర్‌లో మెట్రిక్యులేషన్, మద్రాసు నోబుల్ కళాశాలలో ఎఫ్.ఎ. చదివారు. పాఠ్యాంశాల మీద కంటే ఇతర విషయాల మీద ఉన్న ఆశక్తి కారణంగా ఎఫ్.ఏ తప్పారు, సంస్కృత ఆంగ్ల, ఆంధ్ర భాషలలో అసాధారణమైన ప్రతిభావ్యుత్పత్తులను చిన్న వయసులోనే సంపాదించారు. షెల్లీ –టెన్నిసన్ లాంటి సంస్కరణవాదులైన అధ్యాపకుల బోధనలు కృష్ణారావును మంచి వక్తగా, వ్యాసరచనా పటిమగల రచయితగా తీర్చిదిద్దాయి. బి.ఏ. తరగతిలో మిల్లర్ దొరలాంటి అధ్యాపకులు లభించడం ఆయనకి లభించిన మంచి అవకాశం విద్యమీద ఆసక్తి మంచి అధ్యాపకులూ ఉన్నా కృష్ణారావుగారు బి.ఏ. పాస్ కాలేకపోయారు. లండన్ వెళ్ళి బారిష్టర్ చదవాలన్న కోరిక తీరలేదు. అయితే ఆంధ్రుల కాక గొప్ప పాత్రికేయుడు లభించాడు. మద్రాసు నుంచి బందరు చేరుకున్నా పాత్రికేయుడు కృష్ణారావు.

### 9.6.2. పాత్రికేయుడు కృష్ణారావు:

మద్రాసులో ఉన్నప్పుడే బిపిన్ చంద్రపాల్ సంపాదకత్వంలో వెలువడుతున్న న్యూ ఇండియా పత్రిక ప్రభావం కృష్ణారావు గారి మీద ఉంది. కనుకనే బందరు చేరిన వెంటనే కృష్ణాపత్రికలో సహాయ సంపాదకులుగా చేరారు. కృష్ణాజిల్లా సంఘం తరపున 1902 నుంచి నడుస్తున్న కృష్ణా పత్రికకు సంపాదకులు కొండ వేంకటప్పయ్య దాసు నారాయణరావుగారు.

1906వ సంవత్సరంలో కృష్ణారావుగారు బిపిన్ చంద్రపాల్‌తో కలిసి బెంగాలు పర్యటనకు వెళ్ళి వచ్చిన తర్వాత 1907 నుంచి కృష్ణా పత్రికకు ప్రధాన సంపాదకులయ్యారు. తర్వాత కొంతకాలనికి దానికి యజమానులయ్యారు. పత్రిక కోసం చాలా ధనం ఖర్చుపెట్టారు. పత్రిక కుటుంబ పోషణకు ఆధారమైంది.

ప్రారంభ దశలో కృష్ణాపత్రిక ఉద్దేశాలు మితవాద ధోరణిలో ఉండేది. ప్రభుత్వ లోపాలను నిష్పత్తి చేసే మార్గాలను సూచించడం, సంఘ సంస్కరణ రీతులను తెలపడం, ప్రకృతి శాస్త్రం విజ్ఞాన శాస్త్రం విశేషాలనూ వ్యవసాయమూ, చేతి పనులను ప్రజలకు అందించడం. సాంఘిక దురాచారాలను ఖండించడం పత్రిక లక్ష్యాలుగా ఉండేవి.

కృష్ణారావుగారు పత్రికలను చేపట్టిన తర్వాత పత్రికకు కొత్త లక్ష్యాలు ఏర్పడ్డాయి. బెంగాల్ పర్యటనలో అరవింద ఘోష్ లాంటి మహదీయుల గోష్ఠులో పాల్గొన్న కృష్ణారావుగారిలో స్వాతంత్ర్య ఉద్యమ భావాలు బలంగా ఏర్పడ్డాయి. ఈ భావాలతో తీవ్రమైన పదజాలంతో అతివాద ధోరణిలో తెల్లవారిని తుపాకులతో కాల్చుట అనే శీర్షికతో ఆయన రాసిన వ్యాసం చాలా గందరగోళాన్ని సృష్టించింది. పత్రికలోనుంచి ఆయన్ను తీసి వేయమని ప్రభుత్వం నుంచి ఒత్తిడి వచ్చింది. కొంతకాలం పత్రికతో సంబంధాన్ని వదలుకోవలసిన పరిస్థితి కలిగింది

ఈ అనుభవంతో కృష్ణారావుగారి రచన గడుసుదనాన్ని సంతరించుకొన్నాయి. చట్ట నిబంధనలకు దొరకని వ్యంగ్య స్ఫూర్తితో బ్రిటీషు పరిపాలకులను అపహస్యం చేస్తూ దేశీయులలో జాతీయతా ప్రబోధం చేసేవి కృష్ణారావుగారి వచనా రచనాశైలికి ఒక విశిష్టమైనాకర్షణ అలవడింది. ఈ ప్రత్రిక ద్వారా కృష్ణారావు గారు దేశ స్వాతంత్ర్యం కోసం ఆంధ్రులను ఉత్తేజపరచడానికి ఎంతో కృషి చేశాడు.

1911వ సంవత్సరంలో కృష్ణా పత్రిక నిర్వహణ బాధ్యత తీసుకొన్నప్పటి నుంచి చనిపోయే వరకు (23-06-1945) కృష్ణారావే కృష్ణా పత్రిక సంపాదకులు 1930 శాసనోల్లంఘన సందర్భంలో జైలుకెళ్ళినప్పుడు ఆరునెలలు పత్రిక ఆగిపోయింది. తర్వాత మూడేళ్ళపాటు కోట సుబ్బారావు గారు నిర్వహించాడు.

కృష్ణారావు మీద వంగదేశపు మేధావుల ప్రభావం ఉంది. ఆ ప్రభావంతోనే ప్రముఖ బెంగాలీ చిత్రకారులు పరిచయ వ్యాసాలను పత్రికలో రాసేవారు. రవీంద్రనాద్ ఠాగూర్ సాహిత్యాన్ని అరవిందుల తత్వాన్ని ఆంధ్రులచేత అస్వాదింపచేశాడు. ఆకాలంలో మోడరన్ రివ్యూ ఆర్య లాంటి పత్రికలు కళలకు, శిల్పానికి, సాహిత్యానికి ప్రాధాన్యమిచ్చేవి వాటి ప్రభావంతో కృష్ణారావు కూడా కృష్ణా పత్రికను అదేవిధంగా తీర్చారు. తర్వాత ఆంధ్ర జాతీయతకు నివాళులందించింది. ఆంధ్రుల ప్రతిభను తెలుగు నేల నాలుగు చెరుగులా వ్యాపింప చేయడంలో కృష్ణారావుకు కృష్ణాపత్రిక ఒక సాధనమైంది.

జాతీయోద్యమ ఘట్టాలకు కృష్ణారావు చేసిన వ్యాఖ్యాలు ఎంతో విలువైనవి. గాంధీజీ నవీన సిద్ధాంతాలను విశదపరచడంలో కృష్ణాపత్రిక ప్రముఖ పాత్ర వహించింది. మత సమస్యలనూ, సాంఘిక సమస్యలనూ విపులంగా వ్యాఖ్యానించి నిర్మాణ కార్యక్రమాలకు దోహదం చేసింది.

కృష్ణా పత్రికలో కొన్ని శీర్షికలు సాహిత్యము - మీమాంస నాటకము - నృత్యము, శిల్పము, చిత్రరచన, వెలుగు జిలుగులులో వెలుగులు, వింతలు-విశేషాలు, 1940-45 సంవత్సరాల మధ్య కాలంలో స్వయంగా నిర్వహించిన శీర్షికలో వెలుగులు - వెలుగు జిలుగులు.

కృష్ణారావు గారి వచన రచనాశైలి విశిష్టమైనది. ఈ శైలి కృష్ణా పత్రికలో రూపుదిద్దుకొన్నది. సంస్కృత పద భూఇష్టంగా గ్రాంధికంలో ఉన్నత శైలిని క్రమంగా సరళ గ్రాంధికానికి మార్చుకొన్నారు. వయసుతోపాటు శైలి పరిణితి చెందింది. జాతీయత ఉట్టిపడే వ్యవహారిక శైలిలోకి పరిణామం చెందింది. ఈ పరిణామం ఆయన సంపాదకీయ రచనల్లో ఇతర రచనలో గోచరిస్తుంది.

ఆయన సంపాదకీయాలను సామాన్య రైతులు కూడా ఆకళింపు చేసుకొని అప్పజెప్పగలిగే వాళ్ళట. ఆయన ప్రతి వాక్యమూ ఒక గద్యకావ్యమే. వెలుగు జిలుగులులో వెలుగులు శీర్షికల కింద కృష్ణారావు రాసిన తాత్విక వ్యాసాలు వ్యావహారిక శైలిలో ఉన్నా విషయా గాంభీర్యత వలన అవి ఒక మహాప్రవాహంలా సాగేవి. తెలుగు గద్య శైలీవికాసంలో ముట్నూరి వారికి

విశిష్ట స్థానం ఉంది. అద్వైత సిద్ధాంతాన్ని నమ్మి కృష్ణారావు విశ్వంలో ఎక్కడ ఏ రూపంలో ఉన్నా మానవ జీవితం అంతా ఏకం అఖడం అని భావించేవారు. తన సిద్ధాంతాన్ని చాటటానికి కృష్ణా పత్రికను నలభై ఏళ్ళ పాటు ఒక సాధనంగా ఉపయోగించారు.

**9.6.3. మౌనముద్రాలంకారులు:**

కృష్ణా పత్రికాఫీసులో ప్రకృతికి చేరువగా అనిపించే తోటలో మొక్కల్లో మొక్కలాగా, ప్రకృతిలో లీనమై ఉండే ఆయనను మిత్రులు తోటా నందులు అని పిలిచేవాళ్ళు పత్రికే జీవితంగా గడిపే ఆయన మితభాషి. ఈ మిత భాషిత్వమే ఆయనకు స్నేహితుల్ని సంపాందించిపెట్టింది. వ్యక్తి దూషణకుగానీ, వ్యక్తి ద్వేషానికి గాని, పత్రికలోగానీ ఆయన జీవితంలో గాని చోటు లేదు. మానం అంతర్ దృష్టిని కలిగించి, అంతఃశక్తుల అభివృద్ధికి తోడ్పడుతుందనే ప్రాచీన భావనను నమ్మిన కృష్ణారావు జీవితంలో మౌనాన్ని పాటించిమౌన ముద్రాలంకారులు అని మిత్రులచేత పిలిపించుకొనేవారు. అయితే ఆయన ఆంగ్ల ప్రసంగాలివ్వడంలో దిట్ట.

**9.6.4. దర్బారు:**

కృష్ణారావు, కృష్ణా పత్రికల పేరువినగానే గుర్తొచ్చే మూడు విషయాలు, దర్బారు, తెలుగు నేల నాలుగు దిక్కులా కృష్ణా రావుగారి దర్బారు మారు మోగింది. ప్రతిరోజు సాయంత్రం ప్రారంభమయ్యే దర్బారుకు అధ్యక్షులు కృష్ణారావుగారు వివిధ శాస్త్రాలలో ఉద్దండులు, సకల కళాభిజ్ఞులు, నవరసాలు చిందించే కవులు, గాయకులు, పండితులు, నటులు, హాస్య చక్రవర్తులందరూ గద్యపద్యాలలో గ్రామ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు గల తాజావర్తలను అందించే వారు వారందించిన వాటిని పరిశీలించి, వ్యాఖ్యను జోడించి వ్యాసాల రూపంలో కృష్ణారావుగారు అందించేవారు. దర్భారులో ఆసీనులైన ప్రముఖులు కొందరు భోగరాజు పట్టాభి సీతారామారావుగారు, అడివి బాపిరాజు, కోలవెన్ను కోటేశ్వరరావు, పింగళి నాగేంద్రరావు, మల్లాది రామకృష్ణ శాస్త్రి, ముని మాణిక్యం నరసింహారావు, బెజవాడ గోపాలరెడ్డి, దర్భారులో కవిత్వం, గానం, వేదాంతం, నృత్యం, చిత్రలేఖనం, సంగీతం, హాస్యం, చలోక్తులు మొదలై అన్ని విషయాలపైన చర్చలు జరిగేవి. కృష్ణారావు గారు నడిచే విజ్ఞాన సర్వస్వమని పేరు పొందారు,

**9.6.5. రాజకీయ జీవితం:**

ఇరవయ్యో శతాబ్ధి ఆరంభంలో రాజకీయ సంచలనం ఆంధ్రదేశానికి కూడా వ్యాపించింది. బందరు పట్టణానికి జాతీయోద్యమానికి అవినాభావ సంబంధం ఉంది. బందరు వాసి కృష్ణారావుకూ అంతే సంబంధం ఉంది. వందేమాతరం నినాదం జాతీయత-జాతీయ విద్యావిధానం-జాతీయ సంస్కృతి అనే అంశాల మీద రాసిన వ్యాసాలు చేసిన ఉపన్యాసాలు కృష్ణారావు గారిని జాతీయ ఉద్యమానికి అంకితమయ్యేటట్లు చేశాయి. బిపిన్ చంద్రపాల్‌కు దగ్గరయ్యారు. పాల్ గారిని ఆంధ్రకు ఆహ్వానించి ఉపన్యాసాలకు దుబాసీగా వ్యవహారించారు. బందరులో జాతీయ కళాశాలల స్థాపనకు కృషి చేశారు. పాల్‌లోని రాజీలేని దేశాభక్తి, నిర్భీతి, కృష్ణారావులో నరనరాన ప్రవహించాయి. కృష్ణా పత్రికలో ఆయన రాసిన సంపాదకీయాలు చదివి ఉత్తేజితులై ఎంతోమంది జాతియోద్యములోకి ప్రవేశించారు. స్వదేశీ ఉద్యమ స్ఫూర్తితో స్వదేశీ సబ్బుబిళ్ళల ఫ్యాక్టరీని కూడా పెట్టారు.

జాతీయోద్యమంలో గాంధీగారి హయాం వచ్చింది. ఈ కాలంలోనే కృష్ణారావుగారు మూడు సార్లు జైలుకు వెళ్ళారు. జైలు జీవితాన్ని ఆనందంగా గడిపి వచ్చిన తర్వాత జైలు జీవితాన్ని గురించి మిత్రులు ఇష్టాగోష్ఠి జరిపేవాడు.

దేశానికి మనమేం చేశామని ప్రశ్నించుకొనే మూట్నూరి వారి జీవితం మనకు ఆదర్శం సంపాదకీయాలు ఎలా రాయాలో కృష్ణారావు సంపాదకీయాలను చూసి నేర్చుకోవాలి. శాస్త్ర విజ్ఞానంతో పాటు కళలు కూడా మనిషికి అవసరమని భావించిన కృష్ణారావుగారి జీవితం యువతకు ఆదర్శంగా నిలుస్తుంది.

## 9.7. కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు:

తెలుగు పత్రికా రంగ చరిత్రలో మరో ధృవతార కాశీనాథుని నాగేశ్వరరావు, పత్రిక రంగ చరిత్రలో తెలుగు పత్రికా చరిత్ర జననానికి పునాది రాళ్ళులాంటి వారిలో ఈయన ద్వితీయులుగా చెప్పవచ్చు అభ్యంతరం లేదు. ఆయన ఆంధ్రదేశంలోని వివిధ ఉద్యమాలకు బొంబాయి నుంచే తన శక్తికి మించిన సహాయ సహకారాలందించారు. ఆయన జీవిత ఘట్టాలు జర్నలిజం విద్యార్థులకు ఆవశ్యకపఠనీయ విషయాలు.

### 9.7.1. బాల్యం విద్యాభ్యాసం:

కృష్ణా జిల్లా ఎలకుర్రు గ్రామంలో బుచ్చయ్య-శ్యామలాంబ దంపతులకు ది. 01-05-1867 న జన్మించారు. బందరు హిందూ పాఠశాలలో మెట్రిక్ పూర్తి చేశారు. తర్వాత గుంటూరు మద్రాసులో ఉన్నత విద్యను పూర్తి చేశారు. పంతులుగారికి కళల పట్ల ఆసక్తి, వృత్తి, ప్రవృత్తి వేర్వేరయినా జీవిత కాలం కళలను, కళాకారులను ఆదరిస్తూనే ఉన్నారు. విజయవాడలోని దుర్గ కళా మందిరం అయన కళాభిరుచికి నిదర్శనం ఆరోజుల్లో ఆయన చేత సన్మాన, ప్రోత్సాహకాలందుకొని నటులుగానీ నాటక సమాజాలు గానీ లేవు.

### 9.7.2. బొంబాయి వ్యాపారం:

పినతండ్రి రెంటాల వెంకట సుబ్బారావుగారు వాణిజ్యంలో నిపుణులు వారితో కలిసి ఉన్న పంతులు గారికి కూడా వ్యాపారాభిలాష కలిగింది. డిగ్రీ చదువులను పక్కన బెట్టి వ్యాపారంలో అనుభవం గడించారు. మైలంపుర్‌లోని విక్టోరియా డిపోలో కొంతకాలం పనిచేశారు. క్రొత్త ప్రచార సాధనాలను కనిపెట్టడం లాభనష్టాలను, కష్ట సుఖాలను సమభావంతో స్వీకరిస్తూ చిరునవ్వును వదలకుండటం అనే సుగుణాలను రెంటాల వారి నుండి పంతులుగారు నేర్చుకొన్నారు. తర్వాత హస్త సాముద్రిక గ్రంథాన్ని కలకత్తాలో ముద్రించి అమ్ముకోవడం చేతగాక చేతులు కాల్చుకొన్నారు. బి.ఎ. వరకు చదివిన పంతులు గారికి ఆరోజుల్లో ఏదో ఒక ఉద్యోగం లభించేదే కానీ ఆయనకు వ్యాపారమే ఉత్తమమైన విధానమనిపించింది. ఒకరికి తలవంచి బతకడం బానిస బ్రతుకని ఆయన అభిప్రాయం. తోడబుట్టిన వాళ్ళ పెళ్ళిళ్ళు తదితర భాధ్యతలను తీర్చడంలో పిత్రార్జితమైన ఆస్తి తాకట్టుకు పెట్టడంతో వ్యాపారంకోసం కలకత్తా వెళ్ళి మందుల కంపెనీలో పనికి చేరారు. వాతావరణం సరిపడక తిరిగి స్వగ్రామం చేరారు.

నాగేశ్వరరావు పంతులుగారికి మహారాష్ట్రులు ఆంధ్రులకు సాంస్కృతికంగా దగ్గరి వారుగా అనిపించి బతుకు తెరువు కోసం బొంబాయి చేరారు. అనుభవం కోసం విలియమ్ అండుకో అనే విదేశీయ ఔషధ వ్యాపార సంస్థలో చేరారు. నిజాయితీపరుడు కార్యదీక్షులు పంతులు గారి వల్ల కంపెనీకి లాభాలు వచ్చాయి. కంపెనీ యజమాని స్వదేశానికి పోతూ కంపెనీ బాధ్యతను నాగేశ్వరరావు గారికి అప్పగించారు పంతులు గారు. ఆ కంపెనీలోనే అమృతాంజనం అనే బాధానివారిణి మందును కనిపెట్టారు. 1899వ సంవత్సరంలో స్వంత డిపో పెట్టి వ్యాపారం సాగించారు అప్పటి నుంచి ఆయనకి వెనక్కి చూసుకొనే అవసరమే కలుగలేదు. వ్యాపారంలో లాభార్జన పుష్కలంగా ఉంది. సాధారణ వ్యక్తులుగా వచ్చిన లాభాన్ని వారసులకోసమే దాచుకోకుండా

ప్రజాహిత కార్యాలకు వినియోగించాలనే సమృద్ధి పంతులు గారికి కలిగింది. తత్ఫలితంగానే పంతులు గారు పాత్రికేయత్వం. ఆంధ్రోద్యమానాయకత్వం గ్రంథాలయోద్యమానికి సహకరించటం అనే పనుల్ని చేపట్టారు.

**9.7.3. పాత్రికేయులుగా పంతులుగారు:**

మనం గుర్తుంచుకోదగ్గ తొలితరం పాత్రికేయులలో కాశీనాథుని నాగేశ్వరావు ఒకరు. వ్యాపారంలో ఆర్జించిన ధనంతో ప్రజాసేవ చేయదలచారు. అందుకు ఆయన ఎంచుకొన్న మార్గం పత్రిక ఆయిన ఆంధ్రోద్యమానికి తొలితరం నాయకులు పత్రిక ద్వారా సేవ చేయటమే గాక ఆంధ్రులకొక ప్రత్యేక రాష్ట్రం కోసం కృషిచేయడానికి పత్రికను సాధనంగా చేసుకొన్నారు. వంగ దేశం, మరాఠాదేశం చైతన్యవంతంగా ఉండటానికి కారణం ఆయా దేశ భాషల్లో ఉన్న పత్రికలేనని తన పర్యటనల ద్వారా స్వానుభవం ద్వారా తెలుసుకొన్నారు. పంతులు గారికి వ్యాపారంతోపాటు గ్రంథ రచన ప్రచురణ కూడా ఇష్టమైన అంశాలు వ్యాపారానికి పుస్తక ప్రచురుణ అమ్మకాలను కూడా జోడించారు.

లాల్, పాల్, బాల్ స్వరాజ్యపోరాట నాయకులు, పాత్రికేయులు వారి స్ఫూర్తితో పంతులుగారు 09-09-1908 (కీలక నామ సంవత్సరం బాద్రపద శుద్ధ చతుర్దశీ బుధవారం) నాడు ఆంధ్ర పత్రిక వార పత్రికను ప్రారంభించారు. ఆంధ్రులను భారత జాతీయ ప్రయోజనానికి, భారత దాస్య విముక్తికి సిద్ధపరచడానికి ఉద్దేశించి పంతులు గారు బొంబాయి నుంచి పత్రికను ప్రారంభించారు. మొదటి సంచిక నుంచి పత్రికలో సంపాదకీయానికి పైభాగాన కనిపించే పద్యం.

**ఒరులేయని యొనరించిన**

**నరవర యప్రియము తనమనంబునగు**

**తానొరులకునవి సేయకునికి**

**పరాయణము పరమధర్మ పథములకెల్లన్ (మహాభారత)**

**పత్రిక నిలిచె పోయెంతవరకు ఉండేది ఇందొక అపూర్వము-అపురూపమూ అయిన పద్యం.**

**9.7.4. పత్రిక ఆశయాలు-పంతులుగారి మాటల్లోనే:**

ప్రజలకు విద్యాభివృద్ధియు ప్రపంచ జ్ఞానాభివృద్ధియు గాలించుటయే మా ముఖ్యాభిప్రాయము. స్వకీయ పరిపాలనమును కాలక్రమమున బొందుటయే మాస్వరాజ్యాధర్మము.

**9.7.5. ఉగాది సంచికలు:**

ఒక పత్రిక ఒకే ప్రత్యేక సందర్భాన్ని పురస్కరించుకొని సంచికను విడుదల చేయడం విశేషం. ఈ విశేష కార్యక్రమాన్ని పంతులుగారు ఆరంభించారు. పత్రిక ప్రారంభమైన ఒకటిన్నర సంవత్సరానికే (1910 సాధారణ నామ సంవత్సరం) ఉగాది సంచికను విడుదల చేశారు. ఈ సంచికలు సాహిత్య విద్యార్థులకు విజ్ఞాన సర్వస్వాల్లాంటివి. దాచుకొని భద్రపరచుకోదగిన విధివంటివి, ఆంధ్రదేశంలోని భాషాభిమానుల విద్యావంతుల, గ్రంథకర్తల, సంఘ సంస్కర్తల మేధస్సు, సౌశీల్యం, సద్భావనలు ఆంధ్రప్రజలందరికి అందించడానికి ఉగాది సంచికలను తీసుకురావటం జరిగిందని పంతులుగారి అభిప్రాయం.

**9.7.6. దినపత్రిక:**

ఆంధ్ర పత్రికకు ప్రారంభదశలో బొంబాయి ముద్రణ స్థానంగా ఉన్నా ఆంధ్ర ప్రాంతంలో అన్ని దిక్కులా అభివృద్ధి,

నూతన జీవమూ వ్యాపించడం వల్ల ఆ సమాచారాన్నంతా సకాలంలో ముద్రించడానికి మద్రాసు అనువుగా ఉంటుందని పంతులు గారు భావించారు. 1914వ సంవత్సరంలో వార పత్రికను దిన పత్రికగా మార్చి మద్రాసు నుంచి ప్రచురణ ప్రారంభించారు. ఈ ఆరేళ్ళ కాలంలో పంతులుగారిలో కూడా పరిణితి కలిగింది. వారి ప్రస్తావనలలోనూ, రచనలలోనూ, ఉపన్యాసాలలోను ఒక ఉదాత్తమైన శైలిని తెలుగు భాషకు ఏర్పరచారు.

**9.7.7. భారతి:**

1924వ సంవత్సరం జనవరిలో భారత సాహిత్య మాసపత్రికను స్థాపించారు. ఈ పత్రిక స్థాపనతో తెలుగు సాహిత్యానికి అపారమైన సేవచేశారు. కవులకు, నాట్యాచార్యులకు గాయకులకు సాహితీవేత్తలకు, వ్యాకర్తలకు, విమర్శకులకు చేతినిండా పని కల్పించిన పత్రిక భారతి. ఈ పత్రిక స్థాపకులు ధన్యులు రచయితల ప్రామాణికతకు గీటురాయిగా నిల్చినపత్రిక భారతి. విలేకరులకు పారితోషకం ఇచ్చే ఆచారం భారతితోనే ప్రారంభమైంది.

**9.7.8. పంతులుగారి సాహిత్య సేవ:**

స్వయంగా గ్రంథాలు రాయడమే గాక ఇతరుల గ్రంథాలను ప్రచురించే సంస్థను స్థాపించి ఎన్నో అమూల్య గ్రంథాలను వెలుగులోకి తెచ్చిన మహనీయులు పంతులు. వీరు వ్యాపారదక్షులు, పత్రికా నిర్వాహకులు మాత్రమే కాక మంచి రచయిత, విమర్శకులు, రచయితగా ఒక చక్కని వచన శైలిని రూపొందించారు. ఉగాది సంచికల్లో ఆయన రాసిన ప్రాస్తవనలు, ఆయన రచించిన ఆంధ్ర వాఙ్మయ చరిత్ర గీతాలవ్యాఖ్యనం నిదర్శనాలు.

కొమర్రాజు లక్ష్మణరావు ప్రారంభించిన విజ్ఞాన సర్వస్వం కూర్పు కార్యక్రమాన్ని ఆయన మరణాంతరం నిలిచిపోగా దాన్ని కొనసాగించి సర్వాంగసుందరంగా రెండు సంపుటాలను పునర్ముద్రించారు.

1924వ సంవత్సరంలో ఆంధ్ర గ్రంథామాల స్థాపన తెలుగువారికి ఒక మహోద్భాగ్యం. స్వంతంగా గ్రంథాలను ముద్రించి అమ్ముకొనే శక్తి లేని రచయితలెందరో ఆంధ్రదేశంలో ఉన్నారు. అమూల్య గ్రంథాలెన్నో తాటాకుల కట్టలలో శిధిలావస్థలో ఉన్నాయి. ఆంధ్ర గ్రంథమాల సంస్థ ద్వారా ఆర్థిక స్తోమత లేని రచయితల గ్రంథాలనూ అమూల్యమైన ప్రాచీన తెలుగు గ్రంథాలనూ వెలుగులోకి తెచ్చిన ఘనత పంతులుగారిదే. శతకమంజరి, పండితారాధ్య చరిత్రము, సకలనీతి సమ్మతం, నీతినిధి, త్యాగరాజ స్వామి చరిత్రము తిక్కన ఉద్యోగ పర్వము లాంటి అమూల్య గ్రంథాలనెన్నిటినో వెలుగులోకి తెచ్చారు.

**9.7.9. పంతులుగారి రచనలు:**

రెండు బాగాలుగా రచించిన ఆంధ్ర వాఙ్మయ చరిత్ర ఒక గొప్ప గ్రంథం ఉపయోగకరమైనది. విజ్ఞాన సర్వస్వం కోసం రాసిన అజంతా గుహలు, అనుభవసారము, అనాహతము, అల్లమ ప్రభువు మొదలైన సుదీర్ఘ వ్యాసాలు చదవదగినవి, పంతులుగారు రాసిన విమర్శ వ్యాసాలు ఆయనకుగల సాహిత్య జ్ఞానానికి, విమర్శనా పటిమకు నిదర్శనాలు భగవద్గీతకు పంతులుగారు రాసిన వ్యాఖ్యానం గీతా వ్యాఖ్యానం జైలుశిక్షను కూడా ఉపయోగకరమైన పనికి ఉపయోగించుకొన్నారు. వేలూరు జైలులో ఉన్నప్పుడు పై వ్యాఖ్యానాన్ని రాశారు. క్రైస్తవులు బైబిలును ప్రచారం చేయాలని ఆయన భావించారు.

పంతులు గారు పీఠికలు కూడా గ్రంథ స్థాయిల్లో ఉంటాయి. మాలపల్లి నవలకు, పాల్కురికి సోమన బసవపురాణానికి రాసిన పీఠికలు ఆయన రాసిన పీఠికలు ఎన్నదగినవి అని చిన్న పుస్తకము అంత ఉన్నాయి. వీటిలో ఆయనకు వేద శాస్త్ర

పూరాణాదులలో ఉన్న జ్ఞానాన్నంతా వ్యక్తం చేసేవారు. ఆజ్ఞానంతో గ్రంథాలకు పీఠికలు రాశారు. గ్రంథాల గుణాలను మెచ్చుకోవడం, లోపాలను సౌమ్యంగా చూపడం ఆయన పీఠికల్లో విశేషాలు.

**9.7.10. రాజకీయ జీవితం:**

ఆంధ్ర పత్రికను ఆంధ్రోద్యమానికి అంకితం చేశారు. ఆంధ్రుల శక్తిని వారికి తెలియజేసే విధంగా స్వయంగా రచనలు చేశారు. ఇతరులు రచనలు చేసినట్లుగా పత్రిక ద్వారా ప్రోత్సహించారు. ఆంధ్రోద్యమనేతలలో పంతులుగారు ముఖ్యులు ఉన్నవ లక్ష్మినారాయణ గారి మాటల్లో నాగేశ్వరరావు గారు ఆంధ్రోద్యమానికి తల్లివంటివారు. ఆంధ్ర జాతి యొక్క పూర్ణ వికాసము ఉద్యమానికి గమ్యస్థానము. ఈ ఉద్యమము యొక్క అన్ని దశలలోనూ పంతులుగారిదే ప్రధమాస్థనం ఆంధ్రోద్యమానికి సంబంధించిన సమా దేశాలన్నీ మద్రాసులోని పంతులుగారి శ్రీ బాగ్ భవనంలోనే జరిగేవి. చారిత్రాత్మకమైన శ్రీ బాగ్ ఒడంబడిక ఇక్కడనే జరిగింది.

గాంధీగారి నాయకత్వంలో జాతీయ ఉద్యమం జరుగుతున్న కాలంలో పంతులుగారు కాంగ్రెస్‌లో చేరారు. గాంధీ మార్గం పట్ల ఆకర్షితులైన పంతులుగారు అదే మార్గంలో ప్రజాహిత కార్యక్రమాలను చేపట్టారు. రాజకీయ జీవితమంటే ప్రజా జీవితాలను బాగుపరచడంగా అర్థం చేసుకొన్న పంతులుగారు ప్రజాసేవకు పూనుకొన్నారు. ఆంధ్ర రాష్ట్ర కాంగ్రెస్ సంఘానికి నాలుగు సార్లు (1924, 29, 30, 34 సంవత్సరాలు) అధక్షులుగా పనిచేశారు. పదవిలో ఉన్నాలేకపోయినా దేశసేవకు సంస్థల సేవకు నిరంతరం కృషి చేశారు.

శాసనోల్లంఘనం చేసిన గాంధీగారి మార్గంలో పంతులు గారు ప్రవేశించి ఉప్పుసత్యాగ్రహంలో పాల్గొన్నారు. మద్రాసు వీధుల్లో తిరిగి జనాలను కూడగట్టుకొని సముద్ర తీరానికి వెళ్ళి ఉప్పు తయారు చేసి పంతులుగారు సంచలనం సృష్టించారు. ఆరుమాసాలు జైలు శిక్ష అనుభవించారు. నాగేశ్వరరావు వల్ల మద్రాసులో జాతీయోద్యమానికి గొప్ప ఊపొచ్చింది.

పంతులుగారు తన కార్యదీక్ష పట్టుదల వల్ల అప్పటి జాతీయనాయకుల దృష్టిలో పడడమే గాక వారి ప్రశంసలు కూడా అందుకొన్నారు. వారి అడుగుజాడల్లోనే జైలు జీవితాన్ని గ్రంథరచనకు అవకాశంగా మలుచుకొన్నారు. వినయము, సత్యముల ప్రత్యక్ష రూపమే నాగేశ్వరరావుగారు, వారి స్నేహసౌభాగ్యాలు నాకు చాలా గర్వకారణములైనవి. ఆర్తులకు అవసరమైనప్పుడు ఆత్మార్పణము చేయగల త్యాగులు మా యొక్క చిరకాల పరిచయంలో నేను ఆయనలో చూసిన విశేషమిది కుడిచేతితో ఇచ్చిన సంగతి ఎడమచేతికి తెలియనీయ్యరు – అని గాంధీ గారు హరిజన సేవక్ పత్రికలో పంతులు గారిని ప్రశంసించారు,

**9.7.11. ఇతర విశేషాలు:**

గ్రంథాలయోద్యమానికి పంతులుగారు చేసిన సేవ మరువరానిది. ఆంధ్రదేశంలో ఎన్నో గ్రంథాలయాలకు ఆంధ్ర పత్రిక ప్రతులను, ఆంధ్ర గ్రంథామాలద్వారా ప్రచురించిన గ్రంథాలను ఉచితంగా కొన్ని సంవత్సరాల పాటు పంపిణీచేశారు. గ్రంథాలయాలకు ఆర్థిక సహాయం కూడా చేసేవారు తనుచేసే ప్రతి ఉపన్యాసంలోనూ అమూల్యమైన భావాలను వ్యక్తం చేసేవారు. ఆయన పేరిట దేశోద్ధారక గ్రంథమాలలు, గ్రంథాలయాలు సంస్థలు వెలిశాయి.

పంతులు గారు వదాన్యతకు మారుపేరు ఆరోజుల్లో ఆయన దగ్గర సహాయం అందుకోని విద్యార్థులు కళాకారులు,

ఉద్యమకారులు లేరు. అయితే అన్నీ గుప్తదానాలే. దానం చేయడం ఆయనకు నిత్యవినోదం విశ్వాదాత బిరుదు వీరికి నూటికి నూరు శాతమూ తగినదే.

ఒక జాతి ఉన్నతికి సహకూర్చుకోవలసిన వనరుల కోసం జరిగే ఉద్యామాలన్నింటిలో స్వయంగా పాల్గొని ఆర్థిక సహాయం చేసిన వ్యక్తికి దేశోద్ధారక అనే బిరుదు సముచితమైనదే. 1924వ సంవత్సరంలో మద్రాసులో జరిగిన ఆంధ్ర మహాసభల్లో దేశోద్ధారక అనే బిరుదుతో ఉద్యమ నాయకులు పంతులు గారిని సత్కరించారు. 1929వ సంవత్సరంలో విజయవాడలో జరిగిన ఆంధ్రమహాసభలో విశ్వదాత బిరుదుతో సత్కరించారు, ఆంధ్ర విశ్వవిద్యాలయం కళా ప్రపూర్ణ బిరుదునిచ్చి గౌరవించింది.

పంతులుగారి కళాభిరుచికి నిదర్శనం విజయవాడలోని శ్రీ దుర్గ కళా మందిరం, స్వయం కృషితో తెలివితో సంపాదించిన ధనాన్ని ప్రజాపయోగానికి అర్పించిన దేశసేవా తత్పరుడు. త్యాగమూర్తి దీనజనోద్ధారకుడు అయిన పంతులుగారు. 1938 ఏప్రిల్ పదకొండున మరణించారు.

## 9.8. కందుకూరి వీరేశలింగం పంతులు – ఉద్దేశం:

స్వేచ్ఛ సామాజిక సంస్కరణలు, జాతీయాభిమానం, స్వాతంత్ర్య ఆంధ్రాభిమానం, ఉద్యమరూపం దాల్చిన రోజుల్లో ఉద్యమాలకే జీవితాలను అంకితం చేసి ఉద్యమ ప్రచారానికి పత్రికలు స్థాపించి సంపాదకత్వం వహించిన కొందరి జీవితాలు ఈనాటి వారికి ఆదర్శంగా ఉండాలనే ఉద్దేశ్యంతో తెలుగులో ప్రసిద్ధి చెందిన పదిమంది పాత్రికేయులను విద్యార్థులకు పరిచయం చేయడం జరుగుతూ వుంది.

ఈ పాఠంలో ఐదుగురు పాత్రికేయులను పరిచయం చేయడం జరిగింది. వారు కందుకూరి విరేశలింగం పంతులు. కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు, ముట్నూరి కృష్ణారావు, సురవరం ప్రతాపరెడ్డి, నార్ల వేంకటేశ్వరావు.

తెలుగు పత్రికల వికాసదశను వీరేశలింగం యుగంగా తెలుగు పత్రికా చరిత్రకారులనడిగినవి లక్ష్మణరెడ్డి అభిప్రాయపడ్డారు. పంతొమ్మిదో శతాబ్ది ఉదారార్థంలో వెలువడిన పత్రికలన్నిటికీ విరేశలింగం పంతులుగారితో ప్రత్యక్షంగానో పరోక్షంగానో సంబంధముంది. విరేశలింగం పంతులుగారు సంఘసంస్కర్తగా వితంతు పునర్వివాహ కార్యక్రమం దీక్షాబుద్ధుడుగా అందరికీ పరిచయమే, ఆయన జీవితంలో ఇది అతి ముఖ్యమైన పార్శ్వం. పాత్రికేయుడుగా, రచయితగా చిరస్థాయిగా నిలవడం ఆయన జీవితంలో మరో పార్శ్వం.

### 9.8.1. బాల్యం విద్యాభ్యాసం:

ది. 16-04-1848 న సుబ్బరాయుడు – పున్నమాంబ దంపతులకు రాజమండ్రిలో పంతులు గారు జన్మించారు. మెట్రిక్ వరకు చదివి 1870వ సంవత్సరంలో ఉపాధ్యాయ వృత్తిలో ప్రవేశించారు. మొదట రాజమండ్రిలోను తర్వాత మద్రాసులోను తెలుగు ఉపాధ్యాయులుగా పనిచేశారు.

### 9.8.2. పాత్రికేయ జీవితం:

ఉపాధ్యాయ వృత్తిలో ఉంటూనే సమాజంలోని మూడవిశ్వాసాలను నిరసిస్తూ ముఖ్యంగా స్త్రీల విషయంలో జరుగుతున్న సాంఘిక దురన్యాయాలకు బాధపడుతూ వారి సమస్యల పరిష్కారం కోసమే జీవితాన్ని అంకితం చేశారు. సంఘసంస్కరణలో

భాగంగానే ఆయన పత్రికల్ని స్థాపించి వాటినే ఆయుధాలుగా మలుచుకొని తుది శ్వాస వరకు పోరాడారు. ఆంధ్రలో జాతీయ, సాంస్కృతిక పునరుజ్జీవన్యోద్యమాలకు నాయకత్వం వహించిన పంతులు గారిని ప్రథమ వైతాళికుడుగా పేర్కొనవచ్చు. తెలుగుదేశంలో పత్రికారంగం రూపొందింది. ఈ పునరుజ్జీవనోద్యమంలోనే పంతులుగారు స్వయంగా వివేకవర్ధిని, హాస్య సంజీవిని, సతీహిత బోధని, సత్యసంవర్ధని పత్రికలను స్థాపించి నిర్వహించాడు. న్యాపతి సుబ్బారావుతో కలిసి చింతామణి పత్రికను, రాయసం వేంకటశివుడుతో కలిసి జనానా అనే స్త్రీల పత్రికను సహసంపాదకులుగా నిర్వహించారు. తర్వాత సత్యవాదిని పత్రికను కూడా నడిపారు. వివేకవర్ధినికి ముందు మొత్తం తెలుగు పత్రికలు 25 కు మించలేదు. తర్వాత తెలుగులో పుంఖాలుగా పత్రికలు ప్రారంభమయ్యాయి. పంతులుగారు పత్రిక నిర్వాహణలో అనేకులకు మార్గదర్శకులయ్యారు. పంతులు గారు నడిపిన పత్రికల స్థూల పరిచయం.

### 9.8.3. వివేకవర్ధిని:

1874వ సంవత్సరం అక్టోబర్‌లో వివేకవర్ధిని పత్రికను ప్రారంభించారు. ఆధునిక పద్ధతిలో పత్రికా రచన వివేకవర్ధిని ప్రారంభమైంది. ఈ పత్రికను గురించి నార్ల వారు. – It (Vivekavardhani) made more history than any Telugu Journal that proceed or followed అని అన్నారు.

ఈ పత్రిక ప్రాంతీయాధికారులు దుర్నీతిని ఎదుర్కొనడంలో ఎక్కువ కృషి చేసింది. ఉద్యోగులు అవినీతిని పత్రిక క్షాళనం చేసింది. వేశ్యావృత్తి నిర్మూలనకు కూడా పత్రిక ద్వారా పంతులుగారు, విశేష కృషి చేశారు సంఘ సంస్కరణోద్యమాలకు వివేకవర్ధిని ప్రచార వేదికగా నిలిచింది ఈ పత్రిక ద్వారా పంతులుగారు కలిగించిన సాంఘిక చైతన్యం, దేశాభిమానం ఆ తర్వాత తెలుగులో దేశభక్తి ఉద్యమాలకు పునాదులు వేశాయి. పత్రికారచనకు పరమ యోజనం సామాజిక ప్రయోజనమేనని ఈ పత్రిక ద్వారా పంతులు వరవడిదిద్దారు.

### 9.8.4. హాస్య సంజీవని:

1876వ సంవత్సరం జులైలో ఈ మాసపత్రికను ప్రారంభించారు. కొక్కొండ వేంకటరత్నం పంతులుగారు వివేకవర్ధని పత్రికను ఆక్షేపిస్తూ హాస్యవర్ధిని పత్రికను పెట్టిన తర్వాత కొక్కొండ వారి ఆంధ్ర భాషా సంజీవని పత్రికకు ప్రతిగా హాస్య సంజీవని పత్రికను వివేకవర్ధినికి అనుబంధంగా ప్రారంభించారు. అట్టమీద సింహముఖుడైన విఘ్నేశ్వరుడు ఇరు పార్శ్వాల్లో పిల్లులు సేవిస్తూ ఉంటే తాండవమాడుతున్నట్లుగా ప్రచురించారు. కొక్కొండ వారికి వీరేశలింగం గారికి ఉన్న వైరాన్ని సూచించేదిగా ముఖ చిత్రాన్ని రూపొందించారు. తెలుగులో తొలి సాంఘిక రూపకం బ్రాహ్మవివాహం హాస్య సంజీవని తొలి సంచికలో ప్రారంభమైంది. వ్యవహార బోధిని కూడా ఇందులోనే ప్రచురితమైంది. కొద్దికాలంలోనే ఈ పత్రిక వివేకవర్ధనికి అనుబంధంగా ప్రారంభించారు. అట్టమీద సింహముఖుడైన విఘ్నేశ్వరుడు ఇరు పార్శ్వాల్లో పిల్లులు సేవిస్తూ ఉంటే తాండవమాడుతున్నట్లుగా ప్రచారించారు. కొక్కొండ వారికి వీరేశలింగం గారికి ఉన్న వైరాన్ని సూచించేదిగా ముఖ చిత్రాన్ని రూపొందించారు. తెలుగులో తొలి సాంఘిక రూపకం బ్రాహ్మవివాహం హాస్య సంజీవని తొలి సంచికలో ప్రారంభమైంది. వ్యవహార బోధిని కూడా ఇందులోనే ప్రచురితమైంది. కొద్దికాలంలోనే ఈ పత్రిక వివేకవర్ధనిలో భాగంగా మారింది. స్త్రీలకు విద్యకూడదు అని కొక్కొండ వారు రాస్తే హాస్య సంజీవనిలో పురుషులకు విద్యాకూడదు అని వీరేశలింగం గారు రాసేవారు.

**9.8.5. సతీహిత బోధిని:**

1883వ సంవత్సరంలో మాస పత్రికగా ప్రారంభమైన పత్రిక పేరులోనే అది ఎవరినుద్దేశించి స్థాపించబడిందో అర్థమవుతూ ఉంది. రాజమండ్రి నుంచి వెలువడిన ఈ పత్రిక తొలి స్త్రీల పత్రిక. ఈ పత్రికలో స్త్రీల ఆరోగ్యం కోసం వారు చక్కని గృహిణిగా ఉండడం కోసం ఏమి చెయ్యాలో తెలిపే వ్యాసాల్ని పంతులుగారే రాసేవారు.

**9.8.6. సత్య సంవర్ధిని:**

1891వ సంవత్సరం జూలై నెలలో ఈ పత్రికను పంతులుగారు ప్రారంభించారు. ఇది మాస పత్రిక రాజమహేంద్రవం ప్రార్థనా సమాజం తరుపున రాజమండ్రి నుంచి ఈ పత్రిక వెలువడేవి. ఈ పత్రికలో రాజరామ్‌మోహన్‌రాయ్ గారి జీవిత చరిత్రను పంతులుగారు ప్రచురించారు. సరస్వతీ నారద విలాపం 1895 అక్టోబర్ సంచికలో ఉంది.

ప్రజల్లో పాతుకుపోయిన మూఢవిశ్వాసాలను పోగొట్టడం కోసం జ్యోతి శాస్త్రాన్ని, శరీర శాస్త్రాన్ని, శాస్త్రీయ పద్దతిలో సులభం శైలిలో రాశారు. ముక్కుసూటి మనిషి, నిర్మొహమాటం మనిషి. ఈ రెండు గుణాలు సంఘసంస్కరణ సందర్భంలో ఆయనకు ఆత్మవిశ్వాసాన్ని ఇచ్చినా ఎందరో పెద్దల ఆగ్రహానికి గురయ్యారు. స్నేహితులతో విరోధం వచ్చింది. అయిను నమ్ముకొన్న ఆశయాలకు నీళ్ళొదలని పట్టుదల అయినది. వీరేశలింగం ఒక వ్యక్తిగాదు. ఒక సంస్థ సంఘ సంస్కరణ, పత్రికా రచన, సంపాదకత్వము గ్రంథ రచన, మొదలైన విభిన్న కార్యాలను ప్రజాసేవ అనే ఏకైక లక్ష్యం వైపు కేంద్రీకరించిన విశిష్ట వ్యక్తి పంతులుగారు. పాత్రికేయుడుగా తర్వాత కొన్ని తరాలను ప్రభావితం చేసిన దార్శనికుడు పంతులుగారు. చిరస్మరణీయుడు ఆదర్శప్రాయుడు. తెలుగు జాతి తెలుగు భాష అభ్యున్నతికి తన జీవితాన్ని అంకితం చేసిన పంతులు గారు 27-05-1919 పరమపదించారు.

**9.8.7. చింతామణి:**

1891వ సంవత్సరం జూలై నేలలోనే న్యాపతి సుబ్బారావుతో కలిసి పంతులుగారు చింతామణి మాసపత్రికను ప్రారంభించారు. ఈ మాస పత్రిక సారస్వత పత్రిక ప్రాచీన కావ్యాల ప్రచురణ ఇందుమూలంగా జరిగింది. తెలుగు భాషా సాహిత్యాలు అభివృద్ధికి కృషిచేసింది. మొట్టమొదటగా నవలల పోటీలను ప్రారంభించిన ఈ పత్రికలో పంతొమ్మిదో శతాబ్ది చివరి దశకంలో తెలుగులో చాలా నవలలు వచ్చాయి. చిలకమర్తి లాంటి నవలా రచయితలను చింతామణి పత్రిక వెలుగులోకి తెచ్చింది. 1897వ సంవత్సరంలో మద్రాసుకు మారింది. ఒక సంవత్సరం తర్వాత ఆగిపోయింది

**9.8.8. జననా పత్రిక:**

1893వ సంవత్సరంలో రాయసం వేంకటశివుదు సంపాదకులుగా ప్రారంభమైన ఈ మాస పత్రికకు సహ సంపాదకులుగా కందుకూరి వారే పని చేశారు. ఇది స్త్రీల ప్రగతి కోసం పాటు పడిన పత్రిక.

**9.8.9. సాహితీవేత్తగా పంతులుగారు:**

గొప్ప సాహితీ వేత్త, భాషా సంస్కర్త కూడా అయిన పంతులుగారు తెలుగు వాఙ్మయంలో కొత్త దారులు ఏర్పాటు చేశారు. ఐదో తరగతి వాచకం మొదలుకొని ఆంధ్రకవుల చరిత్ర వరకు రచించారు. విద్యార్థి దశనుంచే రచనా వ్యాసంగాన్ని ప్రారంభించిన పంతులు గారు మొదట గ్రాంధిక భాషలోనే రచనలు చేశారు. కాల ప్రభావాన్ని బట్టి చిత్ర, బంధాది కవిత్వం కూడా రాశారు. శుద్ధాంధ్ర నిరోష్ఠ్య నిర్వచన నైషథం అనే ప్రబంధం నియమ నిబంధనల బంధాలతో రాసిన గ్రంథం

సంస్కర్తగా పత్రికను ఆయుధం చేసుకొన్న తర్వాత పత్రిక ప్రయోజనం సామాన్య ప్రజానీకం వరకు సమాచారం అందడమేనని అర్థం చేసుకొన్నారు. అప్పటి నుంచి భాష విషయంలో ఎన్నో జాగ్రత్తలు తీసుకొని, ఒక చక్కని గద్యశైలిని రూపొందించి గద్యతిక్కన బిరుదుని ధరించారు.

దావికార్ ఆఫ్ వేక్ ఫీల్డ్ అనే ఆంగ్ల నవలను స్వతంత్ర నవలలాగా రాజశేఖర చరిత్రము అనే పేరుతో ఆంధ్రీకరించారు. అలాగే గలీవర్స్ ట్రావెల్స్‌ను సత్యరాజా  పూర్వదేశీయాత్రలు పేరుతో తెలుగు చేశాడు. ఇవి రెండు బాగా ప్రసిద్ధి పొందాయి. పంతులుగారి రచనలు శీతాధికంగా ఉన్నాయి.

**9.9. న్యాపతి సుబ్బారావు:**

1858వ సంవత్సరంలో పుట్టిన న్యాపతి సుబ్బారావు స్వస్థలం నెల్లూరు విద్యార్థి వేతనంతో చెన్నపట్నంలో ఉన్నత విద్యనభ్యసించారు. బి.ఎల్. పట్టా పొందారు. న్యాయవాది వృత్తి చేపట్టడం కోసం 1880వ సంవత్సరంలో రాజమండ్రి చేరి అక్కడ స్థిరపడిపోయారు. చేపట్టిన న్యాయవాద వృత్తిలో పేరు ప్రఖ్యాతులతోపాటు ధనాన్ని కూడా విశేషంగా ఆర్జించారు. న్యాయవాద వృత్తితో పాటు దేశ సేవ కూడా ఆరంభించారు.

మాద్రస్ ట్రిప్లికేన్ సొసైటి వారు 'హిందూ' పత్రిక ప్రారంభించడంలో న్యాపతి సుబ్బారావుగారి కృషి మరువరానిది. సుబ్బారావు గారు 'ఇండియన్ ప్రోగ్రెస్' అనే ఆంగ్ల వారపత్రికను స్థాపించి కొంతకాలం నడిపాడు. 1890వ సంవత్సరంలో పోలవరం జమిందారు సహాయంలో 'చింతామణి' పత్రికను స్థాపించారు.

సాహిత్య మాస పత్రికలలో చింతామణి స్థానం ప్రత్యేకమైంది. ఈ పత్రిక వచన ప్రబంధముల పేరట నిర్వహించిన నవలల పోటీలు తెలుగు పత్రికా చరిత్రలో గుర్తుంచుకోవలసిన అంశం. ఈ పోటీలందించిన ప్రోత్సాహం వల్ల పందొమ్మిదో శతాబ్దం నవలా రచనకు నాంది వేసింది. చిలకమర్తి లక్ష్మి నరసింహం పంతులు గారిని నవలా రచనకు ప్రేరేపించడమే గాక ఒక ప్రసిద్ధ నవలా రచయిత తీర్చిదిద్దిన ఘనత చింతామణి పత్రికదే.

ఈ పత్రికలో నాటకాలు ప్రకృతి శాస్త్రాలు వేద శాస్త్రాదులు, అనువాదాలూ, మనోహరాలైనా ప్రబంధాలు పూర్వ చరిత్రలూ, ఉపన్యాసాలు నీతి బోధకాలైన చిత్ర కథలూ, ఆ గొప్ప వారి జీవిత చరిత్రలు వంటివి. సులభ శైలిలో ప్రచురింపబడేవి. విజ్ఞానేశ్వరీయం. భోజరాజీయం వరాహపురాణం. మొల్లరామాయణం ప్రభావతీ ప్రద్యుమ్నం మొదలైన ప్రసిద్ధ కావ్యాలను చింతామణి ప్రచురించింది. గురజాడ కన్యాశుల్క సమీక్ష చింతామణిలో ప్రచురింపబడింది. న్యాపతి సుబ్బారావు గారు పత్రికను రాజకీయాలకు దూరంగా ఉంచి సాహిత్య పత్రికగానే నిర్వహించాడు. నాలుగేళ్ళు మాత్రమే పత్రిక నడిచింది.

సుబ్బారావు గారు రాజమండ్రిలో మున్సిపల్ సంఘం సభ్యుడుగానూ, లోకల్ బోర్డు మెంబరుగాను మునిసిపల్ చైర్మన్ గానూ తాలుకాబోర్డు మెంబరుగాను పనిచేసి తన విద్యాక్త ధర్మాన్ని సమర్ధవంతగా నిర్వర్తించారు. 1892వ సంవత్సరంలో శాసన సభ్యులుగా ఎన్నికయ్యారు 1894వ సంవత్సరంలో జరిగిన కృష్ణా మండల సభకు అధ్యక్షత వహించారు. 1910వ సంవత్సరం 'లెజిస్లేటివ్ కౌన్సిల్ మెంబరు" గా ఎన్నికయ్యారు. 1914వ సంవత్సరం అఖిల భారత జాతీయ కాంగ్రెస్ కార్యదర్శిగా ఎన్నికయ్యారు.

1907వ సంవత్సరం న్యాపతి సుబ్బారావు రాజమండ్రిలో జాతీయ పాఠశాలను, గోదావరి మండల సంఘాన్ని హిందూ మత సమాజాన్ని రాజమండ్రిలో స్థాపించారు. కందుకూరి వీరేశలింగం పంతులు చేసే సంఘ సంస్కరణ కార్యకలాపాల్లో

సుబ్బారావు చేదోడు వాదోడుగా పనిచేశాడు. ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో నిరంతరం శ్రమించి "ఆంధ్ర భీష్మ" అనే బిరుదు పొందారు.

## 9.10. ఎ.బి.కె. ప్రసాద్:

ఎ.బి.కె. ప్రసాద్ 1935 ఆగష్టు 1వ తేదిన జన్మించారు. ఈయన జన్మస్థలం తూర్పు, కృష్ణజిల్లాలోని ఉప్పలూరు ఈయన తండ్రి పేరు బుచ్చి వీరయ్య ఈయన మచిలీపట్నంలోని హిందూ కాలేజీలోను, మద్రాసులోని లయోలా కాలేజిలోనూ, నాగపూర్‌లోని నాగపూర్ విశ్వవిద్యాలయ కాలేజీలోనూ విద్యాభ్యాసం కొనసాగించారు. ఈయనకు సాహిత్యం అన్నా రాజకీయ శాస్త్రం, ఆర్థిక శాస్త్రంలోనూ చాలా అభిరుచి వుంది అలాగే ఈయన ఏ విషయం అయినా శాస్త్రీయ విశ్లేషనా దృక్పథంతోనే చూస్తారు.

ఎ.బి.కె. ప్రసాద్ గారి పాత్రికేయ జీవితం విశాలాంధ్ర దినపత్రికలో సబ్ ఎడిటర్‌గా 1956వ సంవత్సరం ప్రారంభమైంది. ఈయన ఆ పత్రికలో 1961వ సంవత్సరం వరకు పనిచేసారు. ఆ పైన ఆంధ్రజ్యోతి దిన పత్రిక చీఫ్ సబ్ ఎడిటర్‌గా 1969వ సంవత్సరంలో నియమితులై 1974వ సంవత్సరం వరకు కొనసాగారు. ఆ తర్వాత ఈనాడు దిన పత్రికకు ప్రారంభ సంపాదకులుగా 1974వ సంవత్సరంలో నియమితులై ఆ పత్రిక సర్క్యులేషన్‌ను పెంచి పెద్ద చేశారు. ఈ పత్రికకు ఈయన సంపాదకులుగా 1977వ సంవత్సరం వరకు పనిచేశారు. ఆ తర్వాత ఈయన 1978వ సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నడిపే మాస పత్రిక 'ఆంధ్ర ప్రదేశ్' కు సంపాదకుడిగా చేరి 1981వ సంవత్సరం వరకు పని చేసారు. 1981వ సంవత్సరంలో ఆంధ్ర ప్రభ దినపత్రికకు రెసిడెంట్ ఎడిటర్ 1983వ సంవత్సరం వరకు పని చేశారు. ఆ తర్వాత 1983వ సంవత్సరంలోనే ఉదయం దినపత్రికలో ప్రారంభ వ్యవస్థాపక సంపాదకుడుగా చేరి 1986వ సంవత్సరం వరకు పనిచేశారు. ఈ పత్రికను రెండు లక్షల కాపీలు సర్క్యులేషన్ స్థాయికి పెంచారు.

1986వ సంవత్సరంలో ఈయన 'ఆంధ్రభూమి' దిన పత్రికకు వెళ్ళి 1980 నుండి 1988 వరకు ఎడిటర్‌గా పనిచేశారు. ఆ తర్వాత సుప్రభాతం పక్ష పత్రికకు చీఫ్ ఎడిటర్‌గా నియమితులై పనిచేశారు.

ప్రస్తుతం 1995వ సంవత్సరం నుంచి పనిచేస్తూ ఆ పత్రిక ప్రారంభానికి, వికాసానికి ఎంతగానో తన చేయూత నందించి కృషి చేస్తున్నారు.

ఈయన నేతృత్వంలో ఏ పత్రిక స్థాపించిననూ ఆ పత్రిక సర్వతోముఖాభివృద్ధి పొందుతుంది. ఇది ఆయన ప్రతిభకు నిదర్శనం అయిన కృషికి తార్కాణం తెలుగు దిన పత్రికలు ఈయన. నేతృత్వంలో నడవనివి ఏవీ లేవనే వాస్తవం ఆయన సంపాదక జీవితం ఋజువు చేస్తుంది.

ఎ.బి.కె. ప్రసాదు గారు సమకాలీన జర్నలిజంపై గట్టి ముద్ర వేశారు. ఈయన ప్రభావం చాలా మంది యువ జర్నలిస్టులపైబడింది. ఈయన కేవలం జర్నలిస్టే కాకుండా మంచి ఎగ్జిక్యూటివ్ కూడా కావడం విశేషం. పాఠకుల మీద తన సంపాదకీయాలు ద్వారా గట్టి ముద్ర వేయడంలో కూడా ఈయనకు ఈయనే సాటి.

ప్రసాద్ గారు మంచి పుస్తకాల చదువరి. ఎప్పుడూ ఏదో ఒక మంచి పుస్తకాన్ని చదవడం ఆయనకు చిన్నప్పటి నుంచి అలవాటు ప్రపంచం నలుమూలల్లో వెలువడే మంచి పుస్తకాలు ఆయన దృష్టి నుంచి తప్పించుకోలేవు అనడంలో ఏమాత్రం అతిశయోక్తి లేదు.

ఎ.బి.కె. గారు రచించిన, ఎంపిక చేసిన సంపాదకీయాన్ని నాలుగు సంపుటాలుగా స్నేహ పబ్లిషర్స్, హైదరాబాదు వాళ్ళు 1987వ సంవత్సరంలో ప్రచురించారు. ఆంధ్రప్రభ, ఉదయం వంటి దిన పత్రికల్లో ప్రచురితమైన సుప్రసిద్ధ సంపాదకీయాలున్నాయి. ఇవన్నీ అనేక రంగాలకు చెందినవి కావడం విశేషం ఇటీవలే పలుకుబడి అనే పేరుతో ఒక ఇంగ్లీషు – తెలుగు నిఘంటువును వార్తా పత్రిక పక్షాన సతీష్ చంద్రతో కలిసి ప్రచురించారు. ఈ నిఘంటువు పత్రికల్లో పని చేసే పాత్రికేయులకు ఎంతో ఉపకరిస్తుంది.

ఈయన ప్రభుత్వ పక్షంగా వ్యక్తిగతంగా అనేక దేశాలు పర్యటించారు. 1987వ సంవత్సరంలో రష్యాకు అప్పటి భారతదేశ ప్రధాని రాజీవ్ గాంధీతో కలిసి వెళ్ళారు. జర్మనీ ప్రభుత్వం ఆహ్వానం మేరకు 1988వ సంవత్సరంలో జర్మనీ వెళ్ళారు. 1993వ సంవత్సరంలో అమెరికా వెళ్ళారు.

ఎడిటర్‌గా ఈయన ఎన్నో గౌరవాల్ని, సన్మానాల్ని పొందారు. ఆలిండియా మాల్టీ లింగువత కాన్ఫరెన్స్ కలకత్తా వాళ్ళు ఈయనకు పత్రికాశిరోమణి అనే బిరుదుతో సన్మానించారు. అలాగే నార్ల ఉత్తమ పాత్రికేయుడిగా ఈయనకు అవార్డును ఇచ్చి గౌరవించారు. ఈయనకు, ఎడిటర్, ఆఫ్ ది కీడ్ అవార్డును కల్చరల్ ఆర్గనైజేషన్ హైదరాబాదు వాళ్ళు అందచేసి గౌరవించారు.

ఇలా ఎన్నో గౌరవ మర్యాదల్ని పొందిన ఎ.బి.కె. నేటి దిన పత్రికలకు పత్రికా రచయితలకూ ఒక గొప్ప మార్గదర్శి ఒక గొప్ప నాయకుడు.

## 9.11. ముగింపు:

పత్రికాలోకంలో తెలుగు పత్రికలకొక ప్రత్యేక స్థానంవుంది. పత్రికా రచన అంటే కేవలం పత్రికలలో ముద్రించేదే దానినే రాయటం. అలా రాసే వారిని పత్రికా రచయితలు అంటున్నారు. వాస్తవానికి ప్రాచీన కాలంలోని తెలుగు పత్రికల పోకడలు, ధోరణులు ఒక విధంగా వుంటే, ఆధునిక పత్రికల పోకడలు, ధోరణులు మరొక రకంగా ఉన్నాయి.

ప్రతీ పత్రికకూ ఒక విధానం ఉంటుంది. అది ప్రజాస్వామ్య విలువల్ని దెబ్బతీసేదిగా ఉండకూడదు. ముఖ్యంగా ప్రజల్ని తప్పుదారిలో నడిపించకూడదు. మన దురదృష్టమేమిటంటే నేడు తెలుగు పత్రికల్లో తన స్వప్రయోజనాలకోసం ప్రజాస్వామ్య విలువల్ని ప్రక్కకు పెట్టి, ప్రజల్ని పట్టించుకోక పోవటమే శోధనామయమైన విషయం. అందుకే ప్రఖ్యాత పత్రికా రచయిత, సంపాదకులు నార్ల వారు జర్నలిస్టులు అనే వారు నిజాయితీగా వుండాలి. ఎప్పుడూ, ఎలాంటి పరిస్థితుల్లో కూడా నిజాన్ని వక్రీకరించేందుకు ప్రయత్నించరాదని తన 'నవయుగ బాట' లో హెచ్చరిస్తారు.

**"నిజము కప్పి పుచ్చి, నీతిని విడనాడి**
**స్వామి సేవ చేయు జర్నలిస్టు**
**తార్చువానికంటే తక్కువ వాడురా!"**
**"పత్రికా రచనను పడుపు వృత్తిగ మార్చు**
**వెదవకంటె పచ్చి వేశ్యమేలు**
**తనువు నమ్ము వేశ్య మనసును కాదురా !"** అని అంటారు.

పైన పేర్కొన్న ప్రముఖులంతా విలువలకు పట్టంకట్టి, పాత్రికేయ రంగానికే వన్నె తెచ్చిన మహనీయమూర్తులు.

## 9.12. రాదగిన ప్రశ్నలు:

1) ప్రముఖ సంఘ సంస్కర్త కందుకూరి వారి పాత్రికేయ జీవితం - ఆదర్శం గురించి వివరించండి?

2) కృష్ణా పత్రిక - ముట్నూరి కృష్ణారావు పాత్రికేయత్వం చర్చించండి?

3) నార్ల వెంకటేశ్వరరావు పత్రికారంగంలో ప్రవేశపెట్టిన నూతన పద్ధతులు - పోకడలు వివరించండి?

4) తెలుగు పత్రికా రంగంలో విలువలతో కూడిన పాత్రికేయులను గురించి కూలంకుషంగా వివరించండి?

## 9.13. ఆధార గ్రంథాలు:

1) వెలుగు దారిలో తెలుగు పత్రికలు - వేదగిరి రాంబాబు.

2) తెలుగు జర్నలిజం అవతరణ వికాసం - రాపోలు ఆనంద భాస్కర్.

3) జర్నలిజం చరిత్ర-వ్యవస్థ - రాపోలు ఆనంద భాస్కర్.

4) మనం మన పాత్రికేయులు - డా॥ హెచ్. సౌభాగ్యమ్మ

5) తెలుగు జర్నలిజం అవతరణ వికాసం - డా॥ వి. లక్ష్మణరెడ్డి

6) నరమేధావి నార్ల

7) తెలుగు పత్రికా రంగం - పరకాల పట్టాభి రామారావు.

**- డా॥ పిల్లి. వాసు**

పాఠం - 10

# శ్రవణ మాధ్యమాలు - రేడియోకు రాయటం
# ప్రవచన విభాగం - రాసే విధానం

**10.0. లక్ష్యం:**

శ్రవణ మాధ్యమమైన రేడియో విశిష్టతను తెలిపి, రేడియోలో ప్రసారమయ్యే కార్యక్రమంలోని రూపభేదాలు తెలపటం, ప్రవచన విభాగంలోని కార్యక్రమాలకు రచనా విధానం వివరించటం.

**విషయ క్రమం:**

**10.1. జన మాధ్యమాలు - విధులు**

**10.2. రేడియో - లక్షణాలు**

**10.3. రేడియో - రచనా విధానం**

**10.4. కార్యక్రమ రూపభేదాలు - ప్రవచన విభాగం**

**10.5. రాదగిన ప్రశ్నలు**

**10.6. ఆధార గ్రంథాలు**

## 10.1. జన మాధ్యమాలు:

19వ శతాబ్దానికి ముందు రంగస్థలమే జన మాధ్యమాలకి వేదికగా ఉండేది. రంగస్థలం మీది కళాకారుల ప్రదర్శనలను ప్రత్యక్షంగా ప్రేక్షకులు చూసేవారు. కానీ జనసమూహం తక్కువగా ఉండేది. క్రీ.శ. 1896లో చలనచిత్రం మొదలైంది. మొదట్లో మూకీ చిత్రాలుగా ఉన్నవి. క్రీ.శ. 1931లో మాటలు జోడించబడి టాకీలుగా మారాయి. ఆ తరువాత చలనచిత్ర రంగంలో ఎన్నో మార్పులొచ్చాయి. జనమాధ్యమాలలో ఎలక్ట్రానిక్ మాధ్యమాలు స్థానం సంపాదించుకున్నాయి. 1920వ సంవత్సరంలో రేడియో ప్రసారాలు ప్రారంభించబడ్డాయి. 1930వ సంవత్సరంలో టెలివిజన్ పాశ్చాత్య దేశాలలో మొదలైంది. మనదేశంలో 1959వ సంవత్సరంలో టెలివిజన్ ప్రసారాలు ప్రారంభమయ్యాయి. సమాజ జీవనంలో చలనచిత్రం, రేడియో, టెలివిజన్ కీలకమైన స్థానాన్ని పొందాయి. రేడియో, టెలివిజన్లను ఎలక్ట్రానిక్ మాధ్యమాలుగా పరిగణిస్తారు.

### 10.1.1. విధులు:

జనమాధ్యమాలకు కొన్ని విధులు ఉంటాయి. అవి – సమాచారం, బోధన, వినోదం, సాంస్కృతిక అభివృద్ధి, సమైక్యత మొదలైనవి.

**అ) సమాచారం:** జీవన విధానం మెరుగుపడటానికి సమాచారం ఎంతో సహకరిస్తుంది. పాశ్చాత్య దేశాలలో సమాచారాన్ని ఒక శక్తిగా భావిస్తారు. సమాచార ప్రసారం మన చుట్టూ ఉన్న అనేక విషయాల గురించి తెలుపుతుంది. తుఫానులు, భూకంపాలు, యుద్ధాలు, సంక్షోభాలు వంటి సమాచారం ముందుగా తెలియడం వలన తమను తాము రక్షించుకొనే అవకాశం కలుగుతుంది. ప్రకృతి వైపరీత్యాల వంటి విషయాలే కాకుండా ప్రపంచవ్యాప్తంగా ఎక్కడ ఏమి జరుగుతుందో తెలియజేయటం

కూడా జన మాధ్యమాల విధే.

**ఆ) బోధన:** విజ్ఞానాన్ని, సాంకేతిక పరిజ్ఞానాన్ని, నైపుణ్యాలను ప్రజలకు అందించగలిగిన సామర్థ్యం జన మాధ్యమాలకు ఉంది. కనుక బోధన కూడా వీటి విధులలో భాగమైంది. బోధన ద్వారా లభించే విద్యాభివృద్ధి మనిషిని సమాజంలో సమున్నతుడిని చేస్తుంది.

**ఇ) వినోదం:** నిత్య జీవనంలో అనేక పనులతో, ఒత్తిడులతో అలిసిన మనిషికి వినోదం ఎంతో అవసరం. జీవితంలోని నిస్సత్తువను, నిస్పృహలను పారదోలటం కోసం వినోదం జన మాధ్యమాల విధులలో ఒకటైంది. సంగీతం, నృత్యం, సాహిత్యం, నాటకం, చలనచిత్రం, క్రీడలు మొదలైన కళారూపాలు మానవులకు వినోదంతోపాటు ఆహ్లాదాన్ని, జ్ఞానాన్ని ఇస్తాయి.

**ఈ) సాంస్కృతిక అభివృద్ధి:** జన మాధ్యమాలు సంస్కృతిని పరిరక్షించడానికి, అభివృద్ధి చేయడానికి సహకరిస్తాయి. మనుషులలోని కళాత్మక భావాలను తట్టిలేపుతాయి. జన మాధ్యమం సాంస్కృతిక అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వడం కారణంగా సంస్కృతిలో మార్పుకు, అభివృద్ధికి అవకాశం కలుగుతుంది.

**ఉ) సమైక్యత:** భారతదేశం వంటి దేశంలో సమైక్యత ఎంతో అవసరం. భిన్న మతాలు, భిన్న భాషలు, భిన్న సంస్కృతులు అయినప్పటికీ అందరిదీ ఒకటే నినాదం భారతీయులం అని. అది సమైక్యతతోనే సాధ్యమైంది. అందుకే జనమాధ్యమాల విధి సమైక్యతను పెంపొందించే దిశగా సదవగాహనను జనంలో కలిగించటం.

### 10.1.2. ఎలక్ట్రానిక్ మాధ్యమాలు-ప్రభావం:

అచ్చు మాధ్యమంతో పోల్చినప్పుడు ఎలక్ట్రానిక్ మాధ్యమాలు భిన్నంగా కనిపిస్తాయి. ఇవి క్షణాలలో సమాచారాన్ని వేగంగా అందించగలవు. అందుకే వేగంగా జనాన్ని ప్రభావితం చేయగలుగుతాయి. మాధ్యమాలు ఏవైనా "బహుజన హితాయ - బహుజన సుఖాయ" అనే నినాదంతో పనిచేయటం ఆవశ్యకం. ఈ మాధ్యమాలు ప్రజల జీవితంలో అంతర్భాగమయ్యాయి. వీటి ప్రభావం మనిషి మీద, సమాజం మీద ఎంతగానో ఉంటుంది. అనుకూల ప్రభావాన్నే కాక ప్రతికూల ప్రభావాన్ని కలిగిస్తాయి. ప్రజలపై వ్యతిరేక ప్రభావాన్ని కలిగించని రీతిలో కార్యక్రమ రూపకల్పన చేయాలి. ప్రజలను ఆవేశానికి, అనైతిక కార్యకలాపాలకు ప్రలోభపరిచే కార్యక్రమాలు ప్రసారం చేయటం మంచిది కాదు. మతసామరస్యం, పర్యావరణ పరిరక్షణ, సమాజ వ్యతిరేక శక్తుల నిర్మూలన, మాదక ద్రవ్యాల వ్యతిరేకత, జాతీయ సమైక్యత, విద్య, అభివృద్ధి, సమాజిక చైతన్యం వంటి విషయాల ప్రచారంతో ధనాత్మక ప్రభావం ప్రజలపై కలుగుతుంది. హింస, నేర ప్రవృత్తి, సెక్స్ వంటి విషయాలలో ఋణాత్మక ప్రభావం ప్రజలపై కలుగుతుంది. పిల్లలపై, యువతపై వీటి ప్రభావం ఎక్కువగా ఉంటుంది. కాబట్టి కార్యక్రమాల రూపకల్పన ఎంతో శ్రద్ధతో చేయాలి.

## 10.2. శ్రవ్య మాధ్యమం-రేడియో:

రేడియో శ్రవ్య మాధ్యమం. రేడియో వినటం ద్వారా సమాచారం, వినోదం, జ్ఞానం పొందవచ్చు. రంగస్థలంతో పోలిస్తే రేడియో భిన్నమైంది, విలక్షణమైంది. శ్రోతకు కళాకారుడు కనిపించడు, వినిపిస్తాడు. కళాకారుడికి శ్రోత, శ్రోతకి కళాకారుడు కనిపించరు కాబట్టి ఒకరినొకరు ఊహించుకోవాలి. ఈ నేపథ్యంలోనే రేడియోకి కొన్ని ప్రత్యేక లక్షణాలున్నాయి. అవి:

**అ) ధ్వని మాధ్యమం:**

రేడియో ధ్వని ప్రధానమైన మాధ్యమం. రేడియో ప్రసారంలో మాట, సంగీతం, శబ్దాలు అనేవి ముఖ్యంగా ఉంటాయి. ధ్వని తరంగాల ద్వారా ఇవి శ్రోతను చేరుతాయి. ధ్వని తరంగాల ద్వారా వెళ్ళే శబ్దాలు శ్రోతకు వినసొంపుగా ఉండాలి. శ్రోతలో ఉత్తేజాన్ని కల్గించే సృజనాత్మకతను మేల్కొలపగలగాలి.

**ఆ) స్వర మాధ్యమం:**

రేడియో స్వర మాధ్యమం. కళాకారుడు ప్రసారం కోసం తన స్వరాన్ని వినియోగిస్తాడు. సంగీతాన్ని, శబ్దాలను జోడిస్తారు. రేడియో శ్రోత వినికిడి శక్తి ఆధారంగా శ్రోతను ప్రభావితం చేస్తుంది. కళాకారులు వ్యక్తీకరించే భావావేశాలను శ్రోత పసిగడతాడు, సంతోషం, దుఃఖం వంటివాటిని కళాకారుడు గొంతులోనే పలికించాల్సి ఉంటుంది. ఆ భావాలకు అప్పుడే శ్రోత ప్రభావితుడవుతాడు. వింటున్న కాలాన్ని బట్టి ఊహించుకుంటాడు. సరైన విధంగా కంఠంలోను, శబ్దాలలోనూ ఊహకల్పనలను కూర్చగలిగితే శ్రోత రూపాన్ని చూడగలుగుతాడు. ధ్వని ద్వారా శ్రోతలోని ఊహాశక్తిని మేల్కొలపవచ్చు.

**ఇ) వారధి – మైక్రోఫోన్:**

రేడియో కార్యక్రమ నిర్మాణ ప్రక్రియలో మైక్రోఫోన్ ఒక పరికరం. వక్త మాట్లాడేది మైక్రోఫోన్ ద్వారానే శ్రోతకు చేరుతుంది. వక్త స్వరంలోని హెచ్చుతగ్గుల్ని, భావాలను మైక్రోఫోన్ సరాసరి శ్రోతకు చేరుస్తుంది. శ్రోతతో మాట్లాడుతున్నట్లే మైక్రోఫోన్‌లో వక్త మాట్లాడాలి. బిగ్గరగా అరవవలసిన పని లేకుండా సున్నితంగా భావ ప్రకటన చేస్తే చాలు. మైక్రోఫోన్ దాన్ని విస్తరింపజేస్తుంది, శ్రోతకు చేరవేస్తుంది.

**ఈ) సన్నిహిత మాధ్యమం:**

శ్రోతలని సన్నిహితులుగా చేసుకొనే శక్తి రేడియోకుంది. వక్త శ్రోత తన పక్కనే కూర్చున్నట్లు, నడుస్తున్నట్లు ఊహించుకునే అవకాశాన్ని కల్గిస్తుంది. శ్రోతకు తన వక్త ఎదురుగా నిలబడే మాట్లాడినట్లు అనిపించినప్పుడు ఈ సాన్నిహిత్యం సాధ్యమవుతుంది. వక్త, శ్రోత ఒకరికొకరు అనే భావం ఏర్పడుతుంది. శ్రోత వ్యక్తిగత, సామాజిక, కుటుంబ సమస్యలను, సంబంధాలను చర్చించగలిగిన నైపుణ్యం వక్తకుందా అనిపించాలి. అప్పుడే అంతర్గత భావాల్ని స్పృశించగలడు. అప్పుడు రేడియో సన్నిహిత మాధ్యమంగా స్థిరపడింది. మాట్లాడే మాట, వ్యక్తపరిచే భావం శ్రోతకు సన్నిహితంగా ఉండేలా జాగ్రత్త పడడం అవసరం. మాట్లాడే తీరు ఆత్మీయంగా, ఆషామాషీగా ఉండాలి. శ్రోత ఏ పనిలో ఉన్నా, ఏ స్థితిలో వున్నా అర్థం చేసుకోగలిగే పరిస్థితిని ఈ సాన్నిహిత్యం కల్పించగలగాలి. అది వక్త నైపుణ్యం మీద ఆధారపడి ఉంటుంది.

**ఉ) ప్రజా మాధ్యమం:**

ఒక ప్రసారంతోటే వేలాది, లక్షలాది, కోట్లాది శ్రోతలకు చేరే గుణం రేడియోకి ఉంది. సమాజంలోని వివిధ వర్గాలు, సమూహాలు, విధాన, సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక వైరుధ్యాలు కలిగుండే శ్రోతలు ప్రసారాలను వింటారు. కనుక ప్రసార అంశాలను అతి సామాన్య శ్రోత అర్థం చేసుకోగలిగే రీతిలో ఉండాలి. అభివృద్ధి చెందుతున్న దేశాలలో రేడియో అతి తక్కువ ఖర్చుతో కూడుకున్న ప్రసార మాధ్యమం. ఈ లక్షణాలన్నీ ప్రసారకర్త దృష్టిలో ఉంచుకోవాలి.

**ఊ) సరళమైన భాష:**

వర్ధమాన దేశాలలో అత్యధికులు నిరక్షరాస్యులు. చదువుకున్నా బాగా చదువుకున్నవారు తక్కువ. కాబట్టి రేడియో ప్రసారంలో భాష సూటిగా, సరళంగా, ప్రజలకు దగ్గరగా ఉండే భాషలో ఉండాలి. ప్రజలు మాట్లాడే భాషే ప్రసారం కావాలి. సాహిత్య, సాంకేతిక పదాలను అనవసరంగా వాడకూడదు. వీటిని వాడినా శ్రోతకు అర్థమయ్యేరీతిలో చెప్పాలి. భావన స్పష్టంగా ఉండాలి. ప్రత్యక్ష సంభాషణ చేస్తున్న రీతిలోనే సంభాషణ సాగాలి.

**ఋ) కదిలే మాధ్యమం:**

రేడియో ప్రసారం ఎక్కడున్నా వినవచ్చు, ఏ సమయంలోనైనా వినవచ్చు. చేసే పనులకు అంతరాయం కలుగకుండానే రేడియోలో ప్రసారమయ్యే కార్యక్రమాలను వినవచ్చు. ఎక్కడకు వెళ్ళినా మనతోపాటు రేడియోను తీసుకెళ్ళవచ్చు. అందుకే ఇది కదిలే మాధ్యమం.

## 10.3. రేడియో - రచనా విధానం:

ఎలక్ట్రానిక్ మాధ్యమాలకు రాయడం ఒక ప్రత్యేక కళ. ప్రసార మాధ్యమాలకుండే బలాలను, బలహీనతలను అర్థం చేసుకొని రచన చేయగలగాలి. ఏ కార్యక్రమానికైనా రచన అత్యవసరం. రేడియోలో కార్యక్రమాలు ముఖ్యంగా ప్రసంగం, ఇంటర్వ్యూ, చర్చ, క్విజ్, నాటకం, రూపకం, ప్రత్యక్ష ప్రసారాలు మొదలైనవి.

రాసేటప్పుడు రెండు విషయాలు గుర్తుంచుకోవాలి. శ్రోత వక్త ముందు ఉండడు అనేది, అలాగే రాయడం చదవటం కోసం కాదు. శ్రోతతో మాట్లాడటం కోసం రాయాలి. వినడానికే స్క్రిప్టు రాయాలి. కార్యక్రమ రూపాలలో ఉండే భేదాలు రాసే పద్ధతిని నియంత్రిస్తాయి. నాటకమైతే ఒకలాగా, ప్రసంగమైతే మరొకలాగా, ఇంటర్వ్యూకైతే ఇంకోరకంగా రాయాలి. కార్యక్రమ రూపం నిర్ధారించిన తర్వాత చెప్పదలుచుకున్న విషయాల్ని కార్యక్రమ రూపాన్ని దృష్టిలో ఉంచుకొని చిన్న చిన్న భాగాలుగా శ్రోతలకు అందించగలగాలి.

కార్యక్రమ నిర్మాణ ప్రక్రియలో ప్లానింగ్, నిర్మాణం, నిర్మాణానంతర దశలుగా ఉంటాయి. ఈ దశలన్నిటిలో రచనా ప్రాధాన్యం ఉంటుంది. కార్యక్రమానికి రచనే ఆధారం కాబట్టి కార్యక్రమం మొదలు పెట్టినప్పటి నుంచి చివరి వరకు రచన ప్రమేయం ఉంటుందనటంలో అతిశయోక్తి లేదు. ప్లానింగ్ దశలో అంశాన్ని ఎన్నుకోవటం, కార్యక్రమ లక్ష్యాల్ని నిర్ణయించటం, నిర్దేశిత శ్రోతలను గుర్తించటం, రచన చేయటం, సౌండ్ ఎఫెక్ట్సుని, సహజ శబ్దాలను ఎన్నుకోవటం, పాల్గొనే కళాకారులను ఎంపిక చేసుకోవటం ప్రధానమైనది.

నిర్మాణదశలో కార్యక్రమ నిర్మాణానికి అవసరమైన సాంకేతిక వనరుల ఏర్పాటు, రిహార్సల్స్, రికార్డింగ్ వంటివి ప్రధానమైనవి. వీటికి తోడు కార్యక్రమంలో వినియోగించే సంగీతం, సహజ శబ్దాలు, సౌండ్ ఎఫెక్ట్స్ వినియోగించుకోవడానికి అవసరమైన ప్రత్యేక పరికరాలను సమకూర్చుకోవడం, ఏర్పరచుకోవడం కూడా ఉంటుంది. ఈ దశలోనే అవసరమైన సందర్భాలలో సంబంధించిన బృంద సభ్యులతో సమావేశాన్ని ఏర్పాటుచేయడం జరుగుతుంది.

కార్యక్రమాలను రికార్డు చేసిన తర్వాత తుదిరూపం ఇచ్చే దశనే నిర్మాణపు తర్వాతి దశ అంటారు. కార్యక్రమాన్ని వినడం, నిర్ధారించుకున్న రూపకల్పనకు అనుగుణంగా దాన్ని మార్చటం ప్రధానమైంది మొదటి భాగం. దీన్నే కూర్పు గావించటం అంటారు. తర్వాత కార్యక్రమానికి అవసరాలను బట్టి సంగీతం, సహజ శబ్దాలు, సౌండ్ ఎఫెక్ట్‌లను చేర్చడాన్ని మిక్సింగ్ అంటారు. ఇది రెండో భాగం. నిర్మాణపు అనంతరదశలో కార్యక్రమ అవసరాలను బట్టి రెండు భాగాలు పూర్తి చేసుకున్నాకే

కార్యక్రమానికి పూర్తి రూపు వస్తుంది. కొన్ని సందర్భాలలో రెండో భాగం అవసరం ఉండదు. ఉదాహరణకు ప్రసంగాలతో సహజ శబ్దాలకు, సౌండ్ ఎఫెక్ట్‌లకు అవకాశాలు పెద్దగా ఉండవు.

రేడియోకి రచన చేసే రచయితలకు కొన్ని లక్షణాలుండాలి. అవి: రాయాలనే ఉత్సుకత, భాషను వాడగలిగే నేర్పు. వినడానికి, దృశ్యానికి రాయగలగడం, భావుకత్వంలో మాటల ద్వారా దృశ్యాలను మనసులో సృష్టించగలగటం, కథా కథన నైపుణ్యం, తనను తాను మదింపు వేసుకోగలగటం.

**రచనలో తీసుకోవలసిన జాగ్రత్తలు:**

రేడియోకు రాయడంలో రచయిత గమనించాల్సిన అంశాలు ఇవి:

– పత్రికలకు, రేడియోకు రాయడంలో తేడాలు తెలుసుకోవాలి.

– చదువురాని వారికి కూడా రేడియో ఉపయోగపడుతుంది అనేది గుర్తించుకోవాలి.

– రేడియోలో వాడే భాష ఎలా ఉండాలి – సరళమైన భాష వ్యవహారికంలో ఉండాలి.

– శైలి విషయంలో పాటించవలసిన మెళకువలు తెలుసుకోవాలి.

– శ్రోతను దృష్టిలో పెట్టుకొని రాయడం తెలియాలి.

– పాండిత్య ప్రకర్షకు అవకాశాన్నివ్వకపోవటం అవసరం.

– స్పష్టత, సంక్షిప్తత గుర్తుపెట్టుకోవడం అవసరం.

– ఆత్మీయంగా చెప్పగలగడం అత్యంత ఆవశ్యకం.

రేడియోకి రాసే రచయిత కొన్ని మెళకువలు పాటించాలి. రేడియో భాష వ్యావహారికంలో ఉండాలి. అలాకాకపోతే పదగాంభీర్యం మాత్రమే మిగిలిపోతుంది. మాట్లాడే తీరులో రాయడం అలవాటు చేసుకోవాలి. జటిల పదబంధాలు, సుదీర్ఘ సమాసాలు, 'బడు' ధాతువులతో కూడిన ప్రయోగాలు వదిలి పెట్టాలి. ఆత్మీయంగా ఉండటానికి ప్రయత్నించాలి. ఉత్తమ పురుషలో రాస్తే మంచిది. రేడియోలో మాట్లాడేటప్పుడు నేను, నాకు అని స్వంత అనుభవాలు చెప్పినట్లుగా వుంటే మంచిది. అధిక సమాచార భారంతో అసలు విషయం వెనక్కుపోకూడదు. శ్రోత కళ్ళ ఎదుట మాట్లాడే వ్యక్తి కనిపించడు. మాట్లాడిన విషయం మళ్ళీ వినాలంటే అతడికి అవకాశం లేదు. అందువల్ల శ్రోతకు మానసిక శ్రమ కల్గిన పక్షంలో అతడు వినడానికి ఉత్సాహం చూపడు. రాయడంలో గణాంక వివరాలు చొప్పించకూడదు. చెప్పవలసి వస్తే దగ్గరి సంఖ్యలో చెపితే సరిపోతుంది. ఉదాహరణ: 14, 78, 324 అంటే సుమారు 14 లక్షలంటే చాలు.

సగటున నిముషానికి నూరు, నూట ఇరవై పదాలను రేడియోలో ఉపయోగించవచ్చు. దానికనుగుణంగా రాసే విషయాన్ని మలచుకోవాలి. కాగితానికి ఒక వైపే రాయాలి. ఒక పేజీ నుంచి మరో పేజీకి విషయం కొనసాగించకూడదు. ఏ పేజీ విషయం ఆ పేజీతో ముగిస్తే మంచిది. కుదరకపోతే వాక్యం ముగింపో, పేరా ముగింపో కుదిరితే మంచిది. రాసే ప్రతిలో వీలున్నంతవరకు ఎక్కడ ఒత్తి పలకాలో, ఎక్కడ విరామం ఇవ్వాలో గుర్తు రాసుకోవాలి. రాయడానికి ఉపక్రమించే ముందు నాలుగు ప్రధాన విషయాలు గుర్తుంచుకోవాలి. అవి – 1) విషయం, 2) రూపభేదం, 3) నిర్మాణం, 4) శైలి.

విషయాన్ని రేడియో కేంద్రం వారు ఎంపిక చేస్తారు. ఫలానా విషయంపై ప్రసంగమో, నాటకమో, రూపకమే

కావాలని చెబుతారు. ఆ విషయం జీవితానుభవంతో కూడిందైతే ఎంతో బాగా రాయవచ్చు. అసలు తెలియని అంశం రాయడమంటే కష్టమే, అందుకే రచయిత నిరంతరం తనచుట్టూ ఏం జరుగుతుందో తెలుసుకుంటూ ఉండాలి. తాను చూసిన, విన్న అంశాలను రాసేటప్పుడు తన అనుభవాలు ఎంతో ఉపయోగపడతాయి.

రూపభేదాల్ని ఎంపిక చేసుకోవడం అంశంపై ఆధారపడి ఉంటుంది. ఇచ్చిన విషయం ప్రసంగమైతే బాగుంటుందో, నాటకమైతే బాగుంటుందో, రూపకమైతే బాగుంటుందో ఆలోచించి నిర్ణయించుకోవాలి. దీనికోసం ముందు తన దగ్గరున్న సమాచారాన్నంతా ఏరికూర్చుకోవాలి. విషయాన్ని చెప్పేటప్పుడు సహేతుకంగా తనకున్న లోకజ్ఞతను ఉపయోగించి చెప్పగలగాలి. దానికోసం విషయ పరిజ్ఞానముండాలి. అది పుస్తక పఠనంతోనే సాధ్యం. సుదీర్ఘ వర్ణనలు, అనవసర విషయాల జోలికి పోకూడదు. రాయిని శిల్పంగా మార్చడానికి ఎంత నైపుణ్యం కావాలో ముడి సరుకు నుంచి రేడియోకి రాయడం కూడా అంత కష్టమే. అది అనుభవంతో సలుభమౌతుంది. వాక్య నిర్మాణం, విషయ వివరణ ప్రధానమని మర్చిపోకూడదు. అప్పుడే ఎంచుకున్న రూపభేదాన్ని అనుసరించి దానికి తగిన విధంగా నిర్మాణం జరుగుతుంది. సులభంగా చెప్పడం, అర్థమయ్యేవిధంగా చెప్పడమే నిర్మాణంలో ప్రధానం.

ఇంక వినే శ్రోతను రేడియోకి రచయితశైలి కట్టిపడవేస్తుంది. ఇక్కడ ఎవరి శైలి వారిదే అని గుర్తుంచుకోవాలి. పదాలను ఏరి కూర్చి భావ వ్యక్తీకరణ చేయడమే శైలి. ఒకే విషయంపై ఇద్దరు రాసిన ప్రతులు దేనికదే భిన్నంగా ఉంటాయి. ఒక రచయిత తనకున్న విషయ పరిజ్ఞానాన్ని, పాండిత్యాన్ని, పద కౌశలాన్ని ఒక్కోరకంగా వ్యక్తపరుస్తాడు. ఒక వాక్యాన్ని మరొక వాక్యంతో కలపడం కూడా నైపుణ్యంగా చేస్తాడు. కొందరు పదాడంబరం చూపిస్తారు. మరికొందరు సులభమైన పదాలతో రాస్తారు. అలా చెప్పగలగటం అంటే అల్పాక్షరాల్తో అనల్పార్థ రచన చేయటం అనుభవంతో, అభ్యాసంతో సాధ్యమవుతుంది. రేడియోకి రాసేటప్పుడు "సామాన్యుడే, మాకు మాన్యుడు" అనే ఆకాశవాణి నినాదం గుర్తుంచుకోవాలి. అందుకని పదాడంబరాలకి పోకుండా కావ్యధోరణిని విడిచి సూటిగా, సులభంగా అర్థమయ్యే విధంగా రాయాలి.

రాయడానికి ముందు ఎక్కువగా చదవాలి. విశేషానుభవం కూడా రచనలో ఉపకరిస్తుంది. ఎలా ప్రారంభించాలో ఎక్కువ ఆలోచించాలి. మొదలు బాగుంటేనే శ్రోత కార్యక్రమాల్ని ఆసాంతం వింటాడు. అందుకే ప్రారంభం ఆసక్తికరంగా ఉండాలి. అలాగే ముగింపు కూడా ఆకర్షణీయంగా, కృత్రిమంగా గాక సహజత్వం ఉట్టిపడే విధంగా రచన సాగాలి. దానికి జీవితానుభవాలను అవసరమైన దగ్గర జోడించాలి. ఆత్మీయత రేడియో కార్యక్రమానికి ప్రాణమని మర్చిపోకూడదు. స్వవిషయం చెప్పినట్లుగా చెబితే శ్రోతకి ఆసక్తి కలుగుతుంది. వక్త మాట్లాడేది, చెప్పేది శ్రోతతోనే, శ్రోతకోసమే అన్నట్లుగా రాయాలి. ఎదురుగా వుండి మాట్లాడుతున్నట్లే శ్రోత హృదయానికి హత్తుకునేటట్లుగా విషయాన్ని చెప్పగలగాలి. ప్రతి శ్రోతకి కార్యక్రమం తన ఒక్కడి కోసమే అనేంత ఆత్మీయంగా రాయాలి.

రేడియోకి రాసేటప్పుడు గుర్తుంచుకోవలసిన ప్రధానమైన అంశం మనం రాస్తున్నది పత్రికలకు కాదని. పత్రికలలో అయితే అర్థంకాని విషయం పాఠకుడు వెనక్కి వెళ్ళి మళ్ళీ చదువుకోగలడు. కానీ రేడియోలో అది సాధ్యంకాదు. అందుకని వినగానే అర్థమయ్యేరీతిలో విషయం సూటిగా, స్పష్టంగా చెప్పాలి. ఏం చెప్పాలనుకున్నామో దానిని స్పష్టంగా రాసుకోవాలి. అదీకాక శ్రోత ఎంతవరకు అర్థం చేసుకోగలడు, ఎంత వరకు గుర్తుంచుకోగలడు అనేది దృష్టిలో ఉంచుకోవాలి. కార్యక్రమమంతా విన్న శ్రోత తాను విన్నదానిలో కొన్ని అంశాలైనా చెప్పగలిగితే రచయిత కష్టం ఫలించినట్లే. విషయాన్ని తాదాత్మ్యం చెంది రాసినప్పుడే అది సాధ్యం. శ్రోత తనకు తెలియని విషయాన్ని తెలుసుకోవాలనే ఉత్సుకత కలిగి ఉంటాడు. విషయంపై

సాధికారంగా మట్లాడగలిగినప్పుడు శ్రోతకు నమ్మకం కలుగుతుంది. ఆ నమ్మకం కలిగే విధంగా రచయిత విషయాన్ని రాయాలి. శ్రోతని ఊహించుకోవాలి. ఒక్కోసారి శ్రోతస్థానంలో తానుండి ఆలోచించాలి.

రాయడంలో పారదర్శకత పాటించాలి. ముఖ్యంగా శాస్త్ర సంబంధమైన విషయాలు చెప్పేటప్పుడు ఇది మరీ అవసరం. రచయితకి శాస్త్రీయమైన అవగాహన ఉండాలి. దాన్ని విశ్లేషించి శ్రోతలకు అర్థమయ్యే విధంగా సరళమైన భాషలో చెప్పగలగాలి. అలాకాకుండా శాస్త్రజ్ఞుల కోసమే ఆ కార్యక్రమం అనేవిధంగా రాయకూడదు. రేడియో అందరిదీ అని గుర్తుంచుకోవాలి. అంతేకాకుండా రాసేటప్పుడు ప్రత్యేకంగా ఆ కార్యక్రమం ఎవరికోసం రాస్తున్నామో గుర్తుంచుకోవాలి. అంటే కార్మికుల కోసమా, రైతుల కోసమా, మహిళల కోసమా, యువత కోసమా, బాలల కోసమా – అనేది తెలియాలి. వారి స్థాయి తెలియాలి. ఎలాంటి భాషలో రాయాలో, ఎలా రాస్తే వారికి ఆసక్తికరంగాను, ప్రయోజనకరంగానూ ఉంటుందో తెలియాలి. ఈ సందర్భంలో భాష, భావ వ్యక్తీకరణ ప్రధానమైనది. సూటిగా, స్పష్టంగా సులభమైన భాషలో చెప్పాలి. అందరికీ అర్థమయ్యే విధంగా కార్యక్రమం రాయాలి.

## 10.4. కార్యక్రమ రూప భేదాలు:

రేడియో కార్యక్రమాలు నిర్మించేటప్పుడు వివిధ రూపభేదాలు ఎంచుకొంటారు. విషయాన్ని బట్టి ఈ నిర్మాణం ఎంపిక ఉంటుంది. ప్రధానంగా కార్యక్రమ రూప భేదాలు రెండు రకాలు. అవి:

1) ప్రవచన విభాగం

2) సృజనాత్మక విభాగం.

ప్రవచన విభాగంలో ప్రసంగం, పరిచయం, గోష్టి, చర్చ, సంభాషణ, ముచ్చట్లు–కబుర్లు వంటివి ఉంటాయి. సృజనాత్మక విభాగంలో కథ, కవిత, జింగిల్, టిట్‌బిట్, నాటిక, నాటకం, రూపకం ఉంటాయి. ఈ రూపకాలు విషయాత్మక రూపకం, వ్యక్తి ప్రధాన రూపకం, డాక్యుమెంటరీ రూపకం, సంగీతాత్మక రూపకం, వార్తా రూపకమని ఉంటాయి. ఈ రూప భేదాల ననుసరించి రాసేటప్పుడు కొన్ని మెళకువలు రచయిత కలిగుండాలి.

### 10.4.1. ప్రసంగం:

రేడియోలో ప్రసంగం అంటే అంత సులభమేమీ కాదు. పది, పదిహేను నిముషాల వ్యవధిలో చెప్పదలచుకొన్న విషయాన్ని చెప్పడం కొంచెం కష్టమైన పనే. ప్రసంగాలు అనేక రకాలున్నాయి. అవి సాహిత్య ప్రసంగాలు, విజ్ఞాన శాస్త్ర ప్రసంగాలు, ప్రచార ప్రసంగాలు మొదలైనవి. ప్రసంగాలు రాసే ముందు ప్రధానంగా విషయాన్ని సులభంగా ఎలా చెప్పడమో పరిశీలించాలి. విషయసేకరణ చేసిన తర్వాత ఆ విషయాన్ని సూటిగా చెప్పగలగాలి. గణాంక వివరాలు ఎక్కువ చెప్పనవసరం లేదు. గజిబిజిగా కాకుండా ఒక్కో విషయాన్ని ఒక్కో పేరాలో రాయాలి. ప్రసంగం ఎత్తుగడ బాగుంటే శ్రోతలు వినడానికి ఆసక్తి కనబరుస్తారు. స్వీయానుభవాన్ని జోడించి  చెప్పగలిగితే మరీ బాగుంటుంది. మాట్లాడే భాషను ఉపయోగించాలి.

**అ) సాహిత్య ప్రసంగం:**

సాహిత్య ప్రసంగాలలో గ్రాంథికమైన ప్రాబంధిక శైలి తప్పనిసరిగా రాయాలి అనుకోనవసరం లేదు. సాహిత్య ప్రసంగాలు పండితులకే కాదు, సామాన్యులకు కూడా ఆనందాన్ని అందించే విధంగా అర్థమయ్యే విధంగా రాయాలి. సాహిత్య

ప్రక్రియలలో దేనినైనా బాగా చదివి అందులోని ఇతివృత్తాన్ని, పాత్రచిత్రణను, సన్నివేశాకల్పనలను, సంభాషణా చాతుర్యాన్ని, రచనా శైలిని, సామాజిక ప్రయోజనాలను అన్నిటినీ చక్కగా అవగతం చేసుకోవాలి. అయితే తాను తెలుసుకున్న మొత్తం సారాంశాన్ని పది, పదిహేను నిముషాలలో శ్రోతకు చెప్పేయాలి అని అనుకోకూడదు. ఉదాహరణకు పెద్దన మనుచరిత్రలోని కావ్యగుణాలను చెప్పదల్చుకుంటే అందులోని పద్యాలను వర్ణించడమే కాక ప్రబంధాలలో మను చరిత్ర స్థానాన్ని, తదితర ప్రబంధ లక్షణాలను సులభశైలిలో వివరించాలి. ఉదాహరణకు ఒకటి రెండు పద్యాలు చెప్పాలి. సాహిత్య ప్రసంగం విన్న తర్వాత సాహిత్యం పట్ల శ్రోతకు ఇష్టం కలిగే విధంగా రాస్తే బాగుంటుంది.

**ఆ) విజ్ఞానశాస్త్ర ప్రసంగాలు:**

విజ్ఞానశాస్త్ర ప్రసంగాలు రాసేటప్పుడు శాస్త్రజ్ఞులకు కూడా అంతుపట్టని విషయాలను చాలా ఉదాత్త, గంభీరశైలిలో చెప్పి శ్రోతల్ని బెంబేలెత్తించకూడదు. పుస్తకాలలోని పేరాలు, ఉదాహరణలు, కొటేషన్లు చొప్పించినందువల్ల ఉపయోగం లేదు. సామాన్యుడికి అర్థమయ్యే విధంగా రాయాలి. అవసరమైన దగ్గర శాస్త్ర సాంతిక పదాలను ఉపయోగించి వాటి అర్థాలను వివరించాలి. విషయ ప్రధానమైన ప్రసంగం కాబట్టి విషయానికి తోడు చెప్పే శైలిలో మెళకువలు తెలిస్తే ప్రసంగం వినసొంపుగా ఉంటుంది. అలా రాయగలగటం అభ్యాసంతో సాధ్యమవుతుంది.

**ఇ) ప్రచార ప్రసంగాలు:**

ప్రచార ప్రసంగాలు అంటే అభివృద్ధి కార్యక్రమాలను గురించి ఎక్కువ భాగం అధికారులు చేసే ప్రసంగాలు. ఎక్కువగా ప్రభుత్వం ప్రజల కోసం అమలుపరుస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు, వాటి అమలు, వాటి వలన ప్రజలకు కలిగే ప్రయోజనాలు అన్నీ తెలిపే విధంగా ఈ ప్రసంగాలు ఉంటాయి. ఇందులో గణాంక వివరాలు కలిపి ఏదో నివేదిక చదివినట్లుగా చదివితే ఆసక్తికరంగా ఉండదు. ఆ పథకాల వలన లబ్ధిపొందిన వారి జీవితాలను గురించి ఉదహరిస్తే కొంత బాగుంటుంది. ఈ ప్రసంగాలను ఆ శాఖలకు సంబంధించిన అధికారులే రాసే అవకాశం ఎక్కువ. రాసే సమయంలో కొంత సందేశాత్మకంగా రాస్తే బాగుంటుంది.

**<u>ప్రసంగకర్తలు పాటించవలసిన మెళకువలు:</u>**

- పుస్తకాలలోంచి పేరాలు పేరాలు ఎత్తి రాయకూడదు.
- గ్రాంథిక భాషలో రాయకూడదు.
- సుదీర్ఘమైన వాక్యాలను రాయకూడదు.
- పదాడంబరత ఎంతమాత్రం పనికిరాదు.
- ఎక్కువ విషయాలను చొప్పించాలనే తాపత్రయం పనికిరాదు.
- అనవసరమైన 'కొటేషన్లు' పుస్తకాల్లోంచి తీసుకొని రాస్తే బాగుండదు.
- అసహజమైన శైలి పనికిరాదు.
- లెక్కలు, గణాంక వివరాలు ఎంతవరకు అవసరమో అంతే చాలు.
- సూచికలు, పట్టికలు, చిత్రపటాలు రేడియోలో చూపించలేము కనుక అవి రాయనవసరం లేదు.

– సిద్ధాంత వ్యాసమో, సెమినార్ పత్రమో రాసినట్లు రాయకూడదు.

– చెప్పే విషయం డొంకతిరుగుడుగా చెప్పకూడదు.

– ఒక విషయాన్ని ఒకేసారి చెప్పాలి, మరీ అవసరమైతే మరొకసారి చెప్పవచ్చు.

– స్వంత అనుభవాన్ని జోడించి కథలా చెపితే బాగుంటుంది.

– శ్రోతకు సన్నిహితంగా మాట్లాడినట్లుగా రాయాలి.

– సామాన్యుడి భాషతో రాయాలి.

– రాసిన తర్వాత ఒకసారి ఆసక్తి ఉన్నవారికి ఎవరికైనా చూపించి వారి అభిప్రాయాలు తెలుసుకొని అవసరమైతే సవరణలు చేసుకోవాలి.

**10.4.2. పరిచయాలు:**

రేడియోలో పరిచయ కార్యక్రమం అంటే ఇంటర్వ్యూ చాలా ప్రాచుర్యం పొందింది. ఇది శ్రోతను బాగా ఆకట్టుకుంటుంది. పరిచయం చేసే వ్యక్తిని పరిచయకర్త అంటారు. ఈ పరిచయాలు అనేక రకాలు. అవి:

అ) వ్యక్తి ప్రధాన పరిచయం, ఆ) యథాతథ పరిచయం,

ఇ) విషయాత్మక పరిచయం, ఈ) వార్తా పరిచయం,

ఉ) సామాన్యుడి పరిచయం మొదలైనవి.

**అ) వ్యక్తి ప్రధాన పరిచయం:**

పరిచయాల ద్వారా ఆ వ్యక్తిని శ్రోతలు నేరుగా వినగలుగుతారు, వారి గురించి తెలుసుకోగలుగుతారు. అందువలన శ్రోతలకు పరిచయ కార్యక్రమాలు ఆసక్తికరంగా ఉంటాయి. వ్యక్తి ప్రధాన పరిచయం ద్వారా ఆ వ్యక్తిలోని గుణగణాలను శ్రోత తెలుసుకోగలుగుతాడు. ఈ పరిచయం ద్వారా సుప్రసిద్ధులైన వ్యక్తులు శ్రోతలకు పరిచయం చేయబడతారు. సుప్రసిద్ధ పండితుడు, శాస్త్రజ్ఞుడు, కళాకారుడు, క్రీడాకారుడు, వ్యాపారవేత్త, సాంఘిక సంస్కర్త, సంఘసేవకుడు – ఇలా ఆయా రంగాలలో నిష్ణాతులై, ప్రసిద్ధులైన వ్యక్తులను పరిచయం చేస్తారు. ఈ పరిచయ కార్యక్రమానికి ముందే పరిచయకర్త పరిచయం చేయబోతున్న వ్యక్తి గురించి సమగ్రంగా తెలుసుకోవాలి. ఆయనను అడగటం కోసం ప్రశ్నలు తయారుచేసుకోవాలి. అవసరమైతే అప్పటికప్పుడే ఆ వ్యక్తి చెప్పే సమాధానాలను అనుసంధానించే విధంగా తర్వాతి ప్రశ్నలను రూపొందించుకోగలిగి ఉండాలి. కొందరు వ్యక్తులు అడిగినదానికి చాలా ఎక్కువగా సమాధానం చెబితే మరికొందరు సమాధానమే చెప్పకుండా ఊఁ, ఆఁ అనేవారు ఉంటారు. ఇలాంటి ఇద్దరితోనూ ఇబ్బందే. పరిచయకర్త సమయస్ఫూర్తితో వ్యవహరించి విషయం వారి నుండి రాబట్టగలగాలి. ఈ పరిచయ కార్యక్రమాలు సాధారణంగా 15 నిముషాలు లేదా 20 నిముషాల నిడివి కలిగి ఉంటాయి.

**ఆ) యథాతథ పరిచయం:**

ఇది అప్పటికప్పుడే జరిపే పరిచయ కార్యక్రమం. సందర్భాన్ని బట్టి కొద్దిపాటి వ్యవధిలో సంఘటన జరిగిన దగ్గరే ఈ పరిచయం చేస్తారు. ఏదైనా సన్మానం జరిగిన వ్యక్తిని, పురస్కారం వచ్చిన వారిని, ఆటల పోటీలలో విజయం సాధించిన వారిని అప్పటికప్పుడు వారి భావాలు అడగటం శ్రోతలకు పరిచయం చేయడం జరుగుతుంది. దీనికి ముందుగా సిద్ధపడనవసరం

లేదు. అప్పటికప్పుడే తోచిన ప్రశ్నలు అడిగితే ఆ వ్యక్తులు సమాధానాలు చెబుతారు. వీటిలో కూపీ తీసే రకం పరిచయా-లుంటాయి. వీటినే Investigative interviews అంటారు. ఇవి నిజ నిర్ధారణకు సహకరిస్తాయి డాక్యుమెంటరీ రూపకాలలో వాడుకొనే పరిచయాలకు ఇవి ఉపయోగపడతాయి.

**ఇ) విషయాత్మక పరిచయం:**

ఫలానా విషయం మీద ఇప్పుడు సాధికారికంగా మాట్లాడగలిగిన వ్యక్తితో పరిచయం వింటారు అని ప్రకటిస్తారు. ఏదైనా రంగంలో ప్రముఖులైన వ్యక్తులు ఆ రంగానికి సంబంధించిన అంశాలను వివరిస్తారు. అయితే ఆయన దగ్గర సమాచారాన్ని రాబట్టగలిగిన వ్యక్తిత్వం పరిచయకర్తకు ఉండాలి. పరిచయకర్త కూడా సమాన స్థానంకల వ్యక్తి అయితే మంచిది. ఉదాహరణకు నగర అభివృద్ధిని గురించి నగర కమీషనర్‌తో పరిచయం వంటివి ఈ కోవకు చెందుతాయి.

**ఈ) వార్తా పరిచయం:**

అప్పటికప్పుడు వార్తా ప్రాధాన్యాన్ని అనుసరించి చేసే పరిచయాన్ని వార్తా పరిచయం అంటారు. విమాన ప్రమాదమో, రైలు ప్రమాదమో జరిగినపుడు క్షతగాత్రులతో పరిచయాలు ఈ కోవలోకి వస్తాయి. అలాగే ఎన్నికల సమయంలో వ్యక్తులను, ఓటు వేసిన ఓటర్లను ప్రశ్నలు వేస్తారు. మీ అభిప్రాయం ఏంటి అని అప్పటికప్పుడే రేడియో విలేకర్లు ప్రశ్నలు తయారు చేసి అడుగుతారు. ఒకటి రెండు నిముషాలలో వారి దగ్గర నుండి సమాచారాన్ని రాబడతారు. దీనిని Emotional Interviews అని కూడా అంటారు. వ్యక్తి మానసిక స్థితిని భావావేశాన్ని ఇందులో తెలుసుకోవచ్చు.

**ఉ) సామాన్యుడితో పరిచయం:**

ఇది వీధిలో అతి సామాన్యుడితో పరిచయం. ఇది ప్రజాభిప్రాయ సేకరణ సందర్భంలో చేస్తారు. అతడిని ముందుగా కలుసుకోవటం, మాట్లాడటం ఉండదు. అప్పటికి అప్పుడు అతడు చెప్పేస్తాడు.

**పరిచయ కర్త:**

పరిచయ కర్త ముందుగా తాను చెప్పబోయే ప్రస్తావనను చక్కటి భాషలో రాసుకోవాలి. రాసుకున్న మాటలు అడగవచ్చు. ప్రస్తావనలో పరిచయం చేయబోతున్న వ్యక్తి గొప్పదనాన్ని, వ్యక్తిత్వాన్ని, అనుభవాన్ని ముందుగా తెలుసుకొని చెప్పాలి. కొన్ని ప్రశ్నలు తయారుచేసుకొని తయారుగా ఉండాలి. అన్ని ప్రశ్నలు అడగాలని లేదు. అవసరమైతే అప్పటికప్పుడే మరికొన్ని ప్రశ్నలు సందర్భోచితంగా అడగగలిగి ఉండాలి. సమాధానం ఎక్కువగా చెప్పే వ్యక్తులైతే ప్రశ్నలు తగ్గుతాయి. మరీ క్లుప్తంగా సమాధానాలు చెప్పే వ్యక్తులుంటే ప్రశ్నలు పెంచుకోవలసి వస్తుంది.

పరిచయంతో ఎదుటి వ్యక్తి చెబుతున్న మాటలు శ్రద్ధగా విని దానికి అనుబంధ ప్రశ్నలు వేయాలి. ఒక్కోసారి అనుకొన్న ప్రశ్నలు అవసరం లేకపోవచ్చు. ప్రశ్నలు చదువుకొనే ధ్యాసలో అతడేం చెబుతున్నాడో మరచిపోకూడదు. ఆయనతో ముందుగా ముఖాముఖి ముచ్చటించడం వలన ఇద్దరిలో బెరుకుపోతుంది. పూర్తిగా రిహార్సల్స్ చేయడం మంచి లక్షణం కాదు. ప్రశ్నలకు జవాబులు చెపుతున్నట్లుగా పరిచయముంటే బాగుండదు. అది కృత్రిమంగా అనిపిస్తుంది.

పరిచయం అనేది ఒక క్రమపద్ధతిలో సాగాలి. సరైన ప్రశ్న సరైన వ్యక్తిని సరైన సమయంలో సరైన బాషలో సమయస్ఫూర్తితో అడిగితే పరిచయం రక్తికడుతుంది. ప్రశ్నలు అడిగేటప్పుడు అవసరాన్ని ఒట్టి సమాధానాన్ని సుదీర్ఘంగా ఆశించే ప్రశ్నలను, లోతైన విషయ వివరణను కోరే ప్రశ్నలను, సూచనాత్మక ప్రశ్నలను, సంక్షిప్త ప్రశ్నలను అడగాలి. పరస్పర

విరుద్ధ ప్రశ్నలు అసలు అడగకూడదు. అలాగే సమాధానాన్ని ముందు ఊహించుకొని ఇలా అయివుండవచ్చు అనుకోకూడదు. పరిచయ విషయ పరిధిని నిర్ణయించుకోవాలి. సమాధానాలు వినకుండా పరధ్యానంగా ఉండకూడదు. అలాగే అన్నీ తనకే తెలుసు అనుకోకూడదు. ఎదుటి వ్యక్తిని కించపరిచినట్లు మాట్లాడకూడదు. పరిచయకర్తకు సంయమనం, ఊహాశక్తి, విషయ పరిజ్ఞానం, వినయం, సౌమ్యగుణం ఉంటే మంచిది.

**పరిచయకర్తకు ఉండవలసిన లక్షణాలు:**

1) సంయమనం: ఎదుటి వ్యక్తి రెచ్చగొట్టేలా మాట్లాడినా పరిచయకర్త సహనం, సంయమనం కోల్పోకూడదు.

2) నిదానం: నిదానంగా ఒక స్థాయిలో ప్రశ్నలన్నీ అడగాలి.

3) తెలివితేటలు: పరిచయకర్త తెలివితేటలపై ఆధారపడే పరిచయం విజయవంతం అవుతుంది. అలా అని అతి తెలివి ప్రదర్శించకూడదు. అన్ని విషయాలు తనకే తెలుసుననే విధంగా ఎగతాళిగా ప్రశ్నించకూడదు.

4) అవగాహన, ఊహాశక్తి: సరైన అవగాహన, సరిగా ఊహించగల సామర్థ్యం పరిచయకర్తకు అవసరం.

5) భావనా పటిమ: పరిచయకర్త భావనా పటిమ భావావేశంతో కూడితే పరిచయం రక్తికడుతుంది.

6) వినయం: పరిచయ కర్తకు వినయ విధేయతలుండాలి. అలా అని అతి వినయం ప్రదర్శించకూడదు.

7) సామ్యత: పరిచయం చేస్తున్న వ్యక్తిలో తన భావసామ్యతను పరిచయకర్త చూడాలి.

8) సర్దుబాటు ధోరణి: ప్రశ్నలు అడిగి సమాధానాలు రాబట్టేటప్పుడు సర్దుబాటు దోరణి అవసరం. సమాధానం సరిగా లేకపోయినా ఎదురుదెబ్బ తీయకూడదు.

9) హాస్య ధోరణి: అవసరమైనంతవరకు హాస్యాన్ని జోడించవచ్చు.

10) శ్రమ: పరిచయ కార్యక్రమం ముందు పరిచయకర్త ఎంతో పరిశ్రమ చేయవలసి ఉంటుంది. అలా పరిశ్రమతో కూడిన

పరిచయ కార్యక్రమం పరిచయకర్తపై గౌరవం పెంచుతుంది.

11) విషయ పరిజ్ఞానం: పరిచయకర్త అడగబోయే అంశానికి సంబంధించి విషయ పరిజ్ఞానం కలిగి ఉండాలి. విషయ పరిజ్ఞానం కలిగిన పరిచయకర్త చేసే పరిచయం ఆద్యంతం రక్తికడుతుంది.

### 10.4.3. చర్చ:

రేడియో చర్చలు ఆసక్తిదాయకంగా ఉంటాయి. ఇది తరగతి గదిలో విద్యార్థులకు జరిగే చర్చలాంటిది కాదు. ఒకరు అనుకూలంగా, మరొకరు వ్యతిరేకంగా చర్చిస్తారు, రేడియోలోని చర్చా కార్యక్రమం సామూహిక చర్చలాగా ఉంటుంది. ఇందులో నలుగురు పాల్గొంటారు. ఒక్కోసారి ముగ్గురే పాల్గొనవచ్చు. వీరిలో ఒకరు చర్చా కార్యక్రమ నిర్వాహకులుగా వ్యవహరిస్తారు. వీరిని మాడరేటర్ అంటారు. అతడు చర్చ ప్రారంభిస్తాడు. ముందుగా తను విషయాన్ని ప్రవేశపెట్టి మిగిలినవారి అభిప్రాయాలను అడుగుతాడు. మిగిలినవారు వరుసగా తమ అభిప్రాయాలు చెబుతారు. మళ్ళీ రెండో విడత మళ్ళీ అందరూ మాట్లాడుతారు. దీనినే మొదటి రౌండ్, రెండవ రౌండ్ అంటారు. చివరలో నిర్వాహకుడు ముక్తాయింపు చెబుతాడు.

చర్చా కార్యక్రమం వాదోపవాదాలతో ఉండదు. చర్చా నిర్వహణ కష్టమైంది. దీనికి ముందుగా రిహార్సల్స్ ఉంటాయి

కానీ రాయటం ఉండదు. రాసింది చూసి చదివితే అది చర్చలాగా ఉండక అపహాస్యం పాలవుతుంది. చర్చలో పాల్గొనేవారు పత్రికారంగంలో పనిచేసేవారు, అనుభవశాలురు అయివుంటారు. విషయ పరిజ్ఞానం కలిగినవారే సమన్వయకర్తగా వ్యవహరిస్తారు. ముగ్గురు నలుగురు కలిసి చర్చా కార్యక్రమంలో పాల్గొనటం వలన శ్రోతలకు వినడానికి ఆసక్తికరంగా ఉంటుంది.

**10.4.4. గోష్ఠి:**

ఏదైనా ఒక అంశంపై ప్రసంగం, చర్చ కుదరకపోతే, విషయం ఎక్కువైతే అప్పుడు గోష్ఠి కార్యక్రమం ఏర్పాటు చేస్తారు. ఆ విషయం భిన్న కోణాలను ఆయా వ్యక్తులు వివరిస్తారు. ఒకే వ్యక్తి 30 నిముషాలు మాట్లాడే బదులు భిన్న వ్యక్తుల చేత వివిధ కోణాలను తెలియజేయడానికి ఈ గోష్ఠి ఉపయోగపడుతుంది. ఉదాహరణకు 'మహిళా సాధికారత' అనే అంశంపై గోష్ఠి ఏర్పాటు చేస్తే సాహిత్యరంగంలో మహిళ, రాజకీయ రంగంలో మహిళ, కళారంగంలో మహిళ, క్రీడారంగంలో మహిళ, ఉద్యోగరంగంలో మహిళ - ఇలా ఒక్కొక్కరు ఒక్కొక్క అంశాన్ని గురించి మాట్లాడతారు. కార్యక్రమ నిర్వాహకులు ఆయా రంగాలలో ప్రసిద్ధులను ఆ విషయాలను మాట్లాడేటందుకు ఆహ్వానిస్తారు. వాళ్ళకు ఇతరులు మాట్లాడే విషయాలను కూడా తెలియజేస్తే ఆ విషయాలు ఇతరులు ప్రస్తావించరు. పునరుక్తి లేకుండా ఉంటుంది.

రకరకాల స్వరాలు తమ ప్రతిభను జోడించి మాట్లాడతాయి కాబట్టి ఈ కార్యక్రమం సాధికారికంగా ఉంటుంది. ఆసక్తిదాయకంగా ఉంటుంది. దీనికి ముందే రాసుకోవచ్చు. ప్రసంగానికి దీనికీ తేడా ఇది ఒక సమిష్టి కార్యక్రమం. ప్రసంగం వ్యష్టి కార్యక్రమం. ఇందులో సమన్వయకర్త మధ్యమధ్యలో అనుసంధానం చేసే మాటలు ఉపయోగించి కార్యక్రమం రక్తి కట్టిస్తారు. ప్రసంగకర్తల పరిచయం కూడా ఇందులో ఉంటుంది. కాలవ్యవధి 20 నుండి 30 నిముసాలు. ముగ్గురు లేదా నలుగురు ఈ కార్యక్రమంలో పాల్గొనవచ్చు. అందులో ఒకరుగాని లేదా ఇద్దరుగాని గోష్ఠి నిర్వహిస్తారు.

గోష్ఠికి చర్చకి తేడా ఉంది. చర్చలో నలుగురు ఒకసారి కలిసి కూర్చొని మాట్లాడతారు. గోష్ఠి విడివిడిగా ఎవరి అభిప్రాయాలు వారు రికార్డింగు చేయవచ్చు. గొప్ప గొప్ప వ్యక్తుల్ని అందరినీ ఒకే సమయంలో రేడియో స్టూడియోలో కలపటం కష్టమైనపుడు ఈ పద్ధతిలో విడివిడిగా మాట్లాడిస్తారు. చర్చలో ఒకరు మాట్లాడిన విషయాన్ని మరొకరు ఖండించడమో, సమర్థించడమో ఉంటుంది. గోష్ఠిలో ఎవరి అభిప్రాయం వారిది.

**10.4.5. సంభాషణ:**

ఏదైనా ఒక అంశాన్ని గురించి ఇష్టాగోష్టిగా ఇద్దరు లేదా ముగ్గురు వ్యక్తులు మాట్లాడుకోవడం సంభాషణ. ఇది మామూలుగా రేడియో కేంద్రంలో పనిచేసేవారు నిర్వహిస్తారు. ఉదాహరణకు కార్మికుల కార్యక్రమంలో శ్రోతలకు ఏదైనా ఒక విషయాన్ని గురించి చెప్పాలనుకుంటే ఇద్దరు వ్యక్తులు ఆ అంశానికి సంబంధించిన విషయాలను యథాలాపంగా మాట్లాడుకొంటారు. సామాన్యుడికి అర్థమయ్యేవిధంగా కార్యక్రమ రూపకల్పన ఉంటుంది. కాబట్టి ఈ కార్యక్రమం ఆసక్తి -దాయకంగా ఇందులో ఏ విషయం గురించి అయినా మాట్లాడుకోవచ్చు. శ్రోతలకు ఏదైనా సమాచారం అందించడానికి ఇది తోడ్పడుతుంది.

**10.4.6. ముచ్చట్లు - కబుర్లు:**

సంభాషణకు ముచ్చట్లకు పెద్ద తేడాలేదు. ముచ్చట్లు వీధి అరుగు మీద పెద్దవారో, ఇంట్లో భార్యాభర్తల్లో మాట్లాడుకున్నట్లు ఉంటాయి. పొలం కబుర్లు అని ఉదయం ప్రసారమయ్యే కార్యక్రమంలో వ్యవసాయదారులకు కబుర్లు చెబుతారు. ఎటువంటి

పంటలకు ఎలాంటి ఎరువులు వెయ్యాలో రైతులకు తెలియజేస్తారు. ఈ కార్యక్రమంతో శ్రోతలకు సన్నిహితమైన భాష ఉపయోగిస్తారు. సామాన్యులైన రైతులకు అర్థం కావటమే లక్ష్యం. అర్థమై వాటిని శ్రోతలు వినియోగించుకుంటారు. వీటికి రాతప్రతి ఉండదు. కొన్ని విషయాలు ఆధారం చేసుకొని ఆకాశవాణి ఉద్యోగులు కార్యక్రమంలో పాల్గొంటారు.

## 10.5. రాదగిన ప్రశ్నలు:

1) రేడియోలో ప్రవచన విభాగానికి చెందిన కార్యక్రమాలకు రాయడంలో మెళకువలను తెలియజేయండి?

2) శ్రవ్య మాధ్యమం విశిష్ట లక్షణాలను, రేడియో రచనా విధానం గురించి వివరించండి?

3) ప్రసంగం, పరిచయం కార్యక్రమాలను వాటి రచనా విధానాన్ని గురించి విశదీకరించండి?

4) చర్చ, గోష్ఠి, సంభాషణ, కబుర్లు గురించి రాయండి?

## 10.6. ఆధార గ్రంథాలు:

1) ఎలక్ట్రానిక్ మాధ్యమాలు - రచనా పద్ధతులు - డా॥ బి.ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం వారి ప్రచురణ.

**- ఆచార్య ఇరపని మాధవి.**

## పాఠం - 11

# రేడియో - సృజనాత్మక రచనలు - రాసే విధానం

**11.0. లక్ష్యం:**

శ్రవణ మాధ్యమమైన రేడియోలో ప్రసారమయ్యే సృజనాత్మక కార్యక్రమాలకు రచనా విధానం వివరించటం.

**విషయ క్రమం:**

**11.1.** కథ

**11.2.** కవిత

**11.3.** నాటిక - నాటకం

**11.4.** జింగిల్

**11.5.** టిట్‌బిట్స్

**11.6.** రూపకం

**11.7.** రాదగిన ప్రశ్నలు

**11.8.** ఆధార గ్రంథాలు

రేడియో కార్యక్రమాలలో సృజనాత్మక విభాగంలో కథ, కవిత, జింగిల్, టిట్‌బిట్, నాటిక, నాటకం, రూపకం వంటి రూప భేదాలుంటాయి. ప్రవచన విభాగంలోని కార్యక్రమాల కంటే భిన్నమైనవి సృజనాత్మక విభాగంలోని కార్యక్రమలు. ఇవి రచయిత ఊహాశక్తిపై ఆధారపడి ఉంటాయి. అంతేకాకుండా ఎక్కువమంది శ్రోతలను అలరిస్తాయి.

**11.1. కథ:**

పత్రికలకు కథలు రాయటం కంటే రేడియోకి రాయటంలో కొంత జాగ్రత్త వహించాలి. రేడియోలో మామూలుగా కథ 10 నిముషాలు లేదా 15 నిముషాలలోపు ముగించాలి. ఇక్కడ నిడివే కాదు, భాష కూడా ప్రధానమే. పత్రికలలో చదవటం కంటే రేడియోలో కథ వినడమే ఆనందం. కథలంటే ఇష్టపడనివారు ఎవరూ ఉండరు. చిన్నతనం నుంచి కథలు వింటూనే పెరుగుతాం. చిన్నతనంలో విన్నప్పటి కథలు పెద్దలు ఎలా చెప్పారో అలాగే రేడియోలో చెప్పగలిగితే ఆసక్తిదాయకంగా ఉంటుంది. మిగిలిన రూప ప్రక్రియల్లోలాగానే భాష సజీవంగా ఉండాలి. సూటిగా చెప్పాలి. కథ ఎత్తుగడ, ముగింపు బాగుండాలి. కథాకథనంతో పాటు చదవడం ఒక కళ. రాసేటప్పుడు ఎక్కడెక్కడ విరామం ఇవ్వాలో, ఒత్తి పలకాలో గుర్తు రాసుకోవాలి. చదివేటప్పుడు స్వరంలోనే హావభావాలు పలకాలంటే రచయితలే చదివితే బాగుంటుంది. రచయితల స్వరాలు బాగలేనప్పుడు రేడియో కళాకారులు చదువుతారు. అనుభవజ్ఞులు చదివినప్పుడు రచయిత రచనను అవగాహన చేసుకొని శ్రావ్యంగా చదువుతారు. కాబట్టి రచయిత లక్ష్యం నెరవేరుతుంది. కథలు శ్రోత మీద చెరగని ముద్రవేస్తాయి. అప్పుడే ఆ ప్రసారానికి విలువ.

**11.2. కవిత:**

పత్రికలలో కవితలు చదివి విని ఆనందించవచ్చు. పత్రికలలో అయితే కవిత అర్థంకాని దగ్గర ఆగి మళ్ళీ మళ్ళీ

చదువుకోవచ్చు. రేడియోలో అది వీలవదు. ఎక్కువగా కవితలు రాసిన కవులే కవితలు చదువుతారు. కొందరు ప్రతి పంక్తిని రెండుసార్లు చదువుతారు. ఒక్కోసారి అలా చదివితే శ్రోతకు విసుగు కలుగుతుంది. సభలో అయితే ప్రత్యక్షంగా ప్రేక్షకులు ఉంటారు కాబట్టి వారి స్పందన తెలుస్తుంది. అది రేడియోలో సాధ్యం కాదు. ఏ వాక్యం శ్రోతలకు నచ్చాయో, ఏవి నచ్చలేదో తెలుసుకోలేము. కవిత రాసేటప్పుడు ఎదురుగా వినేవారున్నారు అని భావిస్తూ రాయాలి. వారితో ముఖాముఖిగా మాట్లాడిన విధంగా రాయాలి. అది పద్యమైనా, గేయమైనా, వచనకవిత అయినా, మరేదైనా శ్రోతను ఆకర్షించాలి. మామూలుగా ఆకాశవాణి ఆహుతుల సమక్షంలో కవి సమ్మేళనాలను, దీపావళి, సంక్రాంతి, ఉగాది, స్వాతంత్ర్య దినోత్సవం, రిపబ్లిక్ దినోత్సవం సందర్భంగా నిర్వహిస్తుంది. అప్పుడు సభలో చదివేలా రాయాలి. స్టూడియోలో రికార్డింగు చేసే కవితలు 6, 7 నిముషాల వ్యవధిలో ఉంటాయి. ఒకే ఖండికగాని, భిన్న ఖండికలు గాని సెలక్టు చేసుకొని చదవవచ్చు. అప్పుడైనా చదవడం కాకుండా గానం చేస్తే కవితాగానం శ్రోతలను అలరిస్తుంది.

## 11.3. నాటిక – నాటకం:

"నాటకాంతం హి సాహిత్యం" అనటం నాటక గొప్పతనాన్నే కాదు, నాటక రచన ఎంత క్లిష్టమైనదో కూడా తెలుపుతుంది. రంగస్థలంపై ప్రేక్షకులు ఎదురుగా ఉన్నప్పుడు వారిని మెప్పించేవిధంగా నాటక ప్రదర్శన చేయటం ఎంతో శ్రమతో కూడుకున్నపని. నటీనటుల అభినయం ద్వారా నాటకాన్ని రక్తికట్టిస్తారు. అటువంటిది ఎదురుగా లేని శ్రోతని ఆనందపరిచే విధంగా నాటకం రూపొందించటం రేడియో రచయితలకు, కళాకారులకు పెద్ద సవాలే. దృశ్య నాటకాలు బాగా ప్రజాదరణ పొందుతూ ప్రదర్శింపబడుతున్న రోజుల్లోనే రేడియో కోసం ధ్వని ప్రధానమైన శ్రవ్య నాటకాలు ప్రత్యేకంగా రాయటం నాటకరంగ చరిత్రలో ఒక నూతనాధ్యాయం సృష్టించింది. ధ్వని ప్రధానంగా సన్నివేశాన్ని, పాత్రలను శ్రోతల కళ్ళముందుంచగలిగే సామర్థ్యం రచయితలకుండాలి. నటులు, ప్రయోక్త, శ్రోతలు ముగ్గురికీ ఉత్కంఠ కలిగే అవకాశాలుంటాయి.

రేడియోలో శ్రోత మనస్సే రంగస్థలమవుతుంది. అది ఎంతో విశాలమైంది. శ్రోత భావుకుడైతే రంగస్థలం ఆకాశమంత ఊహించవచ్చు. అది నటీనటుల నైపుణ్యంపై ఆధారపడి వుంటుంది. నటీనటులు తమ సంభాషణల ద్వారానే తమ రూపాలను, అభినయాన్ని శ్రోత మనః ఫలకంపై చిత్రించగలగాలి. అన్ని భావాలు కంఠస్వరంలోనే పలకాలి. ఏ రసాన్నయినా కంఠస్వరంలోనే పలికించే నేర్పు అనుభవంతో కళాకారులు సాధిస్తారు. దానికితోడు అందమైన కంఠస్వరం ఉండాలి. ఆ స్వర మాధుర్యం శ్రోతని కట్టిపడేస్తుంది. రంగస్థలంపై ప్రదర్శించే నాటకంలో ప్రేక్షకుడికి తన ఊహాశక్తికి పనిచెప్పవలసిన అవసరం అంతగా ఉండదు. కళాకారులు ఎదురుగా కనిపిస్తుంటారు. నాటక రచయిత ఊహాశక్తికి తగినరీతిలో కళాకారులు ఉండవచ్చు, ఉండకపోవచ్చు. వారు ఏది ప్రదర్శిస్తే అదే ప్రేక్షకుడు చూస్తాడు. అదే రేడియో నాటికలలో అయితే రచయిత ఊహనుమించి శ్రోత ఊహించుకుంటాడు. ఎంతో సుందరమైన రూపాలను, దృశ్యాలను శ్రోత తన ఊహాశక్తితో దర్శించగలుగుతాడు. శ్రవ్య కావ్యాలు సాధించే ప్రయోజనం ఇక్కడ సిద్ధిస్తుంది. అయితే అది రేడియో కళాకారుల సామర్థ్యంపై ఆధారపడి ఉంటుంది. కళాకారులు శ్రోతను కట్టిపడేయగలిగినప్పుడే అది సాధ్యం. లేకపోతే రచయిత ఆశించిన ఫలితం నెరవేరదు.

రేడియో నాటిక 15 నిముషాలు, నాటకం 30 నిముషాలు లేదా ఒక గంట నిడివి కలిగి ఉంటాయి. నాటక రచయితకు తోడు ప్రయోక్త కూడా నాటకం రక్తికట్టించడానికి సహకరిస్తాడు. కేవలం ధ్వనులు, శబ్దాలు, మాటల గారడి కాకుండా ఒక సన్నివేశాన్ని చెవి ద్వారా శ్రోతకు కనబడేటట్లు చెయ్యడం అనుకొన్నంత సులభం కాదు. ఆ సన్నివేశంలో

ఉద్వేగాన్ని, ఉత్సాహాన్ని మాటలతో చిత్రించగలగాలి. నటీనటుల ఉచ్చారణ దానికి గాంభీర్యం కలిగిస్తుంది. సహజత్వం, సంయమనం నాటకంలో ప్రధానం.

నాటక రచనలో ఉపయోగించే మాటల ఎంపిక జాగ్రత్తగా చేయాలి. తక్కువ మాటల్లో ఎక్కువ భావం చెప్పగలిగే విధంగా రాయాలి. కొన్ని సందర్భాలలో 'స్వగతంగా" అని వింటుంటాం. తనలో తాను మాట్లాడుకుంటున్నట్లుగా ఉచ్చారణ ద్వారా కళాకారుడు చూపగలగాలి. కంఠ స్వరంలోనే ఆనందం, దుఃఖం, ఆశ్చర్యం, కోపం, సిగ్గు, వెర్రితనం, బేలతనం, వీరత్వం అన్నిటిని పలికించగలగాలి. సంభాషణలలోనే శ్రోత చూడని వాటిని చెప్పాలి. రిహార్సల్సు ద్వారా మెరుగులు దిద్దుకోవాలి. స్వరానికి తోడు శబ్దాలు జోడించబడినప్పుడు సన్నివేశం సహజంగా వస్తుంది. సౌండ్ ఎఫెక్ట్సుకి సంబంధించిన సూచనలు నాటక రచనలోనే సూచించాలి. హోరుగాలి, వర్షం పడుతున్న శబ్దం, రైలు ప్రయాణం, విమానం శబ్దం, పోలీసు వ్యాను, వీధిలో కుక్కల అరుపులు మొదలైన శబ్దాలను ముందుగానే రికార్డు చేసి ఉంచుకొని ఆయా సన్నివేశాలకు అవసరమైన శబ్దాలను సందర్భోచితమైన సంభాషణలు రచయిత రాయాలి. అనవసరమైన సంభాషలు ఉండకూడదు. దృశ్యనాటకాలు అనేకం శ్రవ్య నాటకాలుగా మార్చి ప్రసారం చేయబడ్డాయి. వాటిని గమనిస్తే మనకు వ్యత్యాసం తెలుస్తుంది. వర్ణనలు, భారీ సంభాషణలు వంటివి పరిహరించబడతాయి. దృశ్య నాటకంలో కవి చెప్పే అంశాలను శ్రవ్య నాటకంలో అవసరమనుకున్న వాటిని కళాకారుడి నోటివెంట పలికించగలగాలి. సుదీర్ఘమైన కవి ఆత్మీయతను తెలిపే వ్యాఖ్యానాలు పరిహరించాలి. ప్రధానంగా నటీనటుల కంఠస్వరం బాగున్నప్పుడు వారు నటించిన నాటకాలను శ్రోతలు మర్చిపోలేరు. సుబ్బరాయశర్మ, శారదా శ్రీనివాసన్, నండూరి సుబ్బారావు, మాడుగుల రామకృష్ణ మొదలైనవారు కలకాలం గుర్తుండిపోతారు. నటుడు కొంగర జగ్గయ్య, గుమ్మడి, సావిత్రి, గొల్లపూడి మారుతీరావు, ఉషశ్రీ, ప్రయాగ రామకృష్ణ వంటి వారెందరో ఆకాశవాణిలో మొదట పనిచేసినవారే.

## 11.4. జింగిల్:

ఇది చాలా తక్కువ వ్యవధిగల కార్యక్రమం. రెండు మూడు నిముషాలలో చెప్పదలచుకొన్న విషయాన్ని నాటకీయంగా రెండు మూడు పాత్రలతో చెప్పడం జింగిల్. ఏదో ఒక సందేశాన్ని ఇచ్చే సంభాషణను ఇద్దరు లేదా ముగ్గురు పాత్రల మధ్య జరిపి చివరలో కొసమెరుపుగా ఏదో ఒక వాక్యం అనడంతో జంగిల్ ముగుస్తుంది. ఉదాహరణకు చెట్లు నరకడం పర్యావరణానికి హానికరం అని ఇద్దరి సంభాషణలో చెప్పి చివరకు 'వృక్షోరక్షతి రక్షితః' అనే వాక్యంతో ముగించటం వంటివి, సందేశాత్మకం, వినోదాత్మకం అయిన ఈ ప్రక్రియ రచయిత సామర్థ్యంపై ఆధారపడి ఉంటుంది. అతి తక్కువ మాటలలో ఎక్కువ భావాన్ని చెప్పగలగటం రచయిత రచనా సామర్థ్యానికి పరీక్షే. ఇది ప్రసంగం, చర్చ, సంభాషణ, ముచ్చట్ల కోవలోకి రాదు. దీని ప్రత్యేకత కొసమెరుపు కలిగి ఉండటం. బాగా ప్రయోగిస్తే అది బాంబులా పేలుతుంది.

## 11.5. టిట్ బిట్స్ (సూచనలు):

ఒకటి రెండు వాక్యాల్లో శ్రోతలకు సందేశాన్ని, విషయాన్ని అందించడానికి ఈ టిట్ బిట్స్ (సూచనలు) ఉపయోగపడతాయి. మహానుభావులు చెప్పిన కొటేషన్స్‌ను ఒక్కోసారి ప్రసారం చేస్తుంటారు. ఇవి కార్యక్రమాల మధ్యలో ప్రసారం చేస్తుంటారు. శ్రోతలకు సందేశం ఇవ్వటమే వీటి ఉద్దేశ్యం. దీన్ని రాయడం కష్టం. అలాగే రాసేటప్పుడు జాగ్రత్త అవసరమే. చెప్పదలుచుకున్న దానికి విపరీతార్థం స్ఫురించే విధంగా రాయకూడదు. సూటిగా చెప్పిన ఒక్క వాక్యం శ్రోత గుండెలలోకి దూసుకెళ్ళాలి. అది

అలా గుర్తుండిపోవాలి. మాటల పొందికతోనే అది సాధ్యమవుతుంది. మాటల పొందిక కుదరకపోతే వ్యర్థ పదాలు కూర్పు అయిపోతుంది.

**"అధిక సంతానం వద్దు – ఇద్దరు పాపలే ముద్దు",**

**"ఇల్లాలి చదువు – ఇంటికి వెలుగు"**

**"చెట్లను నాటండి – పర్యావరణాన్ని కాపాడండి"**

**"ధూమపానం – ఆరోగ్యానికి హానికరం"**

**"రక్తదానం – ప్రాణదానం"** మొదలైనవి.

## 11.6. రూపకం:

రూపకం విషయాన్ని అనుసరించి అనేకాలుంటాయి. వాటిలో కొన్ని విషయాత్మక రూపకం, వ్యక్తి ప్రధాన రూపకం, డాక్యుమెంటరీ రూపకం, సంగీతాత్మక రూపకం, వార్తా రూపకం మొదలగునవి. సృజనాత్మకతకు రూపమే రూపకం. ఏదైనా ఊహాత్మకమైన ఇతివృత్తానికి సంగీతం, కవిత్వం, వ్యాఖ్యానం, నాటకీయత, వాస్తవికత జోడించి చెప్పడం రూపక లక్షణం. శ్రోత మనఃఫలకంపై రూపకాలు చెరగని ముద్ర వేస్తాయి.

**రూపక రచన:**

– విషయాన్ని వివరించడానికి, సలహా ఇవ్వడానికి, వినోదానికి రూపకం రాయవచ్చు.

– వాస్తవాంశాల క్రోడీకరణ ఇందులో భాగంగా ఉండాలి.

– మూల వృత్తానికి సరిపోయేలా భాష, శైలి ఉండాలి.

– రూపకానికి ప్రాణం ప్రారంభమే అని మరువకూడదు.

– రూపకానికి జీవం పోసేవి ఉత్కంఠ, ఆశ్చర్యం, కొసమెరుపు అని గుర్తుంచుకోవాలి.

– కేవలం కల్పితానికే గాక వాస్తవానికి ప్రాధాన్యత ఇవ్వాలి.

– పటిష్టమైన రచన ఉండాలి.

– ఇతివృత్తంలో ఐక్యత ఉండాలి.

రూపక రచయితకి వాస్తవాల వెనుక దాగిన రహస్యాలను త్రవ్విపోసి చెప్పగలిగిన శక్తి ఉండాలి. భాష సులభంగా, మాట్లాడుకునే శైలిలో ఉండాలి. రూపకమంటే ఇద్దరు లేదా ముగ్గురు కళాకారులు ఉంటారు. కనుక అది రచన చేసేటప్పుడు గుర్తుంచుకొని వారు చదివేలా రాయాలి. ఒక్కోసారి ఒకే వ్యాఖ్యాత కూడా చదవవచ్చు. కానీ సాధారణంగా ఇద్దరు అదీ ఒక స్త్రీ, ఒక పురుషుడు చదువుతారు. రూపకంలో ప్రధానంగా ఎఫెక్ట్స్ బలాన్ని ఇస్తాయి. నేపథ్య సంగీతం వాతావరణాన్ని సృష్టించే శబ్దాలు బాగా సహకరిస్తాయి. రూపకానికి మధ్యలో కొన్ని పరిచయాలుంటాయి. పరిచయాల ఎంపికపైనే రూపకం మంచిచెడులు ఆధారపడి ఉంటాయి. వ్యాఖ్యానం చేసే వ్యక్తుల ఎన్నిక మీదనే రూపక జయాపజయాలు ఆధారపడి ఉంటాయి. రూపకం వ్యవధి 15 నిముషాల నుంచి 30 నిముషాల వరకు ఉంటుంది. ఒక్కోసారి గంట వ్యవధి వరకు ఉంటుంది. ఎంచుకొన్న

ఇతివృత్తాన్ని బట్టి కాలాన్ని పరిమితం చేసుకోవాలి. విసుగు కలగని విధంగా వాస్తవ రూప చిత్రణ చేయగలగడం ఆవశ్యకం. అది రచయిత రచనా సామర్థ్యం పైనే ఆధారపడి ఉంటుంది. ఉత్తకు రూపక రచయితకు సృజనాత్మకత అవసరం.

దశరూపకాలని సంస్కృత ఆలంకారికులు చెప్పిన రూపకాలకి ఈ రూపకాలకి పోలికలు లేవు. అవి వేరు, ఇవి వేరు.

**11.6.1. విషయాత్మక రూపకం:**

ఈ రూపకంలో ఒక విషయానికి సంబంధించిన ఏ అంశాన్నైనా తెలియజేయవచ్చు. శ్రోతలకు విజ్ఞానం అందజేయడం ఇందులో ప్రధాన ధ్యేయం. సంబంధిత వ్యక్తులతో పరిచయాలు తయారుచేస్తారు. పరిశోధన చేసి దానికి కావలసిన నేపథ్యాన్ని తయారుచేసుకొని వ్యాఖ్యానం చేస్తారు. విషయ ప్రధానం కాబట్టి ఎక్కువ భాగం సమాచారం అందించడానికి ప్రయత్నించాలి. ఈ రూపకంలో కథాత్మకశైలి పనికిరాదు. వినోదం కంటే సమాచారం అందించడం ముఖ్యం. పరిచయాలతో పాటు వ్యక్తిగత అభిప్రాయాలను తెలియజేయాలి.

ఉదాహరణ: "ఆజాదికా అమృత మహోత్సవ్"

ఈ రూపకంలో స్వాతంత్రోద్యమం, అప్పటి పరిస్థితులు, స్వాతంత్రోద్యమ నాయకులు, స్వాతంత్ర్య సాధన, స్వాతంత్ర్యం తర్వాత దేశ అభివృద్ధి వంటి అనేక విషయాలను వివరించవచ్చు. కొందరు ప్రముఖులతో పరిచయలు రికార్డు చేసి జతచేయవచ్చు.

శాస్త్ర సంబంధమైన విషయాలపైన కూడా ఇలాంటి రూపకాలు రాయవచ్చు. వాటిని శాస్త్ర విషయాత్మక రూపకంగా చెప్పవచ్చు. విశేష పరిశోధనలు, శాస్త్రీయ విషయాలు ఇందులో వివరించవచ్చు.

**11.6.2. వ్యక్తి ప్రధాన రూపకాలు:**

సాహిత్య సాంస్కృతిక కళారంగాలలో ప్రసిద్ధులైన వ్యక్తులతో పరిచయాలతో కూర్చిన రూపకమిది. ప్రముఖ వ్యక్తుల గురించి తెలుసుకోవాలని ప్రతి ఒక్కరు ఆశిస్తాను. అది మానవ సహజ గుణం. ఇలాంటి రూపకం రాయడం కష్టం. ఆ వ్యక్తి వ్యక్తిత్వాన్ని ధ్వని మాధ్యమంలో ప్రతిఫలింపజేయాలి. ఆ వ్యక్తి సమాచారాన్ని అతడి స్నేహితులు, ఉపాధ్యాయులు, సన్నిహిత బంధువులు, సహచరులతో పరిచయాలు సమకూర్చి వాటి ఆధారంగా రూపకం రాయవచ్చు. విజ్ఞాన సర్వస్వంలో జీవిత సంగ్రహంలా రూపకం ఉండకూడదు. ఆయన అసలుసిసలైన వ్యక్తిత్వం చిత్రించేలా ఉండాలి. అతడి అభిరుచులు, ఆసక్తులు కూడా ఆ రంగంలో అతడు చేసిన కృషిని అధ్యయనం చేసి అందంగా చెప్పాలి. ప్రతి వ్యక్తి మరొకరి కంటే భిన్నంగా ఉంటాడు. ఆ ప్రత్యేకతని రూపకంలో స్పష్టంగా రాయాలి.

ప్రధాన వ్యక్తులతో పరిచయాలు చేసేటప్పుడు మామూలు పరిచయాలులాగా కాక ప్రశ్నలు కొంచెం ప్రత్యేకంగా ఉండాలి. పరిచయం చేసే వ్యక్తి గురించి వ్యాఖ్యానంలాగా కాక అతడి నుంచే అంటే అతడిని మాట్లాడించటం ద్వారానే కార్యక్రమం రూపొందించాలి. శ్రోతలు ప్రముఖ వ్యక్తి గొంతు వినడానికి ఇష్టపడతారని మర్చిపోకూడదు. వ్యక్తి పరిచయం ద్వారా వ్యక్తిత్వం బహిర్గతం కావాలి. ఫలానా వ్యక్తి సుప్రసిద్ధ సంగీత విద్వాంసుడని వ్యాఖ్యానంలో చెప్పడం కంటే మరో విద్వాంసుడు తమ మాటలతో చెబితే దానికి విలువ ఎక్కువ. అతిశయోక్తులు, పదాడంబరం పనికిరావు. మానవత్వంతో కూడిన రూపకంలా ఉండాలి. విషయాన్నిబట్టి శైలి ఎన్నుకోవాలి. అన్నిటినీ ఒకే రకంగా రాయకూడదు.

**11.6.3. డాక్యుమెంటరీ రూపకం:**

ఇందులో డాక్యుమెంటేషన్ విషయ సేకరణ అధికంగా ఉంటుంది. ఏదైనా ప్రసిద్ధ కర్మాగార సంస్థను గురించి శ్రోతకు పరిచయం చేయడానికి ఇది ఉపయోగపడుతుంది. ఇందులో వాస్తవ విషయాలకు సంబంధించిన శబ్దాలు జత చేరుస్తారు. అక్కడ పనిచేసే అధికారులతో, వ్యక్తులతో పరిచయాలుంటాయి. దీనిని పరిశోధనతో సాధించాలి.

ఉదాహరణకు భారత హెవీ ఎలక్ట్రికల్ లిమిటెడ్ (BHEL) పై రూపకం, BHEL సంస్థ ఎలా ప్రారంభమైంది, అభివృద్ధికి ఎవరు కారకులు? సంస్థల వివిధ విభాగాలు తెలియజేస్తూ ఆయా విభాగాలను చూస్తున్నట్లుగా శ్రోతల కళ్ళకు కట్టినట్లుగా రాయాలి, అవసరమైన శబ్దాలు జోడించి శబ్ద చిత్రం కల్పించడమే ధ్యేయంగా ఉండాలి. సంస్థలో జరుగుతున్న రణగొణధ్వనులు, యంత్రాల శబ్దాలు రికార్డ్ చేసి వ్యాఖ్యానంతో జోడిస్తారు. ఆ సంస్థ మేనేజింగ్ డైరెక్టరు, తదితర సీనియర్ అధికార్లతో పరిచయాలుంటాయి.

ఇలాగే నాగార్జున సాగర్, విశాఖపట్నం స్టీల్ ప్లాంట్, గుంటూరు జూట్‌మిల్లు వంటి సంస్థలపై డాక్యుమెంటరీ రూపకాలు రాయవచ్చు. వ్యవధి 30 నిమిషాలు మించకూడదు. హంపీ శిధిలాలపై, ఎల్లోరా గుహల మీద, పృధ్వి క్షిపణి ప్రయోగంపైన ఇలాగే డాక్యుమెంటరీలు రూపొందించవచ్చు.

### 11.6.4. వార్తా రూపకం:

వార్తలతో కూర్చిన రూపకంలో ప్రధానంగా వార్తాంశాలుంటాయి. వరదలు, తుఫాన్లు, భూకంపాలు వచ్చినప్పుడు అక్కడి పరిస్థితులను, జన జీవనంలో కలిగిన అనుకోని ఆటంకాలు, కష్టాలను తెలియజేయడానికి వార్తా రూపకం ఉపయోగపడుతుంది. వార్తగా ఏ అంశం అయితే ప్రసారం చేయబడిందో దానికి సంబంధించిన అంశాలతో రూపకం రూపొందిస్తే అది వార్తారూపకమవుతుంది. ఎక్కువగా ప్రకృతి వైపరీత్యాలు, మానవులు సృష్టించే విధ్వంసకాండలు మొదలైన వాటిపై ఈ రూపకాలు రూపొందుతాయి. ఈ రూపకంలో వ్యాఖ్యాత కేవలం ఒక అనుసంధానకర్త మాత్రమే. వాస్తవాలను తెలియజేయడమే ఈ రూపక ప్రయోజనం. ఎక్కువ పరిశోధన చేయనవసరం లేదు. వాస్తవ రూప చిత్రణ ఉంటుంది.

ఈ రూపకంలో కూడా బాధితులతో మాట్లాడించటం, ప్రభుత్వం చేపట్టిన చర్యలను ప్రభుత్వ అధికారులతో చెప్పించడం వంటివి జోడించవచ్చు. ఉదాహరణకు భోపాల్ గ్యాస్ దుర్ఘటనపై, తిరుమల బ్రహ్మోత్సవాలపై, సునామిపై, వరదలపై రూపకాలు తయారుచేయవచ్చు.

### 11.6.5. సంగీత రూపకం:

ఇందులో వ్యాఖ్యానం తప్ప మిగతా కార్యక్రమం సంగీత ప్రధానంగా ఉంటుంది. విషయ పరిశోధన చేసిన తర్వాత వ్యాఖ్యానం తయారుచేసుకొని సంగీతజ్ఞులైన గీత రచయితల చేత నాలుగైదు గీతాలు రాయిస్తారు. వాటిని స్వరపరచి సంగీతం కూర్చి పాడిస్తారు. ఆ పాటల మధ్యలో వ్యాఖ్యానం సమకూర్చి రూపకం తయారుచేస్తారు. దీనికి ఎంతో కష్టపడవలసి ఉంటుంది. పాటలు రాయగలిగినవారు లయబద్ధతతో కూడిన గీతాలు రాసి వాటికి వ్యాఖ్యానం రాయవలసి ఉంటుంది. ఉదాహరణకు అప్పట్లో ప్రసారమైన “కొండ నుంచి కడలి దాక” అని గోదావరి నది మీద డా॥ బాలాంత్రపు రజనీకాంతరావు రాసిన రూపకం ఇప్పటికీ గుర్తుకొస్తుంది. ఇలాంటి రూపకాలకి కవి ఊహ ఎంతో అవసరం. కవి కల్పనలతో, వర్ణనలతో హృద్యంగా రూపకం తయారవుతుంది. అలాగే ఈ మధ్య ఆకాశవాణిలో పర్యావరణ పరిరక్షణపై, గో సంరక్షణపై రూపొందించి ప్రసారం చేయబడిన సంగీత రూపకాలు శ్రోతలను అలరించాయి. సంగీత రూపకం రచించే వ్యక్తి స్వయంగా కవి, సంగీతజ్ఞుడు,

గేయ రచయిత అయితే ఆ రూపకం గొప్పగా తయారవుతుంది. ఆకాశవాణిలో పనిచేసే కళాకారులే ఎక్కువగా ఈ రూపకాలను రూపొందిస్తుంటారు.

రూపకాల ప్రత్యేకత ఏమిటంటే ఇవి సృజనాత్మకతతో కూడి ఉంటాయి. ఆలోచనాశక్తికి పదును పెడతాయి. విషయాన్ని ప్రసంగంలా కాకుండా సంగీతంతో, పరిచయాలతో మేళవించి అందించటం వలన శ్రోతలకు ఆసక్తిదాయకంగా ఉంటాయి. రూపక రచయితకు ఎక్కువ స్వేచ్ఛా స్వాతంత్ర్యాలుంటాయి. వాస్తవ చిత్రీకరణకు అవకాశముంటుంది. ఆకాశవాణి కేంద్రంలో రూపక రూపకల్పనకు ప్రత్యేక విభాగాలుంటాయి. ఎంతో కష్టపడి నిర్మాతలు రూపకాలు నిర్మిస్తారు. 30 నిముషాలు ప్రసారమయ్యే రూపకం కోసం నెలల తరబడి కష్టపడతారు. దీనికి ఎంతో ఓర్పు, నేర్పు అవసరం.

## 11.7. రాదగిన ప్రశ్నలు:

1) శ్రవ్య మాధ్యమం (రేడియో) సృజనాత్మక విభాగంలోని కార్యక్రమాలను పరిచయం చేయండి?

2) రూపక రచనా విధానాన్ని విశ్లేషించండి?

## 11.8. ఆధార గ్రంథాలు:

1) ఎలక్ట్రానిక్ మాధ్యమాలు – రచనా పద్ధతులు – డా॥ బి.ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం, హైదరాబాద్ వారి ప్రచురణ.

**– ఆచార్య ఇరపని మాధవి.**

## పాఠం - 12

# దృశ్య శ్రవణ మాధ్యమాలకు రాయడం

**12.0. లక్ష్యం:**

దృశ్య శ్రవణ మాధ్యమమైన టెలివిజన్‌కు రాయడం గురించి వివరించటం.

**విషయ క్రమం:**

**12.1. దృశ్య శ్రవణ మాధ్యమం**

**12.2. టెలివిజన్ – విశిష్ట లక్షణాలు**

**12.3. కార్య క్రమ నిర్మాణ ప్రక్రియ**

**12.4. రచనాంశాలు**

**12.5. టెలివిజన్ – పరిభాష**

**12.6. టెలివిజన్‌కు రాసే విధానం**

**12.7. రచనా రూపాయి**

**12.8. రాదగిన ప్రశ్నలు**

**12.9. ఆధార గ్రంథాలు**

### 12.1. దృశ్య శ్రవణ మాధ్యమం:

టెలివిజన్ దృశ్య శ్రవణ మాధ్యమం. రేడియోలో వినటం మాత్రమే చేయగలం. రేడియోకన్నా భిన్నంగా టెలివిజన్‌లో వినటంతో పాట చూడటం సాధ్యపడుతుంది. దాని కారణంగా టి.వి. ఎక్కువమందిని ఎంతో వేగంగా ఆకర్షించగలిగింది. ఒక విధంగా రేడియోని మూలపడేటట్లు చేసింది అంటే అతిశయోక్తి కాదు. క్రీ.శ. 1930 ప్రాంతంలో టెలివిజన్ కార్యక్రమాలు పశ్చిమ దేశాలలో ప్రారంభించబడ్డాయి. రెండవ ప్రపంచయుద్ధం తర్వాత టెలివిజన్ ప్రసారాలలో వేగం పెరిగింది. మనదేశంలో 1959వ సంవత్సరంలో టెలివిజన్ ప్రసారాలు ప్రారంభమయ్యాయి. ఆధునిక పరిజ్ఞానంలో వచ్చిన విప్లవాత్మకమైన మార్పుల కారణంగా టెలివిజన్ ఒక బలవత్తరమైన సమాచార మాధ్యమంగా అతి తక్కువ కాలంలోనే అభివృద్ధిచెందింది. ప్రస్తుతం టి.వి. నిత్యావసర వస్తువుగా మారిందా అనిపించే రీతిలో ప్రతి ఇంట్లో వెలిసింది. టి.వి. లేని ఇల్లు భూతద్దం పెట్టి వెతికినా కనిపించని విధంగా ప్రజల జీవనంలో భాగమైంది. మొదట్లో దూరదర్శన్ కార్యక్రమాలు మాత్రమే ప్రసారం చేయబడేవి. నిర్ధారిత సమయంలోనే నిర్దేశించిన ప్రసారాలు మాత్రమే ఉండేవి. అదే ఈనాడు లెక్కకుమించిన ఛానల్స్‌తో, అనేక రకాలైన కార్యక్రమాలతో 24 గంటలూ ప్రసారాలు కొనసాగుతూ టి.వి. లేనిదే రోజు గడవదు అనేవిధంగా తయారైంది. దానికి కారణం టి.వి.కి ఉన్న లక్షణాలే.

### 12.2. టెలివిజన్ విశిష్ట లక్షణాలు:

టెలివిజన్ కార్యక్రమ రూపకల్పన దశలో భావన నుంచి తుది రూపాన్ని సంతరించుకునేంతవరకు దాని పరిభాషలో

కొన్ని తేడాలుంటాయి. దీనికి కారణం ప్రసారతత్త్వ వైవిధ్యమే. టి.వి.కి ఉన్న కొన్ని విశిష్ట లక్షణాలు గురించి ఈ సందర్భంలో తెలుసుకోవాలి.

**అ) శ్రవ్య దృశ్య మాధ్యమం:**

టెలివిజన్ దృశ్య శ్రవణ మాధ్యమం. ఎక్కువశాతం దృశ్య మాధ్యమంగా ఉంటుంది. వినటం, చూడటం అనే రెండు పనుల్ని ఒకేసారి ప్రభావితం చేస్తుంది. విన్నదానికన్నా చూసిన దానిని తొందరగా అర్థం చేసుకోగలం, ఎక్కువసేపు గుర్తుంచుకోగలం. విన్నదానికంటే చూసిన దాని ప్రభావం ఎక్కువ కాలం మన మనసులో ముద్రవేస్తుంది.

**ఆ) విస్తృత పరిధి, నమ్మకం:**

టెలివిజన్ మాధ్యమం జనబాహుళ్య మాధ్యమాలలో అత్యున్నత మాధ్యమం. శాటిలైట్ ప్రసారం కారణంగా టెలివిజన్ ప్రసారాల పరిధిని బాగా విస్తరించింది. కమ్యూనికేషన్ టెక్నాలజీలో వచ్చిన సాంకేతిక అభివృద్ధి వల్ల అటు ఉపగ్రహాల్లోనూ, ఇటు సముద్ర గర్భాల్లోనూ ఏం జరుగుతుందో చెప్పగలిగే నైపుణ్యం టెలివిజన్ కెమెరాకుంది. ఇదే సమాచార విప్లవానికి నాంది పలికింది. విజ్ఞాన వాహికగా టెలివిజన్ విద్యా మాధ్యమాలకు దారి చూపింది. ఉన్నది ఉన్నట్లు కళ్ళకు కట్టిన విధంగా చూపే శక్తి టి.వి.కి ఉండటంతో దీని మీద విశ్వసనీయత పెరిగింది. శక్తిమంతమైన మాధ్యమంగా టెలివిజన్ ప్రపంచ రాజకీయ, సామాజిక, క్రీడాంశాలను, వ్యక్తిత్వాలను, సంఘటనలను, ఆలోచనలను మన వాకిటి ముందు ఉంచుతుంది.

**ఇ) ఆకర్షణీయత:**

టెలివిజన్ దృశ్య మాధ్యమం కనుక దీనికి ఆకర్షణ ఎక్కువ. టి.వి.కే కాదు, టి.వి.లో కనిపించే వ్యక్తులకు ఆకర్షణ అధికమే. వివిధ సంఘటనలను, అంతర్జాతీయ సమావేశాలను, ఫ్యాషన్ షోలను, ఇంటర్వ్యూలను, క్రీడలను చూపిస్తుంది. ప్రముఖ ప్రపంచ నాయకుల, వ్యక్తుల వ్యక్తిత్వాలను మన ముందుంచుతుంది. అనేక వినోద కార్యక్రమాలతో అలరించగలదు. ఇన్ని అద్భుతమైన కార్యక్రమాలను చూపగలదు కనుకనే దీనిని మ్యాజిక్ బాక్స్ అంటారు. ప్రతి చిన్న విషయానికి ప్రేక్షకులను లోబరుచుకునేంత ఆకర్షణ కలిగి ఉంటుంది. కనుక ఒక్కోసారి ఇది ఇడియట్ బాక్స్ అని కూడా అనిపిస్తుంది. ఇలా రెండు రకాలుగా పిలవబడటానికి దీని ఆకర్షణే కారణం.

**ఈ) క్లోజప్ నైజం:**

టెలివిజన్‌కు క్లోజప్ మాధ్యమం అనే పేరు ఉంది. టి.వి. తెర చిన్నదిగా ఉంటుంది. కాబట్టి చూపించే దృశ్య భాగాలను దూరపు షాట్‌లతోకాకుండా క్లోజప్ ఫొటోలతో చూపిస్తారు. ఈ కారణంగానే చర్య ప్రతిచర్యలను, నటుల ముఖంలోని హావభావాలను ప్రదర్శించే అవకాశం కలుగుతుంది.

**ఉ) ఇంట్లోనే ఉండే మాధ్యమం:**

టి.వి. కుటుంబం కోసం వినోదం, విజ్ఞానం, సమాచారం అన్నింటిని మన ముంగిట్లోకి తెస్తుంది. మన చుట్టూ ఉన్న సమాజాన్నే కాక విశ్వాన్ని మొత్తాన్ని ఇంట్లో కూర్చొనే చూడగలిగే అవకాశం కల్పిస్తుంది. టి.వి. ఒకరకంగా సినిమా థియేటర్‌ని, రంగస్థలాన్ని మన ఇంటికి తెస్తుంది. పెద్దలు, చిన్న పిల్లలు అందరూ చూస్తారు. టెలివిజన్ సందేశం సమాజానికీ, సంస్కృతికి అద్దంపడుతుంది. అవసరమైన ప్రసార నియమాలను కూడా ఇందుకోసమే రూపొందించారు. నైతికత ఆధారంగా రూపొందిన ఈ నియమాలను టెలివిజన్ పరిశ్రమతో ముడిపడి ఉన్న అందరికీ ఉంటుంది.

**ఊ) ప్రజాస్వామ్యయుత మాధ్యమం:**

టెలివిజన్ మాధ్యమం ప్రజాస్వామ్యయుతమైంది. అందరికీ, అన్ని వర్గాల వారికి అందుబాటులో ఉంటుంది. టి.వి. ద్వారా ప్రసారమయ్యే అంశాలు అందరికీ అందేవిధంగా ఉంటాయి. సాహిత్యం, సమాచారం, విద్య విషయాలను ప్రజాస్వామికంగా అందిస్తుంది. విద్యా, బోధనలోనూ టి.వి. ప్రసారాలు విజయవంతమయ్యాయి. అన్ని వర్గాల వారికి విద్యను అందించగలుగుతుంది టి.వి.

**ఋ) తక్షణ తత్త్వం:**

టెలివిజన్ మాధ్యమం తక్షణ తత్త్వం కలిగి ఉంటుంది. జరిగే సంఘటనలను, సందర్భాలను వార్తాపత్రికల కంటే త్వరగా అందించగలదు. నిన్నటి వార్తలను ఈ రోజు కాకుండా ఏ రోజు వార్తలు ఆ రోజే అందిస్తుంది. లైవ్ టెలికాస్ట్‌ల ద్వారా తక్షణమే అందించగలుగుతుంది. టి.వి.లో ప్రసారం చేసే కార్యక్రమాలు ఇంత నిడివి కలిగి ఉండాలని ఎంత సమయం ఆ కార్యక్రమం ప్రసారం చేయాలో నిర్ణయించబడి ఉంటుంది. కార్యక్రమం ఆ నిడివి మించకుండా రాయాలి. అది నిర్మాతల అనుభవానికి పరీక్ష లాంటిది. అతి జాగ్రత్తగా, ప్రణాళికాబద్ధంగా, తక్షణతత్త్వాన్ని ప్రతిబింబించేలా కార్యక్రమాలను రూపొందించవలసిన బాధ్యత వీరిదే.

**ౠ) ప్రచార తత్త్వం:**

టెలివిజన్‌ను ఆధునిక సేల్స్‌మేన్ అనవచ్చు. ఉత్పాదనలను అమ్మటానికి ఉత్ప్రేరకంగా పనిచేస్తుంది. ఎందరో కొనుగోలుదార్లకు ఉత్పత్తుల మంచి చెడులను వివరంగా తెలియజేస్తుంది. ప్రకటనదార్లకు, ఉత్పత్తిదార్లకు, ప్రకటనలో వచ్చే అంశాల విషయంలో ప్రేక్షకుల సాంస్కృతిక, నైతిక విలువలను దెబ్బతీయకుండా కొన్ని నియమాలు విధించారు. ఈ ప్రకటనల ప్రవర్తనా నియమావళిని పాటించవలసిన అవసరముంది. ఈ మధ్య కాలంలో కార్యక్రమం కంటే వాణిజ్య ప్రకటనలే ఎక్కువయ్యాయి.

## 12.3. కార్యక్రమ నిర్మాణ ప్రక్రియ:

టి.వి. కార్యక్రమం బృందం సభ్యులందరు కలిసి రూపొందిస్తారు. నిర్మాత, దర్శకులతో పాటు కళాకారులు, ఇంజనీర్, ఛాయాగ్రాహకుడు, ఆయా రంగాలకు సంబంధించిన సహాయక సిబ్బంది కలిసి ఒక బృందంగా టి.వి. కార్యక్రమ నిర్మాణంలో పాల్గొంటారు. కార్యక్రమ నిర్మాణం ప్రధానంగా నాలుగు దశలతో జరుగుతుంది.

అవి: ప్లానింగ్, నిర్మాణానికి ఏర్పాట్లు, నిర్మాణం, నిర్మాణం తర్వాతి దశ, మదింపు.

ప్లానింగ్ దశలో కార్యక్రమ లక్ష్యాన్ని నిర్ధారించడం, నిర్దేశిత ప్రేక్షకుడు గుర్తించడం, వారి అవసరాలను అంచనా వేయడం, కార్యక్రమాలను ఏ పంథాలో రూపొందించాలి అనేది నిర్ణయించడం వంటివి ఉంటాయి. దానికి అనుగుణంగా స్క్రిప్టు రాయడం కూడా ఈ దశలోనే ప్రాణం పోసుకుంటుంది.

నిర్మాణం దశ టెలివిజన్ కార్యక్రమ నిర్మాణంలో ప్రధానమైంది. ఈ దశలో బృందంలోని కళాకారులు, సాంకేతిక, తదితర సిబ్బంది అందరూ కలిసి ప్రత్యక్షంగా కృషి చేయవలసిన అవసరం ఉంటుంది. నిర్మాణ దశలోనే చాలావరకు టి.వి. పరిభాష వినియోగించబడుతుంది. కనుక నిర్మాత / నిర్దేశకుడి పాత్ర ఈ దశలో చాలా ముఖ్యమైంది, అవసరమైంది.

టి.వి. కార్యక్రమ నిర్మాణంలో నిర్మాణాంతర దశ సాధారణంగా బయటి ప్రదేశాలలో నిర్మించి తెచ్చినవాటికే వర్తిస్తుంది. ఎందుకంటే స్టూడియో నిర్మాణంలో రూపొందే టి.వి. కార్యక్రమాలు అన్ని హంగులతో, అన్ని ఏర్పాట్లతో ఒకేసారి జరగవలసి ఉంటుంది. కాబట్టి నిర్మాణం తరువాత దశలో అవకాశం, అవసరం రెండూ ఎక్కువగా కనిపించవు. కానీ ఆచరణలో స్టూడియో నిర్మించిన కార్యక్రమాలను సైతం ఎడిట్ చేయడం జరుగుతుంది. బయట ప్రదేశాలలో రూపొందించిన టి.వి. కార్యక్రమాల్ని నిర్ణయించిన రూపంలో పెట్టదలచుకున్నప్పుడు కూర్పు అవసరం. కూర్పు దశలోనే సంగీతం, సహజ శబ్దాలు, శబ్దాలు, గ్రాఫిక్స్ లాంటివి అవసరమైన చోట జోడించి కార్యక్రమ రూపకల్పన పూర్తిచేస్తారు. కార్యక్రమమంతా పూర్తయిన తర్వాత ఒకసారి పరిశీలించి ప్రసార వినియోగానికి అనువుగా ఉందో లేదో మదింపు చేస్తారు. మదింపు ఆధారంగా అవసరమైన దగ్గర కొన్ని సమయాలలో కొన్ని మార్పులు చేయవలసి రావచ్చు, చేస్తారు కూడా.

టి.వి. కార్యక్రమ నిర్మాణ ప్రక్రియను ఈ క్రింది చిత్రంలో చూపిన విధంగా ప్రస్తావిస్తారు. కార్యక్రమ రూపకల్పన, కార్యక్రమ ప్రతిపాదన, కార్యక్రమ నిర్మాణం, కార్యక్రమ ప్రసారం, కార్యక్రమ వినియోగం వరుసగా సూచిస్తారు.



## 12.4. రచనాంశాలు:

టి.వి.కి రాయడం ఒక కళ. టి.వి.కి రాసేటప్పుడు దృశ్యానికి సంబంధించి భావాన్ని సరిగా చెప్పే ప్రయత్నం చేయాలి. టి.వి. మాధ్యమానికి స్క్రిప్టు రాయడం, నిర్మాణానికి ముందేకాక నిర్మాణం అన్ని దశలలో స్క్రిప్ట్ రాయటం, మార్చటం వంటివి చేస్తారు. టెలివిజన్ కార్యక్రమ నిర్మాణం, కూర్పు పూర్తయిన తర్వాత కూడా స్క్రిప్టు రాస్తారు. డాక్యుమెంటరీల రూపకల్పనలో ఇది సర్వసాధారణం. టి.వి. తొలిదశ స్క్రిప్టు కార్యక్రమంలో చర్చించే అంశాలను సూత్రప్రాయంగా వివరిస్తుంది. ప్రొడక్షన్ స్క్రిప్టులో, స్క్రిప్టులో ప్రస్తావించే అంశాలకి దృశ్య కల్పన (Picturization), శ్రవ్యాన్ని (Voice Sound Effects) సూచించడం చేస్తారు. శ్రవ్య దృశ్య అంశాల మేళవింపులో సమతౌల్యం పొందడానికి స్క్రిప్టు మారుతూ ఉంటుంది. ఇది టి.వి. స్క్రిప్టు రచనకున్న సహజ గుణం.

దృశ్యకల్పన ప్రక్రియ టి.వి. స్క్రిప్టు రచనలో ముఖ్యమైన అంతర్భాగం. ఏ అంశానికి ఏ దృశ్యం ఉండాలి, దృశ్యం ఎలా ఉండాలి అనేది వివరిస్తుంది. కనుక ఇది సృజనాత్మక ప్రక్రియ. కార్యక్రమ ప్రారంభం నుంచి చివరి వరకు స్పష్టంగా ఉంటుంది. దృశ్యాల మేళవింపులో ఉండే సాధనాలను పరిగణనలోకి తీసుకుంటుంది. ఇలాంటి దృశ్యాలను షాట్‌లుగా విభజిస్తారు.

"షాట్" టి.వి. భాషలో ప్రాథమిక భాగం. టి.వి. పరిభాషకు ఒక విధంగా కొలమానం. ఈ ప్రొడక్షన్ స్క్రిప్టు రూపకల్పనకు షాట్‌లను, సీన్‌లను కలిపి స్టోరీబోర్డ్ రూపంలో ఉంచుతారు. స్టోరీ బోర్డులో కాగితం నిలువుగా రెండు భాగాలుగా విభజిస్తారు. ఎడమవైపు నిలువు భాగంలో దృశ్య కల్పనకు, కుడివైపు సంభాషణలు, సంగీతం, సహజ శబ్దాలు వంటి వాటికి కేటాయిస్తారు. స్టోరీబోర్డ్, శ్రవ్య దృశ్య అంశాల మధ్య కలబంధాన్ని స్పష్టం చేస్తుంది.

స్టోరీబోర్డ్ ఎడమవైపు భాగంలో స్క్రిప్టుకు అనువైన రీతిగా దృశ్య యూనిట్‌గా తీసుకుంటారు. దృశ్య కల్పన చేస్తారు. షాట్ పరిమాణాన్ని, సంఘటనని విభజిస్తారు. రచన చేయడానికి ఇలాంటి వర్గీకరణలోనే టి.వి. కార్యక్రమ నిర్మాణంలో ఒక పరిభాష ద్వారా చేపట్టారు. షాట్ పరిమాణం, క్రమం, సంయోజనం అనే మూడు ముఖ్యమైన అంశాలు టెలివిజన్ పరిభాషకు ప్రాణం పోశాయి.

## 12.5. టెలివిజన్ పరిభాష:

కార్యక్రమ రూపకల్పన బృందాలలో వుండే విభిన్న నైపుణ్యాలు కల వ్యక్తుల మధ్య సరైన అవగాహనకు అర్థమయ్యే పరిభాష అంటూ ఒకటుండాలి. ఆ భాష బృందంలోని నిర్దేశకుడు, కళాకారుడు, సాంకేతిక సిబ్బంది, ఇతర సహాయ సిబ్బంది ఒకరి నుంచి ఒకరు కార్యక్రమ అవసరాలను అర్థం చేసుకునేందుకు దోహదపడుతుంది. అలాగే ఒక భాష నుంచి మరొక భాషకు మార్చే కార్యక్రమాల విషయంలో దృశ్య స్ఫూర్తిని అర్థం చేసుకోవటానికి ఒక పరిభాషంటూ ఉండాలి. టి.వి. దృశ్య మాధ్యమం, అందులోనే అంతర్లీనంగా శ్రవ్య మాధ్యమం ఉంటుంది. అందుకే టెలివిజన్ పరిభాషలో రేడియో పరిభాష కూడా ఉంటుంది.

టి.వి. కార్యక్రమాల నిర్మాణంలో పాల్గొనే నిర్మాతకు / నిర్దేశకులకు ప్రత్యేకమైన నైపుణ్యాలు అవసరం. ఈ నైపుణ్యాలలో కీలకమైంది టెలివిజన్ పరిభాష పట్ల శ్రద్ధ, అవగాహన. కార్యక్రమ నిర్మాణంలో అవసరమైన సాధారణ అవసరాలను, పద్ధతులను, ప్రక్రియలను విశదీకరించే విధంగా పరిభాష ఉపయోగపడుతుంది. షాట్ అనేది టి.వి. పరిభాషలో సూక్ష్మస్థాయి

దృశ్య భాగం, వివిధ పరిమాణాలలో ఉండే షాట్‌లను టి.వి. కార్యక్రమాలలో చూస్తాం. షాట్ పరిమాణం అనేది కెమెరా ఫోకల్ లెన్స్, కెమెరాకు వస్తువుకు మధ్యగా ఉండే దూరం మీద ఆధారపడి ఉంటుంది. షాట్‌లు అనేకరకాలు. మానవ ఆకారాన్ని పరిగణనలోకి తీసుకొని వీటిని వర్గీకరిస్తారు. టి.వి. పరిభాషలో ముఖ్యంగా ఐదు షాట్‌లు ఉంటాయి.

1. క్లోజప్ – భుజాల నుంచి, తలపై భాగానికి మధ్య ఉండే షాట్ పరిమాణం క్లోజప్.
2. మీడియం క్లోజప్ – ఛాతి భాగపు షాట్ గా ఇది తలపై భాగాన్నుంచి మోచేతి భాగాల మధ్య ఉండే షాట్ పరిమాణం మీడియం క్లోజప్.
3. మీడియం షాట్ – మిడ్ షాట్ అని కూడా అంటారు. షాట్ పరిమాణం నడుము వరకు ఉంటుంది. కాబట్టి వెయిస్ట్ షాట్ అని కూడా అంటారు. నడుము పై భాగం ఈ షాట్‌లో కనిపిస్తుంది. ఈ మీడియం షాట్‌లో విషయం, బాక్ గ్రౌండ్, సరిసమానంగా దృశ్య బంధన భాగాన్ని పంచుకుంటాయి.
4. మీడియం లాంగ్ షాట్ – నీషాట్ అని కూడా అంటారు. షాట్ పరిమాణం మోకాలిపై భాగం నుంచి తలపై భాగం వరకు. ఈ షాట్ పరిమాణంలో బాక్ గ్రౌండ్ అధికం.
5. లాంగ్ షాట్ – దృశ్య బంధనంలోని నిలువుటెత్తులో మూడు భాగాలను ఆక్రమించే షాట్ లాంగ్‌షాట్.

ఈ అయిదు టెలివిజన్ షాట్‌లు ప్రధానమైనవి. అయినా షాట్ పరిమాణంలో వైవిధ్యాన్ని, తేడాల్ని బట్టి టెలివిజన్ నిర్మాతలు / నిర్దేశకులు వాటిని ఆయా ప్రాథమిక షాట్‌కు దగ్గరగా ఉండే పేరుతో అనుసంధానం చేసి పెద్ద, చిన్న, మరీ చిన్న వంటి విశ్లేషణలను చేర్చి పిలుస్తారు. ఉదాహరణకు వెరీ లాంగ్ షాట్, బిగ్ క్లోజప్, బ్లో అప్, సింగిల్ షాట్, టూ షాట్, త్రీ షాట్, క్రౌడ్ షాట్ వంటివి.

ఈ షాట్‌లను కలపటానికి, కదలికలను సూచించటానికి, కదలికల మధ్య ఉండే సంబంధాలను వివరించటానికి చాలా సందర్భాలలో కెమెరా కదలికలు అవసరమవుతాయి. కొన్నిసార్లు కెమెరా చర్యను మరికొన్ని సార్లు ప్రతిచర్యను అనుసరిస్తాయి. కొన్నిసార్లు ఎదుర్కొంటాయి. కొన్నిసార్లు వెనుకకు తగ్గుతాయి. ఈ సందర్భాలలో కెమెరా కదలికలు తప్పనిసరి. ఈ కదలికలను వర్ణించటానికి టెలివిజన్ తనకంటూ ఒక పరిభాషను ఏర్పరచుకొంది. ఈ పరిభాషలో ప్రధానంగా కనిపించే పదజాలం కట్, డిజాల్వ్, సూపర్, వైప్, పాన్, టిల్ట్, క్రాబ్, ట్రక్, డాలీ, క్రేన్, జూమ్ వంటివి. కదలిక నైజాన్ని బట్టి, ఆ కదలికకున్న అనువర్తనా పరిధి ఆధారంగా షాట్ విధానాన్ని వివరిస్తారు. ఒక్కొక్క కదలిక ఒకటిగాని అంతకంటే ఎక్కువగాని సమయం, సందర్భాలను సూచిస్తాయి. ఉదాహరణకు సమయాన్ని, స్థలంలో మార్పును సూచించటానికి కట్ వాడిన విధంగానే ఒక సమయంలో రెండు, మూడు సంఘటనలను వివరించే ప్రయత్నం సూపర్ చేస్తుంది. డిజాల్వ్‌లోనయితే ఒక క్రమరీతి మార్పును దృశ్యంలో చూపగలుగుతారు. ఇలా ప్రతి పదానికీ టి.వి. పరిభాషలో విస్తృతమైన అవకాశాలు కనిపిస్తాయి, పరిమితమైన అనువర్తనలూ ఉంటాయి.

టెలివిజన్ పరిభాష దృశ్య సంఘటన (Picture Composition), దృశ్యం ఎంపిక (Picture Selection), దృశ్యం క్రమం, అమరిక (Picture Arrangement) వంటి నియమాల మీదే ఆధారపడి ఉంటుంది. ఈ మూడింటిని ప్రధాన సూత్రాలనుకోవచ్చు. ఈ మూడింటిని టెలివిజన్ తెరను దృష్టిలో ఉంచుకొని తయారుచేస్తారు. ఈ కారణంగానే ఇది టెలివిజన్

పరిభాషగా గుర్తించబడింది. షాట్ పరిమాణాలను మారుస్తూ, సరిచేస్తూ అర్థవంతమైన, ఆసక్తికరమైన షాట్లను ఇవ్వగలిగే నైపుణ్యం కెమెరామెన్‌కి ఉండాలి. కెమెరా కదలికలను, ఉంచవలసిన ఎత్తు, వాడవలసిన ఇతర అనుబంధాలు, పద్ధతులు కెమెరామెన్‌కి అందుబాటులో ఉన్నప్పుడే, వాటిని సరిగా నిర్వహించగలిగినపుడే ఈ పని చేయగలడు.

ఒక షాట్‌ని సంఘటిత పర్చటానికి (కంపోజ్ చేయటానికి) ఒక లక్ష్యం అంటూ ఉంటుంది. మనుషులను, స్థలాలను, వస్తువులను, సందర్భాలను, సంఘటనలను సాధ్యమైనంత స్పష్టంగా, కళాత్మకంగా చూపించడం ధ్యేయం. చక్కటి దృశ్య సంఘటన చూసేవాళ్ళను ఆకర్షిస్తుంది. ఈ ప్రక్రియలో మూడు అంశాలను ప్రధానంగా పరిగణిస్తారు. అవి స్క్రీన్ ఏరియాని సరిగా నిర్వహించడం, స్క్రీన్ డెప్త్‌ని సృష్టించడం, స్కీన్ మోషన్‌ని నిర్వహించడం. ఈ సందర్భంగానే టెలివిజన్ పరిభాషలో కొన్ని పదబంధాలు, పదాలు వాడటం కనిపిస్తుంది. వాటిలో కొన్ని హెడ్‌రూం, లుకింగ్ రూం, వాకింగ్ రూం వంటివి స్క్రీన్ ఏరియాలోకి వస్తే, ఫోర్ గ్రౌండ్, బ్యాక్ గ్రౌండ్ వంటివి స్క్రీన్ డెప్త్‌లోకి వస్తాయి. కటింగ్ జాయింట్స్, పొజిషన్ కెమెరా, ఆన్ గ్రాఫిక్స్ వంటిని స్క్రీన్ మోషన్‌లోనివి. ప్రేక్షకుడు ఎప్పుడూ కళాత్మకంగా, ఆసక్తికరంగా, సమతౌల్యంలో ఉండే దృశ్యాలను తెరమీద వెదుకుతాడు. టి.వి. తెర చిన్నది కాబట్టి చిన్న చిన్న వివరాలను చూపించడం కుదరదు. కనుక స్పష్టమైన, అందమైన, సమతౌల్యంతో కూడిన, అర్థవంతమైన దృశ్యాలను చూపించాలన్నదే టెలివిజన్ పరిభాష ప్రధాన ఉద్దేశ్యం. కాబట్టి టి.వి. పరిభాష సార్వజనీనతను పొందింది.

టి.వి. నిర్మాణంలో నిర్మాత / నిర్దేశకుడి పాత్ర ముఖ్యమైంది. బృందం సభ్యులందరినీ తన చిత్రీకరణ భావనను అర్థం చేసుకునేలా చేయవలసిన బాధ్యత అతని మీద ఉంటుంది. దృశ్యీకరణ, ఫొటోల ఎన్నిక, దృశ్యాల అమరిక వంటి వాటిని క్రమపద్ధతిలో అర్థవంతంగా, ప్రణాళికాబద్ధంగా ఉంచగలిగినప్పుడే అది సాధ్యపడుతుంది. దీని కోసం పరిభాషను ఉపయోగించుకొని తన భావనను బృందంలోని మిగిలిన సభ్యులకు చేరవేసి, ప్రేక్షకుడికి నచ్చేవిధంగా కార్యక్రమాన్ని రూపొందిస్తాడు. షాట్‌ల పరిమాణం, రూపురేఖలు, కెమెరా కదలికలు, దృశ్యాల కూర్పు వంటివాటిని చక్కగా ఉపయోగించుకొంటూ ప్రేక్షకులను అర్థవంతమైన కార్యక్రమాన్ని అందించాలంటే నిర్దేశకుడు టి.వి. పరిభాషనునేర్చుకోవడం తప్పనిసరి.

## 12.6. దృశ్య శ్రవణ మాధ్యమమైన టెలివిజన్‌కు రాసే విధానం:

టెలివిజన్ బహుళార్థ ప్రసార సాధన వ్యవస్థ, శాటిలైట్, కేబుల్ వ్యవస్థల ఆవిర్భావం తెలివిజన్ ప్రసార అవకాశాలను ఎన్నో రెట్లు ఎక్కువ చేసింది. ప్రసార సాధనాలు సమాచారం, వినోదం, విజ్ఞానం, విద్యా విషయాలను విస్తృత పరిధిలో ప్రసారం చేయగలుగుతున్నాయి. కార్యక్రమాల రూపకల్పనలో సృజనాత్మకతతోపాటు గుణాత్మక మార్పులు వచ్చాయి. టి.వి. కోసం రాయడం ఇప్పుడు ఒక వృత్తిగా మారింది ఎలక్ట్రానిక్ మాధ్యమం కోసం ఇలా రాయాలి అని చెప్పే రచనలు పెద్దగా రాలేదు. టి.వి. రచనకు పనికిరాని వస్తువంటూ ఏమీలేదు. సృజనాత్మకతే దాని హద్దుగా ఏ అంశాన్నైనా ఎంచుకొని రాయచ్చు. టి.వి. రచన ఎంత విస్తృతమైందో అన్ని పరిమితులనీ కలిగి ఉంటుంది.

**ఈ విరుద్ధ లక్షణాలకు కారణాలు:**

1. రచనలో పాత్రల స్వభావం, ధ్వని అంశాలు, దృశ్యీకరణ విషయాల వంటివి.
2. రచయితతో పాటు నిర్దేశకుడు, నిర్మాణ బృందంలోని ఇతర సాంకేతిక సిబ్బంది ఒకవైపు, టి.వి. రచనకు వివిధ దశల్లో సృజనాత్మకత కోసం చేసే సమిష్టి కృషి మరోవైపు.

టెలివిజన్ రచన సమిష్టి కృషి అంతేకాక వివిధ దశలలో రూపొంది, తుదిరూపాన్ని పొందుతుంది. కనుక టి.వి. రచనకు స్క్రిప్ట్ తప్పనిసరి. దృశ్యాలను ఏర్చి కూర్చినప్పుడు వాటిని గురించి చెప్పేందుకు ఒక రచన ఉండాలి. రచన ఎవరికోసం, భాష ఏ స్థాయిలో ఉండాలి, చెప్పదలుచుకున్న విషయం ఏ స్థాయిలో కార్యక్రమంలో పొందుపరచాలి? వంటి అంశాలు పరిగణనలోకి తీసుకోవాలి. టి.వి. రాయడం ఒక కళ. మంచి రచన చేయాలి. మంచి రచన అనేది “ఎవరికోసం రాస్తున్నామో ఆ ప్రేక్షకుల అవసరాలు తెలుసుకొని ఉండటం, సునిశిత దృష్టితో దృశ్య శ్రవ్య అంశాలను ఎంపిక చేయడం, ఎలా రాయాలో ఆ మెళకువల పట్ల అవగాహన కలిగి ఉండటం” వంటివాటి మీద ఆధారపడి ఉంటుంది. టి.వి. రచనకు అవసరమైన సాంకేతిక వనరులను కూడా దృష్టిలో ఉంచుకోవాలి, చిత్రీకరణ సాధ్యాసాధ్యాలను మదింపు చేసుకోవాలి. చిత్రీకరణలో స్థల, కాల, ప్రదేశాలను అర్థవంతంగా నేర్పుతో వినియోగించుకోగలగాలి, కాబట్టి టి.వి. రచన కేవలం సమిష్టి ప్రక్రియే కాదు, సంక్లిష్ట ప్రక్రియ కూడా టి.వి. రచయిత కార్యక్రమ నిర్మాణంలో ముఖ్యమైన పాత్రధారి. టెలివిజన్ పరిభాషను ఆధారంగా చేసుకొని పనిచేస్తాడు. రచన చేస్తాడు, చెప్పదల్చుకున్న అంశానికి ఒక రూపం ఇచ్చి, భావాన్ని కూడా అర్థవంతంగా వివరిస్తాడు.

కార్యక్రమ నిర్మాణ ప్రణాళికలో ప్రధాన అంశాలుగా కార్యక్రమ భావం (Idea), కార్యక్రమ సంక్షిప్తత (Brievity), కార్యక్రమ పరిశోధన (Research), కార్యక్రమ రూపకల్పన (Desing), నిర్మిత, దృశ్యీకరణ (Structure and Visual Treatment), స్టోరీబోర్డ్, చిత్తుప్రతి (Draft Script), తుది ప్రతి (Final Script), కెమెరా రచన (Camera Script) అనేది ఉంటాయి. ఇన్ని దశలలో ఉంటుంది కనుక కార్యక్రమ నిర్మాణం ఒక చక్రీయ ప్రక్రియ అనుకోవచ్చు. రచన అనేది ప్రధాన అంశం వీటన్నిటిలో కార్యక్రమ నిర్మాణంలోని క్రమాన్ని క్రోడికరిస్తే కార్యక్రమ లక్ష్యాల గుర్తింపులోనే టి.వి. రచన ప్రారంభమవుతుంది. లక్ష్యాలను నిర్ధారించేటప్పుడు ప్రేక్షకుడికి ఏం చెప్పదల్చుకున్నారో దానిని దృష్టిలో ఉంచుకోవాలి. ఆ తర్వాత చెప్పదల్చుకున్న విషయాన్ని ఎలా దృశ్యీకరణ చేయగలరో ఆలోచించి కార్యక్రమ రూపాన్ని నిర్ణయించాలి. ప్రేక్షకుడి స్థాయిని బట్టి, చెప్పదల్చుకున్న సమాచారాన్ని బట్టి కార్యక్రమ నిడివి నిర్ణయించబడుతుంది. విషయాన్ని చిన్న చిన్న భాగాలుగా గుర్తించి, క్రమరీతిలో కార్యక్రమ రూపంలో అమరుస్తారు. రచనకు తొలిరూపం ఈ దశలోనే వస్తుంది. కార్యక్రమ అవసరాల్ని అనుసరించి రచనలో మార్పులు చేర్పులు చేసి, కెమెరా స్క్రిప్టుని చివరిగా రూపొందిస్తారు. కార్యక్రమ అవసరాలనుబట్టి ప్రొడక్షన్ తర్వాత కూడా స్క్రిప్ట్‌కు తుదిమెరుగులు దిద్దుతారు.

**రచయిత గుర్తుంచుకోవలసిన అంశాలు:**

- టెలివిజన్ దృశ్య మాధ్యమం కనుక రచనాంశాన్ని సాధ్యమైనంతవరకు దృశ్యీకరణలో ప్రదర్శించాలి.
- సాధ్యమైనంత తక్కువ మాటలను వాడాలి, మాటలు దృశ్యాన్ని బలపరచాలి.
- ప్రేక్షకుడు శబ్దాన్ని, మాటని గ్రహించవలసిన సందర్భాలలో దృశ్య ప్రాధాన్యతను తగ్గించాలి.
- సరళమైన భాషను ఉపయోగించాలి. సూటిగా భావాన్ని వ్యక్తీకరించాలి.
- వాడుకలో లేని పదాలను ప్రయోగించకూడదు.
- వ్యవహారిక భాషలో రాయాలి, చిన్న చిన్న వాక్యాలుగా రాయాలి.
- శైలి సరళంగా సంభాషణరీతిలో కొనసాగాలి, అవసరమైతే మాండలిక భాషను ఉపయోగించవచ్చు.
- వాక్య నిర్మాణం సరిగా ఉండాలి, వ్యాకరణ దోషాలు ఉండకూడదు.

- వ్యక్తిగత సంభాషణలా ఉండాలి. మీరు, నేను, మనం వంటి పద ప్రయోగాలు ప్రేక్షకుడిని సన్నిహితుడిని చేస్తాయి.
- అచ్చు మాధ్యమానికి రాసినట్లుగా కాకుండా వ్యాఖ్యానాలు రాసేటప్పుడు మాట్లాడే తీరు ప్రతిబింబించాలి.
- ప్రేక్షకుడికి చెప్పదల్చుకున్న విషయం పట్ల ఉన్న అవగాహనను బేరీజు వేసుకొని ఆ స్థాయి నుంచి రచనను చేయాలి.
- అవసరమైన దగ్గర ప్రధాన అంశాలను ఒకటికి రెండుసార్లు చెప్పవచ్చు.
- పదాడంబరాలు పనికిరావు. బరువైన సాంకేతిక పదాలను వాడవలసిన అవసరం లేదు. తప్పనిసరై వాడితే వాటి అర్థాన్ని స్పష్టంగా చెప్పాలి.
- కార్యక్రమం నిడివిని దృష్టిలో ఉంచుకోవాలి. అన్ని విషయాలు తక్కువ సమయంలోనే చొప్పించాలని ప్రయత్నించకూడదు. సమయానికి తగిన విధంగా నిడివి ఉంటే సరిపోతుంది.
- ఒకేసారి అన్ని విషయాలను వివరించకుండా ఒకదాని తర్వాత ఒకటి వివరిస్తూ రాయాలి.
- రచనలలో శబ్దాలు, మాటలతో పాటు నిశ్శబ్దం కూడా సందేశాన్నివ్వగలదని గుర్తించాలి.
- విషయాన్ని కొత్త కోణంలో చెప్పే విధంగా రచన చేయాలి.
- స్టోరీబోర్డ్‌కి అవసరమైన దృశ్యాలను, ఎఫెక్ట్‌లను సూచించాలి.
- కార్యక్రమానికి లభించే సాంకేతిక వనరులు, సిబ్బంది, సమయం, బడ్జెట్ వంటివి రచనకు ఉపక్రమించే ముందే తెల్సుకోవాలి.

నాణ్యమైన రచన రావటానికి ఇలాంటి సూచనలే పాటించాల్సి ఉంటుంది. రచయిత పదాలతో పరిచయం పెంచుకున్నట్లే దృశ్యాలతోను పెంచుకోవాలి. కొన్ని సందర్భాలలో టెలివిజన్ రచనలో మాటకు పెద్దగా పనిబడదు. శబ్దాలు, సహజ శబ్దాలు, సంగీతం చెప్పదల్చుకున్న భావాన్ని దృశ్యంతో చెప్పించగలవు. రచయితకున్న దృశ్య చలన దృష్టి కార్యక్రమ విలువనూ, స్థాయిని పెంచుతుంది. అలాగే రచన వినడానికి చేసినప్పుడు వినికిడి ధర్మాలను గుర్తించాలి. ప్రేక్షకుడిని ఆకట్టుకోవాలన్నా, చెప్పింది అర్థం కావాలన్నా వాక్య నిర్మాణం జాగ్రత్తగా చేయాలి, శైలి అలవోకగా, ఆత్మీయంగా ఉండాలి. ప్రేక్షకుడు చెప్పే విషయాలను వెనక్కి వెళ్ళి చూడలేడు కనుక చెప్పే సంఘటనలను సరైన క్రమంలో అమర్చి చెప్పాలి. పేర్లను, సంఖ్యలను, వాదాలను, విషయాలను, ఆలోచనల పరంపరలను ఆటగా చొప్పించకూడదు. ప్రేక్షకుడి స్థాయిని దృష్టిలో ఉంచుకొనే రాయాలి. స్త్రీలకైతే ఒకలాగా, చిన్నపిల్లలకైతే ఒకలాగా, చదువుకున్న వారికి ఇంకొకలాగా, పెద్దవాళ్ళకు మరొకలాగా రాయవలసి ఉంటుంది. చెప్పదల్చుకున్న విషయం విజ్ఞాన శాస్త్ర విషయమైనా, సామాజిక అంశమైనా, భాషా విషయమైనా, సాంస్కృతిక భావమైనా, ఏదైనా సరే ప్రేక్షకుడి స్థాయి, లక్షణాలను దృశ్యీకరణ చేయడం జరుగుతుంది.

టి.వి. కార్యక్రమం కళాత్మకంగా ఉండాలి. రచయిత రచనలో ప్రేక్షకుడు చూసేది దృశ్యమే. దృశ్యమే ప్రేక్షకుడి మనసును ఆకట్టుకుంటుంది. అర్థాన్ని చెప్తుంది. రచనలోని మాటకు దృశ్యం కళాత్మకతతో కూర్చబడాలి. కనుక రచన కార్యక్రమానికి తుది దశ కాదు అనేది గుర్తుంచుకోవాలి. దృశ్య మాధ్యమాన్ని తనలో ఇముడ్చుకోగలగాలి. మాటకూ, దృశ్యానికి సమ ప్రాధాన్యతనివ్వాలి. రెంటిలో ఏది అధికంగానీ, అతితక్కువగానీ కాకూడదు. టి.వి. రచయిత సాంకేతిక వనరులని దృష్టిలో ఉంచుకోవాలి. సాంకేతిక పరికరాల లభ్యత, షూటింగ్ ప్రదేశాలలోని సన్నివేశాల బ్యాక్ గ్రౌండ్ సీనరి వంటి అంశాలను దృష్టిలో ఉంచుకొని రచన చేయాలి.

## 12.7. రచనా రూపాలు:

టి.వి. రచనలో ప్రధానంగా మూడు రచనా రూపాలు ఉంటాయి. అవి అ) డ్రాఫ్ట్ రచన (Draft Script) ఆ) తుది రచన (Final Script) ఇ) కెమెరా రచన (Camera Script). ఈ రచనా రూపాలే కార్యక్రమ రూపకల్పనకు అవసరమైన మూడు రచనా దశలు అనుకోవచ్చు.

### అ) డ్రాఫ్ట్ రచన (Draft Script):

రచయిత చేసే పూర్తి రచన ఇది. భావనల వివరాలు ఉంటాయి. దృశ్యాల వివరణ, సంభాషణలు కార్యక్రమంలో పొందుపర్చవలసిన సంగీతం, సౌండ్ ఎఫెక్ట్ వంటి వివరాలు ఈ ప్రతిలో ఉంటాయి. సహచరులతో, విషయజ్ఞులతో, నిర్మాణ బృంద సభ్యులతో చర్చించడానికి డ్రాఫ్ట్ రచన సహకరిస్తుంది. సాంకేతిక వనరులు, నిర్మాణపరంగా సాధ్యాసాధ్యాలు, భావనల వివరణలోని తప్పొప్పులను చర్చించి నిర్ధారించడానికి అవకాశం కల్పిస్తుందీ డ్రాఫ్ట్. చర్చలననుసరించి కార్యక్రమ రూపాన్ని నిర్ణయించడంతోపాటు, నిర్మాణపరంగా, భావనల వివరణల పరంగా సర్దుబాట్లు, దిద్దుబాట్లకుగురై చివరకు రచన తుదిరూపం దాల్చడానికి ఈ డ్రాఫ్ట్ ఉపకరిస్తుంది.

### ఆ) తుది రచన (Final Script):

డ్రాఫ్ట్ రచనపై వచ్చిన సలహాలు, సవరణలు పరిగణనలోకి తీసుకొని ఆ విధంగా రచనను సరిచేసి తుదిరూపం ఇస్తారు. కార్యక్రమ రూపం తుది రచనలో కనిపిస్తుంది. కార్యక్రమంలో సంగీతం, శబ్దాలు, సమాజ శబ్దాలు, నిపుణుల అభిప్రాయాలు ఏయే సందర్భాలలో చొప్పించాలో, చేర్చాలో సూచిస్తారు. కార్యక్రమ రూపం నాటకమైతే నాటక ప్రదర్శనాంశాలు పొందుపరుస్తారు. నాటకాల విషయంలో, కథకథనాల విషయంలో తుది రచన కార్యక్రమ నిర్మాణానికి ముందే పూర్తవుతుంది. డాక్యుమెంటరీ, వార్తా చిత్రాలు, వార్తా రూపకాలు వంటి వాటి విషయంలో కార్యక్రమ నిర్మాణం పూర్తయి, పూర్తి కూర్పు (Editing) జరిగాకనే రచనకు తుదిరూపం ఏర్పడుతుంది.

టి.వి. రచయిత ఇచ్చిన తుదిరచన ఆధారంగానే కార్యక్రమ నిర్మాత 'స్టోరీబోర్డ్' ను రూపొందించుకుంటాడు. టి.వి. కార్యక్రమ నిర్మాణంలో "స్టోరీ బోర్డ్" ముఖ్యమైన అంశం. స్టోరీ బోర్డ్‌లో షాట్‌ల వివరణ రచనను చిన్న చిన్న భాగాలుగా విడగొట్టి నిర్మాత పొందుపరుస్తాడు. రచన, దృశ్యీకరణల మధ్య అంతరముండకుండా చెప్పదలచుకున్న భావాన్ని, భావనలను అర్థవంతంగా చెప్పాలనుకొనే ప్రయత్న దశ ఇది.

ఇలా దృశ్యీకరణ జరగటం వలన కళాకారులకు, బృందంలోని ఇతర సభ్యులకు కార్యక్రమం రూపురేఖల పట్ల అవగాహన కలుగుతుంది. రిహార్సల్స్‌కి బాగా ఉపకరిస్తుంది. కార్యక్రమ నిర్మాణంలో నాణ్యతను సాధించవచ్చు. స్టోరీబోర్డ్ కోసం రచన చేసే కాగితాన్ని నిలువుగా రెండు భాగాలుగా విభజించాలి. కుడి, ఎడమ భాగాలుగా వీటిని వ్యవహరిస్తారు. కుడివైపు నిలువు భాగంలో కాగితంపై నుంచి క్రింది దాకా అడ్డు గీతలు ఉంటాయి. రాయడానికి శబ్దాలు, సంగీతం వంటి వాటిని సూచించడం ఈ వైపు చేస్తారు. ఎడమవైపు నిలువు భాగంలో దీర్ఘచతురస్రాకారపు ఖాళీ పెట్టెలను గీస్తారు. 3 : 4 నిష్పత్తిలో ఈ పెట్టెల నిర్మాణం ఉంటుంది. ఈ పెట్టెలను బొమ్మలను గీయడానికి వాడతారు. షాట్ సైజ్‌లను వివరించే అవకాశం ఉంటుంది. దృశ్యీకరణకు సంబంధించిన అంశాలను బొమ్మల రూపంలో, రేఖల రూపంలో ఈ ఎడమవైపు పెట్టెలలో ప్రదర్శిస్తారు. స్టోరీబోర్డ్ నమూనా ఈ క్రింది విధంగా ఉంటుంది.




**ఇ) కెమెరా రచన:**

రచనా విధానంలో అత్యంత ముఖ్యమైంది. తుది రచన పూర్తయిన తర్వాత కార్యక్రమ నిర్మాణ దశలో నిర్మాణ సౌలభ్యం కోసం దీనిని రచిస్తారు. రచయిత రాసిన దానిని నిర్మాత, కెమెరామెన్‌తో చర్చించి కెమెరా పరిభాషలోకి రచనను రూపాంతరీకరిస్తారు. నిర్మాణ దశలో పాల్గొనే సిబ్బందికి నిర్మాణపు అంశాల సంకేతాలను కెమెరా స్క్రిప్ట్ అందిస్తుంది. వాస్తవానికి ఇదొక సాంకేతిక రచన (Technical Script). ఇందులో షాట్‌ల వర్గీకరణ, పరిమాణాలు పొందుపరుస్తారు. సంగీతం, శబ్దాలు, సహజశబ్దాలు, ప్రవేశ నిష్క్రమణలు, సూచనలు కనిపిస్తాయి. కార్యక్రమ నిర్మాణంలో ఉపయోగించే సాంకేతిక వనరుల సమన్వయం ఇందులో కనిపిస్తుంది. కెమెరా రచన స్టూడియో నిర్మాణాలలో అత్యంత కీలకమైంది. పరికరాలు, సాంకేతిక వనరులు, నిర్మాణంలో పాల్గొనే సిబ్బంది, కళాకారులు చర్య ప్రతిచర్యలను సమన్వయం చేస్తూ కార్యక్రమం నిర్మాణం ప్రణాళికాబద్ధంగా సాగించడానికి తోడ్పడుతుంది.

## 12.8. రచనలు-రకాలు:

ప్రసంగం, ఇంటర్వ్యూ, చర్చ, రూపకం, వార్తాచిత్రం, వార్తా రూపకం, డ్రామా, డాక్యుమెంటరీ వంటి కార్యక్రమ రూపాలు ఉంటాయి. కార్యక్రమ రూపాన్ననుసరించి రచనా విధానంలోను స్వల్పమైన మార్పులుంటాయి. టి.వి. రచయితలు కార్యక్రమ రకాలను బట్టి వాటి రచనలో ఉండే వైవిధ్యాలను గుర్తించగలగాలి. ఎక్కువగా టి.వి.లలో ప్రసారమయ్యే వార్తలు, నాటకాలు, వాణిజ్య ప్రకటనల రచనలను ఉదాహరణలుగా చూద్దాం.

టెలివిజన్‌లో వార్తల కోసం రాయడం అతి సాధారణమైన రచన. వార్తల కోసం రాయవలసి వచ్చినప్పుడు డాక్యుమెంటరీలు, వార్తా చిత్రాలు, వార్తలు, వార్తా సంకలనాలు, వర్తమాన విషయాలపై చర్చలు, కథనాలు వంటివి ఈ కోవలోకి వస్తాయి. వార్తా రచన వేగంగా రాయాలి. రిహార్సల్స్‌కి అవకాశం ఉండదు. కాబట్టి సమాచారాన్ని అర్థవంతంగా, క్లుప్తంగా పొందుపరచాలి. రచనా రూపాలనన్నిటిని ఒకే దశలోకి కుదించాల్సి ఉంటుంది. వార్తా రచనలో వార్తా ఆధారంగా ఒక్కో వార్తను ఒక్కో పేజీలో రాయాలి. నిర్ణీతమైన లైన్లకు మించి రాయకూడదు. దృశ్యీకరణ అంశాలు స్పష్టంగా పొందుపరచాలి. ఒక్కోసారి ప్రొడక్షన్ తరువాతి దశలో చేర్చే స్వరాలను, శబ్దాలను సూచించాలి. గ్రాఫిక్స్ వంటివి వాడినప్పుడు వాటి వివరణ రచనలోని సూచించాలి.

నాటకాలకు, కథా కథనాలకు రాసే రచన పూర్తిస్థాయి రచనగా ఉంటుంది. కార్యక్రమ నిర్మాణానికి ముందే రచన

గురించి చర్చిస్తారు. నిర్ధారిస్తారు. నిర్ధారించిన రచన ఆధారంగానే నిర్మాణం కొనసాగుతుంది. సాంకేతిక వనరులు, లొకేషన్ సాధ్యాసాధ్యాలు అన్నీ కూలంకషంగా ముందే పరిశీలించి నిర్ణయిస్తారు. రచయిత స్థాయిలోనే వీటి సమన్వయం రచనలో చేసే ప్రయత్నం జరుగుతుంది. షాట్‌లు, సీన్‌ల పరిమాణం, పరిధి స్పష్టంగా ముందుగానే నిర్ధారణ చేసుకోవాలి. టెలివిజన్ పరిభాష, రచనా శైలి కలిసిమెలిసి కొనసాగితేనే కార్యక్రమానికి అందమైన రూపం, నాణ్యత వస్తాయి. ప్రేక్షకులను అలరిస్తాయి.

వాణిజ్య ప్రసారాల కోసం రాయడం కొత్త ప్రక్రియ. ఇటీవల బాగా ప్రాచుర్యం పొందింది. టెలివిజన్ రచనా వ్యాసంగంలో ప్రత్యేక విభాగంగా రూపొందుతుంది ఇది. విస్తృత పరిధిలో టెలివిజన్ పరిభాష ఒకటే అయినా అతి దగ్గర్నుంచి పరిశీలిస్తే పరిభాష వినియోగంలో వ్యత్యాసం కనిపిస్తుంది. పరిభాషను కొన్ని సందర్భాలలో కొత్త అర్థంతో వాడతారు. వాణిజ్య ప్రకటనలు తక్కువ నిడివి తక్కువ నిడివి గల చిత్రాలు. నిడివి తక్కువే అయినా రచన ముందే జరగాలి. ప్రతి చిన్న అంశం నిర్మాణానికి ముందే పూర్తి చెయ్యాలి. ప్రతి చిన్న విషయాన్ని క్షుణ్ణంగా చర్చించి నిర్ణయించాలి. రచనలో మాటల పరిమాణం తక్కువ పాళ్లలో ఉంటుంది. దృశ్యీకరణ పరిధి ఎక్కువ. దృశ్యాలే చెప్పదల్చుకున్న అంశాన్ని ప్రసారం చేస్తాయి. మాట దానికి సహకరిస్తే దృశ్యం మరింత ప్రతిభావంతంగా సందేశాన్ని అందిస్తుంది. స్టోరీబోర్డ్ ప్రభావం వాణిజ్య ప్రకటనల రచనల్లో ముఖ్యమైంది.

## 12.8. రాదగిన ప్రశ్నలు:

1) దృశ్య శ్రవ్య మాధ్యమం ప్రత్యేకతను వివరించండి?

2) టెలివిజన్ కార్యక్రమ రూపకల్పన గురించి రాయండి?

3) టెలివిజన్ రచనా విధానాన్ని విశ్లేషించండి?

## 12.9. ఆధార గ్రంథాలు:

1) ఎలక్ట్రానిక్ మాధ్యమం - రచనా పద్ధతులు - అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయ ప్రచురణ.

2) మీడియా సంగతులు - గోవిందరాజు చక్రధర్.

**- ఆచార్య ఇరపని మాధవి**

పాఠం - 13

# దృశ్య శ్రవ్య మాధ్యమం (టి.వి.)-సృజనాత్మక రచనలు

**13.0. లక్ష్యం:**

దృశ్య శ్రవ్య మాధ్యమమైన టెలివిజన్‌లో ప్రసారమయ్యే సృజనాత్మక రచనలకు రాసే విధానాన్ని తెలియపరచడం.

**విషయ క్రమం:**

**13.1. సృజనాత్మక విభాగం**

**13.1.1. కళారూప కార్యక్రమాలు**

**13.1.2. నాటకం లేదా నాటిక**

**13.1.3. లఘుచిత్రాలు**

**13.1.4. రూపకం**

**13.1.5. డాక్యుమెంటరీలు**

**13.1.6. యానిమేషన్ చిత్రాలు**

**13.1.7. టెలిఫిల్మ్‌లు**

**13.2. సినిమా పాటలు, సన్నివేశాలతో కూర్చిన రచనలు**

**13.3. రాదగిన ప్రశ్నలు**

**13.4. ఆధార గ్రంథాలు**

ఇతర మాధ్యమాలలో వలె టెలివిజన్ మాధ్యమం కార్యక్రమాలలో కూడా అనేక రూపభేదాలుంటాయి. నిర్మాణంలో ఏ విధమైన సృజనాత్మకతను ప్రదర్శించవలసిన అవసరం లేకుండా ఆ కార్యక్రమంలో పాల్గొనేవారి ప్రతిభపైన, వారు అందించే సమాచారంపైన ఆధారపడి నిర్మించే కార్యక్రమాలను ప్రవచన విభాగం క్రింద చేరుస్తారు. ఈ ప్రవచన విభాగంలో ప్రసంగం, పరిచయం, అభిప్రాయ వేదిక, చర్చ వంటి కార్యక్రమాలుంటాయి. ఇంక మరొక విభాగం సృజనాత్మక విభాగం. ఈ కార్యక్రమాల నిర్మాణంలో సృజనాత్మకత తప్పనిసరి. ఈ విభాగంలో కళారూప కార్యక్రమాలు, నాటకం లేదా నాటిక, లఘుచిత్రం, రూపకం, డాక్యుమెంటరీ, ఏనిమేషన్ చిత్రం, తోలు బొమ్మలాటలు / తొడుగు బొమ్మలాటలు , మేగజైన్ షోస్ వంటివి వస్తాయి.

## 13.1. సృజనాత్మక విభాగం:

ఈ విభాగంలో పైన చెప్పిన ఎనిమిది ఉపవిభాగాలుంటాయి.

### 13.1.1. కళారూప కార్యక్రమాలు:

ఆలంకారిక శాస్త్రాలలో చెప్పబడిన 64 కళలలో ఒక కళను ఎంచుకొని, ఆ కళారూపం మాధ్యమంగా కార్యక్రమాన్ని రూపొందిస్తారు. ఈ ప్రక్రియలో అనేక కళారూపాలు చోటుచేసుకుంటాయి. ఉదాహరణకు శాస్త్రీయ సంగీతం, శాస్త్రీయ

నృత్యం, లలిత సంగీతం, జానపద సంగీతం, జానపద నృత్యాలు, నృత్య రూపకాలు, సంప్రదాయ కళలు మొదలైనవి. ఇవి ప్రవచన విభాగ కార్యక్రమాలలాగా ఉండవు. వీటిని నిర్మించటానికి సృజనాత్మకత అవసరం. ఆ కళారూపాలకున్న ఆకర్షణకు సృజనాత్మకత జోడిస్తే ఇంకా ఎక్కువగా ప్రేక్షకులను ఆకట్టుకుంటాయి. టి.వి. కార్యక్రమాలను నిర్మించే నిర్మాత సమర్థతపై ఆధారపడి ఈ కార్యక్రమాలు రక్తికడతాయి. ఇక్కడ నిర్మాత అంటే సినీ నిర్మాతలాంటివాడు కాదు, అంటే డబ్బు ఖర్చుపెట్టేవాడు కాదు. టి.వి. రంగంలో నిర్మాత అంటే దర్శకుడు. ఒక కార్యక్రమాన్ని తన తెలివితేటలతో, సృజనాత్మకంగా నిర్మించేవారిని నిర్మాత అంటారు.

లలిత కళారూప కార్యక్రమాల విషయం చూస్తే ఈ కళారూపాలను అన్నిటిని, అన్ని విషయాలకు ఉపయోగించలేరు. ఉదాహరణకి ఒక శాస్త్రీయ సంగీత కార్యక్రమాన్ని ఆ అంశంలో అభిరుచి ఉన్నవారికి, ఒక వినోదాత్మక కార్యక్రమంగా అందించగలమే తప్ప ఒక సందేశాత్మక కార్యక్రమాన్ని రూపొందించలేము. అలాగే శాస్త్రీయ నృత్య కార్యక్రమమైనా అంతే. కొన్ని కళారూపాలను మాత్రం సందేశాలు ఇవ్వటానికి సమర్థవంతంగా ఉపయోగించుకోవచ్చు. సంప్రదాయ కళారూపమైన హరికథల ద్వారా, జానపద కళారూపాలైన బుర్రకథలు, ఒగ్గు కథల ద్వారా సందేశాన్ని అందించవచ్చు. సమాజంలో ఉన్న అనేక సమస్యలకు పరిష్కారాలను ఈ కళారూపాల ద్వారా అందించవచ్చు. వయోజన విద్య, స్త్రీ విద్య, కుటుంబ సంక్షేమం, ప్రభుత్వ సంక్షేమ పథకాలు, పౌరహక్కులు వంటి అనేక అంశాలపై అవగాహన కలిగించవచ్చు. అలాగే లలిత, జానపద సంగీతం ద్వారా ప్రజలను చైతన్యపరచవచ్చు. ఈ కళారూపాల కార్యక్రమాల ద్వారా ప్రజలకు కళల పట్ల అవగాహన, ఆసక్తి కలిగించటమేగాక ఆ కళలను కాపాడుకోవటానికి ప్రేరణ కలిగించవచ్చు. మన కళల గొప్పదనాన్ని తెలియజేయటమే కాక అటు సందేశాన్ని ఇటు వినోదాన్ని అందించవచ్చు.

**13.1.2. నాటకం లేదా నాటిక:**

టి.వి. కార్యక్రమ నిర్మాణ ప్రక్రియ దృష్ట్యా నాటకానికి నాటికకు భేదం కనిపించదు. ఎందుకంటే ఈ రెండింటి నిర్మాణ సంవిధానం ఒకే విధంగా ఉంటుంది. "నాటకాంతంహి సాహిత్యం" అని సాహిత్యంలో నాటకానికి పెద్దపీట వేశారు. ఒక ఇతివృత్తం లేదా ఒక సంఘటన ఆధారంగా కొన్ని పాత్రలు సూత్రధారులుగా నాటకం రూపొందింది. నిత్య జీవితానికి అత్యంత సన్నిహితంగా ఉండే ప్రక్రియ ఇది. నాటకం ద్వారా ప్రేక్షకులకు చెప్పవలసిన విషయాన్ని అతి ప్రతిభావంతంగా చెప్పవచ్చు. నాటకంలో రచనాపరంగా వచ్చే సంభాషణలతో పాటు అందులోని పాత్రధారుల ఆహార్యం, ఇంకా సహజంగా ఉండే లొకేషన్లు, సెట్లు వంటివాటి వలన సహజ వాతావరణాన్ని సృష్టించడం ద్వారా నాటకాన్ని ప్రజలకు అత్యంత సన్నిహితంగా తీసుకొని వెళ్ళవచ్చు. దాని ద్వారా ప్రేక్షకుల హృదయాలలో ప్రతిభావంతంగా ముద్రవేయవచ్చు. ఈ ప్రక్రియాపరంగా మనం నిర్మించ దలుచుకున్న కార్యక్రమానికి పరిధులు విధించుకోనవసరంలేదు. దృశ్య సంబంధంగా గానీ, ఆహార్యం విషయంలోగానీ, సర్వసాధారణంగా చూపలేని అంశమంటూ ఉండదు. కనుక పరిధులు విధించుకోనక్కరలేదు. ఇంత స్వేచ్ఛ ఉన్నా నిర్మాణపరంగా కొన్ని పరిమితులు తప్పనిసరి అవుతాయి.

నాటకం నిర్మాణం విధానంలో స్పష్టమైన ఆచరణ విధానాన్ని ప్రతి నిర్మాత ఏర్పాటుచేసుకోవాలి. ఈ రకమైన కార్యక్రమాల నిర్మాణం కూడా ప్రధానంగా రెండు రకాలుగా చేయవచ్చు. ఒకటి లోకేషన్లలో నిర్మించడం, రెండు స్టూడియోలో నిర్మించడం. ఈ రెండు పద్ధతులే కాకుండా కొంత లొకేషన్లలో, కొంత స్టూడియోలో నిర్మించే పద్ధతి కూడా కలదు.

లొకేషన్లలో నాటకాన్ని చిత్రీకరించేటప్పుడు, ఆ ప్రదేశాన్ని జాగ్రత్తగా పరిశీలించి నిర్ణయం తీసుకోవాలి. కథలోని ఇతివృత్తం, ఆ సన్నివేశం జరిగే ప్రదేశం, కథాపరంగా పాల్గొంటున్న పాత్రల ఆర్థిక సాంఘిక పరిస్థితుల స్థాయి, వీటన్నిటినీ దృష్టిలో ఉంచుకొని లొకేషన్లను నిర్ణయించాలి. లేకపోతే చిత్రీకరణం తరువాత చాలా ఇబ్బందులు ఎదుర్కోవలసి వస్తుంది. ఉదాహరణకు పౌరాణిక నాటకాన్ని లొకేషన్‌లో చిత్రీకరించేటప్పుడు ఆధునిక కాలంలో ఉన్న ఎలక్ట్రిక్ స్థంభాలు, విద్యుద్దీపాలు ఫోన్‌లు, కంప్యూటర్లు, స్కూటర్లు, కార్లు వంటి ఆధునిక వాహనాలు ఫ్రేమ్‌లో కనబడకుండా చాలా జాగ్రత్త వహించాలి. అట్లాంటివి ఏమైనా కనిపిస్తే నాటకం అపహాస్యం పాలవుతుంది.

ఈ ఇబ్బందులన్నీ లేకుండా ఉండాలంటే స్టూడియోలో నాటకాన్ని నిర్మించడం మంచి పద్ధతి. నాటకం ఇతివృత్తం, నాటకంలోని పాత్రల ఆర్థిక సాంఘిక స్థాయిననుసరించి సెట్‌ను ప్లాన్ చేసుకోవడం అవసరం. ఆహార్యం, వేషధారణ వంటి వాటిలో కూడా ముందే జాగ్రత్తలు తీసుకోవాలి. వేషధారణ పాత్రోచితంగా ఉందో, లేదో ముందే సరిచూసుకోవాలి. శబ్దం విషయంలో కూడా స్టూడియోలో నాటకం నిర్మించ తలపెట్టినప్పుడు పాత్రల సంభాషణలు యధాతథంగా రికార్డ్ చేయవచ్చు. అప్పుడు ఎలాంటి ఇబ్బందులు కలుగవు. లొకేషన్లలో నిర్మించే నాటకాలకు డబ్బింగ్ అవసరం అవుతుంది. ఈ డబ్బింగ్ వలన శబ్దంతో మరింత స్పష్టత ఏర్పడి దృశ్యం రాణిస్తుంది. కృత్రిమ వాతావరణంలో నాటకం నిర్మిస్తే సంఘటన లేదా సన్నివేశం ఏ సమయంలో జరుగుతుంది. అది రాత్రిపూటా, పగలా అనేది నిర్ణయించుకొని దానికి తగినవిధంగా లైటింగ్ గురించి కెమెరామెన్‌తో సంప్రదించి ముందుగానే నిర్ణయించుకోవాలి.

నాటక రచయిత, నిర్మాత లేదా దర్శకుడి మనసులోకి పరకాయ ప్రవేశం చేసి కార్యక్రమ స్వరూపాన్ని తెలుసుకొని దానికి తగిన విధంగా రాయాలి. రచయిత రాసేటప్పుడు దృశ్య మాధ్యమానికి రాస్తున్నామనే విషయం గుర్తుంచుకోవాలి. అనవసరమైన వర్ణనలు రాయనవసరం లేదు. ఆ పని కెమెరా చెస్తుంది. దృశ్యాన్ని, సన్నివేశాన్ని వర్ణించవలసి వచ్చినా టి.వి. కోసం అంటే బుల్లితెర కోసం రాస్తున్నామని గుర్తుంచుకోవాలి. అందులో చూపలేని విషయాలను పరిహరించాలి. ఉదాహరణకు: వెయ్యి ఏనుగులు ఒక్కసారిగా ఘీంకరిస్తూ వీరుడిని చుట్టుముట్టాయి అని రాస్తే ఒకేసారి వెయ్యి ఏనుగులను సంపాదించడం, ఒకసారి వాటిని చూపడం కష్టమైన పని.

అలాగే సంభాషణాపరమైన సన్నివేశాన్ని రాసేటప్పుడు రచయిత కొన్ని అంశాలను గుర్తుంచుకోవాలి. ఉదాహరణకు "కమల హాలులో కూర్చుని చదువుకుంటుంది. అప్పుడే అక్కడకు వచ్చిన రామారావుని ఆమె గమనించలేదు. లోపలికి వచ్చిన అతడు ఆమెను పలకరించలేదు. మౌనంగా నిల్చుని కొన్ని నిముషాల తర్వాత ఆమెను పలకరించాడు". ఇలాంటి రచన చేయనవసరం లేదు. కమల చదువుకోవడం, రామారావు రావటం ఇవన్నీ కెమెరా దృశ్యంగా చూపిస్తుంది కదా.

రచయిత తన రచనను కాగితం మీద రాయాలి. సన్నివేశంతో కనిపించే పాత్రలు, వాటి ఆహార్యం, కదలికలు కనిపించే వస్తువుల వివరాలు, ఆ పాత్రలో ప్రవర్తించవలసిన విధానం ఎడమవైపు రాయాలి. పాత్రలు మాట్లాడే సంభాషణలు కుడివైపు సగభాగంలో రాయాలి. దీనివలన చిత్రీకరణ సమయంలో ఆ సన్నివేశంలో ఏ ఏ పాత్రలు ఉన్నాయి. సన్నివేశం ఏ సమయంలో ఏ ప్రాంతంలో జరుగుతుందో ఆ పాత్రలు ఏ ఏ మాటలు మాట్లాడుతాయి, ఒక పాత్ర మాట్లాడేటప్పుడు, సన్నివేశానికి అనుగుణంగా ఇతర పాత్రలు ఏవిధంగా ప్రవర్తించాలి, ఇలాంటి అంశాలన్నిటినీ నిర్మాత సులభంగా గ్రహించే విధంగా రాయాలి. చిత్రీకరణ సమయంలో పొరబాట్లు జరిగే అవకాశం ఉండదప్పుడు.

**ఉదాహరణ:**

| దృశ్యం | | శ్రవ్యం |
|---|---|---|
| అదొక పెద్ద బంగళా, ఆ బంగళా ఆవరణలోకి ఒకొకరు దూసుకొని వచ్చింది. పోర్టికోలో ఆగింది. నల్లసూటు, నల్ల బూట్లు, నల్ల కళ్ళద్దాలు ధరించిన ఒక నడివయస్కుడు ఆ కారులోంచి దిగాడు. ఎదురుగా ఉన్న మెట్లెక్కి లోపలికి వెళ్ళబోతుంటే, లోపల్నుంచి వచ్చిన సునీత అతడికి మెట్ల మీదనే ఎదురుపడింది. ఆమె చేతిలో పుస్తకాలు ఉన్నాయి. | | |
| | వ్యక్తి: | హాయ్ సునీతా ! డాడీ ఉన్నారా? |
| కళ్ళజోడు తీసి జేబులో పెట్టుకొంటూ అడిగాడు. | | |
| | సునీత: | ఉన్నారు అంకుల్, మేడ మీద ఉన్నారు. |
| ఆమె చకచకా మరో రెండు మెట్లు దిగింది. | | |
| | వ్యక్తి: | ఎక్కడికి కాలేజీకా? |
| | సునీత : | కాదు అంకల్, మా ఫ్రెండ్ ఇంటికి. రేపట్నుంచి పరీక్షలు, చదువుకుందామని వెళ్తున్నాను. |
| ఆమె మెట్లు దిగి వెళ్ళిపోయింది. ఆ వ్యక్తి క్షణం సేపు ఆమె వెళ్ళిన వంక చూసి లోపలికి వెళ్ళాడు. | | |

ఈ ఉదహరించిన సన్నివేశంలో ఈ క్రింది అంశాలు తెలుస్తాయి.

అ) ఆ సన్నివేశంలో రెండు పాత్రలుంటాయి. ఒకటి నడి వయస్సున్న వ్యక్తి పాత్ర, రెండవది ఒక యువతి పాత్ర.

ఆ) ఆ సన్నివేశం ఒక బంగళా ముందు పోర్టికోలో జరిగింది.

ఇ) ఆ సన్నివేశం చిత్రీకరించడానికి కారు, నల్ల సూటు, నల్ల బూట్లు, నల్ల కళ్ళజోడు, కొన్ని పుస్తకాలు అవసరమని తెలుస్తుంది.

ఈ) అంతేకాకుండా తరువాతి సన్నివేశం మేడ మీద గదిలో జరుగుతుందని, సునీత తండ్రి పాత్ర ఆ సన్నివేశంలో ఉంటుందని కూడా అదనంగా తెలుస్తుంది.

కాబట్టి ఈ విధంగా స్క్రిప్టును తయారుచేసుకోవటం వలన చిత్రీకరణ సులభమవుతుంది. సన్నివేశాన్ని ఎలా రూపొందించాలో నిర్మాతకు అర్థమవుతుంది. తనతోపాటు ఇతర సిబ్బందికి తెలుస్తుంది. టెలివిజన్ కార్యక్రమ నిర్మాణంలో ఇది అత్యంతావశ్యకమైన దశ. దీని తర్వాత ప్లానింగ్ విభాగంలో రచయిత అందించిన స్క్రిప్టు ఆధారంగా ఏ ఏ లొకేషన్లు చిత్రీకరణకు అవసరమో, ఏ సన్నివేశాన్ని ఏ లొకేషన్లలో చిత్రీకరించాలో, ఎలాంటి సెట్‌ని రూపొందించుకోవాలో ఆ సెట్‌లో ఏ ఏ వస్తువులు అవసరమో, వాటిని ఎలా సమకూర్చుకోవాలో అంచనా వేసుకొని వాటన్నిటిని రాసుకోవాలి. ఆ తర్వాత

నటీనటులను ఎంపిక చేసుకోవాలి. వారికవసరమైన దుస్తుల కొరకు కాస్ట్యూమ్ డిజైనర్‌తో, మేకప్‌మెన్‌తో చర్చించాలి. నటీనటులకు సన్నివేశాన్ని వివరించాలి. చిత్రీకరణప్పుడు నటీనటుల నుంచి తను ఆశించిన నటనను నిర్మాత రాబట్టాలి. అలా రాబట్టాలంటే వారికి కార్యక్రమం పట్ల పూర్తి అవగహన కల్పించాలి.

ఈ ప్లాన్ అయిన తర్వాత చిత్రీకరణ జరుగుతుంది. ఈ చిత్రీకరణ కోసం కెమెరా లైట్లు, రికార్డింగ్ యూనిట్, సాంకేతిక నిపుణులు, నటీనటులు, మిగిలిన సభ్యులు అందరూ లొకేషన్‌కు చేరాలి. అందుకు అవసరమైన ట్రాన్స్‌పోర్ట్ అవసరాలు ఏర్పాటు చేసుకోవాలి. చిత్రీకరణలో అన్ని శాఖలవారు పనిచేసినా ముఖ్యంగా దర్శకుడు, కెమెరామెన్‌ల పాత్ర ఎక్కువగా ఉంటుంది. కెమెరామెన్‌కు పూర్తిగా వివరించాలి. కెమెరామెన్‌కు పూర్తి అవగాహన ఉన్నప్పుడే దర్శకుడు కోరిన విధంగా దృశ్యం వస్తుంది. దర్శకుడు ఊహించిన దానిని కెమేరామేన్ కెమెరా సహాయంతో తెరకెక్కించడం ఎంతో ప్రతిభతో కూడుకున్న పని. దర్శకుడు తాను సిద్ధం చేసుకున్న షూటింగ్ స్క్రిప్ట్‌లోని సన్నివేశాన్ని ఎన్ని షాట్స్‌గా విభజించి చిత్రీకరించదలిచాడో కెమెరామెన్‌కు వివరించాలి. ప్రతి సన్నివేశాన్ని వీలైనన్ని ఎక్కువ షాట్స్‌గా విభజించి చిత్రీకరిస్తే చక్కటి ఫలితమొస్తుంది. ఒక సన్నివేశం మొత్తాన్ని కెమెరాను స్థిరంగా వుంచి ఒకే షాట్‌గా చిత్రీకరిస్తే అది పేలవంగా ఉంటుంది. అదే సన్నివేశాన్ని అనేక షాట్లుగా చిత్రీకరిస్తే దృశ్యాలు బాగా వస్తాయి.

ఉదాహరణకు పైన ఉదహరించిన సన్నివేశమే తీసుకుంటే దానిని ఈ క్రింది షాట్లుగా విభజించుకోవచ్చు.

అ) రోడ్డు మీదకు కెమెరాను తీసుకెళ్ళి రోడ్డుకి అటువైపు నుంచి గాని లేదా చిత్రించదలుచుకున్న బంగళా ఎదురింటి నుండి గాని బంగళాను లాంగ్ షాట్‌లో చూపడం.

ఆ) కెమెరాను బంగళా పోర్టికోలో అమర్చి బంగళా ముందు ఉన్న గేటును లాంగ్ షాట్‌లో చూపటం. అలా గేటును చూపుతున్నప్పుడు గేటులోకి ఒక కారు వేగంగా ప్రవేశించటం.

ఇ) బంగళా పోర్టికోను మాత్రమే చూపే షాట్.

ఈ) లోనికి ప్రవేశించిన కారును, మిడ్ లాంగ్ షాట్‌లో కారును అనుకరిస్తూ ఉంటే కారు వచ్చి పోర్టికోలో ఆగటం.

ఉ) కారుకు ఎదురుగా ఉన్న కెమెరా చిన్నగా పక్కకి జరిగి కారు డోరును క్లోజప్‌లో చూపడం

ఊ) పోర్టుకో మెట్ల మీద కెమెరా అమర్చి, పోర్టికోలో ఆగిన కారును లాంగ్ షాట్‌లో చూపుతున్నప్పుడు కారు డోర్ తెరుచుకోవడం

ఋ) కెమెరాను నేలకు దగ్గరగా అమర్చి, తెరుచుకున్న కారు డోర్ క్రింద నుంచి, నల్లటి బూటు కాలు నేలమీద ఆనినట్లు క్లోజప్‌లో చూపడం

ౠ) లాంగ్‌షాట్‌లో వ్యక్తి కారు నుంచి క్రిందకు దిగడం

ఎ) క్లోజప్‌లో నల్ల కళ్ళజోడు వ్యక్తి ముఖం చూపడం

ఏ) మిడ్ లాంగ్ షాట్‌లో ఆ వ్యక్తి కారు దగ్గర నుంచి పోర్టికో మెట్లపైకి వెళ్ళటం

ఐ) పుస్తకాలు పట్టుకొని సునీత చకచకా బయటకు రావటం లాంగ్‌షాట్

ఒ) అతను ఆమెను ప్రశ్నించేటప్పుడు మిడ్ లాంగ్ షాట్

ఓ) సునీత అతనిని చూడటం, గుర్తుపట్టడం క్లోజప్‌లో చూపడం

ఔ) ఉన్నారు అంకుల్ అని సునీత చెప్పేటప్పుడు లొకేషన్‌లోని ఇద్దరు కళాకారులు ఒకేసారి కనిపించేలా టూషాట్‌లో చూపటం

దాదాపుగా ఒక్క సన్నివేశాన్ని 20 షాట్‌లుగా విభజించి తీయవచ్చు. సృజనాత్మకతకు ఇది ఒక మార్గమవుతుంది. ఇలానే తియ్యాలనే నియమమేమి ఉండదు. కార్యక్రమ నిర్మాతల సృజనాత్మకతను అనుసరించి రకరకాల సన్నివేశాలు చిత్రీకరించబడతాయి. అయితే ప్లానింగ్ సరిగ్గా ఉండాలి. ఒక షాట్‌కి మరొక షాట్‌కి నటీనటులు వస్త్రధారణలో తేడా లేకుండా చూసుకోవాలి. చాలా చిన్నచిన్న విషయాలు కూడా గుర్తుంచుకోవాలి. అప్పుడే కంటిన్యుటీ (కొనసాగింపు) దెబ్బతినకుండా ఉంటుంది. ప్లానింగ్ సరిగా లేకపోతే చిత్రీకరణలో పొరబాట్లు జరుగుతాయి.

చిత్రీకరణ తరువాత ఎడిటింగ్, డబ్బింగ్ వంటివి జరుగుతాయి. ధ్వని ప్రధానమైన స్పెషల్ ఎఫెక్ట్‌ను సన్నివేశానికి సరిపోయే నేపథ్య సంగీతాన్ని జోడిస్తారు. దీనిని రీ-రికార్డింగ్ అంటారు. ఉదాహరణకు కార్ డోరు తీసుకొని వ్యక్తి దిగేటప్పుడు డోరు తీసిన శబ్దాన్ని వినిపించడం, మెట్లు ఎక్కుతున్నప్పుడు బూట్ల శబ్దం వినిపించడం. ఒకవేళ విషాద సన్నివేశమైతే అటువంటి సంగీతాన్ని వినిపించడం వంటివి చేస్తారు. దీని కారణంగా సన్నివేశం రక్తికట్టి ప్రేక్షకులలో రసానుభూతి రెండింతలవుతుంది. నాటకాలను రికార్డ్ చేసేందుకు ఒక కెమెరాను వాడటమే మంచింది. అవసరమైన విధంగా లైటింగ్ చేసుకొని ప్రతి దృశ్య భాగాన్ని కావలసిన రీతిలో చిత్రీకరించడానికి వీలుంటుంది. అలాగే శబ్ద గ్రహణానికి కూడా ఒక మైక్రోఫోన్‌తో రికార్డు చేస్తే రికార్డింగ్‌లో తేడాలు కనిపించవు. అయితే ఒక్క కెమెరాతో రికార్డు చేసినప్పుడు సమస్యలు తక్కువ అయినా ఎడిటింగ్‌కి ఎక్కువ సమయం కేటాయించమని వస్తుంది. అందువలన అవసరాన్నిబట్టి, సందర్భాన్నిబట్టి అందుబాటులో ఉన్న సదుపాయాల ననుసరించి దర్శకుడు నిర్ణయాలు తీసుకోవాలి.

**13.1.3. లఘు చిత్రాలు:**

లఘుచిత్రాన్ని టి.వి. పరిభాషలో "క్విక్కీ" అని వ్యవహరిస్తుంటారు. ఒకటి రెండు నిముషాల్లోనే ఒక విషయాన్ని ప్రేక్షకులతో ఒక ఆలోచన రేకెత్తించే విధంగా చెప్పడానికి ఈ ప్రక్రియ ఉపయోగపడుతుంది గర్భిణీ స్త్రీల ఆరోగ్య పరిరక్షణ, పసిపిల్లలకు పోలియో డ్రాప్స్ ఇవ్వటం, మోటార్ సైకిళ్ళు నడిపేటప్పుడు హెల్మెట్ల అవసరం, దేశ సమైక్యత, సాంస్కృతిక సమైక్యత వంటి అంశాలపై ప్రముఖులతో కూర్చిన కార్యక్రమాలను నిత్యం టి.వి.లలో చూస్తుంటాం. ఇవి ఎంతో సమర్థవంతంగా సందేశాన్ని అందిస్తాయి. అందంగా, ఆకర్షణీయంగా, ప్రతిభావంతంగా, ఆలోచన రేకెత్తించే విధంగా విషయాన్ని ప్రేక్షకులకు అందించడానికి ఈ లఘుచిత్రాన్ని మించిన ప్రక్రియ లేనేలేదు. అయితే ఈ లఘు చిత్రాన్ని నిర్మించడానికి ఆలోచన ముఖ్యం. విషయాన్ని గురించిన ఆలోచనను అద్భుతంగా చేయగలగాలి. ఎంత కష్టమైన విషయాన్నైనా అది క్లుప్తంగా వ్యాఖ్యానం, సంభాషణలు, చాలా వరకు తగ్గించి కేవలం దృశ్యం చూస్తూనే దానిని గురించి ప్రతి ఒక్కరూ ఆలోచించే విధంగా ఈ లఘు చిత్రానికి రూపకల్పన చేయాలి. రాసిన అతి తక్కువ మాటలు సూటిగా ప్రేక్షకుడి హృదయాన్ని తాకాలి, ఆలోచింపజేయగలగాలి. అప్పుడే లఘుచిత్రం స్థాయి పెరుగుతుంది.

ఈ ప్రక్రియలో ఏ తరహా రూపకం నిర్మించదలిచారో ఒక నిర్ణయానికి రావాలి. అది నృత్య రూపకమా, సాహిత్య రూపకమా, డాక్యుమెంటరీ రూపకమా, వ్యక్తి ప్రధానమా, విషయ ప్రధానమా అనేది నిర్ణయించుకోవాలి. నృత్య రూపకం

అయినప్పుడు, భువన విజయం వంటి సాహిత్య రూపకమైనప్పుడు ముందుగానే కార్యక్రమం మొత్తాన్ని రిహార్సల్స్ వేసి చూడాలి. కళాకారుల వివిధ కదలికలను, భంగిమలను రాసుకొని ఉండాలి. ప్రధాన పాత్ర అభినయం, ఇతర పాత్రలు ఆ సమయంలో స్పందించిన తీరు రాసుకోవాలి. వీటిని యాక్షన్ షాట్స్, రియాక్షన్ షాట్స్‌గా విభజించి చిత్రించాలి. ఒక వేదిక పైన గానీ, రంగస్థలం మీద గాని ఈ ప్రదర్శన జరగాలి. దానిని చిత్రీకరించాలి. ఒక విషయపరమైన, వ్యక్తిగతమైన డాక్యుమెంటరీ రూపకాన్ని నిర్మించేటప్పుడు ఎంత వాస్తవాన్ని చెప్పాలి, ఏ మేరకు కల్పనలు జోడించాలో ముందుగానే రాసుకోవాలి. అవసరమైన దృశ్య సాధనాలు (విజువల్ మెటీరియల్) ముందే నిర్ణయించాలి. అప్పుడే రూపకాలు రాణిస్తాయి.

ఉదాహరణకు ప్రముఖ సినీ నటుడు అమితాబ్‌బచ్చన్ గారి చేత పోలియో చుక్కలపై రూపొందించిన లఘు చిత్రాలు అందరికి పరిచితమే. “దో బూంద్ జిందగీకి” – రెండు చుక్కలు జీవితానికి అనేది ఒకటి నుంచి ఐదు సంవత్సరాలలోపు పిల్లలకి ప్రతి సంవత్సరం, ప్రతిసారి పోలియో చుక్కలు వేయించాలి అనే విషయాన్ని ఎంతో సమర్ధవంతంగా తెలియజేసింది. ప్రతి సంవత్సరం ఈ లఘుచిత్రంలోని దృశ్యాలను మార్చి పోలియో చుక్కలు వేయించవలసిన ఆవశ్యకతను సమర్ధవంతంగా అమితాబ్ బచ్చన్ గారి మాటలతో చెప్పించినా ‘దో బూంద్ జిందగీకి” అనేది మాత్రం మార్చకపోవటం అది ఎంతగా ప్రజలలోకి వెళ్ళిందో తెలియజేయడానికి నిదర్శనం.

అలాగే ఇంకొక ఉదాహరణ 18 సంవత్సరాల లోపు పిల్లలకి మోటారు వాహనాలు నడపడానికి ఇవ్వకూడదని, అలా ఇస్తే అది వారి ప్రాణాలకే ముప్పు కలిగిస్తుందని తెలిపే లఘుచిత్రంలోని “బైక్ హైతో లైఫ్‌హై” అనే పిల్లవాడి మాట మర్చిపోలేము.

NACO ద్వారా ఒక టి.వి. ఛానల్ గర్భిణీ స్త్రీలను HIV పరీక్షను ప్రోత్సహించే క్విక్‌ని రూపొందించారు. ఆఫీసుని కూడా ఆ గర్భిణీ కోసం రెండవ ఇంటిలా అన్ని జాగ్రత్తలతో ఆఫీసు సిబ్బంది తీర్చిదిద్దడం చూపిస్తారు. అది చూస్తుంటే గర్భిణీ స్త్రీ కే కాదు చూసే ప్రేక్షకులకి మనసు పులకిస్తుంది. వీటన్నిటిని మించింది HIV టెస్ట్ అని చెబుతారు. బిడ్డ ఆరోగ్యం కోసం హెచ్ఐవి టెస్ట్ తప్పనిసరి అనే సందేశాన్నిస్తారు.

### 13.1.4. రూపకం:

నృత్యాన్ని ప్రధానంగా ఎంచుకుని ఒక ఇతివృత్తాన్ని ఆధారం చేసుకుని, ఒక సందేశాన్ని ప్రేక్షకులకు అందించే ప్రక్రియను నృత్య రూపకం అంటారు. నృత్యం లేకుండానూ రూపకం నిర్మించవచ్చు. ఇవేకాక సంప్రదాయ కళారూపాలు, సాహితీ రూపకాలు ఈ కోవలోకే వస్తాయి. రూపకాలు అనేక రూపాలలో ఉంటాయి. రూపక రచనకు కవితాత్మకంగా రాయగలగడం అవసరం. సంగీతం, నృత్యాలకు సాహిత్యం ప్రాణం పోస్తుంది.

ఉదాహరణకు “ఎందరో మహానుభావులు” అని వాగ్గేయకారులపై రూపొందించిన రూపకం ప్రేక్షకులను అలరిస్తుంది. అలాగే అస్పృశ్యతను నిరసిస్తూ రవీంద్రనాథ్ ఠాగూర్ రచించిన “చండాలిక” ను తెలుగులోకి అనువదించి దానికి పాటలు, సంగీతం, నృత్యం చేర్చి ‘చండాలిక’ నృత్య రూపకంగా ప్రదర్శించినప్పుడు అది ఆనందాన్ని, సందేశాన్ని అందించింది.

### 13.1.5. డాక్యుమెంటరీలు:

డాక్యుమెంటరీలు, రూపకాలు తోబుట్టువుల్లాంటివి. ఈ రెండిటి మధ్య ముఖ్యమైన భేదం రూపకాలలో కల్పన, సృజనాత్మకత ఎక్కువగా ఉంటుంది, డాక్యుమెంటరీలలో అవి ఉండవు. ముఖ్యంగా కల్పనకు చోటివ్వకుండా వాస్తవాలను యధాతథంగా చిత్రించడం డాక్యుమెంటరీల ప్రధాన లక్షణం. అందుకే వీటిని “సాక్షి చిత్రాలు’ అని కూడా పిలుస్తారు. ఈ

డాక్యుమెంటరీలను వ్యక్తుల మీద, వ్యవస్థ మీద, సంస్థల మీద నిర్మిస్తారు. ఎంపిక చేసుకున్న అంశాన్ననుసరించి, దానిని నిర్మించే నిర్మాతకు దానిపై ఉన్న అవగాహనను అనుసరించి డాక్యుమెంటరీ స్థాయి పెరుగుతుంది. సామాన్యుడు కూడా విషయాన్ని సమగ్రంగా తెలుసుకోవాలంటే డాక్యుమెంటరీకి మించిన ప్రక్రియ లేదు. డాక్యుమెంటరీ నిర్మాణం చాలా కష్టమైనది. ఎంచుకున్న అంశంపై పూర్తి అవగాహన ఉండాలి. కల్పనలకు ఏమాత్రం అవకాశం ఉండదు. కనుక విషయాన్ని ఆకర్షణీయంగా చెప్పగలిగిన నేర్పు ఉండాలి. ఈ లక్షణమే డాక్యుమెంటరీకి గుర్తింపు తెస్తుంది.

సర్వసాధారణంగా ఈ డాక్యుమెంటరీలు ఒక కర్మాగారం గురించో, ఒక ప్రాజెక్ట్‌ను గురించో, ఒక వ్యక్తి గురించో, ఒక వ్యవస్థ గురించో, ఒక సుప్రసిద్ధ కళారూపం గురించో లేదా ప్రముఖ దేవాలయం గురించో, ప్రసిద్ధ క్షేత్రం గురించో ఇలా ఏదో ఒక అంశంపై నిర్మిస్తారు. ముందు ఎలాంటి డాక్యుమెంటరీనో నిర్ణయించు కోవాలి. దృశ్య మాధ్యమంలో ఎలా చెప్పాలో ఆలోచించుకొని ప్లానింగ్ చేసుకోవాలి. డాక్యుమెంటరీలు స్టూడియోలో నిర్మించలేం కనుక ఆయా లోకేషన్లను సందర్శించాలి. చిత్రీకరణకు అక్కడున్న వివరాలను, వసతులను గమనించాలి. ఆ ప్రదేశాన్ని, ఆ వ్యక్తుల్ని ప్రేక్షకుడు ప్రత్యక్షంగా కలిసిన అనుభూతిని కలిగించే విధంగా డాక్యుమెంటరీలు రూపొందించినప్పుడు అవి కలకాలం గుర్తుండిపోతాయి.

ఉదాహరణకు D.W. డాక్యుమెంటరీగా "India's Prostitution Villages" పై వచ్చిన డాక్యుమెంటరీ భారతీయులందరినీ ఆలోచింపజేసింది. అలాగే "Israel - Birth of a State" అని వచ్చిన డాక్యుమెంటరీ ప్రపంచాన్నే ఆలోచింపజేసింది. తెలుగులో వచ్చిన “అంటార్కిటికా” డాక్యుమెంటరీ ఆ ఖండం గురించి ఎన్నో విశేషాలను ప్రేక్షకులకు తెలియజేసింది. అలాగే "Jericho The First City on Earth?" అనే డాక్యుమెంటరీ చూస్తే ఎన్నో విషయాలు తెలుస్తాయి. కానీ ఇటువంటివి ఖచ్చితంగా నిర్ణయించి చెప్పలేము కనుక “?” పెట్టడం తెలివైన పని. “అద్భుత సృష్టి” అని ప్రకృతిలోని జీవజాలం, అడవిలో ఉండే జంతువులను అన్నిటిని చిత్రీకరిస్తూ తీసిన డాక్యుమెంటరీ పిల్లల నుండి పెద్దల వరకు అందరినీ అలరిస్తుంది. పర్యావరణ పరిరక్షణ ఆవశ్యకతను తెలుపుతుంది.

ఇలాంటి డాక్యుమెంటరీలు కలకాలం గుర్తుండిపోతాయి. ప్రేక్షకులలో అనేక విషయాలు తెలుసుకోవాలి అనే ఆసక్తిని పెంపొందిస్తాయి. లౌకిక విషయాలపట్ల అవగాహనను కలిగించి వాటి గురించి ఆలోచింపజేస్తాయి. డాక్యుమెంటరీకి తీసుకునే వస్తువు సమస్థల గురించో, ప్రముఖ వ్యక్తుల గురించో సాంఘికమో, రాజకీయమో, సాంస్కృతికమో, వాస్తవ సంఘటనలో, సమస్యలో, జీవన పద్ధతులో, మానవ సంబంధాల్లో ఏదైనా కావచ్చు రాసేటప్పుడు వాస్తవాన్ని చెబుతూనే దానిని సృజనాత్మకంగా, ఆసక్తిదాయకంగా, ఆలోచనను రేకెత్తించే విధంగా రాయాలి. డాక్యుమెంటరీలు నడుస్తున్న చరిత్రకు ప్రతి రూపాలు కనుక జరుగుతున్న సంఘటనను లోతుగా పరిశీలించి, విశ్లేషించి భిన్న దృక్కోణాల నుంచి ఆలోచించి రాయాలి. డాక్యుమెంటరీ చిత్రీకరణ, దానిలోని భావవ్యక్తీకరణ వాస్తవికంగా ఉండాలి. సమస్యలను చిత్రీకరించేటప్పుడు ఆ సమస్యకు సూచించే పరిష్కార మార్గాలు సత్యదూరాలు కాకుండా ఉండాలి. ఒక్కోసారి పూర్వమెప్పుడో జరిగిన సంఘటనలను దృశ్యపరంగా చూపించవలసి వస్తుంది. అలాంటప్పుడు వాస్తవాలను పరిశోధించి ఆ సంఘటనకు రూపురేఖలు కల్పించి నాటకీయంగా ప్రదర్శిస్తారు. డాక్యుమెంటరీ నిజంగా ఒక ప్రక్రియ కాదు, అనేక ప్రక్రియల సమాహారంలాగా ఉంటుంది. అందుకే దీనిని సంఘటిత కార్యక్రమంగా భావిస్తారు. డాక్యుమెంటరీలో సాధారణంగా వ్యాఖ్యానం, ప్రయోక్త, వ్యక్తులతో ఇంటర్వ్యూలు, నిదర్శనాత్మక వివరణలు, ప్రదర్శనాత్మక భాగాలు, గ్రాఫిక్స్, సంగీతం, ధ్వని, శబ్ద సంచయాలు ఉపయోగిస్తారు.

**వ్యాఖ్యానం:**

డాక్యుమెంటరీలలో ఎక్కువ భాగం విషయం వ్యాఖ్యాన రూపంలోనే వ్యక్తీకరిస్తారు. ప్రయోక్త / వ్యాఖ్యాత వివిధ భాగాలకు అనుసంధానకర్తగా వ్యవహరిస్తాడు. దీనివలన ఒక భాగంతో మరొక భాగం జోడించబడి అన్ని అంశాల సమన్వయం, కంటిన్యుటీ దెబ్బతినకుండా ఉంటుంది. వ్యాఖ్యాత కొంతవరకు తన వ్యాఖ్యానాన్ని తెరమీద కనిపిస్తూ చెబుతాడు. ఉపోద్ఘాతం నుండి ఉపసంహారం వరకు ప్రయోక్తపాత్ర ఉంటుంది. తెరమీద ఎక్కువగా కన్పించకుండా చెప్పదల్చుకున్నది దృశ్యపరంగా, దృశ్యసహాయంతో శబ్దరూపంగా, లేకపోతే సంఘటనకు చెందిన వ్యక్తుల ద్వారా తెలిపితే కార్యక్రమం ఆసక్తికరంగా ఉంటుంది.

**వాయిస్ ఓవర్:**

దృశ్యపరంగా విషయం చెబుతూ అవసరమైన దగ్గర నేపథ్య వ్యాఖ్యానం ఉంటుంది. ఇలాంటి వ్యాఖ్యానం కూడా పరిమితంగానే ఉండాలి, కనిపించే దృశ్య ప్రాముఖ్యతను వివరించే విధంగా ఉండాలి.

**ఇంటర్వ్యూలు:**

సంఘటనకు సంబంధించిన వ్యక్తులతో ఇంటర్వ్యూలు పొందుపరుస్తారు. ప్రతిసారీ ప్రశ్నోత్తరాల రూపంలో ఉండకూడదు. ఒకే విషయం గురించి భిన్న వ్యక్తుల అభిప్రాయాలను పొందుపరిస్తే బాగుంటుంది. అలాంటప్పుడు ప్రశ్నను ఒకసారే వ్యాఖ్యాత వ్యాఖానంలో చెప్పి దాని సమాధానాలు పొందుపరచాలి. వినోదాత్మక విషయాలను చిత్రీకరించేటప్పుడు కూడా చెప్పే విధానం ఏకపక్షంగా ఉండకూడదు. అందుకే వ్యాఖ్యానం, ఇంటర్వ్యూలు ఈ రెంటి మధ్య సమతుల్యం ఉండాలి కార్యక్రమం మొత్తం వ్యవధి, చెప్పదల్చుకున్న విషయ ప్రాధాన్యతల ఆధారంగా వీటిని నిర్ణయించాలి. రాసేటప్పుడు వ్యాఖ్యానంలోని చివరి భాగానికి వ్యక్తుల అభిప్రయాలకు పొంతన ఉండేటట్లు చూసుకోవాలి.

**నిదర్శనాత్మక వివరణలు:**

శాస్త్ర సంబంధమైన విషయాలు, ప్రక్రియలు, యంత్ర పరికరాలు, అవి పనిచేసే పద్ధతులు వంటి వాటి కోసం నిదర్శనాత్మక వివరణలు అవసరం. అలాగే పర్వతారోహణ వంటి వ్యాపకాలు కూడా నిదర్శనాత్మకంగా చూపించాల్సి ఉంటుంది. ఇలాంటి వివరణలు ఇచ్చేటప్పుడు ఆయా అంశాలలోని భాగాలు, రూపురేఖలు, అవి పనిచేసే విధానం వివరంగా, స్పష్టంగా చెప్పాలి. అప్పుడే ప్రేక్షకుల దృష్టి వాటిపై కేంద్రీకరిస్తుంది. ఇలాంటి వివరణలు దృశ్యంగానే జరిగినా మాటలు వివరణను బలపరిచేవిధంగా రచన జరగాలి. వివరణలో దృశ్యం ప్రధాన భాగంగా ఉండాలి కానీ మాటలు కాదు. ఇది రచయిత గుర్తుంచుకోవాలి. అవసరమైనంత వరకే మాటలు దృశ్యానికి ముందు తరువాత వస్తాలు చూసుకోవాలి.

**ప్రదర్శనలు:**

కొన్ని డాక్యుమెంటరీలు వ్యక్తిగత నైపుణ్యాలను ప్రదర్శించే విధంగా ఉంటాయి. నృత్యం వంటి అభినయ కళలు, వివిధ కళారూపాలు, హస్తకళల వంటివి ఈ కోవలోకి వస్తాయి. ఉదాహరణకు నృత్యంలో అభినయానికి హావభావాలకు గల సంబంధాన్ని ఆంగికాభినయానికి హస్త ముద్రలకు, పద విన్యాసానికి గల సంబంధాన్ని చూపాలి. రచనలో కూడా అవసరమైనన్ని వివరణలు రాయాలి.

**గ్రాఫిక్స్:**

డాక్యుమెంటరీలలో పాల్గొనే వ్యక్తుల పేర్లను, చిత్రాలను, రేఖాపటాలను, దేశ పటాలను, క్లిష్టమైన ప్రక్రియలను వివరించటానికి ఫ్లో బోర్డ్లు ఉపయోగించాలి. ఇవి ప్రేక్షకుల ఆసక్తిని పెంపొందిస్తాయి. స్క్రిప్టు తయారుచేసేటప్పుడే ఎలాంటి

గ్రాఫిక్స్ వాడాలో ముందుగానే నిర్ణయించుకొని వాటికి అవసరమైన మాటలను స్క్రిప్టులో రాయాలి.

**సంగీతం:**

పరిమితంగా ఉపయోగిస్తే సంగీతం కార్యక్రమానికి చక్కటి నేపథ్యంగా, భావ వ్యక్తీకరణకు సహాయకారిగా, ఒక అంశం నుండి మరో అంశానికి మారేటప్పుడు సహజ పరిణామం అనే అనుభూతి కలిగించడానికి ఉపయోగపడుతుంది.

**ధ్వని, శబ్ద సంచయం:**

కేవలం మాటలే కాకుండా అవసరాన్ని బట్టి ఇతర ధ్వనులు ఉపయోగించాలి. సహజ శబ్దాలు వాడటం వలన సహజత్వం, దర్శనీయత కలుగుతాయి.

ఈ ప్రక్రియలన్నీ దాదాపుగా డాక్యుమెంటరీలలో ఉంటాయి. డాక్యుమెంటరీలు సరైన పద్ధతిలో చిత్రీకరించాలంటే పూర్తి స్క్రిప్టు ఉండాలి. దానిని ఫుల్ పేజీ పద్ధతిలోగాని, స్ప్లిట్ పేజీ పద్ధతిలోగాని రాసుకోవాలి. స్ప్లిట్ పేజి పద్ధతిలో రాసేటప్పుడు ఎడమ భాగంలో దృశ్య సంబంధ వివరాలు, సూచనలు రాయాలి, కుడివైపు వ్యాఖ్యానం, మాటలు రాయాలి. స్క్రిప్టు పూర్తయిన తర్వాత మళ్ళీ ఒకసారి సరిచూసుకోవాలి.

**13.1.6. యానిమేషన్ చిత్రాలు:**

నిర్మించేవారికి కష్టంగా ఉండి చూసేవారికి ఇష్టంగా ఉండే ప్రక్రియ ఇది. తెల్ల కాగితాల మీద గీసే చిత్రాలు నిశ్చల చిత్రాలు. ఆ నిశ్చల చిత్రాలలో చలనం సాధించటమే యానిమేషన్. బొమ్మల ద్వారా మనిషి కదలటం, మాట్లాడటం, కూర్చోవటం, నడవడం వంటివి చేయడం చాలా క్లిష్టమైన పని. అన్ని విషయాలను యానిమేషన్ తీయలేం కనుక యానిమేషన్‌కు తగిన అంశాలను ఎంపిక చేసుకోవాలి. చిన్న పిల్లలకు ఎక్కువ ఆసక్తికరంగా ఉండే ప్రక్రియ కనుక ఇంకా ఎక్కువ జాగ్రత్తగా ఉండాలి. సందేశాన్ని వ్యంగ్యంగా, హృదయానికి హత్తుకునేలా చిత్రించాలి. ఇప్పుడు యానిమేషన్ యుగం నడుస్తుంది. భారీ బడ్జెట్ చిత్రాలలో కూడా కావాలని యానిమేషన్ దృశ్యాలను పెడుతున్నప్పుడు టి.వి.లో ప్రసారమయ్యే యానిమేషన్ కార్యక్రమాలు ఇంకా బాగా ప్రేక్షకులను ఆకర్షిస్తాయని చెప్పటంలో అతిశయోక్తి లేదు. కంప్యూటర్ పరిజ్ఞానం నేడు పెరిగిన కారణంగా యానిమేషన్ కొంతవరకు సులభమైంది. అంతేగాక అత్యంత సహజంగానూ ఉంటుంది.

యానిమేషన్ చిత్రాలు రాసేవారు గుర్తుంచుకోవలసింది. చిత్రానికి, శబ్దానికీ అది ధ్వని అయినా, సంగీతమైనా సంభాషణ అయినా, యానిమేషన్‌తో ఉన్నప్పుడు అది లయాత్మకంగా ఉండాలి. మాటలను సృజనాత్మకంగా, పాత్రకు తగిన కంఠ స్వరాన్ని వాడినప్పుడు కార్టూన్ కథలలోని పాత్రలకు విలక్షణమైన వ్యక్తిత్వాన్ని కల్పించవచ్చు. ఉదాహరణకు మిక్కీమౌస్ వ్యక్తిత్వానికి వాల్ట్ డిస్నీ కంఠస్వరం ఎంతో వన్నె తెచ్చింది. సరైన పద్ధతిలో మితిమించకుండా వాడినపుడు వ్యాఖ్యానం, సంభాషణలు, యానిమేషన్ సీక్వెన్స్ ఏమిటో ప్రేక్షకులకు స్పష్టంగా తెలుస్తుంది. అయితే తెరమీద జరిగే కథనాన్ని మాటల ద్వారా వర్ణించనవసరం లేదు. నిజానికి యానిమేషన్ అనేది ఒక భ్రమ. చిత్రాలు, ధ్వనులు, సంగీతం, సంభాషణలు ఆ భ్రమను కలిగిస్తాయి. సీక్వెన్స్ పూర్తయ్యేవరకు ప్రేక్షకులు ఆ భ్రమలోనే కొనసాగాలి. సమ్మేళనంలో ఏ మాత్రం హెచ్చుతగ్గులున్నా భ్రమ విడిపోతుంది. వ్యాఖ్యానం, సంభాషణలు రాసేవారు గుర్తుంచుకోవలసిన మరో విషయం స్వీక్వెన్స్ దృశ్యంలోకి అతివేగంగా పరిణామం చెందుతుంది. సంభాషణలు ఆ వేగానికి సరిపడేలా ఉండాలి. వేగాన్ని తగ్గించేవిగా ఉండకూడదు. తెర మీద జరుగుతున్న దృశ్య కథనం అవిచ్ఛిన్నంగా ఉండాలి. రాసే సంభాషణలు హాస్య స్ఫోరకంగానైనా, నాటకీయంగానయినా

ఉండాలి. యానిమేషన్ నిర్మాణపు స్క్రిప్టు స్టోరీబోర్డ్ పద్ధతిలో రూపొందించాలి. ప్రతి ఫ్రేమును చిత్రం, శబ్దం, మాటలు, ధ్వని సంకేతాలలో పొందుపరచాలి. యానిమేషన్ కళాకారుడు, దర్శకుడు, రచయిత సమిష్టిగా కృషి చేసినప్పుడే మంచి యానిమేషన్ చిత్రాలు తీయబడతాయి.

**13.1.7. టెలిఫిల్మ్‌లు:**

ప్రేక్షకుల మనోల్లాసానికి ఉపయోగపడే టి.వి. కార్యక్రమాలలో టెలిఫిల్మ్ ఒకటి. టెలివిజన్ కోసం ప్రత్యేకంగా రాసిన చిత్రాలను టెలిఫిల్మ్‌లంటారు. ఇవి నాటకాలవంటివే. కాకపోతే ఇంకొంచెం నిడివి కలిగి చలనచిత్రాలను తలపించే విధంగా రూపొందిస్తారు. దూరదర్శన్ కేంద్రంవారు ఎక్కువగా టెవిఫిల్ములను నిర్మించి ప్రసారం చేస్తారు. ఒక కథనం ఎన్నుకొని దానికి నాటకీయతను జోడించి మనసుకు హత్తుకునే విధంగా రాయాలి. దీనికి స్క్రిప్టు తప్పనిసరిగా రాయాలి. కాలవ్యవధి పరిమితంగా ఉంటుంది. కాబట్టి పాత్రల స్వరూప స్వభావాలను ఒక క్రమ పద్ధతిలో వ్యక్తీకరించే వీలుండదు. అందువలన నిత్య జీవితంలో తారసపడే పాత్రలను తీసుకొని కొంత సందేశాత్మకంగా రాసిన టెలిఫిల్ములు ప్రేక్షకుల ఆదరణ పొందుతాయి. రచన చేసేవారు గుర్తుంచుకోవలసింది ప్రేక్షకులు తాదాత్మ్యం చెందేవిధంగా రాయాలి. అంటే కొన్ని వాస్తవ సంఘటనలకు ఊహ జోడించి రాయగలిగినపుడే తమకు సంబంధించినదే అని ప్రేక్షకుడు చూసేదానిలో లీనమవ్వగలడు. ఎక్కువగా టెలిఫిల్మ్‌లు ప్రేక్షకుడికి వినోదమే కాకుండా విజ్ఞానాన్ని, సందేశాన్ని ఇచ్చేవిధంగా ఉంటాయి. సంస్కృతి సంప్రదాయాలను, సామాజిక జీవనాన్ని ప్రతిబింబించేవిగా ఉంటాయి. కళాత్మక విలువలు కలిగి ఉంటాయి. టెలిఫిల్ములను ప్రోత్సహించడానికి టెలిఫిల్ము ఫెస్టివల్స్‌ను కూడా నిర్వహిస్తుంటారు.

అప్పుడు దూరదర్శన్‌వారు నిర్మించిన 'సాధన' అనే టెలిఫిల్ము ఇప్పటికీ మర్చిపోలేము. నిరక్ష రాస్యులైన ఒక పల్లెటూరి అమ్మాయి అందునా దళిత స్త్రీ ఊరిలోని మాస్టారు గారి ప్రేరణతో, ప్రోత్సాహంతో ఐ.ఎ.ఎస్. అధికారి కావాలనే పట్టుదలతో అది సాధించి కూడా ఊరి మేలు కోసం, సాటి స్త్రీల మంచి కోసం దానిని కాదని ఒక సంస్థ స్థాపిస్తుంది. సాధనతో ఊరిలోని స్త్రీలకు ఉపాధిని, పిల్లలకు విద్యను అందిస్తుంది. ఈ టెలిఫిల్ములో బాలయ్య, కోట శంకర్రావు వంటి సినీనటులు నటించడం వలన ఇంకా ప్రాచుర్యం పొందింది.

"రసఝరి"అనే మరొక టెలిఫిల్ము సంగీత సాహిత్య నాట్యాలను ప్రాధాన్యతనిస్తూ రుక్మిణీ కళ్యాణాన్ని, సుభద్రా పరిణయాన్ని ఇతివృత్తంగా తీసుకొని నిర్మించబడింది. దేశభక్తిని పెంపొందించే "భారతమాత-భాగ్యవిధాత" టెలిపిల్ముని ప్రేక్షకులు మరువలేరు. అలాగే టెలిఫిల్ములు ఒక్కొక్కసారి ప్రసిద్ధ వ్యక్తుల జీవితాలను చిత్రిస్తాయి. అటువంటి టెలిఫిల్ముకి ఉదాహరణ "సిద్ధేంద్ర యోగి". దూరదర్శన్ వారు నిర్మించిన మరో టెలిఫిల్ము "మనిషి" ప్రజల ఆదరణను ఎంతగానో పొందింది. నాటి ప్రసిద్ధ టి.వి. నటులు అశోకరావు, సుబ్బరాయశర్మ, శిల్ప వంటివారితో పాటు సినీనటులు శుభలేఖ సుధాకర్ ఇందులో నటించారు. సాంఘిక సమస్యలు ఇందులో ప్రతిఫలిస్తాయి. "శాలివాహన" అనే టెలిఫిల్ము కుమ్మరి వారి జీవిత చరిత్రతో పాటు శాలివాహన రాజుల చారిత్రక ఇతివృత్తాలను వినూత్నంగా ప్రజల కళ్ళకు కట్టింది. వైద్యవృత్తిలో వస్తున్న విపరీత ధోరణులను కొంచెం హాస్యం మేళవించి చూపిన టెలిఫిల్ము "గుండెలు మార్చబడును". ఈ మధ్యకాలంలో నిర్మించబడిన "కరోనా బతుకులు" వలస కూలీల జీవితాలపై కరోనా ఎలా పంజా విసిరిందో కరుణరసాత్మంగా దృశ్యీకరించింది.

పైన ఉదహరించిన టెలిఫిల్ములను చూస్తే టెలిఫిల్ములు రాయడానికి తీసుకోకూడని వస్తువంటూ లేదని అర్థమవుతుంది.

దేనినైనా ప్రజలను ఆలోచింపజేసేవిధంగా, అలరించే విధంగా రాయవచ్చు. ఒక రకంగా సినిమాలకు ప్రతిబింబాలుగా ఈ టెలిఫిల్ములు ఉంటాయి, ఈ టెలిఫిల్ములలో కూడా కథనం చిన్న చిన్న భాగాలుగానే ఉంటుంది. స్క్రిప్టు వ్రాసేటప్పుడు కొంత భిన్నంగా ఇస్తారు. పేజికి మధ్య భాగంలో సంభాషణ రాస్తారు. రెండు వైపుల మార్జిన్ వదులుతారు. ఎడమ వైపు మార్జిన్‌లో దృశ్యభాగాల గురించి, పాత్రకు సూచనలు రాస్తారు. దృశ్యభాగాల వివరణ, కెమెరా కదలికలు దర్శకుడి ఇష్టాయిష్టాలపై ఆధారపడి ఉంటాయి. అవి రాయనవసరం లేదు. పేజీకి కుడివైపున ఎడిటింగ్ సూచనలు, పరిణామ సంకేతాలు రాస్తారు.

## 13.2. సినిమా పాటలు, సన్నివేశాలతో కూర్చిన రచనలు:

అత్యాధునికమైన సామాజిక మాధ్యమాలు (Social Media) అనేకం వచ్చినా, అంతర్జాలం పుణ్యమా అని ప్రపంచమంతా అరచేతిలో ఉందా అనిపిస్తున్నా సినిమా ప్రాధాన్యత మాత్రం ఏ మాత్రం తగ్గలేదు. పెద్దల నుంచి పిల్లల వరకు అన్ని వర్గాల వారిని నాటి నుంచి నేటివరకు సినిమా అలరిస్తూనే ఉంది. మొదట్లో చలన చిత్రాన్ని (Film) సినిమాను సమానార్థంలో వాడేవారు. ఆ తరువాతి కాలంలో చలనచిత్రం, కథాచిత్రం (Feature Film / Cinema) అనేవి వేరువేరు అర్థాలను సంతరించుకున్నాయి. చలనచిత్రం ఏదైనా ఒక అర్థాన్నిచ్చే దృశ్యాల సమన్వయ రూపం కావచ్చు. కానీ కథాచిత్రం మాత్రం ఒక కథను చెప్పే దృశ్యాల సమాహారం. చలనచిత్రమైనా సినిమా అయినా చూపుకు దృక్భ్రమ (Optical Illusion). ప్రేక్షకులకు తాము ఒక సంపూర్ణమైన, సహజమైన దృశ్యాన్ని చూస్తున్నామన్న భ్రమ కలిగించడమే సినిమా విజయం. అందుకే సినిమా మనిషి దైనందిన జీవితంలో అంతర్భాగమైంది. వినోదాన్ని ఇవ్వడమే సినిమా ప్రాథమిక ఉద్దేశ్యమైనప్పటికీ ఏ ఇతర కళా ప్రక్రియ చేయనంత బలంగా మనిషి జీవితాన్ని ప్రభావితం చేసింది. 1931వ సంవత్సరంలో "భక్త ప్రహ్లాద" తో ప్రారంభమైన సినిమా నేటికీ ప్రజల హృదయాలలో ఏమాత్రం చెక్కుచెదరని సుస్థిర స్థానాన్ని సంపాదించుకుంది.

పసిపిల్లలు, యువత, మహిళలు, పురుషులు, అక్షరాస్యులు, నిరక్షరాస్యులు, పండితులు, పామరుల సర్వజనావళికి మోదాన్ని అందించే సినిమా ప్రేక్షకులకు ఏమాత్రం శ్రమకలిగించకుండా వినోదాన్ని ప్రేక్షకుల ముంగిట్లోకే తేగలిగిందంటే అది టెలివిజన్ కారణంగానే. టి.వి.లు వచ్చిన కొత్తలో దూరదర్శన్ ప్రసారాలు మాత్రమే ఉన్న రోజుల్లో బుధవారం ప్రసారమయ్యే హిందీ సినిమా పాటలతో కూర్చిన "చిత్రహార్", గురువారం తెలుగు పాటలతో కూర్చిన "చిత్రలహరి" కార్యక్రమాల కోసం ప్రేక్షకులు వారమంతా ఎదురుచూసేవారు. శనివారం ప్రసారమయ్యే తెలుగు సినిమా, ఆదివారం ప్రసారమయ్యే హిందీ సినిమాలను ఎంతో ఆనందంగా చూసేవారు. అసంఖ్యాకమైన ఛానెల్స్‌తో నేడు ప్రేక్షకులు తమకు అభిరుచి ఉన్న ఏ కార్యక్రమం చూడాలంటే ఆ కార్యక్రమాన్ని మాత్రమే ప్రసారం చేసే ఛానల్స్ వచ్చాయి. సినిమా, వార్తలు, క్రీడలు, ఆధ్యాత్మిక విషయాలు, ఆరోగ్య విషయాలు, జంతువుల గురించి, సినిమా పాటలు, కామెడీ సన్నివేశాలు, రాజకీయాంశాలు మొదలైన వాటిని ఒక్కోదానికి ఒక్కో ఛానల్ రోజు మొత్తం ఆ విషయంపైన ప్రసారాలు జరుపుతున్నాయి.

అయినప్పటికీ వివిధ చానల్స్‌లో ప్రసారమయ్యే సినిమాపాటలతో, సన్నివేశాలతో కూర్చిన కార్యక్రమాలకు ఆదరణ ఏమాత్రం తగ్గలేదు. అది సినిమాకు, సినీనటులకు ఉన్న ప్రాముఖ్యత కారణంగానే ప్రజలలో ఆ క్రేజ్ ఇంకా తగ్గలేదు. ప్రేక్షకులకు ఇష్టమైన పాటలకు ఫోన్ ద్వారా వారు కోరగా ప్రసారం చేసేవారు. ఫోన్ స్థానంలో నేడు వాట్సప్ ద్వారా కోరుతున్నారు. ప్రేక్షకుల పుట్టిన రోజులు, వివాహ దినోత్సవాల సందర్భంగాను వారికి అభినందనలు చెప్పి వారు కోరిన పాటను ప్రసారం చేస్తారు. ఇంకా మా పాట మీ నోట అంటూ ప్రేక్షకులనే పాటను పాడమని, ఆ పాటనే ప్రసారం చేస్తారు.

అలాగే సినీనటుల జన్మదినాలలోనూ, దర్శకుల, సంగీత దర్శకుల జన్మదినాల సందర్భంగానూ వారి ప్రతిభను చాటే విధంగా మళ్ళీ వారి పాటలను ప్రసారం చేస్తారు. ఇంకా ఏదైనా ఒక ప్రశ్న అడిగి ఆ ప్రశ్నకు ప్రేక్షకుడు సమాధానం చెప్పినప్పుడు వారు కోరిన పాటను ప్రసారం చేస్తారు. అందరినీ ఎక్కువగా ఆకర్షించిన "పట్టుకుంటే పట్టుచీర" వంటి కార్యక్రమాలలోనూ చీర చూపించి ఆ చీర ధర ఖచ్చితంగా చెప్పిన మహిళా మణులకు ఆ చీరను ఇచ్చివేసి వారు కోరిన పాటను ప్రసారం చేస్తారు.

సినిమా పాటలలాగానే సినీ సన్నివేశాలను ప్రేక్షకుల కోరిక మీద మరపురాని సన్నివేశాలుగా ప్రసారం చేస్తారు. ఒక్కో సినిమాలో మర్చిపోలేని సన్నివేశాలను ప్రసారం చేస్తారు. ఇలాంటి సన్నివేశాలతో కూర్చిన కార్యక్రమాలను ప్రేక్షకులు ఎంతో ఇష్టంగా చూస్తారు. ఎందుకంటే తమ అభిమాన నటులు అనేకమందిని ఒకేసారి తెరమీద చూడటం ప్రేక్షకులకు సంతోషాన్నిస్తుంది. ఆసక్తికరంగా చూస్తారు. ఒకే నటుడికి సంబంధించిన సినిమాలలోని ముఖ్యమైన సన్నివేశాలతో కూర్చిన కార్యక్రమాలను ప్రేక్షకులు ఆనందంగా తిలకిస్తారు.

అటు సినీ పాటలైనా, ఇటు సినీ సన్నివేశాలైనా ప్రేక్షకులకు వినోదాన్ని అందిస్తాయి. అందులోనూ ప్రేక్షకుడే స్వయంగా పాల్గొన్నప్పుడు ఆ ప్రేక్షకుడు, ఆ ప్రేక్షకుడి కుటుంబసభ్యులు, సన్నిహితులు అందరూ ఆసక్తిగా ఆ కార్యక్రమాన్ని తిలకిస్తారు. టి.వి.లో తమ పేరు వినిపించినందుకే తామే ఆ సెలబ్రిటీగా ఆనందపడే ప్రేక్షకులు ఉంటారు. కొన్నిసార్లు ఒక పదం ఇచ్చి ఆ పదం వచ్చే పాటలను కోరుకోమన్నప్పుడు ప్రేక్షకుడు ఆలోచిస్తాడు. ఉదాహరణకు చందమామ, వాన, మనసు, ప్రేమ వంటి పదాలు ఇచ్చి ఆ పదాలు వచ్చే పాటలను కోరుకోమనటం. వారు కోరిన పాటలను ప్రసారం చేస్తారు.

ఇటువంటి సినీపాటలు, సన్నివేశాలతో వచ్చిన కార్యక్రమాలకు రచన చేసే వ్యక్తికి ముందు ఉండవలసిన అర్హత వాటిపై అవగాహన ఉండటం, సినీ ప్రియుడు అయి వుండటం. కార్యక్రమంలో వ్యాఖ్యాత ఏం మాట్లాడాలి, ఎలా మాట్లాడాలి అనేది ముందుగా రాసుకోవచ్చు. కానీ ఇది ప్రత్యక్ష ప్రసారమైనప్పుడు రాసుకున్నది సరిపోదు. ప్రేక్షకుడు మాట్లాడేదానినిబట్టి సమయస్ఫూర్తితో, సందర్భోచితంగా మాట్లాడవలసి ఉంటుంది . ఇంకా ఇక్కడ గుర్తుంచుకోవలసిన మరొక విషయం ప్రేక్షకుడి వివరాలు అడగటం. అలా అడగటం వలన ప్రేక్షకుడు సంతోషిస్తాడు. దానివలన మరో ప్రయోజనం అతడిని కొంచెం మాట్లాడిస్తూ ఉంటే ఆ లోపు అతడు కోరిన పాటను సిద్ధం చేసుకొని ప్రసారం చేసే వీలు కలుగుతుంది. మరల అక్కడా గుర్తుంచుకోవలసింది పాట దొరకగానే మాటలను హఠాత్తుగా వ్యాఖ్యాత ఆపేయకూడదు. ఈ కార్యక్రమాలు వ్యాఖ్యాత సామర్థ్యంపైనే ఆధారపడి రక్తిగడతాయి. ఇటువంటి కార్యక్రమాలకు ఎక్కువగా టి.వి. కళాకారులే వ్యాఖ్యాతలుగా వ్యవహరిస్తారు.

**జనాకర్షక కార్యక్రమాలు:**

ఈ మధ్య కాలంలో టి.వి. వ్యాఖ్యాతలు సాంకేతిక బృందం వారు ఒక ప్రాంతానికో, ఒక ప్రేక్షకుడి ఇంటికో వెళ్ళి అక్కడా కార్యక్రమం నిర్వహించటం అనేది చూస్తున్నాం. ఇటువంటి కార్యక్రమాలు ప్రేక్షకులను ఎక్కువగా ఆకర్షిస్తాయి. ఈ కార్యక్రమాలలో ఆటలుంటాయి, పాటలుంటాయి, నృత్యాలుంటాయి, చివరగా గెలుపొందిన వారికి, పాల్గొన్నవారికి బహుమతులుంటాయి. ఎవరో కళాకారులుకాక మనలాంటివారు, మన తోటివారు పాల్గొంటున్న కార్యక్రమం కనుక వారి స్థానంలో తాము ఉన్నట్లుగా భావించుకుని ప్రేక్షకులు ఆనందపడతారు. అంతేగాక ఎంతో సరదాగా సాగిపోయే కార్యక్రమం కనుక విసుగు చెందకుండా ప్రేక్షకుడు ఆనందిస్తాడు. అయితే ఇక్కడ కూడా ప్రధాన పాత్ర వ్యాఖ్యాతలదే. ఎంతో సమయస్ఫూర్తితో వ్యవహరించాలి. పాల్గొనే వ్యక్తులు టి.వి.లో కనిపిస్తామని ఎక్కువ సమయం తామే మాట్లాడుతూ ఉండేవారు ఉంటారు,

సిగ్గుతో అసలు మాట్లాడని వారు ఉంటారు. ఎవరిని ఎలా కార్యక్రమంలో ఉపయోగించుకోవాలో వ్యాఖ్యాతకు తెలిసుండాలి. దీనికోసం పెద్దగా స్క్రిప్టు అవసరముండదు. వ్యాఖ్యాత ప్రారంభించటం, ముగించటానికి స్క్రిప్ట్ రాస్తే సరిపోతుంది. వ్యాఖ్యాత పాల్గొనే వ్యక్తులు మాట్లాడే తీరుని బట్టి తానప్పటికప్పుడే మాట్లాడగలిగి ఉండాలి. వారిని చిన్నబుచ్చే విధంగా వ్యవహరించకూడదు. కార్యక్రమం క్రమం వరకు రచయిత రాయవలసి వుంటుంది.

మరొక కార్యక్రమం స్టూడియోకే వ్యక్తులను ఆహ్వానించి వారికి ఆటలు, పాటలు, ప్రశ్నలు, నృత్యాలు వంటివి నిర్వహించడం. ఈ కార్యక్రమంలో కొందరు మాత్రమే పాల్గొనగలరు. వారిని ఎంపిక చేసి ఈ కార్యక్రమం నిర్వహిస్తారు. ఇక్కడ స్క్రిప్టు రాయబడే ఉంటుంది. అడగవలసిన ప్రశ్నలు అన్నీ సిద్ధం చేసుకోవాలి. అయితే ఈ కార్యక్రమం కూడా వ్యాఖ్యాత సామర్థ్యాన్ననుసరించే రక్తికడుతోంది. దీనికి ఉదాహరణగా ఎక్కువ ప్రేక్షకాదరణ పొందిన 'స్టార్ మహిళ' కార్యక్రమాన్ని చెప్పుకోవచ్చు. సామాన్యులు కాక ప్రసిద్ధ వ్యక్తులు పాల్గొంటే ఇటువంటి కార్యక్రమాలు అంత సహజంగా రావు, అంత జనాదరణ పొందలేక పోయేవేమో అనిపిస్తుంది.

ఇంకా సినీనటులతో, కళాకారులతో, ప్రముఖ వ్యక్తులతో రూపొందించిన కార్యక్రమాలు ప్రేక్షకులను ఎక్కువగా ఆకర్షిస్తాయి. సెలబ్రిటీలు కొందరిని స్టూడియోకు ఆహ్వానించి వారి ఆటలు, పాటలు, మాటలు ద్వారా ప్రేక్షకులను అలరించే కార్యక్రమాలలో కూడా వ్యాఖ్యాతదే ప్రముఖ స్థానం. వీటిని ఒకరకంగా గేమ్ షోలు అనుకోవచ్చు. ఉదాహరణకు 'క్యాష్', 'సుమ అడ్డా' వంటి కార్యక్రమాలు. ఈ కార్యక్రమాలలో పాల్గొనే ప్రముఖులే కాక కొందరు విద్యార్థులనో, ఇతరులనో అక్కడే ప్రేక్షకులుగా ఏర్పాటుచేసి వారికీ అవకాశమివ్వటం జరుగుతుంది. ఒకసారి తమకు ఇష్టమైన నలుగురైదుగురు కళాకారులను ఒకేసారి తెరమీద చూడడానికి ప్రేక్షకుడు ఆసక్తి కనబరుస్తాడు. ఇవి సరదాగా జరిగే కార్యక్రమాలు కాబట్టి ప్రేక్షకుడు ఉల్లాసాన్ని పొందుతాడు.

ఎక్కువగా ప్రేక్షకులను అలరించేంది హాస్య ప్రధానమైన కార్యక్రమాలు. కొందరు కళాకారులు తమ తమ ప్రతిభను ప్రదర్శిస్తారు. ఇటువంటి కార్యక్రమాలలో, న్యాయనిర్ణేతలు ఉంటారు. వ్యాఖ్యాతలు ఉంటారు. న్యాయ నిర్ణేతలు ఉన్న కారణంగా కళాకారులు ఒకరికంటే ఒకరు మెరుగ్గా తమ ప్రతిభ ఉండాలని ప్రయత్నిస్తారు. నిత్యజీవితంలో అలిసిన ప్రేక్షకుడికి ఇవి ఆహ్లాదాన్ని అందిస్తాయి. ఉదాహరణకు జబర్దస్త్, శ్రీదేవి డ్రామా కంపెనీ వంటి కార్యక్రమాలు. ఈ కార్యక్రమాల కారణంగా సమాజంలో అజ్ఞాతంగా ఉన్న వివిధ కళలకు చెందిన ప్రతిభావంతులు పరిచయం చేయబడతారు. ఈ కార్యక్రమాలు కూడా వ్యాఖ్యాత సామర్థ్యంపైనే ఆధారపడి ఉంటాయి. ఈ కార్యక్రమంలో రచయిత గుర్తుంచుకోవలసింది హాస్యం పేరిట అసభ్యం దొర్లకూడదు. సున్నిత హాస్యం ఉన్నప్పుడు ప్రేక్షకులు ఆనందిస్తారు. అన్ని వయసుల ప్రేక్షకులకు మనోరంజకంగా ఉంటుంది అనేది రచయిత మర్చిపోకూడదు. వ్యాఖ్యాత కళాకారుల ప్రదర్శనను గురించి అప్పటికప్పుడే మాట్లాడవలసి ఉంటుంది.

టి.వి.లలో చిన్న పిల్లలకు సంబంధించినవి, చిన్న పిల్లలతో కూర్చిన కార్యక్రమాలు కూడా ఎక్కువ మంది ప్రేక్షకులను ఆకట్టుకుంటాయి. ఇటువంటి కార్యక్రమాలు పిల్లలతో సాహసాన్ని తెలివితేటలను పెంపొందిస్తాయి. ఉదాహరణకు డ్రామా జూనియర్స్, మాయా ద్వీపం, పిల్లలు-పిడుగులు వంటి కార్యక్రమాలు. చిన్నపిల్లల కార్యక్రమాలకు రాసేటప్పుడు పిల్లల స్థాయిని రచయిత గ్రహించాలి. పిల్లలకు ఆసక్తిగా ఉండాలంటే జంతువులు, పక్షులు, మాయలు, మంత్రాలు, సాహసాలు వంటివి ఉండాలి. ఉపయోగించే భాష చాలా సులభంగా పిల్లలకు అర్థమయ్యే విధంగా ఉండాలి. చిన్న పిల్లలకు ఒక చిన్న

మెచ్చుకోలు ఎంతో ప్రోత్సాహాన్ని, ధైర్యాన్ని ఇస్తుందని మర్చిపోకూడదు. ఈ కార్యక్రమం రక్తికట్టాలంటే వ్యాఖ్యాత పిల్లలలో పిల్లలుగా కలిసిపోవాలి. పిల్లలు వ్యాఖ్యాతను వారి అన్నగానో, అక్కగానో, స్నేహితునిగానో భావించే విధంగా వ్యాఖ్యాత మాటలు, చేష్టలు ఉండాలి, పిల్లలకు బహుమతులంటే ఎంతో ఇష్టం కనుక తప్పనిసరిగా వారిని సంతోషపెట్టే బహుమతులు ఇవ్వాలి. ఓడిన వారికి కూడా బహుమతులు ఇచ్చి పంపాలి.

ఇంక ప్రజలను ఆకట్టుకొనేవి డాన్స్ షోలు, పోటీలు, పాటల పోటీలు. ఇవి ఒక రోజుతో పూర్తయ్యే కార్యక్రమాలు కాదు. అంచలంచలుగా పోటీలు నిర్వహించబడతాయి. ఈ కార్యక్రమంలోనూ పోటీలో పాల్గొనేవారు, వ్యాఖ్యాతలు, న్యాయ నిర్ణేతలు ఉంటారు. టి.వి. లో నిర్వహించే ఈ కార్యక్రమాల వలన ఎందరో గాయకులు, కొరియోగ్రాఫర్‌లు సినీరంగానికి అందించబడ్డారు. ఈ కార్యక్రమంలో న్యాయ నిర్ణేతలుగా, వ్యాఖ్యాతలుగా వ్యవహరించేవారు ఆయా రంగాలలో నిష్ణాతులై ఉండాలి. వ్యాఖ్యాతలు తమ వ్యాఖ్యానాలను కొంత హాస్యాన్ని జోడించినప్పుడు ఇటువంటి కార్యక్రమాలు రక్తికడతాయి. పాడుతా తీయగా, ఢీ కార్యక్రమాలను ఇటువంటి కార్యక్రమాలకు ఉదాహరణగా చెప్పుకోవచ్చు. వీటన్నిటికన్నా ఎక్కువగా ప్రజలకు ఆకట్టుకుంటున్న కార్యక్రమాలు సీరియల్స్.

ఈ విధంగా టి.వి. అనేక జనాకర్షక కార్యక్రమాల ప్రసారం ద్వారా ప్రేక్షకులను అలరిస్తుంది.

## 13.3. రాదగిన ప్రశ్నలు:

1) దృశ్య శ్రవ్య మాధ్యమంలో సృజనాత్మక విభాగంలోని కార్యక్రమాలను పరిచయం చేయండి.

2) టి.వి.లో నాటకం, డాక్యుమెంటరీలకు రాసేవిధానాన్ని వివరించండి?

3) టెలివిజన్‌లో ప్రసారమయ్యే సినిమా పాటలు, సన్నివేశాలతో కూడిన కార్యక్రమాలకు రాసే విధానాన్ని విశ్లేషించండి?

## 13.4. ఆధార గ్రంథాలు:

1) ఎలక్ట్రానిక్ మాధ్యమం - రచనా పద్ధతులు - అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయ ప్రచురణ.

2) మీడియా సంగతులు - గోవిందరాజు చక్రధర్.

**- ఆచార్య ఇరపని మాధవి**

పాఠం - 14

# టి.వి. వార్తా రచన వాణిజ్య ప్రకటనలు

## 14.0. లక్ష్యం:

టెలివిజన్ వార్తలకు ఎలా రాయాలి, వాణిజ్య ప్రకటనలకు రాసే విధానాన్ని తెలియజేయటం, వివిధ రూప కల్పనలకు రాయడంలో మెళకువలు తెలియ పరచడం, ప్రక్రియనుబట్టి స్క్రిప్టు ఎలా రాయాలో వివరించడం.

**విషయ క్రమం:**


**14.1.** వార్త

**14.2.** వార్తా రచన

**14.3.** వాణిజ్య ప్రకటనలు

**14.3.1.** వాణిజ్య ప్రకటనలు-రకాలు

**14.4.** ప్రకటనలు - ప్రణాళిక

**14.5.** వివిధ రూపకల్పనలకు రాయడంలో మెళకువలు

**14.6.** రాదగిన ప్రశ్నలు

**14.7.** ఆధార గ్రంథాలు


## 14.1. వార్త:

టి.వి. మాధ్యమం ప్రధాన లక్ష్యాలలో ఒకటి సమాచారం అందించటం. అది ప్రసార మాధ్యమాల ప్రధాన విధి కూడా. అందుకే టెలివిజన్ ప్రసారాల్లో వార్తలు ప్రముఖ పాత్ర వహిస్తాయి. ప్రతిరోజు వార్తలు ప్రసారం చెయ్యాలి. టెలివిజన్ వార్తా ప్రసారాలలో మూడు రకాల వార్తా కథనాలు (News Stories) ఉంటాయి. అవి:

1) చదివే వార్తలు (Live Read)

2) వాయిస్ ఓవర్ (Voice Over)

3) సంఘటనా స్థలాలలో రికార్డు చేసిన నివేదికలు, వీటిని ప్యాకేజెస్ (Packages) అంటారు.

**1) చదివే వార్తలు (Live Read):**

వార్తలు చదివే వ్యక్తి తెరమీద కనిపిస్తూ చదవడానికి వీలుగా రాసిన వార్తలివి. ఇందులో దృశ్యాలు ఏమీ ఉండవు.

**2) వాయిస్ ఓవర్ (Voice Over):**

వార్తకు సంబంధించిన దృశ్యాలు తెరమీద కనిపిస్తుంటే నేపథ్యంలో చదవడానికి వీలుగా రాసినవి. ఇవి దృశ్యాలను వివరించేవిగా వ్యాఖ్యానంలాగా ఉంటాయి.

**3) ప్యాకేజీ:**

సంఘటన స్థలాల నుంచి వార్తా ప్రతినిధులు సంఘటనలకు చెందిన దృశ్యాలతోపాటు తమ వివరణ, వ్యాఖ్యానాలను

కలిపి రికార్డు చేసి పంపిన కథనాలను ప్యాకేజ్ అంటారు. వీటిలో సంఘటనలతో సంబంధం ఉన్న ప్రత్యక్ష సాక్షులతో, వ్యక్తులతో జరిపిన ఇంటర్వ్యూలు కూడా ఉంటాయి. వీటిని ఎలా రికార్డు చేశారో అలాగే యధాతథంగా ప్రసారం చేస్తారు.

టెలివిజన్‌లో ఎక్కువగా వార్తా ప్రసారాలు వాయిస్ ఓవర్ పద్ధతిలోగాని, ప్యాకేజ్ పద్ధతిలోగాని ఉంటాయి. వార్తలు చదివే వ్యక్తి తెర మీద కనిపిస్తూ చదవడం వార్తల ప్రారంభంలోను, వార్తలకు సంబంధిన దృశ్యాలు లేనప్పుడు మాత్రమే జరుగుతుంది. వార్తా కథనాలు ఏ పద్ధతికి చెందినవైనా వాటిని రూపొందించే సంవిధానం (Structure) మాత్రం ఒకే విధంగా ఉంటుంది. ప్రతి కథనంలో ప్రస్తావన (Lead), సంక్రమణలు (Transitions), సౌండ్ బైట్స్, ముగింపు తప్పనిసరిగా ఉండాలి.

**అ) ప్రస్తావన:**

ప్రతి కథనానికి ప్రస్తావన ఉంటుంది. కథనం దీనిలో మొదలవుతుంది. ఈ ముందు వాక్యంలో ప్రేక్షకులకు వార్త ప్రాముఖ్యతేమిటో తెలిపేటట్లుగా ఉండాలి. ఒకే ఒక వాక్యంతో ప్రేక్షకులను ఆకట్టుకొని, చివరివరకు చూసేలా చేయగలగాలి. ఒకే వాక్యమైనా చాలా జాగ్రత్తగా, ఉత్సుకత కలిగించే విధంగా రాయాలి.

**ఆ) సంక్రమణాలు:**

వార్తలోని ఒక అంశం నుండి తర్వాత అంశానికి దారితీసే పదాలను, పదబంధాలను సంక్రమణాలుగా పరిగణిస్తారు. కథనంలో పట్టు సడలకుండా సంబంధంలేని రెండు విషయాలను కలుపుతున్నట్లు కాకుండా సహజ పరిణామంగా ఉండాలి. వీటి ప్రయోగం వలన వార్తలోని కంటిన్యుటి చెడకుండా చూసుకోవాలి.

**ఇ) సౌండ్ బైట్స్:**

వార్తలోని సంఘటనకు సంబంధించిన వ్యక్తులతో వార్తా ప్రతినిధులు ఇంటర్వ్యూలు చేస్తారు. ఈ రికార్డు భాగాలను సౌండ్ బైట్స్ అంటారు. ఇవి కథనానికి వాస్తవికతను, విశ్వసనీయతను కలిగిస్తాయి.

**ఈ) ముగింపు:**

ప్రస్తావనలాగే ప్రతి కథనానికి తప్పనిసరిగా ఉండవలసింది ముగింపు. ఈ వాక్యం కథనానికి ముక్తాయింపు వంటిది. వార్త ఒక సంఘటన గురించైతే ముగింపు వాక్యం విన్న తర్వాత ప్రేక్షకులకు ఆ సంఘటన గురించి పూర్తి వివరాలు తెలిసినట్లుగా భావన కలిగించాలి.

## 14.2. వార్తా రచన:

టి.వి.లో వార్తలు వినడానికి, చూడడానికి ఉద్దేశింపబడినవి. దాని వలన పదాల ఎన్నిక, వాక్య నిర్మాణం, చెప్పే విధానం వినసొంపుగా, సులభంగా అర్థమయ్యేవిధంగా ఉండాలి. వాడుక భాషలో ఎదుటనే ఉన్నవారితో మాట్లాడుతున్నట్లుగా రాయాలి. సాధ్యమైనంత వరకు చిన్న వాక్యాలు అందరికీ తెలిసిన పద్ధతిలో, అన్వయక్లిష్టత లేకుండా రాయాలి.

వీలైనంతవరకు వాక్యాలు క్రియాత్మకంగా (Active Voice) రాయాలి. పదాలను ఎంచుకునేటప్పుడు వెంటవెంట వచ్చే పదాలు విడివిడిగా పలికేందుకు అనువుగా ఉండే పదాలను ఎంచుకోవాలి. సకారంలో అంతమయ్యే పదానికి వెంట సకారంలో మొదలయ్యే పదాన్ని రాయకూడదు. రాస్తే వార్తలు చదివే వ్యక్తి వాటిని పలకడంలో ఇబ్బంది కలుగుతుంది. ఇలా రాస్తే పలకడం కష్టమవుతోంది. స్పష్టత లోపిస్తుంది. అందరికీ తెలిసినవైతే తప్ప సంక్లిష్ట నామాలు (Acronyms) వాడకుండా

ఉంటే మంచిది. జి.ఎం.సి. అని రాయకుండా గుంటూరు మునిసిపల్ కార్పోరేషన్ అని రాయాలి. సంకేతాలను వాడకుండా పూర్తి పదాలు రాయాలి. రాయడం పూర్తయిన తర్వాత ఒకసారి పైకి చదివి చూసుకోవాలి. స్పష్టత లోపించిందనిపిస్తే మరల తిరిగి రాసుకోవాలి. వార్తలు రాయడం పూర్తయిన తర్వాత న్యూస్ స్క్రిప్టును ముందు వివరించిన పద్ధతిలో తయారుచేయాలి. స్క్రిప్టు పేజీ పద్ధతిలో ఎడమవైపున దృశ్య వివరాలు, కుడివైపున వార్తలు, కథనాలు వివరాలు రాయాలి. న్యూస్ స్క్రిప్టులో కొన్ని ప్రత్యేకమైన సంకేతాలను ఉపయోగిస్తారు. వాటిలో కొన్ని

O/C - On Camera - అంటే వార్తలు చదివే వ్యక్తి తెర మీద కన్పించి చదువుతాడు

V/O - Voice Over - అంటే న్యూస్ రీడర్ తెర మీద కన్పించకుండా చదువుతాడు, దృశ్యం కనిపిస్తుంది.

Full CG - Full Character Generator - అంటే వీడియో టైప్‌రైటర్‌లో గానీ ఆ క్యారెక్టర్ జనరేటర్‌లోగాని తయారుచేసిన కాప్షన్ తెరమీద కనిపిస్తుంది.

SOT - Sound on Tape - అంటే ధ్వని, దృశ్యం రెండూ టేప్ మీద నుండే వస్తాయని టేప్ మీద నుండి వస్తాయని

Remote - అంటే సంఘటనా స్థలంలో రికార్డు చేసిన (ధ్వని / దృశ్యం) వార్తా కథనం. దీనినే ప్యాకేజ్ అని కూడా అంటారు.

చివరగా న్యూస్ స్క్రిప్టును టెలిప్రాంప్టర్‌లో చూపించేందుకు వీలుగా టైపు చేయించాలి.

## 14.3. వాణిజ్య ప్రకటనలు:

కొన్ని రోజులు క్రితం వాణిజ్య ప్రకటనలకు రాయడం అంటేనే చులకనభావం ఉండేది. వాణిజ్య ప్రకటనలు కేవలం వ్యాపారదృష్టితో, డబ్బుకోసం మాత్రమే చేపట్టే ప్రక్రియ అని, దానిలో కళాత్మకతకూ, భావనా పటిమకు, రచనాపటిమకు తగినంత అవకాశం లేదని విమర్శించేవారు. కాలక్రమేణా వాణిజ్య ప్రకటనల మీద ఉండే అపోహలు తొలగిపోయాయి. వాటికి సంఘంలో మన నిత్య జీవితాల్లో కూడా తగిన స్థానం వచ్చిందని భావించవచ్చు.

వాణిజ్య ప్రకటనలతో కనిపించే కళాత్మకత, భావనాపటిమ, రచనా పటిమ, ప్రేక్షకులను సులభంగా ఆకట్టుకునే లక్షణాలు మామూలు కార్యక్రమాలలో కంటే ఎక్కువగా కనిపిస్తాయి. అన్నిటికంటే ముఖ్యంగా ప్రేక్షకుల మనసులను సులభంగా ఆకర్షించి, ఆయా ప్రకటనలలోని వస్తువులను వారి చేత కొనిపించేటట్లు చేయటమే వాణిజ్య ప్రకటనల ముఖ్య ఉద్దేశ్యం. అంటే అమ్మకపు దృష్టి అనేది ప్రతి వాణిజ్య ప్రకటనలోనూ అంతర్లీనంగా ఉంటుంది.

### 14.3.1. వాణిజ్య ప్రకటనల రకాలు:

వాణిజ్య ప్రకటనల్లో ఉపయోగించే నిర్మాణ రూపాల (Production Formats) ను అనుసరించి, రచనా విధానాలను అనుసరించి టెలివిజన్‌లో కనిపించే ప్రకటనలను అనేక రకాలుగా విభజించారు. ఈ క్రింది కోణాలలో వాటిని పరిశీలించవచ్చు.

1. వాణిజ్య ప్రకటనలు – అమలులో ఉన్న వివిధ పద్ధతులు
2. వాణిజ్య ప్రకటనల తయారి (Production)
3. అమ్మకపు దృష్టి (Selling Approach)

**1. వాణిజ్య ప్రకటనలు – అమలులో ఉన్న వివిధ పద్ధతులు:**

టి.వి. ద్వారా వాణిజ్య ప్రకటనలను ప్రవేశపెట్టిన మొదట్లో వాటిని"Advertisement Spots" గా మాత్రమే తీసుకునేవారు. ఈ స్పాట్స్ సాధారణంగా 10 సెకండ్ల నుండి 30 సెకండ్ల వరకు కొన్ని సందర్భాలలో నిముషం వరకు నిడివి కలిగి, టి.వి. మాధ్యమం ద్వారా ఆయా వస్తువుల ప్రచారానికి పనికి వచ్చేవి. జనరంజకంగా ఉండే టి.వి. ప్రోగ్రాముల ముందుగాని, అయిపోయిన వెంటనే గాని, లేక వాటి మధ్యలోనో ఈ స్పాట్స్‌ని చూపించడం వలన వాటిని ప్రేక్షకులు అధిక సంఖ్యలో చూసి ఆకర్షితులయ్యే అవకాశం లభిస్తుంది. ఎడ్వర్‌టైజ్మెంట్ స్పాట్‌ను తయారుచేయడంలో ప్రావీణ్యం ఉండే కంపెనీలు దేశంలో చాలా ఉన్నాయి. చాలా వాణిజ్య సంస్థలు వాటికి కావలసిన ప్రకటనలను ప్రచార ఏజన్సీల ద్వారా తయారు చేయిస్తాయి. కొన్ని వాణిజ్య సంస్థలు మాత్రం తమ ప్రకటనలను తామే తయారు చేసుకుంటాయి.

వాణిజ్య ప్రకటనలలో మరొకరకం ప్రాయోజిత కార్యక్రమాలు. సాధారణంగా అరగంట నిడివి కలిగి జనరంజకంగా ఉంటే ఏదైనా కార్యక్రమాన్ని తయారుచేసి దాని ప్రసారం కోసం దూరదర్శన్ కేంద్రాలకు అమ్మడం ఈ మధ్యకాలంలో సహజంగా జరుగుతుంది. వీటినే ప్రాయోజిత కార్యక్రమాలు అంటారు. వాణిజ్య సంస్థలు ఇలా కార్యక్రమాలను Sponser చేయటం వలన దానికి ప్రతిఫలంగా వారికి కొన్ని సెకండ్ల నిర్ణీతమైన సమయం వారి వాణిజ్య ప్రకటనల కోసం కార్యక్రమంలో భాగంగా వారికి లభిస్తుంది. దీని వలన వాణిజ్య ప్రకటనలకు, దూరదర్శన్ వారికి లాభమే.

ఇవేగాక Station Time Check (వార్తల ముందు), సినిమాల ముందు, అంతర్జాతీయ క్రీడా కార్యక్రమాల ప్రసారంలో ఫలానా సంస్థవారు స్పాన్సర్ చేస్తున్నట్లు ఆ సంస్థ పేరుని సూపర్ చేయించుకోవటం వంటి విధానాలు కూడా వాణిజ్య ప్రకటనల్లోని రకాలే. ఉదాహరణకు హోటల్ మమతా వారి సమయం అని చెప్పటం. అయితే రచన దృష్ట్యా ఇలాంటి ప్రకటనల గురించి చెప్పుకోదగిన విషయాలేమీ లేవు.

**2. వాణిజ్య ప్రకటనల తయారీ పద్ధతులు (Production Techniques):**

దాదాపుగా నూటికి నూరు శాతం టి.వి.లో చూపబడే ప్రకటనలన్నీ ముందుగానే రచించబడి, ఫిల్ము మీద గానీ, వీడియో టేపు మీద గానీ రికార్డు చేయబడినవే. అప్పటికప్పుడు చూపించే ప్రకటనలుండవు. ముందుగా రికార్డు చేయటం వలన ప్రకటనలో సమతుల్యత, చెప్పదల్చుకున్న విషయంలో తప్పులు లేకుండా జాగ్రత్త పడటం, తయారీలో రకరకాల సాధనాలను, Side Effects వాడటం సాధ్యమవుతుంది. అప్పటికప్పుడు చూపించిన కొన్ని ప్రయోజనాలుంటాయి.

ఉదాహరణకు వస్తువుల ధరలు, ఎక్కడెక్కడ లభిస్తాయి మొదలైన వివరాలు చూపించగలగడం, ఇలాంటి సందేశాలలో మార్పులను ఎప్పటికప్పుడు చెప్పగలగడం Time Presentations లో తేలికైన పని.

**ప్రకటనల తయారీలో ఈ క్రింది వైవిధ్యాలుంటాయి.**

అ) అమ్మకానికి సంబంధించిన సందేశాలను రెండు, మూడు వేరే వేరే వ్యక్తుల ద్వారా లేదా కంఠ స్వరాల ద్వారా వినిపించడం.
ఉదాహరణ: పారాసిటమల్ టాబ్లెట్ గురించి

ఆ) ఇంటర్వ్యూ పద్ధతి ఇంటర్వ్యూ చేసినట్లుగా చూపడం
ఉదాహరణ: ఏరియల్ వాషింగ్ పౌడర్

ఇ) నాటకీయత: నాటకీయంగా ఉండటం
ఉదాహరణ: క్యాప్టెన్ కుక్ ఉప్పు

ఈ) సంగీత ప్రధానంగా ఉండే ప్రకటనలు
ఉదాహరణ: అంకుల్ చిప్స్, తాజ్ మహల్ టీ

ఉ) వాయిస్ ఓవర్‌లో క్రియాత్మకంగా ఉండేవి
ఉదాహరణ: CEAT టైర్లు

ఊ) ఎలక్ట్రానిక్ స్పెషల్ ఎఫెక్ట్స్‌తో కూడినవి
ఉదాహరణ: సన్ డ్రాప్ ఆయిల్

ఋ) యదార్థాన్ని మార్పు చెయ్యకుండా చూపించేవి.
ఉదాహరణ: నేషనల్ లిటరసీ మిషన్

ౠ) నిశ్చల చిత్రాల కదలిక ద్వారా చూపించేవి.
ఉదాహరణ: హారిసన్ లాక్స్, ఎవర్‌రెడీ బ్యాటరీలు

ఎ) కదిలే బొమ్మల రూపకల్పనతో కూడినవి.
ఉదాహరణ: టాప్‌రామన్ నూడిల్స్

ఏ) తోలుబొమ్మలతో కూడినవి.
ఉదాహరణ: B.P.L. వాక్యూం క్లీనర్

ఐ) పైవన్నీ మిశ్రమంగా ఉన్నది.
ఉదాహరణ: రస్నా సాఫ్ట్ డ్రింక్స్

వాణిజ్య సందేశాలను ఒకే ప్రకటనలో రెండు మూడు వేరేవేరే కంఠాల ద్వారా వినిపించడం వలన ఒక సందేశానికీ, రెండవ సందేశానికి ఉండే తేడా మరింత స్పష్టంగా తెలుస్తుంది.

వస్తువుల వాడకంలో ఉండే సులువులు, లాభాలు వాటిని ప్రత్యక్షంగా వాడే వ్యక్తులను ఇంటర్వ్యూ చేయడం వలన, వారిచేత చెప్పించడం వలన ప్రేక్షకుల మీద దాని ప్రభావం ఎక్కువగా పడుతుంది. నాటకీయత వలన వాణిజ్య ప్రకటనలు జనరంజకంగా ఉంటాయి. సంగీత ప్రధానంగా ప్రకటనలను తయారుచేస్తే జంత్ర లేదా గాత్ర ప్రధానంగా, అవి మరింత ఆత్మీయతను గలిగి ప్రేక్షకులలో భావైక్యాన్ని ఏర్పరుస్తాయి. క్రియాత్మకంగా ఉండే ప్రకటనల ద్వారా ఆ వస్తువు లక్షణాలు స్పష్టంగా, ప్రత్యక్షంగా తెలియజెప్పవచ్చు. టెక్నాలజీతో వచ్చిన అభివృద్ధి వలన Special Effects, మ్యాజిక్‌లతో కూడిన విజువల్ ఈ మధ్య ప్రకటనలలో ఎక్కువవుతున్నాయి. దీనివలన ప్రజలను ఆశ్చర్యపరిచి ఆకట్టుకోవచ్చు. యదార్థ సన్నివేశాలు ఉన్నది ఉన్నట్లుగా చూపించటం వలన ప్రకటనలోని కథావస్తువుకు గౌరవం, విశ్వసనీయత పెరిగి ప్రజలు ఆ ప్రకటనలోని సందేశాన్ని అనుసరిస్తారు. నిశ్చల చిత్రాణల పొందిక వలన సమకూర్చే ప్రకటనను పొదుపుగా తయారు చేయగలగటమే కాక, వాటి ద్వారా కొన్ని వస్తువుల రూపురేఖలు, వాటి లక్షణాలు స్పష్టంగా ప్రేక్షకులకు చూపించవచ్చు. కదిలే బొమ్మలు, కార్టూన్‌ల ద్వారా పిల్లల మనస్సుని ఆకర్షించవచ్చు. పిల్లల ప్రకటనలతో కార్టూన్లను ఎక్కువగా వాడతారు. అలాగే తోలుబొమ్మలు కూడా ప్రకటనలోని కథా వస్తువు పట్ల ఉత్సుకత జనించేటట్లు మలిచేందుకు ఉపయోగపడతాయి.

**3) అమ్మకపు దృష్టి:**

వస్తువులను అమ్మించగలగటమే వాణిజ్య ప్రకటనల ముఖ్యోద్దేశం. ఈ ఉద్దేశాన్ని నెరవేర్చుకునేందుకు ప్రకటనలు అవలంభించే మార్గాలు వేరుగా ఉంటాయి. కొన్ని వెంటనే ఫలితాన్ని సాధిస్తే, మరికొన్ని ఉత్తరోత్తరా వచ్చే ఫలితాన్ని దృష్టిలో పెట్టుకొని తయారుచేస్తారు. మరికొన్ని కేవలం ప్రేక్షకుల మనసుల్లో సద్భావాన్ని కలిగించేవిగా ఉంటాయి. కొన్నిటిలో అమ్మకానికి ఉపయోగపడే సందేశం ప్రత్యక్షంగా కనబడితే మరికొన్నిటిలో అది పరోక్షంగానూ, అంతర్గతంగాను ఉంటుంది.

వస్తువు పేరు మళ్ళీ మళ్ళీ చెప్పడం, దాని చిత్రాన్ని ప్రకటనల్లో చాలాసార్లు చూపించటం వలన దానిని ప్రేక్షకుల మనసుల్లో హత్తుకునేటట్లు చెయ్యవచ్చు. అందువలన ఆ వస్తువును షాపులో చూడగానే వెంటనే గుర్తుపట్టి ఆ వస్తువునే కొనడానికి వినియోగదారుడు ఆసక్తి కనబరుస్తాడు. ఆ వస్తువు వాడటం వలన కలిగే లాభాలు ముందే ప్రకటనలో విని ఉండటం కలన అదే వినియోగదారుడి మనసులో నాటుకు పోతుంది. తెలియని బ్రాండు వస్తువు కొనేకంటే తనకు పరిచయమైన వస్తువునే కొనాలనుకుంటాడు.

హాస్య ధోరణి ప్రధానంగా ఉండే ప్రకటనలు ఒక ప్రత్యేక కోవకు చెందినటువంటివి. ఇలాంటి ప్రకటనలు జనరంజకంగా ఉంటాయి. సాదాసీదాగా ఉండే ప్రకటనల కంటే హాస్యంతో కలిసిన ప్రకటనల వలన అవి ప్రజలతో కలిసిపోయి మరింత అంగీకార యోగ్యంగా అవుతాయి. వాణిజ్య ప్రకటనలంటే ఉండే చిరాకు కూడా హాస్యం వలన తగ్గిపోతుంది. ఏ వాణిజ్య ప్రకటనలను ఇష్టపడతారో ఆ ప్రకటనలోని ఆ వస్తువులనే కొంటారు వినియోగదారులు. ఒక్కసారి దీనికి భిన్నంగా ఎక్కువ చిరాకుని, విసుగుని కలిగించిన ప్రకటనల్లోని వస్తువులు కూడా బాగా గుర్తుండిపోయి అవి కొనటం తటస్థిస్తుంది.

## 14.4. ప్రకటనల ప్రణాళిక:

ప్రకటనా రచనకు ప్రణాళికను రూపొందించేటప్పుడు ఆ వస్తువుకి సంబంధించిన పూర్తి వివరాలు, లక్షణాలు, చెప్పుకోదగిన సులువులు, మంచి గుణాలు, ప్రత్యేకతలు తెలుసుకోవాలి. ఈ వస్తువు ఏవిధంగా ప్రజలను ఆకట్టుకోగలదు, దాని ధర ఎంత అనేది చెప్పగలగాలి. ఈ విషయాలతోపాటు ప్రకటనా రచయితలు ముఖ్యంగా గుర్తించవలసినది ఆయా ప్రకటనలకు ఉద్దేశించిన ప్రేక్షకులు ఎవరు అనేది రాత్రి సమయంలో ప్రైం టైమ్‌లో ప్రదర్శించే కార్యక్రమాలతో పాటు చూపే ప్రకటనలైతే వాటిని పిన్నల నుంచి పెద్దల వరకూ అందరూ చూస్తారు కనుక అలాంటి ఏదో ఒక తరహా ప్రేక్షకులకే కాకుండా సార్వజనీనంగా ఉండేటట్లు రూపొందించాలి. అలాగాక మధ్యాహ్నం సమయంలో చూపించే మహిళా కార్యక్రమాలలో ఉండే ప్రకటనలైతే గృహిణులను ఆకర్షించేటట్టుగాను, క్రీడా కార్యక్రమాలతో వచ్చే ప్రకటనలని యువతీ యువకులకు, కార్టూన్లు మొదలైన పిల్లల కార్యక్రమాలను అనుసరించి వచ్చే ప్రకటనలను పిల్లలకు నచ్చేటట్లు రూపొందించాలి.

చాలా ప్రకటనల్లో ఒక నిర్దిష్టమైన కీలకమైన అమ్మకపు అంశాన్ని (Key Selling Point) ఎంచుకొని, దాని మూలాధారంగా మొత్తం విషయం రూపొందించాలి. ఉదాహరణకు Lifebouy Soap ప్రకటనలన్నీ కూడా చాలాకాలంగా అది ఆరోగ్యానికి మంచిది అనే విషయం మీదనే కేంద్రీకృతమై నిర్మించబడ్డాయి. "లైఫ్‌బాయ్ ఎక్కడ ఉందో ఆరోగ్యం అక్కడ ఉంది" అనేది గుర్తుండిపోయే స్లోగన్. మరి ఏ ఇతర అంశాలు చెప్పకుండా కీలకమైన అంశాన్ని నొక్కి చెప్పడం వలన ప్రేక్షకుల మనసులలో ఆ అంశానికి ఆ వస్తువుకు అవినాభావ సంబంధం ఏర్పడి, ఆ వస్తువు చెరగని ముద్రలా ఉండిపోయే అవకాశం కలుగుతుంది. ప్రకటనలలో ఒప్పించే శక్తిని చూపించటానికి రచయితలు ఈ క్రింది మార్గాలు అవలంభించాలి.

**1) ముందుగా ప్రేక్షకుల దృష్టిని ఆకట్టుకోవటం:**

ఇది ప్రకటన రచనలోని అతి క్లిష్టమైన పని. అందుకని అందమైన అమ్మాయిలను ప్రకటనలలో నమూనాలుగా వాడుకోవటం ప్రపంచవ్యాప్తంగా అనుసరిస్తున్న పద్ధతి. ముఖ్యంగా సినీతారలను, ఉచ్చ స్థితిలో ఉన్న క్రీడాకారులను, కళాకారులను ప్రకటనలతో చూపించిన అలాంటి ప్రకటనలు జనాదరణ పొందుతాయని అందరికీ తెలిసిందే. అదేవిధంగా చంటిపిల్లలు, జంతువులు కూడా ప్రేక్షకుల దృష్టిని ఇట్టే ఆకట్టుకొని ఆయా ప్రకటనలు జనరంజకం అయ్యేందుకు దోహదం అవుతుంది.

**2) ప్రకటించే వస్తువు ఆవశ్యకతను నిరూపించటం:**

నేటి ఆధునిక జీవితంలో ప్రతి మనిషికి రోజువారీగా ఉండే అవసరాలు తీరెందుకు రకరకాలైన వాణిజ్య వస్తువులు సహకరిస్తాయి. ఈ నిత్యావసరాలన్నింటికీ వెనుక ఉండే కోరికలు ఈ క్రింది విధంగా చెప్పుకోవచ్చు.

**అ) వ్యక్తి భద్రత:**

ఆరోగ్యం, జీవితం, ఆస్థిపాస్తులు యొక్క వృద్ధి, రక్షణకు సంబంధించినవి. ఈ కోరికకి అనుకూలమైన వస్తువులు – మందులు, టానిక్‌లు, ఇన్సూరెన్సు పథకాలు, పెట్టుబడులకు సంబంధించిన పథకాలు మొదలగునవి.

**ఆ) సుఖజీవితం:**

నిత్య జీవనంలో సుఖాన్ని, సునాయాసాన్ని కలిగించే వస్తువులు, పద్ధతులు మొదలైనవి సహజంగా అందరూ కోరుకుంటారు. రుచికరమైన ఆహారాలు, గృహోపయోగమైన వస్తు సామగ్రి, వాహనాలు మొదలైనవి ఈ కోవకి చెందినవి.

**ఇ) సాంఘిక పరపతి:**

ప్రతి మనిషికీ సంఘంలో గుర్తింపు పొందాలని ఉంటుంది. అందరూ తనను మెచ్చుకోవాలనుకుంటాడు. ఇందుకు తోడ్పడే వాణిజ్య వస్తువులు, మంచి బట్టలు, సౌందర్యాన్ని పెంచే సబ్బులు, పౌడర్లు, నగలు, స్థాయి గౌరవ సంకేతాలుగా చెలామణి అయ్యే వస్తువులు మొదలైనవి.

ఆయా వస్తువుల నైజాన్ని బట్టి వాటి ఆవశ్యకతను ప్రజలకు తెలియపరచవలసిన అవసరం ఎంతవరకుంది అనేది ఆధారపడి ఉంటుంది. అవసరం లేకుండానే నిత్యజీవితంలో అనేక వస్తువులు కొనటం సహజంగా జరుగుతుంది. కాకపోతే కొన్ని వస్తువుల విషయంలో మాత్రం వాటి ఆవశ్యకతని ప్రత్యేకించి చెబితేగానీ సామాన్య ప్రజలకు అర్థం కాదు. ఉదాహరణకు తాగే నీటిని శుభ్ర పరిచే సాధనాలు, శరీరంలో క్రొవ్వును పెంచని వంట నూనెలు మొదలైనవి. ఒకసారి ఒక వస్తువు విశిష్టతని నిర్ధారించిన తర్వాత ఆ వస్తువు మిగిలిన వాటికంటే ఎలా మెరుగైందో చెప్పాలి. మంచి బ్రాండు వాడితే కలిగే లాభం, ఇతరబ్రాండ్ వాడితే కలిగే నష్టం. ప్రత్యక్షంగా చూపించడం ద్వారా తెలపాలి. బట్టల సబ్బులు, బాత్‌రూం క్లీనర్స్, టూత్‌పేస్టులు, స్టాల్స్ మొదలైన ప్రకటనల్లో ఇదే విధానం ఉపయోగించడం గమనించవచ్చు.

పేరు ప్రఖ్యాతులున్న వ్యక్తులు ప్రకటనలో కనిపించటం వలన ఆ వస్తువుకి మద్దతు ఇచ్చినట్లే భావించి ప్రజలు వాటిని కొంటారు. అందుకే సబ్బులు, పౌడర్లు, తలనూనెలు వంటి వాటి ప్రకటనల్లో సినీ నాయికలు తరచు కనిపిస్తుంటారు. అంతేకాకుండా ISI సర్టిఫికెట్, హాల్ మార్క్ వంటివి ఉన్నాయి అని చెప్పి ప్రకటనలో ప్రకటిస్తారు.

**ప్రకటనల రచన:**

ప్రకటన రాసేటప్పుడే ఆ ప్రకటన అనౌన్సర్ ద్వారానా, నాటిక ఫక్కీలోనా, ప్రయోగాత్మకంగానా లేక మరొక శైలిలో రాయాలా అనేది నిర్ణయించుకోవాలి. ఆ వస్తువు యొక్క కీలకమైన అమ్మకపు అంశం ఏమిటి, అది ఏవిధంగా నొక్కి చెప్పాలి. మరి ఏవైనా లోటుపాట్లుంటే వాటిని ఏ విధంగా సమర్థించవచ్చు మొదలైనవి. తర్వాత ప్రకటన యొక్క ప్రతిని రచించాలి. ప్రకటన రూపాన్ని నిర్ణయించుకోవటం ఒక ఎత్తైతే, విషయాన్ని నలుగురికీ నచ్చేటట్లు చెప్పటం, దానికి తగిన పదాలు, శబ్దాలు, చిత్రాలు సమన్వయం చేసుకోవటం మరింత కష్టమైన పని.

ప్రకటించే వస్తువు ప్రజల మనసులలో హత్తుకుపోయి వారికి ఆ వస్తువు పూర్తిగా గుర్తు ఉండేటట్లు పదే పదే చెప్పడం చేస్తారు. చక్కటి సంగీతం, పాటల ద్వారా కూడా ఇదే ఫలితాన్ని పొందవచ్చు. ఒక బ్రాండుకి సంబంధించిన వస్తువు ఏదైనా స్లోగన్ ద్వారా ముడిపెట్టి చెప్పవచ్చు. Amul Chocolate గురించి "A gift for someone you love" అనే స్లోగన్ గుర్తుండిపోయేది. "Thumsup" కి "ఇవాళ ఏదోటి అదరగొడదాం" అనేది కూడా స్లోగనే.

ప్రజలను ఆయా వస్తువులు వెంటనే కొనేందుకు ప్రోద్బలం చేసేందుకు ఉద్దేశించిన ప్రతుల్ని చర్య ప్రతి (Action copy) అంటారు. ఇలాంటి యాక్షన్ కాపీ రాసేటప్పుడు రచనలో స్పష్టత అవసరం. క్లిష్టమైన అర్థంకాని పదజాలం వాడకూడదు. చాలామంది రచయితలు సాంకేతిక పదాలు సందర్భానుసారంగా వాడుతూంటారు. ఉదాహరణకు వంట నూనెలో "Poly Unstaturated Fats" ఉండటం వలన అది ఆరోగ్యానికి మంచిదని చెప్పే ప్రకటనలో దాని అర్థం పూర్తిగా ప్రజలకు బోధపడదు. అలాంటి పదాల వాడకం వలన ప్రకటనకీ, ఆ వస్తువుకీ గౌరవం, ఆదరణ పెరుగుతుందనుకుంటే దానిని చూసేవారికి స్పష్టంగా అర్థమయ్యేటట్లే రాయాలి.

పదాల ఎంపికలో అవి వస్తువు యొక్క గుణగణాలకు సరిపోయేటట్లు, పెడర్థాలు రాకుండా ఎంపిక చేసుకొని వాడటం ఎంతైన అవసరం. వాణిజ్య ప్రకటనలకు సంబంధించిన పరిశోధనల ద్వారా తెలిసిందేమిటంటే కొన్ని పదాలు, మాటలు అమ్మకాన్ని పెంచటంలో ప్రత్యేకంగా చూపగలవని ఇలాంటి పదాలు సందర్భానుసారంగా ప్రకటనలతో వాడితే ప్రకటన అమ్మకపు శక్తిని మరింత ఇనుమడింపజేసే అవకాశం ఎక్కువవుతుంది. ఇలాంటి కోవకి చెందే పదజాలంలో ఈ క్రిందివి వస్తాయి.

Introducing for the first time (In India), 'New', 'Last Chance', 'Natural', 'Latest', 'Sensational', 'Direct from Japan', 'recommended by Doctors', 'with foreign collaboration', 'Hundred percent pure', etc.

వాణిజ్య ప్రకటనల రచనా ప్రక్రియ టి.వి. కోసం మిగిలిన రచనల మాదిరిగానే 'స్టోరీబోర్డ్' పద్ధతిలో రాయాలి. మిగిలిన వాటికి రాసే పద్ధతిలో ప్రకటనా రచన కూడా పేజీకి ఎడమ భాగంలో చిత్రాల ఫ్రేములను, కుడి భాగంలో వాటికెదురుగా ఆయా చిత్రాలతో బాటు ఉండే మాటలు, శబ్దాలను, నేపథ్య సంగీతాన్ని గురించి రాసుకోవాలి. ఈ విధంగా రచన పూర్తి చేసుకున్న తరువాత దాన్ని పునః పరిశీలన చేసుకోవటం ఎంతైనా అవసరం. ఈ పునః పరిశీలన చేసేటప్పుడు ఈక్రింది ప్రశ్నలను దృష్టిలో ఉంచుకొని రచన చేయాలి.

1) ఈ రచన ప్రేక్షకులను ఆకర్షించగలదా?

2) ప్రకటన ప్రకటించే వస్తువును ఆకాంక్షించేందుకు వీలుగా దాన్ని గురించి ప్రేక్షకుల మనస్సులో బలమైన ముద్ర వేయగలిగేలా రాశామా?

3) వస్తువు యొక్క గుణగణాలను క్రియాత్మకంగా ప్రకటనలో చూపించగలిగామా?

4) వస్తువు యొక్క కీలకమైన అమ్మకపు అంశం మీద కేంద్రీకృతం చేసి, మిగిలిన బ్రాండులకన్నా ఇది ఉత్కృష్టమైంది అనే విషయం స్పష్టంగా తెలియజేయగలిగామా?

5) ఇవిగాక, అన్నిటికన్నా ముఖ్యంగా, మనం ఇదివరకే అనేకసార్లు చెప్పినట్లుగా వాణిజ్య ప్రకటనలు అంతిమ ఆశయం ఆయా వస్తువుల అమ్మకాన్ని, వాడకాన్ని వృద్ధి చేయించటమే కదా. ఇందుకోసం మీ ప్రకటనను హాస్యంగా తయారు చేయవచ్చు. నాటక ఫక్కీలో నడిపించవచ్చు. లేక వీనులవిందుగా సంగీత ప్రధానంగానూ, కళాత్మకంగానూ తీర్చిదిద్దవచ్చు. ఏది ఏమైనా, ఆ ప్రకటనపై లక్షణాలను మాత్రం గొప్పగా ప్రదర్శించి, వస్తువుల అమ్మకంలో మాత్రం తోడ్పడలేకపోతే, అలాంటి ప్రకటన నిష్ప్రయోజనమే అవుతుంది. అందుచేత కేవలం ప్రేక్షకుల ప్రశంసల్ని మాత్రమే ధ్యేయంగా పెట్టుకొని ప్రకటనా రచనకు పూనుకోవటం పొరపాటే అవుతుంది. ఒకోసారి రాసే ప్రకటన నిర్మాణ విలువలను, అందులో చొప్పించిన Electronic Special Effects, మ్యాజిక్‌లు, మ్యూజిక్‌లను బ్రహ్మాండంగా ఉండి ప్రేక్షకులను సమ్మోహితులుగా చేయవచ్చు. అలాంటి సమ్మోహనాస్త్రాల వలన అసలు వస్తువుని గురించిన సమాచారం, దాని పేరు, రూపురేఖలు మరుగునపడే ప్రమాదం కూడా ఉంది. ఇలాంటి సమస్యలను దృష్టిలో పెట్టుకొని ప్రకటనా రచయితలు తమ కార్యక్రమాలను చేపడితే, వారు సృష్టించే ప్రకటనలు ప్రజానీకం మీద, వాణిజ్య ప్రపంచంలోనూ విజయం సాధిస్తాయి.

## 14.5. వివిధ రూపకల్పనలకు రాయడంలో మెళకువలు:

టెలివిజన్ స్క్రిప్టు అనేది కార్యక్రమాల రూపకల్పనకు అవసరం. దానిని ఆధారంగా చేసుకొని కార్యక్రమ నిర్మాణం జరుగుతుంది. కార్యక్రమ నిర్మాణానికి సంబంధించిన దృశ్య భాగాలు, దృశ్యాలు, దృశ్యాల అన్వయం, సంభాషణలు, వ్యాఖ్యానం, శబ్దాలు, శబ్ద ప్రక్రియలు, కెమెరా కోణాలు, కెమెరా కదలికలు, దృశ్య భాగాల అమరిక, దృశ్యాల మార్పును సూచించే ప్రతీకలు, సాంకేతిక వర్గానికి అవసరమైన సూచనలు మొదలైనవన్నీ స్క్రిప్టులో పొందుపరచవలసిన ఉంటుంది. టెలివిజన్ రచన చేసేవారందరూ గుర్తుంచుకోవలసిన ఈ క్రింది అంశాలు ముఖ్యంగా విషయ వ్యక్తీకరణకు, భాషశైలి మొదలైన వాటికి చెందింది.

### 14.5.1. సరళత:

టి.వి.కి రాసేవారు టి.వి. మాధ్యమానికి గల ప్రత్యేకతలను గుర్తుంచుకోవాలి. వాటిలో ముఖ్యమైంది దాని ట్రాన్సియంట్ నైజం. ఈ క్షణం తెరమీద కన్పించిన దృశ్యం మరుక్షణం ఉండదు. శబ్దం అంతే. పత్రికగానీ పుస్తకంగానీ చదువుతున్నప్పుడు అర్థం కాకపోతే వాక్యాన్ని మళ్ళీ చదివే అవకాశం ఉంటుంది. టి.వి. లో ఇలా వెనక్కి వచ్చే అవకాశం ఉండదు. చెప్పే విషయం అర్థం చేసుకునేటందుకు ప్రేక్షకులకు ఒకే ఒక్క అవకాశం ఉంటుంది. కనుక మొదటిసారి వినగానే అవగాహన అయ్యేలా రాయాలి. సులభమైన పదాలు, సరళమైన భాష, భిన్న వాక్యాలు ఉపయోగించి అన్వయక్లిష్టత లేకుండా రాయగలిగితే వినేవారికి, చూసేవారికి సులువుగా అర్థమవుతుంది. అలా రాసినపుడే కార్యక్రమం పట్ల ప్రేక్షకులకాసక్తి కలుగుతుంది.

### 14.5.2. ధారాళమైన శైలి:

ఒక విషయంలో వేరు వేరు భాగాలుండవచ్చు. ఒక విషయంలో వేరువేరు అంశాలుండవచ్చు. రాసే విధానం ఒక అంశాన్నుండి మరో అంశానికి, ఒక భాగాన్నుండి మరో భాగానికి అతికినట్లుండకూడదు. ఆ మార్పు సహజంగా కన్పించాలి.

సులభమైన విషయాల నుండి కష్టమైన విషయాలకు, తెలిసిన విషయాల నుండి తెలియని విషయాలకు దారితీయడం మంచిది. విషయానికీ విషయానికీ మధ్య తర్కబద్ధమైన సమన్వయం ఉండేలా చూసుకోవాలి. అసంగతమైన, సంబంధంలేని విషయాలు గుదిగుచ్చినట్లు ఉండకూడదు.

### 14.5.3. చైతన్యవంతమైన శైలి:

టెలివిజన్‌కు రాసేది మరొకరు వినేందుకు చూసేందుకు రాస్తాం. ఈ తేడాను గుర్తుంచుకోవాలి. పైగా టెలివిజన్ దృశ్య ప్రధాన మాధ్యమం రచన దృశ్యానుగుణంగా సహజంగా ఉండాలి. టి.వి.లో దృశ్యాలు స్తబ్దుగా ఉండవు. గతిశీలత వాటి లక్షణం. నిరంతర గమనం ద్వారా అవి ప్రేక్షకుని తాదాత్మ్యకతను పొందే ప్రయత్నం చేస్తాయి. జరిగిపోయిన దానిని వర్ణిస్తున్నట్లుగాక జరుగుతున్న దాన్ని వివరిస్తున్నట్లుగా రాయాలి. అందుకని క్రియాపదాల ఎన్నికలో చైతన్యశీలత ప్రధానంగా ఉండాలి. చేతనను గమనాన్ని సూచించే క్రియాపదాలను ఎన్నుకోవాలి. ఉదాహరణకు 'బెలూన్లు పిల్లలకు ఇష్టమైన వస్తువులు" అనిగాకుండా "పిల్లలకు బెలూన్లంటే ఇష్టం" అని రాయాలి.

### 14.5.4. సహజమైన, స్వాభావికమైన శైలి:

రాసే పద్ధతి అమూర్తమైన ప్రేక్షక సముదాయాన్ని ఉద్దేశించి రాసినట్లుండకూడదు. ప్రేక్షకావళిలో ప్రతి వ్యక్తి తన కొరకే అనుకునేటట్లుగా ఉండాలి. పదాల ఎన్నిక, వాక్య నిర్మాణం స్వాభావికంగా ఉండాలి. ఆయా సందర్భాలలో ఎలా మాట్లాడతామో అలాగే ఉండాలి. ముఖ్యంగా సంభాషణలతో కృత్రిమత్వం ఉండకూడదు. సాధ్యమైనంత వరకు వాడుకభాషనే ఉపయోగించాలి. మనం వాడే భాష, పలుకుబడి, నుడికారాలు, శైలి, కొత్తగాను, తెచ్చిపెట్టుకున్నట్లుగా, కృతకంగా ఉండకూడదు. ప్రేక్షకులకు కన్పించే దృశ్యాలు, వినిపించే భాష వారి జీవితంలో భాగాలుగా అనుభూతి కలిగించాలి.

### 14.5.5. ప్రశ్నలు, చతురోక్తులు:

ప్రేక్షకుల ఆసక్తి కార్యక్రమం చివరి వరకు తగ్గకుండా ఉండాలంటే, వారి దృష్టి ఇతర అంశాల మీదకు పోకుండా ఉండాలంటే ప్రశ్నలు, చతురోక్తుల ఉపయోగించవచ్చు. అప్పుడు ప్రేక్షకుల దృష్టి మళ్ళదు. కానీ ఈ ప్రయోగాలు సందర్భోచితంగా ఉండాలి.

### 14.5.6. చక్కటి ప్రారంభం, పటిష్టమైన ముగింపు:

చక్కటి ప్రారంభం, గట్టి ముగింపు ఉన్న కార్యక్రమాలు ఎక్కువకాలం ప్రేక్షకులకు గుర్తుంటాయి. అది రచయిత సృజనాత్మకతపై ఆధారపడి ఉంటుంది. ముగింపు అర్థవంతంగా, ఆలోచింపచేసేవిధంగా ఉండాలి.

## 14.6. ప్రక్రియను బట్టి స్క్రిప్టు రాయడం:

సాధారణంగా టి.వి.కి స్క్రిప్టులు రాసేవారు నాలుగు రకాలుగా రాస్తారు. వీటిని షూటింగ్ స్రిప్టులంటారు. అవి పూర్తి స్క్రిప్టు(Full Script), అసంపూర్ణ స్క్రిప్టు (Partial Script), రన్ డౌన్‌షీట్ (Run Downsheet), స్టోరీబోర్డు (Story Board).

### 14.6.1. పూర్తి స్క్రిప్టు (Full Script):

కార్యక్రమ రూపకల్పనకు అవసరమైన అన్ని హంగులూ, వివరాలు, సూచనలతో పొందుపరచి రాసిన దానిని పూర్తి స్క్రిప్టు అంటారు. దీనిలో వ్యాఖ్యానం, సంభాషణలు, ధ్వని సంకేతాలు, శబ్దాలు, సంగీతం, దృశ్య భాగాలు (Shots), దృశ్యాల

అన్వయం, కెమెరా కదలికలు, సాంకేతిక వర్గానికి సూచనలు కార్యక్రమాన్ని పొందుపరుస్తారు. దీని ఆధారంగా పూర్తిగా కార్యక్రమాన్ని రూపొందించవచ్చు, కార్యక్రమ రూపకల్పనలో, చిత్రీకరణలో పాల్గొంటున్న వారందరికీ కార్యక్రమం గురించి పూర్తి అవగాన కలుగుతుంది నాటకాలకు, డాక్యుమెంటరీలకు పూర్తి స్క్రిప్టు అవసరం. ఈ పూర్తి స్క్రిప్టులను రచయితలు స్ప్లిట్ పేజీ, పూర్తి పేజీ పద్ధతులలో తయారుచేస్తారు.

**అ) స్ప్లిట్ పేజి (Split Page):**

కాగితాన్ని మధ్యకు మడిచి రాయడం వలన దీన్ని స్ప్లిట్ పేజీ పద్ధతి అంటారు. మడిచిన పేజీలో ఎడమ వైపు భాగంలో దృశ్యపు వివరాలు దృశ్య భాగం, కెమెరా కోణం రాస్తారు. కుడివైపు దృశ్యానికి చెందిన వ్యాఖ్యానం, మాటలు రాస్తారు కుడివైపు చివర భాగంలో ధ్వని సంకేతాలు, ఇతర శబ్ద సంచయాలు వివరాలు ఇస్తారు.

**ఆ) పూర్తి పేజి (Full Page):**

ఇలాంటి స్క్రిప్టులలో మొత్తం కార్యక్రమాన్ని భిన్న భిన్న దృశ్యాలుగా విభజించి, ఒక్కొక్కదానికి చెందిన వివరాలు ఒక పేరాగ్రాఫ్‌లాగా రాస్తారు. సూచనలు, దృశ్యపు వివరాలు, వ్యాఖ్యానం, సంభాషణ, ధ్వని సంకేతాలు ఒకదాని తర్వాత ఒకటి వరుసగా ఇస్తారు.

వార్తా ప్రసారాలకు కూడా స్క్రిప్టు అవసరమే. అయితే వార్తా ప్రసారాలను మిగిలిన కార్యక్రమాలకు భేదముంది. నాటకాల వంటివి ముందుగా రిహార్సల్స్ వేస్తారు. కనుక, అనుకోని అవాంతరాలు ఏమైనా ఉంటే స్క్రిప్టులో మార్పులు చేర్పులు చేసుకొనే అవకాశముంటుంది. వార్తా ప్రసారాలు అలా కాదు. వీటికి రిహార్సల్స్ జరిగే అవకాశముండదు. పైగా నేరుగా ప్రసారమవుతాయి. అందువలన పూర్తి ప్రసారాలకు ప్రత్యేకంగా స్క్రిప్టు తయారుచేస్తారు.

**అ) న్యూస్ స్క్రిప్టు (News Script):**

పొరపాట్లు జరుగకుండా వార్తా ప్రసారం జరగాలంటే పూర్తి స్క్రిప్టు ఉండటం అవసరం. వార్తా ప్రసారానికి అవసరమైన కాప్షన్స్, బయట ప్రాంతాల నుండి వార్తా ప్రతినిధులు పంపిన ప్యాకేజీలు, ఇతర ఫిల్మ్ క్లిప్పులు మొదలైన వాటి వివరాలు ఇవ్వాలి. అలాంటి వాటిని "ఇన్‌సర్ట్స్" అంటారు. వాటన్నిటికీ వరుస సంఖ్య రాయాలి. ప్రతి ఇన్‌సర్ట్ ఎక్కడ ప్రారంభమై, ఎక్కడ ముగుస్తుంది, ఎంత సమయంసేపు చూపించాలి అనే వివరాలు రాయాలి.

కుడివైపున ప్రతివార్తను న్యూస్ రీడర్ చదువుతాడా? వార్తా కథనానికి నేపథ్యంలో వ్యాఖ్యానమున్నదా? లేక వీడియో టేప్ మీదనే వ్యాఖ్యానమున్నదా? అనే వివరాలు రాయాలి. ఆ ప్రసారానికి సిద్ధం చేసిన వార్తా కథనాలను ఒక్కొక్కటి ఒక్కో పేజీలో రాయాలి. ప్రతి పేజీకీ ఎంత సమయం పడుతుందో కూడా సూచించాలి. దీనివలన మొత్తం కావలసిన సమయంపై దర్శకుడికి అవగాహన ఉంటుంది. వార్తలు చదివే వారికి వీలుగా టెలిప్రాంప్టర్‌లో చూపించేందుకు వీలుగా న్యూస్ స్రిప్టును టైపు చేయించాలి.

**14.6.2. అసంపూర్ణ స్క్రిప్టు (Partial Script):**

ఇంటర్వ్యూలు, చర్చలు వంటి కార్యక్రమాలకు ముందుగా పూర్తి స్క్రిప్టు రాయడం కుదరదు. ఆ కార్యక్రమంలో పాల్గొనేవారు ఎలా మాట్లాడతారో ముందుగా చెప్పలేరు కదా! చర్చించాల్సిన విషయం, దానిలోని అంశాలు ముందుగా

నిర్ణయించుకున్నా సంభాషణ ఎలా కొనసాగుతుందో చెప్పడం కష్టం. దానికారణంగా ఇలాంటి కార్యక్రమాలకు స్క్రిప్టు కొంతవరకే రాయడం సాధ్యమవుతుంది. ఇంటర్వ్యూలకైతే ఉపోద్ఘాతం., అతిథిని అడగవలసిన ప్రశ్నలు, ఉపసంహారం, సాంకేతిక సూచనలు రాయవచ్చు. అదే చర్చా కార్యక్రమమైతే ఉపోద్ఘాతం, చర్చించవలసిన విషయంలోని వివిధ అంశాలు, ఉపసంహారం సూచికతో మాత్రం రాయవచ్చు. అందువలన వీటిని అసంపూర్ణ స్క్రిప్టులుగా పరిగణిస్తారు.

అయితే నిర్మాణానికి సంబంధించిన పూర్తి వివరాలు ఉంటాయి. సంభాషణలు, వాటికి సంబంధించిన దృశ్య భంగిమలు, వాటి చిత్రీకరణ గురించి రికార్డు చేసే సమయంలో నిర్ణయాలు తీసుకుంటారు.

### 14.6.3. రన్‌డౌన్ షీట్ (Run Downsheet):

కొన్ని టెలివిజన్ కార్యక్రమాలకు పై రెండు రకాల స్క్రిప్టుల అవసరం ఉండదు. ఉదాహరణకు వాతావరణం, రేపటి కార్యక్రమాలు లాంటివి. వీటిని ప్రతిరోజు ప్రసారం చేస్తూనే ఉంటారు. కనుక కార్యక్రమ నిర్మాణంలో పనిచేసే వారందరికీ వాటి గురించి తెలిసే ఉంటుంది. కనుక వాటికి ప్రత్యేకంగా స్క్రిప్టు తయారుచేసే అవసరం ఉండదు. కావలసినది ఒకటి తర్వాత ఒకటిగా చేయవలసిన పనులు, సాంకేతిక సూచనలు వీటిని వరుసగా రాసి ఉంచితే వాటి ఆధారంగా కార్యక్రమంలోని ఆ భాగాన్ని చిత్రీకరించడమో, ప్రసారం చేయడమో చేస్తారు.

### 14.6.4. స్టోరీబోర్డ్ (Story Board):

ఈ రకమైన స్క్రిప్టు సాధారణంగా వాణిజ్య ప్రకటనలకూ, సందేశాత్మక ప్రకటనలకు ఉపయోగిస్తారు. ఇలాంటి కార్యక్రమాలు నిడివి తక్కువగా ఉండి, అతి తక్కువ సమయంలో సందేశాన్ని అందజేయగలగాలి. కనుక ప్రతి ఫ్రేమ్ దానిలోని దృశ్యం, శబ్దంతో సహా ముందుగా నిర్ణయించాలి. క్షణక్షణానికి మారే దృశ్యాలను వాటికి చెందిన మాటలు, ధ్వనులు, సంగీతం, ఫ్రేము ఫ్రేముకు వివరణలతో సహా ఇవ్వాలి. ఇలాంటివి నిర్దిష్టంగా నిర్మించాలి కనుక స్టోరీ బోర్ట్ అవసరం.

ఈ విధంగా టి.వి.కి రాసే రచయిత కార్యక్రమ రూపభేదాలను అనుసరించి రచన చేయాలి.

## 14.7. రాదగిన ప్రశ్నలు:

1) టెలివిజన్‌కు వార్తలు రాసే విధానాన్ని వివరించండి?

2) దృశ్య శ్రవ్య మాధ్యమంలో ప్రసారమయ్యే వాణిజ్య ప్రకటనల గురించి విశ్లేషించండి?

3) దృశ్య శ్రవ్య మాధ్యమానికి వివిధ రూపకల్పనలకు రాయడంలో మెళకువలను తెలుపండి?

## 14.8. ఆధార గ్రంథాలు:


1) ఎలక్ట్రానిక్ మాధ్యమాలు - రచనా పద్ధతులు - డా॥ బి.ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం వారి ప్రచురణ.

2) మీడియా సంగతులు -గోవిందరాజు చక్రధర్.


**- ఆచార్య ఇరపని మాధవి.**

405TL21

# M.A. TELUGU :: 4th SEMESTER :: PAPER-V

## WRITING FOR MEDIA

## మాధ్యమాలు – రచనా విధానం

## మాదిరి ప్రశ్నాపత్రం

**సమయం: 3 గంటలు** **మార్కులు: 70**

**ఈ క్రింది ప్రశ్నలలో ఐదింటికి సమాధానాలు రాయండి. అన్నింటికి మార్కులు సమానం. 5 × 14 = 70 మార్కులు.**

1. అనువాదాన్ని నిర్వచించి, లక్షణాలను వివరించండి?
2. అనువాదాన్ని వర్గీకరించి, అనువాద సూత్రాలను విశ్లేషించండి?
3. ప్రముఖ తెలుగు పత్రికలను పరిచయం చేయండి?
4. పత్రికలలో వార్తా కథనాల (ఫీచర్స్) రచనా విధానాన్ని విశదీకరించండి?
5. రిపోర్టర్‌కు ఉండవలసిన లక్షణాలను వివరించండి?
6. సంపాదకీయ రచనా విధానాన్ని విశ్లేషించండి?
7. శ్రవ్య మాధ్యమమైన రేడియో విశిష్ట లక్షణాలను తెలిపి రేడియో రచనా విధానం గురించి వివరించండి?
8. రేడియోలో రూపక రచనా విధానాన్ని విశ్లేషించండి?
9. దృశ్య శ్రవ్య మాధ్యమమైన టెలివిజన్‌కు సృజనాత్మక రచనలు గురించి వివరించండి?
10. టెలివిజన్‌కు వివిధ రూపకల్పనలకు రాయడంలో మెళకువలను తెలుపండి?